

లేపాక్షి శిల్పము

చిత్రకారుడు : శ్రీ వై దాలయ్య.



దేశోద్ధారక శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు

ఆంధ్రపత్రిక

ప్రమాదినామ సంవత్సరాది సంచిక

[అరువది మూడవ సంచిక]

[1973 - 74]



సంపాదకుడు:

శివలెంక శంభుప్రసాద్

[1938 – 1972]



వెల రూ. 3

ఆంధ్రపత్రికా కార్యాలయమున ముద్రితము.

Supplement to Andhra Patrika Issue Dated 4-4-1973 Regd No. M 1113

సంచిక 63

ప్రమాదినామ సంవత్సరాది సంచిక

సంవత్సరము 1973—74

విషయానుక్రమణిక

తెలుగు వెలుగుల తొలి యుగాదీ! జయోస్తు!—
శ్రీమతి లీలావతి 1

దేవాలయములు—డా॥ నేలటూరు వెంకట రమణయ్య 3

నృసింహ కవిద్వయము—శ్రీ తేరాల సత్యనారాయణ శర్మ 6

ఆధునిక యుగము—గాంధీ సాహిత్యము—
శ్రీ నిడుదవోలు వెంకటరావు 9

వలయం నుండి వలయంలోకి—
శ్రీ మాదిరాజు రంగారావు 36

మొదటి శక్తివర్మ—తూర్పు చాళుక్యుడు—
శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం,
శ్రీ నిడుదవోలు శివసుందరేశ్వరరావు 38

రక్తం సూర్యుడు!—శ్రీ కె. శివారెడ్డి 48

సాహిత్యము—విమర్శ—శ్రీ చిలమకూరి రామబ్రహ్మం—
శ్రీ సూరపరాజు రాధాకృష్ణమూర్తి 49

క్రొవ్వత్తి—ద్రాక్షగుత్తి—శ్రీ దాశరథి 52

వెంకటమఖి: 72 మేళములు, 120 మేళములు—
శ్రీ సరస్వతి రామకృష్ణయ్య 54

పిచ్చి వెంకట్రావు—(కథానిక)—
శ్రీ మధురాంతకం రాజారాం 65

ఆయుర్వేదంలో ఆహార నియమములు—
వైద్యవిశారద చదలవాడ రాజరాజేశ్వర శర్మ 73

తెలుగులో స్వీయచరిత్రలు—
డా॥ అక్కిరాజు రమాపతిరావు 76

మన జాతీయ విహంగం 'నెమలి'—
వేదం రామశాస్త్రి 86

శాసన పరిశోధన—నూతన చరిత్రాంశములు—
శ్రీ పి. వి. పరబ్రహ్మ శాస్త్రి 90

నన్నెచోడుని ప్రయోగ విశేషములు—శ్రీ ఆంగీరస 95

ఆంధ్ర వాఙ్మయ ప్రారంభ కాలమున మహారాష్ట్ర
ప్రభావము—శ్రీ వేదము వేంకటరాయశాస్త్రి 100

ఎరుపు—(కథ)—శ్రీ ఆర్. ఎస్. సుదర్శనం 112

వ్రాత ప్రతుల లేఖన సంప్రదాయములు—
పరిష్కర్తల విలక్షణ ధోరణులు—
శ్రీ వంతరాం రామకృష్ణారావు 118

తొల్కాప్పియము—
డా॥ తిమ్మావజ్ఝల కోదండరామయ్య 120

నాటకములు—ప్రదర్శనార్హత—
శ్రీ నోరి నరసింహ శాస్త్రి 128

తెలుగునాట ప్రజనన తంత్రాలు: దేవతలు
శ్రీ తిరుమల రామచంద్ర 134

తిరుపతి వేంకటకవుల దేవీభాగవతము—
శ్రీ పి. గణపతిశాస్త్రి 140


తెలుగులో అనువాదప్రక్రియ: కావ్యార్థకం—
శ్రీ చేకూరి రామారావు 144

మన ఆర్థిక వ్యవస్థ—స్థితిగతులు—
శ్రీ వి. శ్రీరామచంద్ర 149



ముఖచిత్రం: 'రంభ నృత్యము'

చిత్రకారుడు: శ్రీ వై. రాజయ్య, సిద్దిపేట.



శ్రీ శివలెంక శంభూప్రసాద్

జననము 26-1-1911 శివసాయుజ్యం 8-6-1972

ఓమ్

ప్రస్తావన

పరీధావి సంవత్సరంలో ఆంధ్రపత్రికకి ఎంతో తీవ్రమయిన దెబ్బతగిలింది. ఇంచుమించు మూడున్నర దశాబ్దాలపాటు ఈ పత్రికకి ఆధిపత్యం వహించి దానిని అన్ని విధాలుగా తీర్చిదిద్దిన శ్రీ శివలెంక శంభూప్రసాద్‌గారు 8-6-1972 నాడు శివసాయుజ్యం చెందారు. శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారు ఆంధ్రపత్రికని ఆధునిక సమాచార ప్రసార సాధనాలు అభివృద్ధి చెందుతున్న కాలంలో నెలకొల్పారు. మొదటినుంచీ ఆంధ్రపత్రిక తెలుగువారి సంస్కృతికి ఒక ప్రతిబింబంగా ఉండటానికే ప్రయత్నిస్తూ వచ్చినదంటే అతిశయోక్తి కాదు. భారతదేశంలో తక్కిన వారందరితోబాటు తెలుగువారిలోనూ జాతీయచైతన్యం మేలుకొన్నప్పుడు ఈ చైతన్యం దాల్చిన వివిధ స్వరూపాలం దోహదానికి ఆంధ్రపత్రిక ఎప్పుడూ తోడ్పడుతూనే ఉన్నది.

తమ గతంలోని గొప్పతనాన్ని తెలుసుకుని ఇతరులకి తెలియచెయ్యటమేకాక వర్తమానంలో జరుగవలసిన సంస్కరణని గురించి చెప్పే బాధ్యతని తెలుగురాసేవారు ఎందరో తమమీద వేసుకుంటూనే వచ్చారు. మానవుల చరిత్ర కొన్ని సిద్ధాంతాలు చెప్పినట్లు నడుస్తుందని నమ్మేవారి సంగతి ఎలాగ ఉన్నప్పటికీ మన ముందువారిని గురించి తెలుసుకుందామనే కుతూహలం ఎందరికో ఉంటుంది. తెలుసుకోగలిగినవారు వీలయినంతా తెలుపటానికి ప్రయత్నించవచ్చు. అయితే, ఇన్నివిధాలుగా మారిపోతున్న ప్రపంచాన్ని వదులుకుని గతంలో మునిగిపోదామనుకోవటం అతిముఖ్యమయిన బాధ్యతని వదులుకొన్నట్టే. అందుచేతనే, మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని గురించి రాయటానికి ఇంకా ఎందరో పూనుకోవాలని శ్రీ శంభూప్రసాద్ గారు ఎప్పుడూ అంటూ ఉండేవారు. సాంప్రదాయకంగా ఒక రకం పాండిత్యానికి అలవాటుపడిన రచయితలు ఈ పని చెయ్యటంలో అంత ఆసక్తి చూపించకపోవచ్చు. ఆసక్తి కలవారు ఎందరో తెలుగులో రాయటానికి ముందుకి రాకపోవచ్చు. కొన్ని దశాబ్దాల ముందుకన్నా నేడు అన్ని దినుసుల విద్యాభ్యాసానికి అవకాశాలు బాగా పెరిగిపోయి వర్తమానకాలానికి సంబంధించిన విషయాలని చర్చించే వేదికలు కొన్ని ఏర్పడటంచేతకూడా ఈ రకం చర్చ పత్రికలలో తగ్గిపోవచ్చు.

కొంతకాలంగా తెలుగుప్రజల జీవితంలో పెద్ద సంక్షోభం ఏర్పడింది. వారు ఎన్నో కష్టాలకి గురి అవుతున్నారు. అధికారంలో ఉండి తగిన నిర్ణయాలు తీసుకోవలసినవారు తమ బాధ్యతని పూర్తిగా విస్మరిస్తున్నారు. వారి ధోరణి ఏ మాత్రం ఆశాజనకంగా లేదు. ఆంధ్రపత్రికని తెలుగువారి జీవితంలో ఒక భాగంగా తయారు చేసేందుకు ఎప్పుడూ కృషిచేసిన శ్రీ శివలెంక శంభూప్రసాద్‌గారి భావాలని కొన్నిటిని తెలుగువారికి ఈ సందర్భంలో గుర్తు చేస్తున్నాము. పరీధావిలో అలుముకున్న చీకట్లు ప్రమాది సంవత్సరంలో తొలగిపోవాలని ప్రార్థిస్తున్నాము.

ఆంధ్రపత్రిక ప్రమాది సంవత్సరాది సంచికకి తమ రచనలు, చిత్రాలు మొదలయినవి పంపినవారందరికీ మా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. ఇకముందుకూడా ఇప్పటిలాగే రచయితలు, రచయిత్రులు, చిత్రకారులు ఆంధ్రపత్రికకి తమ రచనలు, చిత్రాలు పంపి మాతో సహకరిస్తారని ఆశిస్తున్నాము.



తెలుగు వెలుగుల తొలియుగాది! జయోస్తు!

శ్రీమతి లీలావతి

ఆది యుగాది వీవు తెలుగమ్మ వినూత్న స్పృహాప్రవేశ, భా
గ్యోదయ మబ్బువేళ, విరి కోయిల పాటల స్వాగతాల—ఆ
హ్లాదము కూర్చుమోయి! తెలుగన్నల తీయని జీవితాలలో
మోదము నించి, అభ్యుదయముల్ విలసిల్ల—ప్రమాది వత్సరా!

కలుగు ప్రమాదముల్, తొలగు
గావుత నీ దయ నో మహాత్మ! నీ
వెలుగులు సోకి మా తెలుగు
వీరుల త్యాగము సార్థకమ్ము గా—
వలె, బ్రతుకుల్ తరింపవలె,
వాంఛితముల్ ఫలియింపగా వలెన్
వలసిన కోర్కెలిచ్చు, భగ
వంతుడ వీవె—ప్రమాది వత్సరా!

తెలుగు తరితీపి చలువ వెన్నెలల పాట
కోటి మధురోహ లొలికించు కోకిలమ్మ
తీయనౌ గొంతులో సాగి దిశల కెల్ల
పంచుగావుత 'జై ఆంధ్ర' వైభవమ్ము


చేయుట కేమిలే చేసిన బలిదాన—
ముల్ త్యాగముల్ వ్యర్థ పుచ్చుకుండ
వేయుట కేమిలే వేసిన పథకాలు
కాగితాలనె బూజు కట్టుకుండ
పండుట కేమిలే పండిన ధాన్యాలు
గోడౌన్ల విలవారి కుళ్ళకుండ
పలుకుట కేమిలే పలికిన బాసలు
మరపు శ్మశానాల మసల కుండ

వెడలి ముందుకు వెనుకంజ వేయకుండ
తెలుగు సోదరుల వెలుగులై విలువ వలయు
నీ కటాక్ష వాల్లభ్య నందిప్తి కతన
తెలుగు వెలుగుల తొలియుగాదీ! జయోస్తు!

శ్రీశైల మల్లేశు సిరిసొంపైన పాటల్ని
విందు తెలుంగు చక్కందనాలు
విజయవాటిక లోన వెలసిన దుర్గమ్మ
చూపు తెలుంగుల శౌర్య గరిమ
భద్రాద్రి రామన్న వాత్సల్య దీప్తిలో
వరువులెత్తు తెలుంగు పరిమళాలు
తిరుపతి వేంకటేశ్వరు విందు కొలువులో
పరచికొను తెలుంగు ప్రాభవాలు

మరలి యొకమారుగా పొంగి పొరలి పొరలి
వింత తాకుల మాదు తెలుంగు పేర్మి
భవ దపార కృపా పరిపాలనమున
తెలుగు వెలుగుల తొలి యుగాది! జయోస్తు!

ఎవ్వని బాణ మామ్రసుమమెవ్వని చాపము కింశుకంబు, తా
నెవ్వని నారి తేటికుల మెవ్వని తెల్లని గొడ్గు చందురుం
డెవ్వని దంతి మారుత మదెవ్వని వంది జనంబు కోకిలం
బవ్వల రాజు చైత్రయుతుడై యిడు గావుత శోభనంబులన్



హిందూ దేవాలయములను స్థూలముగ ద్వివిధములుగ విభజింప వచ్చును. (1) గుహాలయములు, (2) రాతిగుళ్ళు. గుహాలయములు కడు ప్రాచీనములు. వీని సంఖ్య యత్యల్పము. ఇవి పర్వత సానువులను తొలిచి చేయబడినవి. ఇందు సుప్రసిద్ధమైనవి మహారాష్ట్రములోని యెల్లోర యెలిఫెంటాలయందు గానవచ్చుచున్నవి. ఇందలి శిల్పములు లోకమున సాటిలేనివి. ఆంధ్రప్రదేశమందును తదితర దాక్షిణాత్య జనపదములందును గుహాలయములు పెక్కు తావుల గలవు. ఆంధ్ర ప్రదేశములోని గుహాలయములలో బెజవాడ చెంతనుండు ఉండవల్లి మొగిలిరాజపురములందుండునవి యెన్నిక కెక్కినవి. అందలి శిలామయ ప్రతిమల సౌందర్యము శిల్పకళా కోవిదుల మెప్పునకు పాత్రమైనవి. వీనిని గాంచియే పల్లవరాజు మొదటి మహేంద్రవర్మ ద్రావిడ చోళ దేశములం దనేక స్థలములందు కొండలను తొలిపించి గుహాలయములను నిర్మించెను. దాక్షిణాత్య గుహాలయములలో గొన్నిటియందు చిత్తరువులు గలవు. ఇప్పటి తిరుచిరాపల్లి జిల్లాలోని సిత్తన్నవాసల్ గుహాలయమున చిత్తరువులు గలవు. ఆంధ్రప్రదేశ కర్నూలు మండలములో నడవి సోమపల్లె సమీపమున నల్లమలారణ్యమధ్యమున నేలేరు దక్షిణ తటమున నుండు కొండ యుత్తర ముఖమున తొలిచియుండు గుహాలయం దొకదాని యాచ్ఛాదనాంతర్భాగము మీద భారత యుద్ధ కథ చిత్రింపబడియుండెను. ఈ చిత్రములలో జాలభాగము శిలాతలము పెకిలిపోవుటవలన నాశమందిపోయినను నొక మూల పద్మవ్యూహమును సైంధవ వధయు నింకను నిలిచియున్నవి. ఈ గుహాలయములు తపోధ్యాన నిరతులగు మునుల కాశ్రయములై యుండెను.

రాతిగుళ్ళు భరతఖండ మందెల్ల యెడలను గాన్పించుచున్నవి. ఇవి మన దేవతలలో ప్రఖ్యాతుల కంకితము చేయబడియున్నవి. మన దేవతలు మూడుకోట్లు. వీరి సంఖ్య తగ్గదు. హెచ్చదు. వీరియందు జనాసంఖ్యాక నామధేయులు పేరుగలవారు కొందరే. వీరు గూడ యెల్లప్పుడును నొక్క తీరుగ ప్రజాదరమునకు పాత్రులై యుండలేదు. కాల ధర్మము ననుసరించి వీరి మహాత్మ్యము మారుచు వచ్చినది. వైదిక కాలమునందు ప్రఖ్యాతులై యుండిన దేవత లిప్పుడు మరుగు పడి విస్మృతులైపోయిరి. అప్పుడు మూలలయం దణగియుండిన వారి ప్రఖ్యాతి మతిశయమునకాగా వారు ముందుకు వచ్చి యిప్పుడు సర్వత్ర పూజనీయులై వర్తిలుచున్నారు. వీరి కంకితములైనవే యిప్పటి దేవాలయములన్నియు. దేవత లెందరైననేమి? దేవాలయము లెవ్వరి కొరకు నిర్మింపబడిననేమి? వారందరును త్రిజగదధినాయకుండైన పరమేశ్వరుని యంశావతారులే. అతడు స్వయంభువు. ఆది మధ్యాంత రహితుడు, నిత్యుడు, సత్యస్వరూపుడు, సర్వభూతములకధిపతి, సర్వాంతర్యామి, సర్వజ్ఞుడు, సర్వశక్తి సంపన్నుడు. అతడే జగత్కారణ భూతుడు. అండపిండ బ్రహ్మాండాత్మకమైన నీ ప్రపంచమంతయును నతనియందే యిమిడియున్నది. అద్వైతు లతనిని నామరూప గుణ రహితుడైన బ్రహ్మమందురు. వైష్ణవులు సకల కల్యాణ గుణ సంపన్నుడైన విష్ణువందురు. శైవులు శంకరు డందురు. జగత్కారణభూతుడు పురుష స్వరూపుడు కాదనియు స్త్రీ యాకారిణియగు జగన్మాత యాదిశక్తి యనియు నామెయందు బ్రహ్మ విష్ణు మహేశ్వర స్వరూపులైన ముమ్మూర్తు లుద్భవించిరనియు గొందరు పల్కుదురు. ఏ పేరుతో పిలిచిన నేమి? జగత్తునకంతటికి కారణ భూతమగు శక్తి యొక్కటియేయని హిందువుల నమ్మకము. కావున భక్తితో నే దేవాలయము నందే దేవుని కర్చ చేసినను నది యా పరమాత్మకే చెందగలదని వారి దృఢ విశ్వాసము. ఈ విషయమునే సర్వ దేవ నమస్కారః కేశవం ప్రతిగచ్ఛతి యను మన సంధ్యా వందన వాక్య ముద్ఘోషించుచున్నది.

దేవాలయ నిర్మాణము పుణ్యకార్యము. అందువలన పాపక్షయ మగుటయేకాక, దేవాలయ నిర్మాతలకును వారి పెద్దలకును పుణ్యలోక ప్రాప్తి కలుగునని మనవారి విశ్వాసము. మరియు నిది సప్త సంతానములలో నొకటి. తన్మూలమున తన్నిర్మాతల పేరు లోకమున చిరస్థాయియై నెలకొనునని వారు తలచిరి. దేవాలయ నిర్మాణ కార్యము నొక కట్టడమును గట్టించి యందు దేవుని శిలామయ ప్రతిబింబమును ప్రతిష్ఠించుటతో సరిపోదు. అందు నిత్య నైవేద్య ధూప దీపాదులు నడచుటకును దేవుని రంగరంగ వైభవములు నిరవధికముగ సాగుటకును తగు యేర్పాటులు గావించిననే పూర్తియగును. దేవాలయ నిర్మాతలే కాక ఇతరులును నిత్య నైవేద్య పూజాదికములు నడుపుటకే కాక ఖండ స్ఫుటిత జీర్ణోద్ధారణ నవ సుధా కర్మలకు భూదానాదులను జేయుచుండినట్లు శాసనములు దెల్పుచున్నవి.

మనవారు దేవాలయములను నిర్మింప నారంభించినప్పుడు రాజమందిరములను దృష్టియందుంచుకొని నిర్మాణ కార్యమును కొనసాగించిరి. సామాన్యులైన రాజులును దేశాధిపతులును నివసించుట కొరకు మహా ప్రాసాదములను నిర్మించుకొందురట. ఇక త్రిజగన్నాథుడైన పరమేశ్వరుని మనికి వానికి తగ్గునా? వానికన్న మిన్నగాకున్న తత్తుల్యముగ నైన నుండవలదా. కావున దేవాలయములకు రాజమందిరములు మేలు బంతులైనవి. ఈ విషయము కోవెల శబ్దమువలన వ్యక్తమగుచున్నది. 'దేవాలయాహ్వయంబులు కోవెల యన దేవళంబు గుడినా వెలయున్' అని యాంధ్ర నామ సంగ్రహము. మన కోవెల ద్రావిడ కోయిల్ శబ్దభవము. కోయిల్ సమస్తపదము, కో + ఇల్ అను మాటల కూడికవలన నేర్పడినది. కో యన రాజు, ఇల్ అన మందిరము—కోయిల్ అన రాజమందిరము. అరవమున రాజమందిరమువలె దేవాలయమును గూడ అరణ్మనై నామము చెల్లును. తెనుగు నగరని పేరు. కావున దేవాలయము చుట్టునుండు ప్రాకారమునకు కోట యని పేరు కలిగెను. విజయనగరమువంటి మహా రాజధాని నగరములు సప్త ప్రాకార పరివేష్టితములు. అట్లే శ్రీరంగనాథుని నగరమైన శ్రీరంగము చుట్టును నేడు ప్రాకారములు. రాజమందిరమునకు వలె కోవెలకును నాలుగు దిక్కుల నాలుగు ద్వారములును వానిపై గోపురములును గలవు. దేవాలయ దృష్టిని పరికించిన నీ గోపురముల యునికికి గారణము తెలియరాదు. రాజమందిర దృష్టిని చూచిన నవి రాజమందిర రక్షణార్థము నిర్మింపబడిన గోపురములని తెల్లము కాగలదు. దూరమునుండి వచ్చు

శత్రువుల యాగమనమును కనుగొనుటకును ఎత్తైనంతటనె యున్నత స్థానమున నిలిచి వారిపైని ఆయుధ వర్షము గురిపించి వారిని రూపుమాపుటకును నవి యాద్యమున నిర్మింపబడెను. మహమ్మదీయ యుగమున మన దేవాలయములు కొన్ని ప్రజలకు శరణ్యమై యుండెనని చరిత్ర గ్రంథములవలన దెలియుచున్నది. రాజమందిరములవలె పెద్ద దేవాలయములందును మజ్జన భోజన గృహములును నాట్య కళ్యాణ మంటపములును గలవు. రాజ పరివారమువలె దేవాలయ పరివారము డెబ్బది రెండు నియోగములుగ విభజింపబడి యుండెను. ఈ నియోగములలో పౌరోహిత పౌరాణిక గాయక నర్తక శిల్పి చిత్రకారాది పలాసిసి జనులు గలరు. పౌరోహితులు తిథి వార నక్షత్రములు స్వామి సన్నిధిని విన్నవించుట దేవాలయములందు జరుగు ఉత్సవాదులలో పాల్గొనుట వేద పారాయణము సేయుటయు నతని నియుక్త కార్యములు. పౌరాణికుడు వ్యాస విరచిత అష్టాదశ పురాణములను స్వామి సన్నిధి పఠించి యచటికి వచ్చిన వారికి వాని యంతరార్థమును వివరించి చెప్పువాడు. కవి స్వామివారి యంకమాలికను రచించి పఠించువాడు. గాయకులలో వాగ్గేయకారులును వివిధ వాద్య విద్యా కుశలులును గలరు. వీరు స్వామివారి యాలయమున గూడి స్వామిమీది కీర్తనలు బాడుచు మృదంగ వీణా వంశికాహాళాది వివిధ వాద్యములను మ్రోయించు వారు. నర్తక నర్తకీ జనులు స్వామి సభా మంటపమున గొలువైన యపుడును పక్షోత్సవ మాసోత్సవ బ్రహ్మోత్సవాది సమయములందు ఊరేగునపుడును వారి ముంగట నాట్యము సేయువారు. కొన్ని యాలయములందు గాయక గాయకులును నర్తక నర్తకీ జనులును మేళములుగ విడువడి వంతుల ప్రకారము స్వామివారి సేవయందు పని గొనువారు. ఒక్కొక్క మేళమందును పాత్ర యొకర్తుకయు వైణిక వాంశిక మార్దంగికాది వాద్య విద్యా విశారదులును నుండువారు. శిల్పి చిత్రకారులు దేవాలయ నిర్మాణమప్పుడును నలసని ప్రతిమలను చిత్రవులను దయారు సేయువారు. వీనిని గూర్చి యిచ్చట నొక మాట చెప్పవలసియున్నది. ఇవి కేవల మలంకారార్థము సమకూర్చినవి కావు. వీని ముఖ్య ప్రయోజనము మత ప్రచారము. జన సామాన్యమున విద్యావంతుల సంఖ్య తక్కువ. వ్రాయ చదువ నేర్చిన వారు వేయింట కొక్కరు. గ్రంథములను జదివి మత విషయములను గ్రహించుట వారికి సాధ్యముగాదు. కావున మత విషయములను ప్రతిమా ప్రదర్శన మూలమునను చిత్ర పటములవలనను జన సామాన్యమున కెరుక పరచుటకొరకే యివి యందు సమకూర్చబడినవి. మన దేవాలయముల గోపురములమీదను విమానములయందును కుడ్యోపరితలములను గానవచ్చు చక్కడపు బొమ్మలును మంటపాంత రాచ్ఛాదనములపై చిత్రింపబడియుండు చిత్ర ప్రతిబింబములును మన మత గాథలను భక్తుల జీవ చరిత్రలను ప్రదర్శించునవియే. శ్రీశైలము, తిరుపతి, కాళహస్తి, కంచి మొదలగు పుణ్య క్షేత్రములందిట్టివి విశాలముగ గాన్పించును. కొన్ని దేవస్థానములయందు రామాయణ మహాభారత కథలు చెక్కబడియున్నవి. వాని యుద్దేశము గూడ వానిని జన సామాన్యమునకు ప్రదర్శించి చూపుటయే.

దేవుని నిత్య నైవేద్యములకును నంగరంగ భోగములకును దేవాలయ నిర్మాతలేకాక రాజులు, సామంతులు, ధనవంతులు పుణ్యోపలబ్ధికొరకు దేవాలయములకు భూదానాదికములు సేయువారు. సాధారణముగ నీ దానములు నర్చకునకే ధారాపూర్వకముగ దత్తము సేయువారు. ఆ దానములవలన వచ్చు వరుంబడినుండియే యర్చకుడు దేవాలయ కార్యములను నిర్వహించి నిజ జీవయాత్రను సాగించుకొనవలసి యుండెను. దేవస్వమునకును నర్చకస్వమునకును భేదముండెడిది కాదు. క్రమముగ దేవాలయములందర్చకు డొక్కడుకాక పెక్కండ్రుండుట [illegible] వంశ పారంపర్య[illegible] కుటుంబ శాఖయావి యగుటవలన సాధ్యముకం దర్చకుల [illegible] రెండు పురుషాంతరములలో [illegible] సర్వ సాధారణముగ నన్ని దేవాలయములందును [illegible] వేళనె యుండెను. దేవాలయ భూములను [illegible] వించ వచ్చును. [illegible] యప్పగించవచ్చును. [illegible] సేయ వచ్చును. కాని దేవస్వ మెవ్వరి స్వాధీనమునందున్నను [illegible] యార్చనాది కార్యములకు లోపము రానీయక నిర్వహించి [illegible] తప్పిరేని రాజదండనకు పాలగువారు. రాజ కొలువునందొక యమాత్య వర్గమున ధర్మాధికారి యొకడుండెడివాడు. [illegible] సర్వ మరనిచేత [illegible] దేవాలయములకు [illegible] స్థానికులనియు వారి నాయకునకు స్థానాపతియని పేర్లు. స్థానాపతియు స్థానికులును [illegible] దేవాలయమునకు సంబంధించిన సర్వ వ్యవహారములను నడుపుచుండెడివారు. [illegible] వారి తీర్మానములు [illegible] చెప్పుటకు [illegible] క్కులను వ్రాయుటకు గరణములును [illegible] యము లనేకములు శైవ సన్యాసుల [illegible] శైవ మఠాధిపతియైన యాచార్యుడు వారి స్థానాపతి. [illegible] స్థానికులు ఈ శైవాచార్యుల [illegible] రాజులు మున్నగు దానపరులు దానమిచ్చు హిరణ్యోదక ధారాపూర్వకముగ దత్తము సేయువారు.

దేవాలయముల భూస్థితి యల్ప స్వల్పముగాదు. తరచుగ పెక్కు గ్రామములును గాదా చిక్కముగ నొక్కొక్క సీమ. సమస్తమును వానికి [illegible] వచ్చెడిది. దేవాలయము [illegible] వరుంబడియందు కొంత మిగిలెడిది. ఇదిగాక [illegible] యాదయము చేకూరెడిది. [illegible] స్థానికుల [illegible] దేవాలయ శ్రీభండారమున నిక్షిప్తమై [illegible] దేవాలయ భూములను [illegible] చేయు [illegible] నడ్డిగాని [illegible] దేవాలయ [illegible] శ్రీభండారమున [illegible] ధనమును భూములు మొదలైన [illegible] సర్వము నమకూడిన ధనమును [illegible] వినియోగించు వారు. [illegible] రాకట్టు పెట్టని భూములను [illegible] చేసువారు. దేవస్థాన గ్రామములలో [illegible] చుట కొరకు శ్రీభండారమునుండి ధనమిచ్చి చెరువులను [illegible] మత్తు చేయించువారు. [illegible] ప్రదర్శించి బావులను త్రవ్వించువారు. దేవాలయము లిట్లు భూస్వాములై వ్యవసాయమును బనిగొని కృషీవలుల బోషించుటయే గాక [illegible] పాల్యమును [illegible] ముత్సరించెను.

మధ్యయుగమున మన దేవాలయములలో నఖండ దీపముల వెలిగించుట మహా పుణ్యకార్యముగ బరిగణింపబడెను. అఖండదీప దానములను దెల్పు శాసనములు మూరార్ల మన దేవాలయములందు కానవచ్చుచున్నవి. సర్వ సాధారణముగ నివి యన్నియు నేతి దీపములే. ఈ దీపములకు వలయు నేతిని సరఫరా చేయుటకు దాత నియమిత సంఖ్యగల యావులనుగాని గొఱ్ఱెలనుగాని [illegible] మూల్యమును గాని యిచ్చువాడు. తరచుగ గొల్ల బోయ [illegible] జంతుపాలురో, ధనమునో కైకొని నిత్యము దీపములకు వలయు నేతిని సమకూర్చువారు. కాని పెక్కు తావులందు దేవాలయములే పశువులనుగాని, ధనమునుగాని దానముగొని దీపారాధనకు వలసిన నేతిని సమకూర్చెడిది. ఈ కారణముల వలన దేవాలయములు పశువుల మందలను సమకూర్చవలసి వచ్చెను. వీనికి శీలారములని పేరు. ప్రతి దినమును రేపటను మాపటను దేవుని యభిషేకార్థము పాలును సంధ్యా దీపములకు వలసిన ఘృతమును శీలారములనుండి తెచ్చెదువారు. దేవాలయములు పశువుల వృద్ధి నెర్ప

ళించి పశు సంరక్షణ కొరకు గోపాలకులను నియమించి వారి గ్రాస వాసములకు దగిన సౌకర్యములను గల్పించి పోషించవలసి వచ్చెను.

దేవాలయములు విద్యలను కళలను పోషించి వాని యభివృద్ధికి గారణభూతము లాయెను. దేవాలయ పరిజనులలో వాదక గాయక నర్తక శిల్పి చిత్రకారులు గలరని యింతకుముందు చెప్పియున్నాను నిశ్చింతులై జీవనము సాగించుచు నిజ విద్యల నభ్యసించుటకు దగినన్ని సదుపాయములను భగవత్సేవాతత్పరులు గావించినట్లు శాసనములు దెల్పుచున్నవి. పాపలకును మానులకును గాయక పాఠక నర్తక వాద్యకార లకును ప్రత్యేకముగ మాన్య వృత్తు లుండెడివి. వీనికి దేవ బ్రహ్మ దేయములకువలెనె పన్నులు లేవు. కావున కళావంతులందరును దేవా లయముల క్రీనీడ నభివృద్ధి నందిరి. దేవాలయముల చేయు దానము లలో విద్యా దాన మొక్కటి. అది విద్యార్థుల కుచితముగ నన్న పాని యాదుల నొసగి వేద వేదాంగ శాస్త్రాదులను గరపుట నుద్యమింప బడినది. ఈ దాన మూలమున దేవాలయములందు పాఠశాల లేర్పడినవి. కొన్ని దేవాలయములం దొక్కొక్క శాస్త్రము నభ్యసించుటకు ప్రత్యేక స్థానము లుండెడివి. చెన్నపురి సమీపమందలి తిరువతియూరి శివాలయమునందు ప్రత్యేక వ్యాకరణ మంటప ముండెనని యచటి శాసనములు దెల్పుచున్నవి. కొన్ని దేవాలయములందు ఘటికలుండెనని తెలియుచున్నవి. అనంతపుర మండలములోని హేమావతి నగరమందలి సోణంచేశ్వరుని దేవాలయమున మహా ఘటికా స్థానము క్రీ. శ 12వ శతాబ్దియందు వర్ధిలుచుండెను. ఘటికయు విద్యాస్థానమే దీనిని గూర్చి మరియొక సందర్భమున వక్కాణించుచున్నాడను.

మధ్యయుగమున దేవాలయముల కనుబంధములుగ మఠము లుండెడివి ప్రాముఖ్యముగ నివి యన్నియు శైవ సంప్రదాయమునకు జెందినవే. శ్రీవైష్ణవ మాధ్వ సమయములకు జెందిన మఠములు కొన్ని యున్నను వానిని గూర్చి మనకు తెలియ వచ్చు విషయము స్వల్పము. శైవ మఠము లన్నియు, బాశు పత గోళాముఖ ఆర్యాధ్యాయ సంతానమునకు జెందినవి. గోళకి మఠ గురుపుల యాజమాన్యము క్రింద నుండెను. దేవాలయము వలెనె మఠమునకు విస్తారమగు భూసిత్తు లుండెను. రాజులు మండలేశ్వ రులు సామంతులు వీరికి శిష్యులై వీరికి చెప్పు చేతలలో నుండిరి శిష్య వర్గ మొసగిన భూస్వత్తు ననుభవించుచు మఠములందు తపోనిష్ఠాను రతులై యుండలేదు. వీరి సంఘసేవ యద్వితీయము. కుల భేదమును గుర్తింపక యాకలి గొని వచ్చినవారికెల్ల నన్నదానము సేయువారు. వస్త్రహీనులకు వస్త్రము లొసగువారు. మఠములందు వైద్యశాలల నేర్పరచి రోగపీడితులకు నిలయ మొసగి యన్న పానములకు లోటు గలుగనీయక యౌషధముల నిచ్చి రోగ నివర్తియగు వందాక నందుంచు కొని యారోగ్యవంతులైన పిమ్మట వారి వారి స్థలములకు వారి నంపు వారు. కొన్ని కొన్ని మఠములందు సామాన్య వైద్య శాలతోలపాటు గర్భిణీ స్త్రీలకు కాపురు సేయుటకు సూతికా గృహము లుండెడివి. ఇట్టి ప్రసవశాల నొకదానిని స్థాపించి యందు స్త్రీలకు సుఖ ప్రసవ మగు టకు దగు యేర్పాటు గావించితినని కాకతీయ గణపతి దేవుని గురు వగు విశ్వేశ్వర శివ దేశికుడు తన మాల్కాపురము శాసనమునందు వచించియున్నాడు. శైవ గురువులు చేసినన్ని దానము లన్నిటికం టెను విద్యా దానము మిన్నయైనది. శైవ గురువులు వేద వేదాంగ పార గులు, సకల శాస్త్ర విశారదులు. నేటి క్రైస్తవ మిషన్యాటులవలె వీరును దా నేగిన చోట్లయందెల్లను విద్యాశాలలను స్థాపించి విద్యా కాంక్షితుల కెల్ల విద్య జెప్పెడివారు. వీరి మఠము లనేకములు ఘటికా స్థానములై ప్రసిద్ధి నందెను. మధ్య యుగమందాంధ్ర కర్ణాటములలో పెక్కు చోట్ల ఘటికా స్థానములు వర్ధిలుచుండెనని శాసనములు దెల్పు చున్నవి. క్రీస్తు శకము నాలవ శతాబ్ద పూర్వార్ధమున తీరాంధ్రమును పరిపా లించిన విష్ణుకుండి ఇంద్ర భట్టారకవర్మ తాను యథావిధి వినిమాన్

పిత ఘటికా వాప్త పుణ్యోదయుడనని చెప్పుకొనియున్నాడు. ఇతనిచే ప్రస్థాపి తములైన ఘటికలన్నియు నాంధ్ర దేశమందలె వెలయును. క్రీ. శ. 8 వ శతాబ్ద పూర్వార్ధమున వేంగిదేశము నేలిన ప్రథమ జయ సింహ వల్లభుడు ఒకానొక శాసనమునం దసనపురమునం దొక ఘటికా స్థాన ముండెనని చెప్పియున్నాడు. ఇది విష్ణుకుండి ఇంద్ర భట్టారక వర్మ స్థాపించిన ఘటికలలో నొకటి కావచ్చును. కల్యాణి చాళుక్యరాజుల కాలము పశ్చిమాంధ్ర కర్ణాటకములందు పెక్కుచోట్ల ఘటికా స్థాన ములు వర్ధిలుచుండెను హేమావతియందలి సోణంబేశ్వర మహా ఘటికా స్థానము నింతకుముందే పేర్కొనియున్నాను. ఆదోని తాలూకా కుంబళ బ్రాహ్మణ మహా గ్రహారము నం దొక ఘటికయుండెను. కర్నూలు మండలము పత్తికొండ తాలూకాలోని కుంకనూరునందు రామేశ్వర దేవాలయమున మరియొక ఘటికా స్థాన ముండెను మధ్య యుగపు ఘటికలలో నెల్ల సుప్రసిద్ధమైనది యుత్తర కర్ణాటకమున గుల్బరిగె జిల్లాలోని నాగవావియందుండెను.

ఘటికా స్థానము లిప్పటి మన విశ్వ విద్యాలయములవంటి విద్యా సంస్థలు. ఇవి రెండు తరగతులుగా విభజింపబడియుండెనని తోచు చున్నది కొన్ని బ్రాహ్మణ ఘటికలు, మరికొన్ని శైవములవి. ఇవన్నియు నున్నత విద్యాస్థానములే. వీనియందే యే విషయముల నెటు కరపు వారో కనుగొనుటకు తగినంత సాక్ష్యములేదు. కాని నాగవావి ఘటికా స్థానమందలి విద్యా విధాన మచటి శాసనమునం దొక్కించుక వివరింప బడియున్నది ఈ ఘటికా స్థానము క్రీ. శ. 1042 మొదలు 1068 వరకును కర్ణాటాంధ్రములను పాలించిన చాళుక్య చక్రవర్తి త్రైలోక్య మల్లాహవమల్ల బిరుదాంకితుడైన ప్రథమ సోమేశ్వర దేవుని మంత్రు లలో నొక్కడైన మధుసూదనునిచే స్థాపింపబడెను ఇందు రెండు వందల విద్యార్థులు వేదాధ్యయనము సేయుచుండిరి. ఏబది యిరువురు శాస్త్రముల నభ్యసించుచుండిరి ఇందు వేదములను జెప్పుటకు ముగ్గు రాచార్యులును, భట్ట దర్శనమును న్యాయ శాస్త్రమును ప్రభాకర మీమాంసను గరపెడు శాస్త్రోపాధ్యాయులు మువ్వురును గలరు. మరియు నందలి పుస్తక భాండాగారమును పరికించు సరస్వతీ భాండాగారికు లిరువురుండిరి. వీరి గ్రాస వాసాదుల నడుపుటకు దగినంత భూమును నుండ వసించుటకు దగిన వసతి గృహములను నేర్పరచి యిచ్చెను. ఇట్టి యేర్పాటులే హేమావతి మొదలైన ఘటికాస్థానములందును యుండవచ్చును.

దేవాలయము లపుడపుడు న్యాయస్థానముల కరవయ్యెడివి. న్యాయ విచారణకై యిప్పటివలె హిందూ రాజుల పాలనక్రింద నొక ప్రత్యేక శాఖగాని కోర్టులు, న్యాయాధిపతులుగాని, న్యాయవాదులు గాని లేరు. వ్యవహారములు కలిగినప్పుడు తత్సంబంధికులు స్థానిక ప్రభుత్వాధికారిని తమ వ్యాజ్యమును విచారించి పరిష్కారము సేయ గోరువారు. అతడు ధర్మాసనమును సమకూర్చి వారి కా కార్యము నొప్పగించెడివాడు. ధర్మాసనమనగా ధర్మ నిర్ణేతల సభ. వీరు ప్రాము ఖ్యముగా ధర్మ శాస్త్రజ్ఞులైన మహా జనులు. ఈ ధర్మాసనము వారు సర్వ సాధారణముగా దేవాలయ మంటపములందు కొలువుతీరి దేవుని సన్నిధానమందు వ్యవహారములను విచారించువారు. దీనికి కారణము దేవుని ప్రత్యక్షమున నెవ్వరును అసత్యమాడరను నమ్మకము.

మరియు వర్తకుల సమావేశములు తరచుగా దేవాలయముల మంటపములందే కూడెడివి. స్వదేశి విదేశి పరదేశి నానాదేశి యయ్యావళి సంఘ వర్తకులందరును దమ వ్యాపార వ్యవహారములను చర్చించి తీర్మా నించుట కొరకును ధర్మ కార్యములను నిర్వర్తించుట కొరకును దేవా లయ ప్రాంగణములందే సమావేశ మగువారు. పై జేర్కొనిన సార్థ వాహ సంఘములు దేవాలయములందు కొలువుండి తాము దేవాలయ పూజా పురస్కారములను నెరవేరుటకు చేసిన ధర్మములను ప్రక టించు అగము శాసనము లెన్నియో నేటికిని గానవచ్చుచున్నవి.

నృసింహ కవిద్వయము

శ్రీ తేరాల సత్యనారాయణ శర్మ

సంస్కృత భాషకుగాని తెలుగు భాషకుగాని నిజముగా యెక్కువ తోడ్పాటుగలిగి దానికి వాస్తవమైన గొప్ప ఉపకారముగలిగిన దన్నచో కాకతీయులకు పిమ్మట అది నూతనముగా అవతరించిన తెలుగురాజ్యము లందే నని చెప్పవలసి యున్నది. ఇందులో భాగస్వామ్యములై సమకాలములో జీవించిన తెలుగు రాజ్యములు నాలుగు. ఒకటి ప్రతాపరుద్రుని తరువాత నున్న ఓరుగంటి రాజ్యము. రెండు కొండవీటి రాజ్యము. మూడు రాచకొండ రాజ్యము నాల్గవది దీర్ఘకాలము జీవించినది అయిన విజయనగరరాజ్యము. రాజకీయముగా ఇవి వేరైనప్పటికిని భాష, సంస్కృతి, ఆచార వ్యవహారములందు వీటి ఉనికి మొత్తముపై ఒకటియై యున్నందునను, విశేషించి వీటిని పరిపాలించిన ప్రభువులందరు ధనబలము గలిగిన వారై యున్నందునను భాషా వికాసమునకు వీటన్నిటి పోటీ ఒకటి యేర్పడినది. తెలుగు రాజ్యములలో గల ఇట్టి పరస్పర సంబంధములను బట్టి ఏదైనా ఒక భాష లేక సాహిత్య విషయమును ఎత్తవలసి వచ్చినపుడు తక్కిన వాటి చరిత్ర కొంత తెలుసుకొననిదే అది పరిపూర్తి గాజాలదు. అందులో కవి పండితుల విషయమన్నపుడు అది ఒక ప్రాంతమునకో లేక ఒక ఆస్థానమునకో పరిమితమై యుండునది కాదు. స్వల్పకాలపు చరిత్ర గలిగిన దైనను ప్రస్తుతము 'ఓరుగంటిని' పరిపాలించిన ముసునూరి ప్రోలయ — కాపయ నాయకుల కడ పనిజేసిన ఒక అజ్ఞాతకవి మహాశయుని చరిత్ర గురించి కొంత పరిశీలన జేయుదము.

తురుష్కుల దండయాత్ర వలన కాకతీయులు పతనమైన వెంట వారి నాశ్రయించిన కవి పండిత కుటుంబము లనేకము నిరాశ్రయులై తలకొక దిక్కు పట్టవలసి వచ్చినది. అప్పటి రాజకీయ పరిస్థితులను సంపూర్తిగా మనము తెలుసుకొనుటకు అవకాశము లేకపోయినను, ఓరుగంటి పతనము తరువాత దేశమంతయు ఎట్టి ఆపదలకు గురియైనదో, అప్పటి స్థితి గతు లేమిటో, కండ్లకు కట్టినట్లు తెలుపునది ముసునూరి ప్రోలయనాయకుని విలస శాసనము.[1] శాసనకాలమునాటికి ప్రోలయ నాయకుడు తురుష్కులపై కొంత వరకు విజయము సాధించి కోస్తా ప్రాంతములను వారి నుండి విముక్తి గావించి ధర్మ సంస్థాపనకు గడంగినట్లు దాని వలన తెలియుచున్నది.

ప్రోలయ నాయకుని ఈ విలసశాసనము నుండియే మనకు గణిత, వ్యాకరణ, జ్యోతిష, వేదాంత, దర్శన, గురుశ్రుతి, మీమాంసా తర్క, స్మృతి, జ్ఞాన, చిత్రావధాన, సంగీత, సాహిత్య, ధర్మశాస్త్రాది వివిధశాస్త్రములకు చెందిన 72 గురు మహాపండితులు అతని నుండి సముచిత వృత్తులు పొంది ఆదరించ బడినట్లు తెలియుచున్నది. ఇందులోనే భారద్వాజ గోత్రమునకు చెందిన నృసింహకవి యొక్క ప్రశస్తి కూడా చెప్పబడియున్నది.

కాలము చెప్పబడక పోయినప్పటికిని విలసశాసనము క్రీ. శ.— 1340 కు కొద్ది ముందుగనే వచ్చి నట్టిది. ఈ సమయములోనే మనుమ కూడ కాపయ నాయకుడు ఓరుగంటి నుండి తురుష్కులను ద్రోలి, కోస్తా ప్రాంతములతో సహా రాజ్యమును తన అధికారమునకు తెచ్చుకొని ఓరుగంటిని రాజధాని గావించుకొనెను.

ఈ సందర్భములో ఓరుగంటి యందు ఈ నృసింహ కవి జీవించి యున్నట్లు మరికొన్ని గ్రంథములందు చెప్పబడినది. దీని బట్టి నృసింహకవి నామముతో నున్నవారు ఒక్కరా లేక ఇద్దరా అను ప్రశ్న గలుగుట సహజము. ఆయా ఆధారములను బట్టి వీనిని కొంత విపులముగా పరిశీలింపవలసి యున్నది.

విలసశాసనములో కవిపేరు, గోత్రాంతము, తక్కిన విషయములు లేవియు చెప్పబడలేదు. కాని ఓరుగంటి శాసనములో కవిపేరుతో పాటు అతని విశిష్టత పూర్తిగా చెప్పబడినది. కొన్ని పద్యములు చెప్పబడినవి. ముఖ్యముగా ఇతను కాకతీయ చరిత్ర రచయిత. దీని బట్టి ఇతడు కాకతీయులకు రాజగురువుగా నున్న విశ్వేశ్వర శివాచార్యుల పుత్రుడై యుండునేమోనని భావింప వలసి యున్నది.[2]

ఇక విలసశాసన మందు కానవచ్చు నృసింహ కవిని వాఙ్మయ పరిశోధకులిట్లు గుర్తించిరి. లభించిన కృతులను బట్టి ఇతడు 'కాదంబరి' అను నాటకమును సంస్కృత మందు రచించెననియు ఇతని సోదరుడైన విశ్వనాథకవి 'సౌగంధికాపహరణ' మను నాటక మొకటి రచించె ననియు, వీరిరువురును ఓరుగంటి ప్రతాపరుద్రుని కొలువులో నున్న 'విద్యానాథకవి' సోదరుడైన ప్రఖ్యాతుడైన గంగాధర మహాకవికి పుత్రులనియు గుర్తించిరి.[3] ఇదే విషయమును వారు శ్లోకములతో సహితము ఇట్లు చెప్పబడినది.

'జాతాశ్చ వత్స యద్వంశే కవికులం నిత్యోద్యత
ధ్యర్జితం, సర్వం యచ్చిత్రదాని జగతి
యస్మిం శివా దేవతా! తత్రాసీ ద్విమల పద్మనాభ
తనయో గంగాధరః పండితః, భ్రాతా
శృత్వా విశేష విశ్రుత యశ స్సాహిత్య సాహిత్యభూః.
'శాస్త్రేషు మధ్యమః' ఎత్రతో నరసింహ ఇతిరితః
విశ్రుత వ్యతు కార్యస్య స్ఫుతేరి ధ్యవధారయ.'

(కాదంబరీ నాటకము).

ఇక సౌగంధికాపహరణమునుండి విశ్వనాథకవిని గురించి కొన్ని వివరము లిట్లు తెలియుచున్నవి.

---

1. E. P. Ind. Vol. 32. P. 239. to 268 మరియు భారతి మార్చి, 1942.
2. S I I, Vol, X No, 395 pp. 205-209 and A.P A.S. 9, P. 43-46.
3. History of clasical sanskrit literature by late sri M, Krishnamachariar, P, 652.

'నామవన్నా కవే మదాక సుధురా శల్యాత్త చిత్రం కిము
ప్రత్యా [illegible] ప్రకటాం [illegible] గుణశిష ప్రసార [illegible] సుధీః
వేదశ్చంద్రముఖీ కరాంగుళి [illegible] సంగమ్య [illegible]
వాణోయుక్తి సహోక్తి సర్నిల సుధా పమ్మాన దుమ్మాధురం'
'విశ్వనాథ నతిఖ్యాత కవి రస్తి యశస్వయః
ఇకాంగన పురస్త్రంప విదుషాం సర్వభూషణం'.

(సౌగంధికాపహరణము).

కంపరాయ చరిత్రమును రచించిన గంగాదేవి ఈ విశ్వనాథ కవిని ఎట్లు ప్రశంసించినది.

'విరంచి విజయాఖ్యా ప్రాయా విశ్వనాథ కవీశ్వర.
దుష్ప్రాపాపాతాళ్వర్యజ్ఞం నమింధే మహా[illegible].'

(మధురా విజయము).

నృసింహకవి వ్రాసిన [illegible] శాసనమందు భారద్వాజ గోత్రమునకు చెందినటువంటి విశ్వేశ్వభట్టుకవి మొకరు గనిపించు చున్నారు. అసలు ఈ ముసునూరి నాయకులకు విశ్వేశ్వర శివాచార్యులన బడు ఒక ప్రధాన గురువు సహితము వున్నట్లు అని తెల్లి కలువచేరు శాసనమునుబట్టి తెలియుచున్నది. క్రీ. శ. 1355 లో కోడభక్తి రాజు చేత కంద్యకోలను అను గ్రామమును సహితము విశ్వనాథుడను శివాచార్య గురువు దానము గ్రహించిరి. వారి [illegible] కౌశిక గోత్రము.[4] మొత్తముపై ముసునూరి నాయకులకు గురువుగా నున్న విశ్వేశ్వర శివాచార్యుడు గాని లేక విశ్వనాథుడు గాని ఒక్కరే అని చెప్ప వచ్చును. అట్లే భారద్వాజగోత్రమునకు చెందిన విశ్వేశ్వరభట్టు గాని లేక విశ్వనాథకవిగాని ఒక్కరే యైయుండునని భావింప వచ్చును. కాల మునుబట్టి వీరందరు భిన్నులని భావించుటకు ఎట్టి అవకాశము గని పించుట లేదు.

ఇంకొక ముఖ్య విషయ మేమన సౌగంధికాపహరణ కర్తయైన విశ్వనాథకవియే రాచకొండ రెండవ సింగభూపాలుని కడనున్న విశ్వేశ్వర కవిచంద్రుడనియు డా. వి. రాఘవన్‌గారు గుర్తించి కొన్ని సాక్ష్యములను చూపి యుండిరి.[5] ఇందులో ఒకటి విశ్వేశ్వర కవిది, విశ్వనాథునిదిని భారద్వాజగోత్రమే అగుట, ఇంచుమించుగా వీరి కాలము సహితము ఒకటే యైయుండుట, ముఖ్యముగా బిట్రగుంట శాసనమునుబట్టి వీరందరును విద్యారణ్యుల కుటుంబములోని వారే అగుటను బలపర్చ దైనదిగా వారు చూపి యుండిరి.[6]

రాచకొండలోనున్న విశ్వేశ్వరకవి చంద్రుని 'చమత్కారచంద్రిక' ఒకటి ముద్రణయై యున్నది. ఈతడు రచించిన తక్కిన కృతు లేవియు బయల్పడి యుండలేదు. అయినను చమత్కారచంద్రికను బట్టి ఈతడు భారద్వాజాన్వయుడనియు, గురువు కాశీశ్వర మిశ్రు డనియు తెలియుచున్నవి.[7] ఇక గంగాధర మహాకవి పుత్రుడు, సౌగంధి కాపహరణ కర్తయగు విశ్వనాథకవియు, చమత్కార చంద్రికాకర్త విశ్వేశ్వరకవి చంద్రుడు ఒక్కరే నన్నచో ఉభయ గ్రంథములను రచిం చిన వారు సహితము ఒక్కరే కావలసి యున్నది. అప్పుడు ఈ రెండిటి శైలినిబట్టి కొంతవరకు వూహించి చెప్పవచ్చును. సాక్ష్యము అంతగా పరిపోక పోయినప్పటికిని సౌగంధికాపహరణము ముద్రణమైనచో ప్రస్తుత మున్న కొంతవరకు పరిష్కారము గావచ్చును.

పై పద్యములో నేనొక గంగాధర మహాకవి పుత్రుడైన నృసింహకవి, [illegible] [illegible] [illegible] అందును—వారి కాకతీయ నాకర్తైన వారు [illegible] కవి నృసింహ కవి [illegible] [illegible] ఈ ఇరువురి కాలములో సహితము కొంత [illegible] [illegible] [illegible] పోలుసంపిరో [illegible] నృసింహకవి [illegible] 'సిద్ధేశ్వరదాభిదానః' అను రెండవ ప్రతాపరుద్రుని కాలము నాడే తెలియుచున్నది. ఇందులో ప్రతాపరుద్రుని పేనాగజములను మదయు పర్వతములతో పోల్చుటను చూడవచ్చును.

'అవ్యాదుర్వి [illegible] సకలా న్యగ్రహీ [illegible]
విద్యాకాలే విదిత వినయా వీరరుద్రాభిధానః
యస్యాత్రాకాలే [illegible] హతి హో యస్యసేనా గజానాం
మధ్యే కశ్చ స్కలయా [illegible] నాలు [illegible].'

అన్నిటి కంటె ముఖ్యమైనది ఈతడు ఒకే దినములో పదివేల వర్ణలతో 'కాకతీయ చరిత్ర గ్రంథమును' రచించెనట [illegible] యము ఓరుగంటి కోటలో ఉత్తర ద్వారముపైనున్న ఈతని శాస నమందు చెప్పబడినది.

'బుక్కా యాదవితా [illegible] యెహాశిక స్థాయసి
శాస్త్ర గ్రంథ కృతా నృసింహ కృతినా ప్రాప్తంధి గన్నచ్ఛిదా!
అహ్నైకే నహి కాకతీయ చరితే తేనాపి [illegible] కృతాః
కాష్ఠాపాలు [illegible] [illegible] యశ వర్ణేణ సర్వాః కృతాః.'

కాకతీయ చరిత్రముగాక ఈతడు సిద్ధేశ్వరాభ్యదయము, ఋగ్వేద వ్యాఖ్యయు, మలయవతి గద్యకావ్యము, నంది గ్రంథ మొకటియు రచించెనని అక్కడనే గల సిద్ధేశ్వర, ఉరుసు గుట్టలపై నున్న ఈతని శాసనము లందు చెప్పబడినది. ఇందులో ఇటీవల రాష్ట్ర పురావస్తు శాఖ వారిచే ముద్రింపబడిన 'సిద్ధేశ్వరాభ్యదయము' దప్ప తక్కిన కృతు లేవియు ఈతనివి లభింపలేదు. [8] సిద్ధేశ్వరాభ్యదయము సహితము ఒక శిలపై చెక్కబడియే యున్నది.

పరిశోధకుల కృషి ఫలితముగా ఇటీవల సిద్ధేశ్వర గుట్టపై ఆంధ్రదేశ వర్ణనతో ప్రారంభింపబడి 37 పంక్తులలో విరళ్వమై ముగా చెప్పబడిన ఒక శాసనమును సహితమును గుర్తించియుండిరి. కాలగతికి మార్పు చెందని రీతిలో తన రచనలన్నియును రాళ్లపై చెక్కించు నృసింహకవి ఆచారమును బట్టి బహుశా కాకతీయ చరిత్ర నృసింహకవి ప్రారంభ రచన ఇదియే కావచ్చునని తలచుట జరుగుచున్నది.

---

(4) భారతి Vol. VIII జూలై 1931

5. Annals of the Bhandarkar. Vol. XVI. P. 131-139 and T.S.V. Vol. I P. 51 to 56.

6. EP Ind Vol. III. pp. 21 ff.

(7) 'అథాచాక్ష్మ మస్మదా చార్యై: కాశీశ్వర మిశ్రై రనమీ మాంసాయాన్. (చ. చం. పిలా 5).

8. A. P. Govt. EP. Series No. 2. 1965.

నాటిని నరిశోదరి మొదలైనవాటి ప్రముఖ్యమును బట్టి దీని పూర్వ భాగమును ఇక్కడ పొందుపరముట జరుగుచున్నది.

ఆంధ్రా స్సన్తి గరీయాంసః
కాంచన చ్ఛాయ శాలయః
యథా హాటక శైలస్య
కటకా రత్న శాలినః.

కేదారా యత్ర శాలీనాం
తరంగిత జలాంతరాః,
కృష్ణం గచ్ఛాయ హారీతా
యథా జల నిధేస్తటాః.

శాలి సంరక్షిణీ హస్త
తాళైకంకణ నాదితైః
త్రాసితాః కీల గచ్ఛన్తి
యత్కీరా స్సద్గిరా జితాః.

అప్పటికే తెలుగునాడు వరి పంటకు ప్రసిద్ధిగా నున్నట్లున్నది.

రసాల సాల హింతాల
తాల కేతక కేతనే
కాంతారే యత్ర కాంతానాం
జాతః శృంగార సంగరః.

రసాల హేలా సంధ్యేన
ఘనే నాంధ్రీ కృతా దృశః,
అలీనాం యత్రవో! హంత!
లక్షయంతి నగేహి నాః

శంఖ కంకణ జాలస్య
లలనా కర వేంగినః
కళేన యత్ర నాదేనా
కల హంసాః శతం జితాః.

లక్ష్యంతే యత్ర విచితా
లక్ష్య శః శాలి రాశయః
గేహం కణ్వే యథాకాశే
తటిత్కాంతి ధరా ఘనాః

ఏకా స్త్వేక శిలా ఖ్యాత
నగరీ యా గరీయసీ
సాగరాం తాం ధరాం కృత్స్నాం
శ్రితా కాంత్యా నిరీక్ష్యతే.

కాంతాయా ఘ్నంతి యత్కాంతాః
కాంతానాం హృదయం దృశా
కాంతాయా ఘ్నంతి యత్కాంతాః
కాంతానాం హృదయం దృశా.[9]

నృసింహ కవి సిద్ధోద్వాహ మొక చిన్న కల్పిత గాథ. ఒకానొక సిద్ధ యువతీయువకుల ప్రేమగాథ, వివాహ వర్ణనము లందు చెప్ప బడినవి కవి దీని కెట్టి పేరును బెట్టి యుండ లేదు. సందర్భమును బట్టి దీని కిట్టి పేరు సంపాదకులే బెట్టి యుండిరి. శైలి దెలియు టకై రెండు శ్లోకము లిచట జూడవచ్చును. సిద్ధ యువకుని వర్ణన.

"కాళే తావతి కాకపక్షక రుచిః నోన్నద్ధ చూడామణి
ర్విభ్ర న్మౌక్తిక కుండలే శ్రవణయోః కో౽ప్యాగతో బాలకః
నక్షత్ర ద్వయ మధ్యపాతి శశినో బింబం పురోంగారకం
వ్యాకుర్వ న్వదనశ్రి యేన్దు వదనే త్వామా హ్వాయ త్యంభ్రమా"త్

నాయికా విరహ వ్యథః—

"ప్రాసాదే క్షణ మంకణే క్షణ మతో లీలా సరస్యాం క్షణం, క్రీడా పర్వత కేక్షణం ప్రియ సఖీ సం లాప గోష్ఠ్యాం క్షణమ్, శయ్యాయాం క్షణ మంతరేక్షణ మథ ద్వార్వేది కాయాం క్షణం, సాత్వామేవ విచిన్వతీవ బహుధా జాతారతిర్వర్తతే!!"

మొత్తముపై కవి ద్వయములోని నృసింహ కవు లిరువురును గీర్వాణమందు ప్రౌఢ కవి పుంగవులే. అందులో ఒకరు విద్యానాథ మహాకవికి దగ్గరి బంధువైన గంగాధర మహాకవి పుత్రుడు. మరొకరు కాకతీయులకు రాజగురువైన విశ్వేశ్వర శివాచార్యునికి పుత్రుడు. విశేషించి రెండవ వాడైన నృసింహకవి తక్కిన నాటితోబాటు అమూల్య మైన ఒక చరిత్ర గ్రంథమును తెలుగువారికి రచించి యిచ్చుటకు ప్రయత్నము గావించిన వాడు.

9. EP. Ind. Vol. XXXVI. 209-216.

ఆధునిక యుగము - గాంధీసాహిత్యము

శ్రీ నిడుదవోలు వెంకటరావు

శ్లో॥ శాంతం సాంతం నితాంతం నిఖిల జన మనోహ్లాదయంతం విభాంతం
కారాగారే వసంతం సమధిక తపసా జ్యోతిషా దీప్తిమంతం
ధర్మాహింసాది బీజాన్ సకల జన మన క్షేత్ర నిక్షిప్త వంతం
స్వాతంత్ర్య జ్యోతి మెంతం ప్రణమత సతతం గాంధి దేవం మహాంతమే

శ్లో॥ గంభీరాకార వైదేశిక వసన మహా యంత్ర సంతాన సంప
ద్వారీ కర్తుం సమర్థమ్ సమధిక చరఖా చక్రరాజం వహంతం
ఖాదీ వస్త్రేణ బాంతం కర కమల లస ద్దారు కార్పాస శంఖం
బిభ్రంతం గాంధిదేవం ప్రణమత సుగదా ధారిణం ధన్వినంతం
(గాంధీ అష్టకము [1])

ఆధునిక యుగమువ—ద్వితీయ ఘట్టము. అద్వితీయ ఘట్టము, గాంధీ సాహిత్యమే. అయినను ఈ సాహిత్యమునకు పూర్వ రంగము గలదు. అది ఆంధ్రదేశమునకు ప్రత్యేకముగా సంబంధించిన రాజకీయోద్యమము.

వందేమాతరోద్యమము

ఆంధ్రదేశములో ప్రథమముగా రాజకీయ సంచలనము కలిగించినది వందేమాతరోద్యమము. దీనికి స్వదేశీ ఉద్యమమని నామాంతరము గలదు. ఈ ఉద్యమము మొదట వంగదేశమున (బెంగాలు) క్రీ. శ. 1907 లో ప్రారంభమైనది. ఆనాడాంగ్ల పాలకులకు కేంద్ర రాజధాని వంగ దేశమున కలకత్తా (కాళీ ఘట్టము) నగరము. ఆంగ్లేయాధికారము కరడుగట్టిన కర్జను రాజ్యప్రతినిధి (వైస్‌రాయి)గా నున్నప్పుడేకైకముగానున్న వంగ రాష్ట్రమును రెండుగా విభజించినాడు. ఈ విభజనలో వంగదేశీయులు దాస్యాంధకారమునుండి మేల్కొనినారు. వారిలో స్వాతంత్ర్య వాంఛ పొడ సూపినది. అదియే భావి భారత స్వాతంత్ర్య సమరమునకు నాందీ ప్రస్తావన గావించినది. వంగదేశీయులలో విభజనవల్ల తీవ్రాందోళనము బయలుదేరినది. దానికి స్వరూపము నిచ్చిన వాడు బంకించంద్ర చాటర్జీ. [2] ఈతడు "ఆనంద మఠ" అను నవల వ్రాసి, ఆ నవలకు ముఖబంధముగా పై క్రింది జాతీయ గీతమును వ్రాసినాడు. [3]

వందేమాతరం—
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్య శ్యామలాం మాతరం వందేమాతరం—
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
ఫుల్ల కుసుమిత ద్రుమ దళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందేమాతరమ్.
త్రింశ త్కోటి కంఠ కలకల నినాద కరాళే
ద్వాత్రింశత్కోటి కరైర్ధృత ఖర కరవాళే—
మాతరం వందేమాతరం.

ఈ జాతీయ గీతము నేడు స్వతంత్ర భారత జాతీయ ప్రాభాత గీతికగా నున్నది. అయితే ప్రస్తుత కాలానుగుణ్యముగా

"త్రింశత్కోటి కంఠ కలకల నినాదకరాళే
ద్వాత్రింశత్కోటి కరైర్ధృత ఖర కరవాలే"

అనుచరణములు రెండును పరిహరింపబడినవి. ఈ గీతము మూలముననే ఇది వందేమాతరోద్యమముగా వ్యవహృతమైనది. ఈ వంగదేశ జాతీయ గీతము, వారినే గాక తెలుగు ప్రజలను నుద్దీప్తులను చేసినది. దీనికి హేతుభూతుడు—బిపిన్ చంద్రపాల్ అను వంగ దేశీయ నాయకుడు. ఈతడు కలకత్తాలో నగర కళాశాల (సిటీ కాలేజి)లో పుస్తక భాండాగారాధిపతి (లైబ్రేరియను)గా నుండెవాడు. అచ్చట ఆంగ్ల గ్రంథములన్నియు చదివి అసమానమైన ఆంగ్ల భాషా వాగ్ధోరణి నలవరచుకొని, వందేమాతరోద్యమము ప్రచారము చేయుటకై ఆంధ్ర దేశమునకు వచ్చినాడు.

రాజమహేంద్రవరము—చిలకమర్తి

బిపిన చంద్రపాలు రాజమహేంద్రపుర మందిరమున క్రీ. శ. 1907 లో వందేమాతరోద్యమమును గూర్చి ఆంగ్ల భాషలో ఉపన్యసించినాడు. కాని ఆ సభలోనున్న వారి కాంగ్ల భాష అర్థము కాకపోవుట చేత వారు సభను ఆహ్వానించిన వారిని "పాలుగారి ఆంగ్లోపన్యాసము నందలి విషయములను తెలుగు భాషలో వివరించు నేర్పాటు చేయు" మని కోరిరి. ఆహ్వాన సంఘమువారు చిలకమర్తి వారికీ పనిని యొప్పగించిరి. ఆ సభకు పాలుగారు కూడ వచ్చిరి. చిలకమర్తివారు అద్భుత మేధా సంపన్నులు. పాలుగారి ఉపన్యాసములోని ప్రతి వాక్యమును విడువ

---

1. ఈ గాంధి అష్టకము రచించినది శృంగారశాస్త్రి, ఖాదీ శాస్త్రి, కల్యాణశాస్త్రి అనునామత్రయముచే పేరుగన్న కీ. శే. గంటి సూర్యనారాయణశాస్త్రి. ఇందు మూడు శ్లోకములు మాత్రమే లభించినవి. ఒకటి 1921 సంవత్సరాది సంచికలో ప్రకటితము. తక్కినవి రెండు ఇందు ప్రకటితము.

2. చాటర్జీ అనగా చట్టోపాధ్యాయుడు. ఇట్లే భానర్జీ అనగా భట్టోపాధ్యాయుడనియు, ముఖర్జీ అనగా ముఖ్యోపాధ్యాయుడనియు గ్రహింపవలెను.

3. ఈ ఆనందమఠ నవలను వంగభాషనుండి—ఇది ప్రకటితమైన సంవత్సరము 1907 లోనే. ఒమాండూరి దొరసామయ్యగారు తెలుగులో అనువదించి పై జాతీయ గీతముతో ప్రకటించి వారు మొట్టమొదట వంగ భాషనుండి తెలుగు భాషలోని కనువదితమైన నవలలో ఆనందమఠ మొదటిది.

ఉండక సమావేశించి ప్రజలలో దేశాభిమానము నంకురింప జేసినారు. తన ఉపన్యాసము ముగించుచు నాయన దేశభక్తి స్ఫూర్తి కొల్పునట్లు నేటి వరకు ప్రచారములోనున్న యీ క్రింది పద్యమును చదివిరి.

సీ. భరత ఖండంబు చక్కని పాడియావు
హిందువులు లేగదూడలై యేడ్చుచుండ
తెల్లవారను గడుసరి గొల్లవారు
పితుకుతున్నారు మూతులు బిగియ గట్టి—

దీని యంతరార్థ మందరి కర్థమైనది. ప్రజలలో ఉత్సాహము పొంగి పొరలినది. కాని దీనియందుగల తెల్లవారనుపదము 4 పాలకులగు ఆంగ్లేయ వారికి వర్తించునది యగుటచేత, రాజద్రోహము క్రింద దీనిపై అభియోగము వచ్చినది. కాని డాక్టరు పట్టాభిగారు—"తెల్లవారను" అనగా ప్రాతఃకాలమున అను నర్థము చెప్పి సమర్థించి అభియోగము కొట్టివేయించిరి.

ఇంతవర కాంధ్ర లోకము చిలకమర్తి వారొక్క పద్యము మాత్రమే చెప్పినట్లు విశ్వసించినది. కాని యట్లుగాదు. చిలకమర్తి వారా నాడు పై పద్యముతో మరికొన్ని పద్యములు చెప్పినారు. వాని నిట నుదాహరించుచున్నాను. ఈ పద్యములలో ఆనాడు కారాగృహములలో రాజకీయ ఖైదీలు పడు కడగండ్లు కూడ వర్ణితములైనవి.5

సీ. మాత యొద్దన గూర్చుండి నోటి నీరు
తెమ్మనాలేక నో రెండి చచ్చునట్లు
సిరులు గల దేశమందు వసించుచుండి
హిందువులు కరవుచే చచ్చుచుందు రకట!
ఇక రాజకీయ ఖైదీల పాట్లు చూడుడు.

సీ. పాత దొంగల గుంపు బంధువర్గము మాకు
పచ్చి జొన్నల కూడు పాయసంబు
పిలుకారు సంకెళ్ళు బిరుదు టందెలు మాకు
మురికి యొండిన టోపి బొమిడికంబు
మూకుళ్ళు భోజనంబుల పాత్రములు మాకు
మెడలోని కడియంబు మించు సరము
పిళ్ళు తోడుటయు పిండిని విసురుటయును
పశువట్లు పని చేయు పదవి మాకు.

తే. కటిక నేలలు రత్న కంబళులు మాకు
అయిన నేమాయె మా చేతి కడ్డు లేదు.
తీరుబడి గాని సేవలు ఇంటిదీలు గాను
గాధనము కాని మాకు లాఘవము లేదు!

ఈ పద్యములందు వర్ణితములైనవి యదార్థములు. ఆనాడు బిపిన్ చంద్రపాలుగారి ఉపన్యాసములవలన ఉద్రిక్తులై కళాశాలను విడుటచేత రాజద్రోహము క్రింద కీ. శే. గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారికి— [illegible] వేసిరి. వారు కారాగృహమున ననుభవించిన కష్టములను శ్రీ దర్శి చెంచయ్యగారు తమ అనుభవములలో వివరించినారు. వానిని [illegible] నేడు మన కొడుకు లందరించుచున్నారు.

కాలక్రమము వరకు చిలకమర్తి వారి పద్యము ఆంధ్రదేశమున రాజకీయ సంచలనము గలిగించినదన్న అతిశయోక్తి కానట్లుపోదు, కాని అది యెంతమాత్రము సరికాదు. చిలకమర్తి వారి కాలమునకే వందే మాతరోద్యమమును గూర్చి రెండు గ్రంథములు వెలువడి నవి. ఒకటి.

వందేమాతరము

ఇది మురహరి సేన సేవకులగు సుంకిరెడ్డి వేంకటశాస్త్రి గారిచే రచితము. ఇందు శ్లోకములు పద్యములు గలవు. కొంతమాత్ర స్తుతి చూడుడు—

శ్లో. ప్రోద్యత్సర్వ తృణీకృతారి సుభట వ్యూహం మహా సాహసాం
త్రింశత్కోటి సుకంఠ నాద భయదాం దిక్చక్ర విశ్రాంతి నామ్
ప్రాంచద్బాహు సహస్ర మండల నిభాం సంగ్రామ కౌతూహలాం
దేవీ పరమతాం సతీం ధృతి మతిం వందే సదా మాతరమ్.

మ. మన దేశంబును మాట నెల్ల మరపింపం జేయు నయ్యాంగ్ల వి
ద్యను నేర్పించును దాస్య భావమును బొందం జేయు నా తెల్లవాం
డిని శ్రోత్రోలగ మార్చ మెన్నగను వందేమాతర మొక్కకే
జనులారా! ఇక రెండు రెండు సముదోత్సాహంబు పాటింపగాన్

భారత ధర్మదర్శనము

ఇది చెన్నాప్రెగడ రామమూర్తిగారిది. ఇందలి భావము లన్నియు భారతీయ సంస్కృతిని, భారతదేశ విశిష్టతను ప్రకటించునవియై, గంభీరముగ నుండును. ఉన్నత విద్య బడసి పాశ్చాత్య సంస్కారులైన వారిని—భారతీయ సంప్రదాయముల వైపు దృష్టిని మరలించిన దీ కావ్యము. ఇందలి రచనా రీతి మనోహరమైనది.

వందేమాతరోద్యమము తెలుగు దేశమున బాగుగా వ్యాపించినది.

"వందేమాతరం
మందే రాజ్యం"

అన్న నినాదాలు దేశమంతటా మారుమ్రోగినవి.

తెలుగు సాహిత్యమున—రాజకీయ సంచలనమునకు చిలకమర్తియే మూల పురుషుడైనను 1907 లో అంత సంచలనము గలిగించిన చిలకమర్తి గాంధీమహాత్ముని స్వాతంత్ర్యోద్యమము 1920 లో ప్రారంభించినప్పుడుగాని, ఆ తరువాతగాని ఆయన తన కవిత మూలమున నా యుద్యమము ప్రోత్సహించలేదు. చిలకమర్తి క్రీ. శ. 1945 వరకు రెండు దశాబ్దములకు పైగా కాలమున జీవించియున్నను, వ్యక్తి

4. "తెల్లవారు" అని ఆంగ్లేయులకు తొలుత పాడినవారు కొక్కొండవారని నా వ్యాసమున తెల్పితిని. (చూ. భారతి. ఫిబ్రవరి—1973.)

5. ఈ పద్యములు కీ. శే. అయ్యదేవర కాళేశ్వరరావుగారి "నా జీవిత కథ—నవ్యాంధ్రం" అను గ్రంథమునుండి గ్రహింపబడినవి.

6. కిన్నెర. 1953. సంపాదకులు పందిరి మల్లికార్జునరావుగారు, మదరాసు, ఈ పత్రిక ప్రస్తుతము వ్యాప్తిలో లేదు.

గతముగా మహాపురుషుడైన గాంధీ మహాత్మునివలె ముక్తకంఠముతో వ్రాయలేదు. దాని కారణము లేక పోలేదు. ఆ యుద్యమ ప్రారంభమునాటినుండి ఆయన పిఠాపురము మహారాజావారి పోషితుడు. మహారాజావా రాంగ్ల ప్రభుత్వ పక్షమువారు. అందుచేత ఆయన యూరకొనుట తటస్థించినది.

పాల్ బాల్ లాల్ త్రయము (అతివాద త్రయము)

వంగదేశమున స్వాతంత్ర్యోద్యమము పాలు ప్రచారము చేసిన కాలమునందే మహారాష్ట్ర దేశమున పంజాబు దేశమున స్వాతంత్ర్యోద్యమములు ప్రవర్తిల్లినవి. మహారాష్ట్ర దేశమునకు బాలగంగాధర తిలకు—పంజాబునకు లాలాలజపతిరాయి నాయకులు. కావున రాజకీయముగా వీరికి పాల్ బాల్ లాల్ త్రయమని పేరు కలిగినది. లాలా లజపతిరాయి పంజాబు కేసరి—భారత వక్షమున నిరువురు దేశనాయకులు మాత్రమే కేసరి బిరుదాంకితులు.

పంజాబు కేసరి లజపతిరాయి
ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశము.

వందేమాతరోద్యమ ప్రభావము తెలుగు దేశమున క్రీ. శ. 1910 ప్రాంతమువరకు నుండెను. వందేమాతరము స్వదేశీ ఉద్యమమునకు స్వదేశీ వస్తు ప్రదర్శనశాలలు (ఇవి మహాత్ముని ఖాదీ కార్యక్రమమునకు మూలములు) దేశమున వెలిసినవి. క్రీ. శ. 1909లో డాక్టరు పట్టాభి, ముట్నూరి కృష్ణారావు గార్ల ప్రోత్సాహముతో బందరులో కోపల్లె హనుమంత రావుగారు ఆంధ్ర జాతీయ కళాశాల స్థాపించినారు. స్వదేశీ పేరున కొన్ని కర్మాగారములు, సంస్థలు వెలిసినవి.

క్రీ. శ. 1909 లో బొంబాయిలో కైలాసవాసి కాశీనాథుని నాగేశ్వరరావుగారు ఆంధ్రపత్రిక స్థాపనతో ఆంధ్ర జాతీయత స్థిరపడినది. వందేమాతరోద్యమము ఆంధ్ర జాతీయతను మేల్కొలిపి ఆంధ్రోద్యమమునకు ప్రాతిపదికయైనదని సారాంశము.

ఆకాలపు టాంధ్ర సాహిత్యమున వందేమాతర ప్రభావము లేకపోలేదు. దేశాభిమానము, దేశభక్తి నుద్దీపింపజేయునట్టి రచనలు రెండు మకుటాయమానములైనవి.

1. రసపుత్ర విజయ నాటకము
2. గురజాడ దేశభక్తి గీతము

రసపుత్ర విజయ నాటకము

వందేమాతరోద్యమము దేశమందు ముమ్మరముగా వ్యాపించిన దినములలో దేశాభిమాన ముద్దీపింప జేసిన నాటకములలో కీ. శే. ఇచ్ఛాపురపు యజ్ఞనారాయణ గారి రసపుత్రవిజయ మగ్రగణ్యము. ఈ నాటకము యావదాంధ్రదేశమున ప్రఖ్యాతమైనదే గాని— దీనిని కేవలము వీరరస ప్రధానమైన చారిత్రాత్మక నాటకముగా విమర్శకులు పరిగణించిరి. కాని యీ నాటక మంతకన్న గంభీరమైన అర్థము గలది.

ఇది భారత వర్షమున మొగలాయి చక్రవర్తులలో కడపటి వాడైన ఔరంగజేబు నకు— రాజపుత్ర స్థానమున చిత్తూరు దుర్గాధిపతియగు రాజసింహునికి జరిగిన సంఘర్షణ ప్రధానముగా రచితమైనది. రాజసింహుడు ఔరంగజేబునకు లోబడలేదు. పడినకద్దా స్వాతంత్ర్యము ప్రకటించినాడు— [illegible] ప్రతాపుడు, [illegible] స్వాతంత్ర్యము ప్రకటించినారు. భారత వర్షమున [illegible] స్వాతంత్ర్యమును కోరినవి. (1) రాజపుత్ర స్థానము. (2) పంజాబు ఎండు, (3) మహారాష్ట్రము— అను మూడు ప్రాంతములు—

ఈ నాటక ప్రస్తావనమున తెలివిగా గ్రహించి, కవియింత యెడినచే రసపుత్ర విజయమని పేరిడిన ప్రారంభ పద్యమిది.

సీ. అల హిమాద్రియు వింధ్య హారావళియు మెట్టు
 పెట్టుగా గోడలై పెంపుమీర
వరసింధు గంగా ప్రవాహముల్ ద్రవ్వి
 పరిఖలై యుమల నావరించు జాల
అమరించు "ఖైబరు బోలాను" కొండ కనుమలు
 ద్వారంబులై విధాన సరసు నుండ
కాశ్మీర నేపాళ కాంతార సీమలు
 తోట వనంబుల రీతి నమర
గీ. (సర్వసస్య సమృద్ధమై యమర నీదు
 రక్షితంబయి వన్న నాశ్రవుల కెల్ల)
దుర్గమ మగు హిందూస్థాన దుర్గము గని
కన్నతల్లిని గాంచిన కరణి గోచు.

తెరయెత్తగానే యీ పద్యము చదువుచున్నప్పుడు సామాజికుల హృదయములలో— మాతృదేశము కన్నతల్లి" అన్న భావ ముద్భోధ జేసెడిది.

ఈ నాటకము పేరు చెప్పగానే మన తలపునకు వచ్చి ఒడలు పులకరింపజేయునది క్రింది పద్యము—

సీ. కొండలయందు నుద్దండులై చెండాడు
 దండి మరాటీల దండులుండ—

7. స్వర్గీయులైన శివశంకర శంభుప్రసాదుగారికి నాటకమన్న నత్యంత ప్రీతి. ఇప్పటికి పదేండ్ల క్రిందట మా గోష్ఠిలో— వారు. "రసపుత్ర విజయము అన్న నాటకాన్ని మీరు చూచినారా? ఈనాడు అంత రసవంతమైన నాటకమే రాలేదండీ అన్నారు.' అంతే కాక— "చూడండి మొదటి పద్యము—'అలహిమాద్రియు వింధ్య హారావళియు మెట్టు పెట్టుగా గోడలై పెంపుమీర" అంటూ పద్యము చదవడము ప్రారంభించినారు. నేను వారితో "దాని రచయిత యగు యజ్ఞనారాయణ గారి శిష్యుడనూ—ఆ నాటకము నాకును చాలా ప్రియమైనదే." అని కొన్ని పద్యములు చదివినాను. శంభుప్రసాదుగారు వెంటనే తమకా నాటకము తెప్పించి పెట్టుమన్నారు— అది యిప్పుడు లభ్యము కాకపోయినా, ఒక్క ప్రతి సంపాదించి యిచ్చినాను. వారెంతో సంతోషించి, నాటకము చదివి ఆనందిస్తూ ఉండేవారు. ఈనాటి వారి కిట్టి రసవత్తరమైన నాటకముల యందభిరుచి లేనేలేదని చెప్పవచ్చును. కొన్ని గ్రంథములు శ్రీ శంభుప్రసాదు గారొకనాడు చదివిన తరువాత వారికి ప్రత్యక్షమై యుండెను.

ప్రాణాలపై నాస వదలని హాహా హాహా
పోరాడు రసపుత్ర శూరులుండ
పులి మీసలంది యుయ్యెల బాగు నార్పాటి
సాత నామీలు గోసాయి లుండ—
గండ సిందుర యూథ గతి నరాతుల ద్రుంచు
బుందేల ఖండు సిబ్బందులుండ—
గీ. బుందేలఖండున ఛత్రసాల్ బ్రతికి యుండ
రాజసింహుని కంఠాన ప్రాణ ముండ
శ్రీ శివాజీకి బొందెలో జీవుడుండ
భరతవర్షము! నీ కెంత పాటు గలిగె.

పై పద్యమున— మొగలాయి చక్రవర్తియగు ఔరంగజేబు పాలన మున, భారతవర్షమెంత పారతంత్ర్యము ననుభవించు చుండెడిదో తెలియగలదు. ఆ చక్రవర్తులలో కడపటివాడైన ఔరంగజేబు కాలమం దనే మొగలు సామ్రాజ్యము పతనమైనది. అతని సమకాలికులు మువ్వురు.

1. రాజపుత్ర స్థానమున రాజసింహుడు
2. బుందేలుఖండమున ఛత్రసాలు
3. మహారాష్ట్ర దేశమున శివాజీ

తమ,తమ ప్రదేశములను స్వతంత్ర రాజ్యములుగా మలచు కొన్నారు. అయితే— ఉత్తర ప్రదేశమున— రాజసింహుడు, ఛత్రసాలు, దక్షిణమున— శివాజీ ఏకమైనచో— ఆనాడే భారతవర్షము హిందువుల వశమై స్వతంత్రత నహించెడిది. ఈ విషయమును ప్రఖ్యాత చరిత్ర కారుడగు యదునాథ సర్కార్ ఇట్లు స్పష్టపరచినాడు—

"In the time of Aurangazeb, the last Mogul Emperor, Rajasimha of Rajaputana, Chatrasala of Bundelkand, and Sivajee of Maharastra—Declared their independence and if only these three have joined together India would have been passed to the Hindus from Mogul suzeranity."

History of Aurangazeb, Vol. IV.
Yadunah Circar.

"రాజసింహుడు, ఛత్రసాలు, శివాజీ ముగ్గురు నేకమైనచో మొగలుల పరిపాలన నుండి భారతవర్షము హిందువులవశమై యుండె డిది" అని పై ఆంగ్ల వాక్యముల యర్థము.[8]

మన భారత వర్షమున కట్టి యదృష్టమానాడు పట్టలేదు. మొగ లాయి చక్రవర్తుల వెనుక రెండు శతాబ్దములు మన మాంగ్ల పరి పాలన కాలమున— పారతంత్ర్యభావమున బానిసలము కావలసి వచ్చి నది— ఇరువదవ శతాబ్దినే భారతవర్షమునకు స్వాతంత్ర్యము లభించినది.

గణపుత్ర విజయ మా ప్రథమ స్వాతంత్ర్య సన్నివేశము తెలుపు నాటకము—

గురజాడ మేలుకొలుపు

నవ్యయుగ వైతాళికుడగు గురజాడ అప్పారావు క్రీ. శ. 1910 లోనే ఆంగ్లభావ దాస్యమున మునిగియున్న తెలుగువారి దేశభక్తి ప్రబో ధము గావించినాడు. ఆతడానాడు రచించిన—

దేశభక్తిగేయము[9]

ఈ నాడు దేశమంతయు మార్మ్రోగు చున్నది— ఒక విధముగా రాజకీయ సాహిత్యమున గేయ రచనకు ప్రథమ తీర్థము గురుజాడయే.

"దేశమును ప్రేమించుమన్నా
మంచియున్నది పెంచుమన్నా
వట్టిమాటలు కట్టిపెట్టోయి
గట్టిమేల్ తలపెట్ట వోయి"

ప్రజలు కార్యశూరులు గావలెను గాని, వాక్శూరులు కాకూడదు— అన్న భావము నిది పెంపొందించును. ఇది కేవలము ఉపన్యాసములు చేసే జాతీయవాదులకు హెచ్చరిక.

మన దేశంలో భిన్న భిన్న జాతులూ మతాలు ఉన్నవి. కాని దేశాభిమానము దేశ భక్తి మతాని కతీతమని— గురజాడ సూక్తి.

"చెట్టపట్టాల్ పట్టుకొని దే
శస్థులంతా నడవవలె నోయి
అన్నదమ్ముల వలెను జాతుల
మతములన్నీ మెలగవలె నోయి."

అంతేకాదు—

"మతం, వేరైతేను నేమోయి
మనసు ఒకటై మనుషులుంటే
జాతి యన్నది లేచి పెరిగి
లోకమున రాణించు నోయి."

అని సర్వ సామరస్య మత సిద్ధాంతాన్ని ప్రకటించినాడు.

గాంధి మహాత్ముడు, ఆయుధములతో కాక శాంతియుతముగా స్వరాజ్యము సాధింపవలెనన్న వాదమును వంతకు పదేండ్లకు మునుపే గురజాడ ఇట్లు తెలిపినాడు.

"పూనుస్పర్థను విద్యలందే
వైరములు వాణిజ్యమందే
వ్యర్థకలహం పెంచబోకోయి
కత్తివైరం కాల్చవోయి."

ఇందు, "స్పర్థయా వర్ధతే విద్యా" స్పర్థ విద్యార్జనమునందుండ వలెను— అందువలన అది అభివృద్ధి జెందును— అన్న నీతియు వైరము (కాంపిటేషన్)— వాణిజ్యమందున్న అది విస్మరిల్లును. కాబట్టి వ్యర్థ కలహములు పెంచరాదు— అని న్యాయము వివరింపబడినది. ఇక కత్తి వైరము— అను పదమున ఆయుధములతోగాని తెగని వైరమును సమూలముగా నాశనము చేయుము అన్న సత్యము నిరూపిత మైనది.

---

8. నేను పాఠశాలా తరగతులు మొదలుకొని, పట్టపరీక్ష వరకు దేశ చరిత్రయే ప్రధానముగా అధ్యయనము చేసిన వాడను—
9. గురజాడ రచనలు— 6 వ భాగము ముత్యాలసరములు— విశాలాంధ్ర ప్రచురణ

ఈ దేశభక్తి గేయములో మకుటాయమానమైనది యీ క్రింది రచన—

"స్వంత లాభం కొంత మానుకు
పొరుగు వాడికి తోడు పడవోయ్
దేశమంటే మట్టికాదోయ్
దేశమంటే మనుషులోయ్"

ఇందలి చివర రెండు పాదములలో భావమతి గంభీరమైనది. ఆంగ్లేయులు మన దేశమును— కేవలము ఒక మట్టి భూమిగా పరిగణించిరి గాని దేశ ప్రజలు అను మాట మఱచి పరిపాలనము చేసినారు—దేశము — మనుష్యులు— శరీర ప్రాణముల వంటి అవినాభావ సంబంధము గల వ్యవస్థలని పై చరణములు వివరించును.

దేశభక్తి — జాతీయ గీతము

"భారత దేశమున అనేక జాతీయ గీతములు వచ్చినవి. బంకిం చంద్రుని "వందేమాతరం" గీతముగాని, రవీంద్రుని "జనగణమన" గాని, ఇక్బాల్ రచించిన "హిందుస్థాన్ హమారా" గాని పై దేశభక్తి గీతముతో సరికావు— అయినను, ఇది తెలుగుకవి గురజాడ రచన— అందువలనే వెనుకబడినది.

రాజకీయముగా ముందంజ వైచిన తెలుగువారు సాహిత్యమున ముందంజ వేయలేదు—

గురజాడ దీనిని చాలాకాలము క్రిందట గుర్తించి యీ దేశభక్తి గీతములో నిట్లు వ్రాసినాడు.

"వెనుక చూచిన కార్యమేమోయ్
మంచిగతమున కొంచెమేనోయ్
మందగించక ముందు అడుగేయ్
వెనుకపడితే వెనక నోయ్."

స్వాతంత్ర్యము వచ్చిన తరువాత— ప్రతినిత్య భారత జాతీయ ప్రభాతగీతిక "సుజలాం సుఫలాం", ప్రతినిత్య సమావేశ సమాప్తి గీతిక— "జనగణమన" అను రెండును— అనగా— ఆద్యంతములు గీతికలు రెండును— వంగదేశకవులు రచియించినవియే.

ఈ "జనగణమన" యందైన— ఆంధ్ర దేశ ప్రసక్తి లేనే లేదు— "వింధ్య హిమాచల యమునా గంగా ద్రావిడ ఉత్కళ వంగా" అని 'ద్రావిడ' పదమున— తక్కిన, తమిళ, కన్నడ, కేరళ దేశములతో గుది గ్రుచ్చబడిన కారణమున— భారత వర్షమున— ఆంధ్రదేశ ప్రత్యేకత శూన్యమైనది.

స్వతంత్ర భారతమున— హిందీ తరువాత అధిక సంఖ్యాకులచే మాట్లాడబడు, దేశ భాషలలో ద్వితీయమైనదేగాక అద్వితీయమైన తెలుగు భాష మాతృభాషగా గలిగి, నాలుగు కోట్ల డెబ్బది యైదులక్షల తెలుగువారున్న ఆంధ్ర రాష్ట్రమునకు జాతీయ గీతమున స్థానము లేదు— గురజాడ గీతము, సర్వ, దేశ, సర్వకాల వ్యవస్థలకు సరిపోయెడి జాతీయ గీతము—

వందేమాతరోద్యమానంతర రాజకీయ చరిత్ర స్వరాజ్యభావోదయము

భారతీయులకు, స్వరాజ్య భావోదయమును గల్పించి దేశ నాయకుడు, భారతవర్ష పితామహుడు———— దాదాభాయి నౌరోజీ—అతడే— దేశీయ మహాసభా (కాంగ్రెస్సు) సంస్థాపకుడు—ఆ సంస్థాపకులు మువ్వురిలో భారతీయుడు నౌరోజీ యొక్కడే— తక్కిన వారిద్దరు— ఎ. ఓ. హ్యూమ్ విలియమ్ వెడ్డర్ బర్న్— అను వారాంగ్లేయులే— అతడు 1907 వ సంవత్సరమున సూరత దేశీయ మహాసభలో—

స్వరాజ్య మంత్రము

భారతీయుల కుపదేశించెను—

ఉ. భ్రాజిత లీల దేశ సభ ప్రాథమికంబున నిల్చి దాని కు
త్తేజ మెలర్పగా నధిపతిత్వము దాలిచి మూడుమార్లు నౌ
రోజను భారతీయులకు నొజ్జయునైతగు "దాదభాయి నౌ
రోజి" యొసంగె దివ్యము నిగూఢమునైన స్వరాజ్య మంత్రమున్.

ఆ సభలోనే బాలగంగాధర తిలకు "స్వరాజ్యము నా జన్మ హక్కు" అని ప్రకటించెను.

చ. అనుపమ శౌర్య ధైర్య మహిమాతిశయుండయి మాతృదేశ భ
క్తి నిధియునైన నా "తిలకు" ధీరవతంసుడు నాంగిలేయ పా
లన వడగంగ ద్రొక్కగ "స్వరాజ్యము నా దగు జన్మహక్కులం"
చని యొక సింహనాదమును నప్పుడె చేసె, స్వతంత్ర దీక్షతోన్.

తిలకు నాయకత్వము

మహారాష్ట్ర దేశమునకు తిలకు కిరీటము లేని రాజు. మహారాష్ట్ర రాజ్యమును స్థాపించి స్వాతంత్ర్య మహావీరుడైన శివాజీ వెనుక, నా దేశమున జన్మించిన లోకైక పురుషుడు తిలకు మహాశయుడేయని నిర్వివాదముగా చెప్పవచ్చును.—'కేసరి మరాటా'10 పత్రికల మూలమున దేశ భాషలో ప్రజలలో దేశభక్తి ప్రబోధము గావించి, రాజద్రోహము క్రింద పలుమారు శిక్షితుడై, ప్రజానీకమందరిచేత లోకమాన్యుడని కీర్తింపబడిన దేశ నాయకుడు—తిలకు మహా విద్వాంసుడు. ఆయన బర్మాలో మాండలే కారాగారమున, భార్యను గోల్పోయిన సమయమున గీతారహస్యము అను మహా గ్రంథము వ్రాసి భారతీయులను, స్వాతంత్ర్య సమర కర్మమునకు నుద్యుక్తులను గావించెను.11 మహారాష్ట్రుల కీతని యెడ నపార భక్తి ప్రపత్తులు గలవు. ఈయన షష్టిపూర్తికి వారు లక్ష రూపాయలను సేకరించి యిచ్చిరి. ఆ ద్రవ్యము నంతయు తిరిగి దేశోద్ధారణకై యొసంగెను. దేశనాయకు లతివాదులు, మితవాదులుగా చీలినప్పుడు, తిలకు—అతివాద పక్షము వారికే గాక, తన అనుపమాన స్వార్థ త్యాగము వలన —అతడు భారతవర్షమున కంతకు నేకైకముగా నాయకు డయ్యెను.

తిలకు అస్తమయము — గాంధీ మహోదయము

తిలకు 1—8—1920 తేదిని కీర్తిశేషుడయ్యెను. ఆ సందర్భమున రచితములైన పద్యముల ననుబంధమున జూడనగును—(అనుబంధము 1.)

---

10. మరాటా పత్రిక "అగ్నిబరాటా"గా నుండెడిది.

11. తిలకు మహాశయుని గీతా రహస్యము అను భగవద్గీతా కర్మయోగ పర వ్యాఖ్యను తెనుగున కీర్తిశేషులు వ్యాకరణాచార్య శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రిగారు అనువదించిరి. వావిళ్లవారు దీనిని ముద్రించిరి. ఇది తెలుగు వారందరును తప్పక పఠింపదగిన మహా గ్రంథము. ఇందద్భుత విషయము లనేకములు గలవు. క్రీ. శ. 1918 నుండి యిది ముద్రణలో లేకుండుట విషాదకరము. ఇది యావశ్యకముగా, పునర్ముద్రణ చేసి తత్క్షణమే ప్రచారము చేయదగిన యుత్తమ గ్రంథము—భారతీయులను కర్మవీరులనుగా తీర్చిదిద్దునది గీతా రహస్య మొక్కటియే.

తిలక్ మహాశయుని మరణమునకు నాలుగేండ్లు ముందుగానే గాంధీమహాత్ముడు క్రీ. శ. 1914 లో దక్షిణాఫ్రికా నుండి హిందూ దేశమునకు వచ్చెను. అయితే ఆ సంవత్సరమునకే పెద్ద పేరు వచ్చి నప్పుడు దేశ నాయకుడుకాలేదు. అయినప్పటికీ ప్రత్యేకమైన స్వాగత మొసగిరి. ఆ మరుసటి సంవత్సరమే—అనగా 1915 లో, ఆయన ఆంధ్ర లోకమునకు ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచిక మూలమున పరిచితుడయ్యెను. ఆ సంచికయందు ఆచార్య రాయప్రోలు సుబ్బారావు గారి—మోహనదాస్ కరమచంద్ర (కరంచంద్) గాంధి అను వ్యాసమే గాంధీ గూర్చిన తొలి తెలుగు రచన—

దేశీయ మహాసభ—సహాయ నిరాకరణోద్యమము

గాంధి మహాత్ముడు క్రీ. శ. 1919 లో ప్రారంభించిన ఈ ఉద్యమము క్రీ. శ. 1920 లో నది దేశీయ మహాసభామోదము పడసినది. 1920 లో జరిగిన నాగపురము దేశీయ మహాసభకు—పదునెనిమిదివేల మంది ప్రతినిధులు యావద్భారత వర్షమునుండి వచ్చిరన్నచో నా మహాత్ముని యుద్యమ మప్పటికే ప్రజానీకములో నెట్లు ప్రవేశించినదో తెలియ గలదు—ఈ సందర్భమున దేశీయ మహాసభ దేశ స్వాతంత్ర్య సమరమునకు పునాది వైచిన విషయము మనము తప్పక గ్రహింపదగినది

దేశీయ మహాసభ స్థాపన—స్వాతంత్ర్యమునకు పునాది దినము 28—12—1885—అంతరార్థము

దేశీయ మహాసభ స్థాపన దినము 28—12—1885. అనగా, 1885 సంవత్సరము డిసెంబరు నెలలో 28 రోజులు—ఈ సంఖ్యల అంతరార్థ మిది.

1. మొదటిది—28 రోజులు:—మానవులకు ఒక రోజు—దేవతల కొక సంవత్సరమని భారతీయ సంప్రదాయము. ఈ 28 సంవత్సర సంఖ్య కొక విశిష్టత యున్నది. ఆంగ్లేయులు వ్రాసిన హిందూ దేశ చరిత్రలో క్రీ. శ. 1857 లో "సిపాయిల తిరుగుబాటు" అని వ్రాసిన దంతమాత్రము పరికాదు. ఇది భారతీయ ప్రథమ స్వాతంత్ర్య సమరము—ఈ 1857 కు—28 సంవత్సర సంఖ్య కలిపిన 1857+28—1885. దేశీయ మహాసభా స్థాపన సంవత్సరము.

2. డిసెంబరు నెల—డిసెంబరునెల అనగా ఆంగ్ల మాన గణితమున పన్నెండవ నెలయైనను—వ్యుత్పత్తినిబట్టి దశమ మాసము—సెప్టెంబరు—సప్తమ మాసము[12]

అక్టోబరు—అష్టమ మాసము

నవంబరు—నవమ మాసము

డిసెంబరు—దశమ మాసము అని వీని వ్యుత్పత్తులు. ఆంగ్ల మాన సంప్రదాయము ననుసరించి 12 వ నెలయైనను, భారతీయ సంప్రదాయము ననుసరించి దశమ మాసమగుటచే—భారతీయ రాజకీయ దశ—యుగమందు మార్పు—అని సూచన ప్రాయముగా గాంధి మహాత్ముని నాయకత్వమున భారతదేశమును హీనమగు బానిస తనమునుండి తప్పించి—ఉన్నతమగు స్వాతంత్ర్య దశకు తెచ్చినది దేశీయ మహాసభయే.

గాంధిమహాత్ముడు—సహాయ నిరాకరణోద్యమము

సత్యము—అహింస—[illegible]— అను త్రిశూలమై స్వార్థత్యాగము ప్రాతిపదికగా సత్యాగ్రహము, సాత్త్వికనిరోధము, పాఠశాలా బహిష్కరణము విదేశ వస్త్ర బహిష్కారము, ఖాదీ ధారణము హరిజనోద్ధరణము—అను నిర్మాణ కార్యక్రమము నావిష్కరించి—అనాటి ముప్పది మూడు కోట్ల, భారత ప్రజలను దాస్యవిముక్తులను గావించి—స్వరాజ్య సిద్ధిని చేకూర్చిన యుగపురుషుడు గాంధి మహాత్ముడు.

శాంతి సమరము మూలమున స్వరాజ్యము సంపాదించిన కీర్తి భారతవర్ష చరిత్రయందేగాక, ప్రపంచ చరిత్రయందు సువర్ణాక్షరములతో లిఖింపదగినది— ఈ సహాయోద్యమ మాంధ్ర దేశమున, నెట్లు ప్రచారమునందెనో సాహిత్య రూపమున అక్షరత్వమును దాల్చినది యిక ముందు చదువుదము—

1. ప్రచార సాహిత్యము—

ఇట్టి మహోద్యమమునకు ప్రజానీకములో ప్రచారమత్యావశ్యకము— అప్పటి ప్రజలకు, రాజకీయములుగాని, భారతీయ చరిత్ర గాని, ఆంగ్లపాలన మూలమున కలిగిన దాస్యమును గూర్చి గాని, తెలియవు— వారికి తెలుగు భాషలో ఆ చారిత్రక విషయములు స్మృతికి దెచ్చుచు నీ మహోద్యమమున పాల్గొనుటకుత్సాహము కల్గించుటకు:

ఉపన్యాసములు—

ప్రధానాధారములైనవి— ఇవి రాజకీయోపన్యాసములై యున్నను విందు, ఆంగ్ల పాలనలోని దుష్కార్యములను— వివరించుటయేగాక— పై నుదాహరించిన— గాంధి సిద్ధాంతములను, స్పష్టముగా వివరించి, వారిని శాంతి సమరోన్ముఖులుగా నొనరించు సామర్థ్యము గలవియై యుండెడివి—

సహాయ నిరాకరణోద్యమ ప్రచారమూలమున నాధునికాంధ్ర సాహిత్యమున— స్థిరప్రతిష్ఠితములైనవి రెండు అంశములు—

1. స్వాతంత్ర్య సంపాదన కాంగ్లభాషయేగాక, తెలుగు భాష ద్వారా ప్రజలను సుత్తేజపరచి, స్వాతంత్ర్యసిద్ధిని సమకూర్పగల శక్తివంతమైన భాష—
2. వక్తృత్వము— అనగా, ఆంగ్ల భాష వక్తృత్వముకాదు. దేశభాష, దేశ భాషయగు తెలుగునకు నట్టి వక్తృత్వ సమర్థత గలదు.

ఆంగ్ల భాషోపన్యాసములే ప్రముఖమై ధ్యేయముగానున్న దినములు గానున్న దినములలో కొక్కొండ వారెట్లు తెలుగున నుపన్యాసముల నిచ్చి—తెలుగునకుగల వక్తృత్వపటిమ నిరూపించిరో ఇదివరకు తెలిపితిని[13]—

ఈ సహాయ నిరాకరణోద్యమమున— నుపన్యాసముల మూలమున ప్రచారము చేసిన వారిని ముగ్గురిని పేర్కొందును.

ఆంధ్ర డెమాస్తనీసు

చెరుకువాడ వేంకట నరసింహము

ఈయన సహాయ నిరాకరణోపన్యాస చక్రవర్తి. ఈయన యుపన్యాస ధోరణి "గంగావిర్ఝర సదృగ్ధారాళ వాగ్ఝరి"తో నుండెడిది. ఆయన

12. ఆంగ్ల మాసములు 12 నెలల వరిగణన ద్వారా వ్యుత్పత్తి ప్రసక్తము కాదు.

13. భారతి మార్చి— 1973.

ఉపన్యాసము చేసెను— 1921 అక్టోబరు తే 30 దీని నవ వార్త పై క్రింది పద్యమును ప్రచురించితిని.

సీ. ఉపమానమౌ సమన్యాస ధారా స్ఫూర్తి
ప్రఖ్యాతి గన్న "డెమాస్తనీసు"
పోటిలేదని వాగ్ధాటికి మనలకై—
మహిమను గన్న "ఎడ్మండు బర్కు"
సింహగర్జనము కొంచెమును సేయు సాహసు
కేవలే చటుస్హి సురేంద్రనాథు
వక్తృత్వమునకు నెవ్వరు సరిలేరని
కోవిదుల్ గణియించు గోఖలేను.

గీ. అతిపునను దెచ్చు సత్యదృత్తంబు పేరు
గాంధితత్త్వ ప్రచారణాఖండ పాత్ర
నాహ మెడి యాంధ్ర జనుల మతాహా వరచి
శాంతి సమరోన్ముఖుల జేసె జనులనీక.
చెరకువాడ వేంకట నరసింహవర్య!

పై పద్యమును 'బర్కు' వక్తృత్వము— ఆంగ్లదేశ చరిత్ర చదివిన వారలకు మాత్రమే తెలియును. ఇక— ఆంగ్లమున సరెండర్ నాట్ (Surrendernot) అను సురేంద్రనాథ బానర్జీ వక్తృత్వము తెలుగు వారెరిగినదే— ఇక గోపాల కృష్ణ గోఖలే— వక్తృత్వమును గూర్చి గాంధీ మహాత్ముడే నొక చోట ఆత్మకథలో వివరించినాడు—

గాడేపల్లి సూర్యనారాయణ శర్మ

ఆంగ్లప్రభుత్వము— నెత్తికళ్ల విధాన ప్రభుత్వమని వారిని చిత్తు చేయవలెనని తన యుపన్యాసములందున ప్రబోధించినాడు— ఈయనను గూర్చి నేను క్రింది పద్యము చెప్పితిని.

మత్తకోకిల— నెత్తికళ్ల విధానమాత్రము నెగడు నట్టి ప్రభుత్వమున్
చిత్తు చేయగ పూనగావలె చిత్తశుద్ధిని శాంతిచే
నిత్తరిని వని గాడె పలుకులు దేశభాటని గాంధి సం
ప్రవృత్త మెల్లెడ బోధ చేసెను నేజగతి వతిసూరుడై.

దుగ్గిరాల గోపాలకృష్ణయ్య

పెద్ద కుంకుమ బొట్టుతో, గొడ రుద్రాక్షలతో, ఉత్తరీయముతో, గీత గోవిందము, కృష్ణకర్ణామృత శ్లోకములను పఠించుచూ అసహాయోద్యమ దినములలో ఆంధ్రరత్న, దుగ్గిరాల గోపాలకృష్ణయ్య సంగీతోపన్యాసములను, ఒక్క మారు వినిన, మరచువారు మరి యుండరు— ఒకప్పు డాంగ్లమానసపుత్రుడైన గోపాలకృష్ణయ్య గాంధి ప్రభావము వలన నెంత అద్భుతస్థితికుడుగా మారెనో మా కాశ్చర్యము గలిగించెడిది. ప్రజా సామాన్యము నాకర్షించుటలో నీయనకు గల శక్తి వేరొ కెవ్వరికి లేదు— చీరాల పేరాల నాయకుడైన, ఆంధ్రరత్న శ్రీ గోపాల కృష్ణయ్య తెలియని తెలుగువాడు లేడు.

మురళిగాన విమోహితాత్ములయినన్ ముఖ్యాక్రీయల్ పేయు న
ట్లరుదౌ నీ మన వక్తృగాన మధుర స్నాలాలగోపాలమున్
గురు స్వాతంత్ర్య రణోర్వీరా యెదరవా! గోపాలకృష్ణయ్య! న
ద్ధురుడన బొల్పునట్టి ఆంధ్రరత్న! మరి నీకే దుగ్గిరాలా స్వధూ!

ప్రబోధ సాహిత్యమునకు నా పద్య రచనలు

భారతీయ ప్రబోధము

సీ. సిరులెల్ల గోల్పోయి జీర్ణాంబరము దాల్చి
లక్ష్మి మసిబట్టిన తలపు నిండ
మానంబులను గాంచి మహిళ లీడ్వఁ బడెడి
సోదరీమణులను చూడకుండ
సుకుమారులైన పిల్ల పిశరంబు నోర్చక
బిచ్చిలముల్లార ముద్దు సేయకుండ
తిక్కపై ప్రాణంబు హరిపోసెడు నట్టి
నాయకులను ఒక్క సమయకుండ

గీ. ధర్మరణ భూమి సత్య శస్త్రములు దాల్చి
అరి మెసరించి స్వర్గంబు పంచ కుండ
బ్రదికి యున్నాడవే యుంట వసుధ పైని
భారతాత్మజ! జీవచ్ఛవంబ వోలె. 1

సీ. పుట్టినా వెందుకు పూత చరిత్రయే
భారతమాత గర్భంబునందు
బ్రదికినా వెందుల కతులిత ధర్మ సం
స్థాపన మొనరించు సమయమందు
వినినావెందుకు మహిత స్వాతంత్ర్య
కలిత ధ్వనులు మ్రోయుకాలమందు
కనినావ వెందుల కనుపమ దీక్షతో
ననువు లర్పించెడి యుదయమందు

గీ. శాంతి సమయంబు వందు నాసంతటయిన
పోల్చనక యుంట నీకిది పాడి యగునె?
తరుణ మిదు దెంచె భారతాత్మజుడ లెమ్మ
తల్లి ఋణమును దీర్చని తనయుఁడేలే? 2

సీ. మన తల్లి దుఃఖాగ్ని మలఁగుచు నుండఁగ
సంత సింపుచు నున్న శాంతి యుతుఁడా!
మనతల్లి స్వాతంత్ర్యమునకుఁ బోరుచుండఁగ
నెమక జంకుచు నున్న వీరవరుఁడా
మన తల్లి ధర్మమున్ హిమ నిర్జరఁగోర
దేశంబులో కాని దివ్య మతులు
మనతల్లి స్వేచ్ఛావిధిని గోరుచుండఁగ,
దాస్య భావమునెంచు ధర్మ వరులు

గీ. స్వార్థమే పరమార్థ మటంచు నెంచి
యూడిగము సల్పి జీవించుచున్నవారు
కలిగి యున్నారు తల్లికి కడుపు చేటు
వారితో నేమి పని మనకు వలదయ్యా! 3

సీ. ధర గువట్టి దుర్భర దాస్య భారంబు
నింక నెన్నాళ్లు భరింపఁగలవొ?
వివరీత మతి నయిన అపకీర్తి పాలయి
యింక నెన్నాళ్లు చరింపఁగలవొ?

ఆత్మ గౌరవమున్ కతిదూరమైై భూమి
యింక వెన్నాళ్ళు వసింపఁ గలవొ?
కడగండ్లతోఁ గ్రాగి కలఁగు తల్లిని జూచి
యింక వెన్నాళ్ళు తరింపఁ గలవొ?

తే. భారతాత్మజ! తరుణంబు బాసితేని
స్వేచ్ఛ యనువది గగ నార విందమగుమ
దేశమాత ఋణంబును దీర్పలేని
సౌఖ్య మది యేల? చదువేల? జన్మమేల? 4

సీ. నిఖిల ప్రపంచ శాంతిస్థాపన ఖ్యాతి
తమ్ముఁడా! నీకింక దక్కఁబోదు
పరమ ధర్మక్రియాచరణ యశః కాంతి
సోదరా! నీవింక చూడఁబోవు,
మాతృ దాస్యచ్ఛేద మహనీయతర కీర్తి
అవరజా! నీ వింక నందలేవు
దేశ సేవార్పిత ధీజీవిత ఫలంబు
ననుజుఁడా! నీ వింక నందరావు.

తే. దివ్య తరుఁడైన యట్టి గాంధీ మహాత్ము
నాజ్ఞచే ధర్మ యుద్ధంబు నందు మఱికి
నేడు పోరాడి నీ విధి నిలువ లేని
జడుఁడవే గాని భరతాత్మజుఁడవుఁ గావు. 5

చ. చిరతర పుణ్య సంతతుల చే టుల దూగి సమస్త సత్కళా
కరమని పేరుగాంచిన యఖండ యశో విభవాభి రామయై
ధరణిని వెల్గినట్టి మనతల్లిని భారతమాతఁ బ్రోవ నీ
తరుణము దక్కఁ నొక్కటి దక్కదు భారతపుత్రరత్నమా? 6

ఉ. పూరుష ముఖ్యులై, భువన పూజ్యులునై, జనరాశికెల్ల నా
ధారులునై సమస్త విమతా జనతా దురితాగ్ని కుల్యలౌ
వీరుల గన్న తల్లి పరివిశ్రుత కీర్తి సతీమతల్లి, శ్రీ
భారత మాత దివ్య ప్రతిభర్మతి నెంచుము కూర్మి సోదరా! 7

సీ. శిథిల భారత యశః ప్రథిత మందిర పున
రుద్ధారణా మహోద్యోగమునకు
ప్రవిహత భారత ప్రాచీన విజ్ఞాన
వల్లికా దోహద వ్రతమున కును
పర రాజ్య కవిత, నంపన్మగ్న నిజ సంప
ద ప్రాతవు నర వతరణమునకు
విగత చాతుర్వైశ్యక వివిధ చతుష్షష్టి
కమనీయ సత్కళా గ్రహణమునకు

తే. శాంతి, సంస్థాపన క్రియాచరణమునకు
ధర్మ సంస్థాపనాత్మ సత్కార్యమునకు
తరుణ మరుదెంచె భారతాత్మజుఁడ నేఁడు
నీ విధినిఁ దీర్చి చిరకీర్తి నిల్పుమయ్య! 8

తే. వందల కొలంది యేండ్లుగా వసట గుందు
మాతృదేవత, దాస్యంబు మాన్పినట్టి
అల గరుత్మంతు పోలిక, నధిక శక్తి
భారతీ మాత దాస్యంబు బాపుమయ్య! 9

ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచిక (1922)

మా తృ వం ద న ము

శ్రీ రమణీయ నిర్మల సమృద్ధ జలాంచిత పుణ్యవాహినీ
పార పునీత! సర్వ ఫల పాదప మంజుల పుష్పవల్లరీ
హారి వనీ సమేత! సదహస్కర చంద్ర విభా ప్రపూత! స
తత్సౌరభ వాత! తుంగ గిరి జాత! సమస్త సుశస్య సస్య సం
భార శుభ ప్రజాత! మణిమానిత కాంచన ముఖ్యలోహ వి
స్తార ఖని ప్రతీత! ఘన శైల శిఖాంబు ఝరీ ప్రపాత! సం
ధ్యారుణ రక్త కాంతి విభవాతి శయాంబర దిక్ప్రభూత! కా
సార సరోజ షండ విలసన్మధువి భృంగ మృదు గీత! పక్షి వా
గారవ సుప్రభాత! మహదబ్ధి పరీత! నిరామయ ప్రథా
భారతమాత! సేతు హిమవన్నగ మధ్య ధరాస్థలీ భవ
త్సార శరీర సంజనిత సంతతిలో జనియించి మించి స
ద్వీరులు, రాజశేఖరులు, ధీరులు, జ్ఞానులు, సత్కవుల్, కళా
స్ఫార దిగంతపూరిత యశస్కులు, దాతలు, మౌనిసత్తముల్
భూరి మహత్త్వ భక్తులు, సుపూజిత ధార్మిక రాష్ట్ర
మంత్రులున్
జారు మహా పతివ్రతలు, శౌర్య గుణాన్విత వీరమాతలున్
బేరు గడించి పొయిరి యమేయ రుచిన్ వెలయించి నిన్ను నే
పారెడు భక్తి గొల్చు మహిమాన్విత! తావక నామ సంతతో
చ్చారణ మాత్రమం బడయఁ జాలరె? చాలఁగ నాత్మశక్తి వి
స్ఫూరిత సత్సమర్థతఁ బ్రపుణ్య గుణోజ్జ్వల! ధారుణీ సతీ
హార విరాజమాన తరళా కృత సౌమ్య వసు స్వరూపిణి
భారత పుత్ర పుత్రికలు పావన గర్భ! త్వదాప్త విస్తృతా
పార ధన ప్రపుష్టి గని భాసిలు సర్వ విదేశముల్; భవ
త్సార మెఱుంగ లేక మత జాతి వివాదము లంది నీ సుతుల్
పోరులు తెచ్చిపెట్టుకొని బుద్ధి విహీనత భక్తిమాలి, పై
వారల కెల్లఁ దాసులగు బానిసలై యొరు పోత గంజికిం
జేరలు సాచికొంచుఁ దమ జీవిత మెట్టులొ గడ్పు
కొంచు నతి
పార భృతి ప్రయత్నముల శక్తులు యుక్తులు దేహ
దార్ఢ్యముల్
ధారగ బోసినిచ్చు సతత శ్రమ లందుచు నాత్మ వృద్ధికిన్
దారులు గాంచలేక వివిధంబగు బాధలఁ దోగు చుండి యే
తీరున నీదు వారమని తృప్తి యొకింత గన రాని వారలై
తీరును మాలియుండ, వెలితిం బడి మాతరో! సాటి వారిలో
పోరును దప్పియుంటిమి విచారము లింతకు మమ్ము! నెమ్మదిం
జేరఁగ వచ్చు కాలమిదె చీకటి తీరి విశుద్ధ చంద్రికా
స్ఫార ముఖాప్తి గాంచెదము చేసిన పూర్వ తపః ఫలంబుచే
గౌరవ మాలికా వితతి గల్గుచు నుండె దినాభివృద్ధిగా
స్ఫైర్య విహార మన్ష్టితికి, శక్తుల చేకుతే నీ సుతాళిలో
జేరెను మాతృసేవ్యమున, పవిత్ర చరిత్రలు వీరమాతలున్

పారెకుం బొడుచుంద్రాఁడి వృదు మస్మిత తావక కీర్తి గీతముల్
వెరుచు [illegible] గాలిమలు క్రీడ వచింతురు త్వజ్జ యార్భటుల్
తోరణ [illegible] యెత్తిరిదె తోయద వీధికి సిడు [illegible]
కోరి ధరించు చుంద్రీ నవ కోమల సేవాలు సెజ వస్త్రముల్
పౌరుష మొప్ప సేవకులు సంతము లాడుచు శాంతి వర్ధలన్
పైరి [illegible] గడఁగి బాధల కోర్చి జయాభిరాములై
దేరత [illegible]రుచుండిరి [illegible]ధేయలు గాగఁ ద్వదాజ్ఞ కెప్పుడున్
జేరిమి మంచి దీవెనల నెట్టివి మాతవ కార్యదీక్ష యు
వ్వారిగ వారి కిచ్చి విభవంబులు గూర్పుము; [illegible]మాత' [illegible]
త్కారముగ గ్రహింపు లసితంబగు మత్పుల మాలికన్, నమ
స్కార పురస్కృతంబుగ నొసంగితి గణ్య సుపుణ్య మాతరో!

కవయిత్రీ తిలక బుర్రా కమలాదేవి.

గేయ సాహిత్యము పదములు

ప్రజలను స్వాతంత్ర్య సమరోన్ముఖులుగా జేయుటలో పద ములు ప్రధానములని నిస్సందేహముగా చెప్పవచ్చును. వానిలో యావ దాంధ్ర దేశమున బాల గోపాలము నతి వేలముగా నాకర్షించి, శాంతి సమరమున పాల్గొనునట్లు చేసినవి రెండు.

1. దండాలు దండాలు భారతమాతా అన్న పదము

ఇది స్వరాజ్యకవి వడ్డాది సీతారామాంజనేయులుగారి రచన[14]—

"దండాలు దండాలు భారత మాతా
తల్లి మమ్ము దీవించు భారత మాతా
రెండు వంద లేండ్లక్రింద భారత మాతా
అల్లకుంపినోడు దిగినాడే భారత మాతా
దిగి యూరకున్నాడా భారత మాతా ఆడు
దేశమంత దోచినాడే భారత మాతా
ఈత చెట్లు అన్నిన్నీ భారత మాత ఆడి
తాతగారి సొమ్మంట భారతమాతా!"

అను నిందలి చరణములు మచ్చునకు చూపినాము.

భారతమాత, మాతృ దేవతాకారముతో నొక పెద్ద ప్రభ కట్టి దానిని బండిపై ప్రతిష్ఠించి, వందలాదిగా జనులు కొందరు బండ లాగుచు, ఖద్దరు చొక్కాలు, గాంధి టోపీలతో నీ పదము పాడుచు, వీధులందు ప్రచారము చేసినపుడు, గృహములలో మూల మూలలనుండెడి వారు కూడ, ఉద్బోధితులై రప్పచో, నీ పద ప్రభావమ మూహింపవచ్చును.

ఇది స్వరాజ్య గీతామృతము — అన్న గ్రంథమున — ఉద్యమ ప్రారంభ దినములలో—అనగా 1921 లోనే ముద్రితమై విశేష ప్రచా రము గాంచినది. ఆనాటి ఉద్యమ ప్రచార విధానము నిది చక్కగా తెలుపుచున్నది.

2. మా కొద్దీ తెల్ల దొరతనమూ — అన్న పదము

ఇది గరిమెళ్ల సత్యనారాయణ రచితము. ఈ పదము కార్చిచ్చు వలె దేశమంతటా వ్యాపించినది. 1921—23 సంవత్సరములలో నీ పాట పాడనివారు లేరని చెప్పవచ్చును.

"మా కొద్దీ తెల్ల దొరతనము" కృతి [illegible] వెదజల్లబడినట్లు, గంజా [illegible] — [illegible] [illegible] [illegible] [illegible] [illegible]రాజద్రోహము [illegible] [illegible] విధించిరి [illegible] [illegible]—[illegible]—[illegible] [illegible]. కష్టదమువారికి సామ్రాజ్యము [illegible] ఆకర్షించినది. [illegible] కూడ [illegible] [illegible] [illegible] ప్రచారము మనము గ్రహించ వచ్చును [illegible] [illegible] ... ఖారత దీని సత్యాంశము [illegible]. మహాత్మాగాంధి ఈ పాట విన్నచో, విని దరిసి పెన [illegible] [illegible]15—మరియొకప్పుడు [illegible] [illegible]. ఆ సమయము [illegible]. అసలు మహాత్ముని సమయముతో ప్రతిక్షణము [illegible] [illegible] సందర్భమున—[illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] తెలుగువారికి [illegible] [illegible] ఉపకారము మాత్రము [illegible].

గరిమెళ్ల పట్టభద్రుడై బోధనాభ్యసన పట్టము (ఎల్.టి. పరీక్ష యోగ్యత) పొందుటకు చదువుచుండగా, గాంధి ఆదేశముగ దానిని విడిచి ఉద్యమమున చేరినాడు. అతని పట్టము ప్రభుత్వమువారు రద్దు చేసినారు పిదప ముద్యోగము దొరకక దారిద్ర్యము ననుభవించి నాడు కీర్తిశేషులు. వానిర్ల వెంకటేశ్వరశాస్త్రిగారీయనను పోషిం చెడివారు. ఈయన తమిళ భాషలోని 'తిరుక్కురళ్' అను గ్రంద మును వచన పద్య కవితలో రచియించినాడు.

సహాయ నిరాకరణోద్యమ కాలమున పై రెండు పదములేగాక మహాత్ముని ఆశయములను ప్రచారములోనికి తెచ్చు మరికొన్ని పదములు రచితములైనవి.

హరిజనోద్ధరణమును గూర్చి మాధవపెద్ది బుచ్చి సుందర రామశాస్త్రి—

"అంటరాని వా రెవరోకారు, మా
వెంట రానివారే"

అన్న పాట చాలా వ్యాప్తిలో నున్నది. బుచ్చి సుందర రామశాస్త్రి రచయితయే గాక శ్రావ్యమైన కంఠస్వరము గలవాడు. కావున నాతడు దీనిని పాడుచున్నప్పుడు ప్రజలూ ముగ్ధులగుచుండెడి వారు

ఆకాలమున వందల కొలదిగా పదములు, పాటలు రచితములై, జాతీయోద్యమమును ప్రోత్సహించినవి. వానిలో చాలా పదములక గాని పాటలకు గాని కర్తృత్వము తెలియరాదు. ఆ పాటలలో మేలుకొలుపు పాట చాలా వ్యాప్తిలో నుండెడిది.

"మేలుకోమమీ భరత పుత్రుడ
మేలుకొను మీ సుజన మిత్రుడ
మేలుకొను మా సచ్చరిత్రుడ
మేలుకొనవయ్యా! వత్సా! మేలుకో"

14. స్వరాజ్యకవి వడ్డాది సీతారామాంజనేయులుగా రాయుష్మం తులై యున్నారు. ఇప్పటికి 75 గ్రంథములు రచించిన మహాకవి.

15. తమిళనాటి రాజకీయ పితామహుడైన 'రాజాజీ'—ఈ పదమునే కీర్తిశేషుడైనాడు.

ఈ మేలుకొలుపు పదమును భూపాల రాగములో పాడుదురు. తెల్లవారుజామున— వీధులలో ప్రభాతము చేయుచున్నప్పుడు ఎంత మంది స్వరాజ్య భక్తులకో ఉద్బోధము కలిగించినదో.

గాంధి మహాత్ముని గూర్చిన పాటలలో
"కొల్లాయి గట్టితే నేమి మా గాంధి
కోమటై పుట్టితే నేమి"

అన్న బసవరాజు అప్పారావు గేయము ఈనాటికీ ప్రసిద్ధమైనదే.
(భారతి—మార్చి 1925)

ప ద్య కా వ్య ము లు

సహాయ నిరాకరణోద్యమమున పదములు ప్రజల నాకర్షించినట్లుగా పద్య కృతులు లాకర్షింపలేదు. అయినను నా కాలమున పద్య కృతులు జాతీయోద్యమమును పురస్కరించుకొని బయలుదేరినవి. వానిలో ముఖ్యమైనవి రెండు. అవి రెండును బలిజేపల్లి లక్ష్మీకాంతకవి రచితములే.

స్వ రా జ స మ ర్య

ఈ పద్యకృతిలో భారత వర్షమున రాజకీయోద్యమ చరిత్ర చక్కగా చిత్రింపబడినది. 'స్వరాజ్య' సింహనాదముతో తిలకు చేసిన సేవ—"ఉచిత నిర్బంధ విద్యోపలబ్ధి యెటున్న
చోర్కెలతో దివి కేగె గోకులుండు"
అని గోపాలకృష్ణ గోఖలే సేవ విశదముగా తెలుపబడినది. స్వరాజ్య సంపాదనమే భారతీయుల పరమావధియని ఉద్బోధింపబడినది.

స్వ రా జ్య ర థ ము

స్వరాజ్య రథము గాంధి ఉద్యమమును ప్రోత్సహించుటకు రచితమైనది. కవి యీ యుగమును "గాంధి యుగము" గా భావించినాడు.

మ. తరి గాంధియుగ మేగుదెంచె నిక నేతద్భారతము స్వరా
జ్య రథం బాతని సారథిత్వమున నేపాగింపుడంచున్ జగ
ద్గురు డేగెన్ దివి లోకమాన్యుడదె యుద్ఘోషించె తూర్య
ధ్వనుల్
ఉరు తద్దివ్య రథంబు లాగుటకు రండో భారతీయ ప్రజల్

ఖా ది జీ

తులలేని తెలుగు కవితకు పేరు గాంచిన తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారి కృతి—గాంధి మహాత్ముని జీవితము పతి రసవత్తరముగా వావిష్కరించినది.

విదేశీ వస్త్ర బహిష్కారము
పానీయ నిరోధము

విదేశ వస్త్ర బహిష్కార ప్రచారమున స్త్రీలు, పానీయక నిరోధము మూలముగా సాధించిన విజయము చూచిన మన మాశ్చర్య చకితులము కాక తప్పదు. ఎప్పుడును ఇల్లు విడిచి యెరుగని యిల్లాండ్రు భుజములపై ఖాదీ వస్త్రములతో కొందరు, త్రివర్ణ పతాకము ధరించి కొందరు, చిన్నపిల్లలతో కొందరు, విదేశ వస్త్రము లమ్ము అంగళ్లవద్ద, ఎండలో, ఆ వస్త్రములను బహిష్కరింపుడని ప్రజలను బ్రతిమాలుచు మధురమైన పాటలతో ప్రచారము చేసిన దృశ్యములు నాటి కవుల మానసము కరిగించినది—ప్రసిద్ధ కవులు కీ. శే. భోగరాజు నారాయణమూర్తిగారు నాటి స్త్రీ పానీయ నిరోధము పెట్టిన మన కన్నులకు గట్టినట్లు వర్ణించినారు గాంచుడీ—

శా. స్వాంతంబుల్ కరిగించు గానము మహాసామ్రాజ్యముతో, దివ్య
ప్రాంతంబందున్ మెరుగుంబులో, ఘన శాంతంబుల్ సమూహం
ములతో,
కాంతా! సౌశ్రీను మానిపింపు మని, మా యుదిగిల్లు ప్రబం
గించు నీ
శాంతా కేతనరోధ పోదము విశ్వాసంబు శ్లాఘించెదన్.

శా. యూతా దూతల జుంటు నీరు సమగ్రాప్యులై నాడ వి
ఖ్యాతి గాంచిన శైల నార్యరుల నెలంగ నారాడ... వి
చేతం దాలిచి, ఎండ కొరి విదేశీయాంతరస్థానము వి
క్రేత ప్రేరణ మంచలించెదవు సస్వరాంల సాధ్వీమణీ!

మ. మగువా! భద్రరు దక్షిణార్ద్రములు యిమ్మన్నప్పుడారాలపై నా
వ గుణధ్యానము వర్తక ప్రతతిలో ధ్యానించి చల్లార్తముల్
వగులంచని, విదేశ పట్టణములన్ వస్త్రాలపై శోభపై
బిగియం గట్టిన సిప్పరేకులన ప్రేమం జూపుమ్మ నిరాంగనా!

శా. కంటిం జూచి యెలుంగ వంగడుల పేరాలంబునం దట్టినన్
గింటెన్నీ పెను మాటలతో, బుడుతలం గైకొంచు బాజారులో
వొంటిం పెమ్మట ప్రగమ్మ పాత్ర కర నిరోధోద్యోగమందుండ వి
గింటిం దేశ హితార్థ మహావదగు త్యాగంబుం బవిత్రాంగనా"

ఉ. ఆరయం జలద ఘోషని సహస్రపర ప్రకర ప్రతాప మె
ట్లోరుచు కొందువో యెలుగవో మను కోమల గాత్రి
తేజమున్
ధారి కృపాపరత్వమున ఘాతము లైరదుసు ప్రబోధ
నాక్షయ
ప్రకారత వొప్పు పానీయక నిరోధ మనోహార్యము మ్మిన
లాత్మలన్

చ ర ఖా ప ం చ క ము

గాంధి స్వాతంత్ర్య సాధనలో ముఖ్యమైన చరఖాను గూర్చి గేయములు, పద్యములు వెలువడినవి. వానిలో వింతవరకు నపరిచితమగు "చరఖా పంచకము" నిందు పొందుపరచుచున్నాను.

చరఖా ఎప్పుడును గాంధి చేతిలో నుండెడిది. ఆయన వెళ్లినప్పుడును నూలు వడకు చుండెడివాడు—క్రీ. శ. 1929 లో మహాత్ముడు విజయనగరము వచ్చినప్పుడు చరఖాను గూర్చి కీర్తిశేషులు విదుదవోలు సుందరము పంతులు గారిట్లు పంచకము చెప్పిరి.

క. చరఖా ప్రదిప్పుచు నుండిన
చరఖాప్పులు లేవి పనియు ధరియించెగవం
గరఖా టోపీ బట్టలు
ధర ఖాయము చౌక భారత ప్రజ కబ్బున్ (గా)

క. రాటము చక్రంబే సా
రాటంబున శాంతి సమర రంగమునందున్

మేటి యగు సాయుధం బది
చాటించెను గాంధి యట్టి జాడను గనుడీ (2)

క. "అవె రాట్నంబులు వచ్చెడు
నవలకు తోలండి బండ్లు" నను సామెతనే
యవు నిజముగ గాంధిజీ
ప్రవిమల మార్గంబు నుతము పాటించినచోన్ (3)

క. ఖాదీ గట్టినచో సం
పాదన చేయంగవచ్చు స్వాతంత్ర్యంబున్
కాదన వేరెవ్వరు నె
వాదంబులు లేవు ఖాది వ్రతమును బూనన్ (4)

క. మా కట్టుబట్టలన్నియు
నే కట్టుడి లేక గల్గ నిక ముందైనన్
"ఏకే మేకయ్యెడు" నను
వాకును సార్థకము చేయవలె జనులారా! (౫)

ఖాదీ ఉత్పత్తి విధానము

కీ. శే. ఆచంట వేంకటరాయ సాంఖ్యాయన శర్మ

సీ. అన్ని వస్త్రములకు నాధారమనుకొన్న
ప్రత్తి విదేశాల పాలబడియె
కూర నారలకేమి కొదువను కొను గోగు
పంట విదేశాల పాలబడియె
పీడి పంటల కాట పట్టము కొని యున్న
పనులు విదేశాల పాలబడియె
ధన ధాన్యములకు నిధానమ్ముగా నున్న
పసిడి విదేశాల పాలబడియె

తే. భారతీయుల కీకమందు బ్రదుకు తెరువు
నూలు వడకుట యని తెల్పి నూర నూర
నాడు నాడున గాంధి రాట్నముల క్రమము
సీమ వారికి బోడమంగ జేసె గు[illegible]

తే. "వడువుడు కుటుంబ మేకులు వడకియైన
నాయడా" యని పిలిచిన నాడు మగని
నన్ను తీరున మీ రాజ్యమందు లేని
కసువు కాలుదు మేకులు వడకియైన

నేత దండకము

రెండు వేలేండ్లకు మున్నుండుగా భారతీయుల్ జలం బరితగా లేని రోజులలో ప్రత్తి పండించుచున్ నూలు రాట్నంబులన్ సన్నపుం దారముం దీడి యా నూలు మగ్గాన గారంపు బండమ్ముగా జేసి కార్పాసము ల్గాగ సొమ్మారు మేల్వస్త్రములన్ జేయుచున్ బారసీకాది రాజ్యాలకుం బంపగా హర్షముం బొందుచున్ బారసీకుల్ ధరింపంగ గ్రీసు ప్రవహింపంగ లేకట్టి రాజ్యంబుల వ్యాప్తి యా వర్తకంబంతయున్ పెంపు గ్రహింపంగ వీరితిగా గొంతకాలంబు నా రోమకుల్, గ్రీసు రాజ్యంబులతో వర్తకం బంతయుం గాంచగా నొప్పు నీ [illegible] ప్రకుంబొప్పగా నవార్య గుప్తులతో చక్రవర్తుల్ బయట [illegible] [illegible] ఉన్ మా.బల్ కోహినూర్ సేటు జెంపొరకయున్ వర్తకార్థంబుగా ఢిల్లి విచ్చేయు నాయింగిలీషుల్ ప్రభుత్వాప్తి నొప్పార యంత్రంబులన్ పెద్ది రాకాను నొప్పారు నా సీమ దేశంపు నూల్ వర్తకాల్ సాగ నిర్మూలితంబైన మీ నేత నేవాగమే నిల్చెడి—ప్రత్తి పండింపగా నిచ్చ రోజు పోలేదు కాంభోజముం బ్రత్తి పండింపుడీ దేశమందిప్డు కోటీశ్వరుల్ పెద లున్నారు కూలీలు లెక్కింపగా శక్యమే, అట్టిచో మూలమున్ వడ్డియున్ కూలియున్ లాభ మీ దేశమందుండు కీర్తుల్ తగ శ్రేష్ఠి దేశాభిమానంబు చూపించుచున్ ప్రత్తి దేశమంపంగ మాల్పట్టలం దేరనా ఖర్చులన్ వివ్మతి వస్తులన్ మాన్ప మీ ఢిల్లియున్ గాంధి రాట్నాలతో గింజలన్ దియుచు వ్యైకులం జేయుచున్ నూలు రాట్నాలతో నెకులన్ వడ్కి దారంబుగా దోడుచున్ గుంజెతో చిక్కులం దీయుచున్ కండెలం జుట్టి మగ్గాన కారంబు వడ్డుం దగ జేయుచున్ గండెనీ చక్కి యాచక్కి త్రోదోయు చున్నేక దారంబు లల్లెయుచున్ ఒక్కటో గట్టిగా వడ్డు దట్టించి నూల్ బట్టలన్నేసి యున్నాని స్వల్పట్టగా దీక్ష బూనుండు సువ్యాప్తికిన్ దేశలాభంబు హస్తంగతంబై విరాజిల్లెడిన్ దేశమాత నమస్తే నమస్తే నమః.

పై దండకము భారతదేశమున నూలు బట్టల ఉత్పత్తి వర్తక వ్యాపార చరిత్ర—ప్రాచీన కాలమునుండి ఆంగ్లేయుల పాలన వరకు తేట తెల్లముగా దెలుపబడినది. విదేశ యంత్రముల మూలమున చేనేత పరిశ్రమ యెట్లు నిర్మూలితమైనది యుటంకింప బడినది.

"మా రాజ్యము మా కిచ్చిన మేమేకోలేమని యునకొందు రేమో" అట్టి భావమునకు చోటేలేదు. "ఏకులు వడికియైన కుటుంబాన్ని వడుపుతాను నాయడా! నామీద భారముంచు" అన్న దొక కాపు టిల్లాలు. అట్టిచో, మా రాజ్యమున్న మేము పాలింప లేమా" అని ధ్వని. (కల్పలత 1921.)

విదేశ వస్త్ర దహనము

స్వాతంత్ర్యోద్యమ ప్రారంభ దినములలో సభలలో ఉపన్యాసము లైన వెనుక—సమావేశానంతరము వచ్చిన వారందరు తమ తమ విదేశ వస్త్రముల నొక కుప్పగా బోసి, వానిని దగ్ధము చేసెడి వారు. సభకు వచ్చునపుడే వారు సాధ్యమైనంతవరకు ఖద్దరుగాని మరియొక వస్త్రముగాని తెచ్చుకొనెడివారు—ఇది నియతముగా జరిగెడిది. ఆ సమయమున తగులబెట్టబడిన విదేశ వస్త్రములు మిగుల విలువ గలవియై యుండెడివి. దీనివలన విదేశ వస్త్ర బహిష్కారమున నానాటి సామాన్య ప్రజానీకమున కెట్టి యభినివేశ ముండెడిదో తెలియగలదు.

కొల్లూరి సూర్యగుప్త

గీ. వేలు రెంటికి పైబడి విలువ చేయు
తన విదేశీయమైన వస్త్రముల నెల్ల
దగ్ధ మొనరించి వెంటనే దాల్చె నపుడె
శుద్ధ ఖద్దరు కొల్లూరి సూర్యగుప్త

మాగంటి అన్నపూర్ణ

రెండు వేలైన సీమ చీరెలను దానె,
వొక్కసారిగ వస్త్ర కానాతి యొనర్చె

గాంధి చూచుచు మెండుగా గణన మీర
త్యాగ గుణ పూర్ణ మాగంటి అన్నపూర్ణ.

సత్యాగ్రహ దీక్ష

సహాయ నిరాకరణోద్యమమునకు సత్యాగ్రహ దీక్ష— ప్రథమ సోపానము. ఈ దీక్షా మహిమచే గాంధి, ఏ విధముగ మహాత్ముడైనది కళాప్రపూర్ణ—త్రిపురాన సూర్యప్రసాద రాయ కవివర్యులు ప్రాచీన కవితా ధోరణిలో చక్కగా చిత్రించినారు.

ఉ. సత్యము శౌచమున్ దయయు, సర్వ సమత్వము, శాంతి స్వార్థరా
హిత్యము ధర్మబుద్ధి భువనైక హితాచరణంబు సాధు సాం
గత్యము నిత్యతుష్టియు వికార విదూర విచార దృష్టి ని
ర్వ్యత్యయ చిత్త వృత్తి గలవారు మహాత్ములు గారె యెవ్వడన్

సీ. తన స్వార్థమును పరార్థము వీడుటది యెట్టి
స్వారాజ్య విభవమో చాటి చెప్పె
తన తెచ్చికోలు పేదరికం బరసి చూడ
యెంత యైశ్వర్యమో యెఱుక పఱచె
తన గోచిపాత రాయని తన మది యెట్టి
పీతాంబరత్వమో పేర్మి దెలిపె
తన మౌనముద్ర యెంతటి సమస్యా పూర్తి
వివరణలో చక్క వెల్లడించె

గీ. తనదు జీవితమే నిదర్శనము చేసి
లేమిలో కల్మి, కల్మిలో లేమి జూపె
వింత గొల్పెడు ననహహా! గోరంతయైన
తెలియగా వచ్చు మహాత్ము దివ్య మహిమ

సత్యాగ్రహ దీక్షను పూనుటకు, పురుషులేగాక, స్త్రీలును అందు కవయిత్రులు చాలగ ప్రబోధము చేసిరి. వారిలో శ్రీమతి దేవులపల్లి సత్యవతమ్మగారి సత్యాగ్రహ ప్రబోధము, ఆ కవయిత్రి పేరునకు తగినట్లున్నది. సత్యవతమ్మ సత్యాగ్రహ ప్రబోధము చేయుట సత్యమే గాక మహత్త్వముగా నున్నది.

మ. కనుఁడా మాటల దుఃఖ నిస్వనములన్ కారుణ్య మేపారగా
మన తాపాశ్రుకణ ప్రవాహమున తాపం బాఱి జాతీయ జీ
వన దీక్షారతి బూని భారతముగా పాడంగ త్యాగ వ్రతం
బున నాత్మాంజలి మాతృ దివ్య చరణాంభోజంబు
పై నంటుమన్
వెనుకం జూడక రండు లెండు తెగువన్ వేవేగ నారీమణుల్.

సీ. దాస్యాంధకారంబు తరిగి వేయుటకునై
ఖద్దరు దీక్షతో గట్టరమ్మ!
గద్గద స్వరముతో కడు దుఃఖ మందెడు
పంచమ సుతుల పాలించరమ్మ!
ఆత్మ నాశ మొనర్చు రక్తి త్రాగుడు మాన్పి
[illegible] దీక్ష తెలుపరమ్మ!
మన జాతి మన భాష, మన దేశ మభివృద్ధి
నొందు కారణం బూహింప రమ్మ.

గీ. మనము పూర్ణ స్వాతంత్ర్య [illegible] వలకు
[illegible]

మాతృ సేవా పరాయణ మహిత దివ్య
కంకణము దాల్చి రారమ్మ గరితలార!

ఆంధ్ర మహిళల త్యాగము

మహాత్ముని స్వాతంత్ర్య సమరమున పురుషులతో సమానముగా స్త్రీలును నాంధ్రదేశమున నత్యద్భుత త్యాగమును ప్రదర్శించినారు. తిలకు స్వరాజ్య నిధి సేకరణమున మహాత్ము డాంధ్ర దేశమున పర్యటించి నప్పు డాత డాంధ్ర వనితల యత్యుదార గుణమును నిట్లు శ్లాఘించి నాడు.

"ఆఱు దినములలో, నాంధ్ర స్త్రీలు నాకు ఏబది యారు వేల రూపాయలు నాకు సమర్పించిరి. కోటి రూపాయలు నిధిని సమకూర్చుటకు, నాంధ్రదేశము దక్క వేఱుచోటి కరుగ నక్కరలేదు."

ఈ ప్రశంస తెలుగు వెలదుల త్యాగశీలతకు దివ్య పతాకయే గాక, భారత వర్షమున ఆంధ్ర స్త్రీలలోకోత్తర విశిష్టత బాహాటముగా చాటుచున్నది.

గీ. నగలు ధరియింపగా నాంధ్ర మగువలకును
నెంత ప్రేమయో త్యాగమందంత మోజు
ఒక్క మంగళసూత్రంబు దక్క తక్కు
నగల నర్పించినారు సంతసము తోడ
"ఆంధ్ర మహిళల త్యాగాని కవధి లేదు."

గీ. "ఆఱు దినముల నేబది యాఱువేలు
రూప్యముల నేను తిలకు స్వరాజ్యనిధికి
సేకరించితి కోటియు సిద్ధమగును
ఆంధ్ర దేశంబు నందె వేఱెఱుగ కుండ"
ననుచు మెచ్చెను గాంధి మహాత్ము డపుడు.

మాగంటి అన్నపూర్ణ

గీ. నగల నన్నింటి నిచ్చితి నాడె మైన
చేతి గడియార మిచ్చితి చింత యొకటె
భర్త నర్పించు భాగ్యంబు పడయ లేద
టని బల్కె గాంధితోడ మా అన్నపూర్ణ.

బులుసు సాంబమూర్తి భార్య

గీ. కడియములు మాత్రము మిగిల్చి కడమ నగలె
విధి కొసంగెను స్వయముగ గాంధి మహాత్ము
డడుగ వెంటనె యిచ్చె నా కడియములను
బులుసు సాంబమూర్తి సతి ప్రపూత చరిత

ఈపూరి అలుమేలు మంగమ్మ.

శాంతి సమరమున తెనుగువారు అసమాన ధైర్య సాహసములను ప్రదర్శించిరి. యావద్భారత వర్షమున నా సమయమున కారాగారమునకు వెళ్ళిన ప్రథమ కాంత—ఆంధ్ర స్త్రీయే.

గీ. "ఆంధ్ర దేశంబునకె గాక యఖిల భారత
వర్షమున జైలు కేగిన ప్రథమ వనిత"
యనుచు [illegible] యశమును గడించె
[illegible] ఈపూరి అలుమేలు మంగమాంబ

యామినీ పూర్ణతిలక

వృత్తుల విడనాడుమని గాంధీమహాత్మ డాదేశించెను. కొందరు న్యాయవాదులు—తమ న్యాయవాద వృత్తిని విడనాడిరి. ఈ సందర్భమున యామినీ పూర్ణ తిలక అను వేశ్య గుంటూరు నివాసి తన కుల వృత్తియైన వేశ్య వృత్తిని తక్షణమే విసర్జించి, దేశ సేవకురాండ్రలో నగ్రగణ్యయైనది.

ఆ. వేశ్య యయ్యును తన కుల వృత్తిమాని
దేశసేవను రక్తి గాంధిమహాత్ము
నుద్యమంబు ప్రచారంబు నొనర జేసె
యామినీ పూర్ణ తిలక ప్రఖ్యాత లతిక.

ఈమె తెలుగు కవయిత్రి. శ్రీ వేంకటేశ్వర శతకమును రచించినది.[16] ఈమె చరిత్ర ప్రకటితము కావలెను.

దువ్వూరి సుబ్బమ్మ

ఆకాలమున ప్రచారమునకు ఉపన్యాసములే గాక మనోహర గాత్రముతో మహా కవుల పద్యములను గీతములను పాడుట వలనను ప్రజ ఉత్తేజితు లగుచుండెడివారు. దువ్వూరి సుబ్బమ్మ అట్టివారిలో నొకతె.

ఆ. శ్రావ్యమైనట్టి కంఠస్వరంబు తోడ
పద్యములు గీతికలు పాడి ప్రజలలోన
నుద్యమా వ్యాప్తి గావించె నొప్ప గాంధి
స్తుతుల జేయుచు దువ్వూరి సుబ్బమాంబ.

భాగవత పద్యములు చదువుచూ భారతమాత గీతికలు పాడుచూ, ఆమె ఉపన్యాసము చెప్పు చుండ నొక పర్యాయము కీర్తిశేషులు విక్రమదేవ వర్మ గారు (తరువాత జయపురం మహారాజులుంగారు) విని, సభలో "అమ్మా—ఏబదైదేండ్ల వృద్ధుడనైన నేనే మీ ఉపన్యాసమును విని ఉత్తేజితుడ నగుచుండగా, ఉడుకు రక్తము గల యువకు లుద్రిక్తు లగుటలో సందేహ మేమున్నది." అని ప్రశంసించినారు.

అపర భద్రకాళి ఉన్నవ లక్ష్మీబాయమ్మ

ఈమె సుప్రసిద్ధ దేశభక్తులగు ఉన్నవ లక్ష్మీనారాయణగారి భార్య. భార్యా భర్త లిద్దరును సనామధేయులు[17]—ఈమెది ఆజాను బాహు విగ్రహము—నల్లని దేహచ్ఛాయ. ఆమె ఖద్దరు చీరె ధరించి ఖద్దరు పతాకతో వేదిక నెక్కిన భద్రకాళివలె కప్పించెడిది. ఈమె యుపన్యాస ధోరణి వేరు. "మీకేం మతులు లేవా, ఆలా దేశముల్లా అట్టుడికి పోతుంటేను, చిమ్మకు చీరెత్తినట్లు పూరుకుంటారేం—పురుషుడైనప్పుడు నడుములు బిగించడం కాదు, ఇప్పుడు నడుములు బిగించి, ముందు నడవండి" అనే రీతిగా ఉండేది. ఆమ నామెను చూడగానే కొంతమందికి భయము వేసేది. కాని మాట్లాడి నప్పుడు మాతవలె ఉండేది. ఆడవాళ్ళువేసే ప్రశ్నలకు ఆమె జవాబులు ఎంత మృదువుగా ఉండేవో ఒక్క ఉదాహరణ చూపు చున్నాను.

ఆమె ఉపన్యసించు చుండగా, ఒక యువతి పాపము అమాయకము గానే—"ఏమండీ ఖద్దరు చీరె చాలా బరువుగా ఉంటుందండీ, అది కట్టుకొని భరించ గలమా" అని ప్రశ్న వేసింది. వెంటనే లక్ష్మీబాయమ్మ—"పండని కొద్దీ బరువుగల పొట్టను పరించగా లేందీ బరువుగల ఖద్దరు చీరె భరించ లేవా" అని జవాబు చెప్పింది. ఆ యువతియే కాక, మరికొందరు మహిళలు ఖద్దరు చీరెలు ధరించి సమావేశానికి హాజరైనారు.

క. అన్నిట నారాయణు డన
నెన్నిక గను భర్త తోడ నేకాత్మిక యై
ఉన్నవ లక్ష్మీబాయమ
సన్నుతిగొని దాస్య మోక్ష సంగ్రామమునన్

పొణకా కనకమ్మ

నెల్లూరిలో కస్తూరిదా విద్యాలయమును స్థాపించి—గాంధీ మహాత్ముని యుద్యమమును సిద్ధిజెందించిన పుణ్య స్త్రీ పొణకా కనకమ్మ తను స్థాపించిన విద్యాలయమును గూర్చి ఆమె యిట్లు చెప్పినది.

చ. తెలుగు చరిత్రలో పసిడి దీప్తులు వెల్గెను రాజ్య బాపుజీ
పిలువున కర్త మొగ్గినది విశ్వ దరిత్రి స్వతంత్ర బారలో
జ్వలిత గను దీక్ష పూనినది సాక్షిగ కస్తూరిదా పేరునన్
వెలసిన చిన్ని మొక్క యిటు విస్తరిలెన్ నవ కల్పశాఖయై.

క. ఆనయుంబున గాంధి మహా
త్ముని సేవకు జీవనంబు తోరపు భక్తిన్
వినియోగించిన పొణకా
కనకమ్మను పెంచ వలదె గౌరవ మొప్పన్

పొణకా కనకమ్మకు పూర్తిగా తోడ్పడిన మహిళ ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ.

క. ఆయమ ద్రోణము లక్ష్మీ
బాయమ్మయు నుద్యమంబు వ్యాపింపంగా
చేయూత నిచ్చి వెలసిరి
శ్రేయము పడతులకు నెల్ల సిద్ధింపంగన్

పొణకా కనకమ్మ ఎక్కువలో ఆస్తిని ప్రజోద్యమములో కర్పూరమువలె హరింప జేసినది. రెండు మారులు కారాగృహవాసశిక్ష ననుభవించినది. లక్ష్మీబాయమ్మయు సత్యాగ్రహోద్యమమున— నంప్రాప నీయమగు సేవ గావించినది.

వీరిరువురును జంటకవయిత్రులు— వీరి రచనలన్నియును ఆధ్యాత్మికములు— వీరి భగవద్గీతానువాదము సులభ సుందర శైలి నుండి గీతార్థమును గ్రహించుట కనుకూలముగ నున్నది. ఒక్క యుదాహరణ—

---

16. ఈమె కుమార్తె శ్రీమతి కనకదుర్గా రామచంద్రను ఉన్నత పరీక్షల దేరి విదుషీమణియై మదరాసున సాహిత్య సేవ చేయుచున్నది.

17. సనామధేయులగు దంపతులగు నిప్పు డొక విశేషమున్నది. పూర్వము పాము కఱచినపుడు ఈ దంపతులు కఱచిన దానిని గుట్టుకొనిన గో విషము హరించిపోయెడిది. అది ఆ దాంపత్య ధర్మ ప్రభావము.

సర్వభూతస్థమాత్మానం సర్వభూతాని చాత్మని
ఈక్షతే యోగ యుక్తాత్మా సర్వత్ర సమదర్శనః.

ఆ. వె. సకల భూత వితతి సమదర్శనుండయి
యోగ బుద్ధితోడ నుండువాడు
తన్ను నఖిల భూత తతియందు తన యందు
నఖిల భూత చయము నరయు చుండు.

దుర్గాబాయి దేశముఖ్

ఆంధ్ర మహిళామండలికి మకుటాయమానమైన స్త్రీ రత్నము దుర్గాబాయి. సత్యాగ్రహ దీక్షా దినములలో, ఖద్దరు చీరె ధరించి త్రివర్ణ భారత పతాకను చేతదాల్చి— వేదికపై నిలువబడినప్పు డామె మూర్తీభవించిన దుర్గాదేవి వలె భాసించెడిది.

మ. అతులోత్సాహము దేశభక్తియును పెంపారంగ సత్యాగ్రహో
గ్ర తపోదీక్షను నాటి దుర్గవలె దుర్గాబాయి స్వాతంత్ర్య సం
గతమౌ ఖద్దరుచీరె భారత పతాకం దాల్చి గాంధీ మహా
మతముఖ్ వ్యాప్తము చేసె నాంధ్ర మహిళా మాహాత్మ్యైక
జ్యోతియై.

దుర్గాబాయికి తొలినుండి స్వాతంత్ర్య సమరమునందు పాల్గొనుట యందెంత యభినివేశమో, నిర్మాణ కార్యక్రమమునందంత దృష్టి —"నిర్మాణ కార్యక్రమము, కార్యసిద్ధి" అను ద్వాదశాక్షరమంత్ర సిద్ధియే ఆమె ధ్యేయము— స్వాతంత్ర్యము బడసిన వెనుక— ఆంధ్ర మహిళాభ్యుదయమునకై దుర్గాబాయి ఏకైకముగా బహు సంస్థలు స్థాపించి, ఆంధ్ర దేశాభ్యున్నతికి దోడ్పడిన మహనీయురాలు— ఈ విషయమున నామె కామెయే సాటి.

క. మహిళాభ్యుదయంబునకై
బహు సంస్థల నేర్పరించు భవ్య మతింతున్
మహనీయ ఆంధ్రమాతకు
దుహితలో నగ్రగణ్య దుర్గాబాయిన్—

శా. నిర్గమ్యంబగు నాంధ్రలోక మహిళా నిర్మాణ కార్యక్రియా
వర్గం బెంతయు సిద్ధి "దేశముఖ"సంభావ్యంబునం బెంపగా
మార్గంబియ్యది భారతావనిని సంభాసించగా జేయుమా
దుర్గాబాయికి సీడులేదు నిఖిలాంధ్రోర్వీ మహా మండలిన్.

గాంధీ సేవా వ్రతి — మీరాబెన్ (మిస్ స్లేడు)

ఇప్పటి కెనుబదియేండ్ల క్రిందట అమెరికాదేశమున ప్రపంచ సర్వమత మహాసభలో మవన్యసించు నపుడు— శ్రీ వివేకానందస్వామిని దర్శించి, ఆ వెనుక, ఆయన శిష్యురాలైన ఒక ఆంగ్ల యువతి "సోదరి నివేదిత" అను పేరితో భారతీయ యువతియై ప్రసిద్ధిగాంచినది— గాంధీ మహాత్ముడు స్వాతంత్ర్య శంఖారావము పూరించి భారతీయులను మేల్కొలిపి నప్పుడ్పుడును గాంధి మహాత్మ నెఱుఁగకయే, ఇంగ్లండు దేశమున, సత్రీకులమాలమున, ఆ మహనీయుని ఖ్యాతి విని, ఐదువేల మైళ్ళ దూరమునుండి, యిచ్చటికి వచ్చి— మహాత్మునికి కూరిమి తనయవలె సరి చర్య లొనర్చిన— ఆంగ్లయువతి— మిస్ స్లేడు— అంతకన్న హెచ్చు యశము గడించినది.

మహాత్ముని కామె కంటికి రెప్పవలె చేసిన నిరుపమాన సేవయే గాక భారతదేశమునందామెకుగల యత్యంతాభినివేశమున ఆప్యాయతను— తెలుగు కవులు కవయిత్రులు— మెత్త కందములతో కీర్తించిరి.

శ్రీ. శే. మున్నంగి శర్మ

చ. కడమిటి సీమ యెడ? విల్లివాయ మదేడ? హిమాని నుండి పె
ల్లుడికెడు వాసమేడ? ఎటులొర్చితి వమ్మ— మహాత్మసేవ కీ
కడ కరుదెంచి జీవితము— గాంధికి నర్పణ చేసినట్టి
కడిమియె భారతావని ప్రఖ్యాతి గాంచెను స్లేడు కన్యకా—

శ్రీమతి పోలేటి నిత్య కల్యాణమ్మ

ఉ. సేవొక యాంగ్లదేశ రమణీ మణివైన యుదార బుద్ధి హిం
సా వర మాతృకా ప్రజ వనాన ముదం బెన యుప్పతిల్ల స్వే
చ్ఛా విభవంబు గూర్ప నిజశక్తిని సర్వము ధారవోయం జా
మిమ్మావు మహాత్మ సేవ కరుదెంచితివో జననీ శుభాంగ్మణీ!

శ్రీమతి దేవులపల్లి సత్యవతమ్మ

ఉ. ఎక్కడి యాంగ్లదేశ మది, యెక్కడి భారతదేశ మద్దిరా
ఇక్కడి కేగుదెంచి యిటులెంతయు దీక్షను మాదుముక్తికై
తక్కక హ్రాతియుం బవలు తల్లిరో? స్లేడురో? పాటు
పొందు నా
యెక్కువ యైన నీ ఋణము నేగతి తీర్చెద నమ్మ
మామ్మహా

క. మృగతృష్ణను బోలెడు వా
ద గను విలాసమును విడిచి తల్లీ స్లేడూ
నిగమాంత వేది గాంధికి
తగ కూతురవైతి వెంతధన్యవొ ధాత్రిన్.

గాంధీ మహాత్ముని లండను ప్రయాణము

గాంధిమహాత్ముడు[18] గుండ్రబల్ల సమావేశమునకు (రౌండు టేబిలు కాన్ఫరెన్సు) లండను పట్టణమువెళ్లినప్పు డత్యంత శీతలముగా నుండు నా ప్రదేశమున ప్రత్యేకమైన నూలుబట్టలుగాని, ఉన్ని బట్టలు గాని ధరింపవేలేదు— శరీరమున నేయాచ్ఛాదన లేకుండ, నీ దేశమందు న్నట్లే మోకాలుదిగని కొల్లాయి గుడ్డతో— దండముతో నా సభలకు హాజరైనాడు— ఆ దృశ్యమును శతావధాని వెళ్లపిళ్ల వేంకటశాస్త్రి గారిట్లు వర్ణించి నారు.

మ. మొదకుం గుంపటి లింగకాయ వలె నెమ్మిందాల్పుపై గూడ ద
ద్దడ లాడించు హిమాని పెల్పు నల లండన్ ప్రోలిలో గూడ నె
క్కుడు "డ్రెస్సున్" ధరియింపకుండ నృపు గన్గొవేగ గాంధీ మహా
త్ముడు తాద్పృక్కుల గేస్తులందు మన హిందూదేశమందుండిటే—

గాంధీ మహాత్ముడిట్లు కొల్లాయిగుడ్డతో మంచుగడ్డ కట్టెడి ప్రదేశములో నర్తించుట— ఆంగ్ల పరిపాలకులకు విదేశీవస్త్రదాహణ

18. గుండ్రబల్ల సమావేశములు— ఈ పేరు సార్థకము
ఈ సమావేశమువల్ల ఫలితము శూన్యము. అనగా 'గుండ్రసున్న',

మహాత్ముని లోకనిర్దేశముకై కెట్టి వెటువ కదిలించదో స్పష్టపరచుటకే యీని బెదురుకొని ... భోగాన ప్రేమమున, విదేశ వ్యామోహము గొరించి, భారతీయులు ఎల్ల దాస్యమున మునిగిరో— ఒదితగ కట్టు బడ్డవై నిశ్వసించినారో— ఒక భారతీయులకు— చెట్టు పేతకాలము సంధ్యైన— ...కపు వస్త్రధారణ— ఆవశ్యకమని— ఒక్క కంబళి మాత్రమున్నవాడనని, భారతీయుల వస్త్రధారణ పాశ్చాత్యబంధమున గాక, ప్రపంచమున— నతి స్వల్పవ్యయముతో కూడినదని నిరూపించుటకే— అతడు కొల్లాయి గట్టినాడు. విదేశ వస్త్ర వ్యామోహము కల్పించి— భారత దేశ ద్రవ్యము నెంతగా ఆంగ్లులు హరించిరో— దేట తెల్లము చేసినాడు—

మహాత్ముడు ఎందరు ఎదుట కొల్లాయిగుడ్డతో పర్యటించుట చూచి, అక్కడ వారందరు విగ్భ్రాంతులైనారు— దొరసానమ్మలు బొమ్మలైనారు— వారు గాంధిమహాత్ముని లో గల దివ్యజ్యోతి నెట్లెరుగ గలరు? ఈ సందర్భమున శ్రీ. శ్రీ. మున్నంగి శర్మ చెప్పిన పద్యము పై విషయములను వ్యక్తము చేయును.

సీ. "స్మట్సు" మున్నుగ నాంగ్ల సైనికులను శాంతి
 నుక్కడంచె నటె యీ "బక్కశెట్టి"
భారతీయులకు ముప్పదిమూడు కోట్లకు
 ప్రముఖుడె యీ "సబర్మతి ఫకీరు"
సంకెళ్ళతోడనే స్వారాజ్య సంపద
 నెప్పించు నట్టె యీ "ఉప్పుదొంగ"
కొల్లాయిగుడ్డతో కోటి మనస్సుల
 కదిలించి నట్టె యీ ఖాదిజోగి."

తే. అనుచు నినుజూచి తమలోన నాంగ్లవనిత
లాడు కొని యుండ నోపుదు రంతె కాని
ఏమెరుంగుదు రయ్య లోకైక మైన
నీ మహాత్మ్యర శక్తి గాంధీమహాత్మ!

సాహిత్య ప్రక్రియలు సమస్యా పూరణము

గాంధి సాహిత్యమున— సమస్యాపూరణము గూడ గలదు. క్రీ. శ. 1923 లో—

"ఇంకం గుంకుమ బొట్టు పెట్టకుము తన్వీఫాల భాగంబునన్" అను సమస్యను, 'సరస్వతి'19 అను మాసపత్రిక ప్రకటించి దానిని కవులను పూర్తి చేయగోరెను— ఆ కాలమున ప్రసిద్ధులందరు దానిని పూర్తి చేసిరి. కాని, దేశ కాలపాత్రానుగుణముగా, దానిని పూరించిన వారొక్కరే— ఆయన శ్రీ. శ్రీ. మారేపల్లి రామచంద్రశాస్త్రి —(కవిగారు) ఆయన పూరణ మిది—

శా. "బింకంబుల్ పలుమార్లు పల్కి సభలన్ పేరొందు బల్కోర్కి ని
శ్శంకం దానటు చేయు జాలకిటు దేశద్రోహియై ఖైదునం
బంకే స్నీపతిపేరు మాపుకొనియెన్ చావన్న వేరున్నదే—
ఇంకం గుంకుమబొట్టు పెట్టకుము తన్వీ! ఫాల భాగంబునన్"

శ్రీ. శ్రీ. ప్రభాకరశాస్త్రిగారి సమస్యాపూరణములను సమీక్షించుచు సమస్యనుపూరించిన, ముప్పదిమంది కవులలో కవిగారిదే గణింప దగినదని యభిప్రాయము ప్రకటించినారు.

ఈ కాలమున (గాంధీ) ... ఉద్యమమునకు ప్రారంభమున, సత్త విదిలిపెట్టినను, ... చేయుదుము" అని ఉపన్యాస వేదికపై కొందరు పెద్దలు ప్రతిజ్ఞలు చేయుచుండువారు— కాని, అట్లు చేసిన వారిని కొందరిని పెంకులు కాలాగుకొనుటకు పంపారే— వెనుకకు తగ్గిడివారు.

"ఇట్టి ధర్మ యుద్ధ మిదని నాకు ఉద్యమములో పని చేయడానికి పరిగెత్తిరి అనగా ఎంత దేశద్రోహియైనాడు— అతడు, ప్రతిజ్ఞ యొక్క ఫలమేమి? ఇంక కుంకుమ బొట్టు పెట్టుకోకుము" అన్న భావము— గాంధి మహాత్ముని ప్రచారకము నున్నది.

శ త క ము లు

గాంధిమహాత్ముడు స్వాతంత్ర్యోద్యమము ప్రారంభించిన మూడేండ్లకే ఆతడు అవతార పురుషుడుగా పరిగణితుడయ్యెను. దేవతాశతస్తుతుల వలె, మహాపురుషుల శత స్తోత్రములవలె, గాంధీమహాత్ముని గూర్చి శతకములు వెలసినవి. వానిలో ప్రథమము—

గాంధీ శతకము (1924)

మంగిపూడి వెంకటశర్మ రచితము. ఈశతకము, కైలాస వాసి కాశీనాథుని నాగేశ్వరరావుగారు 'భారతి' ప్రారంభించునపుడు— ప్రథమ సంచిక—(భారతి సం.1. సం 1. జనవరి 1924) లో ప్రారంభించి తరువాతి సంచికలో పూర్తి చేసిరి —

1924లో జాతీయ మహాజనసభ ఆంధ్రదేశమున కాకినాడలో జరిగినపుడు శ్రీ నాగేశ్వరరావు పంతులు గారు 'భారతి' ప్రథమ సంచిక గాంధీమహాత్ముని చిత్రముతో కూడ మూడువేల ప్రతు లచ్చు వేయించి— ఆ జాతీయ మహాసభలో పంచిపెట్టించిరి— 'భారతి' మనోహరాకారము— గాంధీమహాత్ముని ప్రశంసతో ప్రారంభము— ఈరెండును దేశ సాహిత్యమునకు గాంధీ సాహిత్యమున ప్రథమ సోపానములై భారతి విఖ్యాతి యావద్భారత వర్షమునకు వెల్లడించినవి. ఇందుండి నాల్గు పద్యము లుదాహరించు చున్నాను—

క. నిరుపమ కల్యాణ గుణా
భరణా! జనకా భ యోగి వందిత చరణా!
పురుషార్థ భరిత చరితా!
కరుణామృత పూరితాత్మ! గాంధి మహాత్మా!

క. నీవవతరించుటను నా
ర్యావర్తము పూతమయ్యె వసని తరించెన్
శ్రీ వైశ్య కులము మెరసెను
కావంబడె భరతమాత గాంధి మహాత్మా!

19. ఈ సరస్వతి పత్రికను ముఖ్యాధి రాజావారైన శ్రీ వాసిరెడ్డి చంద్రశేఖరేశ్వరప్రసాదు బహద్దరువారు ప్రచురించెడు వారు— ఈ పత్రికయందే శ్రీ. శ్రీ. ప్రభాకరశాస్త్రిగారు దుగ్గన వాసికేతూపాఖ్యానము, తెనాలి రామలింగకవి ఉద్భటారాధ్యచరిత్ర ముప్పగు ప్రాచీన కావ్యములను ప్రకటించిరి. ఈ పత్రిక ఎనూడేండ్లు మాత్రము ప్రకటితమైనది.

క. క్రూరుండయి హింస జేసెడు
వారిం బ్రేమించునట్టి వ్రతమూనితి వా
కారణమునఁ గ్రీస్తందురు
గారవమున జనులు నిన్ను గాంధి మహాత్మా!

క. తెల్లనివారె ఘనులను
నల్లని వారెల్ల నీచ నరులను భావం
బిల్లసిరిమీ ది భ్రమంబా
కల్లరి పనులకు మొదళ్ళు గాంధిమహాత్మా!

గాంధీ శతకము (1948)

ఈ శతకము స్వాతంత్ర్యానంతరము శ్రీ బయిరెడ్డి సుబ్రహ్మణ్యము గారిచే రచితమైనది. గాంధీ జీవితమును స్వభావోక్తులచే చిత్రించు శతకము—దీనిని కీ. శే. వేటూరి ప్రభాకరశాస్త్రి—పూతలపట్టు శ్రీరాములురెడ్డి గారలు ప్రశంసించిరి. మచ్చునకు నాల్గు పద్యములు.

క. కమ తీపగు నీనామము
దడవఁగ దమజీవితమున దప్పిన వారున్
పుడమి పయిఁ గానలోనం
దడియని వారుండబోరు తథ్యము గాంధీ— (79)

క. గాంధీ భవనములప్పై
గాంధీ వీధులును బడులు గాంధినగరముల్
గాంధీయుద్యానంబులు
గాంధి మయమయ్యె నిజంగంబే గాంధి. (81)

క. నీవే లోకము లోకము
నీవేయను రీతి దేశలు నిండారంగా
నీ వాణి మాఱు మ్రోగెను
భావన సందేశమై శివంకర గాంధీ! (83)

క. విను వేయి వర్షములపై
బావన పునర్జన్మ మెత్తి పూర్వ జ్ఞానం
బును గలిగి నీయశస్సులఁ
గను భాగ్యము కొరకుఁ గలలు గందును గాంధీ (107)

గాంధీ శతకము (1969)

ఇది మహాత్మాగాంధి శతజయంత్యుత్సవ సందర్భమున రచియింపబడినది. రచయిత శతావధానితా విశారదుడూ, శ్రీ కూరెల్ల రామ నరసింగరావు—బాల్యమునుండి ప్రశస్త కవిత వెలయించి, 'రాధామోహము' "ఇందూ" "రామహితశతకము" మున్నగు కావ్యముల మూలమున నాంధ్ర సాహిత్యలోకమున కీర్తికెక్కె నుపత్రిపితుడు. గాంధి వాదమింయు, సరళముగా మాత్ర ప్రాయముగా [illegible] కందములలో వందింపబడినది. ఉదాహరణకు కొన్ని పద్యములు—

[illegible]
[illegible]
[illegible]
[illegible] గాంధీ— ([illegible])

క. కత్తి, తుపాకిని, బాంబున్
చిత్త స్థైర్యంబు మించు క్షితి ననుచును లో
కోత్తరగతిఁ జూపితివో
యుత్తమగుణ! శాంతి సమరయోధా! గాంధీ. (12)

క. దారమె యాదారముగా
దారుణ పాశ్చాత్య బలముఁ దరిమితివి గదే
భారత భువి నుండి భవత్
భూరి మహిమ మరయగా నపూర్వము గాంధీ. (19)

క. ఉప్పును చేతిని బట్టుక
చప్పున మంత్రించినటుల శాత్రవ బలమున్
తెప్పల నెక్కించితివే
ఎప్పగిదిని నీదు ప్రజ్ఞ నెన్నెద గాంధీ. (20)

క. ఇండ్లను భూములను విడచి
పెండ్లికిఁ బోయెడి విధానఁ బోయిరి పౌరుల్
ఏండ్లు చెరసాలలోఁ గడ
గండ్లు పడగ నీదు వెన్క గ్రక్కున గాంధీ! (33)

క. మత, వర్ణ, రాష్ట్ర భాషా
స్థితి, కుల, భేదముల మఱచి సేవింపుడు సం
తతమున్ భారత భువి నని
నుతమతి, పల్కితివి నీవు. తొల్తనె గాంధీ! (39)

ఈ శతకమంతయు నిట్టి సులభ సుందర రచనతో నున్నది.

"కందము వ్రాసిన వాడే కవి" అన్నమాట సార్థక పరచినట్లుగా, గాంధిమహాత్ముని గూర్చిన శతకములు మూడును కందములలో రచియింప బడుట యెంతయు నముచితముగా నున్నది— పై శతకముల లోని పద్యములు, బడులలో పాఠశాలలలో, పాఠ్యగ్రంథములలో ప్రచారముగాంచ దగియున్నవి— నేటి పఠనీయ గ్రంథరచయితలు దీనిని గుర్తింతురు గాక!

నాటకములు

క్రీ. శ. 1920 లో గాంధీ మహాత్ముడు సహాయనిరాకరణోద్యమమును ప్రారంభించిన నాటినుండి, మాతృదేశమునకు సర్వము త్యాగము చేయవలెనను దీక్షకొరకు, స్వరాజ్య సంపాదన కొరకు తెలుగు దేశమున ప్రచారమునకై రచితములైన వానిలో నాటకములు ప్రధానములు.

పూర్తిగా రాజకీయ సంబంధము గలవియై, సమకాలికములైన ఆంగ్ల పాలకుల దురంతములనే కాక, ప్రజలు నాయకులు ప్రదర్శించిన ప్రశంసనీయ స్వార్థత్యాగము లను సామాన్య ప్రజానీకమునకు ప్రత్యక్షముగా చూపి, వారిని స్వాతంత్ర్య సమరమునందు పాల్గొనచేయుటకు నా దినములలో నాటకముల కన్న మంచి సాధన వేరే లేదని చెప్పవచ్చును.

దేశమునగాని సంఘమునగాని ప్రజలకు హానికరములగు సమస్యలు జనించినపుడు పూర్వపు కాలముల కాలములలో నైనను, నాటకముల మూలముగా [illegible] సంస్క

తము గలిగించుట కవి తోడ్పడినవనియు మనకు కొన్ని యుదాహరణము లవు.

క్రీ. శ. 16 వ శతాబ్దిలో రాజకీయములైన పన్నులను చెల్లింప వలసిన వారు చెల్లింపనప్పుడు రాజుగారి అధికారులు అట్టి వారి స్త్రీల స్తనములకు చిరతలు పట్టించి బాదపెట్టి పన్నులు వసూలు చేసెడి వారు.

ఇట్టి ఘోర కార్యము నాపుటకు కూచిపూడి భాగవతులు నాట్య ప్రదర్శనము గావించి స్త్రీల స్తనములకు చిరతలు పట్టించిరి. ఆ ప్రదర్శనమునకు విచ్చేసిన విజయనగర సామ్రాజ్యాధీశ్వరుడు వీర వెంకట పతి రాయలు తత్క్షణమే— స్త్రీలను హింసించి పన్నులు వసూలు చేయు పద్ధతిని రద్దుపరచి, శాసనము చేసెను.[20]

తంజావూరి మహారాష్ట్ర రాజులు పాలనమున దేవాలయము లలో పూజారులు, పూజాదికములు సక్రమముగా నిర్వర్తించక పోవుట దేవాలయ ద్రవ్యమును దొంగిలించుట చేసెడి వారు. వారిని శిక్షించిన లాభములేదని తెలిసి, 'శహాజీ మహారాజు మూడు నాటకములు వ్రాసి, వానిని ప్రదర్శింపజేసి ప్రజలందరకు పూజారులు చేయు అక్రమ చేష్టలను బయటపెట్టగానే, పూజారులు సిగ్గుపడి— ఆనాటి నుండి దేవాలయ సంబంధమైన పనులన్నియు సక్రమముగా నెరవేర్చు చుండిరి—

స్వాతంత్ర్య సమర ప్రారంభమున నాటకముల మూలమున నమోఘమైన ప్రచారము గావించి, గాంధీ మహోద్యమము ప్రజల హృదయములలో గాఢముగా నాటుకొన జేసిన కవులలో "రాజకీయ నాటక, వాల్మీకి"—

శ్రీ దామరాజు పుండరీకాక్షుడు

గా రగ్రగణ్యులు— (జ. 1898). 1921—1922 ప్రాంతము లలో వీరి గాంధీ విజయము, గాంధీ మహోదయము, పాంచాల పరాభ వము అను నాటకము లానాడు— దేశమంతటను మహత్తర సంచ లనము చైతన్యము గలిగించినవి—

రాజకీయ నాటకములను రచించుటకు కేవలము ఉత్సాహము దేశభక్తియేగాక, ప్రజల గుండెలను కదిలించుటకు తగిన— పాండి త్యము కవితాశక్తియును నవి కుండవలెను. శ్రీ పుండరీకాక్షుడు గారి యందీ లక్షణములు పూర్తిగా మూర్తీభవించినవి — గ్రంథకర్తలే యా నాటకము లాడించుటచేత నవి విశేష ప్రచారము నందినవి.

గాంధి విజయము లేక నవయుగము అను నాటకము తొలి కూర్పు ఏప్రియలు 1921 లో వెలువడినది— రెండు మూడు నెలలలో ఆ తొలి కూర్పు ప్రతులన్నియు నమ్ముడు పోయినవి— తిరిగి అక్టోబరు 1921 లోనే మరియొక ముద్రణ వేయించ వలసి వచ్చినదనినచో దీని వ్యాప్తి యూహింపవచ్చును.

ఈ నాటకము నాందిలోనే మహాత్ముని నమస్కరించు నీ క్రింది పద్యము తెలుగు రాజకీయ సాహిత్యమున శాశ్వత స్థానము నాపాదించుకొన్నది.

- కత్తులులేవు, శూలములు, గాండివమున్ మొదలే వాలక్క నో
  రెత్తి ప్రచండ వాక్పటిమ నేనియు జాలడు, వైరిమీద దం
  డెత్తగ నేరడేమొ, బలిహీనము కాయము, కోప తాపముల్
  బొత్తుగసున్న, అట్టి ఘనమూర్తి మహాబలశాలి గాంధీ చే
  యెత్తి నమస్కరింతు. స్మరియించెద నెప్డు స్వరాజ్యసిద్ధికిన్.

ఆనాడు ప్రభుత్వము వారిట్టి రాజకీయ నాటకముల నరి కట్టుటకు నీ క్రింది మదికార విధానము నవలంబించిరి.

1. నిషేధాజ్ఞలు.
2. ముద్రణప్రతులు వశపరచుకొని తగుల బెట్టుట
3. నాటకములో వేషధారులను నిర్బంధించుట.
4. నాటక ప్రదర్శనమునకు ప్రత్యక్షముగా తోడ్పడిన వారిని నిర్బం ధించుట.
5. పరోక్షముగా తోడ్పడిన వారిని తెలుసుకొని—అధికారపూర్వకముగా ఉత్తరువులు జారీ చేయుట

ఇట్లెన్నడు పథకము లాంగ్ల ప్రభుత్వము వారు త్రొక్కినను— దామరాజు వారి నాటకములు మాత్రమా పథకముల కతీతములై నిలిచినవి.

దామరాజు వారి నాటకములను, ప్రభుత్వమువారు తక్కిన నాట కముల వలెనె నిషేధపుటుత్తరు లిచ్చుటకు పరీక్షింప జేసిరి— కాని— అట్టి నిషేధాజ్ఞ లిచ్చుటకు బాహాటముగా నందు, రాజద్రోహ విషయక ములు లేనేలేవు— పైకి రాజద్రోహము అను భావము కనుపడని కుండా, భారత స్వాతంత్ర్య సమరమునకు పురికొల్పు వ్యంగ్య ధోరణితో నున్నవా నాటకములు. అందుచేత రాష్ట్ర ప్రభుత్వమువారు, రాజ ప్రతి నిధి కీ విషయము తెలియజేసిరి— ఆంగ్ల పరిపాలకులు రాజ్యతంత్ర జ్ఞులు— వారు గ్రంథకర్తకు ధనాశ చూపిన యిట్టి రచనల నిక చేయుట మానుకొనునని తలంచి—

"గాంధీ పాత్రను నాటకమునుండి
తొలగించిన పది వేల రూపాయిల
పారితోషిక మిచ్చెదము"

అని ఆశపెట్టిరి— కాని స్వార్థత్యాగ ధనులగు పుండరీకాక్షుడుగారు— పదివేల రూపాయిల పారితోషికమును తిరస్కరించి వారికిట్లు బదులు చెప్పిరి—

"గాంధి లేకుండ సాగదు కలము నాకు"

ఇట్టి యున్నతాదర్శముతో నాటక రచన సాగించిన ధన్యులు— దామరాజు వారు—

పాంచాల పరాభవము—

స్వరాజ్యోద్యమము—పంజాబు దురంతములతో ప్రారంభ మైనది. మహాభారత కాలమున పాంచాలియైన ద్రౌపదికి నిండు సభలో వస్త్రాపహరణము జరుగుట. కౌరవులు దాని మూలముగా ధ్వంసమగుట—అను విషయము లీ కాలమున పాంచాదేశము (పంజాబు) న జరిగిన దురంతములతో సరిపోవుటచే, నాటకీకరణమున కీయితి వృత్తము చక్కగా కుదురుకొనినది— ఈ దురంతములకు కారకుడు

---

20. చూడుడు నా ఆంగ్ల వ్యాసము. Telugu Country— A Land of Dance Romance. నాట్యకళ— 1 సం. 4 సంచిక. (1960)

"సైకేలు ఒడ్డాయురో" పుండరీకాక్షుడుగారి యుదంతమునే—పాంచాల పరాభవము. ఆనాటకమునా రచించినారు, 'ఒడ్డాయురు' డయ రాసురుడైనాడు. నాటకము ప్రదర్శించుచున్నంతసేపు ప్రజలు పంజాబు దురంతములా ప్రత్యక్షముగా చూచినట్లు భావించి, ఉద్రిక్తులయ్యెడివారు— ఇది నాయనుభవము.

ప్రభుత్వమువారు నిషేధించిన తరువాత 20.10.1921న విశాఖపట్టణమున హిందూపరక మందిరమున కెదురుగానున్న నాటకశాలలో నాడితిమి— అప్పుడు నన్నొక్కని మాత్రమే విడిచిపెట్టి తక్కిన వారందరిని నిర్బంధించిరి.

"పాలకు లాంక్ష వెట్టినను పై పలు నారొసరించు కార్యములే
చాల నెఱింగియున్ తుదకు లక్ష్యము సేయక నాడి నాము పాం
చాల పరాభవం బనెడు నాటకముం దతి వైదు చేసియున్
పాలకు లేమొకో విడిచి పైచిరి నన్ను నకారణంబుగన్"

ఈ నాటకమున—నాటి రాజకీయ విషయములు—డయర్ పరిపాలన శ్రీకృష్ణ జన్మస్థాన వర్ణన— అమృతసర్ కాంగ్రెసు వివరములు—అచ్చు గ్రుద్దినట్లు వర్ణితములగుటచేత, ఆంగ్ల దేశపు పార్లమెంటులో కూడ అలజడి కలుగజేసినది.21

వీరి యితర నాటకములు—రెండును కూడ మేమాడితిమి.

రాజకీయ నాటక సాహిత్యమున పుండరీకాక్షుడుగారు ప్రథమ తీర్థము—వారి నాటకముల మూలముననే ప్రారంభ సంవత్సరములలో మహోన్నత యుద్యమము తెలుగు దేశమున స్థిరముగా నాటుకొనిన దనుటలో నతిశయోక్తి యే మాత్రములేదు.

అక్షయ్యంబగు దేశభక్తి యు మహోద్యత్త్యాగ శీలంబులున్
సాక్షాత్కారముగాగ నాటకములన్ సంధించి యాడించి దా
వక్షీణంబగు కీర్తిగన్న కవితా వ్యాహారు శ్రీ పుండరీ
కాక్షున్ సన్నుతి జేతు నెంతయు ఘనుండౌ దామరా జాన్వ
యున్.

మొసలికంటి హనుమంతరావు

(1888—1948).

హనుమంతరావుగారి శివాజీ విజయము నా కాలమున వనగా క్రీ. శ. 1921 మాతృదేశ భక్తిని—దేశదాస్యము పునస్మరింప జేయు మత్తాహము. ధైర్యము వ్యాప్తి చేసిన నాటకము— ఇందలి గద్య పద్యము లన్నియు నుదాత్తములు; గంభీరములు.

శ్రీనాథ మహాకవి, నాడు—

'తల్లీ కన్నడరాజ్యలక్ష్మి దయలేదా నేను శ్రీనాథుడన్'

అన్న పాటము ననుకరించుచు—హనుమంతరావుగారు—

"తల్లీ భారత రాజ్యలక్ష్మి" అను మకుటముతో 7 పద్యములు రచించిరి.

"పుల్లాంభోరుహ జాలసంభృత మహాంభోజా కరంబై, రమా
వాల్లభ్యంబయి, సర్వలోక వినుత ప్రఖ్యాతవై యుండినే
డెల్లం బోవగ దాసివై, పతితవై, హీనాత్మవై యుంటి వో
తల్లీ భారత రాజ్యలక్ష్మి యెపుడీ దాస్యంబు చేకూడెనో,"

"మొల్లంబై చను సాహసవగుణ ప్రోద్యూత సంరంభమున్
చెల్లా చెదరైన యోగ్యవంబుల్ ప్రేమ పోలేదు, వా
మిన్నత్వంబును, నాట్యజన్మయు మోహాన్మాదంబునన్ జూప నో
తల్లీ! భారత రాజ్యలక్ష్మి తగు సత్కాలంబు రాదయ్యెడిన్.

ఈనాటకమును మేము—21.12.1921 లో ప్రదర్శించినాము.

నాటకము ముద్రితము కాకుండగనే—మేము ఆడితిమి. అప్పుడు నాటక కర్తను నేను అభినందించితిని.

కేవల దేశభక్తి పులకింపగ జేసెడు నట్టి "శ్రీ శివా
జీ విజయంబు సత్కవన సిద్ధుడు నా, హనుమంతరావు ము
ఖ్యావసరంబుగా మొసలికంటి కులుం డది వ్రాసె, దానితో
చేవయు, ద్రవ్యలాభమును చేకురెనెంత మహాద్యమంబుకున్.22

ఆనాటకము నాడుటకు ముందుగా నట్టి మకుటముతోనే ఒక పద్యము కావలసి వచ్చినది. కాని కవిగారు విజయనగరమున నుండుట చేతను, నాటకమాడు స్థలము విశాఖపట్టణముగావున—వారికి వ్రాసి పద్యము తెప్పించుట యాలస్యమగును గాన నేను వెంటనే యామకుటముతో పద్యము నిట్లు వ్రాసి పఠింప జేసితిని.

శా. ఉల్లంబుల్ తవ దాస్యమోక్షణకునై యుగ్రాత లాగింగ నే
డెల్లన్ గాంతినిరోధ రూపమగు లోకైకోద్యమ వ్యాప్తి సం
ధిలం జేసి సభంత భారతము గాంధి నేత ముందు నో
తల్లీ! భారత రాజ్యలక్ష్మి యిక స్వాతంత్ర్యంబు సిద్ధించవే.23—

శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి

(1866—1961)

ఆంధ్ర వ్యాసులని యశముగాంచి, ద్విశతాధిక గ్రంథకర్తలైన శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారు రాజకీయ నాటకరచయితలుగా కూడ పేరెక్కిన వారు—వీరు.

1. తిలకు మహారాజనాటకము— (1921)
2. గాంధీ విజయధ్వజనాటకము (1924).
3. స్వరాజ్యోదయము. (1947),

అను మూడు నాటకములు రచించినారు—

మొదటిది తిలకు నిర్యాణమున దేశమర్పించిన నివాళాంజలి—ఇందు నటి "సుజలాం సుఫలాం" అను వందేమాతర గీతముతో ప్రవే

21. తెలుగు నాటక వికాసము.డాక్టరు పోణంగి శ్రీరామ అప్పారావు, నూతన ప్రయోగములు నాటకములు. పుట 345—348.

22. 1921 లోనే పాఠశాలా బహిష్కారము గావించిన విద్యార్థులలో ప్రథములు, విశాఖపట్టణము వైద్య పాఠశాల (అప్పటికి వైద్య కళాశాలలేదు) విద్యార్థులు. ఆ విద్యార్థులే బదిమందికి పోషణ జరుగవలసి వచ్చెను. విశాఖ పట్టణమున "బుచ్చి గాంధి" వసంతరావు బుచ్చి సుందరరావు, కవిగారు వారి కొరకు నాటకము నాడించి, ధనము ప్రోగు చేసి. ఉద్యమము సజీవముగా నిల్పిరి.

23. నా నాటకానుభవముల చరిత్ర. సమయము వచ్చినపుడు వివరింతును—1918 నుండి 1922 వరకు విశాఖపట్టణమున నేను పాత్ర ధరింపని నాటకమే. ఆడబడలేదు.


[illegible] గమనింపదగిన [illegible] నంతము [illegible] నాటకమిది—రెండవ [illegible] ప్రారంభముమం 1924 [illegible] విజయములు వర్ణితములు—[illegible] కవితమైనది—[illegible] నాటకము [illegible] శ్రవ్యము [illegible]

సాహిత్య దృష్టితో చూచిన—[illegible] నాటకములు [illegible] ప్రయోజనము గలవిగా [illegible] ఆంధ్ర నాటక వాఙ్మయమున [illegible]

క్రీ. శ. 1960. [illegible] క్రీ. శ. 1921 నుండి—1960 వరకు [illegible] నాటికల పట్టిక రెండవ [illegible]

[illegible]—ఆత్మకథ

[illegible] ఆత్మకథ. [illegible] ఆత్మ ప్రతిఫలించు [illegible] దివ్య జ్యోతి [illegible] శాంతి మార్గమును [illegible] ఆత్మ కథ [illegible] ఆకాశ వాణిలో [illegible] ప్రసారము చేయు [illegible] విశ్వసనీయమగు [illegible]



మీ కేశ సంపదకు

జుట్టు అద్భుతంగా ఉండేటట్టు చేసేది రీటా-దానిలో అటువంటి శక్తి, సువాసనా ఉన్నాయి - శిరోజాలు సహజంగా, చక్కగా పెరగడానికి. చల్లదనానికీ. దానికదేసాటి.

రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి. మీ శిరోజాలు ఏపుగా, ఒత్తుగా పెరిగి నిగనిగలాడుతూ మెత్తగా ఉంటాయి.

రీటా



* స్త్రీలూ పురుషులూ వాడవచ్చును

నేడే ఒక సీసా కొనండి

ప్రతిచోటా దొరుకును

రీటో కంపెని, బొంబాయి, కలకత్తా, మద్రాసు

ఆత్మకథ - ఆంధ్ర గ్రంథమాల

ఈ ఆత్మకథను— ఆంధ్రగ్రంథమాల మూలమున యావదాంధ్రదేశమున ప్రచారమగుటకు కారణ భూతులు, కైలాసవాసి కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు గారు. ఆంగ్ల మూలమున నీకథ అయిదు భాగములై యున్నది— ఆంధ్ర భాషలో పాఠకలోకమున కనుకూలముగ నుండునట్లు, శ్రీ పంతులు గారు—దీనిని రెండు సంపుటములుగా ప్రకటించిరి ప్రథమ సంపుటమున మొదటి మూడు భాగములును ద్వితీయ సంపుటమున—నాలుగైదు భాగములును గలవు—ద్వితీయ సంపుటమున—రెండు భాగములలో 90 విషయములు గలవు.

నన్నయ భట్టారకుడు మహాభారత మాహాత్మ్యస్వరూపము నిట్లు విశదీకరించి నాడు—

సీ. ధర్మ తత్త్వజ్ఞులు ధర్మ శాస్త్రంబని
యధ్యాత్మ విదులు వేదాంత మనియు.
నీతి విచక్షణుల్ నీతి శాస్త్రంబని
కవివృషభులు మహా కావ్యమనియు
లాక్షణికులు సర్వలక్ష్య సంగ్రహమని
యైతిహాసికు లితిహాసమనియు
పరమ పౌరాణికుల్ బహుపురాణ సముచ్చ
యంబని మహిఁగొనియాడు చుండ" (ఆది.1.32)

వేదవ్యాసుడు—భారతమును రచించెను. పై పద్యమునందలి భారత లక్షణము లన్నియు ఆత్మకథకు సరిపోవును.[24] ఆ భారతము ద్వాపర యుగాంతమందలిది. ఇది కలియుగమున నవ భారతము—

ఇందలి రచనా రీతి కొక యుదాహరణ—
పూర్ణాహుతి—(387 పుట).

సత్యముకంటె వేరుగ పరమేశ్వరుడొకడున్నాడని నాకనుభవము లేదు. సత్యమును కనుగొనుటయే రాజమార్గమని యీ గ్రంథమం దంతటను ప్రతి పుటయు జెప్ప జాలినయెడల నాయీ ప్రయత్నమంతయు వ్యర్థమని తలంతును. నా ప్రయత్నమంతయు వ్యర్థమైనను నా సిద్ధాంతము వ్యర్థము కాదు. ఇంతకును నాయహింస సత్యమైనను అపక్వముగనే, అపూర్ణముగనే యున్నది. కావున నాకనుగొన గలిగిన దా సత్యసూర్యునిలో నొక కిరణమే".

ఇది మహా భారతములోని "ఉపవాస వ్రతము కంటె వేరు తపము లేదు. వ్రతమనగా మేని వ్రయవ్వదనము నిచ్చు చేతగాదు. సత్యము నహింసయు గాని" అన్న మాటలను తలపించు చున్నది. ఈ సంపుటమునకు అకారాది పదసూచిక గలదు."

రాజకీయ పత్రికలు

ఆంగ్లపాలకుల చర్యలను తీవ్రముగా ఖండించుచు పత్రికల మూలమున ప్రజా సామాన్యమునకు ప్రభుత్వాధికార విధానమును దెలిపి వారిలో రాజకీయ చైతన్యము కలిగించిన కీర్తి లోకమాన్య విదితిలకు మహాశయుడు, మహారాష్ట్ర దేశమున—కేసరి మరాటాపత్రికలు స్థాపించి, వానిమూలమున—మహారాష్ట్ర ప్రజానీకములో రాజకీయముగా నద్భుత సంచలనము గలిగించినాడు, ఆకాలమున—(1907—1912) ఆ రెండు పత్రికలకు నొక్కొక్క దానికిరువది వేల మంది చందా దారులుండిరన్నచో వానివ్యాప్తి గమనింప నగును. తిలకు ఆదర్శమును గొని తెలుగుదేశమున రాజకీయ పత్రికను ప్రథమముగా స్థాపించిన యశస్సు గాడిచెర్ల హరి సర్వోత్తమ రావు గారిది.

"స్వ రా జ్య"

వందేమాతరోద్యమములో పాల్గొన గాడిచెర్ల హరిసర్వోత్తమ రావు ఆయన సహాధ్యాయి—బోడి నారాయణరావు— విజయవాడలో "స్వరాజ్య" అను రాజకీయ వారపత్రిక స్థాపించిరి. అందలి వ్యాసములు యువకుల రక్తము నుడుకెత్తించెడివి—నిర్భయముగ ప్రభుత్వ చర్య లందు విమర్శింప బడుచుండెడివి— ఆంగ్లపాలకులకు బహిరంగముగా వ్రాసిన, ఒక వ్యాసలేఖ మూలమున—రాజద్రోహము క్రింద హరి సర్వోత్తమ రావు—మూడేండ్లు కారాగారశిక్ష ననుభవించెను. ఈ కాలమున ఆయన సహాధ్యాయి నారాయణరావు దానిని నడుపుచుండెడి వాడు— హరి సర్వోత్తమ రావు మరికొంతకాలము దీనిని నడిపెను.

హరి సర్వోత్తమరావు-ఆంధ్రపత్రిక

హరిసర్వోత్తమ రావు గొప్ప దేశభక్తుడే గాక మంచి విద్వత్తు గలవాడు—ఆకారణము చేతనే—కైలాసవాసి కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు గారు చెన్నపట్టణమున—1914 లో ఆంధ్ర పత్రిక దినపత్రిక ప్రారంభించినప్పుడు, దానికి సంపాదకునిగా నియమించిరి—ఆయన కొన్ని సంవత్సరములు సంపాదకుడుగా నుండి ఆంధ్ర పత్రిక కొక ప్రత్యేక విశిష్టత ప్రతిపాదించినాడు వారి తరువాతి సంపాదకులగు శివరామకృష్ణారావు—వల్లూరి శేషగిరిరావు గారలకు హరి సర్వోత్తమ రావే వరవడి.

కాంగ్రెసు

గాంధీమహాత్ముని అసహాయోద్యమము ప్రారంభముకాగానే, కాంగ్రెసు పత్రిక రాజమహేంద్రవరమున ముదునూరి అన్నపూర్ణయ్య సంపాదకత్వమున—1921 ఏప్రియలు నెలనుండి ప్రతి వారము వెలువడు చుండెడిది. ఈ పత్రికలో వ్యాసము లన్నియు నప్పటి సహాయ నిరాకరణోద్యమమున, పాఠశాలా బహిష్కారము గావించిన, యువకులచే రచితములగు చుండి ప్రజానీకమునకు ప్రభుత్వపు దుశ్చర్యలను —అద్దములో చూపినట్లు చూపుచుండెడివి— దీని ప్రారంభ దినముల లోనే— సంపాదకులగు అన్నపూర్ణయ్యగారి వ్యాసమునకు రాజద్రోహము క్రింద ఒకటిన్నర సంవత్సరములు కారాగార శిక్ష విధింప బడినది— అయినను పత్రిక నడచు చుండెడిది.

1924—25 లో నీ పత్రిక అన్నపూర్ణయ్య గారిచేతను క్రొవ్విడి లింగరాజు గారి చేతను నడుపబడు చుండెడిది. 1925లో సీతానగరమున గౌతమీ సత్యాగ్రహాశ్రమమువారు దీనిని ప్రచురణ చేసిరి—

---

24. ఈ యభిప్రాయము "ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక—ప్రజోత్పత్తి శ్రావణ భాద్రపద పత్రిక— (జూలై —ఆగస్టు— 1931)లో పత్రికా సంపాదకులు శ్రీ. శ్రీ. జయంతి రామయ్య పంతులుగారు ప్రకటించినారు—

1925—29 సంవత్సరములలో—ఈ పత్రికయందు—1857 వ సంవత్సరమున సిపాయీల విప్లవ చరిత్ర యేగాక—బంగాళాదేశమున, పంజాబుదేశమున—భయంకర విప్లవ కారుల చరిత్రములు అన్నియు ప్రకటితములగు చుండెడివి—అందువలన—యువకులందరును ఈ పత్రికను అత్యంతాసక్తితో చదివెడి వారు—.

1929 లో—అన్నపూర్ణయ్య గారి పత్రికలో "చిచ్చుర పిడుగు" అను వ్యాసము ప్రకటించిరి— అది ప్రభుత్వము వారికి పిడుగు గానే యుండెను—దీనికై అన్నపూర్ణయ్యగారు రెండున్నర సంవత్సరములు కఠిన కారాగార శిక్ష ననుభవించిరి—

అసహాయోద్యమ కాలమున అఖండమైన సేవచేసిన ఈ పత్రిక—1932 వరకు పదు నొకండేండ్లు నడచినది—

1931 వ సంవత్సరమున—అప్పటి సంపాదకులగు క్రొవ్విడి లింగరాజుగారు "వీరబలి" అను వ్యాసము ప్రకటించిరి— ఇది, లాహోరు కుట్ర సందర్భమున నురి తీయబడిన భగత్‌సింగు, అతని యిద్దరి అనుచరులు వృత్తాంతమును వివరించునది. ప్రభుత్వమువారు లింగరాజు గారికి వ్యాసము ప్రకటించినందులకు—రెండున్నర సంవత్సరములు కఠిన శిక్ష విధించిరి. 1932లో ప్రభుత్వమువారు ఆశ్రమముపై దాడి చేసి సర్వస్వము దోచుకొనిరి. భారత వర్షమున సంపాదకులలో నెవరో ఒకరు కారాగారమున నున్నను, సక్రమముగా నడచిన పత్రికయని గౌరవము గడించినది కాంగ్రెసు పత్రిక——

సత్యాగ్రహి

అనమాన స్వాతంత్ర్య సమర వీరులైన ఆత్మకూరి గోవిందాచార్యులవారు పత్రికను నడుపు చుండెడివారు. ప్రభుత్వ చర్యలను ఖండించుటలో, నిది పైపత్రిక కేవిధమునను తీసిపోవునదికాదు. అప్పైని గోవిందాచార్యులు గారు గొప్ప రచయితలగుటచే, నిందలి వ్యాసములు ప్రజానీకము నుద్రూతలూగ జేసెడివి. ఈ పత్రికనడుపు చున్నంత కాలము ఎప్పుడు ప్రభుత్వమువారు కారాగారమునకు పంపుదురో యని గోవిందాచార్యులవారు ప్రతిదినమూ నిరీక్షించు చుండెడివారు— 1931వ సంవత్సరమున— వారి స్వంతముద్రాక్షరశాల, సత్యాగ్రహి పత్రికా పరికరములు—అన్ని ప్రభుత్వము వారుస్వాధీనము చేసికొనిరి—

1922 లో ఆరక్షకశాఖ (పోలీసు) వారి లాఠీలకు గురియై కళ్యాణమ్మట్లైన గోవిందాచార్యుల వారి చిత్రము క్రీ. శ. 1922 ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచికలో గలదు.

స్వాతంత్ర్య సమర మహావీరులైన గోవిందాచార్యులవారు నేడు కవితా సాహితీవీరులై, శ్రీమద్రామాయణ మహా కావ్యమును రచించి యున్నారు—గోవింద రామాయణమని—అక్కృతి పేరు. ఆధునిక కావ్య సాహిత్యమున—గాంధీ గారిని గురువుగా పేర్కొని భక్తి ప్రపత్తిని దెలిపిన వారు గోవిందా చార్యులుగా రొక్కరే—

సీ. రామ భక్తుండు సత్య పరాక్రముండు
ధార్మికుడు గాని సంతత ధార్మికుండు
భారతీయ స్వరాజ్య సంపాదకుడు
గాంధి గురునేని నెనరైన ఘనుడు నగుచు

అనాటి కాంగ్రెసు పత్రిక ప్రతులు మనకు లభ్యము గాకున్నను గోవిందాచార్యులవారు ప్రకటించిన "సత్యాగ్రహి" పత్రికా సంపుటములు భద్రముగా నున్నవి— అనాటి సహాయ నిరాకరణోద్యమ చరిత్ర తెలిసికొనుటకీ పత్రిక అత్యంతసహాయము నొసర్చును— గ్రంథ విస్తర భీతిచే వాని నుండి భాగము నుదాహరింప లేదు.

మహాత్ముని ఆంధ్రదేశ పర్యటన— స్మరణీయ సంఘటనలు

మహాత్ముడు విజయనగరము కస్తూరిబా దేవితో వచ్చినాడు. వారితో నేను, "మహాత్మునకు స్వదేశ వస్త్రములు ధరించ వారిపై గౌరవముగదా. అందువలన—మన పురములోనున్న విజాపురపు అనంతరావుగారివద్దకు తీసికొని వెళదాము" అని సూచించినాను. వారూ అంగీకరించినారు.

విజాపురపు అనంతరావు సంపన్న గృహస్థుడు. మాధ్వ మతస్థుడు. ఆయన మూలు బట్ట కట్టిన విదేశ వస్త్రము ధరించవలసి వచ్చునేమో, అని పూర్తిగ వానిని విడిచిపెట్టి, ఎల్లప్పుడూ పట్టు బట్టలనే కట్టుకొనెడు వాడు. ద్వందిన కృత్యముల కవియే వాడెడి వాడు. అందువలన కొంద రాయనను ఆంగ్లభాషలో సిల్కువర్మ్ (Silk Worm) పట్టు పురుగు అనెడివారు. గాంధీ మహాత్ముడు విదేశ వస్త్ర బహిష్కారోద్యమము ప్రవేశపెట్టుటకు నాలుగు దశాబ్దములముందు గానే ఆయన విదేశ వస్త్ర బహిష్కరణము గావించినాడు. ఇది విజయ నగరములో నిప్పటికి రెండు తరముల క్రిందటి వారందరకు సుపరిచితమైన విషయము.

మా కోరికపై మహాత్ముడు, కస్తూరిబాతో గూడ అనంతరావు పంతులుగా రింటికి వచ్చినాడు. అనంతరావుగారు సఫ్ఫరద్రూపి. ఆ పట్టు బట్టలతో, ఆయన ఆకారము, ఆకర్షణీయముగా నుండెను. అనంతరావు పంతులుగారి భార్య కూడ ఆయన ప్రక్కనుండెను. ఆయనను చూడగానే గాంధి మహాత్ముడా దంపతులకు పాదాభి వందనము చేసినాడు.

మహాత్ము డట్లు నమస్కరించుట మా కత్యాశ్చర్యము గలిగినది. ఏలయనగా ఆయన ఎవ్వరికి నమస్కరించినట్లుగా నంతకుముందాయను గూర్చి వ్రాసిన వారెవ్వరును వ్రాయలేదు.[25]

అనంతరావుగారు గాంధీ మహాత్ముని ఆశీర్వదించి (అప్పటి కాయన గాంధీకన్న చాలా పెద్దవాడు) మహాత్ముడు అనంతరావు గారిని తన కన్న ముందుగా విదేశ వస్త్ర బహిష్కార మొనరించినందుల కెంతో సంతోషించి, ఈనాడు విదేశ వస్త్ర బహిష్కార మొనర్చినవా రున్నారని నాకు దృష్టాంతము చూపుటకు వీలైనది—అని అభినందించినాడు.

---

25. గాంధీ మహాత్ము డెన్నడును తన పాదముల నితరులను తాక

అనంతరావుగారు "నేను ధనవంతుడను కాబట్టి సాధ్యమైనది. కాని పేదవారైన ప్రజలకు సాధ్యము కాదు. అయినను ధనవంతులందరును విదేశ వస్త్ర బహిష్కార మాచరించిన యీ కార్యమంతయు సఫలమగునని తెలిపి నాడు. తన భార్యను చూపి ఆమె నాటి నుండి ఎప్పుడు విదేశ వస్త్రముల నెరుగదని తనవలెనె పల్లె బట్టలనె కట్టునని చెప్పినాడు. గాంధీ దంపతులా దంపతులకు పునః ప్రణామము లాచరించిరి.

ఆ. వె. గాంధి యుద్యమంబునకు నెల్లెడ యుండ్న
మెండుగా స్వదేశమునకె మేయు
వస్త్రములను ధరింప వాడుక నేర్పుచు
ఆ మహాత్ము జోతలంది కొనియె.

సీ. శ్రీవిజాపుర వంశ వారిధి సుధాంశు
డైన యా యనంతార్య రాయ ప్రగడయును
నతని భార్య స్వదేశియు వ్రతము పూని
వద్ది యాదర్శ కంబయ్యె నందరకును.

అని కవులా సందర్భమును పొగడినారు.

వేషముతో భాష—మార్పు—హిందీ భాష

పాశ్చాత్య వేషము బహిష్కరించినట్లే పాశ్చాత్య భాషను సాధ్యమైనంతవరకు బహిష్కరింపవలసినదని గాంధీ ఆదేశము. ఆతడుందులకే భారతీయులందరు నేకమగుటకు హిందీ భాష నేర్వవలయునని తన సిద్ధాంతములలో నొకటిగా ప్రకటించినాడు. ఒక శతాబ్దికి పైగా భారత దేశమున సమస్త వ్యవస్థలలోను పాతుకొనిపోయిన ఆంగ్లభాషను నొక్కసారిగ విసర్జించుటకు వీలు కాదని ఆతనికి తెలయును. కాని మనకు స్వాతంత్ర్యము వచ్చిన వెనుక మనము మన భాషలో వ్యవహరించుకొనుటకు సమర్థులము కావలెనన్న యుద్దేశముతో నాతడు భారత వర్షమున హెచ్చు ప్రజానీకము వాడుచున్న హిందీ భాష అన్ని ప్రాంతములవారును క్రమముగ నేర్చుకొనవలయునని ప్రబోధించినాడు. గాంధీ మహాత్ముడు తాను పర్యటనము చేసిన ప్రాంతములం దన్నిచోట్ల హిందీ భాషా ప్రాధాన్యమును గురించి చెప్పుచుండెడి వాడు. అట్లే విజయనగరమున విజాపురపువారి యింటవద్దకు వచ్చినప్పుడు "ఇక్కడ ఎవ్వరైన నేను హిందీ మాట్లాడిన—తిరిగి నాతో హిందీ మాట్లాడగల్గిన వారెవ్వరైన నున్నారా" అని గాంధీ అడిగెను. అప్పు డచ్చటివారు, మా తండ్రిగారైన నిడుదవోలు సుందరం పంతులు వారికి హిందీ వచ్చునని చెప్పగా వారిని తీసుకొనిరమ్మని మహాత్ము డాదేశించినాడు. ఆయన వచ్చి గాంధిగారితో నసర్గళముగా హిందీతో ప్రసంగించుటయేగాక హిందీ భాషా ప్రాశస్త్యమును గూర్చి నిట్లాశువుగా పద్యములను చెప్పినారు.

హిందీ ప్రశస్తి

శా. హిందూ రాజ్యరమా సుభాషితమునై పేరొందుచు యొప్పు నా
హిందీ భాషయె భారత ప్రజల నేకైకంబు, గూర్చు నా,
హిందీచేత స్వరాజ్య సిద్ధియును నెంతో పూర్ణమౌ నంచు విం
పొందం జెప్పిన గాంధి యుద్యమము మీ రుద్యుక్తులై నిల్పుడీ

శా. మందార ప్రతిమానమైన భరత క్ష్మామండలం బందునన్
హిందూ లందరు నేక మానసముతో నేకైక కార్య క్రియా,
[illegible] హిందీ భాష సాధనం బొక్కటే
"హిందీ" యనుచు గాంధి నాయకు మనోభీష్టంబు చెల్లింపుడీ!

శా. [illegible] తెల్గు హిందీ భాష మాటాడగా
[illegible] స్వీకరించుట నో
చిందుల్ [illegible] నాసీం గాంధిగా జేయుచు నీ
"హిందీ" [illegible] వాక్యమును నేకైకంబు పాలింపుడీ.

మహాత్ముని మధుర గానము

మహాత్మ గాంధీ [illegible] స్మరణీయమైన ఘట్టమొకటున్నది [illegible] గాంధి మహాత్ముని చరిత్ర కెక్కని యొక అపూర్వ సంఘటనము [illegible] వివరింపు చున్నాను.

మహాత్ముడు [illegible] మండలమున పర్యటన చేయు కాలమున—[illegible] అచ్యుత రామరాజు బహద్దరువారు [illegible] ముండెడి వారు. వారు మహాత్ముని సగౌరవముగా [illegible] నాహ్వానించిరి. భక్తిలో పాద పూజచేసి, గాంధికి [illegible] అద్భుతమైన మాధుర్యముగల మామిడిపండ్లను రెండింటి నర్పించిరి.

అచ్యుత రామరాజుగారు [illegible] క్షత్రియ తేజము మూర్తీభవించినట్లుండెడి వారు. [illegible] మీసకట్టుతో, మేదుర స్నిగ్ధ ముఖ మండలముతో, [illegible] బాహువులతో, రాజాగారు ఫలము లర్పించునపుడు, పదిహారు [illegible] బంగారువలె, మెరిసిపోవుచున్నవారి శరీర చ్ఛాయ—మహాత్ముని [illegible] నాకర్షించెను. కమనీయమగు దేహకాంతియేగాక కట్టిన పీతాంబరము, బరంపురము చేనేత పట్టు వస్త్రమగుటచేత [illegible] విష్ణువవలెనున్న అతని యాకార సౌష్ఠవము [illegible] ముద్రావము. మహాత్ముని దృష్టి, యితరములైన వానిమీద మరల్పలేక పోయినది. రాజాగారియందే లగ్నమైనది.

వీణా నాదన నిపుణులగు రాజుగారు వీణ వాయించుచుండిరి. మహాత్ముడు తానంతకు మునుపెన్నడు ననుభవించని, ఒక దివ్యానందానుభూతి ననుభవించెను—ఆ తన్మయత్వమున మహాత్ము డిట్లు గానము చేసెను.

Your sweet and lovely gift bespeaks
Your jairness of body and soul
How long will you keep me from
My work with your sweet music.

గాంధి మహాత్మునికి ప్రతి క్షణము విలువయైనది. అచ్యుత రామరాజుగారి సమాగమున నాతడు, తన కాల వ్యవధిని [illegible] మరచినను, తత్ క్షణమే జ్ఞప్తికి దెచ్చుకొని పై రీతిగా తన హృదయ భావమును వెలువరించెను. ఇట్టి సన్నివేశము భారత వర్షమున మరి యెచ్చటను జరుగక, తెలుగు దేశమున జరుగుట ఆంధ్రదేశము చేసికొన్న యదృష్టము.[26]

గాంధీ—అచ్యుత రామరాజు సమాగమము కవి పండితుల సమక్షమునవే జరిగినది. వారును రాజాగారు మహాత్ముని కొసగిన మధుర

26 ఈ యాంధ్ర దేశ సంఘటనలన్నియు గాంధీమహాత్ముని జీవితములోని కెక్కలేదు.

[illegible] జీవితాలో నీ స్వప్నవిశేషములను [illegible]. వాని నుదాహరించుచున్నాము.

1

ఉభయ సంస్కృతాన్ధ్ర కవులును, కవిరాజులునైన శ్రీ వల్లూరి వెంకట నీలాద్రిరాజుగారు

క. మీ యుత్సవ మధుర లహరి
పాయున మిద చెప్పుచున్న యుది రమణీయ
ప్రాయోపవరణంబగు ఖవ
దీయ శరీరాత్మ సిద్ధి చెప్పుచుండున్

ఆ. వె. ఎంత దాక మమ్మ నిత్య అయ్యనమ్మ
ముద్దు పలుకు లోన ముంచివైచి
మాదు పనుల నెల్ల మరపించి వైదెద
రనియె గాంధి యచ్యుతావనీంద్రు

2

విద్వత్కవులు, శతావధానులు అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు

క. మీ రొసగిన ఫలములు క
న్నారంగా జూచి వాని యందంబును కెం
పారెడు మదిలో గాంధి కృ
పా రసము వెలార్చి పల్కె పావన మెలయున్.

క. ఏమీ విన దెల్లన్ ప్రియముగ
దోసులు విజ్ఞాని ప్రేమలో బగమెల్లన్
జూచును గాంధి మహాత్ముడు
చూచెన్ మీ ఫలము లట్లె చూపు వెలయగన్

క. తరువాత మీ శరీర
స్ఫురణంబు మహాత్మునకు ప్రమోదం బొసగెన్
వరములకు వరమౌ వి
స్ఫురణము గుర్తించు పేరుపు సహజ మగుటన్

క. ఆకృతి కవ్యథి చారిగ
నే కల్యాణమగు ప్రకృతి దృశ్యంబగుటన్
మీ కాంతిమయంబైన ఖ
భాకారము గాంచి గాంధి యలరె మనమునన్

గీ. అంత మీ యాత్మ పరిశుద్ధ్యంబు నందు
దగిలె గాంధి మహాత్ముని దర్శనంబు
చొక్కుగాదె శుద్ధాత్మను జూచి శుద్ధ
హృదయులౌ వారి యాత్మ నిర్హేతుకముగ

క. నాద బ్రహ్మానంద
ప్రాదుర్భావంబు వచ్చు బ్రాహ్మణికి దూ
పాదు విషయములం బోలక
నాదంబు సమాధి సాధనం బగు కతనన్

సీ. అద్భుతంబగు మీ సు గానామృతంబు
హర్ష మొసగెడు గాంధి మహాత్ము మదికి
బరవశుండయి వానిచే బట్టె నతడు
ఎంత స్వప్నమున్నిద్ధ విశ్వ వనము

సీ. [illegible] ప్రభుత్వ బోధ ప్రమా
[illegible] విజ్ఞాని
[illegible] భావించుచున్ [illegible]
[illegible] బొంగిపడె
కాంచుటన్

తే. [illegible] సమత్వభావ్యప్రో
జ్జ్వలము గాంచ సతతము [illegible] జన్మసా
[illegible] ధన్యభాగ్య మై
[illegible] కటిలో వెలయున్

3

శ్రీ [illegible] రాఘవాచార్యగారు.

ఉ. [illegible] గాంధి నేత యౌ
[illegible] రామరాజునన్
[illegible] ఫలార్పణంబు గా
వించిన కేలనందుకొను వేళ [illegible] సమయోచితంబుగన్

గీ. మంజు [illegible] భవద్భావమతియె నీకు
మహిమ బహిరంతరంగ రసమును జాల
నెంత దనుకను జవిచూ బొసంగ నప్పు
డావ కాలావ సుధచేరం డదియం జెను

పింజమూరి శివ రామారాయకవి—రాజాగారి విట్లు కీర్తించెను.

క. పంక్తి రాజాన్వయ ప
ద్మార్క సుమరాజ సకల భాషాయోపా
స్కంధిత కీర భాసుర
మూర్తీసుమ రాజకీర్తి మతి ప్రభు తేజా.

గాంధ్యష్టోత్తర శతనామస్తోత్రము

పరాయి విరాకరణోద్యమమున వ్యాప్తిలోనున్న కాలములోనే—భారత వర్షమున—గాంధీ మహాత్ము డవతార పురుషుడుగా భావింపబడి వాడు. యోగ విద్యా విదు లాతడు మహా యోగియనియు, ఆధ్యాత్మిక యోగ శక్తివలననే ఆత డీ భారత స్వాతంత్ర్యమును సాధించె ననియు ప్రకటించిరి. ఆతడు శ్రీకృష్ణుని యవతారముగా ప్రజలు భావించిరి ఈ గాంధ్యష్టోత్తర శత నామ స్తోత్ర మాతి డవతార పురుషుడన్నది ధ్రువపరచును.

విజలింగన్న ఉవాచః—
దేవి సాధ్వి మహాభాగే ప్రసీదమయి భారతి
కింకర్తవ్య విమూఢం మాం దేశ మాతః ప్రబోధయం
కాంగ్రెసేఽపి విభేదశ్చ కమ్యూనిస్టు గణాద్భయం
స్వతంత్ర జన సంఘాది సంత్రాసః కే నవార్యతే
ఏక చ్ఛత్రాధి పత్యంచ కాంగ్రెసే నన్య కథం భవేత్?"

భారత మాతో వాచః—
సాధు సాధు మహత్త్వం యతో మాం పరి పృచ్ఛసి
గాంధే రష్టోత్తర శతే నామ వృక్తి శక్తి రస్తిహి
ప్రకుటత్వం నిశ్చలమనా యేన సిద్ధిమవాప్స్యసి

అస్యశ్రీ గాంధ్యష్టోత్తర శత నామ స్తోత్రమహా

మంత్రస్య, భారద్వాజో ఋషిః. అనుష్టుప్ ఛందః. మోహన దాసో దేవతా. విమోహశ్చేతి పరమో మంత్రః. సామోపాయ ఇతి కీలకం. సత్యాగ్రహీ త్యస్త్రం. సర్వత్యాగీతి నేత్రం కలి జ ఇతి కవచం. దండీతి యోనిః. ఉపవాసీతి దిగ్బంధః

శ్లో॥ వందే గాంధిమనంత ధైర్య మహితం సుస్మేర శాటీవృతం
హస్తే దండధరం ముఖే తిలకినం తం చోప నేత్రాంచితం
కట్యాం శృంఖలితం ఘటీ ప్రకటకం యంత్రం తం ధరంతం స్థితం
చాలి డాంగ్రమ మహోము వీర్య మమలం శ్రీభారతోద్ధారకం

ఆజాను లంబి బాహుం
చాజాన పవిత్ర హృదయ మతి శుద్ధ
ఆజాన శాటికం తం
వందే గాంధిం దయా పరీవాహం

అష్టోత్తర శతనామావళి

గాంధిః కస్తూరి బా ధీశ. మహాత్మ పుత్లీ సుతః
మోహనదాస కరంచంద్ర సుతః పోర్బంద రోద్భవః
సత్యాగ్రహీ సత్యనిష్ఠో హింసావ్రత పరాయణః
శాంతశ్చ ధర్మ నిరతో బ్రహ్మచారీచ నిర్మమః
గీతా ధ్యగ స్సర్వమత స్సబర్మత్యాశ్రమార్చితః
విదేశ వస్తు విద్వేషీ స్వదేశీ యార్థ సమ్మతః
లవణోత్పాదకో జాత శత్రుశ్చ విరహం క్రియః
సర్వ త్యాగీ రామనామ పరః వైష్ణవ సేవకః
ఆత్మ దర్శ్యాత్మ విశ్వాసి లోకపూజ్యశ్చ భిక్షుకః
కారవాసీ కుటీవాసీ చైకవాసా అకోపనః
విమోహశ్చ విశోకశ్చ విద్వేషః వచనే స్థితః
మిత భాషీ గభీరాత్మా భారతీయ పితామహః
సత్యాంగశ్చ సదాచారః విరక్తో దీన రక్షకః
అస్పృశ్యతా కుఠారశ్చ—స్వతంత్రః హిత వర్ధనః
యోగీ హరిజనోద్ధర్తా ఆజాను బాహుః జితేంద్రియః
దండీచ దండి విజయీ యోఽధో యోద్ధ్యస్సమో బలీ
సామోపాయ స్సమ్యవాదీ జిత శత్రు ర్దయామయః
దాంత స్త్యాగీ సర్వ శక్తః వానప్రస్థో దృఢాత్మకః
మేష క్షీరీ మహాల చరణ భక్తో గోపూజనే రతః
ఖ్జాపీ ఘూర్జర రజో భక్తః గీతార్థ పరిశీలకః
కృశో గీతామ సారీవ నిగర్వః కార్యసాధకః
ఉపవాసీ సదాహాసీ కీర్తి శాలీ జితశ్రమః
ఆర్త రక్షో మహార్త ధర్మ క్షేత్రః భారత రక్షకః
భారత వ్యసు పుత్రశ్చ మాయా సత్యాగ్రహో యుధః
కలిజః శాంతి కవచః మాత్ర యజ్ఞ ప్రియః సఖా
చక్ర వ్రత స్సూత్ర పూజ్యః చక్రవర్తి హరే స్సమః
నిర్దంత శ్చాపి దుర్దాంతః ముసల్మానాను రంజనః
న్యాయ వాద్య న్యాయ హర్తా నిత్య తుష్టో నరోత్తమః
దేశార్థ దేహ త్యాగీచ రామ రామేతి భాషణః
అమరశ్చాతి బుద్ధశ్చ సత్యానంద చిదాత్మకః

ఇతి గాంధేర్మహాసత్త్వ శాలి నోష్టోత్తరం శతం
నామ్నాం శుభ్యాం వినిర్దిష్టం విభేద వినివారణం
దేశభక్తి ప్రదం ఐక్యకరం సర్వ ప్రజాహితం
భావైక్య సాధకం భేద భావ నిర్మూల నాయుధం
ఓం నమః పదయోర్మధ్యే చతుర్థ్యంతం పదం న్యసేత్
ప్రతి నామార్పయే త్పూత్ర పుంజం భక్త్యా మహాత్మనః
నివేదయేత్ క్షీర ఫూల చణ బీజాని భక్తితః
పఠేత్ వైష్ణవ ఇత్యాది గీతం శ్రావ్య తయా పురః
అంతే కర్పూర నీరాజనా వర్తిన మధార్పయేత్
అథవా పూజనా శక్తౌ స్తోత్ర పారాయణం హితం
ప్రజా వశ్యకరం దివ్యం రాజకీయ జయప్రదం

ఇతి నవ భారతే—అహమ్మదా పర్యాంతర్గత సభా పర్వణి ప్రథమాధ్యాయః

గాంధి అష్టోత్తర శతము

గాంధిః	కుటీవాసీ
కస్తూరిబాధీశః	చైకవాసః
మహాత్మః	అకోపనః
పుత్లీసుతః	విమోహః
మోహనదాసః	విశోకః
కరంచంద్ర సుతః	విద్వేషః
పోర్బందరోద్భవః	వచనే స్థితః
సత్యాగ్రహీ	మితభాషీ
సత్యనిష్ఠః	గభీరాత్మః
అహింసావ్రత పరాయణః	భారతీయ పితామహః
శాంతః	సత్యాంగః
ధర్మ నిరతః	సదాచారః
బ్రహ్మచారి	విరక్తోక్తః
నిర్మమః	దీనరక్షకః
గీతాధ్యగః	అస్పృశ్యతాకుఠారః
సర్వమతః	స్వతంత్రః
సబర్మత్యాశ్రమార్చితః	హితవర్ధనః
విదేశ వస్తు విద్వేషీ	యోగీః
స్వదేశీ యార్థ సమ్మతః	హరిజనోద్ధర్తా
లవణోత్పాదకః	ఆజానుబాహుః
అజాత శత్రుః	జితేంద్రియః
విరహం క్రియః	దండి
సర్వత్యాగీ	దండి విజయీ
రామ నామపరః	యోధః
వైష్ణవ సేవకః	అయోధః
ఆత్మదర్శీ	సమబలీః
ఆత్మ విశ్వాసీ	సామోపాయః
లోకపూజ్యః	సమ్యవాదీ
భిక్షుకః	జితశత్రుః
కారవాసీ	దయామయః

దాంతః	భారత సుపుత్రః
త్యాగీ	మహాత్మా
సర్వశక్తిః	సత్యాగ్రహాయుధః
పాపప్రవస్తః	కవిజ
దృఢాత్మకః	శాంతి కవచః
మేషకి	సూత్రయజ్ఞ ప్రియః
మహా చరణ భక్తిః	సఖ
గోపూజనేరతః	చక్రవ్రతః
జ్ఞాని	సూత్రపూజ్యః
ఘూర్జరజః	చక్రవర్తి
భక్త	హరేస్మృమః
గీతార్థ పరిశీలకః	నిర్దంతః
కృశ	దుర్దాంతః
గీతానుసారీ	ముసల్మానాను రంజనః
నిగర్వ	న్యాయవాది
కార్యసాధకః	అన్యాయ హర్తా
ఉపవాసి	నిత్యతుష్టః
సదాహాసి	సర్వోత్తమః
కీర్తిశాలి	దేశార్థ దేహత్యాగి
జితశ్రమః	రామ రామేతి భాషణః
ఆర్తరక్షః	అమరః
మహార ధర్మీ	బుద్ధః
జైత్రః	సత్యానందః
భారత రక్షకః	చిదాత్మకః

ఇది మైసూరునుండి వెలువడు "గైర్వాణి" అను సంస్కృత మాస పత్రిక 15—1—1970 తేదీని ప్రకటిత మైనది. కవి పేరు తెలియదు. ఇందు నిజలింగప్ప ప్రశంస యుండుటవలన ఆయన దేశీయ మహాజన సభాధ్యక్ష పదవి సందర్భమున రచితమైనట్లు కన్పట్టుచున్నది.

ఫలశ్రుతి

సీ. నాగేశ్వరుని కాశినాథన్వయాఖ్య దే
శోద్ధారకుని కర్మయోగి నెంచి
బ్రాహ్మణ వ్యాఖ్యాత బనియను మాత్రభా
రుని కన్న పట్టాభి ఘనత మెచ్చి
గుండె చూపి "తుపాకి గుండు" ప్రేల్చు డటన్న
ఆంధ్ర కేసరి ప్రకాశాఖ్యుఁ దలచి
ఆంధ్ర రాష్ట్రావతరాప్తికి ప్రాణంబు
లర్పించు పొట్టి శ్రీరాము దెలిపి

తే. ఆంధ్ర దేశ చరిత్ర స్వర్ణాక్షరముల
నక్షరులు గాగవెల్గెడు నట్టివారి
మీ మహా నాయకులను నీ రేకమతిని
ననవరతమును వర్ణింపు డాంధ్రులార!

స్వరాజ్యోపనిషత్తు

ఉ. దేశిత భారతీయ జనతా దాస్యవిమోచనైక దీ
క్షావరుఁడై తనర్చిన మన గాంధి మహాత్ముడు దెల్పె "స్వరా
జ్యోపనిషత్తు" నంగజనుసమ్మత ధర్మపథంబె నిత్యమున్
బ్రాపగు నంచు లోకముకు పాఠము నేర్పుడు భారతప్రజల్.

గాంధీ మార్గము.

శా. అంధప్రక్రియ నున్నవారలకు ప్రత్యక్షమౌ విజ్ఞాన సౌ
గంధంబున్ ప్రసరింపజేయు గతి నీ కాలంబునన్ దేశ దా
స్యాంధం బింప స్వరాజ్య భాను కిరణా వాప్తి స్ఫురింపించు నా
"గాంధిమార్గమె" విశ్వశాంతి జనతా కల్యాణదం బయ్యెడిన్.

గాంధీ సాహిత్యము.

శా. బంధంబుల్ విడగా స్వరాజ్యమును సంపాదింప, ప్రాకృష్టమౌ
బాంధవ్యంబును బెంప విశ్వహిత సౌభ్రాత్రంబు నిండారగా
సంధానింప జగత్త్రయంబున నహింసా శాంతి సిద్ధాంతముల్
"గాంధీసాహితి" సర్వలోక జనతా కామార్థియై మించుతన్.

— జైహింద్ —

అనుబంధము—1.

తిలకు నిర్యాణము. 1—8—1920.

సీ. చటుల తర సత్ప్రభాకర పటలి చేత
భారతీయాబ్జ వికసన పటిమఁ బెంచి
అస్తమించెను లోకమాన్యతను నించి
బాలగంగాధరాహ్వయ భానుమూర్తి.

[తిలకు—అనునది యింటిపేరు— బాలగంగాధరుడని—ఆతని పేరు. "బాలో గంగాధరశ్చాహం తిలకాన్వయజో ద్విజః" అని గీతారహస్యమున ఆయన తెలిపినాడు—మహారాష్ట్రులకింటి పేరు చివరనుండును—తెలుగువారికి మొదటనుండును.

ఉ. తీరని దుఃఖవారినిధి దేశము దెళ్ళడమున్గి యుండ, నే
దారిని మాకు జూపితని ధైర్యము దక్కిన నాయకాళి యే
తీరున నాకు నీ కొరత దీరెడునంచును గుందుచుండ మా
భారతమాత శ్రీ తిలకు బాయగజేసితి వేల దైవమా.

సీ. దేశాభిమానంబు దీపింపఁ జేయుట
కెవ్వడు చింతించు వారెవ్వరమ్మ!
మాతపోజ్జీవనంబు మానంబుగా జేయ
నీరీతి నుండు వారెవ్వరమ్మ!
భవదీయ సేవకై ప్రాణంబు నైనను
నియ్యంగనుండు వారెవ్వరమ్మ!
కార్యసాధనయందు కష్ట సుఖంబుల
నెవరింక సమముగా నెంతురమ్మ!

తే. భారతీయ స్వరాజ్య సంపాదనమున
కెల్లపుడు పాటుపడెడి వారెవ్వరమ్మ!
దేశభక్తుండు భాసుర ధీయుతుండు—
బాలగంగాధరుడు గాక భారతాంబ.

సీ. కాలో హస్త్రశస్త్ర కవచ శూన్యులంబని
మించని తమకు చింతించినప్పుడు
పరవియోగంబు దుస్సహ బాధ యని తల్లి
పలికెనో తనకది కలిగినప్పుడు
దోసంబు తన ప్రభుత్వోద్యోగులెందున
ఎంచెనో దండన చెలంగ నప్పుడు
అతి కష్టమని యనఁ గాపాడెను వెను
దీసెనే తన విధి దీర్చునపుడు

గీ. కనఁగ ధురంధర దివ్య పటిమ
వెలుగ దెచ్చితి జాతిదు పిడుగుపడు
మాతృదేశాభిమాన సమాజ్యమూర్తి!
దేశ నాయక వరకుల తిలక! తిలక!

సీ. గీతా రహస్యంబు గిర్వాణ...
ప్రజల నెల్లెడలను బరపె నాడు
భారత జాతీయ శాస్త్రప్రభావంబు
దేశదేశంబులఁ దెల్పినాడు
ధృతిచేత సత్యశారదతి చేత లోకమా
న్యత చేత నెల్లెడ నలరినాడు
స్వరాజ్య స్వాతంత్ర్య సంపాదనము జన్మ
హక్కు కర్తవ్యంబని చాటినాడు.

గీ. బాలగంగాధరుడు పేరు బాసె భువిని
విదిత యశమును మాత్రము విడిచి పెట్టి
భారతీయుల హృదయ ఫలకములను
తిలక నామాక్షరంబులు నిలుచు గాత.

(కృష్ణా పత్రిక 6—8—1920)

రాజకీయ నాటకములు—నాటికలు

(1921 నుండి)

1	ఆగస్టు 15	సుంకర సత్యనారాయణ	నాటిక	1953
2.	ఆలీ ప్రభృతుల నిర్బంధము	జంధ్యాల శివయ్యశాస్త్రి	నాటకము	1921
3	ఇదా స్వరాజ్యం	ఎన్.టి.సుదర్శనాచార్య	,,	1951
4.	ఇదా స్వాతంత్ర్యం	పడాల రామారావు	,,	1953
5.	ఓట్ల ప్రహసనము	దామరాజు పుండరీకాక్షుడు	ప్రహసనము	1930
6.	కమల్ పాషా	,,	నాటకము	1923
7.	కాంగ్రెసువాలా	దువ్వూరి రామిరెడ్డి	నాటిక	1935
8.	కాంగ్రెసు విజయము	శాస్త్రి వెంకటనరసయ్య, డి.వి.సుబ్రహ్మణ్యము	నాటకము	1946
9.	క్విట్ ఇండియా	దామరాజు పుండరీకాక్షుడు	నాటకము	1942
10.	క్విట్ ఇండియా విప్లవము.	ప్రత్తిపాటి రాఘవరాజు	,,	1948
11	గాంధివిజయ ధ్వజ నాటకము	శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి	నాటకము	1924
12	గాంధీ విజయము	దామరాజు పుండరీకాక్షుడు	,,	1922
13.	గాంధేయ యుగము.	[illegible]	,,	1946
14.	చిచ్చర పిడుగు	మద్దూరి అన్నపూర్ణయ్య	,,	1922
15	జన్మభూమి	మద్దా విశ్వనాథము	నాటిక	1932
16	,,	కాజ రాధాకృష్ణశాస్త్రి	నాటకము	1946
17	జన్మహక్కు	ఎంపో	,,	1959
18	,,	లాలా జగన్నాథరావు	నాటిక	1953
19	ఝాన్సీరాణి	ప్రత్తిపాటి రాఘవరాజు	నాటకము	1948
20.	,,	కాజ రాధాకృష్ణశాస్త్రి	,,	1949
21.	తిలక మహారాజ నాటకము	శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి	,,	1924
22	తిలకు రాయబారము	సోమరాజు రామానుజరావు	,,	1921
23	దేశం కోసం	ఎస్.ఆర్.క్రిష్ణ	నాటిక	1922
24	దేశదాసు	సాతూరి రామకోటయ్య	నాటకము	1939
25	దేశదాసు	రాయసం వెంకట రమణయ్య.	,,	—
26	దేశద్రోహి	చిల్లర భావనారాయణ	,,	అను
27	దేశద్రోహి	అబ్బూరి వేంకట కృష్ణయ్య	,,	1953
28.	దేశభక్తి	వనం శంకర శర్మ	,,	1940
29.	నవభారత్	రాయసం వెంకట రమణయ్య.	,,	1944
30.	నవయుగం	పన్నెకూటి బాల సుందరం	,,	1950
31.	నాదేశం	పురిపాక రామచంద్ర కాశ్యప	,,	1947
32.	నా భూమి	రవిశ్రీ	,,	1955
33.	నీలపీత	దామరాజు పుండరీకాక్షుడు	,,	1923
34.	పాంచాలపరాభవము	,,	,,	1921
35.	ప్రజలకోసం	టిం. పి.	నాటిక	1956
36.	ప్రజారాజ్యము	శాస్త్రి వెంకటనరసయ్య	నాటకము	1947
37.	ప్రజావిజయము	వనకుమార్	,,	1947
38.	ప్రజావిరోధి	విద్వాన్ విశ్వం	,,	1948
39.	భారత సందేశము	కవికొండల వెంకటరావు	,,	1938
40.	మాతృదాస్య విమోచనము	బుద్ధవరపు పట్టాభి రామయ్య.	,,	1924
41.	ముందడుగు	వాసిరెడ్డి, సుంకర	,,	1945
42.	శాంతి సందేశము	సత్యదుర్గేశ్వర కవులు	,,	1940
43.	సంస్కారిణి	దామరాజు పుండరీకాక్షుడు	,,	1929

44.	సత్యాగ్రహి	గాలి బాలసుందరరావు	„	అము
45	స్వరాజ్యం	భమిడిపాటి రాధాకృష్ణ	నాటిక	1956
46.	స్వరాజ్య ధ్వజము	డి. సీతారామయ్య	నాటకము	1921
47	స్వరాజ్య భారతము	పి. సూర్యనారాయణ	„	1948
48.	స్వరాజ్య సోపానము	దామరాజు పుండరీకాక్షుడు	„	1947
49.	స్వరాజ్య సాధనము	పులిజాల వెంకటప్పారావు	„	1949
50.	స్వరాజ్యోదయము	శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి	„	1949

గాంధీ మహాత్ముడు

సీ. అభ్రమంబిత శిరోదగ్ర భాగము లగు పూర్వ
పశ్చిమోత్తర గిరి ప్రతతి చేత
మధుర నిర్మల పయః ప్రవిమలఖ గౌతమ సం
తతముగ ప్రవహించు నదుల చేత
దర లతాగుల్మకందిన వౌషధీవి వ
నములచే దగు కాననముల చేత
సంపూర్ణ సర్వ సస్య ప్రశస్యములైన
కమనీయ భూమి భాగముల చేత

సీ. నుప్పుతో దొమ్మిదింటి కింకొక్క ప్రదేశ
మునకుం బోకుండ సంసారమును భరించి
శూరులును పండితులు నగు సుతుల గన్న
తల్లులకు దల్లి భరతమాతకు జయంబు

వందేమాతర మార్యమండలిత సదా మా సేతు శీతాచల
ప్రఖ్యాతాం కమనీయ శైల విపిన స్వాదూదక ప్రాదినీం
నైక స్వాదిమ పూర పూరిత ఫలక్షేత్రోత్సవైర్ వ్యారా
వానాభూషిత భూషితాంచ విమలాం వీరప్రసూ శ్రీధరాం.

తే. అత దవభూత మార్గమ్ము ననుసరించి
వదియు బోధింప నితరుల కలని యుగమె
గెన్నుతలకు దాని తత్త్వము కేవల మొక
గాంధికే చెల్లె నాతడే కాలపు ఋషి.

ఉ. పాతుకపోయి దేశమును పట్టి పరాధ్య విదేశ శాసనవ్
నేతల సీమలం గదవి నెమ్మదిగా తొలగించి పట్టి యా
వాతరి కెంత మెచ్చిన వనజ్ఞ కుతృప్తి జనింప దిట్టి వి
ఖ్యాతులు మున్ను మున్నకు యుగంబుల నెన్నట నెన్నమాధినన్.

తే. అతని భక్తియు శక్తియు సర్వజనిత శక్తి
అతని భక్తియు ముక్తియు సర్వతని శక్తి
అతని మహిమయు నేమ లోకాతిశాయి
అతని చరితం ఇతరులకు అందబోదు.

ఉ. శక్తికి నిండయుష్య గాంధి ఋషి నాటిప్తి మహాంగ నిత్ర దోషమంటు వే
పస్తము లేని యాతని యుదారత దుర్గ్రహ మమ్మహి షి
భ్రష్ట సమస్త భిన్నమతి పట్టము దాయన తత్త్వమున్ యథా
ప్పుక్క కెవ్వరికైన దెలియు వారిటు వ్యాఖ్య చేయంగ జెప్పితిన్.

క. పండావుండ డెందము గా
వందేవియు గురుండుఖండము జల్ల డీపం
తుండని శంకరు పట్టెం డ
ఖండుడు గాంధియన కొరుడు గారతని సముల్.

ఉ. గాంధి మహాత్ముడనగ గాంధమున్నయము, అన్నమంబు దు
ర్గంధము పట్టం బార్తి విముఖంబని లోకమెరుంగునా కృపా
సింధుడు వంగదేశము వశించుట కెంత శ్రమించి పొక్కినో
అంధ కుసమ్మకో నెంచరిమలాగదు నేర్చితి గోపలాంచల్.

తే. ఎందరో వచ్చి రెందరో కృష్ణదేవు
డవతరించిన పురుషుడింట నడుగు గుడిపి
శక్యతమమా స్వరాజ్యము జాంగిలేయు
లిడక తప్పనిధి యుయి యిచ్చినారు.

— కాకరపర్తి వెల్లభట్ల వెంకటశాస్త్రి

వి జ్ఞ ప్తి

ఇంకను చెప్ప విషయము లింకను కొన్నిగ యున్నను గ్రంథ విస్తర భీతిచే విరమించితిని— వ్రాయవలసిన కాలాంతరమున విపులముగా దెలుపుదును.

జ్ఞా పి క

[ఆధునిక యుగమున గాంధీ సాహిత్యము అను వ్యాసములో మొదటి భాగమి భారతి ఫిబ్రవరి— మార్చి (1973) లో ప్రచురించి నాము. ఇప్పుడీ రెండవ వ్యాసమును ఈ సంవత్సరాది సంచికలో ప్రకటించి దీనిని పూర్తి చేసితిమని పాఠక లోకమునకు విన్నవించు చున్నాము.

సంపాదకుడు.

వలయం నుండి వలయంలోకి

శ్రీ మాదిరాజు రంగారావు

కాలాంశానికీ
కాలాంశానికీ మధ్య
స్థల బిందువుకూ
స్థల బిందువుకూ మధ్య
శకి! శక్తి! మహాశక్తి!
శకి గతులూ, రూపాలూ.

ఘర్షణ విరామం, సంఘర్షణతో
సృష్టీ విలయమూ—పునస్సృష్టి.

పై కెగసి దూసుకపోతూంది
స్పుట్నిక్ వలె మనస్సు.
మరో వలయంలోకి
మరో లోకంలోకి.

ప్రయాణిస్తున్నా మౌనంగా
వహిస్తూనే జీవన భారం,
వైశ్చల్యం రూపుకట్టిన సీమలు దాటి
నీరవం నిండిన గాలి పొరలు చీల్చి.

కంటికి కన్పించె ఆవర్తం
వినిపిస్తోంది వూహలో సంగీతం.
మనసులో సాగే ఆలోచన
పొందుతూంది సంవర్త రూపం.

ముఖమెత్తి చూస్తే ఆపైన
తెరచిన మెలకువ తలుపులు.
ఓంకార నాద సుందరమై
దూర దూరంనుండి పిలుపులు!

లుప్తమయ్యే శక్తి స్థానంలో
నిండుతూంది శక్తి వెంటనే.
నా గతితమైన అనుభవం
పొందుతూంది ఆకారం.

అవధి లేని శాంతిని వహించినా
అనంతమైన కదలికకు
లేదు క్షణమైనా విరామం
ఉంది చైతన్యం, నిరంతరం.

కళ్ళు విప్పిన తలపులతో
ఉదయాకాశం వలె ఉంది మనస్సు.
అంతరాంతర భూమికల్లోని
తలుపులు తెరచుకున్నాయి
విచిత్ర తేజః ప్రసారంతో
[illegible] సుందరమైన ఆత్మ.

చీకటిని ఛేదపరచే
చంద్రుని వంట ఎదతో
రాత్రిని కరగించే
సూర్యుని వంట మతితో,
[illegible] ఎదలోని ఆశతో
ఎడారి మతిలోని కలతో
జలధిలోని ఉద్రేకంతో
సరస్సులోని సహనంతో
పయనిస్తున్నా పగలూ రాత్రీ.

వస్తువునూ మనసునూ కలిపే
తేజస్సూత్ర పంక్తిలో
బిందువునై కళనై
వెలుగ పడవనై.

అవనీఫాలభాగాన
తరంగాల ముడతల్లో
దాగిన అదృష్ట సీమలు
దృష్టమవు తున్నాయి.

ఇదొక దీర్ఘమైన ప్రయాణం
తెలీ దెప్పు డెక్కడ తేలేదీ
తీరాలు పరిచయ మౌతున్నాయి
తరంగాలు వచ్చి పోతున్నాయి.
ఏదో మహా సందేశంతో
రానున్న మరో ఉదయం
దిద్దుకుంటూంది మౌనంగా
నవ కృతికి రేఖలు.

2

అనుక్షణమూ శరీరంలో
అణు వణువునా లక్షలాది
న్యూట్రాన్ల పరిక్రమణం వలె
పగలూ రాత్రీ మనస్సులో
జీవన రహస్సూత్ర చలనం
నీరూ నిప్పూ గాలీ ధూళీ
మనిషీ పశువూ పక్షీ పామూ
అంతటా ఏకోన్ముఖమైన
ఆత్మశక్తి నిండిన తేజం.

కాలం సాగిన మొదట రేఖ
ఊహ మొదలైన తొలి రూపం
నా వెనుకనే నిలచి ఉంది
నాలోనే దాగి ఉంది.

నేను నిలచిన చోటునుండి
దూసుక పోతున్నాయి రేఖలు.

అణు వణువుగా ఉత్తరిస్తూ
అందాలు పొందుతూ రూపాలు.

ఇక్కడ వస్తు రూపం
ఆత్మకు సన్నిహితం
ఇక్కడి సౌందర్యశక్తి
శిల్పం ఒదిగిన అనుభవం.

ప్రవేశిస్తుంటే ఈ వలయంలోకి,
వదిస్తూ ఆనందపు నరాల్లో,
ఆవహిస్తూ శక్తి బ్రతుకును
ప్రభవిస్తోంది అమృతలోకం మనసులో.

ఈ క్షేత్రంలోకి ప్రవేశిస్తుంటే
పొందుతూంది క్షణ క్షణం పహార్పు
అణు వణువున అన్వేషణ
అన్వేషణలో అనుభవ తేజం!

కాలపు అంచుల్లో నిలచిన
నిదురలో సవ్వడి లేని క్రియ కూ
జడంలో ప్రాణంలేని స్థితికీ
ఉన్న భేదం విగతమౌతూంది.

గ్రహా లన్నిటినీ నియమించే
సూత్రాల గ్రంథి, శూన్యంలో
ప్రకృతినీ మనిషినీ బంధించే
సూత్ర శక్తి, మనసులో.

అహంకార సంవృతమై
రాగ భోగ దూషితమై
బరి తెగిన నిడలి వలె
ఇక్కడ ప్రభవించవు ఊహాలు.

ఈదారి నాకు కాదు అగమ్యమైంది
ఈ లెన్ను నాకు కాదు అనిశ్చితమైంది.
సూపి రేఖ వలె అంతరాత్మ
ఇటె పట్టిస్తూంది ప్రతిమలప్పా.

తరంగం కదలుతూ ఎగసి
అందుకో జూస్తూంది ఆకాశాన్ని
స్వరంతో నా మనస్సు ఎగసి
అందుకో జూస్తూంది అమృతాన్ని.

3

శ్రవణ సుభగంగా విన వచ్చే
సంగీత ధ్వని గతికి
సంతోషపు సురుగులలో
కలకలలాడుతూన్నవి ఆశలు.

రహస్యపు గుస గుసలు
వినిపిస్తున్నాయి దిశలు
ఒక పాటకీ అవనికథ
స్పష్టంగా విలపించే స్వరం.

ఇక్కడ కన్పించదు కంటికి
దేవుని పూజారుల లోకం

అనుభవం జ్వాలగా మారి
వెలుగుతోంది పరలోకం.

రాగ రసం ఒలికే వాక్కులో
ఆనందం ఒలికే మనస్సులో
నిలచిన బ్రతుకు ఆవహించి
మొదటి కిరణంలో ఒదిగిన పక్షి.

ఎంతో లోతునుండి త్రవ్వకొని
ఎగసిన వెలుగు క్రమ్మింది
వెలుగు ప్రవాహానికి ఎప్పుడో
కొట్టుక పోయింది చీకటి బురద.

మనస్సు పరుగిడుతూంది
సూర్యుని చుట్టూ భూమి వలె
తపస్సు వెనుక బడుతూంది
దీపం వెనుక నీడవలె.

మబ్బు మూక క్రమ్ముతూంది
ఎక్కడెక్కడి నుండో అంతటా
పిడుగుల శబ్దం వినిపిస్తూ
ఆశకు ధ్వని రూపంగా.

నీలి రెక్కలతో ఆకాశం
పరచుకొంది దిక్కులనిండి
నిలచింది గొడుగు వలె భూమిపై
వీచింది చల్లని గాలి ఎదలో

వినిపిస్తూంది సంగీతం వినండి
కనిపిస్తూంది దృశ్యం కనండి.
ఆగని ప్రయాణంలో కరిగిస్తూ
ఎప్పటి కప్పుడు క్రొత్త అనుభవం.

ఇక్కడ శబ్దముంది జడంలోనూ
ఇక్కడ శక్తి ఉంది శూన్యంలోనూ.
ఉన్నవి కదలే రూపాలు
మృత్యువు నుండి చైతన్యం లోకి.

వెలుగు ఉంది కంటి నిండా
పరిమళముంది దాగనిది,
హృదయముంది ఊదుతూ
ప్రణవ శంఖం అవిరళంగా.

విరియడానికి, పెరగడానికి
పోటీ పడే స్పర్థ పరకాంతా
రూపు మాసి, ఉంది ఇచట
ఒకే ఆత్మ తేజోవలయం.

అనుభవ పరమార్థంతో
వెలుగుతోంది బ్రతుకు
వెలుగు మొగలి వట్టలలో
చుట్టుకుంది మనస్సు.

ఆవలి గట్టున నిలచిన రాత్రి
కరిగి-పోతూంది తరగలుగా
రూపు మాసింది చంద్రబింబం
మిగిలింది పవిత్ర రూపం.

మొదటి శక్తివర్మ - తూర్పుచాళుక్యుడు

శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం,

శ్రీ నిడుదవోలు శివసుందరేశ్వరరావు

తూర్పు చాళుక్య వంశీయుడు మొదటి శక్తివర్మ మహారాజును గూర్చియు, ఆతని కాలపు చారిత్రక సన్నివేశములను గూర్చియు కొంత వివరణము ఆవశ్యకమనిపించుచున్నది. ఇతడు పరాక్రమశాలియు సమర్థుడైన పరిపాలకుడును అని కొందరు వ్రాయుచుండ ఇతడు తంజావూరు చోళులు నిలబెట్టిన పుత్తడిబొమ్మ మాత్రమే అని మరికొందరు వ్రాసిరి. భావరాజు వెంకటకృష్ణారావు గారు రాజరాజ నరేంద్రుడను తమ గ్రంథమందు శక్తివర్మ మహారాజును ఇట్లు ప్రశంసించిరి. "ఇరువదియేడేండ్లుగా కడగండ్లపాలయి, ఎడతెగక ప్రయత్నించి, పరాజయము వెంట పరాజయము వెన్నంటి వచ్చినను ధైర్యమును గాంభీర్యమును, స్థైర్యమును విడనాడక దీక్షతో పైతృక రాజ్యమును జయించికొన్న మేటి ప్రతాపుడు శక్తివర్మ" పుట 62. డాక్టరు నేలటూరి వెంకట రమణయ్యగారు Eastern Chalukyas అను తమ ఆంగ్ల గ్రంథమందు శక్తివర్మ ప్రతాప పరిణామము నిట్లు చెప్పియున్నారు. "Though he succeded at last in regaining his lost kingdom, he was able to attain his object only by sacrificing the independence of his Country. The Vengi he came to rule over was no longer an autonomous Kingdom; it was a subject State dependent on Chola monarchy" పుట 212. ఇట్లు స్తుతి విమర్శలకు పాలయిన ఈ నృపాలుని చరిత్ర పునర్వీక్షణార్హమై యున్నది. గతకాలపు పురుషులను గూర్చి మనము వ్రాయునప్పుడు ఒక చూపువాసి ప్రశంస యొనర్చినను అనుచితము కాబోదు. ఏలన, సాక్ష్యము అనిశ్చితముగా నున్నప్పుడు సందేహ లాభమును మజకూరు వ్యక్తికి పొందించుట న్యాయ విచారణలో ముఖ్య సూత్రమని చెప్పుదురు. పూర్వ పురుషులను గూర్చి సంపూర్ణ సాక్ష్యమెన్నడును మనకు లభింపదు. ఆ వాతావరణములోనికి నిండుగా మనము ప్రవేశింపగలమను విశ్వాసమును లేదు.

శక్తివర్మ తూర్పు చాళుక్య వంశపు భూపాలుడు. ఈతడు క్రీ. శ. 999—1011 సంవత్సరముల నడుమ వేగి దేశమును పాలించెను. ఈతడు దానార్ణవుని యగ్రనందనుడు. విమలాదిత్యుడీతని తమ్ముడు. వీరి తల్లిపేరు ఆర్యామహాదేవియని శాసనములందు కలదు. ఈమె ఎవరియింటి ఆడపడుచో తెలియదు. దానార్ణవుని తల్లి, అంకిదేవి కళింగ రాజపుత్రిక. ఈమెకు ఊర్జప యనునది నామాంతరము. శక్తివర్మ జన్మాదికములను గురించి వివరములు తెలియవు. దానార్ణవుడు క్రీ. శ. 970—73 ల నడుమ మూడు సంవత్సరములు మాత్రము పరిపాలించి దివంగతుడయ్యెను. జటాచోడ భీముడను తెలుగుచోడ వీరునితో జరిగిన యుద్ధమందు దాన నరేంద్రుడు స్వర్గ మలంకరించెనని చారిత్రకులు భావించుచున్నారు. తండ్రి మరణకాలమునకు శక్తివర్మ, విమలాదిత్యులు మిక్కిలి పసివారు. అనగా 8, 6 సంవత్సరముల ప్రాయము వారని భావరాజువారు ఊహించిరి. శక్తివర్మ చరిత్రలోని తొలి సందేహ ఘట్టమిది. ఈ రాజన్యుని చరిత్ర కాధారములు ఆతనివి మూడు శాసనములు, ఉపలభ్యములగుచున్నవి. అవి పట్టు బద్ర శాసనము, పెన్నేరు లేక పెనికేరు శాసనము, మూడవది ఆంధ్ర సాహిత్య పరిషత్తువారు ప్రకటించిన శాసన భాగము. ఇది అసమగ్రముగా ఉన్నది. మూడును సంస్కృత భాషయందే ప్రకటింప బడినవి. ఈ శాసనములోని ముఖ్యాంశములు నిట్లు క్రోడీకరింప వచ్చును.

అ. ప ట్టు బ ద్ర

చాళుక్య నారాయణునియందు (శక్తివర్మ బిరుదు) గాంభీర్యము స్థైర్యము, శౌర్యము, పౌరుషము, లావణ్యము సంతోషముతో వచ్చి నివాసము చేసికొన్నవి.

1. ఎవనియొక్క శైశవము సింహ కిశోరమునకువలె అఖిల శుండాల నిర్భేదకమైన ప్రమిళాహవమునందు ప్రకాశించెనో
2. ఎవడు చోడభీమునిచేత పంపబడిన వాడును, విక్రమపూర్ణ సాహసము కలవాడును అగు ఏకవీరుని స్వబాహువుచే పంచత్వమును పొందించెనో (ఏక వీరుడు) ఆ వ్యక్తి పేరో, బిరుదమో తెలియదు.
3. ఎవడు బద్దెమునీ మహారాజును ఇతర బలవంతులను పరాభవించెనో
4. ఎవడు ఉన్నతమైన స్కంధము కలదియు, మిక్కిలి దూఢమైనదియు, భూపాలుర శిరస్సులను పర్వతములపై చాచిన పాదము కలదియు, అంతస్సారము కలదియు అగు జటాచోడ వృక్షమును కూకటి వ్రేళ్ళతో పెల్లగించి వైచెనో

అట్టి సర్వ లోకాశ్రయ శ్రీ విష్ణువర్ధన మహారాజాధిరాజా.

ఆ. పెన్నేరు శాసనము

ఎవనిచేత బద్దెనృపుడును మహారాజ అను నాతడును యుద్ధమునందు విజితులయిరో, ఎవనిచేత కరికాలచోళుడు సమరమునందు యమ ముఖమునకు గొంపోబడెనో (కరికాల చోళు డనునది జటాచోడ భీముని బిరుదు.)

ఇ. ఆంధ్ర సాహిత్య పరిషత్తు శాసనము

1. ఎవని ఖడ్గ లతకు శత్రురాజుల ఏనుగుల కుంభస్థలముల నుండి చిట్లిన ముత్యములు పుష్పావళియగుచున్నదో

2. ఎవనిచేత ప్రణీతుడయ్యును చోళికరణమందు బాల్యమున నెక్కి సంపాదింప బడెనో

3. ఎవనిచేత అత్యద్భుతమైన బద్యమాదిపుడు, మహారాజ మున్నగువారు పలాయితులైరో

4. ఎవడు కృప ప్రసేపితులును,తీక్ష్ణములును ఐన శరములు సంహరించి ఆత్మపౌరుష ప్రకటించెనో

5. రావణ ప్రతినిధి యని చెప్పదగిన చోడభీమరాజును చాళుక్య నారాయణుడు నిధనము నొందించెనో

6. ఎవడు నుదించిన ఏనుగులను మొసళ్ళను, రక్త జలమును, అశ్వసైన్యమను తరంగములును గల మహాయుద్ధ మను సముద్రమును మధించి ఉత్కళికాది నాదుని సంపదనెల్ల చూరగొనెనో

ఆటి సర్వలోకాశ్రయ విష్ణు వర్ధన మహారాజు.

శక్తివర్మ బాల్యమునందే గొప్ప పరాక్రమము ప్రదర్శించినట్లు పథి బర్రు, సాహిత్య పరిషత్తు శాసనములు చెప్పుచున్నవి.ఒకదానియందు ద్రమిళాహవమనియు, మరియొక దానియందు చౌళికరణము అనియు నిర్దేశింపబడినది ఈ రెండును ఒక్కటే సన్నివేశమని తెలియు చున్నది ద్రమిళులు—తమిళులకు వ్యతిరేకముగా జరిగినది కాని ద్రమిళులతో అనగా ద్రమిళ పక్షముతో కలిసి చేసినది కాని ద్రమిళాహవము కావచ్చును చోళులకు వ్యతిరేకమయినది కాని చోళులతో కలిసి చేసినది కాని చౌళికరణము అగుచున్నది. ఈ ద్రమిళ—చౌళిక సంగ్రామము ఎప్పుడు జరిగెను. ఎందుకు జరిగెను అనునది వివాదాస్పదముగా మున్నది. ఇది ద్రమిళులతో జరిగిన యుద్ధమని డాక్టరు వెంకట రమణయ్యగారు భావించిరి. వారి కధనము ప్రకారము దీనికి ప్రసక్తి యిట్లు కలిగెను. దానార్ణవుడు మూడు సంవత్సరముల కాలమే రాజ్యము చేసెను ఆ స్వల్పవ్యవధిలోనే ఆతడు తూర్పు చాళుక్యరాజ్యపు సరిహద్దులను పొత్తపినాటిలోనికి వ్యాపింప జేసెను. పొత్తపి నగరము ముఖ్య పట్టణముగాగల ప్రదేశము పొత్తపి నాడు. ఇది కడపజిల్లాలోని రాజంపేట మొదలు చిత్తూరుజిల్లా కాళహస్తి వరకుగల దేశ భాగముగా గుర్తింపబడినది. దానార్ణవుడు పొత్తపినాటిని జయించి, తనకు ఇష్టులైన ముదుగొండ చాళుక్యులకు పరిపాలన కొరకై ఇచ్చినట్లు తని కందయం శాసనమునుబట్టి తెలియు చున్నది. దీని నాతడు వైదుంబ మహారాజు భువన త్రినేత్రుని నుండి జయించి యుండవచ్చును. వైదుంబులీ ప్రాంతమున ఏలుచుండిరి. దక్షిణాది చోళు లీ భూభాగము తమ అధికార పరిధిలోనికి రావలసిన ప్రదేశమని భావించు చుండిరనియు, దానికి విఘాతముగా తూర్పు చాళుక్యులు పొత్తపినాటిని ఆక్రమించు కొనుటను వారు సహించక దానార్ణవునిపై దండెత్తివచ్చిరనియు, వారితో జరిగిన సంగ్రామమే ద్రమిళాహవ మనియు, డాక్టరుగారి మతము. అప్పటి కింకను బాలుడుగా ఉండిన శక్తివర్మ తనజాతిక సాహసమ్మై ఈ రణమునందు పాల్గొని పరాక్రమము చూపెను.ఇదియు ఇదియె అతని శాసనమునందు ప్రశస్తముగా చెప్పబడినది

ఈ వాదము యుక్తి యుక్తముగనే కన్పించుచున్నది కాని దీనికి కొన్ని ప్రతిపత్తులు లేవు. రంజావ్రాసె చోళుల. దానార్ణవునిపై ఎత్తి వచ్చుటకుగల ఉత్పాతముగ జరిగిన సంగ్రామమే ద్రమిళాహవ మగుటకును ఆధారమేమియు కానరాదు. తెలుగు దేశములో ఉన్న పొత్తపి నరు దాక్షిణాత్య చోళులకు ఏమి వారు ఒయలు అనుట నిశ్చిత నియమము లేదు. అంతేకాక దానార్ణవుడు పొత్తపి నాటి జయించు కాలమునకు అనగా క్రీ. శ. 970—72 సంవత్సరము కాలమునకు చోళరాజ్యమునందు పరిస్థితులు స్థిరముగా లేవు. విజయ కాంక్షగల సమర్థులైన రాజులు సింహాసనముపై లేరు. అప్పుడు చోళ సామ్రాజ్య పరిస్థితు లిట్లుండెను. మొదటి పరాంతకుడు క్రీ. శ. 955 వరకును ధూసారిక పైకి మరణించగా అతని మనుమడు సుందరచోళుడు రాజ్యారూఢుడయి క్రీ. శ. 969—70 వరకును పాలించెను.సుందరచోళుని యనంతరము అతని కుమారుడు ఆదిత్యచోళునకును, అతని పినతండ్రి కుమారుడు ఉత్తమ చోళునకును చోళ సింహాసనము విషయమై విగ్రహము కలిగి చోళ రాజ్యము అంత కలహములలో మునిగియుండెను. మొదట ఆదిత్యచోళుడు సింహాసనము నదిష్ఠించి రెండు సంవత్సరములు గడువక మునుపే ఉత్తమ చోళునిచే సంహరింప బడెను. ఆదిత్యుని తమ్ముడు అరుణ్మొళివర్మ (భవిష్యత్తున రాజరాజ చోళుడు) చోళ రాజ్యమునకు రాజాయెను. ఈ సమయమునందే కన్నడ దేశమునందు రాష్ట్రకూటులను తొలగించి పశ్చిమ చాళుక్యులు నూతన సామ్రాజ్యమును స్థాపింప నుండిరి. విరివలనను, పాండ్య కేరళుల వలనను చోళరాజ్యమునకు రానున్న విపత్తు నూహించి దూరదృష్టి గల అరుణ్మొళి వర్మ స్వరాజ్యమునందు అంతఃకలహములను వారింపుటకై గొప్ప త్యాగమును చూపి రాజ్యమును దాయాదియైన ఉత్తమ చోళునకు ఇచ్చి, తాను యువరాజుగా నుండుటకు అంగీకరించెను. ఇది యంతయు క్రీ. శ. 972—73 ప్రాంతముల జరిగిన వృత్తాంతము. సింహాసనమును గూర్చి తీవ్ర వివాదములో చిక్కుకొనియున్న చోళ రాజ్యాధినేతలు తమకు సుదూరమునందున్న పొత్తపి నాటి విషయమై చేయి చేసుకొను పరిస్థితులు లేవు. కావున శక్తివర్మ శాసనములందు ప్రసక్తమైన ద్రమిళాహవము చోళ రాజులతో జరిగినదని సంభావించుట విశ్వసనీయము గా లేదు.

మొదటి శక్తివర్మ శైశవమునందే పాల్గొనిన ద్రమిళాహవమును గూర్చి శ్రీ భావరాజు వెంకటకృష్ణారావుగారు మరియొక వాదము ప్రతిపాదించిరి. ఇది ద్రమిళులకు వ్యతిరేకముగా జరిగిన యుద్ధము కాదు. ద్రమిళుల కొరకు వారి పక్షమున నిర్వహింపబడిన సంగ్రామమని వారు నిరూపించుటకు యత్నించిరి. ఎట్లనగా—తండ్రియైన దానార్ణవుడు జటాచోడ భీమునితో అయిన రణములందు నిహతుడు కాగా, కడు పసివారైన శక్తివర్మ, విమలాదిత్యులు భీమ చోడుని ఎదుర్కొనలేక చోళదేశమునకు పారిపోయి అక్కడ తలదాచు కొనవలసిన వారైరి. వీరు రాజ్య బహిష్కృతులై ఇరువదియేడు సంవత్సరముల పర రాజ్యమునందు వేచింపవలసి వచ్చెను జటాచోడ భీముడు 27 సంవత్సరము లాంధ్రభూమిని చండ శాసనుడై పరిపా

లించెను. చోళదేశమునందున్న కాలమున శక్తి వర్మాదులు సంప్రాప్త యౌవనులై తమ కాశ్రయ మిచ్చిన చోళరాజన్యుల పక్షమున వారి సంగ్రామములందు పాల్గొనుచు శూరత్వము నెరపియుండుట సంభావ్యము. అట్టివానిలో నొకటి ద్రవిళాహవము లేక ఏకరణము. ఇది ఎలా రీతిగా ప్రవర్తిల్లినది. జటాచోడభీముడు వేంగి కలింగము లను జయించి నాటియందు సుప్రతిష్ఠితుడై రాజ్య విస్తరణకాంక్ష తోనో లేక చోళదేశమునందు ఆశ్రయము పొందిన శక్తి వర్మాదులను శిక్షించుటకో పూనుకొని కాంచీ నగరముపై దండయాత్ర సలిపి దాని నాక్రమించుకొనెను. ఇక్కడ ఆతడు కొలది కాలము పరిపాలన చేసి యుండును. తన పరాక్రమములను, విజయములను ప్రకటించుచు కైలాస నాథ దేవాలయమునందు ఒక విజయ ప్రశస్తిని నెలకొల్పెను జటాచోడ భీముని శాసన కాలమున శ.క. 904(క్రీ.శ. 982—83) అని కృష్ణారావుగారి కదనము. కాంచీ నగరము చోళ సామ్రాజ్యాం తర్గతమైనది. అప్పటి చోళరాజు ఉత్తమ చోళ మధురాంతకదేవుడు. ఆతడు అరుణ్మొళివర్మతోనయిన ఒడంబడిక ప్రకారము క్రీ. శ. 972 ప్రాంతమున రాజ్యమునకు వచ్చెను. చోళ రాజ్యములో సింహాసనము, విషయమై కలహములు రేగుచున్న దుర్బల సమయమును అవకాశ ముగా తీసుకొని చోడ భీముడు కాంచీ నగరముపై దురాక్రమణ జరిపి యుండును. ఉత్తమ చోళుడు రాజ్యమునందు స్థిమితపడగానే జటా చోడభీముని కాంచీపురమునుండి వెడలగొట్టుటకు పెద్ద యత్నము చేసి యుండును. ఈ సంగ్రామమునందు అప్పుడప్పుడే యువకుడగుచున్న శక్తివర్మ తన కాతిథ్య మిచ్చిన చోళుల పక్షమున యుద్ధము చేసి పరా క్రమశాలి యని నిరూపించుకొనెను. జటాచోడభీముని కాంచినుండి వెడల గొట్టుట జరిగెను. ఈ వివరణము కార్య కారణ క్రమమును నిరూపించుచు చక్కగా కుదిరినది.

కాని ఈ వాదముయొక్క పునాదులనే ఎత్తివేయు చారిత్ర కాంశ మొకటి ప్రబలమైనది మనల నెదుర్కొనుచున్నది. శ్రీ నేల టూరి వెంకట రమణయ్యగారి ప్రకారము జటాచోడభీముని కాంచీపుర శాసన కాలము క్రీ. శ. 1001 సంవత్సర ప్రాంతము. అప్పటి చాళుక్య శక్తివర్మ బాలుడు కాడు. ఇంచుమించు నలుబది సంవత్సరముల వయసు వాడగును. చోడభీముని కాంచీపురము నుండి వెడలగొట్టుటకు శక్తివర్మ తన మిత్రులైన చోళుల పక్షమున పోరాడి, ఆది ద్రవిళాహవ మని చెప్పదగియున్నను అది యాతని శైశవమునందు జరిగిన సన్ని వేశము కాజాలదు. కావున శక్తివర్మ శాసనోక్తమయిన ద్రవిళాహవ మిది యగుట పొసగదు. భీముని కైలాసనాథ దేవాలయ శాసనము క్రీ. శ 1001 అగుట కృష్ణారావుగారి వాదమునకు తొలగింపరాని ప్రతిబంధమే యగుచున్నది. శాసనకాలము క్రీ. శ. 1001 అని శ్రీ హెచ్. కె. నరసింహస్వామిగారును ధ్రువపరచుచున్నారు. (చూడు. ఆంగ్ల వ్యాసము. జయంతి రామయ్యపంతులు స్మారక సంచిక ఆంధ్ర సాహిత్య పరిషత్తు) ప్రామాణికులైన ఇద్దరు చారిత్రకులు గైకొన్న శాసన సంవత్సరమును కాదనలేము. అయినను జటాచోడ భీముని కంజీవరం శాసన కాలము మాకు సందేహాస్పదముగా కన్పించుచున్నది. క్రీ. శ. 1001 ప్రాంతమున చోడ భీముడు కాంచీపురమున ఎందు కుండెను. విజయ ప్రశస్తిని వ్రాయించుకొని ప్రకటించు నవకాశ మాతనికి ఎట్లు లభించెను అను విషయమును డాక్టరు వెంకట రమ ణయ్యగారిట్లు వివరించుచున్నారు జటాచోడ భీముని ఆంధ్రదేశము నుండి తరిమివేసి వేంగి రాజ్యమును దానికి నిక్కపు వారసుడైన దానా ర్ణవ పుత్రుడగు శక్తివర్మ కిప్పించుటకై చోళ చక్రవర్తియగు మొదటి రాజరాజచోళుడు బద్ధకంకణు డయ్యెను. ఉత్తమచోళు కాలమున అరుణ్మొళివర్మ యను పేరుతో యువరాజుగా నుండినవా డితడే ఇతడు క్రీ. శ. 985 ప్రాంతమున చోళ సింహాసన మధిష్ఠించెను చోళ చక్రవర్తులలో నితడగ్రేసరుడు. గొప్ప విజేత. గొప్ప పరిపాలకుడు. క్రీ. శ. 999 సమీపమున చోళులు ఒక పెద్ద సేనను ఇచ్చి శక్తివర్మను ఆంధ్ర దేశాక్రమణమునకై పంపిరి. చోళసేనకు రాజరాజే నాయ కత్వము వహించెనని కొందరు చెప్పుదురు చక్రవర్తి కాదనియు ఆతని సేనాపతి, అరియం రాజరాజం అను వీరుడు శక్తివర్మవెంట వేంగిపై వెడలెనని మరికొందరు భావించుచున్నారు. (రాజేంద్ర చోళుని తిరువాలంగాడు తామ్ర శాసనము) ఏది యెట్లైనను శక్తి వర్మాదులు జటా చోడభీమునిపై పడిరి. చోడ భీముడు మొదట తాకి డికి ఓసరిల్లి కళింగమునకు ఉపసంహరించు కొనెను. శక్తివర్మ నామ మాత్రముగా 999 లో వేంగి సింహాసన మాక్రమించెను. చోళ సైన్యములు స్వదేశమునకు పోయెను. ఇంతలో జటాచోడ భీముడు పెద్ద పెట్టున సైన్యములను సమీకరించుకొని శక్తివర్మపై పడగా అతడు నిస్సహాయుడై తిరిగి చోళ దేశమునకు పారిపోయెను. ఆతనిని తరుముచుపోయి చోడభీముడు కాంచీపురము నాక్రమించుకొని అక్కడ కొంతకాలముండి కైలాసనాథ దేవాలయము నందు క్రీ. శ. 1001 తేదీగల విజయ ప్రశస్తిని నెలకొల్పెను. ఇంతలో రాజరాజ చక్రవర్తి మరియొక పెద్ద సైన్యమును సహాయముగా నిచ్చి శక్తివర్మమున్నగు వారిని చోడభీమునిపై పంపగా తత్ఫలితమైన దారుణ రణమందు జటాచోడ భీముడు నిహతు డయ్యెననియు శక్తివర్మ వేంగి సింహా సనముపై సుప్రతిష్ఠితుడయ్యె ననియు వెంకట రమణయ్యగారును ఇతరులును అన్వయించిరి

ఈ యన్వయము నందీ లోపములు తోచుచున్నవి. క్రీ. శ. 1001 సంవత్సర ప్రాంతమున చోళ సామ్రాజ్యపు అంతరంగిక పరిస్థితులు ముప్పది సంవత్సరముల క్రింద ఉన్నట్లు లేవు. అప్పుడు మొదటి రాజరాజచోళుడు సింహాసనము నధిష్ఠించియున్నాడు ఆతడు రాజ్యమునకు వచ్చి 16 సంవత్సరము లైనది. చోళ రాజ్యమునందు సువ్యవస్థ ఏర్పడియున్న దనుటకు సందేహము లేదు. ఇట్టి యెడల జటాచోడ భీమునివంటి పరిమిత శక్తిగల రాజు చోళ సామ్రాజ్యమును చెనకి, కళింగమునుండి కాంచీపురము వరకును ఏకధాటిగ విజృం భించి చోళుల రెండవ ముఖ్య పట్టణమగు కంచిని పట్టుకొని, అక్కడ కొంత కాలమాది జయ శాసనము ప్రకటింపగలిగెననుట సంభావ్యముగా లేదు. ఇంతవరకు వచ్చుదాక రాజరాజచోళుడు నిష్క్రియుడై దిగ్భ్రాంతి చెంది యుండె నందుమా. దీనియం దింకను అసందర్భము లున్నవి. శక్తివర్మ తన పైతృక సింహాసనమును వశము చేసుకొని అంతలోనే పలాయితుడై చోళులకు మొర పెట్టుకొనుటకు పోయె ననగలమా. ఆత డంత పరాక్రమ హీనుడా. శక్తివర్మ తన రాజ్యమునందు స్థిరపడ కుండ గనే ఆతనిని దారుణ పరాక్రముడైన చోడ భీముని కగ్గము చేసి చోళ

సైన్యము నుపసంహరించు కొనునంతటి దూరదృష్టి లేనివాడా రాజరాజ చోళుడు. చోడ భీముని పరిస్థితి ఎట్టిదనగా, అతని చోళసామ్రాజ్యముపై దాడి చేయుటకు ప్రోత్సహించు నిస్తంద్ర స్థితిలో నున్నదా. తక్కిన నెట్లున్నను అతడు ఇప్పటికి వృద్ధుడైనాడు. ఎటుచూచినను, జటాచోడ భీముడు క్రీ. శ. 1001 లో విజయ యాత్రా సంరంభముతో కాంచీపురమునందు విడిసియున్నా డనుట తత్కాలీన పరిస్థితుల కనుగుణముగా లేదు.

క్రీ. శ. 982 ప్రాంతమున అత డిట్టి దండయాత్ర వేయుటకు అనుకూలమైన ప్రాభవముతో నున్నాడని మనము చూచియుంటిమి. చోళ సామ్రాజ్యమప్పుడు దుర్బలముగ నుండెను. దానార్ణవుని సంహరించి వేగిదేశము నాక్రమించుకొనిన తరువాత ఏడెనిమిది ఏండ్లపాటు అతడు కళింగాధిపతులతో యుద్ధము నందు తగుల్కొని యుండెను. ఉత్కలాధిపు డగు కామార్ణవుడును అతని తమ్ముడు వినయాదిత్యుడును దానార్ణవుని సంతతికి రాజ్య మిప్పించుటకై చోడ భీమునితో పోరుచు ఉభయులును చోడుని దురంత ప్రతాపమునకు బలియైపోయిరి. దానార్ణవుని తల్లి అంకిదేవి కళింగ రాజ కుటుంబమునకు చెందిన మహిళ యనుట ఇక్కడ స్మరింప దగియున్నది. బాంధవ్యముచే కామార్ణవ వినయాదిత్యులు శక్తివర్మ పక్షము వహించి చోడ భీమునితో పోరిరి. విధి వైపరీత్యముచే కృతకృత్యులు కాలేక పోయిరి. ఇట్లు తన రాజ్యమునకు తూర్పు ఉత్తరములనుండి రాదగిన ప్రమాదములను నిశ్శేషముగా రూపడచి జటాచోడభీముడు క్రీ. శ. 982 నాటికి శాంత చిత్తవ పరాగుడై యున్నాడు. చాళుక్య వంశాంకురము లగు శక్తివర్మ విమలాదిత్యులు దక్షిణదేశమందు ఆశ్రయము పొందియుండుటచే వారిని వెలువరించుటకో లేక ఆశ్రయమిచ్చిన కాంచీపుర చోడులను శిక్షించుటకో చోడ భీముడు చోళరాజ్యముపై దండెత్తెను. తాత్కాలిక విజయమును కూడ సాధించెను. కాని చోళ సామ్రాజ్యము నందు అంతఃకలహములు సమసి దృఢ వ్యవస్థ ఏర్పడిన తరువాత కాంచీపురమునుండి ఉపసంహరించుకొనవలసిన వాడయ్యెను. ఈ దృష్టితో చూచినప్పుడు శక్తివర్మ విక్రమించిన ద్రవిళాహవము క్రీ. శ. 982 నాటి దగుచున్నది. ఇది నిశ్చితాంశమని యింకను చెప్పలేము. చోడ భీముని దానిన కాలము క్రీ. శ. 1001 అయినచో దానిని నిరాకరింపలేము. శాసనస్థ కాలమును తావన్మాత్రముగా గ్రోసిపుచ్చుట ఉత్తమ చారిత్రక పద్ధతి కాదు. కాని ఒక్క అంశము పెక్కు సంఘటనలకు భిన్నముగా నున్నప్పుడు దానిని నిలబెట్టుటకై పెక్కు సంఘటనలను అనన్వితముగ చేయుటయు సత్యాన్వేషణ విధానముకాదు.

ఈ సందర్భమున మేమును ఒక సమన్వయ వాదమును ప్రతిపాదించు చున్నాము. దానికి వలన చారిత్రక మహారథులే ప్రమాణము. ఈ వాదమునకు జటాచోడ భీముని కాంచీపుర శాసనములోగాని దండయాత్రతోగాని ఎట్టి సంబంధమును లేదు. ఆ శాసన కాలమును మనకు అప్రసక్తమే యగును. ఎట్లన శైశవమునందే శక్తివర్మ పరాక్రమ స్ఫురణమును తిలకించిన ద్రమిళాహవము తమిళుల పక్షమున నడచిన యుద్ధము కాదు. దీనికి ఉత్తమ చోళునితోగాని, రాజరాజచోళునితో గాని సంబంధము లేదు. ఇది తెలుగు చోడులతో వేంగి చాళుక్యులకు తటస్థించిన సంగ్రామము. ఇక్కడి ప్రత్యర్థి తెలుగు చోడ వీరుడైన జటాచోడ భీమునితో — యుద్ధమునకు కారణము ఒక స్వాభిమానము కలదు. ఇది తెలుగు చోడుల విషయమున గ్రహింపవలెను. వీరు ద్రావిడులు కారు కదా. ద్రమిళాహవ మెట్లగును అను ప్రశ్నకు సమాధాన మిట్లు చెప్పవలెను. చోడభీముడు — నచ్చిన తెలుగువాడయినను తమిళ చోళునివలె కరికాల చోడ బిరుదముకూడ దాల్చెను. కరికాల చోడుడు తమిళదేశము వాడను ప్రతీతి యుండుటచే చోడ భీముడు కూడ వ్యావహారికముగ తమిళుడే యని శాసనకర్త భావించెను. దానితో అయిన సమాహరణము ద్రమిళాహవమగు చున్నది. ఈవిధముగా ద్రమిళాహవ—కొళికరణములు జటాచోడ భీమునితో జరిగిన సంగ్రామమని చెప్పవచ్చును. ఇది యెప్పుడు జరిగినది అనగా క్రీ. శ. 973 ప్రాంతమున. అప్పుడు తూర్పు చాళుక్యరాజగు దానార్ణవునకును చోడభీమునకును ఆంధ్ర దేశాధిపత్యము విషయమై నడచిన యుద్ధమది. దానార్ణవుని పెద్ద కుమారుడగు శక్తివర్మ అప్పటికి బాల్యప్రాయుడు. పదిహేను సంవత్సరముల వయసువాడైన కావచ్చును. ఉత్సాహ శీలియైన యాతడు తండ్రివెంట రణమునకు నడచెను. దైవదుర్విపాకమువలన వృద్ధుడైన దానార్ణవుడు రణానికి బలియయ్యెను. శక్తివర్మ గాయపడెను. "బాల్యే కీర్తి రణాభి చాలికరణే యేవ వ్రణోద్భాసితా" అని కవి శక్తివర్మను వర్ణించి నాడు. ఆ విపత్కరమైన రణాంగణమునుండి బాలుడగు శక్తివర్మ ఎట్లో తప్పించుకొని ప్రాణములు కాపాడుకొనెను. తూర్పు చాళుక్య రాజవంశము దేశమును విడిచిపోయి చోళదేశమునందు తల దాచుకొనెను.

ద్రమిళాహవమువలన ఏర్పడిన ఘోర ప్రమాదమునుండి పిన్నవారైన రాజసూనులను, రాజ కుటుంబమును ఆదుకొని సురక్షిత ప్రదేశమునకు చేర్చిన స్వామి భక్తి పరాయణు డెవ్వడు అని తెలిసికొనుటకు ఔత్సుక్యము కలుగక మానదు. దీనిని నిష్కర్షించి చెప్పుటకు వీలు లేదు కాని భావరాజు వెంకట కృష్ణారావుగారు చేసిన ఒక సూచన పరిగణింప దగియున్నది. ఈ యుద్ధమైన 27 సంవత్సరముల తరువాత శక్తివర్మ వేంగి సింహాసన మధిష్ఠించి తనకు తోడ్పడిన వీరులకు అగ్రహారాదులు దానము చేయుచుండెను. అట్లు బహూకృతులైనవారిలో పిణ్ణాయ భట్టారకు డొకడు. ఈ యంశము శక్తివర్మ మహారాజ పెన్నేరు (పెనికేరు) శాసనమునందు ప్రస్తుతమైనది. పిణ్ణాయ అను పేరు పిన్నయ్య పూర్వ రూపము కావచ్చును. ఇది కుమారస్వామి పర్యాయ పదముగా తోచును. పెద్దయ్య విఘ్నేశ్వరుడు. పిణ్ణాయ భట్టారకుని గూర్చి శాసనమునందు ఇట్లు చెప్పబడినది. "అణి మాది సిద్ధులు కల సిద్ధుల యనుగ్రహము చేత పొందబడిన ఐశ్వర్యము కలవారును, పరిపూతేంద్రియములును, కూట (కోట) గ్రామమునకు గ్రామణులును అగువారు కలరు. వీరు ప్రసిద్ధమైన హారీత వంశ్యులు. అయ్యన భట్టారకుడు ఈ వంశమునం దభ్యర్హితుడు. ఆ యన్వయము నందు పదక్రమ పారీణుడైన విచెల్ల భట్టారకుడు జన్మించెను. ఆయన కుమారుడు పృథువినయుడు సాంబ భట్టారకుడు. ఈయన కుమారుడు ధైర్యము నందు సూర్యుడు, సూనృత వదాన్యతాది గుణశోభితుడు, ఆసేతుహిమాచల ప్రశస్తిగలవాడు, హరిహరభక్తుడు అయిన పిణ్ణాయ భట్టారకుడు. ఈయన నిజ పరాక్రమ పరితోషిత విమలాదిత్యేశ లబ్ధ నృప చిహ్నుడు. అనగా తన పరాక్రమముచే సంతోష పెట్టబడిన విమలాదిత్యునివలన పొంద

బడిన నృపవిద్యాములు కలవాడు. పురియు నితడు 'చాళుక్య వంశవర్ధన రక్షణహేతు ప్రభూత ధ్వజ దండుడు' అనగా చాళుక్య వంశము యొక్క వృద్ధికిని రక్షణమునకును హేతుభూతమైన గొప్ప ధ్వజదండము కలవాడు. అనగా గొప్ప పరాక్రమశాలి. ఈయనను రాజరాజనరేంద్రుని నిహాక చెందిన భీమరాదిత్యుని చారిత్రకులు గుర్తింప లేదు. ఈ శబ్దము 'భీమ రాదిత్యేక' అనియో 'భీమరాడితిక' అనియో నిర్ణయింప రాకున్నది. ఏమి కాట్టు అయినచో అతడెవ్వరో కాదు. శక్తివర్మ మహారాజు తండ్రియైన దానార్ణవుడే కావచ్చును. దానార్ణవునకు భీమరాజు అను నామధేయమును కలదు. (చూడు. Eastern Chalukyas పుట 308) పిణ్ణయ భట్టారకుడు దానార్ణవనృపతి కాలముననే ప్రసిద్ధికి వచ్చియుండును. ఏలికకు జటాచోడ భీమునితో జరిగిన అంతిమ యుద్ధమునందీప్రాపి శక్తివరాయణుడు తన ప్రభువుతో ఉండి. ఆ దారుణ సమయమునందు రాజకుమారులను, కుటుంబమును మిక్కిలి కష్టముతో తప్పించి చోళ దేశము చేర్చి యుండును. ఈ సాహాయ్యమే 'చాళుక్య వంశ వర్ధన రక్షణహేతు ప్రభూత ధ్వజదండః' అను స్తుతి వాక్యమునందు సూచిత మగుచున్నది. తరువాతి 27 సంవత్సరములును పిణ్ణయ భట్టారకు డెచ్చట గడపెనో తెలియదు. రాజకుమారుల ననుగమించి తమిళదేశమున ప్రవాసమే చేసెనో లేక స్వదేశమునకు వచ్చి అజ్ఞాతుడుగ ఉండిపోయెనో ఎరుగ రాదు. పెన్నేరు శాసన కాలమున కీయన కడు వృద్ధుడై యుండును శక్తివర్మ ఈయనకు పెన్నేరు గ్రామముతో కలిపి మరి మూడు గ్రామములను సమర్పించెను. అవి వేగులకుర్రు, పవలకుర్రు, అడ్డపల్లి, అనునవి. పిణ్ణయ భట్టారకుడు జైన బ్రాహ్మణుడుగా కన్పించును. ఈయన పరిబంధి (?) యందు మహోన్నతమైన పతాకమైన జిన గృహ నిర్మాణమునకు కారకు డయ్యెను. అట్లయ్యును ఈ భట్టారకుడు హరిహర భక్తుడని చెప్పుట విశేషము. ఈయన కీయబడిన గ్రామములు ఇప్పటి తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకాకు చెందినవిగా కన్పట్టును. దీనికి పూర్వపు పేరు గృధ్రవాటి సీమ. గుద్దవాడి సీమ అనుటయు కలదు. కోరుమిల్లి గ్రామము సరిహద్దులలో పేర్కొనబడి యున్నది.

శక్తివర్మ బాల్యమునందు పరాక్రమించిన ద్రమిళాహవము యెచ్చట జరిగి యుండును? ఇది పొత్తపినాటిలోనే సాగియుండునని తోచుచున్నది. పొత్తపి నాటిని జయించుటయందు తనకు తోడ్పడిన ముదుగొండ చాళుక్యులను — మల్లియరాజు, గొండియ రాజు అను వారిని దానార్ణవుడు పొత్తపి నాటికి పాలకులుగా నియమించినట్లాతని కంది యం శాసనము మనకు చెప్పుచున్నది. పొత్తపి నాటిని జయించి దాని పరిపాలనా వ్యవస్థ చేయుచుండగా జటాచోడ భీముడు దానార్ణవునిపై పడియుండును. హఠాత్సంభవముగా జరిగిన ఈ దాడిని ఎదుర్కొనుటకు సంసిద్ధుడుగా లేక దానార్ణవనృపతి దుర్మరణము పాలయ్యెను. ద్రమిళాహవము పొత్తపినాటిలో జరిగియుండుటచేతనే శక్తి వర్మాదులు సమీపమందున్న కాంచీపురమండలమునకు క్షేమముగా చేరియుందురు. చోళికరణము తమిళ చోళులతో అయిన రణము కాదనుటకు ఇదియును ఒక తార్కాణము. వారు తమిళచోళులతో పోరాడియున్నచో తిరిగి ప్రాణరక్షణమునకై తమిళదేశమున కేగి యుండరు. దానార్ణవుని మరణానంతరము శక్తివర్మాదులు కొంతకాలము తమ తండ్రివంక బంధువులైయున్న కళింగనృపతుల కడ ఉండి యుందురని కొందరూహించిరి. కామార్ణవుడు వినయాదిత్యుడు ఎరికి బంధువులైనను వారు సంగ్రామక్షేత్రమైన పొత్తపినాటికి సుదూరమం దుండిరి. చోడ భీముడు వెంటనే వేంగి నాక్రమించి యుండును. శత్రు హస్తగతమైన వేంగినాటి మీదుగా దానార్ణవుని కుటుంబము దూరమందున్న కళింగ దేశమునకు ప్రయాణించుట సంభావ్యము కాదు. అటి ప్రమాదావస్థయందు సన్నిహిత మిత్రదేశమున శ్రయము కోరుట యే స్వాభావికము. తమిళచోళులు తూర్పు చాళుక్యరాజకుటుంబమునకు ప్రతికూలురు కారు. వారికిని వీరికిని ఇంతకుముందే కొంత యను బంధ మేర్పడి యున్నది. చాళుక్య రెండవ భీమరాజు తన కుమార్తె కుందవదేవిని చోళచక్రవర్తి మొదటి పరాంతకుని కుమారుడగు అరింజయ వర్మకు ఇచ్చినట్లు తెలియుచున్నది. ఈమె దానార్ణవుని సోదరి కావచ్చును. తద్రూపముగా తమిళ చోళులకును దానార్ణవ కుటుంబమునకును సన్నిహితత్వ మేర్పడియే ఉన్నది.

శక్తివర్మ మున్నగు వారి ప్రవాస జీవితమును కొంత యూహింప వలసి యున్నది. దీనికి కంఠోక్తియైన ఆధారములు లేవనుట వాస్తవము. శక్తివర్మ శాసనములందలి కొన్ని సూచనలు ఆధారము చేసుకొని చెప్పదగి యున్నది. శక్తివర్మకు చాళుక్య నారాయణుడను బిరుదు కలదు. నారాయణుడు అనగా శ్రీకృష్ణుని బాల్య చరిత్రను మనసు నందుంచుకొని ఈతని శాసన కవులు కొన్ని చమత్కారములు చేసినట్లు తోచును. శ్రీకృష్ణుడు కంసుని ప్రమాదము నెదుర్కొనెను. చాళుక్య నారాయణుడు రావణ ప్రతినిధి యని ప్రసిద్ధి చెందిన జటాచోడ భీముని వైరమునకు గురి యయ్యెను. శ్రీకృష్ణుని బాల్యము గోకులమున ప్రవాసములో గడిచెను. చాళుక్య నారాయణుని బాల్యమును ప్రవాసమందే గడచెను. శ్రీకృష్ణుని వెదకి చంపించుటకై కంసరాజు ఎంతయో ప్రయత్నించెను. జటాచోడ భీముడు కూడ దానార్ణవుని కుమారులను అన్వేషించి మట్టుపెట్టుటకు యత్నించినట్లే తోచును. శక్తివర్మ ఆంధ్ర సాహిత్య పరిషత్తు శాసనములోని ఒక శ్లోక మిట్లున్నది.

> బాల్యేకీర్ణ రణాభి చారి కరణో యేన ప్రణోద్భాసినా
> యేనాత్యుద్ధత బద్యమాధిప మహారాజా దయాన్విదూతాః
> యస్తీక్ష్ణాను రసా పరిక్షత చరాన్ హత్వారిపు ప్రేషితాన్
> లోకే దర్శయ దాత్మసార మనవాః శ్రీ శక్తి వర్మాధిపః.

శ్లోకము ఉత్తరార్ధము పరిశీలింప దగినది.

శ్రీకృష్ణుడు రిపుప్రేషితులైన చరులను (చారులను) వక్షస్థలముచే పరిక్షించి చంపెను. పూతన చన్నుబాలు త్రావి యామెను సంహరించెను. చాళుక్యనారాయణుడైన శక్తివర్మ రిపుప్రేషితులైన చారులను వక్షస్థలమున మోది సంహరించి ఆత్మసారమును లోకమునకు ప్రదర్శించెను అను నిగూఢార్థము ద్యోతకమగు చున్నది. వ్యంగ్యమైన ఈ సూచనలమబట్టి చోడభీముడు శక్తివర్మాదులను తన త్రోవనుండి తొలగించుకొనుటకై పలుపోకలు పోయి ఉండును. ద్రమిళాహవము నుండి గాయపడి తప్పించుకొన్న శక్తి వర్మయు, దానార్ణవ కుటుంబమును మొదట కాంచీపురమున విడిసి యుందురు. చారులనుపంపి వారి ఆచూకీలు తీయుటకు జటా భీముడు ప్రయత్నించి యుండును.

కంసుడు శ్రీకృష్ణుని మీద పెక్కురు రాక్షసులను ప్రయోగించెను. అట్లు శక్తివర్మ మీద ప్రయోగింపబడిన వేగులవారిలో ఏకవీరు డను వాడొకడు కావచ్చును.

"ప్రేషితం చోడభీమేన యస్సృష్ట్రీ కృతసాహసం
పంచత్వ మనయత్తీక్ష్ణ మేకవీరం స్వబాహునా."
పఘబజ్జు శాసనము.

తన గూఢచారుల యత్నములు విఫలము కాగా జటా చోడ భీముడు కాంచీపురము మీద స్వయముగా సేనలతో దాడి చేసెను. ఇది క్రీ. శ. 982 ప్రాంతమున జరిగియుండునని మేము సూచించి యుంటిమి. కాంచీపురమును జయించుటయు అక్కడ శరణార్థులుగా ఉన్న చాళుక్య వంశపు వారసులను నిర్మూలించుటయు చోడుని ఈ దండయాత్రకు కారణములై యుండును. ఈ రెండవ లక్ష్యము భీమచోడునకు సాధింప బడలేదు. ఇక్కడ తిరిగి మనము శ్రీకృష్ణుని చిన్ననాటి చరిత్రమును స్మరింప వలెను. ఆతడు కంసుని సంహరించినను ఆపదల నుండి విడుదల కాలేదు. జరాసంధుడు మధురా నగరముపై పెక్కుసారులు దండయాత్రలుచేసి యాదవులను పీడించు చుండెను. మధురకు దూరముగా ఉండవలెనను నీతి ననుసరించి పరాక్రమశాలులయ్యును రామకృష్ణులు తమ నివాసమును ద్వారకకు మార్చుకొనిరి. చాళుక్యనారాయణుడు ఈ సమయముననే యవలంబించినట్లు తోచును. కాంచీపురము జటాచోడ భీమునకు సన్నిహిత ప్రాంతమగుటచే ఆత్మ క్షేమమునుకోరి చాళుక్య రాజకుటుంబము దానికి దూరముగా నుండ గోరెను. చివరకు వారు తంజావూరు సమీపమున నున్న తిరువైయారు గ్రామమున స్థిర నివాస మేర్పరచు కొన్నట్లు తోచును. రాజరాజచోళుని 22 రాజ్య సంవత్సరమున, అనగా క్రీ. శ. 1007 సంవత్సరమున సలుక్కి వీమయన్ రాణియగు వీమయన్‌వంబవై అనునామె తిరువైయారు గ్రామము నందలి శివాలయమున కొక దానము చేసినట్లు నమోదు చేయ బడినది. సలుక్కి అనగా చాళుక్య అనుట స్పష్టముగనే ఉన్నది. వంబవై అనునామె వీమయన్ భార్య. వీమయన్ భీమరాజా నామాంతరము గల దానార్ణవుడని డాక్టరు వెంకట రమణయ్యగారు వూహించినారు. శక్తివర్మ విమలాదిత్యుల తల్లి ఆర్యా మహాదేవి యని చదివి యున్నాము. తిరువైయారు లేఖనము నందలి వంబవై ఈమెయో, భిన్న వ్యక్తియో తెలియదు. ఏమైనను చాళుక్య రాజకుటుంబ స్త్రీలు కొందరు క్రీ. శ. 1007 నాటికి కూడ తమిళదేశము నందు స్థిర నివాసము చేయుట గమనింప దగినది. ఈ కాలమునకు శక్తి వర్మ తమిళదేశములో లేడు. ఆతడు జటాచోడభీముని రణాంగణమున సంహరించి వేంగి సింహాసనాధిష్ఠితుడై యున్నాడు. ఆతని వంశ స్త్రీలు— వృద్ధురాండ్రు కావచ్చును. తమిళదేశములోనే ఉండిపోవ గోరుట తమిళులు ఆంధ్ర రాజ కుటుంబమునకు ఇచ్చిన హార్దికమైన యాతిథ్య గౌరవమునకు మంచి తార్కాణము.

సంప్రాప్త యౌవనుడైనప్పటి నుండియు శక్తివర్మ తన పైతృక రాజ్యమును సంపాదించుకొనుటకు కుతూహలము కలవాడై యుండును. కాని యాతడెట్టి ప్రయత్నములు చేసెనో తెలిసికొనుట కాధారము లేదు. తండ్రివంక బంధువులైన కళింగాధిపులు కామార్ణవ వినయాదిత్యులు చాళుక్య రాజవంశీయులను పునః ప్రతిష్ఠితుల చేయుటకును రాజ్య విస్తరణ కాంక్షగల జటా చోడభీముని తమపై రాకుండ నివారించుటకును వానితో క్రీ. శ. 970—80 నడుమ తీవ్రముగ పోరాడిరి. ఈ కాలమున శక్తివర్మ మున్నగువారు కళింగమున నుండిరని కొందరు చారిత్రకులు భావించిరి. కళింగాధిపుల ప్రయత్నములు సమ్మగున సిదపనే వారు చోళదేశమునకు తరలిరని ఏరి మతము. చోళ దేశము నందు హార్దికమైన ఆతిథ్యము లభించినను చోళ భూపతులు తూర్పుచాళుక్య రాజకుమారులను వారి రాజ్యమునందు ప్రతిష్ఠించుటకై తోడ్పడుటకు వెంటనే సంసిద్ధులుగ లేరు. వారి సమస్యలు వారి కుండెను. క్రీ. శ. 973 సంవత్సర ప్రాంతమున చాళుక్యులు రాష్ట్రకూటుల సామ్రాజ్యము నంత మొందించి తాము నూతన సామ్రాజ్యమును స్థాపించిరి. ఆ హవమల్ల రెండవ తైలపదేవుడు గొప్ప పరాక్రమశాలి రాజ్య విస్తరణ కాంక్ష కలవాడు. ఇప్పుడు వేంగీశ్వరుడైన చోడ భీముడు స్వయముగ రణదుర్దముడు. ఆతడు పశ్చిమ చాళుక్యులతో చేయి కలిపి వర్తించు చుండెను. అరివీర భయంకరుడైన వానితో శక్తివర్మ పక్షమున యుద్ధమునకు దిగుటకు మధురాంతక ఉత్తమ చోళునకు శక్తి చాలకుండెను. భీమచోడుని కాంచీపుర ప్రాంతము నుండి వెడల నడచుటయే ఆతడు చేయగల్గినది. ఆతని తరువాత వచ్చిన రాజరాజచోడుడు మహావీరుడే అయ్యును రాజ్యమునకు వచ్చిన పెక్కు సంవత్సరములు చోళ సామ్రాజ్యమును గట్టి చేసుకొనుట యందు నిమగ్నుడై యుండ శక్తివర్మ కార్యమును చేపట్ట కుండెను. ఇమ్మడి తైలపదేవుడు మరణించి ఆతని సహాయము జటా చోడభీమునకు అందని యంతవరకు రాజరాజ చోళుడు కాలయాపన చేసినట్లు తోచును. తైలపుడు క్రీ. శ. 997 ప్రాంతమున మరణించెను. సత్యాశ్రయుడు కల్యాణి చాళుక్య చక్రవర్తి అయ్యెను. ఇతడు తండ్రి యంత యోధ కాడందురు. ఆతడు రాజ్యము నందు కుదురుకొనుటకు పూర్వమే రాజరాజచోళుడు తన కార్యమును శక్తివర్మ కార్యమును సాధించుటకు సంకల్పించి ద్విముఖమైన వ్యూహమును సంతరించెను. తన కుమారుడు రాజేంద్ర చోళుడు పశ్చిమ చాళుక్యుల మీద పడి రట్టపాడిని విధ్వంసము చేయుటకును మరియొక ప్రబల సైన్యముతో శక్తివర్మ జటాచోడ భీమునిపై విజృంభించుటకును పథకము వైచెను. ఇంతకు ముందు కూడ ఇట్టి ప్రయత్నమునే రాజరాజచోళు డొక పర్యాయము చేసినట్లు కాన్పించును. ఇమ్మడి తైలపుడు రాజ్యము చేయుచున్న కాలముననే అనగా క్రీ. శ. 992 ప్రాంతమున చోళులు కన్నడ సామ్రాజ్యముపై దండయాత్ర చేసిరి. కాని రొద్దం యుద్ధమునందు పరాజితుడై రాజరాజచోళుడు తన సంహరించు కొనవలసిన వాడాయెను. ఇదే కాలమున కావచ్చును ఆతడు స్వ నామము ధరించిన రాజరాజ అను సేనాపతి వెంట కొంత సైన్యమిచ్చి శక్తివర్మను జటాచోడ భీమునిపై పంపెను. చోడ భీముడీ సైన్యము నోడించి దండనాయక రాజరాజును ఉగ్ర రణమున వధించెను. దీనికి ప్రతిక్రియగనో లేక వేరుగనో చోడభీముడు కూడ ఒక దండయాత్రను చోళదేశముపై పంపెను. దీనికి నాయకులు బద్యముడు మహారాజు అనువారు. శక్తివర్మ నాయకత్వమున వెళ్ళిన ఒక వాహిని వారిని ఓడించి పారద్రోలెను. "యేనా త్యుద్ధత బద్యమాధిప మహారాజా దయో విద్రుతాః" అని శక్తివర్మ శాసన మీ దండయాత్రను సూచించు చున్నది. ఇట్లు శక్తివర్మ చోడ భీముల నడుమ యాతా యాత యుద్ధములు కొన్ని

సాగిన మొదటి అరితిమ సంగ్రామము క్రీ. శ. 998—999 లో ఆరంభించెను.

ఈ కడపటి యుద్ధమునందు శక్తివర్మ వెంట వెళ్ళిన సైన్యమునకు విక్రమ చోళ బిరుదాంచితుడగు అరియం రాజరాజం అను చోళ మాండలికుడు సేనాపతిగ నుండెను. ఈ యుద్ధక్రమము విషయమై కొంత యభిప్రాయభేదము కలదు. అట్లు భయంకర గతితో వచ్చుచున్న శక్తివర్మ సైన్యమును కోహటించియో లేక తన చముపుల కూర్చుకొనుటకో జటాచోడ భీముడు కళింగమునకు పోయెననియు, శక్తివర్మ వేంగిలో క్రీ. శ. 999 లో పట్టాభిషిక్తుడయ్యెననియు, చోళ సైన్యములు మరలిపోయెననియు, శక్తివర్మ దౌర్బల్యమును గమనించి చోడభీముడు కళింగమునుండి వెలువడి వచ్చి వేంగిపైబడి శక్తివర్మను తరిమివైచెననియు, అదే ధాటిలో అతడు కాంచీపురమునకు నరకునుపోయి ఆ నగరమున విజయస్తంభము ప్రతిష్ఠించెననియు కొందరు భావించిరి. ఈ వాదమును మేమిదివరలో విమర్శించి యున్నాము. జటాచోడ భీముని కాంచీ విజయ యాత్ర రాజరాజచోళుడు రాజ్యమునకు రాకముందె జరిగియుండునని మేము సూచించితిమి. శక్తి వర్మాదులు పటు వేగముతో జటాచోడభీమునిపై గవిసిరి. అతడు రావణ జరాసంధులవలె అచంచలమైన ఆత్మవిశ్వాసము కలవాడు. ఇప్పుడు వృద్ధుడును అయినాడు. రెండవ అమ్మరాజ విజయాదిత్యు డితని బావమరిది యనియు, రాష్ట్రకూట మూడవ కృష్ణరాజుతో తన బాల్యమునందే ఈతడు పోరాడెననియు చెప్పబడుచున్నది. పశ్చిమ చాళుక్యుడు సత్యాశ్రయు డితనికి మిత్రుడైనను జటాచోడభీమునకు బాసటయై వచ్చినట్లు కన్పించదు. చోళులు కర్ణాటక రాజ్యముపై దాడి చేయుచుండిరి. చోడభీము డేకాకియయ్యు దారుణముగా పోరి రణాంగణమున నిహతుడయ్యెను. ఈ యంశమును తిరువాలంగాడు శాసన మిట్లు వర్ణించుచున్నది.

దండేన భీమేన యుధి ప్రవీణో
యద్రాజ రాజో నిహతో మదాఢ్యః
తద్భీమ నామాన మరంధ్ర మంధ్రం
హన్మీతి దండేన జఘానతమ్

శ్లో॥ "పేరింటివాడును యుద్ధమునందు ప్రవీణుడును అగు రాజరాజ (దండ నాయకుడు) భీమునిచేత దండముచే సంహరింపబడినాడ కనుక రంధ్ర రహితుడైన ఆ యంధ్రుని, భీమనామునిని, దండముతోనే ఆతడు సంహరించెను."

చోడభీముని రంధ్ర రహితుడని వర్ణించుట మిక్కిలి యొప్పియున్నది. ఆతడు అరంధ్ర పరాక్రముడని శత్రువులు కూడ మన్నించుట గమనింపదగినది.

శక్తివర్మ పభుబ్రోలు శాసనమునందు జటాచోడ భీముని విజయ మిట్లు చెప్పనైనది.

ఉచ్చైర్భూల స్కంధ మతి ప్రరూఢం
భూభృచ్ఛిరః కోటి విసారితాంఘ్రిం

మా మహీశ ముకర్యోత్సాహ పిస్తృతాంఘి
శ్లిష్టాపం విశాలం జటాచోడ వృక్షమ్.

ఐశిష్యమైన స్కంధమును గలదియు, పరశా ప్రరోహమైనదియు, ఉద్వృపాలురను పర్వత శిరస్సులమీద వ్యాపించిన పాదములు గలదియు, ఉంటస్ఫారము కలదియు, విశాలమైనదియు నగు జటాచోడ వృక్షము సేవదు కాకటి ప్రేళ్ళతో పెలగించి వైచెనో

ఇరువదియేడు సంవత్సరములు ప్రవాసము చేసిచేసి నిరుత్సాహము పొందక శక్తివర్మ దుర్దాంతుడైన శత్రువును సంహరింపగల్గుట అతనికి అత్యంతోత్సాహము కలిగించి యుండును. రాత్రింబవళ్లు కలలోనికి వచ్చు కర్ణుని చావు చూచిన యుధిష్ఠిరునివలె అతడు సంతప్తితో విశ్వసించి యుండును. శత్రు శేషమును మిగుల్చ కూడదను రాజనీతి ప్రకారము శక్తివర్మ కళింగముమీద నడచి అక్కడ జటాచోడుడు ప్రతిష్ఠించిన ఉత్కలి ప్రతినిధులను కూడ రూపుమాపెను. ఈ యంశము శక్తివర్మ ఆంధ్ర సాహిత్య పరిషత్తు శాసనములో సూచితమైనది.

"నిర్మథ్య త్కలికాధి నాధ రధినీ వార్ధిం స్వబాహా బలాత్తత్ర త్యాంశ్రియ మా దధాతి యుధియ శ్చాలుక్య నారాయణః"

ఉత్కలికాధి నాధుడు అనగా కళింగాధిపతి యనియె చెప్పవలెను. జటాచోడ భీముని వేంగి సింహాసన దురాక్రమణ కాలమున కళింగ నృపతులు మొదటి కామార్ణవుడు (క్రీ. శ. 943—78 విజయాదిత్యుడు (క్రీ. శ. 978—81) శక్తివర్మ పక్షము వహించి చోడ భీమునితో పోరాడి విఫలులైరని చారిత్రకులు తలచుచున్నారు. విజయాదిత్యుని తరువాత కళింగాధిపతియైనవాడు కామార్ణవుని కొడుకు రెండవ వజ్రహస్తుడు (క్రీ. శ. 981—1016) శక్తివర్మ ఈతనితో యుద్ధ మొనరింపవలసిన ఆవశ్యకత ఏల యేర్పడెనో తెలియదు. ఈ రెండవ వజ్రహస్తుడు పూర్వ బాంధవ్యమును పరిత్యజించి జటాచోడ భీమునితో సఖ్యత పాటించి తూర్పు చాళుక్యవంశము పునః ప్రతిష్ఠితమైన తరువాత కూడ వారిపై వైర చర్యలను సాగించి యుండెను. లేదా జటాచోడభీముడు తొలి సంఘర్షణము నందే సంహరింపబడక, పర్వతారణ్యమయమైన కళింగ ప్రాంతమునకు తరలిపోయి మరికొంతకాలము చోళులను, శక్తివర్మ మసిలుగుల పెట్టియుండును. చోడభీముని బలమును నిర్మూలము చేయుటకై శక్తివర్మ చోళ సైన్య సహాయముతో కళింగముపై నడచి చోడభీమునిని, వాని మిత్రవర్గము వారిని నిశ్శేషముగా రూపుమాపెనని యూహింపవలెను.

పట్టాభిషేకానంతరము శక్తివర్మ మహారాజా వేంగిదేశమును సుభిక్షము చేయుటకు పూనుకొనెను. మిత్రులను బహూకరించెను. శత్రువులను తన కపాయము చేయగల స్థానములనుండి తొలగించి విశ్వాసపాత్రులను నియమించెను. శక్తివర్మ తన వంశమునకు గొప్ప అండగా నుండిన పిన్నోయ భట్టారకుని సంభావించుట చెప్పనైనది. చాళుక్య వంశ పునః ప్రతిష్ఠకు కొందరు స్థానికులు అడ్డు తగిలినట్లు

తోచును. శక్తివర్మ వారిని తొలగించి తన సమస్త వారిని యుద్ధము చేసి తనకు తోడ్పడిన వారిని ఆస్థానమునందు నియోగించుటకు ఇట్టి సభ ఇచ్చిన శాసనము ఉదాహరణము కాగలదు. ఈ శాసనము చూడ సంస్కృతమునందే యున్నది. దాని వివరములన్ని దీని సారాంశ మిట్లున్నది. అత్తిలి నాంటి విషయములోని బ్రాహ్మణులకు గ్రామములను తాపించి విష్ణువర్ధన మహారాజు (శక్తివర్మ బిరుదనామము) ఇట్లు నటించెను. "పూర్వము చలిచెన్నెల నాటి మహేశ్వరాలయము ఉండెను దాని బలి నివేదనలకొరకును. ఎంద స్ఫుటిత కర్మలకును. సాలినా ముద మృత్తులు) చమ్మరాజ సభ బ్రహ్మ గ్రామము నిచ్చెను. దాని పగి హద్దులు పూర్వపు ముత్తి ఏటి (ఇప్పటి ఇత్తి గోపాటి గావచ్చును). పశ్చిమమున ఉప్పకొండ మండ్రు సీమ. ఉత్తరమున ప్రాలిపం ఊరి స్థానాధిపతి గర్వాస్పదుడైన బాలపోవ ఎండిలుము. ఆయన సమ్యా క్రమముగా ఇచ్చినవాడు. చింతల గ్రామణిగా ప్రతిష్ఠితుడైన అధివార స్వామి ద్రోహిగా పరిణమించుటచే స్థానాధిపతులు యనుమతితో గ్రామణి పదవి దాని పై నామునకు మాచే ప్రసాదింపబడినది. దాని భీమునకు స్వామి భక్తుడు. మహా యుద్ధమునందు కృతకృత్యుడు. ఈతని తండ్రి పొంగు అనునాతడు. తల్లి దొరకాంబ." చింతన గ్రామణిత్వముతోపాటు మహారా జీతనికి కొంత ఆవ క్షేత్రమును (నీరు, నేల లేక మాగాణిభూమి) ఇరువది పుట్ల తోవిండి క్షేత్రమును ఇచ్చెను. తోవిండి క్షేత్రమనగా నేమో విశదము కాలేదు. మెట్టభూమి కావచ్చు నేమో. ఈ శాసనమునందే అలంప క్షేత్రమను మరియొక రకము భూమి చెప్పనైనది. ఈ దానము "పెద్దాయమూర్తను, గాక్కెలు ఇచ్చి పుట్టి బడ్డది" దీనిమీద రాజునకు చెల్లు పన్ను విడువ బడ్డది. కాక్కెలు అననేమో విశదము కాలేదు. కాడు+ఏలు అనగా అడవి మున్నగు వాటిమీద చెల్లింపబడు పన్ను కావచ్చును. శక్తివర్మ కాలము నందు స్థానిక స్వపరిపాలన వంటిది అమలులోకి వచ్చుట కాన్పించుచున్నది. చింతన గ్రామణిత్వమును సమర్పించినపుడు బాల పోవ పండితుని అను మతిని పొందినట్లు చెప్పుట దీనికి తార్కాణము. "అస్యాను మతే జాత స్థానాధిపతి ప్రతిష్ఠితమ్" ఇత్యాది వాక్యము గమనింప తగినది.

శక్తివర్మ ప్రజా రంజకుడైన పరిపాలకుడుగా ఉండెను. ఇంతకు ముందు పరిపాలించిన జటా చోడభీముడు యుద్ధంలవలన దోపుటచే ప్రజలపై భారము కలిగించు పన్నులు విధించియుండెను. శక్తివర్మ వీటి నన్నిటిని తొలగించెను. పెనిశేరు శాసనమునందిట్లు చెప్పబడినది

"శశాంక ఇవ మృదుకర పరితోషిత సకలలోకః" అని ఈయన వర్ణింపబడి యున్నాడు. అనగా చంద్రునివలె చల్లనైన కిరణములచే సంతోష పెట్టబడిన సమస్త లోకము గల వాడనియు, తేలికైన పన్నులచే సంతోష పెట్టబడిన ప్రజలు గలవాడనియు రెండర్థములు స్ఫురించు చున్నవి. విష్ణువర్ధన మహారాజు అన్నది ఇతని అభిషిక్త నామము. పరమ బ్రహ్మణ్య, పరమ భట్టారక, పరమ మాహేశ్వర, మాతా పితృ పాదానుధ్యాత, అనునవి ఈయనకు విశేషణములు. చాళుక్య వంశీయులందరకును ఈ విశేషణములు కలవియే, పరమ మాహేశ్వర విశేషణమునకు వీరు కేవల శైవులనుటకు వీలు లేదు. ఈతడు చాళుక్య నారాయణ బిరుదమును కూడ ధరించిన వాడు. తన పూర్వ జీవితమంతయు ప్రవాస కష్టములందును, సంగ్రామములందును గడిపి యుండుటచే ఈ మహారాజు కాలం పరిపాలనమును సాధించి యుండుట చోళుల రాజ్యాంగ పద్ధతులను నమోదించుటకొరకే అట్టి యుభివృద్ధి కలదన్న పద్ధతులను తన రాజ్యమునందు ప్రవేశ పెట్టుట జరిగి ఉండవచ్చును. ముఖ్యముగా నితడు సముద్ర వ్యాపారమును ప్రోత్సహించి నట్లు సూచనలు కలవు. శక్తివర్మకు చాళుక్య చంద్రుడు అను బిరుదము కూడ కలదు. ఈ బిరుదుగల సువర్ణ గద్యాణములు, వరాహ లాంఛనము కలవి అరికాన్, మలయా దేశములందు లభించుటచే ఆ దేశములలో వేంగి రాజ్యమునకు సముద్ర వ్యాపారము సాగుచుండెనని చెప్పుటకు తార్కాణము. ఇది శక్తివర్మ కాలమున జరిగెను.

శక్తివర్మకు రాజ్య ప్రాప్తి యందు తంజావూరు చోళుల తోడ్పాటు లభించుట వాస్తవము. కాని ఈతని శాసనము లందు అట్టి ప్రసక్తి ఏదియు కాన్పించదు. కృతజ్ఞతా సూచకముగా చోళ సేనానులకు ఎట్టి అగ్రహారమును ఈయన ఇచ్చినట్లు కాన్పించదు. ఇతని శాసనము లందు చోళ చక్రవర్తి రాజ్య సంవత్సరములను పేర్కొనుటయును లేదు. చోళులు తాము చేసిన గొప్ప సహాయమునకు తూర్పు చాళుక్య రాజ్య కుటుంబము నుండి ఎట్టి ప్రత్యేకాధికారములను కోరియుండక పోవచ్చును. రాజకీయముగా వారి మైత్రిని మాత్రమే కాంక్షించిరి. ప్రవాసములోనున్న వాడైనను వారివి చిన్న చూపు చూడక శక్తివర్మ తమ్ముడు విమలాదిత్యునకు చోళ చక్రవర్తి తన కుమార్తె కుందవాంబ నిచ్చి వివాహము చేయుట ప్రశంసనీయమైన పారమైత్రీ సంబంధమును సూచించును. దీనికి భిన్నముగా పశ్చిమ చాళుక్యులు వేంగిప్రభుత్వముపై కక్ష వహించి యుండిరి. వారి దాయాదులకు తిరుగుబాటు చేయుటయందు సహాయము చేయుచుండిరి. రాష్ట్రకూటుల యొక్కయు, పశ్చిమ చాళుక్యుల యొక్కయు సహాయమును పొందిన తూర్పు చాళుక్య వంశీయులు బాదపుడు, విజయాదిత్యుడు వంటివారు తమ శాసనములలో కన్నడ భూపతులను పేర్కొను సంప్రదాయము కాన్పించును.

చాళుక్య చోళ సంబంధమును గూర్చి ఆచార్య నీలకంఠ శాస్త్రి గారు చోళులు అను తమ గ్రంథమునందు వ్రాసినది సమంజసము గనే ఉన్నది.

"This is not to say that Vengi became atonce an integral part of the chola empire like the other areas where, as in the Ganga or even the Pandya country, the seperate existence of the conquered country was deliberately put an end to, and the administrative system of the cholas was imposed. If the anology suggested by the term is not pressed too far, the political relation in which Vengi stood to the chola empire under Rajaraja is best described as that of a protectorate."

(The Cholas—Page 182)

శక్తివర్మ రాజ్య వ్యవస్థను చక్కబరచుకొనుటలో నిమగ్నుడై యుండెను. అయిన శక్తి విస్తారముగా పెంపొందించుకొనుటకు అతనికి సమయమిచ్చు లేకుండెను. తూర్పు చాళుక్య వంశమునకు చోళులతో కలిగిన సన్నిహిత సంబంధము కల్యాణి చాళుక్యులకు అసమ్మతిని కలుగజేసెను. చోళులనుండి వారిని వేరు చేయుటకును, శక్తివర్మను శిక్షించుటకును సత్యాశ్రయుడు క్రీ. శ. 1006 ప్రాంతమున బయ్యల నంబి అను నంగనాథుని ఆధిపత్యమున పశ్చిమ చాళుక్య సైన్య మొకదానిని శక్తివర్మపై పంపెను. అది వేగి దేశముపై బడి విధ్వంసము కావించ దొడగెను. బయ్యల నంబి కృష్ణా దక్షిణము నుండి వచ్చి ధరణికోట, ఏనమదల పురములను దహించి చేబ్రోలునందు స్కంధావారము ఏర్పరచుకొనెను. చేబ్రోలు గుంటూరు మండలమునందున్నది. శక్తివర్మ ఈ దాడి నెదుర్కొనుటకై చోళుల సహాయమును అభ్యర్థించి యుండును. వేగి ప్రాంతమునుండి సత్యాశ్రయుని ఉపసంహరింప జేయుటకై చోళుల ఒక పెద్ద సేనా వాహినిని రాజరాజ కుమారుడు రాజేంద్రచోడుని నాయకత్వమున రట్టపాడిపై విరుచుకొని పడునట్లు పంపిరి. ఈ ప్రమాదమునుండి సామ్రాజ్యమును రక్షించుకొనుటకై సత్యాశ్రయుడు బయ్యలనంబి సైన్యమును వేగి దేశము నుండి ఉపసంహరించుకొనెను. వేగి దేశమునకు శత్రుబాధ నుండి విముక్తి లభించెను. శక్తివర్మయొక్క శేషించిన రాజ్యకాలము శాంతముగనే గడచినట్లు కనిపించును. ఈ మహారాజు క్రీ. శ. 1011 లో దివంగతు డయ్యెను. అతని తరువాత అతని తమ్ముడగు విమలాదిత్యుడు సింహాసనస్థు డయ్యెను. చాళుక్యవంశీయులలో మొదటి శక్తివర్మ కుమారాంకుడు శక్తిశాలి అనుట అతిశయోక్తి కాజాలదు. ఇతడు బాల్యమునుండియును ఎన్నో సంగ్రామములందు పాల్గొని తన ప్రతాపమును, తేజమును స్థాపించుకొనెను. శాసన కవులు ఈతని పరాక్రమమును విస్తారముగా ప్రశంసించిరి. అందు కొంత అతిశయోక్తి అనుకొన్నను వాస్తవ విషయములు కూడ స్వల్పములు కాదు. ఈతనికి గజ యుద్ధము లందు విశేష నేర్పరితనము ఉండినట్లు ఆ వర్ణనల వల్ల తోచును.

"నిశిత కరవాల ప్రహార దళిత రిపు రాజ గజ కుంభస్థల స్థూల ముక్తా ఫల జాల దంతురిత భుజ దండః" అని ఈయన స్తుతింపబడెను. రెండవ అమ్మరాజు విష్ణువర్ధనుడు కూడ గజ సంగ్రామము లందు ప్రీతి గలవాడుగా చెప్పబడి యున్నాడు. ఇరువది యేడు సంవత్సరములు ప్రవాసము నందు గడిపినను ఈతని శక్తి సామర్థ్యములు పొనుగు పడకుండుట ప్రశంసార్హము. ఈతడు స్వల్ప ప్రభావము కలవాడైనను అంతస్సారము కలవాడనుట తథ్యము.



రక్తం సూర్యుడు!

శ్రీ కె. శివారెడ్డి

రక్తం
చుక్క
విరిగి పోయి
చెమటై
చుక్కగా రూపొందిందో
చెమట చుక్క తలెత్తదు

ప్రశ్నించదు.
నమ్మకంగా పన్జేస్తుంది.
నడుము విరిగినా మోడెస్టీ
కింద చెరచ బడ్డ చుక్క
ప్రొటెస్ట్ కని నమ్మిన బంటు.

చెమట చుక్క
పాడి ఆవు— పొదుగు కోసినా
పాలిస్తుందని—దాని అస్తికల్నుండి కూడా
సిరులు పండించుకో వచ్చని
దోపిడీకి బాగా తెల్సు.
తన కాళ్ళ గగ్గరే కట్టేసుకుని
ఎంగిలి ముద్దొకట పారేసి
తోక ఊపటమే దాని విద్యుక్త ధర్మమని బోధ.

రక్తం అయితే
ప్రశ్నల సూర్యుళ్ళ వేస్తారు
రక్తం అయితే అగ్నిరాజు తుంది.
రక్తం హేతువు జన్మభూమి.

రక్తం చుక్క విరిగిపోయి
చెమట చుక్కగా మారిన గాడిద.

కాని
సిరా చుక్క ఉంది చూశావ్
విద్యు దాగారం
విప్లవా వాసం.

సిరా చుక్క స్పర్శ
చెమట చుక్కని రక్తం చేస్తుంది.
కత్తి లేని కణ కణ లాడే
నిప్పులాంటి రక్తాన్ని చేస్తుంది.

రక్తం మండుతుంది
సింహాల్ని సృష్టిస్తుంది
స్వేచ్ఛా రక్తం పంజా విప్పితే
గహ్వరాలకి, గిరులకి కళ్ళొచ్చాయి.

కళ్ళల్లో కోటాను కోట్ల
సూర్యుళ్ళు నిద్ర లేచారు
రక్తం సూర్యుడు
రక్తం ప్రతిసూర్యం

సాహిత్యము - విమర్శ

శ్రీ చిలుకూరి రామబ్రహ్మం   శ్రీ సూరపరాజు రాధాకృష్ణమూర్తి

సాహిత్యపు విలువలను నిరూపించగల విమర్శ ఈనాడు తెలుగులో కనిపించడం లేదు. ఇతర భాషలలోని సాహిత్యాలతో పోల్చి చూచినపుడు తెలుగులో సాహిత్య విమర్శలేదేమో ననిపిస్తుంది. సాహిత్యం సాహసం కాకుండా చూడగలిగేది సద్విమర్శ. విమర్శ సాహిత్యానికి ఎప్పటికప్పుడు ఒక క్రొత్త త్రోవ చూపిస్తుంది. విమర్శకుడు కేవలం సమకాలీన సాహిత్యంతో తృప్తిపడడు. భాష పుట్టుక నుండి నేటివరకు వస్తున్న సాహిత్యాన్ని ఒక అవిచ్ఛిన్న సాహితీ వాహినిగా భావించి సార్వకాలికమైన సాహిత్యపు విలువలను నిరూపించి సమకాలీనుల అభిరుచులను సవరించి, సాహిత్యం ఏ త్రోవలో పోవలెను అన్నది నిర్దేశిస్తాడు. సమకాలీన సాహిత్యాన్ని ఒక ప్రత్యేకతగా కాక ఆ భాషలోని సాహిత్యంలో ఒక సహజమైన భాగంగా విమర్శకుడు చూస్తాడు. ఆనాడు సంస్కృత భాషలో ఆనందవర్ధనుడు, అభినవగుప్తుడు, ఈనాడు ఆంగ్లంలో ఎలియట్ ప్రభృతులు చేసిన సేవ ఇటువంటిదే

ఈ విధమైన విమర్శ తెలుగు సాహిత్యంలో ఈనాడు జరగటం లేదు. జరగవలసిన అవసరం ఉన్నదా అన్న ప్రశ్న కూడా వినిపించక పోదు. ఈ ప్రశ్నకు సమాధానమిచ్చేముందు విమర్శయొక్క తత్వాన్ని కొంత చర్చించవలసి ఉంటుంది. విమర్శ కవితా వ్యాపారంలో నిహితమైన ధర్మం. కవిలో అతి తీక్ష్ణమైన విమర్శన లేనిదే చదువ దగ్గ కవిత్వం రాదు. కవితలో ఈ విమర్శనా వ్యాపారం కొన్ని చోట్ల ప్రకటంగా, మరికొన్నిచోట్ల ఫలానుమేయంగా కనుపిస్తుంది. కాని కవి స్వయంగా స్రష్ట కావడంచేత సాధారణంగా నిష్పాక్షికమైన వస్తు దృష్టితో కవిత్వాన్ని విమర్శించ లేని స్థితిలో ఉంటాడు. ఇటువంటి స్థితిలో కవిత్వపు విలువలు సూచించి సక్రమమైన మార్గాన్ని నిర్దేశించ వలసిన బాధ్యత విమర్శకునిది. దీనివలన సృజనా వ్యాపారం కంటె విమర్శ తక్కువ రకం అనిగాని, విమర్శ శాసిస్తుంది గనుక అది సాహిత్యం కంటె గొప్పది అని గాని అనుకో నవసరం లేదు. విమర్శకుడు సాహిత్యంలోని వివిధ ప్రక్రియలను వివరించి, పోల్చి, ఆ ప్రక్రియలోని పరమార్థాన్ని చూపి, కవి తన ప్రయోజనానికి అనురూపంగా ఆ ప్రక్రియలలో నిహితమైన శక్తిని మలచి వాడుకునే అవకాశం కలిగిస్తాడు. అంత మాత్రం చేత విమర్శ సాహిత్యం కంటె గొప్పస్థానం ఆక్రమిస్తుందనుకో నవసరం లేదు. విమర్శ శాసించదు. దారి చూపిస్తుంది. ఉత్తమ సాహిత్యాన్ని గుర్తెరుగ గలిగిన వివేచనాదృక్పథం కలిగిస్తుంది. ఇటువంటి విమర్శ లేనపుడు, పాఠకులలో ఇటువంటి వివేచనా శక్తిని పెంపొందించ లేనపుడు ప్రతి ఆముదపు చెట్టు మహావృక్షంగా కనిపిస్తుంది. కపులు కరువై మహాకవులు తరుచు అవుతారు. కవితారంగంలోని ప్రతిక్రొత్త ప్రయోగము, అది సాధించిన ఫలితంతో ప్రమేయం లేకుండా ఒక మహాశిల్పంగా పొగడ బడడమో, ఒక పనికిరాని ప్రక్రియగా తెగడబడడమో జరుగుతుంది. ఇదే ప్రస్తుతం ఆంధ్ర సాహిత్య పరిస్థితి లేక దుస్థితి

తెలుగు సాహిత్యంలో ఈనాడు సంప్రదాయజ్ఞత లేదు. సంప్రదాయ దూరత్వం ఉన్నది. సంప్రదాయ విధ్వంసనమే స్వయంప్రతిభ అన్న భ్రమ ఉన్నది. సంప్రదాయ మనగానే మనకు బూజుపట్టిన పుస్తకాలే గుర్తొస్తాయి. ఆ పుస్తకాల కాలం తీరిపోయినట్లు, అవి మనకీనాడు ఏవిధంగాను ఉపకరించనట్లు, ఆ బూజును మనపై నుండి పూర్తిగా దులుపుకుంటేనే గాని మన స్వయంప్రతిభ ప్రకాశించనట్లు మనం భావిస్తాము. సంప్రదాయం అభ్యుదయానికి అడ్డు అని అనుకుంటాం. నిజానికి సాహిత్యాన్ని సజీవంగా ఉంచ గలిగేది సంప్రదాయమే. సంప్రదాయ సహాయం లేకుండా ఏ కవి అభ్యుదయం సాధించలేడు. తన కిష్టమైనా కష్టమైనా సంప్రదాయప్రభావం అతని కవితలో ఉండి తీరుతుంది. తన కావ్యాన్ని సంప్రదాయ దూరంగా, కేవల స్వయంప్రతిభా స్ఫోరకంగా చెయ్యాలని ఎవరైనా సంకల్పిస్తే విలువ గలిగిన సాహిత్యాన్ని, అతడు సృష్టించ లేడు.

తెలుగులో ఈనాడు నవకవులనబడేవారు మన భాషలోవచ్చిన భారతాదిగ్రంథాలను చదవడం వారి కవితా వ్యవసాయానికి ఆటంకమని, కాకున్నా అనవసరమని, అనుకుంటున్నారు. ఆ కావ్యాలచేత ప్రభావితం కావడం అంటే అంతకంటె అవమానకరమైన విషయం ఉండబోదని వారిమతం. నిజానికి సత్తా ఉన్న ఏ కవి ఇతరకవుల ప్రభావానికి సంకోచించడు. ఆ ప్రభావంవలన తన స్వయంప్రతిభ మరింత ప్రకాశిస్తుందని గ్రహిస్తాడు. ఇతరుల ప్రభావం వలన తన ప్రతిభ మరుగున పడుతుందని ఎవరైనా అనుకుంటే అటువంటి కవికి మరుగున పడడానికి పడక పోవడానికి ఏ ప్రతిభ లేదన్నమాటే. ఒక కవి తన ప్రాచీనుల కంటె ఎక్కడ భిన్నంగా కనిపిస్తున్నాడో అక్కడే అతని స్వయంప్రతిభ ఉందని మనం సామాన్యంగా అనుకుంటూంటాము. కాని ఒక కవిలో ప్రాచీనులు ఎక్కడ తమ అమరత్వాన్ని సుప్రతిష్ఠించు కుంటారో అక్కడే ఆ కవి స్వయంప్రతిభ ఉంటుందంటాడు ఎలియట్. వ్యాసుని అమరత్వం తెలుగు భారతంలో సుప్రతిష్ఠితమైనట్లు. స్వయంప్రతిభ సంపూర్ణంగా వినియోగం కావాలంటే అది సంప్రదాయంలో ఒక స్థానాన్ని సంపాదించుకోవాలి. అంతేకాని దానికి భిన్నంగా ఉండాలని ప్రయత్నం చేయరాదు. ఈ నాడు తెలుగులో సంప్రదాయ వినాదరమే కనిపిస్తున్నది. అయితే రెండు విధాలుగా సంప్రదాయం అభ్యుదయానికి [illegible] భావించి కొందరు,

సంప్రదాయాన్ని స్మరిస్తూనే ప్రత్యేకలక్షణాలను కోల్పోక పెంపొందించుకున్న భావిస్ పోంక తిరుగుడుగా చెప్పి మరికొందరు.

సంప్రదాయం అభ్యుదయానికి అడ్డు అని అనుకునే వారు పర భాషలలోని ప్రక్రియలను ప్రయోగాలను అనుకరించి వెలవెలపోయే కవిత సృష్టించారు. ఈ కవులు ఒక సంగతి మరచి పోతున్నారు. కవి తను చెప్పదలచుకున్న విషయాన్ని శక్తివంతంగా సమర్థంగా చెప్పగలిగిన శిల్పాన్ని ఎంతో సాధనచేత సంయమం చేత రూపిస్తాడు. ఆ శిల్పాన్ని మరొక కవి తన ప్రయోజనానికి వాడుకో లేడు. అలా వాడుకోవాలి అంటే ఆ శిల్పం ఏ సాధనా పరిణామంగా ఫలించిందో అట్టి సాధన అతడు చెయ్యాలి ప్రగాఢమైన చింతన, పరిపక్వమైన అనుభవం లేనిదే శిల్పం సిద్ధించదు ఇది విషయము ఇది విధానము అని విడదీయలేని అద్వైతమే శిల్పము. అయితే ప్రతి కవి వివిధ భాషలలోని వివిధ శిల్పాలను, అవి రూపింపబడవలసిన ఆవశ్యకతను అవగాహన చేసుకోడం అవసరం. కవి ఎంతమందికైనా ఋణపడి ఉండవచ్చు అయినా ఆ ఋణాన్ని స్వార్జితంగా మార్చుకో వచ్చు.

మన కవులు ఈనాడు నవ్యత కోసం పడుతున్న తాపత్రయం మరి దేనికోసము పడటం లేదేమో అనిపిస్తున్నది. ఈ నవ్యత ఏం చేస్తే కలుగుతుంది? శ్రీశ్రీ అన్నట్టు రామాయణాన్ని డెబ్బయిఐదకొండోసారి తెనిగించడంలో నవ్యత లేదు. అయితే కుక్కపిల్లల మీద సబ్బుబిళ్ళల మీద వ్రాసినంతమాత్రాన నవ్యకవిత అవుతుందా? నవ్యత వస్తువులో ఉండదు. కవి దృష్టిలో ఉంటుంది. ఈనాటి మన తెలుగు కవులలో సంప్రదాయజ్ఞత లోపించినట్లే సమకాలజ్ఞత కూడ లోపించినట్లు కనిపిస్తున్నది. 'మంచి గతమున కొంచెమే నోయ్' అని చెప్ప గలగడమే ఆధునిక మనస్తత్వం యొక్క ఆధునిక నిర్వచనం ఈ సర్వ కాలం జీవితాన్ని సమంగా సమగ్రంగ దర్శించ లేయడు సమకాలీన సమాజంలో మానవుని స్థితిని అర్థం చేసుకుని ఈ స్థితిని సార్వకాలికమైన జీవిత సత్యంతో సమన్వయించడమే సమకాలజ్ఞత. భూత భవిష్యత్తులను వర్తమానంతో కలుప గలిగిన ఒకవిధమైన సంయోగ దృష్టి అది. కావ్యవస్తువు స్థూలంగా ఎప్పుడూ ఒకటే. అదే జీవిత సత్యం అది అన్ని కాలాలలోనూ ఒకటిగానే ఉంటుంది. అయితే యుగయుగానికి దాని బాహ్యరూపం మారుతుంటుంది. మనం జీవితాన్ని పరిశీలించేటప్పుడు ఈ బాహ్యరూపాన్ని మాత్రమే సామాన్యంగా చూస్తున్నాము. అలా చూసి ఈనాటి మానవుని నైతిక పతనాన్ని ఆధ్యాత్మిక అధోగతిని నిరసించడమో, అతని విజ్ఞాన ప్రగతిని భౌతిక ఉన్నతిని ప్రశంసించడమో చేస్తాం. అంతేకాని లోతుకువెళ్ళి మానవుని నిజస్థితిని తెలుసుకోము. ఈ దృష్టితో చూచినపుడు ఈ శతాబ్దంలో తెలుగులో నవ్యకావ్యం ఇక రావలసి ఉంది.

ఈ శతాబ్దంలో కొన్ని కవితోద్యమాలు వచ్చినవి. భావకవిత, అభ్యుదయ కవిత, వచన కవిత, దిగంబరకవిత మొదలైనవి. నిజానికి ఇన్ని పేర్లు అనవసరం. వీటన్నిటినీ ఒక పేరుతో పిలవవచ్చు. అది భావకవిత. భావకవులు భావాన్ని భావంగా చెపుతారు. దాన్ని కవిత్వపు కరెన్సీలోకి మార్చే ప్రయత్నం చెయ్యరు, వారి మనోగతభావాలు, వ్యక్తిగత వికారాలు, విశ్వాసాలు మనుగు విరామం లేకుండా వెళ్ళగక్కడమే వారి కవితా ధ్యేయం. వ్యక్తిగా కవితో పాఠకుడు సానుభూతి చూపింప వచ్చు. చూపించినా దానికి కవిత్వంతో, కవితా రసాస్వాదనతో ప్రమేయం లేదు. కనుకనే ఈ శతాబ్దపు వెలుగు కాంతిలో కదిలించే శక్తి లేదు. కృష్ణశాస్త్రి రేకెమో, శ్రీశ్రీ కోపమో మనల్ని కదిలించిందంటే దాని బాధ్యులం మనమే గాని వారి కవిత కానేకాదు. భావకవి తన ఆవేశాన్ని ఉద్వేగాన్ని పాఠకుడితో చెప్పుకుంటాడు. కవియైనవాడు ఆ ఆవేశం ఆ ఉద్వేగం పాఠకుని అనుభూతి రూపంగా కవిత ద్వారా అందిస్తాడు. 'పడుదునే అర్పిగా కొక జొన్నమేని' అన్న కృష్ణశాస్త్రికీ, 'నాకోసం కన్నీళ్ళు కార్చేదెవ్వరు, స్వీజ్' అన్న దిగంబర కవికీ భేదం లేదు. ఆ పేర్లో అన్నట్టు ఇటువంటి కవితలో కండబలం ఉండదు. కేవలం బాల దౌర్బల్యమే కనిపిస్తుంది.

ఒక ఉత్తమ కావ్యం ఎలా పుడుతుంది? శక్తి, వ్యుత్పత్తి, అభ్యాసము అన్నవి మూడు కావ్యహేతువు (హేతువులు కావు) అన్నాడు మమ్మటుడు. అంటే ఇందులో ఏ ఒకటి లోపించినా కావ్యంలో ఆ లోపం కనిపిస్తుంది. అట్టి కావ్యం మనకు ఆనందాన్ని ఇవ్వలేదు అని అతని మతం. శక్తి ఒకడు ప్రయత్నించి సాధించగలిగింది కాదు. వ్యుత్పత్తి లోకశాస్త్ర కావ్యాదుల పరిశీలనం చేసి కలిగేది. కావ్యం వ్రాయను, విమర్శించను తెలిసిన వారి యొద్ద శిక్షపొంది అభ్యాసం చేయాలి. ఈ మూడు కలిసినపుడు కావ్యం పుడుతుంది. ఈనాటి మన తెలుగు కవులలో శక్తి ఉన్నది వ్యుత్పత్తి అభ్యాసము లోపించి నట్లు కనిపిస్తున్నది మన కవులు శక్తి ఒక్కటే చాలు కావ్యం వ్రాయడానికి అని సగర్వంగా చెప్పుకుంటారు కాని పాశ్చాత్యులు ఈ లోపానికి ఏ ఊహలను వదలించుకొని బయట పడుతున్నారు లోకశాస్త్ర కావ్యాద్యవేక్షణాన్ని, అభ్యాసం యొక్క అవసరాన్ని ఎలియట్ ఎజ్రా పౌండు మొదలైనవారు గ్రహించినారు చెప్పారు. కవన్వ్యాషియస్ మొదలుకొని రెంబో వరకు ప్రపంచంలో ప్రముఖ సాహిత్యవేత్తల రచనలను అధ్యయనం చేయాలి. నవి కాదలచుకున్నవాడు, అంటాడు పౌండు. ఎలియట్, ఎజ్రాపౌండులు అభ్యాసంకొరకు హీబ్రూ, ఇటాలియన్, ప్రావెన్సల్ చైనీస్ కవితలను ఆంగ్లంలోకి అనువదించి ఆయా కవితలలోని లయను పరిశీలించి స్వప్రయోజనాలకు మలచుకున్నారు. ఇటువంటి పరిశ్రమ తెలుగు కవుల ఒట్టిచేతగానితనం కింద జమ కట్టగలరు తెలుగులో కావ్యరచన ఏ స్థితికి దిగజారిందంటే ఏ పని చేయను చేతగానివాడు కనీసం పద్యాలల్లి దానిని కుంటున్నాడు. అదీ చేతగాకుంటే వచన కవిత ఉండనే ఉంది. కవిత్వం వ్రాయడానికి ఏవిధమైన శిక్ష, అభ్యాసము అవసరం లేదు. భగవద్దత్తమైన, అజన్మమైన ఒక శక్తిమాత్రం చాలు. (ఈ శక్తి తనకు లేదని అనుకునే వాడెవడూ ఉండడు.) కనుక కవిత్వం వ్రాయడం అనుకోడమే అల స్యంగా జరుగుతున్నది.

కవితా వ్యవసాయాన్ని గురించి ఇంత చెప్పిన తరువాత ఈనాడు తెలుగులో ఉత్తమ సాహిత్య సృష్టి ఉండవలసినంతగా లేకపోవడానికి కారణాలలో ముఖ్యమైనది మంచి విమర్శ లేకపోవడమేనని వేరే చెప్ప నక్కర్లేదు. కవితలోని మంచిని చెడును వెలుగులోకి తెచ్చి చూపవలసిన బాధ్యత విమర్శకునిది. ఇటువంటి నైతిక బాధ్యత ఒకటి ఉన్నదన్న విషయం తెలుగులో విమర్శకులు అనబడేవారు పూర్తిగా మరచిపోవడంవ

కవి మరచిపోయినట్లున్నారు. ఈనాడు తెలుగులో విమర్శ ముఖ్యంగా మూడు విధాలు. కావ్యసూత్రాలను కావ్యాలకు అనువర్తించి కావ్యం యొక్క సత్తాను పరీక్షించడం ఒక విధమైన విమర్శ. అలంకారశాస్త్ర పరిజ్ఞానంతో కావ్య విమర్శ చేయడం అనే ఉత్తమ విషయాన్ని అలంకార శాస్త్ర అపరిజ్ఞానంతో చేసే సుమస్త పనిగా మార్చిన ఖ్యాతి ఆంధ్రులకే దక్కుతుందేమో. మన ఆలంకారికులు— హేమచంద్రుడు కూడా— అలంకార శాస్త్రాన్ని ఒక అనుశాసనంగా భావించ లేదు. అలంకారశాస్త్ర సూత్రాలు కావ్యంలోని లోతులను, మర్మాలను పరిశీలించడానికి పనికివచ్చే పనిముట్లుగా మాత్రమే వారు భావించారు. పాఠకుని హృదయ వైశాల్యాన్ని, అనుభవపు లోతులను, సహృదయతను, పెంచే ఉత్తమ ఉద్దేశంతో వారు అలంకార శాస్త్ర రచన చేశారు. కాని పాఠకుని రసానుభవాన్ని చంపి చీటీలంటించడంగాని, కవి వస్తు విధానాలపై విధి నిషేధాలుంచడం గాని వీరి ఉద్దేశం గాదు. ఆనంద వర్ధనుడి ప్రధాన ప్రశ్న కావ్యాత్మ ఏది అని. అంటే ఆనాటివరకు ప్రాచుర్యంలో ఉండి పాఠకులను కదిలించిన కావ్యాలలో ఆ కదిలించిన శక్తి ఏది అనే జిజ్ఞాసే అతని ధ్వని వాదానికి హేతువు. ఈ జిజ్ఞాసతో మొదలుపెట్టి కావ్యాలను పోల్చి, విమర్శించి రసానుభవ సాధారణ్యాన్ని ఆనందవర్ధనుడు ధ్వనిగా చెప్పాడు. తెలుగులోని ఆలంకారశాస్త్రులు ఈ శాస్త్రాన్ని తర్కశాస్త్రపు Exercises గా ఒక వైపు, ప్రభుత్వపు వారి Codes and manuals గా మరొకవైపు తీర్చారు. ఒక పద్యంలో ఫలాని రీతి ఉన్నదని, దశ గుణాలలోని ఫలాని గుణమున్నదని, లేక పది చిల్లర రెండువేల చిల్లర ధ్వనిప్రభేదాలో ఫలాని ధ్వని ఉన్నదని చెప్పడం తప్ప ఆ ధ్వని ప్రభేదాన్నిగాని, రీతిని గాని, గుణాన్ని గాని ఆ కవి ఏ ప్రయోజనం కొరకు వాడాడు అనిగాని, అవి రసానుభూతికి ఎంతవరకు దోహదం చేశాయి అనిగాని వీరి విమర్శలలో చాలా తక్కువ ఉంటుంది. ఇక్కడ రౌద్ర రసము వర్ణింపబడినది, ఇచట ఆరభటీ వృత్తి యున్నది, ఇచట తిలకాష్ట మహిష బంధనాలంకార మున్నది, వంటి విమర్శ రావడం ఇంకా మానలేదు. వ్యాకరణ ఛందశ్శాస్త్రాల విషయంలో గూడా ఇంతే. ఏ ఛందస్సులో కవి తన భావాన్ని బిగించాడో చూస్తున్నారు గాని ఆ భావ ప్రకటనకు ఆ ఛందస్సు, లేక ఛందోభంగము, విరుద్ధతకు తగినదా కాదా చర్చించరు.

మరొకరకం. పిడివాద ప్రధానమైన విమర్శ. ఈ విమర్శ చేసేవారు ఒక కావ్యంలో తాము అనుభవించిన దాన్ని, కనుగొన్న శిల్పాన్ని వివరించడంగాక తాము అనుకున్న దాన్ని, తాము వాంఛించే శిల్పాన్ని కావ్యంలో కనుగొనే ప్రయత్నం చేస్తారు. వీరు మహావాక్యాలకు మహార్థాలను కల్పించి వ్యాఖ్యానాలు చేస్తుంటారు. ఏ నన్నయ్య వంటి మహాకవి పద్యాన్నో ఎత్తుకొని అందులో లేనట్టి దాగిఉన్న దాన్ని సృష్టించడం ఈ విమర్శ పద్ధతి. నానా పరిశ్రమ చేసి, నానార్థాల చేత వేధించి, ఏ 'ఇవ్వంటి' లాంటి ప్రవచనాలు కవి నిగూఢంగా నిక్షేపించాడని నిరూపిస్తారు. ఉపనిషదాదులలో సామాన్యకంగా ఉన్న ఒక ప్రవచనాన్ని ఇంత లోతుగా ఎందుకు వాడవలసి వచ్చిందో మనకు బోధపడదు. ఇటువంటి ప్రవచనాలను, సూత్రాలను, వాక్యాలను కవి ఎంత లోతుగా వాడేడు అన్నది ప్రశ్నగాదు. వాటిలోని నిజాన్ని పాఠకుడి చేత ఎంతవరకు అనుభవింపజేశాడు, సూత్రంగా కాక అనుభూతిగా ఎంతవరకు ఇవ్వగలిగాడు అన్నది ప్రధానం.

మూడవది సిద్ధాంత ప్రాధాన్యం గల విమర్శ. ఈ తెగ విమర్శ కుల మెడలో ఏదో ఒక సిద్ధాంతం తెంపుకోలేని తాళి కట్టి వదిలి ఉంటుంది. ఇందులో మనం ఆక్షేపించ గలిగిందేమీ లేదు. అయితే వచ్చిన చిక్కు వీరికి కవిత్వానికి చాలా దూరపు చుట్టరికం మాత్రమే. కవిత్వానికి కాక అందులో వ్యక్తం చేయబడిన సిద్ధాంతానికే వీరు ప్రాధాన్య మిస్తారు. శ్రీశ్రీలో నిజంగా ఉన్న కవితాగుణాన్ని వీరు పట్టించుకోరు. అతడు వల్లెవేసిన మార్క్సు సిద్ధాంతాలకు మహాకవి పట్టం కట్టేరు. ఈ సిద్ధాంతాలను ఇంతకంటే బాగా చెప్పిన మార్క్సుకు ఈ గౌరవం ఎందుకు దక్కలేదో?

ఈనాడు కవిత మన భాషలోనే కాక ప్రపంచం లోని అన్ని భాషల లోనూ ఒక అనిశ్చయ స్థితిలో ఉన్నది. అసలు ఈ రోజులు కవిత్వానికి అనుకూలంగా లేవని అనుమానించ వలసి వస్తున్నది. కవితకు కాలం తీరిందేమో నన్న సందేహం కూడా మనకు అప్పుడప్పుడు కలుగుతున్నది. అయినా కవి తన ప్రయత్నం మానడు. తన విశ్వాసాన్ని కోల్పోడు.

కొవ్వొవత్తి - ద్రాక్షగుత్తి

శ్రీ దాశరథి

ఉపజ్ఞకు, కల్పనా పటిమకు, ఉక్తి వైచిత్రికి పరాకాష్ఠ నందిన పారసీ కవి “మనూచ్‌హ్రీ” ది అగ్రతాంబూలం. ఈయన పూర్తి పేరు అబుల్ నజ్మ్ అహ్మద్ మనూచ్‌హ్రీ దామ్‌గాన్ వాస్తవ్యుడు. గాజా రాజు సుల్తాన్ మసూద్‌కు ఇతడు ఆస్థానకవి. ఈయన రెండు కవితలకు ఈ రచన అనుసరణ.]

1. కొవ్వొవత్తి

ప్రాణ జ్వాలిక ఫాలభాగమున విభ్రాజిలు చుండంగ నీ
ప్రాణంబైన ధరాతలంబునకు చైతన్య ప్రభా పుంజమున్
దానం బీయగ జాలు తైజస పదార్థంబీవు; నీ కన్న నా
కే నా డెవ్వరు లేరు మిత్రులు, శుభాంగి! కాంతి కాంతామణీ!

పైన దుస్తులు ధరియించు మానవుండు
లోన [1]దుస్తులు ధరియించు దాన వీవు;
లోన జ్వాలను భరియించు మానవుండు,
పైన జ్వాలను భరియించు దాన వీవు.

నీవు తారవే కాకున్న ఈ విభావ
రీ పథమ్ముల వేల వరించినావు?
నీవు ప్రేమైక జీవివై వెగడు కున్న
నీ పెదవు లేల సతము కన్నీటి పీణ?

నీవు వాతూల హతి మరణించి నపుడు
అగ్ని సంస్కారమే నీకు అసువు లొసగు;
జబ్బుతో నీవు కుమిలెడి సమయ మందు
నీదు తల నుత్తరించుటే నీకు మందు

పూల కారే రాక పుష్పింతు వీవు
శిశిర ఋతువే లేక క్షీణింతు వీవు
అక్షులే లేకుండ అశ్రు లొల్కెదవు
ఆస్యమే లేకుండ హసియించ గలవు.

నిసిని నిద్దుర పోవుటెంతో సహజంబు;
కాని, విరహిని నేను, నీ కరణి నెపుడు
జాగరణ చేయుచుందును శర్వరులను,
పగలు పవళింతు నీవలె పగలు మాని

నిన్ను విడనాడి ఒంటిగా నున్న యపుడు
[illegible]

నీవు నే నేకమైయున్న తావులందు
కాళరాత్రియె కదు నెవ్వగాడ నగుదు

నవ్వెదవు నీవు నేను నవ్వుకొందు,
కరగి పోయెద నీవు, నే కరగి పోదు,
పాల పడుదువు నీవు, నే పాలి పోదు,
కాలి పడుదువు నీవు, నే కాలి పోదు

నా హృదయమందు బగ్గుమన్న దొక జ్వాల
దాని నీతంపై గాంచి నాను నేను.
నీవు తలదాల్చ నెట్లు అగ్నికి మదీయ
హృదయమే పుట్టినిల్లని యెఱుగవోయి!

నీ రమణీయమౌ ముఖము, నిర్మలమై కనువిచ్చు పచ్చగ
న్నేరు పథాన మున్నది వనీసుమ వాటికలో;—మదీయ నీ
న్నారు ముఖమ్ము గ్రీష్మ దివసమ్ముల నెండకు వాడిపోవు గ
న్నేరు విధాన మున్నయది—నీకును నాకును సామ్యమున్నదే

యెందరు మిత్రులన్ గలిగి యేమి ప్రయోజనమోయి నాకు? వా
రందరిలోన నిక్కముగునట్టి సఖుండొకండైన లేడు; నా
డెందము నందు నెప్పుడు నటించెడు నిక్కపు నేస్తమీ, నా
బందుగు నీవె; నిన్ను విడువన్, నను వీడవు నీవు, నెచ్చెలీ!

2. ద్రాక్షగుత్తి

కస్తూరి వన్నె గల కాంతవలె నుండు
యెంతో నినీలమ్ము ఈ ద్రాక్షపండు,
సుదతి లోపల మూడు [2]హృదయాలు గలవు
పడతిలో నున్నది ప్రాణమ్ము ఒకటె!

అసువులకు రంగుండు ననుట నే నెఱుంగ,
ద్రాక్ష ప్రాణము గంగ రాని పూ రంగు;
ప్రాణమ్మునకు లేదు పరిమళమ్మెపుడు
కస్తూరి వాసన కలదు గోస్తనికి

ఇపుడె ఈడేరిన ఈ కన్నెపిల్ల
గర్భమ్ము దాల్చెను కాంతుడే లేక!

---

1. వత్తి.
2. గింజలు.

శ్వాస వలసనె గర్భవతి యయ్యె 'మేరి'
అది గూడ లేక ఈ యుగ మూల ద్రాక్షే!

సమంగా సేరిమాత ప్రసవించె శిశువును
పెంచు ద్రాక్షా లత చిందించె మధువును,
ఆ శిశువు క్రీస్తుగా అవతరించాడు
సృష్టికర్తకు ఆత్మ రీతి మన్నాడు

ఈ మధువు మేధావు లెల్లరి సృష్టికి
కర యెత్తి గోరాలి వర్తించె నేడు.

యేసును బంధించి మొంతో హింసించి
తుదకు వధియించిరి హృదయాలు బెదుర;
ద్రాక్షను ఛేదించి, గానె మర్దించి
జీవసుధ చేసిరి అసువులు తీసి

[illegible]
[illegible]

మూడు నాళ్ళు నిండ సమాధిలో నుండగా
జీవమ్ము ద్రాక్షను తొలగా సంతసము
అయిన లేవాయె! క్రీస్తుమరుపైనాడు
అయిన లేవాయె! దాహ సమము, ఏపె

శిక్ష పొందెను క్రీస్తు రక్షకుండై నాడు
నిక్షిప్తమైన ద్రాక్ష సేవింప బడె నేడు
యేసు ప్రేమ పుండేది ఈ సురాలయములో,
ద్రాక్ష రసముండేది గాజు కలశములో



"లేపాక్షి శిల్పము"

(ద్రోణాచార్యుడు పంచపాండవులకు ఒక సంవత్సరము అజ్ఞాతవాసము గడుపుమని సూచించుట.)

చిత్రకారుడు: వై. బాలయ్య.

వెంకటమఖి: 72 మేళములు, 120 మేళములు

శ్రీ సరస్వతి రామకృష్ణయ్య

సంగీత సంప్రదాయ ప్రదర్శిని

శ్రీ సుబ్బరామ దీక్షితులు :—(1839—1906) "సంగీత సంప్రదాయ ప్రదర్శిని" అను పాటిలేని గొప్ప గ్రంథమును వ్రాసినవారు. ఈ మహనీయులు ఎట్టయాపుర సంస్థానములో మొదటి స్థానము వహించిన వారు. అధునిక కర్ణాటక సంగీత లక్ష్య లక్షణ సంప్రదాయమున వెంకటమఖి కల్పించిన ప్రకారముగాను సంపూర్ణముగా ఈతగు సంగీత సంప్రదాయప్రదర్శిని అను గ్రంథము మూలముగా బయలు పెట్టినాడు. సంగీత విషయములు సంప్రదాయ రీతిగా నేను గ్రహించిన వన్నియు ఈ గొప్ప గ్రంథమునుండియే. కనుక శ్రీ సుబ్బరామ దీక్షితులను నేను నా పరమ గురువుగా భావించి అతనికి నా వందనములు సమర్పించెద.

శ్రీ సుబ్బరామ దీక్షితులవారి పెత్తండ్రి అయిన ముద్దుస్వామి దీక్షితులు చాలా ఖ్యాతి జెంది సంగీత త్రిమూర్తులలో ఒకరుగా వెలసినది ప్రసిద్ధము. అతని తండ్రి రామస్వామి దీక్షితులు మధ్యార్జునములో వసించిన వెంకటమఖి పరంపర వారైన వెంకటవైద్యనాథ దీక్షితుల వద్ద శిష్యుడుగానుండి ఎంతో కాలమునకు తర్వాత వెంకటమఖి వల్ల స్థాపింపబడిన ఆధునిక కర్ణాటక సంగీత సంప్రదాయమును నేర్చి చాలా కీర్తి గాంచెను. ఈ దీక్షితుల వంశపు వారివల్లనే చాల కాలముగా వెంకటమఖికి తరువాత వారి వంశస్థులవద్ద రహస్యముగా దాచబడి ఎవరికిని సులభముగా అబ్బని నిజమైన సంగీత సంప్రదాయము వెలువడి పోషింపబడి ప్రబలమైనది.

ఈ సందర్భములో శ్రీ ఎమ్. ఏ. చిన్నస్వామి మొదలియారు అను వారిని మనము మరువగూడదు. ఇతని ప్రయాస ప్రేరేపణవల్లనే "సంగీత సంప్రదాయ ప్రదర్శిని" గ్రంథము వ్రాయబడుట మన అదృష్టము. ఈ మొదలియారు 1890 సం. లో "ప్రాచీన గానము "Oriental Music" అను మాస పత్రిక ప్రారంభించి దానిలో త్యాగయ్యగారి కృతులను, ఇతర వాగ్గేయకారుల కృతులను వానికి కల్పింపబడిన పూర్వమున్న ధాతువుల మార్పుక ప్రకటించిరి. ఇతనికి మా మందరము కృతజ్ఞులము.

వెంకటమఖి:—ప్రాచీన కాలమున వాడుకలోనుండిన పద్ధతి భ్రాంతిగా చరిత్రకాలపు కలవరములవల్లను, రాజుల ఆదరణ, పోషణము లేక సంగీత లక్షణ, లక్ష్య మార్గములు ఎట్లుండినది అని తెలియని స్థితిని పొందియుండిన కాలములో వెంకటమఖి కర్ణాటక సంప్రదాయ సంగీతమును ఆధునిక మార్గముగా స్థాపించిన మహనీయులు ఈ వెంకటమఖి. ఈ సంగీత చరిత్రలో ముఖ్యమైన మహా పురుషుడు తంజావూరి ఏలిన నాల్గవ (కడపటి) నాయకరాజైన విజయ రాఘవ నాయకుని (1633—1673) కాలమున విలసిల్లి అతని సంస్థానమున ముఖ్యమైన స్థానము వహించి ప్రకాశించు చుండెను.

ఈ విజయ రాఘవ నాయకుని తండ్రి రఘునాథ నాయకుని (1600—1631) కాలమున తంజావూరి రాజ్యము ఒక model హిందూ రాజ్యముగా ప్రకాశించినది. అతని ప్రక్కనుండుగా మహా మేధ అయిన తంజావూరి నాయక రాజ్యమును ఇంచుమించు 1550 లో స్థాపించి మొదటి ముగ్గురు నాయకులవద్ద మంత్రిగా నుండిన స్మార్త కర్ణాటక బ్రాహ్మణుడైన గోవింద దీక్షితులను మహా ప్రసిద్ధ పురుషుడు. ఈయన 'సంగీత సుధ' అను సంగీత గ్రంథమును రఘునాథ నాయకునికి అంకితముగా ఇచ్చెను. రఘునాథ నాయకుడు కూడా మంచి చదువరి, యుద్ధములలో అతి శూరుడు, సంగీత విద్య బాగుగా నేరిన వాడు. అనేక గ్రంథములను వ్రాసిన కీర్తివంతుడు. ఇతనిని చరిత్రకారులు రెండవ భోజుడనియు, రెండవ కృష్ణదేవరాయులనియు పొగడుచున్నారు.

(2) I వెంకటమఖి తండ్రి గోవింద దీక్షితులు. తల్లి నాగాంబిక. అన్న యజ్ఞనారాయణ దీక్షితులు వెంకటమఖి తన తండ్రిగారిని తాను రచించిన ఒక ప్రబంధమున "శంకరముని మత ప్రతిష్ఠాపన కోవిదు"డని వర్ణించియున్నాడు. యజ్ఞనారాయణ దీక్షితులు సంగీత లక్ష్య, లక్షణ మార్గములను చక్కగా నేర్చిన మేటి.

వెంకటమఖి ప్రారంభములో తన అన్నగారైన యజ్ఞనారాయణ దీక్షితుల వద్దనే శిష్యుడుగానుండి సంగీతము అభ్యసించెను. దురదృష్టమువల్ల యజ్ఞనారాయణ దీక్షితులు చిన్న వయసులో రఘునాథ నాయకుని కాలముననే మరణించెను. అటు తర్వాత ఉత్తరమునుండి (అనగా విజయ నగరమునుండి) ఆ కాలములో మిక్కిలి ప్రఖ్యాతి గాంచి గొప్ప సంగీతలక్షణలక్ష్యాన విద్వాంసుడుగా వెలసిన తానప్పాచార్యుడను నాయకను తంజావూరికి రప్పించి గోవిందదీక్షితులు వెంకటమఖికి గురువుగా ఏర్పాటు చేసెను. ఈ తానప్పాచార్యుని తండ్రి పోన్నప్ప alias వెంకటామాత్యుడు (మంత్రి)గా ప్రసిద్ధుడు.

ఈ తానప్పాచార్యులవద్ద వెంకటమఖి సంగీత లక్షణ లక్ష్యమార్గములను ఆ కాలములో వాడబడిన మార్గము ననుసరించి సంగీత విద్యా సంబంధమైన అన్ని విషయములను సవిస్తారముగా నేర్చి సంస్థానమున గల ఇతర సంగీత సాహిత్య విద్వాంసులలో అందరికన్న మేటిగా ప్రకాశించెను.

(2) II తన గురువు మూలముగా నేర్చిన విషయములు గాక, వెంకటమఖి సంగీత సంబంధముగా ఆకాలములో తనకు దొరికిన ప్రాచీన గ్రంథములు, సమీపమున వ్రాయబడిన గ్రంథములు అన్నిటిని చదివి తన విద్వత్తును ఎక్కువగా వృద్ధిపరచుకొనెను. అతను చూచి పఠించిన గ్రంథములలో కొన్ని:—శార్ఙ్గదేవుని "సంగీత రత్నాకరము" (1230) రామామాత్యుని "స్వరమేళ కళానిధి" (1550) కల్లినాథుల "కళానిధి" (1553) అను సంగీత రత్నాకరమునకు ముఖ్యమైన వ్యాఖ్యాన గ్రంథము. పై గ్రంథములు ఇంకను ఇతర గ్రంథములను బాగుగా పరిశోధించి వాటిలోని విషయములను చక్కగా గ్రహించి, ఒక్కొక్క గ్రంథములలో ఇవ్వబడిన విషయములలోని భేదములను పరీక్షించెను,

లావణ్యమాత్యుని "స్వరమేళ కళానిధి" లో నాలా పొరబాటులను కనిపెట్టి వాటిని ఎత్తిచూపి చాలా శాస్త్రీయ విమర్శను తన "చతుర్దండి ప్రకాశిక" అను గ్రంథమున వేంకటమఖి వ్రాసియున్నారు. ఈ "చతుర్దండి ప్రకాశిక" అను గ్రంథమును విజయ రాఘవనాయకుని కోరికమీద వేంకటమఖి వ్రాయ ప్రారంభించెను.

చతుర్దండి ప్రకాశిక

(3) ఈ "చతుర్దండి ప్రకాశిక" అను సంగీత గ్రంథమును గూర్చి దానికర్త వేంకటమఖిని గూర్చి శ్రీ సుబ్బరామ దీక్షితులుగారి "సంగీత సంప్రదాయ ప్రదర్శిని" అను గ్రంథమునకు ముందుగా వ్రాయబడి యున్న అనేక సంగీత గ్రంథములలోని గ్రంథకర్తల పట్టికలలో కానరావు. వేంకటమఖి సంగీత శాస్త్ర విద్యకు మహత్తరమైన సేవ చతుర్దండి ప్రకాశికలో చూడ వచ్చును.

వేంకటమఖి ఈ చతుర్దండి ప్రకాశికలో సంగీతము, దాని గురించిన విషయములను పది ప్రకరణములలో వివరించిరి—ఆ పది ప్రకరణములు:—(1) వీణా ప్రకరణము, (2) శ్రుతి ప్రకరణము, (3) స్వర ప్రకరణము, (4) మేళ ప్రకరణము, (5) రాగ ప్రకరణము (6) ఆలాప ప్రకరణము, (7) ఠాయ ప్రకరణము, (8) గీత ప్రకరణము, (9) ప్రబంధ ప్రకరణము, (10) తాళ ప్రకరణము.

వీటిలో లక్ష్య సంగీతమునకు ముఖ్యమైన అంశములుగా ఎంచబడిన గీత ఆలాప, ఠాయ, ప్రబంధములను నాలుగు విషయములను సంగీతమునకు నాలుగు దండిలుగా భావించి తన గ్రంథమునకు ఆ ప్రకారమే చతుర్దండి ప్రకాశిక అని పేరును పెట్టెను.

వేంకటమఖి కాలమున లక్ష్యమార్గమున గీతము కూడా ఒక విధమైన ప్రబంధమైనను గీతమునకు చాలా ముఖ్యత ఇచ్చి దానికి లక్ష్యములలో మొదటిస్థాన మివ్వబడినందున దానిని ప్రబంధములలో చేర్చక మొదటి దండిగా వేంకటమఖి భావించెను.

(4) తాను వ్రాయబూనిన చతుర్దండి ప్రకాశికకు కావలసిన పైన వివరించిన గ్రంథములలోని విషయములకు గాక పరిశీలనకు సేకరించిన విషయములు:—

I. తన గురువు తానప్పార్యులవద్ద నేర్చిన 18 పూర్వ ప్రసిద్ధ మేళములతో చేరి 54 రాగములను, వాటికి పూర్వము కల్పింపబడిన మూర్ఛనలు, ఆ రాగములకు లక్షణములను తెలియజేయు గీత ప్రబంధములు. ఈ 54 రాగములు మాత్రమే పురాతన కాలమునుండి సంప్రదాయముగా చాలా ముఖ్యములైనవిగా వాడబడిన రాగములలో చరిత్ర కలవరపు సందర్భముల కారణములవల్లను, రాజాదరణలేమి చేతను, నశించిపోయినవి పోగా వేంకటమఖి కాలములో మిగిలినవి కొన్ని దొరికినవి. ఈ 54 రాగములలోని మేళములని అనగా వానిలో చాలా ముఖ్యమైనవి యని భావింపబడనవి 18 ప్రసిద్ధ పూర్వ మేళములు. ఈ మేళములు గాని, ఇతర రాగములు గాని, పురాతన కాలమునుండి ఉత్క్రమ స్వరసప్తక ఆరోహణ అవరోహణములుగా (Scales) భావింపబడక ఒక్కొక్క మేళముగాని, రాగముగాని, దాని విశేష ప్రత్యేక రాగ భావ స్వరూపమును చక్కగా, విశదముగా జూపు మూర్ఛనలను గలవిగా మొదటి నుండి వెలసినవి. ఇట్లు విధింపబడిన మూర్ఛనలను బట్టియే రాగములను వాడవలెనను విషయము వేంకటమఖి చాలా ముఖ్యమైనదిగ భావించెను.

ఈ 54 రాగములలో ముఖ్యముగా 18 ప్రసిద్ధ పూర్వ మేళములలో కొన్ని (6) వివాది దోషములు గలవి గాను, కొన్ని వాటి మేళములలో లేని అన్య స్వరములు ఒకటి రెండు గలవిగా వాడబడి శాస్త్రోక్తమును గడిచి వేంకటమఖి కాలమునకు చాలా పూర్వమునుండియే వాడుకలో నుండెను. అటువంటి రాగములకు మూర్ఛనలు వాటి రాగ భావమును వివాది దోషమును పరిహరించి ప్రకాశించునట్లు శాస్త్రీయముగా కల్పించి యుండిరి.

ఈ 54 రాగములు (18 పూర్వ మేళములు సహా) గాక వేంకటమఖి కాలములో మన దక్షిణ దేశములోనే అనాదిగా వాడబడిన అనేక లక్ష్య రాగములను కూడా వేంకటమఖి పరిశీలించి వాటికి తగిన మూర్ఛనలను కల్పించి వాటికి దేశి రాగములని పేరిడి తన గ్రంథములో చేర్చెను.

(5) ఇట్లు తనకు లభించిన అన్ని రాగములను పరిశీలించి వాటిలో ప్రకృతి వికృతి భేద స్వరములను గమనించి ప్రాచీన పద్ధతిలో గల 12 స్వరస్థానములు గల ఒక స్థాయిలో 16 స్వరములు గలవని వేంకటమఖి నిర్ధారణ చేసి ఆ 16 స్వరములలో 7 శుద్ధ ప్రకృతి స్వరములనియు, తక్కిన 9 స్వరములు వికృతి స్వరములనియు పేరుపరచి నిరూపించిరి.

సప్త స్వరములలో షడ్జ పంచమములు తప్ప తక్కిన 5 ఋషభ గాంధార మధ్యమ ధైవత నిషాద స్వరములలో వాటిలో ఒక్కొక్కటి లోను తక్కువ శ్రుతి (Pitch) గల వానిని సంప్రదాయ ప్రకారము శుద్ధ స్వరములనియు అదే స్వరములలో పై శ్రుతులు గల స్వరములను వికృతి స్వరములనియు నిరూపింప బడినవి. వేంకటమఖి శుద్ధ స్వరాక్షరములను అకారముతో వ్రాసి 22 శ్రుతులను సంప్రదాయమును అనుసరించి వాటిని విభజించిన విధము ఈ క్రింది పట్టికలో గానవచ్చును:—

7 శుద్ధ స్వరాక్షరములు	1	2	3	4	5	6	7
	స	ర	గ	మ	ప	ధ	న
వాటికి ఇవ్వబడిన శ్రుతులు	4	3	2	4	4	3	2

9 వికృతి స్వరాక్షరములను వాని సంఖ్యలనుబట్టి ఇకార ఉకారములు గలవిగా వ్రాసిరి.

శుద్ధ ఋషభము	ర కు	రెండు	వికృతులు—రి, రు.
శుద్ధ గాంధారము	గ, కు	రెండు	వికృతులు—గి, గు.
శుద్ధ మధ్యమము	మ, కు	ఒక	వికృతి—మి.
శుద్ధ ధైవతము	ధ, కు	రెండు	వికృతులు—ధి, ధు.
శుద్ధ నిషాదము	న, కు	రెండు	వికృతులు—ని, ను.

వేంకటమఖి శుద్ధ వికృతి భేదములు తెలియుటకుగాను స్వరాక్షరములను ఇట్లు వేరు వేరు అకార ఇకార ఉకారములు గలవిగా వ్రాసినను, ఆ స్వరములను పాడునప్పుడు వాటిని వాడుకవలె సరిగమపదని గానే పాడవలెను. వేంకటమఖి జేసిన ఈ 16 ప్రకృతి వికృతి స్వరములు ఒకస్థాయిలోని 12 స్వర స్థానములలో కల్పన ఇప్పుడు వాడుకలోనుండు కర్ణాటక సంగీతమునకును ఆధారముగా స్థిరపడినది.

ప్రాచీన పద్ధతిలో ప్రకృతి వికృతి స్వరములను వేరు విధములుగా చెప్పబడియుండును. ఆ పద్ధతి వాడుకలో నుండి తొలగి పోయినది.

పైన సూచించిన పధకమును గమనించితే ఋషభమునకు మొదటి వికృతియైన రి అను దానికిని, దైవతమునకు మొదటి వికృతి యైన 'ది' లన దానికిని 5 శ్రుతులు గలవని తెలియును. పంచ శ్రుతి ఋషభమనియు, పంచశ్రుతి దైవతమనియు వెంకటమఖి వానికి పేరిడిరి.

ఇట్లు పంచశ్రుతి ఋషభమనియు, పంచశ్రుతి దైవతమనియు జెప్పబడు ఈ రెండు స్వరములను ఈ కాలమున చతుశ్రుతి ఋషభ మనియు, చతుశ్రుతి దైవతమనియు చెప్పుచున్నారు. పూర్వ కాలములో శార్ఙ దేవుల మతమందు షడ్జము తన నియత శ్రుతిని వదలి తన మూడవ శ్రుతి స్థానమున చ్యుత షడ్జమయినప్పుడు శుద్ధ ఋషభము తన నియత శ్రుతియందే యుండుకొని తన మూడు శ్రుతులతో షడ్జముయొక్క నాల్గవ శ్రుతియైన ఒక శ్రుతిని జెంది చతుశ్రుతి అను వికారమును, ఇటులనే పంచమము తన నియత శ్రుతిని విడిచి తన మూడవ శ్రుతి స్థానమందు చ్యుత పంచమమైనప్పుడు శుద్ధ దైవతము తన నియత శ్రుతియందే యుండుకొని తన మూడు శ్రుతులతో పంచమము యొక్క నాలుగవ శ్రుతియైన ఒక శ్రుతిని జెంది చతు శ్రుతి దైవతమను వికారమును పొందినవి. అవి బొత్తిగా తొలగిన వెనుక ఋషభము తన స్థానమును విడిచి తనకు పైని గల శుద్ధ గాంధార మును ఆశ్రయించి తన మూడు శ్రుతులతో ఆ శుద్ధ గాంధారము యొక్క రెండు శ్రుతులను జెంది "పంచశ్రుతి ఋషభము" అను నామమును, దైవతము తన స్థానమును విడిచి తనకు పైని గల శుద్ధ నిషాద స్థానమును ఆశ్రయించి తన మూడు శ్రుతులతో ఆశుద్ధనిషాదముయొక్క రెండు శ్రుతులను జెంది "పంచ శ్రుతి దైవతము"అను నామమును జెందినవి.

పై చెప్పిన ప్రకారము వెంకటమఖి పంచశ్రుతి ఋషభ దైవత ములను నిరాకరించి చతుర్దండి ప్రకాశికలో చెప్పియున్నారు.

తనచే కల్పింపబడిన 72 మేళములు సిద్ధించుటకై క్రింద కనుపరచినట్లు శుద్ధ వికృత స్వరముల పేర్లను, తనచే కల్పింపబడినవాని సంకేతాక్షరములతో జేర్చి అని 16 స్వరములుగా నుండి సప్తకమునకు గల గలిగెడు స్థాయిలోని 12 స్వర స్థానములు ఈ క్రింద వివరముగా జూప బడియున్నవి. వీనిలో

(1) మొదటి స్థానమున ర అను శుద్ధ ఋషభమును,
(2) రెండవ స్థానమున రి అను పంచశ్రుతి ఋషభమును,
గ అను శుద్ధగాంధారమును,
(3) మూడవ స్థానమున రు అను షట్ఛృతి ఋషభమును,
గి అను సాధారణ గాంధారమును,
(4) నాల్గవ స్థానమున గు అను అంతర గాంధారమును
(5) ఐదవ స్థానమున మ అను శుద్ధ మధ్యమమును,
(6) ఆరవ స్థానమున మి అను వరాళి (ప్రతి) మధ్యమమును,
(7) ఏడవ స్థానమున ప అను పంచమమును,
(8) ఎనిమిదవ స్థానమున ధ అను శుద్ధ దైవతమును,
(9) తొమ్మిదవ స్థానమున ది అను పంచ శ్రుతి దైవతమును
న అను శుద్ధ నిషాదమును,
(10) పదియవ స్థానమున ధు అను షట్ఛృతి దైవతమును
ని అను కైశిక నిషాదమును,
(11) పదునొకండవ స్థానమున ను అను కాకలి నిషాదమును,
(12) పదిరెండవ స్థానమున ? అను పడ్జమును

అంతు 16 స్వరములు కలుగు చున్నవి.

వీనిలో రెండవ, మూడవ స్థానములు కొన్ని సమయములో రి రు అనెడి ఋషభములు గాని, కొన్ని సమయములలో గ గి అనెడి గాంధా రములుగాను నగుచున్నవి. తొమ్మిదవ, పదియవ స్థానములు ధి ధు లనెడి దైవతములుగాను, న ని అనెడు నిషాదములుగాను అగుచున్నవి. ఒక సమయమునందే రెండవ మూడవ స్థానములు ఋషభ ములుగాను, గాంధారములుగాను కానేరవు ఇటులనే తొమ్మిదవ పది యవ స్థానములు దైవతములుగాను, నిషాదములు గాను కానేరవు. ఇట్లు కానేరవని స రి గి మ ప ద ని యనుటలో ఋషభమునకు పైన గాంధారమును దైవతమునకుపైన నిషాదమును రావలెనని నియ మము వలన స్పష్టమగును.

వెంకటమఖి కల్పించిన 72 మేళములు

(6) పై వివరించిన ప్రకృతి వికృతి స్వరముల మార్పులను అనుస రించి వెంకటమఖి వాటిని గణిత ప్రసార క్రమముగా 72 మేళములను అనగా స్వర సప్తకములను (Scales) కల్పించిరి. ఈ ప్రస్తార క్రమము ఎట్లన:—

I. పూర్వాంగము, ఉత్తరాంగములైన ర గ మ ధ న స అను శుద్ధ స్వర సప్తకము మొదటి మేళము.

II. ఒక పూర్వాంగమైన ర గ మ చేత ఉత్తరాంగమైన ప ధ న స ప్రస్తరించు ఆరు మేళములు మొదటి చక్రము, అనగా

1 చక్రము పూర్వాంగము ×

పధనసి	అనగా	రగమ పధనస	(1) అని రగమ చేత
పధనిసి		రగమ పధనిస	(2) మొదటి 6ప్రస్తారములవల్ల
పధనుసి		రగమ పధనుస	(3) మొదటి చక్రపు 6 మేళములు
పధినిస		రగమ పదినిస	(4) గలిగెను.
పధినుసి		రగమ పధినుస	(5)
పధునుస		రగమ పధునుస	(6)

ఇటులనే

2 వ	చక్రము	ర గి మ	చేత 6	మేళములును,
3 వ	చక్రము	ర గు మ	చేత 6	మేళములును,
4 వ	చక్రము	రి గి మ	చేత 6	మేళములును,
5 వ	చక్రము	రి గు మ	చేత 6	మేళములును,
6 వ	చక్రము	రు గు మ	చేత 6	మేళములును,

అంతు 6 చక్రములు × 6 మేళములు మ అను శుద్ధ మధ్యమ మును జేర్చి ప్రస్తరించినచో గలిగిన 36 మేళములు పూర్వ మేళము లనియు, ఇదే రీతిగా శుద్ధ మధ్యమమునకు బదులుగా పై చక్రములు

గావే మి అను వరాళి మధ్యమమునం బెట్టి ప్రస్తరించి మరొక్క ఆరు చక్రములు ఒక్కొక్కవానిలోను 6 మేళములు అనగా 36 మేళములు ఉత్తర మేళములు లేక వరాళి (ప్రతి) మధ్యమ మేళములు లభించును.

అనగా మొత్తముగా 72 మేళములు వెంకటమఖిచే ప్రస్తరింప బడినవి.

ఈ 72 మేళముల ఉత్త స్వర సప్తకము లనుటయు, అవి రాగములుగా భావించ దగనవిగా తెలిసి వెంకటమఖి 72 మేళములకు పేర్లను వ్రాయక ఆ 12 చక్రములకు సంజ్ఞానామములు, అనగా వాటికి యివ్వబడిన పేర్లనుబట్టి ఈ చక్రము ఉన్నవి చక్రమని సులభముగా తెలియునట్లును, ఒక్కొక్క చక్రములోని 6 మేళములకును వాని సంఖ్యాక్రమమును తేట పరచునట్లు సంజ్ఞ సంకేతాక్షరములు వ్రాసిరి. వాని వివరణము :

చక్ర సంజ్ఞ నామములు:—

1. ఇందుచక్రము 2 నేత్ర చక్రము 3 అగ్ని చక్రము
4 వేదచక్రము 5. బాణచక్రము 6. ఋతు చక్రము
7. ఋషి చక్రము 8. వసుచక్రము 9. బ్రహ్మచక్రము
10. దిశి చక్రము 11. రుద్ర చక్రము 12. ఆదిత్య చక్రము

ఒక్కొక్క చక్రములోని 6 మేళములకు ఇవ్వబడిన 6 సంజ్ఞ సంకేతాక్షరములు : పా—1, శ్రీ—2, గో—3, భూ—4, మా—5, షా—6

రాగాంగ రాగములు

7. రాగాంగ రాగములు (72)(ఆరి, అంబరి—మంజరిపద్ధతి) వెంకటమఖి తనచే గణిత ప్రస్తారములుగా లభించి కల్పింపబడిన ఈ 72 మేళములన్నియు ఉత్త క్రమ సంపూర్ణ స్వర సప్తకములనియు అని ప్రాచీన సంప్రదాయ ప్రకారము రాగములు కావని ఎంచి వాటిని ఒక్కొక్కటియును పరిశీలించి పాడి చూచి వానికి తగిన మూర్ఛనలను కల్పించి అట్లు లభించిన 72 మేళములకును, 72 మూర్ఛనలను గల వానికి రాగాంగ రాగములని పేరిడిరి. అతను ఇట్లు కల్పించిన మూర్ఛనలను అనుసరించి పెంచిన నూతన రాగాంగ రాగములు మిక్కిలి శ్రావ్యముగాను ఉన్నత ప్రత్యేక రాగ రస భావ రూపములను గలవిగా ఏర్పడి నది నిదర్శనము. ఈ 72 రాగాంగ రాగ పట్టికలో పూర్వ ప్రసిద్ధ 18 మేళములును, ఇతర ప్రసిద్ధ ముఖ్యమైన రక్తి రాగములును జేరి యుండెను. వెంకటమఖి కాలమునకు అప్రసిద్ధ మేళములకును, ఇతర రాగములకును పూర్వులు అమర్చిన మూర్ఛనలను ఏ మార్పును వెంకటమఖి చేయలేదు. అతను కల్పించిన 72 మేళములలో 42 మేళములు వివాది దోష స్వరములు గలవిగా (వాటిలో 7 మేళములు పూర్వ ప్రసిద్ధ 18 మేళములలోనివి) నుండినను వానికి కల్పించిన మూర్ఛనల వల్ల అవి కూడా ఇంపైన రాగ రూపములను బొందినవి. ఉదా:—36 వ రాగాంగ రాగము, చలనాట, 39 వ రాగాంగరాగము, ధాళి వరాళి పైన వివరించి నట్లు 72 సప్తకములకు ఉత్త సంజ్ఞ చక్ర నామములును, 6 సంజ్ఞ సంకేతాక్షరములు ఇచ్చిన వెనుక ఈ 72 రాగాంగ రాగములను జనక రాగములుగా భావించి వానికి నామములను చాతుర్యముగా కల్పించెను. అనగా ఆ నామములను జూచిన మాత్రమే ఈ రాగాంగ రాగము ఉన్నవ రాగాంగ రాగమని సులభముగా తెలియును ఇది పెట్టిన పేరి నామములలో మొదటి రెండు అక్షరములు కటపయాది సూత్రప్రకారము ఏదని అనుసరించి అమర్చియుండుటవల్ల ఆ రెండు అక్షరములకు రాగాంగ రాగము యొక్క క్రమ సంఖ్యను గ్రహింప వచ్చును. కొన్ని నామములకు ముందు రెండు కటపయాది అక్షరమును చేర్పవలసి యుండెను.

వెంకటమఖి మొదటి మేళమునకు మాత్రము రెండు రాగాంగ రాగముల ఏర్పరచెను అవి ముఖారి (పూర్వ ప్రసిద్ధ 18 మేళములలో మొదటిది)యు కనకాంబరియు నగును. ఈ రెండు రాగాంగ రాగములను ఒకే రాగ స్వరూపముల గలవిగా చెప్పెను, ఆ రెండింటికి రెండు రాగాంగ లక్షణ గీతములు రచియించెను రెండింటి లోను ఆ మొదటి రాగాంగ రాగముయొక్క లక్షణమును వివరించిరి. 72 వ రాగాంగ రాగమునకు వెంకటమఖి రసమంజరి అను పేరు పెట్టెను. వెనుక రాగాంగ రాగ పద్ధతిని మనము మొదటి మేళము ఆరి అంబరి— 72 వ మేళము మంజరి పద్ధతి యన వచ్చును.

(8) వెంకటమఖి పూర్వ ప్రసిద్ధ 18 మేళములను చక్కగా పరిశీలించి, వాటిని తన 72 రాగాంగ రాగముల పట్టికలో వాటికి అమర్చ బడిన మూర్ఛనలను మార్చక వానికి ముందుండిన నామములు కూడా అట్లే ఉంచుకొని, లేక కొన్నిటికి మాత్రము క్రొత్త నామమును కల్పించిన వివరమును ఈ క్రింది ఇవ్వబడియున్నవి.

I. ముఖారి : 1 వ మేళము కనకాంబరి అను పేరు ఇవ్వబడి నది. (ఈ మేళమును ఈ కాలములో కనకాంగి అందురు.) ఈ రాగాంగ రాగములో వచ్చు సప్త స్వరములును శుద్ధ స్వరములు. ఈ రాగాంగ రాగములకు మాత్రము వెంకటమఖి రెండు లక్షణ గీతములను రచించిరి.

ఒకటి కనకాంబరి లక్షణ గీతము—సూత్ర ఖండము గలిగి, దాని ఉపాంగ ఖండమందు దానియొక్క రాగాంగ రాగ పేరు (కనకాంబరి) చక్ర సంజ్ఞ పేరును, కటపయాది సంకేతాక్షరముల రెంటిని చూపింపబడియున్నది. రెండవ ముఖారి లక్షణ గీతము— ఉపాంగ ఖండమందు రాగాంగ రాగము పేరును చెప్పుటయే గాక ఒక ఉపాంగరాగము శుద్ధ సావేరి యని తెలిపియున్నది. ఇట్లు మొదటి మేళమునకు మాత్రము దాని లక్షణము దెలుపుటకు వెంకటమఖి రెండు లక్షణ గీతములు రచియించి రెండింటిని రాగాంగ రాగములని చెప్పెను.

II. సామవరాళి : 3 వ మేళము పేరును మార్చక కటపయాదులకుముందు రెండు అక్షరములు గా న తో గా న సామవరాళి యని పేరు గలిగినది. ఈ సామవరాళి సామవేదమునుండియే వచ్చినదని నమ్మ బడిన ప్రసిద్ధ రాగము. ఈ రాగాంగ రాగమునకు సాటిగా శుద్ధ మధ్యమమునకు బదులు వరాళిమధ్యము గల ఉత్తర మేళముల లోనిదియై 39 వ రాగాంగ రాగము ధాళి వరాళి యను వరాళియను నామమే గలది యైన ప్రసిద్ధమైన ఘన రాగము.

III. భూపాల : 8 వ మేళము : ప్రసిద్ధమైన ఔడవ రాగం. సప్త స్వరములు లేనందున ఈ రాగమునకు బదులు వెంకటమఖి ఈ మేళపు రాగాంగ రాగమునకు జ న తోడి యని పేరిడిరి. ఈ తోడి ఇందుస్థాని సంగీతములో భైరవి యనుపేరు గలిగి ఆ పద్ధతిలో ముఖ్యమైన ఒక ధాటు (మేళము)గా భావింప బడు చున్నది, వెంకటమఖి కాలమున ఈ

రాగము (క్రొత్తవి ఉత్తరమునుండి వచ్చి) వాడబడునందు వల్ల, ఈ తోడి వెంకటమఖి కొత్తగ రాగమని వర్ణించిరి. ఆహిరి పూర్వ మేళమును వెంకటమఖి తన 9వ మేళ రాగాంగ రాగమైన ధునిభిన్న షడ్జములో ఉపాంగ జన్యముగా చేర్చెను. మరియు ప్రసిద్ధ 8వ మేళ జన్య రాగములని చెప్పబడు దన్యాసి ఆహిరి, సుంట అను రాగములను 20వ మేళ రాగాంగరాగమైన నారీ రీతిగౌళ భాషాంగ జన్య రాగములని చెప్పియున్నారు.

IV. హెజ్జుజ్జి : 13వ మేళము : గేయ అను రెండు కటప యాది అక్షరములు చేర్చి పేరును సూర్యాకగేయ హెజ్జుజ్జి యని పేరు వ్రాసిరి.

V. వసంత భైరవి 14వ మేళము : దీనికి పేరు మార్పక వాటి అను రెండు కటపయాది అక్షరములను చేర్చి వాటి వసంత భైరవి అని పేరిచ్చిరి.

VI. గౌళ : 15వ మేళము . ప్రసిద్ధ 18 పూర్వ మేళములలో ముఖ్యమైన ఘనరాగము. ఈ రాగాంగ రాగమునకు వెంకటమఖి మాయా మాళవ గౌళ అని పేరు పెట్టిరి (మాయా = హరిద్వార్, గౌళ= బెంగాల్), ఈ రాగాంగ రాగము అనేక ఉపాంగ, భాషాంగ జన్యరాగము లకు జనక రాగము.

మా యా మా ళ వ గౌ ళ ము

(1) వెంకటమఖి కాలమునకు ముందే మాళవ గౌళ అను నొక రాగము ఉండెను. అదియే ఈ గౌళ మేళముగాని, ఈ మాయా మాళవ గౌళయేనా అని సందేహముగా నున్నది. ఏలయనిన గౌళ యని వచ్చు నామములు గల అన్ని రాగములకును గ్రహస్వరము నిషాదమని వెంకటమఖి చెప్పి యీ మాయా మాళవ గౌళ రాగాంగ రాగమునకు మాత్రము షడ్జ గ్రహ స్వరమని చెప్పియున్నారు.

(2) నాదరామక్రి (పేరు నాద నామ క్రియకాదు) ఈ రక్తి రాగము పురాతన కాలమునుండి 1వ మేళపు సప్త స్వరములను గలిగి ప్రసిద్ధమయినది. అన్యస్వరము ఏమి లేని ఉపాంగరాగము. కనుక ఈ నాదరామక్రికిని 15వ మేళమునకు రాగాంగ రాగముగ చెప్పియుండిన చాలా యుక్తముగా నుండును. మరియు ఈ నాద రామక్రి రాగమునకు సాటి అయిన శుద్ధ మధ్యమమునకు బదులు వరాళి (ప్రతి) మధ్యమము గల 51వ మేళము కూడా శుద్ధ రామక్రి (రెండును రామ క్రియే) కూడా చాలా ప్రసిద్ధమైనది.

(3) ఈ మాయామాళవ గౌళ రాగాంగ రాగమున గల స్వర ములలోనే సంగీత పితామహుడని కొనియాడబడు ఖ్యాతి జెందిన పురంధర విఠల దాసులు విద్యార్థులకు గాను స్వరావళి, అ వృత్తాలంకారములు, జంట వరుసలు కల్పించిరని నమ్మబడుచున్నది తెలిసినదే. అయినను అతను రచించిన వేలకొలది పదములలో (పదగళు) ఒక్కటైనను ఈ మాయా మాళవ గౌళలో రచించబడినట్లు కనబడలేదు. విద్యార్థులకై అతను రచించిన "కెరయ నీరను" "పదుమ నాభా", అతను రచించిన గీతములు రెండును మాయా మాళవ గౌళ రాగములో రచించక దానిలో ఉపాంగ జన్యరాగమైన మలహరి యను రాగములో రచించిరి.

(4) ఈమాయామాళవ గౌళ రాగాంగరాగములో వెంకటమఖి రచించిన లక్షణగీతమునకు [illegible] రామస్వామి దీక్షితులు వారి 108 రాళరాగమాలికలోని ఒక చరణము. ఈ మాయామాళవరాగములు (మొదటి గా) రచింపబడినట్లు కనబడుచున్నది. దీనికి పిమ్మట ముత్తుస్వామిదీక్షితులవారి 'శ్రీనాథాది గురుగుహో జయతి' అను గురుగుహ విభక్తి కృతి అతని మొదట సాహిత్యము మాయామాళవగౌళలో రచించిన రెండవ కృతియని చెప్పుచున్నారు.

7. భైరవి : 20వ మేళము. పూర్వప్రసిద్ధ మేళములలో నొకటి ముఖ్యమైనది. అయినను ఇది పంచశ్రుతిదైవతమును గలిగి భాషాంగ రాగము గనుక ఈ 20వ మేళమునకు భైరవిని చెప్పక, దానికి బదులుగా అతనికాలమున మిక్కిలి ప్రసిద్ధమైనదియు, ఘనరాగమైనదియు, ఈ 20వ మేళపు స్వరములు గలిగియుండిన రీతిగౌళరాగమును ఈ 20వ మేళమునకు రాగాంగ రాగముగ నేర్పరచి దానికి నారి అను రెండు కటపయాది అక్షరములు చేర్చి ఈ 20వ మేళపు రాగాంగరాగమును నారీ రీతిగౌళ అని పేరిడిరి. ఈరీతి గౌళకు కూడా నిషాదమే గ్రహ స్వరము.

సంగ్రహ చూడామణి

(1) సంగ్రహచూడామణి యను గ్రంథములకి ఈ రీతిగౌళ రాగమును 20వ మేళమందే జన్యముగా చేర్చియుండియు, ఆ చూడా మణి గ్రంథమునే ఈ కాలములో ఆధారముగా అనుసరింపబడుచున్నను ఈ కాలపు విద్వాంసులు ఈ రీతిగౌళకుగల శుద్ధ దైవతమునకుబదులు పంచశ్రుతి దైవతమును ఉత్తరాంగ ప్రయోగములన్నిటిలోను వాడి ఈ రీతిగౌళను భాషాంగముగా మార్చి అప్రయోగములలో ప్రచారమునకు వచ్చె వినిపించుచున్నారు. ఇట్లు పాడుట సంప్రదాయమునకు చాలా విరుద్ధము. ఈ వాడుక ఎట్లు వచ్చినదోయని వింతగా నున్నది.

(2) భైరవి స్వారమేళము యొక్క ముఖ్యత్వమును గమనించి వెంకటమఖి ఈ భాషాంగ భైరవికి కూడా సూత్ర ఖండముగల ఒకలక్షణ గీతమును రచించియున్నారు. దాని ఆభోగఖండమున దానిని భాషాంగ రాగమని చెప్పియున్నారు.

8. ఆహిరి : 21వ మేళము భైరవివలె ఈ ఆహిరి కూడా భాషాంగరాగము కాబట్టి, దీనికిబదులుగా ఈ 21వ మేళ రాగాంగరాగము నకు కిరణావళియని, పేరులోనే కటపయాది రెండు అక్షరములు గలదిగ, యాది రెండు అక్షరములు గలదిగా పేరుపెట్టిరి.

ఈఆహిరి రాగములో కూడా వెంకటమఖి ఒక సూత్ర ఖండము గల లక్షణ గీతమును రచించి దాని ఆభోగఖండమున ఈ రాగమును భాషాంగరాగమని చెప్పియున్నారు.

ఈ రాగమును వెంకటమఖి 20వ రాగాంగరాగమైన నారీ రీతి గౌళ యొక్క భాషాంగ జన్యరాగముల పట్టికలో చేర్చియున్నారు.

9. శ్రీరాగము 22వ మేళము : పురాతనకాలము నుండి మేళ ములన్నిటిలోను మిక్కిలి శ్రేష్ఠమయినదిగాను మొదటిదిగాను ఎంచబడు బడు ఘనరాగము. ఈ కారణముల వల్ల ఈ వెంకటమఖి ఈ శ్రీరాగమును 22వమేళ రాగాంగరాగముగా చేర్చిరి. ఈ పేరులోనే మొదటి రెండుఅక్షర ములు శ్రీ రా అమరియున్నవి.

(1) కాపి అను రక్తిరాగమును ఈ 22వ మేళమునకు రాగాంగ రాగముగా ఏర్పరచియుండిన చాలా యుక్తముగా యుండును. ఈ కాపి స్వల్పముగా భాషాంగత్వము గలదైనందున వేంకటమఖి దీనిని రాగాంగరాగముగా భావింపరైరి. ఈకాపి ఆకాలమున వాడబడినవిధమునకు, ఈ కాలపు ఖరహరప్రియకును, కొంచెము కూడా వ్యత్యాసములు లేక రెండును, ఒక రాగమనియే ఎంచవలసినదిగా నున్నవి.

(2) ఈ కాపి రాగము హిందూస్థాని సంగీతములో ముఖ్యమైన థాటుగా (మేళము) ఏర్పబడియున్నది కొంతకాలమునకు వెనుక దానిని మన దక్షిణ సంగీతములో రుద్రప్రియ యను నామముతో 22వ మేళమ జన్యముగా చేర్చబడినది. ఈ పేరుతో గల రుద్ర ఖరహర ప్రియయను పేరులో హర అను రెండును ఒకే అర్థము గలవిగా రెండు రాగములును ఒకటే రాగమని తోచునట్లుయున్నవి. కొంతకాలమువెనుక ఈ కాపిరాగము అంతరగాంధార, శుద్ధధైవత, కాకలి నిషాదములగు అన్యస్వరములు కలిగి చాలా భాషాంగత్వము చెంది చాలా ఇంపైన రాగ భావముతో ఈ కాలములో కూడా ప్రకాశించు చున్నది

(3) వేంకటమఖి ఈ కాపి రాగములో ఒక లక్ష్య గీతమును రచించి యున్నారు. ఆ గీతము పాడి చూచితే ఆ కాపి ఈకాలపు ఖరహరప్రియ రాగముగానే వినబడుచున్నది

10. కాంభోజి: 28వ మేళము : భైరవవలె ఈ కాంభోజి మిక్కిలి ప్రసిద్ధమైనది —) అయితే ఇది కాకలి నిషాదమును అన్యస్వరముగ గలదిగా భాషాంగ రాగమైనందున దీనిని రాగాంగరాగముగా దలచక దానికిబదులు కేదారగౌళ అను రక్తిరాగమును హరి అను రెండు కటపయాది ముందు అక్షరములను చేర్చి ఈ 28వ మేళమునకు హరి కేదార గౌళయని పేరు గల్పించిరి. దీని లక్షణ గీతములో కాంభోజిని భాషాంగఖండమున చేర్చియున్నది.

(1) వేంకటమఖి ఈ కాంభోజిరాగములో ఒక లక్షణ గీతముతో సూత్ర ఖండముతో సహా రచించి దాని ఆ భోగఖండమున ఈ రాగము భాషాంగరాగమని చెప్పియున్నారు.

(2) ఈ కాంభోజి ఉత్తర హిందూస్థాని సంగీతములో కాపివలె చాలా ముఖ్యమైన ఒక థాట (మేళము)గా వాడబడి ఖమ్మాజి అనుపేరు గలిగి, కొంచెము రాగభావమున కొంచెము మార్పుగలిగి కమాను అను పేరుతో ఈ కాలమున దక్షిణమున చాలా ప్రసిద్ధముగాను రక్తి రాగముగాను కొంతకాలము హరి కాంభోజి అను 28వ మేళకర్త రాగమునకు కొంచెమును ఏ వ్యత్యాసము రాగభావములకి లేనిదియై యుండి, పిదప చాలా భాషాంగత్వమును చెంది ఈ కాలములో పాడబడు చున్నది.

11. శంకరాభరణము : 29వ మేళము: ధీర అను రెండు కటపయాది అక్షరములను ఈ రాగాంగరాగమునకు ధీర శంకరాభరణమని పేరును మార్చకయుంచిరి. ఈ 29వ మేళములోని స్వరసప్తకములను హిందుస్థాని సంగీతములో శుద్ధ స్వరములని చెప్పబడుచున్నవి. **Occidental** (పశ్చిమ) సంగీతపద్ధతిలో ఈ 29వ మేళపు ప్రక్రియున్న సప్తకములను **"Natural Scale"** అనియు, **"Scale of just intonation** అనియు, **"Major Scale"** అనియు వారు వారు రెండు మూడు పేళములో ముఖ్యమైనదిగా వాడుచున్నారు,

12. సామంత : 30వ మేళము : ఈ సామంతమేళము శుద్ధ మైన స్వర సప్తకమును గలది అయినను దీని రాగభావమునకును శంకరా భరణమునకును రాగాభావము ఒక విధముగానే యుండుట గమనించి శంకరాభరణముకాని అర్థమే గల నాగా భరణమని ఈ 30వ మేళమునకు రాగాంగరాగనామమును వేంకటమఖి పేరును పెట్టిరి. ఈ పేరులోని మొదటి రెండు అక్షరములు కటపయాది సంఖ్యను అనుసరించి యుండుట చేత తెల్లము

13. దేశాక్షి . 35వ మేళము : దీనికి శూలిని అను మరొక పేరు కలదు. ఈ మేళమునకు వేంకటమఖి దేశాక్షి అను పేరును మార్చక శైల అను కటపయాది రెండు అక్షరములు చేసి శైల దేశాక్షి అని పేరు వ్రాసిరి.

14. నాట . 36వ మేళము : పురాతన కాలము నుండి చాలా ప్రసిద్ధమయిన, గాన ప్రారంభములో ముఖ్యముగా పాడదగిన ఘన రాగములలో మొదటి ఘనరాగము. పూర్వాంగము ఉత్తరాంగము రెండింటిలోను వివాదిదోష స్వరములు గలిగియు దీనికి ఆదికాలముననే అమర్చబడిన మూర్ఛన ప్రకారము పాడిన వివాదిదోషము బొత్తిగా తొలగబడి ఉన్నతమైన రాగభావపూరితమై వెలయును. ఈ మేళపు పేరును మార్చక చలి అను కటపయాది రెండు అక్షరములను చేర్చి చలి నాట అని రాగాంగ రాగమునకు పేరును వేంకటమఖి వ్రాసిరి. త్యాగయ్యగారు తాము రచించిన పంచరత్న కృతులలో మొదటిదియైన "జగదానంద కారక" అను కృతిని ఈనాట రాగములో పూర్వకాలమున దానికి అమర్చబడిన మూర్ఛన ప్రకారమే ధాతువును అమర్చియుండుట గమనింప వలెను.

15. శుద్ధవరాళి: 39 వ మేళము నాటవలె ఈ వరాళి కూడా పురాతనకాలము నుండి ప్రసిద్ధిగా పాడబడు ఘనరాగము. పూర్వాంగములో వివాది దోషమును గలది అయినను దానికి అమర్చబడిన మూర్ఛన పాడిన వివాదిదోషము తొలగింపబడి ఎక్కువరాగము భావ పూరితమై మన సంగీతము వెలుగు చున్నది. ఈ రాగమునకు ఏర్పడిన మూర్ఛనప్రకారమే ధాతువును అమర్చి త్యాగయ్య తన పంచరత్న కృతులలో ఒకటియైన "కన కన రుచిరా" అను కృతి రచించియున్నారు.

ఈ వరాళి మేళమునకు ఝాలి వరాళియని పేరును మార్చక ఝాలి అను కటపయాది అక్షరములతో వేంకటమఖి పేరిడిరి.

ఈ వరాళికి సరియైన ప్రతిమధ్యమమునకు బదులు శుద్ధమధ్యమమునుగల రాగాంగరాగము 3 వ దైన గానసామవరాళి. ఇవి రెండు వరాళి అను పేరును గలవిగా యుండుట గమనింపవలెను.

16. పంతువరాళి : 45వ మేళము : ఇదియు ఇంకొక వరాళియే. దీనికిని పేరును మార్చక వేంకటమఖి శివ అను రెండు కటపయాది అక్షరములను చేర్చి శివ పంతువరాళి యని దీనికి రాగాంగరాగ పేరును వ్రాసిరి.

17. శుద్ధరామక్రియ : 51వ మేళము : 15వ మేళములో జన్యముగా చెప్పబడు నాదరామక్రియ దీనికి ప్రతి మధ్యమునకు బదులు శుద్ధ మధ్యమమును గలదిగా మొందే చూపబడియున్నది. ఈ రామక్రియ మేళమునకు వేంకటమఖి పేరును మార్చక కాశీ అను కటపయాది రెండు అక్షరములను చేర్చి కాశీ రామక్రియ అని పేరిడిరి.

18. కల్యాణి : 65వ మేళము : వెంకటమఖి కాలమునకు కొంచెము ముందుగా ఉత్తరము నుండి వచ్చి ఇప్పటి ప్రసిద్ధమైన భక్తిరాగము. దీనికి పేరును మార్చక శాంత అను రెండు కటపయాది అక్షరములు చేర్చి శాంత కల్యాణి అని పేరును వ్రాసిరి.

హిందూస్తానీ సంగీత పద్ధతిలో ఈ రాగమునకు సమముగా ఇమన్ అనుపేరుతో ఒక మేళముగా (ధాట) అని వాడబడుచున్నది. ఈ పేర ఇమన్ అనుట గమనించితే ఈ రాగము అరేబియా దేశము నుండి మన దేశమునకువచ్చి ఉత్తరదేశసంగీతములో ప్రసిద్ధమై దక్షిణమునకు వచ్చి ఇప్పటను చాలా ముఖ్యమైన రక్తిరాగమైనది తెలియవచ్చుచున్నది. ఈ ఇమన్ అను (ఉత్తర) రాగమును ఇమ్న కల్యాణియను పేరుతో తన 65 వ మేళ రాగాంగరాగ శాంతకల్యాణి లక్షణ గీతమున భాషాంగి ఖండమందు వెంకటమఖి చేర్చియున్నారు. ఈ ఇమ్న కల్యాణియే ఈ కాలములో యమునా కల్యాణి అను పేరు గలిగిన దయినది.

19. సింహారవ : 58 వ మేళము : ఇది పూర్వ ప్రసిద్ధ మేళములో చేరినది కాదు. ముందుగానే, అనగా 72 మేళములను కల్పించుటకు ముందుగానే, వెంకటమఖి సింహారవమను ఈ రాగమును కల్పించి యుండిరి. దానినే ఇప్పుడు 58 వ రాగాంగరాగముగా జేర్చి దేశి అను కటపయాది అక్షరములతో దేశి సింహారవమని పేరును వ్రాసిరి.

(ఎ) పైన వివరించిన పూర్వ ప్రసిద్ధ మేళములలో వివాది దోషములు గల 6 మేళములు:— (1) శుద్ధముఖారి, (2) సామవరాళి, (3) హెజ్జుజ్జి, (4) దేశాక్షి, (5) నాట, (6) వరాళి. ఈ ఆరు మేళములను పురాతన కాలమునుండి ప్రసిద్ధియై నాటి వివాది దోషములను హరించునట్లు వాటికి ఏర్పరుపబడిన మూర్ఛనల ప్రకారము అవి వాడబడు మండుట ముఖ్యముగా గమనింపవలసిన విషయము. వెంకటమఖి ఈ రాగముల మూర్ఛనలను ఏ విధమైన మార్పును చేయక వానిని రాగాంగరాగములుగా తన 72 పట్టికలో చేర్చు కొనిరి

(బి) ఈ 19 పూర్వ మేళముల నగమనించిన పిదప 72 మేళములలో మిగిలిన ఇతర 53 మేళములకు వాటికి ఉచితమైన వాటిరాగ భావము చక్కగా ప్రకాశించు నట్లును నాటిలో వివాది దోషమేళములోను వివాది దోషమును హరించునట్లును తగిన మూర్ఛనలను కల్పించి కటపయాది రెండు అక్షరములతో గూడిన పేళ్లను వాటికి వ్రాసెను.

ముఖ్యముగా అతను గమనించినది ఆ రాగాంగములు సప్తస్వరములను గలవిగా యుంచవలెనను విధి. ఇట్లు అతను కల్పించిన మొత్తపు 72 రాగాంగముల మూర్ఛనలను 4 విధములు :— అవి (1) సంపూర్ణము, (2) షాడవ సంపూర్ణము, ఉదా:—3వ మేళము, (3) వోడవ సంపూర్ణము, ఉదా:— 1వ మేళము, (4) వక్రి సంపూర్ణము, ఉదా:—10వ మేళము.

(సి) జన్యరాగములు:— వెంకటమఖి కల్పించిన ఈ రాగాంగ రాగములు 72 గాక వేరు సంఖ్యలేనివి ఎన్నో వాడుకలో గల వానికి వానిలో వచ్చు స్వరములును, వాని ముఖ్యసంచార ప్రయోగ క్రమములకు చక్కగా గమనించి చూచి వానికి తగిన మూర్ఛనలను కల్పించి ఈ రాగాంగ జనక రాగములలో జన్యరాగములుగా అమర్చిరి. ఈరెండు విధములు (1) ఉపాంగ రాగము అనగా తన జనకమేళమందు గల స్వరభేదములను మాత్రము గలిగి ప్రకాశించునవి, (2) భాషాంగములు ; అనగా పూర్వము నుండి వాడబడిన ప్రకారము ఒకటి లేక రెండు తన జనకమేళమందు లేని అన్యస్వరములు వచ్చు సంచార ప్రయోగములచేత ప్రకాశించునవి.

జన్యరాగములు లక్షముల కొలది రాగాంగజనకరాగములకు జన్యములుగా కల్పించ వచ్చుననియు, అయితే అట్లు కల్పింపబడినవి అన్నియు రాగరస భావము గలవి కానేరవనియు, ఆ రాగములు గీత రాయ ఆలాప ప్రబంధములలో ఉపయోగించుటకు అర్హతలేనివి యని వెంకటమఖి దృఢముగా చెప్పియున్నారు.

9. (ఎ) వెంకటమఖి తాను కల్పించిన 72 రాగాంగ రాగములను వానిలో జన్యరాగములుగా జెప్పబడిన ఇతర రాగములను వాని రాగరస భావ రూపములు చక్కగా వివరముగా నెరిగించుటకై ఒక్కొక్క రాగాంగరాగమునకు (1) లక్షణగీతమును, జన్యరాగమునకునుకాని ఉపాంగ లేక భాషాంగ రూపములు బాగుగాను తేటగాను తెలియునట్లు (2) లక్ష్య గీతములును, (3) రాగసంచార ప్రయోగములు విశదపరచు తానములును, (4) కొన్ని ప్రబంధములును రచించిరి

1. గీతములు : వెంకటమఖి కాలములో మొదటి ముఖ్యత్వము గల ప్రబంధముగా నుండి చతుర్దండి ప్రకాశికలో మొదటి ముఖ్యమైన దండిగా ఎంచబడినందున వెంకటమఖి ముఖ్యముగా రచించినవి గీతములు. ఈ గీతములలో :—

(1) మాతు : (అనగా సాహిత్యము) సంస్కృతభావమైన ప్రాకృతాది భాషాపదములును, ఆభోగఖండ మాతువులలో అర్థములు లేని అ ఆ, ఇయ, లియ, లంఖోఇయ, అరే అను శబ్దములు గలిగి, మన దేశములో గల ముఖ్యమైన అన్ని క్షేత్రదైవత స్తుతిగా వ్రాయబడినవి.

(2) ధాతు : (అనగా వర్ణమెట్టు) : గీతము మూడు ఖండములు (అంగములు) గలవి. అంతరి అను ఖండముగల గీతములలో దానియొక్క ఉద్గ్రాహ (మొదటి) ఖండమును పాడిన వెనుకను, ఆభోగఖండము లేక ఖండములను పాడిన పిదపయు అంతరిని పాడి గీతమును ముగించ వలెను. అంతరి లేని గీతములను వాని ఉద్గ్రాహ ఖండమును పాడిన వెనుకను, ఆభోగఖండములను పాడిన వెనుకను, ఉద్గ్రాహ ఖండమునే పాడి దానిలో అమర్చబడిన ధ్రువ (నిలుపు) మునందు గీతమును నిలుప వలెను. కొన్ని గీతములలో తన అంకితము చూపించుటకు గాను రెండవ ఆభోగఖండము కల్పించి యున్నారు.

పూర్వము నుండి సంప్రదాయముగా వాడబడు ప్రసిద్ధమైన సప్తతాళములలోనే ఈ గీతములను వెంకటమఖి రచించిరి. వాటిలో ఏకతాళము యొక్క విస్తరింపే ఝంపట తాళము అనగా ఈకాలపు ఆదితాళముగా మార్చబడ గలదు. కొన్ని గీతములు రగణమధ్యమను మధ్య తాళ విస్తరించిన రూపముగల తాళములో గనబడుచున్నవి.

(బి) వెంకటమఖిచే రచింపబడిన లక్ష్యములు :—

1. రాగాంగరాగ లక్షణగీతము :— ఈ గీతమునకు గల మాతువు (సాహిత్యము)లో తాను కల్పించిన 72 రాగాంగరాగముల పేళ్లను, అవి వచ్చు చక్రముల సంజ్ఞ పేళ్లను, వాటి కటపయాది సంకేతాక్షరములను బహు చమత్కారముగా ఈ గీతము 15వ రాగాంగరాగము మాయా మాళవ గౌళములో జన్యమైన గుండక్రియ రాగములో రచింపబడినది.

2. లక్షణగీతములు :— 72 రాగాంగరాగములకును వాని ప్రత్యేక లక్షణ రూపములు వివరముగా తెలియుటకై వీనికి అమర్చిన మూర్చన లను దప్పక 72 లక్షణ గీతములు రచింప బడెను. ఈ గీతముల అంగ ములు :—

(మొదటిది) సూత్రఖండము. (ఇది ఉద్గ్రాహఖండమే). దీని మాతువులో ఒక్కొక్క అవర్తపు మొదటి అక్షరములను వరుసక్రమ ముగా తన జనకమేళ క్రమసప్తక స్వరాక్షరములుగా తేలునట్లు మిక్కిలి చాతుర్యముగా రచింప బడినది.

(రెండవది) ఉపాంగఖండము. (ఇది ఆభోగఖండమే) :— దీని మాతువులో రాగాంగరాగముల పేరును, దాని చక్ర సంజ్ఞానామమును, ఆ రాగాంగరాగము యొక్క సంఖ్య తెలుపు కటపయాది సంజ్ఞ 2 అక్షర ములను అమర్చబడినది. ఇదిగాక ఉపాంగ జన్యరాగములుండిన వాని పేళ్లను ఈ ఖండములోనే ఇమిడింప బడియున్నది.

(మూడవది భాషాంగ ఖండము (ఇది మరొక ఆభోగఖండము) దీని మాతువులో భాషాంగజన్య రాగముల పేళ్లను చేర్చి యివ్వబడియున్నవి. భాషాంగ జన్యరాగములు గల రాగాంగరాగ లక్షణ గీతములకు మాత్రమే ఈ భాషాంగఖండమున గలదు.

(1) 53వ మేళమైన గమకక్రియ రాగాంగరాగమునకు అమర్చ బడిన ధాతువునకు వెంకటమఖి రెండు మాతువులను కనుపించియున్నారు. మొదటి మాతువు లక్షణ గీతమునకు కావలసిన సూత్రఖండమును గలది. రెండవ మాతువులో ఈ రాగమును రాగాంగరాగమని చెప్పక దానిని పేరున గమకక్రియ అని మాత్రము అనిపించియున్నారు 72 మేళ ములను గల్పించుటకై ముందే ఈ గమకక్రియ రాగము ప్రసిద్ధముగా ఉండుటబట్టి బహుశా ఈ గీతమును ఈ రెండవ మాతువుతో వెంకట మఖి బహుశా రచించియుండవలెనని విదితము.

(2) రాగాంగరాగములలో చేర్చబడని ప్రసిద్ధ పూర్వ మేళము లలో కొన్నిటికి వెంకటమఖి లక్షణగీతములు, అనగా సూత్ర ఖండములు గలవిగా, రచించియున్నారు. ఇవి భైరవి, ఆహరి, కాంభోజి అను మూడు భాషాంగరాగములు. వానికి లక్షణగీతములోని ఆభోగ ఖండమందు భాషాంగ రాగములని రచించియున్నారు. ఈ మూడును క్రమముగా 20, 21 28వ మేళములోని భాషాంగ జన్యరాగములు.

(3) ఇదిగాక వెంకటమఖి సౌరాష్ట్ర అను 15వ మేళములోని భాషాంగజన్యరాగమును చాలాముఖ్యముగా దలచి దానికి గూడా ఒక లక్షణ గీతము సూత్ర ఖండముతోసహా రచించియున్నారు. దీనిసూత్ర ఖండపు మాతువులో 15 వ మేళపు క్రమస్వరసప్తక స్వరాక్షరములుగా తెలియు నట్లు రచించియున్నారు.

శ్రీ సుబ్బరామదీక్షితులు ఈ భాషాంగరాగమైన సౌరాష్ట్రలోని అన్యస్వరములైన పంచశ్రుతి ధైవతమును, కైశికినిషాదమును ఈ గీత మందు అవి వచ్చుచోట్లను విశదముగా ఆంగ్లేయ గురుతులతో వానిని చూపించియున్నారు.

(4) సారంగ అనురాగమును అతి ముఖ్యముగా నెంచి దానిని ఒక ప్రత్యేక 72 మేళములలో చేర్చలేని మేళముగా భావించి ఒకలక్షణ గీతము రచించియున్నారు. దీని వివరము క్రింద విశదపరచెదను.

3. జన్యరాగములన్నిటికిని వారి రాగాంగముల వివరించి చూపిం చుటకై వెంకటమఖి వారి లక్షణములు రచించియున్నారు. కొన్ని గీతములలో రెండవ ఆభోగ ఖండము రచించి తన అంకితములను దెలిపి యున్నారు. ఈ అంకితములలో తనపేరుగాక, తనతండ్రి పేరు, తల్లిపేరు కూడా ఇమిడించి రచించియున్నారు.

72 మేళములకుపై ఎక్కువ 120 సంఖ్యల మేళముల కల్పన సాధ్యము :

(ఎ) సారంగమేళము

1. వెంకటమఖి సారంగరాగమును 65వ రాగాంగరాగమైన శాంత కల్యాణిలో భాషాంగరాగముగా చెప్పి శాంత కల్యాణి యొక్క లక్షణ గీతములోని భాషాంగఖండమందు దానిని పేరును చేర్చక విడిచిపెట్టెను. దీనికి కారణము ఈ సారంగరాగమును 72 మేళములలో జేర్చరాని ఒక ప్రత్యేకత మేళమని దలచినందువల్ల యుండవలెననుటకు సందేహమే లేదు.

2. ఈ సారంగ రాగమునకు (మేళమునకు) రచించిన లక్షణగీత ములో ముందు సూత్ర ఖండనమున తెలుపబడిన క్రమస్వర సప్తక స్వరా క్షరములు శాంతకల్యాణికి గల స్వరసప్తకమునకు కొంచెము వ్యత్యాసము ముగా నున్నది. అనగా:— 65వ మేళరాగాంగరాగ శాంతకల్యాణి స్వర సప్తకము. . . స రి గు మి ప ది ను, సారంగమేళపు స్వరసప్తకము. . . స రి గె మి ప ధు ను.

ఈ గె అను వికృతిగాంధారము వెంకటమఖి స్థాపించిన స్థాయి లోని 16 స్వరములలో లేనిది. అనగా గ గి గు అను మూడు గాంధారము లపై గె అను గాంధారము శుద్ధమధ్యమస్వర స్థానములో శుద్ధమధ్యమ స్వర ధ్వనితో వినబడును. వెంకటమఖి ఈ సారంగరాగమునకు వ్రాసిన లక్షణ శ్లోకములో ఈ గె అను స్వరమును ప్రత్యేకముగా శుద్ధమధ్యమ గాంధార మనుపేరు గలదిగా చెప్పియున్నారు. ఈ వివరములను గమనిం చితే సారంగ అనురాగము వెంకటమఖి కాలములో ఏ రాగభావము గలదిగా ఎట్లు పాడబడి వచ్చినదని తెలబడును. తులజమహారాజు కూడా తన "సంగీత సారామృత"మను గ్రంథములో ఈ రాగమును సారంగమేళమని జెప్పి దానికి గల స్వరసప్తకమును వెంకటమఖి చెప్పిన విధముగానే ఇచ్చియు న్నారు. ఈ సారంగరాగమును హిందూస్తాని సంగీత పద్ధతిలో బడ్ సారంగ్ అని ఈ కాలములో కూడా వాడుచు దానిలో వచ్చు స్వరములలో రెండు మధ్యమములను (కోమల మను, తీవ్ర మిను) రెండు నిషాదము లను (కోమల నిను తీవ్ర ను) కనుపించి యున్నారు.

3. (1) బృందావన సారంగ లేక బృందావని (షాడవరాగము— వరాళి మధ్యమవర్జము) రాగమును, మధ్యమాది సారంగ (సురాగము— మధ్యమావతి — ఔడవరాగము— మధ్యమమును గ్రహ స్వరముగా గలది— వరాళి మధ్యమమును కాకలి నిషాదములను రెండు వర్జనములు) ఈ రెండు రాగములను వెంకటమఖి సారంగమేళములో జన్యరాగములని ఎంచి తన పట్టికలో సారంగ మేళము లేనందున, ఈ రెండు రాగములను 22వ మేళ రాగాంగరాగమైన శ్రీరాగ జనకరాగములో భాషాంగ జన్యరాగములుగా జేర్చి శ్రీరాగ లక్షణ గీతములోని భాషాంగ ఖండమునందు చెప్పియున్నారు.

(2) ఈ కాలములో విద్వాంసులు కొందరు బృందావని రాగ మును [illegible] అను [illegible] రాగముగ పాడుచున్నారు.

ఇట్లు రీతి గౌళరాగము 23వ మేళమగు గౌరీ మనో హరి జన్యమైన లవంతిక అను రాగమగును. అటుగా ఈ లవంతిక రాగమును బృందావని అని పాడుచున్నారు.

(3) ఈ సారంగ మేళమునకు జన్యములుగా చెప్పగలిగిన కొన్ని గలవు. (ఇప్పటి సంగీత గ్రంథములలో వానిని వానిలో వచ్చు స్వరములను బట్టి వానికి తగినటు జనకమేళములను చెప్పబడియున్నది). వాటిలో హంసానంది అనురాగమొకటని చెప్పవచ్చును. ఈ హంసానందిని 60వ మేళకర్త నీతిమతి జన్యమని చెప్పుదురు ఈ హంసానంది రాగమును కూడా దానిలో రావలసిన షట్శ్రుతి ధైవతమును బొత్తిగా వర్జించి షాడవత్వమును మార్చి షాడవ రాగముగా మార్చి వరట అను రాగముగా పాడుచున్నారు. ఈ వరట రాగము 59వ మేళకర్తలో జన్యరాగముగా తెలుపబడియున్నది.

(బి) 1. గ, గి గు అను మూడు గాంధారములు గాక నాల్గవ గె అను గాంధారము మధ్యమ స్థానములో ఆమధ్య మధ్యమ స్వరధ్వనితో గలదని చూచితిమి

2. దీని ప్రకారము మధ్యమ స్వరస్థానమునకు క్రింది స్వరస్థానమైన అంతరగాంధారమును అంతర గాంధార ఋషభమను పేరుతో నాల్గవ ఋషభ వికృతి స్వరముగా ఎంచవచ్చుననుట నిదర్శనము అనగా మనకు ర, రి, రు, రె, అను నాలుగు ఋషభములు లభించినవి.

3. ఈ విధముగానే మధ్యమములు కూడా నాలుగు విధములు గల విగా, మ, మి, ము, మె అని చెప్పవచ్చును. వీటిలో శుద్ధమధ్యమమును ము అనియు వరాళిమధ్యమమును మె అనియు వ్రాసి అంతర గాంధార స్థానములో దోచు మధ్యమమును మి అనియు, సాధారణ గాంధార స్వర స్థానమునందు వచ్చు మధ్యమమును మ అనియు మార్చి వ్రాయుట యుక్తము.

4. పూర్వాంగములో షడ్జ పంచముల నడుమగల 6 స్వరస్థానము లలో ఈ నాలుగు విధములైన ఋషభగాంధార మధ్యములను అవి గలుగువిధమును, వానికివ్వబడిన క్రొత్తనామములును, వాని కిప్పుడు క్రొత్తగా ఇవ్వబడిన స్వరాక్షరములను విశదముగా ఈ క్రింది వ్రాసియున్నాము:—

షడ్జము (వాది)

పూర్వాంగము 1) మొదటి స్వరస్థానము. . .ర అనుశుద్ధ ఋషభము,

2) రెండవ స్వరస్థానము... .రి అనుపంచశ్రుతిఋషభము

గ అను శుద్ధగంధారము,

3) మూడవ స్వరస్థానము....రు అను షట్శ్రుతిఋషభము

గి అను సాధారణగాంధారము

మ అను సాధారణగాంధార మధ్యమము,

4) నాల్గవ స్వరస్థానము... . .రె అనుఅంతర గాంధార ఋషభము,

గు అను అంతర గాంధారము

మి అను అంతర గాంధార మధ్యమము

5) ఐదవ స్వరస్థానము. . . .గె అను శుద్ధమధ్యమ గాంధారము.

ము అను శుద్ధమధ్యమము,

6) ఆరవ స్వరస్థానము. . . .మె అను వరాళి మధ్యమము

పంచమము (సంవాది)

(ఉత్తరాంగమున గల ధైవత నిషాదములలో ఏ మార్పును లేవు)


(సి) ఇట్లు మనకు లభించిన ఈ ఋషభ, గాంధార, మధ్యమములను వానిభేదముల మూలముగా గణితము మూలముగా ఋషభగాంధార మధ్యమ ప్రస్తారములు 20 దొరుకును. ఈ 20 ప్రస్తారములను క్రింద చూపించబడినవి.

1. ర,గ,మ, 2.ర,గ,మి, 3.ర,గ,ము, 4.ర,గ,మె, 5. ర,గి,మ, 6 ర,గి,ము, 7 ర,గి,మె 8.ర,గు,ము, 9 ర,గు,మె, 10 ర,గె,మె, 11.రి,గి,మి, 12.రి,గి,ము, 13.రి,గి,మె 14. రి,గు,ము, 15.రి,గు,మె, 16 రి.గె.మె, 17. రు. గు, ము 18.రు, గు,మె. 19.రు,గె,మె, 20.రె,గె,మె

వెంకటమఖి తన పూర్వాంగములోని ప్రస్తారములను చక్రము లనియు వానిని ఉత్తరాంగములోని ధైవత నిషాదముల ప్రస్తారము లతో గుణించి 72 మేళముల కల్పించిన విధముగానే పైన మనకు లభ్యమైన 20 ప్రస్తారములను 20 చక్రములుగా భావించి ఒక్కొక్క చక్రమును ఉత్తరాంగ ధైవత నిషాదములను 6 ప్రస్తారములచే గుణించితే మనకు 20 × 6 అనగా120 మేళములు సాధింపనగును. అనగా72 మేళ ములకు అధికముగా 48 మేళములు కల్పింపబడినవి. ఈ 120 మేళము లలో వివాది దోషము గలవి 88 (72 మేళములో అవి 40). ఈ 120 మేళముల పద్ధతిలో సారంగమేళము 16 వ చక్రములో 6 వ మేళ ముగా కానవచ్చును. దాని సప్తక్రమ స్వరములు సరిగెమె ప ధున. అవి వెంకటమఖి యొక్క సారంగ రాగ లక్షణ గీత సూత్ర ఖండమున ఇచ్చిన ప్రకారముండుట తెలియుచున్నది.

(డి) మధ్యమ గ్రామమందును ఈ 120 మేళము లుండుట చూడ వచ్చును. ఈ మధ్యగ్రామమునందు, షడ్జగ్రామమువలె గాక, పూర్వాం గము షడ్జము మొదలు మధ్యమమువరకు సరిగమ అను నాలుగు స్వర ములు గలదిగా(Tetrachord)ను ఉత్తరాంగము మధ్యమమునుండి తార షడ్జము వరకును పధనిస అను5 స్వరములు(Upper Pentachord) అనగా షడ్జగ్రామపు పూర్వాంగ ఉత్తరాంగములు తలక్రిందుగా మారి యున్నవి. ఈ మార్పువల్ల ఈ మధ్యగ్రామమున (acoustics) విధుల ప్రకారము షడ్జ మధ్యమ రెండు స్వరములును వాటి ప్రకృతి గుణ ముల వల్ల, మధ్యమము వాదిత్వమును పొంది రెండు చివరలనుండు షడ్జములు మధ్యమమునకు సంవాదిగా వినబడును. అనగా షడ్జగ్రామ ములో షడ్జము వాది స్వరము, పంచమము సంవాది స్వరము, మధ్యమ గ్రామములో మధ్యమము వాదిస్వరము, షడ్జము సంవాది స్వరము. ఈ వాది మధ్యమము ఈ గ్రామములో పాడబడునప్పుడు గానము మొత్తమును 2 స్వర శ్రుతులు (2½ tons) ఎక్కువ గలది వల్ల మనకు తోచును.

ఈ షడ్జగ్రామ స్థాయిని ఈ క్రింది పటముతో చూపవచ్చుచున్నది.—



ఈ మధ్యమ గ్రామములో కూడా షడ్జగ్రామమున వలె 120 మేళములు లభింపగలవని సులభముగా గానవచ్చును. ఈ గ్రామము లోని 120 మేళముల షడ్జగ్రామపు 120 మేళములందు వలెనే యుండును. అయితే ఈ గ్రామములో 6 చక్రములలో ఒక్కొక్క దానిలోను 20 మేళములుగ వచ్చును.

1932 లో 72 మేళములకు ఎక్కువగా 36 ద్వితీయ మేళములు గలుగునని చెప్పియుంటిని. ఆ 36 మేళములను ఈ 120 మేళములలో చేరినవిగా వ్రాసి వచ్చును.

(4) ఇట్లు మనకు లభించిన ఈ 120 మేళములన్నియును (ముఖ్యముగా వాటిలో వివాది దోషముగల మేళములు) వెంకటమఖి అభిప్రాయ పడినట్లు, అవి ఉత్త క్రమ స్వర సప్తక ఆరోహణ అవరోహణ రూపము గలిగినందున రాగములు కానేరవు వెంకటమఖి చేసినట్లు ఈ 48 క్రొత్త మేళములను బాగుగా పరిశీలించి వానికి తగిన రాగ భావ రూపములు గలిగించునట్లు మూర్ఛనలను కల్పించి అట్లు దొరకు క్రొత్త రాగాంగ రాగములుగా ఈ మేళములను మార్చవలెను ఇట్లు చేసిన సంగీత లక్ష్యమార్గము ఇంకను ఎక్కువగా వృద్ధిపొంది ప్రకాశించును

11 సంగ్రహచూడామణి వర్ణ రాగములు, లేక మేళకర్త రాగములు:—

(ఎ) "సంగ్రహచూడామణి" అను సంగీత గ్రంథము— గ్రంథకర్త గోవిందాచార్యులు సుమారు 150 సంవత్సరములకు మునుపు రచింపబడినదిగ తెలియ వచ్చుచున్నది. ఆంధ్ర వైష్ణవుడైన ఈ గోవిందాచార్యులు తంజపురిని ఏలిన కడపటి మహారాష్ట్ర రాజైన శరభోజి మహారాజు సంస్థానపు విద్వాంసులలో ముఖ్యుడుగా నుండెను. ఈ సంగ్రహ చూడామణిలో వర్ణింపబడిన సంగీత లక్షణము ప్రకారమే తర్వాతి సంగీత లక్షజ్ఞులు అనుసరించుచున్నారు ఈ గ్రంథములో వెంకటమఖి కల్పించిన 72 రాగాంగ రాగములను జన్య రాగములుగా భావింపబడి, వానికి సరియైన 72 మేళములను అనగా 72 క్రమ సంపూర్ణ స్వర సప్తక ఆరోహణ అవరోహణములను (Scales) 72 మేళకర్త రాగములుగా లేక కర్త రాగములుగా జనకరాగములుగా ఎంచబడి, ఇతర రాగములను ఈ మేళకర్తలలోని జన్యములుగా వర్ణింపబడినవి. ఈ జన్య రాగములను, రాగాంగ రాగములు నహా, వానికి అమర్చబడిన మూర్ఛనలను రాగ భావమును గమనింపక వాని సంపూర్ణ, షాడవ, ఔడవ, ప్రస్తార రూపములైన ఆరోహణ అవరోహణ క్రమముల ప్రకారము ఆ 72 మేళకర్తలకు జన్యములుగా చెప్పబడియున్నది.

గోవిందాచార్యులు ఈ 72 మేళకర్తలకే క్రొత్త పేర్లను కటపయాది సంఖ్య రెండు అక్షరములతో గూడిన దానిని కల్పించిరి. మొదటి మేళకర్తకు కనకాంగి అనియు, కడపటి 72 మేళకర్తకు రసికప్రియ అనియు పేరగల ఈ మేళకర్తల రాగ పద్ధతిని కనకాంగి— రసికప్రియ పద్ధతి యని వర్ణింప వచ్చును. ఈ గ్రంథమున అనుబంధముగా సుమారు 300 లక్షణ గీతములు, 72 మేళకర్తలను, ఇతర జన్య రాగములకును

తెలి చెప్పబడియున్నవి. ఈ లక్షణ గీతములు ఎవరు రచించిరో తెలియుటలేదు. జన్య రాగములలో అనేక రాగములు వెంకటమఖి పట్టికలో లేనివిగా చూపబడుచున్నవి. 300 లక్షణ గీతములు ప్రస్తుత కాలములో ఉపయోగపడు వానిలో వచ్చు స్వరములను చెప్పి, కడపటి అవర్తములలో రాగముల ఆరోహణ అవరోహణ స్వరములు ఇవ్వబడి యున్నవి.

ఈ సంగ్రహ చూడామణి గ్రంథమునకు శరభోజి మహారాజు ఆదరణను ఎక్కువ ప్రచారమునకు ఈ గ్రంథమును తెలుగులోను, అతి సులభమైన రూపముగా వ్రాయబడిన ఆ ప్రతులను విద్వాంసులకు ఉచితముగా ఇప్పించెను. ఈ కారణమువల్ల వెంకటమఖి సంప్రదాయమునకు బదులు గోవిందాచార్యులు స్థాపించిన సంప్రదాయము ప్రకారము కర్ణాటక ఆధునిక సంగీత పద్ధతి స్థిరమయినది— దీనికి మరొక కారణము— వెంకటమఖి మొదటి వంశమువారు చతుర్దండి ప్రకాశిక విద్వాంసులకు సులభముగా దొరకనీయక రహస్యముగా ఉంచుకొనిరి ఇదిగాక తంజావూరి ఏలిన కడపటి నాయకరాజు విజయరాఘవ నాయకుడు మరణించినప్పుడు తంజపురిలో చాలా చరిత్రసంబంధమైన కలవరములు గలిగి క్రొత్తగా మహారాష్ట్రుల రాజ్యము స్థాపింపబడినది— ఈ కారణము వల్ల కూడా చతుర్దండి ప్రకాశిక అంతగా విద్వాంసులకు దొరకక పోయెను.

(బి) మరికొన్ని సంగ్రహ చూడామణిని గురించి— ప్రథమ మేళకర్తలను ఆదరవుగా చెప్పబడు విషయములును, వానికి సమాధానములును:—

1 త్యాగయ్య— సంగ్రహ చూడామణి —

త్యాగయ్యగారి వద్ద ఒక ప్రతి సంగ్రహ చూడామణి యుండినది నిదర్శనము. ఆ ప్రతిని అతను చాల ఉత్తమమైన గ్రంథముగా భావించి తన ప్రియ శిష్యులకు కూడా సగపడకుండ తక్కిన తన గ్రంథములలో చేర్చక దానిని ప్రత్యేకముగా దాచిపెట్టి తాను మాత్రము ఉపయోగించుచుండెను.

నారదుడు ప్రత్యక్షమై పంపించిన అజ్ఞచొప్పున "స్వరార్ణవము" అను దైవికమైనదొక గ్రంథమును త్యాగయ్యగారికి ఇచ్చినటుల నమ్మబడుచున్నది. ఇట్లు నమ్మబడుటకు కారణము:—త్యాగయ్యగారు రచించిన "స్వరరాగసుధారస" అను శంకరాభరణ రాగ కృతి యొక్క ఒక చరణములో "రజతగిరీశుడు నగజకు దెల్పు స్వరార్ణవ మర్మములను" అను సాహిత్యమున స్వరార్ణవ మను పదము ఉండుట బట్టి స్వరార్ణవమను గ్రంథము ఒకటి ఉండినట్లు నమ్మబడెను. త్యాగయ్యగారు ఈ కృతిలో ఇట్లు స్వరార్ణవమను పదమును సాహిత్య రచన ప్రాసమునకు గాను ఇమిడించి యుండవలె ననుట నిశ్చయము. త్యాగయ్యగారికి వెనుక ఈ గ్రంథము ఎవరికిని దొరక లేదు. వారి ఇతర గ్రంథములన్నియు సంగ్రహ చూడామణితో సహా దొరికినవి. ఈ కారణము వల్ల, సంగ్రహ చూడామణియే ఈ దైవిక స్వరార్ణవముగా నుండవలెనను వూహ నిదర్శనము. దీనికి సందేహమే లేదు. ఇదిగాక రజతగిరీశుడు నగజకు సంగీత మర్మములను దెలిపినట్లు వచ్చు సాహిత్య ప్రకారమే సంగ్రహ చూడామణి గ్రంథములో కూడా మొదటి శ్లోకములోనే పరమశివుడు పార్వతికి సంగీత విషయములను ఉపదేశించినట్లు కనుబడుట గమనింపవలెను. మరియు గ్రంథమును స్వరార్ణవమని చెప్పక, మేళార్ణవము, రాగార్ణవము అని ఇట్లు వేరు పేర్లను పెట్టియుండవచ్చును కదా.

త్యాగయ్యగారి వద్ద ఈ గ్రంథము ఉండి, దానిలోని పద్ధతి ప్రకారము కొన్ని మేళకర్త రాగములలోను, కొన్ని జన్య రాగముల లోను అతను కృతులు రచియుండుట బట్టి అతని వెనుకటి సంగీతజ్ఞులందరును త్యాగయ్య సంగ్రహ చూడామణిని పూర్తిగా తమ లక్షణ గ్రంథ

ప్పంగా భావించిరని నమ్మి ఈ కాలములో అందరును సంగ్రహ చూడామణి లక్ష్య గ్రంథముగా వాడుచున్నారు. ఇట్లు అయినందుకు ముఖ్య కారణము, పైన చెప్పినట్లు, వెంకటమఖి చతుర్దండిలో కనుపించిన నిజమైన కర్ణాటక సంగీత సంప్రదాయము ఎవరికిని దొరకనీయక ఆ గ్రంథమును వెంకటమఖి వంశస్థులు దానిని చాలా రహస్యముగా ఎవరికిని తెలుపక దాచిపెట్టుటయే.

(1) త్యాగయ్యగారి పంచరత్నకృతులలో నాట రాగములోను, వరాళి రాగములోను గల రెండు కృతుల ధాతువును గమనించితే ఆ రెండు రాగములును ఉత్త మేళకర రాగములు లేక ప్రాచీనమైన వాటికి ఏర్పడిన మూర్ఛనల ప్రకారమే వాడబడియుండుట కానవచ్చును. తక్కిన వివాది దోషము గల రాగములతో లతను రచించిన కృతులు కొద్దే మరియు అవి త్యాగయ్యగారు సమర్చిన original ధాతువుల మార్పులేక మనకు దొరకవు— అందుచే వాటిని గురించి వివాదించుటే అనవసరమని తోచుచున్నది.

(2) సంగ్రహ చూడామణి తనకు దొరుకుటకు మునుపే త్యాగయ్య నూర్లకుపైగా సంఖ్యగల గొప్ప master pieces) కృతులను ముఖ్యమైన రక్తి రాగముల ఎన్నిటిలోను వానికి పూర్వము నుండి అమర్చబడిన మూర్ఛనము అనుసరించి రచించి యుండిరి, సంగ్రహ చూడామణి తనకు దొరికిన పిదపనే దానిలోని కొన్ని మాత్రమే విచిత్ర వింత జన్యరాగములలో (ముఖ్యముగ 20 వ, 22 వ, 28 వ మేళముల)ఒక్కొక్క దానిలోను ఒకటి లేక రెండు ఉదాహరణమునకు— చాలా సులభ ధాతువులు గల సామాన్య సులభశైలి కృతులను రచించిరి. ఆ గ్రంథములోని చాలా రాగములను అతను వాడలేదు.

(3) త్యాగయ్య 22 వ మేళకర్త ఖరహరప్రియ, 28 వ మేళకర్త హరికాంభోజి రాగములలో చాలా ముఖ్యమైన గొప్ప కృతులు రచించి యున్నారు. ఇవి చాలా ప్రబలమైనవిగా ఇప్పుడును వాడబడుచున్నవి.

ఈ ఖరహరప్రియ మేళరాగము పూర్వపు కాపి రాగమే. రెంటికిని రాగ భావ రూపము ఒక్కటియే యనుట స్పష్టము.

హరికాంభోజి మేళ రాగము కూడా పూర్వపు సంప్రదాయ రూపము గలిగిన కమాసు రాగమే అనుట పూర్వకాలపు కమాసు రాగముల కృతులను గమనించితే సులభముగా తెలియును.

(4) ఇదిగాక త్యాగయ్యగారు తన కృతులకు రాగములు ఇవియని తన ప్రియశిష్యులకు కూడా చెప్పక మరచిరని ఒక వదంతి. శిష్యులు వారుగా ఆ కృతులకు రాగములను కనిపెట్టవలసినదిగా నుండినది. పిదప వచ్చిన తచ్చూరు శింగరాచార్య సోదరులు త్యాగయ్యగారి కృతుల రాగములను సంగ్రహ చూడామణి పద్ధతి ప్రకారము అన్ని కృతులకు వ్రాసిరని వినికిడి.

2\. సంగ్రహ చూడామణి గ్రంథ గోవిందాచార్యులకు వెనుక అతని గ్రంథమును అక్కరగా ననుసరించి ఎక్కువ ప్రచారము చేసిన వారు చంద్రగిరి రంగాచార్యులు, తచ్చూరు శింగరాచార్య సోదరులును. సంగ్రహ చూడామణిలోని 300 లక్షణ గీతములను బహుశా ఈ రంగాచార్యులు రచించి యుండవలెను. తచ్చూరు శింగరాచార్య సోదరులు ప్రచారమునకై మొదటి మొదటిగా సంగీత లక్షణ లక్ష్య గ్రంథములు వ్రాసిరి. వానిలో సంగ్రహ చూడామణి మార్గములను చూపించిరి. కాని గోవిందాచార్యుల పేరును సూచింపరైరి.

3\. శ్రీ మహావైద్యనాథశివన్ వారి 72 మేళరాగమాలిక:— ఈ రాగమాలిక చాలా ప్రసిద్ధమైనది. గొప్ప master piece composition అని దానిని పొగడుదురు. ఈ రాగమాలిక 72 మేళకర్త రాగములు సంగ్రహ చూడామణిలోని కనకాంగి— రత్నాంగి పద్ధతి ప్రకారము రచింపబడియుండుట తేటతెల్లము. శ్రీ శివన్‌గారు నిజమైన సంగీత సంప్రదాయమును బాగుగా ఎరిగిన వారైనను చతుర్దండి ప్రకాశికను చూడక సంగ్రహచూడామణిని చదివి దానిని తెలుగులో వ్రాసి ఉంచుకొనిరి.

ఆ కాలమున తంజావూరు ఏలిన శరభోజిరాజుయొక్క అల్లుడు అవరబుల్ వి. ఆర్. ఎ. సఖారాం సాహెబ్ అను ప్రభువు ప్రేరేపణ వల్ల తన పై స్తుతిగా మహారాష్ట్ర సాహిత్యముగా సంస్థానపు కవి వెంకటరావుచే రచింపబడిన సాహిత్యమునకు సంగ్రహ చూడామణిలోని 72 మేళకర్త రాగములను అనుసరించి కనకాంగి— రత్నాంగి కర రాగముల పేర్లను గలిగిన సాహిత్యమునకు తగిన రాగమాలికగా ధాతువును రచింపమని నిర్బంధ పరచగా, మిక్కిలి అయిష్టముతో ఆ ప్రభువుకు భయపడి అతని ఆజ్ఞ ప్రకారము "బాహత్తర—మేళ రాగమాలిక" అను పేరుతో 72 రాగమాలికను రచించెను. ఈ రాగమాలికను 1883 లో సంగ్రహ చూడామణి గ్రంథమున అనుబంధముగా చేర్చబడినది. శ్రీ శివన్‌గారు నరస్తుతి సాహిత్యమును పాడుటకు కొంచెము కూడ ఇష్టపడక ఆ మహారాష్ట్ర సాహిత్యమునకు బదులు తన ఇష్టదైవము ప్రణతార్తిహరుని మీద స్తుతిగా క్రొత్త సంస్కృత సాహిత్యమును ముందు తాను కల్పించిన ధాతువుతోనే చిట్టస్వరములను చేర్చి ఇప్పుడు వాడుకలో నున్నట్లు రచించిరి.

(బి) ఇప్పుడు కొన్ని సంవత్సరములుగా (50 సంవత్సరములు) ప్రబలముగానుండుఅనేకమంది top సంగీతవిద్వాంసులు(వారిలో కొందరిని సంగీత కచ్చేరి పంథాకు మార్గదర్శకులని కూడా చెప్పవచ్చును.)సంగ్రహ చూడామణిలో చూపబడి వాడుకలోనుండు రాగరసభావము కొంచెము కూడాలేని 40 వివాది దోషములు గల మేళకర్త రాగముల వానికి పూర్వము అమర్చబడిన మూర్ఛనలను తెలియని కారణమున, వానిని భావపూరితముగా పాడలేనందున ఆ 40 మేళకర్తలను నిరాకరించి, మిగిలిన 32 మేళకర్త రాగములు మన సంగీతమునకు చాలునని అభిప్రాయపడుచున్నారు. ఇది వాస్తవమే.

వాటికిగల సంప్రదాయ మార్గము తెలియక తత్కాలపు అనేక విద్వాంసులు తమ స్వర, లయ జ్ఞానమును వినువారికి, రసికులకు, తెలియపరచవలెనను అభిలాషతో తమ కచ్చేరీలలో ఆ ఆ రాగముల గల వివాది దోషములుగల స్వరములను స్పష్టముగా దోషములు గలవిగానే వినిపించియు, చాలాదురితకాలమున స్వరములను శ్రుతిని గమనింపక, లయ విన్యాసములే ముఖ్యమని దలచి పెక్కుచోట సాహిత్యములో పదచ్ఛేదములుచేసి పాడుట గమనించితే వీరు ప్రక్కవాద్యముగా ఉండవలసిన, మృదంగ విద్వాంసునికి పాటకుడు అనుసరించి పక్కపాటగా వినబడు భ్రమ గలుగుచున్నది దీనివల్ల రసికులకు ఇంపైన రాగ భావములు కొంచెము కూడా వినబడక ఉత్త thril, excitement మాత్రము కలుగుచున్నది. ఇప్పటికాలపు రసికులు కూడా ఈ thril, excitement అంశములనే కచ్చేరీలలో ఎదురుచూచుట వాడుకైయున్నది.

(సి) 1904 లో శ్రీ సుబ్బరామదీక్షితులు తన "సంగీత సంప్రదాయ ప్రదర్శిని" అను గ్రంథమూలముగా వెంకటమఖి స్థాపించిన నిజమైన సంప్రదాయ ఆధునిక కర్ణాటక సంగీత పద్ధతిని బయలు పెట్టి యున్నారు. ఈ గ్రంథములో తెలిపియుండువిధముగా 40 వివాది దోషములను రాగపూరితముగ గలవిగా చక్కగా పాడగలిగి, వానిని నిరాకరింపవలసిన నిర్బంధములేక పెద్దలు పురాతన కాలమునుండి మనకు అర్పిన సంగీతమును వృద్ధిచేసి కాపాడ వచ్చును.

పిచ్చి వెంకట్రావు

శ్రీ మధురాంతకం రాజారాం ::: (కథానిక)

ఏ భాషలోనైనా పడికట్టు మాటలని కొన్ని వుంటాయి. 'ఆత్మబలం' అనేది అలాంటి మాటల్లో ఒకటేమోనని నా అనుమానం! అడపా దడపా మనం వండుకుతిని ఒక రాయిని నేతిబీరకాయగా వ్యవహరించడం లేదా? అలాంటి ఒకానొక మాట ఆత్మబలం గూడా! సిసలైన భౌతిక దృష్టితో చూడగలిగితే, మనిషికున్న శక్తి పరిమితి చాలా స్వల్పం! ఏదీ, ఒక పెద్ద రాతి గుండును తలకెత్తుకో మనండి చూద్దాం! చేతుల బలంతో ఒక చిన్న ఇనుపగుండును వంచి గొట్టమనండి ఒప్పుకుందాం! అంతెందుకు, పిడికెడు పచ్చి శనగలు నమిలి, ప్రమిజీర్ణం చేసుకోవాలన్నా, పళ్ళు ఏదో జీర్ణశక్తి యిద్దే వుండగా లోకంలో ఎక్కడాలేని ఆ బలం ఏదో మనిషిలో వున్నట్టు వూహించి, దానికి అందంగా 'ఆత్మబలం' అని పేరుగూడా పెట్టుకున్న మానవుణ్ణి చూస్తుంటే జాలి పుట్టుకొస్తుంది! నా మనోరాజ్యపు వంటింట్లో కూర్చుని రకరకాల అపోహల పాలిటికి తిరుగులేని ప్రత్యౌషధ రసాయనాలను తయారుచెయ్యడం నా స్వార్థం గాదులెండి, ఆ మాట ఆత్మబలమనే అపోహకు సమర్థుడుగా కోసం, మూర్తీభవించిన ఒక పేటెంటు మందును తయారు చెయ్యడానికని ఒక వంటింటి కుందేటినో నాకెంతో కాలంగా అవసరంగ వుంది. చిరకాలానికి నా కోరిక నెరవేరింది. అయాచితంగా ఆ వ్యక్తి రంగంలో ప్రవేశించాడు.

అనిరిండటూ పిచ్చి వెంకట్రావు గారికన్నా ముందుగా ఆయన కీర్తి మావూర్లో అడుగు పెట్టిందని చెప్పాలి. మడతలు చెరిగి, మురికిపడిన దుస్తుల్లోనైనా ఆయన కొంచెం మాత్రం బిడియం లేకుండా తొడుక్కోగలడు. తల దువ్వుకున్నాడన్న మాట ఆయన జీవిత చరిత్రలో ఎప్పుడో అరుదుగా గానీ కనుపించని విశేషం. శుభ్రంగా ఆయన చొక్కా గుండీలు వేసుకోగా చూచిన వాళ్ళు లేరు. మిట్టమధ్యాహ్నపు మిడిమిడి ఎండలో చెప్పులులేని వట్టి పాదాలతో తారురోడ్డు పైన నడవ గలగడం ఆయనకే చెల్లు! అలాగని యిలాంటి నాలుకం వల్ల ఈయన దుష్ట్రగేసరుడని ఒక నిర్ణయానికి రావడానికి ప్రయత్నం వీల్లేక పోవడమే విచిత్రం! తుపాను, కరువులు అగ్నిప్రమాదాల్లాంటి అవాంతరాలు వచ్చినప్పుడు (తన తరువాత వాళ్ళని మొగ మాటంలో పెట్టాలన్న దురుద్దేశంతోనే కావాలి!) చందాల జాబితాలో తన అంతస్తుకు మించిన పెద్ద సంఖ్య వేయడం ఈయన రివాజు. అన్నింటికీ మించి ఈయన వ్యక్తిత్వంలో కొట్టొచ్చినట్టుగ కనిపించే ప్రత్యేక లక్షణం ఒకటుంది. అదేమిటంటే—తనను తాను మరచిపోవడం! ఆఫీసు రూంలో కూచుంటే దీపాలువెలిగి జాము రాతిరి గడచినా పని పూర్తయ్యే దాకా పైకి లేవడు. క్లాసులో పాఠం చెబుతుంటే, గంట మ్రోగినా, చెవిలో పడదు. రోడ్డుపైన మాత్రం పరిచితుడు ఎదురైనా వాడి బాగోగులన్నీ సాకల్యంగా విచారించి, తన మూలంగా అతడి కేదైనా తోడ్పాటు అవసరమనిపిస్తే అవని చేపట్టిన తర్వాత గాని ఆయన తృప్తిగా నిట్టూర్చడు. ఒకటా రెండా! ఇలా ఎన్నో లీలలు వెంకట్రావు గారివి! ఇప్పటి మరొక ముఖ్యమైన వర్తమానం. వెయ్యికి మించిన విద్యార్థులతో అదొక రాజ్యంలా వున్న పెద్ద హైస్కూలు నుంచి ఈయన ఒక మారు మూల కొంపకు కొట్టుకొచ్చాడంటే యిందుకు కారణం గూడా పనిష్మెంటు ట్రాన్సుఫరేనట!

ఎంత శిక్షయో అంత నేరం వుండి వుండాలి. అదేమిటో తెలుసుకోవాలని పించడం సహజం. రాబోతున్న పై ఉద్యోగి గురించిన వివరాలను ఆరా తీసి, తెలుసుకోడంలో నా సహోద్యోగులు చెప్పుకోదగ్గ శ్రద్ధ తీసుకున్నారని నిస్సందేహంగా చెప్పగలను.

గుడిలోపలి విగ్రహాన్ని మహా పెద్దగానూ, బళ్ళో పరిషదధ్యక్షుణ్ణి నేలపైన నడియాడే ప్రత్యక్ష దైవతం గానూ భావించడం, తదనుగుణంగా నడుచుకోడం, పెంతాయలోకి వచ్చే సిబ్బంది పరిపాటు. ఉద్యోగంలో చేయివేసుకునే సుగుణం ఎన్నిసార్లు జరిగి కొత్త అధ్యక్షుడు ఆసీను భవనాల అవతారమెత్తి రెండేళ్ళు గడిచినా, ఈ ప్రపంచమ్మడు, వెంకట్రావు గారు మచ్చుకొకసారైనా ప్రెసిడెంటువారి భేటీకి వెళ్ళ లేదంటే, యితడెవరంటా ఉలిపి కట్టె నాటమని చెప్పడానికి యింకొక దృష్టాంతం అవసరం! 'ఎంత రెండరో కొమ్ములు తిరిగిన వాళ్ళే వెళ్ళొచ్చారు. మెరకా ఎలా రావాలి ఆలస్యమైనందుకు కోప్పడతారేమో! పరవా లేదు. నాపని తప్పులు దండములో నరి!' అంటూ శ్రేయోభిలాషులు మందలించక పోలేదు. అయితే ఆ హితవు వేమిలెక్క పెట్టకుండా ఈ పిచ్చి వెంకట్రావు మహాశయుడు 'అయ్యా! చేర్మను గారయ్యేదీ, చెవుల పిల్లిగారయ్యేదీ, ఆయనతో నాకు పని వుంటేనే నేను వెళ్ళేది. పనిలేకుండా వెళ్ళి గొప్పవాళ్ళ అమూల్యమైన, కాలాన్ని పాడుచేసే హక్కు నాకెక్కడుంది? అనేశాడట! మర్యాదైతే విధేయతను సహించడానికైనా, ఓ హద్దుంటుంది గదా! వేచి చూచే ఓపిక నశించి స్వయంగా చేర్మను గారే ఒకసారి స్కూలుపైకి, 'విజిటేత్తి వచ్చే శారట! వచ్చింది కారులోనా! మరేమన్నానా? శబ్దం వినిపించగానే, గబగబా పరుగెత్తి రావద్దా? చేదోయి ఫాలతలానికి సోకగా నమస్కారం చెప్పవద్దా? దయచేయండి, దయచేయండి అంటూ సంభ్రమంగా లోపలికి తీసుకెళ్ళే కనీసపు మర్యాదకైనా, కరువు రావడమా! ఛేర్మను గారు కారుదిగి మెట్లెక్కి టక్కు టక్కు మంటూ నడుచుకుంటూవెళ్ళి ఎట్ట యెదుట నిలబడేటంత వరకూ ఈయన గుండ్రాయిలా కుర్చీలో బైఠాయించే వున్నాడట! అప్పుడిక తల పైకెత్తి చూశాడేమో విం ప్పాడిగా లేచి నిల్చుంటూ, ఒక నమస్కారం చెల్లించి, దిక్కులేని హుందా తనమంతా వెళ్ళబోస్తూ, 'అయ్యా! కూచోండి. అన్నాడట! సరే, ఆయన తల పంకించి వుంటాడు. ఇతగాడితో మాట లెందుకు లెమ్మని చక్కా తన దారిని తాను వెళ్ళిపోయి వుంటాడు. ఆయనలా వెళ్ళిపోగానే సహో

ప్యాయుటు. ఊయకోరికని చేస్తున్న కుట్ర ఒక వరుస జాడింపి పారేశారట! అప్పుడీయన వెంటనే పెద్ద మోటం పెట్టి 'ఆగండి బాబూ ఆగండి [illegible] కాదు'' అంటూ ఆపయా వచనాలు ప్రారంభించేశాడట! 'అయ్యబాబో! పిరంబరా ఎద్దు మెంటలు, నా మూలంగా యిక్కడవో పెద్ద అపచారం జరిగిపోయినట్టు మీరు భావించడం నామట్టుక నాకు ఒక ప్రమాద ప్రమాదంగానే కనిపిస్తూ వుంది ఇప్పుడొచ్చి వెళ్ళిన ఛైర్మను గారిలాంటి వాళ్ళకి కొన్ని విలువలుండొచ్చు నాలాంటి చేతుల[illegible] నలిగానూ అందుకే కిరు నన్ను గౌరవించాలని వేసుకోను ఛైర్మను గారు మాత్రం, అవసరంలో మర్యాదల కోసం పరులు చూస్తారని మీరెంత అనుకుంటారో నా కర్థం గాదు ఆయన గౌరవం ఆయనకు చెల్లించండి [illegible] మీరు వెళ్ళండి' అంటూ ఈయన తనకు బుద్ధి చెప్పడం కోసం వచ్చిన వాళ్ళను మెల్లమెల్లగా దులిపి పంపించేశాడట!

అంటే సంగతులు' ఎదిరోజు [illegible] మునసేట్రాన్స్‌ఫర్ ఆర్డర్ చేతి కందింది.

ఎంతట గడున్నాయన ఉద్యోగస్తుడైనా తనతప్పు తాను తెలుసుకోవలసిన సందర్భం. ఎక్కడడదే లేకపోయింది ఈ దుస్థితికి మూల కారణమైన తన బుద్ధిమాలిన తనాన్ని నిందించుకోవడం పోయి, ఈ దుర్గతి, తాకిడికి బెంగలు పెట్టుకుని కృంగిపోవలసింది పోయి,అప్పటికీ ఎదిరి ఉత్తరువు నేషనల్ అవార్డుతో సమానమైనట్టు, విటారుగా తలపైకెత్తుకుని బాణావరానికి విజయం చేశారు వెంకట్రావు గారు!

'అయ్యో పాపం! ఎంత పని జరిగి పోయిందండి!' అంటూ ఓదార్చడం కోసం తనను పరివేష్టించిన ఉపాధ్యాయ బృందాన్ని ఉద్దేశించి, పరిసరాల్లోకి కలయ జూస్తూ ఆయన ప్రారంభించేశాడు. 'ఇదేనటండీ స్కూలు! ఆహా, ఏం పూచాయండీ యిక్కడ మోదుగు చెట్లు 'దూరంగా ఎవడో దేవతా పురుషుడు పడుకున్నట్టు పెద్దకొండ' దాన్నిండుగా పచ్చని చెట్లు. అక్కడినుంచి మామిడి తోపులు పామీరు ముడిలాంటి మిట్టమీదైన బడి. హాయిగా, ప్రశాంతంగా మాడల్ స్కూలంటే యిలాగే వుండాలి..'

పిడవాలో, పవ్వాలో, తొచిందిగాదు నాకు! బాణావరంలో వున్న పికైక అయ్యరు హోటల్లో వరుసగా వారం రోజుల పాటు భోజనం చేసిన వాడు, అన్నంకన్నా ఆ కుల లలములు మేయడమే సుఖమన్న నిర్ణయానికి రాగలడు. ప్రొద్దుపోయి గాలి కాస్త చల్లబడితే చుట్టు ప్రక్కల మెట్ట పొలాల్లో, వున్న పాములన్నీ పచారు సల్పడానికని వూళ్ళోకి వచ్చేస్తాయి. ఎండా కాలాలో త్రాగడానికి నీళ్ళు దొరికితే బ్రహ్మాండం. చలి కాలాల్లో విషజ్వరాల కిది ఇష్ట రాజ్యం. వెరశి అన్ని ఋతువులలోను పరిత్యజనీయం బాణావరం! ప్రత్యేకించి హైస్కూలు హెడ్మాస్టరుకు యిక్కడ ఎదురయ్యే అదనపు బాధ ఒకటుంది. ఈ స్కూలుకు పోస్టు చేయబడ్డ [illegible] టీచరుకైనా యిదొక మజిలీయేగానీ, గమ్యస్థానం కాదు. ఆయుబయల్లో వెలికొల్పబడినప్పటికీ జైలు జైలే! జైలు వార్డెన్లలాంటి ఈ టీచర్లకన్న విధాలా తగిన వాళ్ళే విద్యార్థులు గూడా! వీళ్ళు చదువుల పైన, పెద్దపెద్ద ఆశలు పెట్టుకోరు. నడుతూ లేస్తూ, పదో తరగతి దాకా బండిలాగ్గి ఓ మాస్టరు చిన్న కొలువును అంది పుచ్చుకోవాలను కుంటారు. కొట్టినట్టుగా కొడితే, పిడ్చినట్టుగా ఏడుస్తూనే భార్యా భర్తలు ఉన్నందంలాంటిదే [illegible] చదువులకు పిల్లలకు మధ్య అనుబంధం వుండదనుకోవచ్చు' [illegible] [illegible] [illegible] ఇప్పుడు ప్రాంతాలు [illegible] ప్రదేశం [illegible] పోవడం [illegible] [illegible] కనుక్కొని [illegible] లోకంలో [illegible] కేదు. భక్తి స్వత్యాలో పుట్టడు.

ఇలాంటి హైస్కూలు ఒకటి కేవలం [illegible] ఏర్పాటైనప్పట్నుంచి వెంకట్రావుగారు [illegible] హెడ్మాస్టర్ రావడం మా కందరికీ చాల ఆశ్చర్యం కలిగించింది. [illegible] ఆయన ఆఫీసు రూములో [illegible] వేసేవాడు. విద్యార్థులు [illegible] [illegible] పెలిగింపటకిని [illegible] [illegible] సిద్ధపడ్డాడు. [illegible] [illegible] [illegible] [illegible] పూలతోట [illegible] [illegible] [illegible] భూమిలో 'సుచ [illegible] [illegible] [illegible]! ఇందులో సెన్నియారిటీ [illegible] [illegible] తెలుసుకునే [illegible] [illegible] [illegible] [illegible] ముసుపే స్కూల్లోకి వెళ్ళాం. [illegible] [illegible] పద్మాసనాలు వేసుకుని, [illegible] [illegible] [illegible] సల్పించు కుంటున్నారు.

హెడ్మాస్టరుగారు [illegible] లేచి స్నానానికి వెళ్ళినట్టు తెలిసింది. బస్సుపైన బాణావరం వస్తుండగా రోడ్డు [illegible] ఆయన కొక చెరువు కనిపించిందట! చెరువు నీరు [illegible] స్వచ్ఛంగా వుప్పట్టు తోచడంతో యికపైన తన కదే స్నానఘట్టంగా ఆయన నిర్ధారణ చేసేశాడట! వూరికి, చెరువుకు మధ్య [illegible] లేదన్నా మూడు కిలో మీటర్లకు తక్కువుండదు.

దారిలో బడి బంట్రోతు సుబ్బన్న ఎదురయ్యాడు. రంగాపురం వెళ్ళి అయ్యగారికోసం అప్పటమైన పాలు తెనుకొస్తున్నాడట!

"అదేమిటోయ్ సుబ్బన్నా! అయ్యగారికి ఉండూరు పాలు సరి పడవా?" అన్నాను.

"ఇదొక్కటే గదండీ ఆయనకున్న ఆదరువు! ఉదయం అర పడి పాలు పుచ్చుకుంటే, రాత్రులో మిగిలిన అరవడితోబాటు రెండో, మూడో అరటిపళ్ళు పుచ్చుకుంటాడు. మధ్యాహ్నం ఒకపూట ఏం తింటాడో అదే తినడం! ఈ మాం[illegible] మధ్యాన్నాల్లో నేను యింటి కెళ్ళడం లేదనుకోండి! కారియర్‌లో మిగిలివున్న దేదో నాకూ సరిపోతుంది. ఇక్కడ మాత్రమే రాదుతెండి, ఆయ నెప్పుడూ యింతేనట! తిండి తినడంకోసం పుట్టిన నాడిద కనిపించడు..." మాట్లాడుతూ కెరటంలా ముందుకు సాగిపోయాడు సుబ్బన్న.

మనిషి పిట్టలా వుంటాడు పిట్ట మేతలతో పొట్ట బోసుకో వడం సముచితమే!

హాస్య రసభరితమైన పుస్తకాన్ని చదువుతూ, చదువుతూ మధ్య మధ్యలో అందులోని సంఘటనల్ని నెమరుకు తెచ్చుకుని కాసేపు నవ్వుకోడం చదువరుల కందరికీ అనుభవంలోని విషయం. మాస్టర్

ఇంతలో కిష్టప్పడు తలాకేటి కాలక్షేపానికి కొదవ లేక పోయింది. 'ఈరోజేం జరిగిందో తెలుసా?' అంటూ ఒకరు. ఆ ఉదంతం పూర్తయ్యీ కాక ముందే 'మీకు తెలుసునో తెలియదో మొన్న యింకొక తమాషా జరిగింది' అంటూ యింకొకరు! ఏకేవ ప్రత్తిలోనుంచి పూలు పోగుచేసినట్టుగా, వెంకట్రావుగారి దిన చర్యల్లోనుంచి, రకరకాల వినోదాంశాల్ని వెలికి తియ్యడం సహోపాధ్యాయుల కొక 'ఎక్స్ట్రా కరిక్యులర్ యాక్టివిటీ' అయిపోయింది.

పదకొండున్నరకు సరిగ్గా రెండో పీరియడ్ పూర్తవుతుంది. ఓ రోజు ఉదయం పెద్ద ముల్లు 'ఏడు'మీద నిలిచివున్నా గంట మోగక పోవడం గమనించి వెంకట్రావుగారు 'సుబ్బన్నా' గంట కొట్టు' అంటూ హెచ్చరిక చేశారు. 'సుబ్బన్న పోస్టాఫీసుకి వెళ్ళాడండీ! ఇంకా రాలేదు' అన్నాడు సహాస్యం. 'క్లాకు లేటైంది గదా! ఈటపా రావడమూ లేటే! సుబ్బన్న కూడా లేటు' అన్నాడు జూనియరు తెలుగు పండితుడు నాధముని. 'ఒకరోజు క్లాకు రాదనుకోండి! ఆరోజంతా యితడు పోస్టాఫీసు వదలిపెట్టి బడికి రాడన్నమాటేగదా!' అంటూ ఓ చలోక్తి విసిరాడు హిస్టరీ అసిస్టెంటు రామసుబ్బారెడ్డి. వాళ్ళల్లో వాళ్ళిలా తర్జన భర్జనలు పడుతుండగానే టంగు టంగున గంట రెండు సార్లు మోగింది. 'ఏదీ సుబ్బన్న వచ్చేశాడా! లేదే' అనుకుంటూ వాళ్ళు వరండాలోకి తొంగిచూసేసరికి సుత్తిని యధాస్థానంలో వుంచి హెడ్మాస్టరుగారు తిరిగొస్తున్నారు.

వ్యాపమకే 'సబ్స్టిట్యూట్'గా వ్యవహరించగలిగిన తర్వాత హెడ్మాస్టరుగారు అసిస్టెంటు టీచర్లకు కావాట ఉపకారం చెయ్యడానికి ముందుకు రావడంలో విడ్డూర మేముంది? టీచరు సెలవు పెట్టడం వల్ల ఏ క్లాసయితే ఖాళీగా వుంటుందో, అక్కడల్లా ఆయనన్న చూడొచ్చు. నారదుడికి శ్రీకృష్ణ పరమాత్ముడు తన అష్ట భార్యల మందిరాల్లో కనిపించినట్టుగా ఒక రూములో ఆరో తరగతి కుర్రాళ్ళకు సుమతి నీతి పద్యాలు వివరిస్తూ వెంకట్రావుగారు. ఇంకొక గదిలో ఏడో తరగతికి ఆర్కిమెడీస్ సూత్రం బోధిస్తూ వెంకట్రావుగారు. వేరొకచోట తొమ్మిదో తరగతి గదిలో ద్వివర్గ సమీకరణాలు విశదీకరిస్తూ వెంకట్రావుగారు.

వెంకట్రావుగారి విశ్వరూపాన్ని చూసిన కొద్దీ నాకు లోపల్లోపల ఆయనపట్ల అనుతాపం కలిగిన మాట వాస్తవం. తోటి మానవుణ్ణిగా ఆయనకు తగునైన సలహా ఒకటి యివ్వ దలచుకున్నాను. వయసులోనూ, ఉద్యోగ స్థాయిలోనూ ఆయనకూ, నాకూ వున్న తేడాను పురస్కరించుకుని నా సలహాను వీలయినంతలో ఒక విజ్ఞప్తిగానే తీర్చి దిద్దాను "చూడండి సార్! మీరూ బాగా పెద్దవాళ్ళయిపోయారు. మన శరీరాలు ఉక్కుతో చేసిన వేమీకావు. ఇవి తట్టుకోగల చాకిరీకి హద్దంటూ ఒకటుంటుంది. మీవంటివారు తమకు మాలిన ధర్మాల జోలికి వెళ్ళకపోవడం చాలామంచిది...."

తన శరీరంవైపొకసారి చూసుకుని ఎంతో నిర్లక్ష్యంగా నాలుక చప్పరించేశారు వెంకట్రావుగారు "ఓయబ్బ! ఈ శరీరానికేముంది రాఘవులూ! ఇదొక పనిముట్టు. దీనితో ఎంత మాగ్జిమమ్' పని చేయించుకోవచ్చో, అంతా చేయించుకోవాలయ్యా! బద్ధకంవహించి పంతవేలకు ఉంచి త్రుప్పుపట్టిపోనియ్యడమెందుకు?..."

ఈ మనిషికిలా చెప్పేసరికి లాభం లేదు. ఇంతకంటే సూటిగానే చెప్పాలి. అయ్యా! శరీరం నీది కావలిస్తే దాన్ని ఎలాంటి గానుగకైనా గిరిచెయ్యి. నీ యిష్టం. కాని మానవజన్మ మెత్తిన తర్వాత, అందులోనూ ఒక హైస్కూలుకు హెడ్మాస్టరువైన తర్వాత మనిషికి ఆత్మ గౌరవమనేది చాలా ముఖ్యమనే విషయం నీకు తోచక పోవడం దురదృష్టం. . . ఇలా ఎన్నోమాటలు నాలుక చివరిదాకా వచ్చాయి కానీ యిప్పుడిలా చెప్పెయ్యడానికొక సందర్భం రావాలి.

వచ్చింది.

ఓ రోజు వుదయం పదిగంటలప్పుడు నేను స్కూలుకు వెళ్ళేసరికి, అప్పటికప్పుడే చేసుకున్న నిర్ణయంపైన కోయగూడెంలో జరుగుతున్న జాతరకు స్టాఫ్రూంలో సందడిగా వుంది. "ఏం జరిగిందన్నా, ఏమిటీ విశేషం?" అన్న — ప్రశ్నకు నవ్వులే సమాధానం. ఒకటి రెండు నిమిషాలు బతిమాలుకున్న తర్వాత ఒక సహోపాధ్యాయుడు "అదేమిటయ్యా రాఘవులూ! రోకలి తీసుకరాకుండా వట్టి చేతులతో వచ్చేశావే! అయ్యగారికి పిచ్చికుదిరిందట. ఇక రోకలి తలకు చుట్టడమే తరువాయి" అన్నాడు.

ఏం జరిగిందేం జరిగిందంటూ మళ్ళీ మొదటికే వచ్చాను.

ఫస్టు అసిస్టెంటు సదాశివయ్య సూర్యోదయాన్ని కళ్ళజూచి ఎరుగని వ్యక్తి. ఎనిమిదికో ఎనిమిదిన్నరకో అదీ ఆపూట బడి వుందని జ్ఞాపకం వస్తేగాని అతడు మంచాన్ని వదిలిపెట్టడు. అలాంటి సదాశివయ్యకి రోజు వుదయం అయిదు గంటలకే నిద్రాభంగం కలిగింది. ఈ దురాగతానికి కారకుడు మరెవ్వరో గాదు. సాక్షాత్తూ హెడ్మాస్టరు వెంకట్రావుగారు. తలుపు దబదబా బాది, ఇంటావిడ వచ్చి తలుపు తీయగానే సుడిగాలిలా లోపలికి వెళ్ళి ఈయన ఫస్టు అసిస్టెంటును నిద్రలేపేశాడట! "సదాశివం! ఇదిగోనయ్యా లీవులెటరు. రెండు రోజులపాటు నువ్వు ఇన్—చార్జిగా స్కూలు చూసుకోవాలి. నేనర్జెంటుగా వూరెళ్తున్నాను. టీచర్స్ రిజిస్టరులో నా పేరు కెదురుగా ఎర్రసిరాతో 'సి. యల్.' గుర్తించడం మరచిపోవద్దు. ఐనా తెల్లవారిపోతుండగా యింకా నిద్రేమిటి? ఈ పాటికి కలకత్తాలో నాలుగుబారల ప్రొద్దెక్కి వుంటుంది. . . ." అంటూ అదే దూసుకపోవడం బస్టాండు వైపు!

"కలకత్తాలోకన్నా రంగూనులో, కౌలాలంపూరులో, [illegible] యోలో యింకా ముందుగానే తెల్లవారి పోతుంది. అందుకని హెడ్మాస్టరుగారు చెప్పేదేమిటి? ఈ భూప్రపంచకంమీద ఏ[illegible]వవు డైనా గానివ్వు, ఏవేళప్పుడైనా గానివ్వు నిద్రపోవడానికి వీల్లేదనే గదా!" — ఎవరికి తోచిన వ్యాఖ్యానాలు వాళ్ళు రువ్వుతున్నారు. ఒకరికంటే బిగ్గరగా ఒకరు నవ్వుతున్నారు.

వెంకట్రావుగారు బాణావరానికి వచ్చి మూడు నెలలయితే, చివరి మూడు నెలల్లో మా యిద్దరికీ మధ్య సాన్నిహిత్యం కాస్త చిక్కబడింది. మరేంలేదు. వికారమైన ముఖాని కొక అందమైన 'మాస్క్' తగిలించినట్టుగా సకాలంలో తగు సలహాలివ్వడం ద్వారా, చేయిమించి పోయినప్పుడు కొన్ని క్లాసుల్ని సర్దుబాట్లు చేయడంద్వారా నేను హెడ్మా

ష్టరు గారి ప్రవర్తనకు మెరుగులు దిద్దడానికి ప్రయత్నించాను. చివరి పది పదిహేను రోజుల్లో అందులో కొంతవరకూ కృతకృత్యుడి నయ్యాను గూడా! కాని అంతలోనే మళ్ళీ ఓ తప్పటడుగు! నిజంగానే నాకు తల కొట్టేసినట్లయింది.

వూరినుంచి తిరిగి రాగానే నాకు దొరికిన మొదటి అవకాశంలో నేను వెంకట్రావుగారిపైన విరుచుకు పడ్డాను.

“మీరు నను గురించి ఏమైనా అనుకోండిసార్! పరవాలేదు నేను చెప్పదలచుకున్నదేదో చెప్పేస్తాను మీరు చేసే పనులు నాకేమీ బాగుండడం లేదు. సంఘంలోని ఒక్కొక్క మనిషికీ, అతడి విధంగా మాత్రమే నడుచుకోవాలని కొన్ని నియమాలుంటాయి. ఇంగ్లీషులో 'రూల్సు' అనుకోండి, నాకేమభ్యంతరం లేదు. ఒకవేళ మీరు మరిచి పోయినా నేను మీకు జ్ఞాపకం చేస్తున్నాను. మీరొక విద్యాసంస్థకు పెద్దగా వున్నారు. సెలవు పెట్టదలచుకుంటే ప్యూనుద్వారా ఫస్ట్ అసిస్టెంటుకు కబురు పెడతారు. అతడు రాగానే తాళం చెవులు ఒప్పగించి మీ పని పైన వెళ్తారు. అంతేగానీ, స్వయంగా అసిస్టెంటు టీచరు యింటికి వెళ్ళి, పిలుపు దబదబా బాదే హెడ్మాస్టరుంటాడా ఎక్కడైనా! ఒక టీచరు సెలవులో వున్నందువల్ల అతడి క్లాసు ఖాళీగా వున్నప్పుడు, పని లేకుండావున్న యింకొక టీచరును యాక్టింగు వర్కుకి వెయ్యడం రివాజు! అలా కాకుండా తగుదునమ్మా అని ఆల్‌రౌండు మాస్టరులాగా అన్ని క్లాసులూ మీరే తీసుకుంటారా? అన్నింటికన్నా ఘోరమైన విషయం. హెడ్మాస్టరుగా మీకుండవలసిన హుందాతనమంతా నట్టేట్లో కలిపి, సీట్లోనుంచి లేచి వెళ్ళి గంట కొట్టేస్తారటండీ మీరు!”

ఎట్టి ఎదుట ఆకారంలో కదలిక లేదు. నిశ్చలమైన ముఖ భంగిమను బట్టి చూస్తే ఆయన నా మాటల్ని సాకల్యంగా విన్నట్టే తోచింది. కుర్చీలో సర్దుకుని కూచున్న తీరు, సులోచనాలను సవరించుకున్న తరహా, పైపెదవి క్రింది పెదవితో ముడిపడుతూ విడివడిన పద్ధతి, ఈ చిన్నెల ద్వారా ఆయనలో ఏదో తిరుగుబాటు ప్రకోపిస్తూ వున్న జాడల్ని పసిగట్టాను. ఇన్ని దినాలుగా నాకు పరిచితుడైన ఈ వ్యక్తిలో యింతవరకూ నా వూహాకందని విలక్షణాలేవో పొంగి పొరలివచ్చి, నన్ను ముంచివేయబోతున్నట్టుగ వుండ 'మిస్టర్ రాఘవులూ!' అంటూ పిలుపు వినిపించేసరికి వులిక్కిపడకుండా వుండ లేక పోయాను.— “నీ కొకడు ప్యూనైతే, నువ్వింకొకడికి ప్యూనా! ఎంత మంచి ప్యూన్ల ప్రపంచమయ్యా మీది! తనకు సెలవు కావలసి వస్తే సదాశివయ్య నా దగ్గరి కొస్తుండగా లేనిది, దారిలో వున్నాడు గదా అని నేనతడితో ఒక మాట చెప్పి వెళ్ళేసరికి, నా కెక్కడ లేని తల వంపు లొచ్చాయనేనా నువ్వనేది! గోళ్ళు గిల్లుకుంటూ కూర్చున్న విద్యార్థుల్ని వెదికి పట్టి, వాళ్ళకు నాలుగు ముక్కలు చెప్పడానికి గూడా నా హెడ్మాస్టరుగిరీ అడ్డొస్తుందంటావా? పోతే, ప్యూనొచ్చేదాకా నువ్వు గంట మ్రోగగూడ దంటావు. ఎందుకు బాబూ! మహాత్ముడు పాకీ పని చేయడం గొప్ప ఆదర్శంగా తల పోయడం లేదామువ్వు! వ్యక్తిత్వం మంచి ఉద్యోగాన్ని మైనస్‌చేసి సంతకు తీసుకెళ్ళే ఎవ్వరని ఏ గానీ వెయ్యని నేను ఒకసారి బడిగంట కొట్టడం వల్ల నువ్వు చెబుతున్న 'రూలు'కు ఎక్కడలేని సెగ వచ్చి పడిందా? నాన్సెన్స్! ఈ బోడి రూల్సు పంక్తి వాతో చెప్పొద్దు! ఏమిటయ్యా నీ రూల్సు! మనిషి చేసింది రూలు? మొదట మనిషి. తరువాత రూలు. మనిషి చేసిన 'రూల్సు'ను మనిషి కోసం అతిక్రమిస్తే తప్పని నే ననుకోను. అవసరమైతే వెనామాత్రం పని చెయ్యడానికి వెనుదియ్యను గూడా! ఏ లౌకికశక్తీ నన్ను అడ్డుకో లేదు. . . .”

కింగ్‌కాంగు, గామా, కోడి రామ్మూర్తుల్లాంటి వాళ్ళెవరైనా యిలా ఒక సవాలు విసిరితే అది దారి వేరు! తమ శారీరక బలమైనా వారికి ఆసరాగా వుండి వుండేది. ఒక మాదిరి దృఢకాయుడు భుజాలపైన చేయివేసి అదిమితే అమాంతంగా భూగర్భంలోకి కృంగిపోయేట్టున్న అబ్బ నాకారపు మనిషి ఏ బలాన్ని నమ్ముకుని యింతింతలేసి మాటలు మాట్లాడేటట్టు?

నా కప్పుడనిపించింది.

పేరుకు ముందుగా 'పిచ్చి' అన్న విశేషణం తగిలించడంతో లోకం ఈ తిక్కమనిషిని సముచితంగానే సన్మానించింది— అని!

ఐతే వెంకట్రావుగారు నిజంగా పిచ్చివాడే కావడానికిన్నీ, కాక పోవడానికిన్నీ వున్న మధ్యదూరమే పాటిదో నా కా క్షణాన బోధపడ లేదు. ఆయన పిచ్చితనాన్ని గురించి నికరంగా ఓ నిర్ధారణకు రావలసిన అగత్యం రానున్న కొద్ది రోజుల్లో పొంచి వుందని గూడా నేనప్పట్లో వూహించ లేదు.

ఏం జరిగిందంటే—

* * *

ఓ రోజు వుదయం మామూలుగానే బడి ప్రారంభమైంది. ఇంటర్వెల్లో కుర్రవాళ్ళు బయటికి వెళ్ళిన తర్వాత మూడో పీరియడ్ జరుగుతోంది. మెయిన్ బిల్డింగుకు దూరంగా చెట్లక్రింద కూచో బెట్టి, విద్యార్థులచేత కంపోజిషన్ వ్రాయిస్తూ ఆ పనిలో నేను నిమగ్నుడినై వుండగా పెద పెట్టున గగ్గోలు చెలరేగడం వినిపించింది. కొందరయ్యవార్లు, విద్యార్థులూ గూడా క్లాసులు వదిలిపెట్టి కలిసి కట్టు గట్టుకుని స్టాఫ్ రూము వైపు పరుగెత్తుతున్నారు. ఆ అలజడిలో అసల విషయమేమిటో తెలుసుకోవడానికైనా వీలుకావడం లేదు. ఎదురీత కొట్టి, ఏటిపైకి వ్రాలిన కొమ్మను పట్టుకొన్నట్లుగ జనాన్ని తోసుకుంటూ వెళ్ళి స్టాఫ్ రూం కిటికీ దగ్గరికి చేరుకో గలిగాను. నిశ్వాస, దీర్ఘశ్వాసల వురవడితో రొప్పుకుంటూ డ్రాయింగు మాస్టరు మురహరి లోపల బెంచీపైన పడి వున్నాడు.

చాలా దయనీయ గాథ మురహరిది స్వయంగా తనదేమో మెతక మనసు. మృగాల లాంటి మనుష్యుల మధ్య జీవనం. బాజావరానికి మూడు మైళ్ళ దూరంలోవున్న స్వగ్రామంనుంచి ప్రతి రోజూ బడికి వచ్చి వెళ్తుంటాడు. నాలుగు మాసాల క్రిందట కోర్టులో వుండిన కేసొకటి తనకు వ్యతిరేకంగా తీర్పు గావడంతో అతడు మానసికంగా బాగా దెబ్బ తిన్నాడు. చాలని దానికి పెద్ద జబ్బు చేసింది. 'రక్తహీనత' అన్న కారణంతో నసిరికలు వచ్చిందన్నారు. రెండు నెలల పాటు రాణీపేట ఆసుపత్రిలో వుండి వచ్చాడు లేత వయసు పెళ్ళాంతోబాటుగా, నలుసుల లాంటి యిద్దరు పిల్లలు గూడా వున్నారు. మురహరి ఉద్యోగ మొక్కటే ఆ కుటుంబానికున్న జీవనాధారం.

నాటు వైద్యుడు నాగాచారి గసబోసుకుంటూ వచ్చాడు. తన తాత ముత్తాతలు చేసి పెట్టిపోయిన కటు మాత్రలతో బాణావరం జబ్బుల పైన రకరకాల వింత ప్రయోగాలు చేయడం అతడి ప్రత్యేకత. ప్రాణభయం వుందనిపిస్తే అతడు రోగి దరిదాపుల్లోనే వుండడు. ఒళ్ళంతా చలవలు క్రమ్ముక పోతూ వుండడాన్ని బట్టి, నాడి మందగించడాన్ని బట్టి నాగాచారి పెదవి విరిచేశాడు. 'రెండు గంటల వ్యవధిలో గవర్మెంటు ఆసుపత్రికి తీసుకెళ్ళాల్సి వుంది. బలమైన యింజక్షన్లిచ్చి, గ్లూకోజు గూడా ఎక్కిస్తే తప్ప అంతా దైవాధీనం. మొత్తంమీద యముడితో జటాజూటీగా పోట్లాడవలసిన పరిస్థితి'' అంటూ తేల్చి చెప్పేశాడు.

మధ్యాహ్నం దాటిన తర్వాత గానీ బాణావరం నుంచి పట్నానికి బస్సులు లేవు. ఇప్పటికిప్పుడు రైలు మాత్రం వుంది. అది పన్నెండు ముప్పావు కల్లా స్టేషను వదిలి పెడుతుంది.

అలోగా పేషంటును స్టేషను దగ్గరికి చేరవెయ్యగలగడం సాధ్యమేనా?

కష్టం.

సాధ్యం కాదు.

బాణావరంలో జట్కాలు లేవు. ఎద్దులబండే శరణ్యం.

తలచుకున్నపాటున బండి ఎక్కడ దొరుకు తుంది?

సందేహాల కతీతంగా ఈ ప్రాంతాల్లో ఎక్కడో బండి అనేది ఒకటి వుండితీరాలి—అన్న నమ్మకం ఒక్క హెడ్మాస్టరుగారి ముఖంలో మట్టుకే కనిపించింది. జండాకొయ్య కోసం కట్టిపెట్టిన ఎత్తైన దిన్నెపై కెక్కి ఆయన నాలుగు వైపులకు పరకాయించి చూచారు. పొలాల్లో నీరువు తోలుకుని వెళ్ళి ఖాళీగా తిరిగొస్తున్న బండి ఒకటి తుప్పల చాటున దోబూచులాడినట్టుగా కనిపిస్తూ వుంది.

"రాఘవులూ! అదిగోనయ్యా బండి. పరుగెత్తు, అడ్డదారి పట్టుకుని పొలాలపైన్నే తోలుకొచ్చేయమని చెప్పు. ఇక్కడున్నట్టుగా రావాలి.''

అదృష్టవశాత్తు బండి తోలుతున్న రైతు నాకు పరిచితుడే! వీడు మిక్కిలి వాళ్ళబ్బాయి ఒకడు హైస్కూల్లో చదువుతున్నాడు గూడానేమో, చెప్పగానే అతడు నా పిలు పందుకున్నాడు. ఆఘమేఘాల పైన తోలుకుంటూ వచ్చి, బండిని స్కూలుగేటు దగ్గర నిలిపేశాడు.

జబ్బు మనిషిని చేతుల పైన బండిలోకి తీసుకెళ్ళడం జరిగింది.

కదిలిన బండిలో కెక్కి కూర్చుంటూ హెడ్మాస్టరుగారు నువ్వు సెల్ఫ్ చెక్ మాత్రం తన వెంట రమ్మన్నారు. స్టేషనుదాకా వచ్చి రైలెక్కించి వచ్చేస్తామని చెబుతూ అయిదారుగురు విద్యార్థులు మాత్రం నాతోబాటుగా బండిని వెంబడించారు.

గిట్టలతో ఎండు దుమ్మును ఎగజిమ్ముకుంటూ కోడెలు పరుగెడు తున్నాయి.

అది గ్రామం నుంచి స్టేషనుదాకా ప్రత్యేకంగా వేయబడ్డ మట్టిబాట. ఇంచుమించు రైలు ధారికి సమాంతరంగా వుంటుంది. మధ్యలో వందగజాల మేరకు ఎర్రమట్టిమేట వ్యాపించి వున్నాయి.

బండి సారంగాడ గుట్ట దాటింది. స్టేషను కిక్కడ నుంచి ఇంకెంత దూరం? నో అరమైలుంటుందేమో ...

కాలచక్రంతో పోటీ పడుతున్నట్టుగా బండి కొండ గుర్రంలా పరుగెత్తుతోంది.

రెండింటిలో ఏది గెలుస్తుంది?

కాలమా? వేగమా?

కన్నుమూసి కన్ను తెరిచేటంత లోపలే పందెం ఒక ముగింపుకు రావచ్చునని మాత్రం మాలో ఎవ్వరూ అనుకోలేదు.

పందెం ముగిసే ఎప్పటికి—

హోరున పైకెత్తి రొప్పుకుంటున్న కోడెలు కాలం చేయబట్టి రైలుదారి వైపు తెల్లబోయి చూస్తున్న రైతు. ఎరేస్నె పెట్టినట్టుగా నిశ్చల వృత్తిని అవలంబించిన బండి, దాని బండిపైన నిలబడి 'వస్తోంది వున్నది నిజంగా రైలుబండేనా' అనటం ఏ గాంతికీ లొంగక వున్న వెంకట్రావుగారు—

ఇది ఏమైనా తనకేమీ కానట్టుగా దీవనగా, ఎవరేమైనా తనకేమీ చింతలేనట్టు గంభీరంగా తనపాటును తాను పొగలు గిమ్ముకుంటూ రైలుబండి జారిపోతూ ముందుకు దూసుకుని వచ్చేసింది.

ఒకటి ... రెండు ... మూడు ... నాలుగు పురుషుని కన్నీటిపొరాల చప్పుడలా క్షణాలు దొర్లిపోతున్నాయి.

గడచిపోయిన క్షణంలో ఏం జరిగిందో మనకు తెలుసు. గడుస్తున్న క్షణంలో ఏం జరుగుతున్నది తెలుసు. కానీ రానున్న క్షణంలో ఏర్పడబోయే పరిణామానికి సంబంధించినంతవరకూ మనిషి ఒక విల్లును లాగి వదిలిపెట్టిన బాణం. గురికి తగిలినా తగలొచ్చు, తప్పిపోయినా పోవచ్చు.

ఉన్నట్టుండి చేతిని పైకెత్తి వెంకట్రావుగారు 'ఆపండి, ఆపండి' అంటూ ఎలుగెత్తి కేకవెయ్యడం వినిపించింది. మరుక్షణంలో బండి పైన్నుంచి అలాగా క్రిందికి దూకి 'ఆపండాపండి' అని చెయ్యూపుతూ ఆయన రైలు పట్టాలకు అడ్డంపడి రైలు కభిముఖంగా పరుగెత్తడం కనిపించింది.

బండిపైన కూర్చున్న రైతు పూర్తిగా అయోమయావస్థలో నైనా పడిపోయి వుండాలి లేదా బండి క్రింది ఎద్దులు బెదిరిపోవడమైనా జరిగి వుండాలి. తనంతట తానే స్వాతంత్ర్యం ప్రకటించుకున్నట్టు బండి రోడ్డు కడ్డం తిరిగి పొలాల వెంటపరుగిడుతూ వెంకట్రావుగారిని వెంబడిస్తోంది.

తన స్పృహలో తానున్న మానవు డెవడైనప్పటికీ, యిలాంటి అవకతవక పనికి పూనుకోడేమో! బుద్ధి అదుపు దప్పి, మనసు గూడా స్వాధీనంలో లేనప్పుడు మానవుణ్ణి ఆవహించుకునే విపరీత స్థితిని ఉన్మాద మంటారు. అలాంటి ఉన్మాదంలో తల మునకలైవున్న మానవుడు రైలుబండిని ఆపు చెయ్యడం మట్టుకే గాదు, గ్రహ గతుల్ని స్తంభింపజెయ్యడం గూడా తన కనుసన్నలతో జరిగిపోయే పనిగా భావించగలడు!

వెంకట్రావుగారి ఆక్రోశాన్ని చెవిలో వేసుకోకుండా యింజను ఆయన్ను దాటిపోయింది. ఏడెనిమిది గూడ్సుపెట్టెలు గూడా ఇంజన్ను అనుసరించాయి.

మన్నించాలి. అంతవరకే నాకు తెలిసింది. అప్పటినుంచీ మళ్లీ రెండు మూడు నిమిషాల వరకూ నా కళ్ళ ఎదుట మెరిసిన్న దృశ్యాలు గానివ్వండి, ఎదురైన అనుభవాలు గానివ్వండి సినిమా ప్రొజెక్టరులో బొమ్మల్లా ఒకదాన్ని తరుముకుంటూ ఒకటిగా పరుగుతీశాయి. క్రమంగా వేగం తగ్గి రైలుబండి నిలకడలోకి రావడం, వెంకట్రావు గారొక్క గంతుతో మెట్లపైకి దూకి తలుపు లోపలికి పొయ్యడం, బండివాడి తోడ్పాటుతో విద్యార్థులు మురహరిని కంపార్టుమెంటులోకి చేర వెయ్యడం, జీవచైతన్యానికి అతీతంగా బిర్రబిగుసుకపోయిన వన్నెవ్యాలో కదిపి, ముందుకుతోసి ప్పైలోకి నిక్కించడం, ఇంత పని జరిగిన తర్వాత బుద్ధిగా చెప్పిన మాట వినే మంచి పిల్లవాడిలా బండి మెల్లగా ముందుకు సాగబారడం— ఈ సంఘటనల సముదాయమంతా నా పాలిటికొక స్వప్న వృత్తాంతంగానే తోచింది.

నా తెలివి నాకు వచ్చి జరిగింది కలగాదన్న నిర్ధారణకు వచ్చిన తర్వాత నా కింక మిగిలిన సందేహం ఒక్కటే! ఎలా నిలిచిపోయి వుంటుంది బండి? ఏ శక్తి దాన్ని ఆపు చేయగలిగి వుంటుంది?

వెంకట్రావు గారొక వేళ పిచ్చివాడుగాకపోతే, గొప్ప మంత్రగాడయినా కావాలి. నా చిన్నతనంలో మా తాతగారు చెబుతుండేవారు. మంత్ర తంత్రాలతో, బలితర్పణాలతో శక్తిని పూజించి ప్రసన్నం చేసుకున్న వాళ్ళకు అసాధ్యం అంటూ వుండదట. చీకటి విచ్చిపోకముందే నిద్రలేచి వూరికి దూరంగా వున్న చెరువు దగ్గరికి వెళ్లి ఈయన చేసొచ్చేది శక్తిపూజే అయి వుండొచ్చు. ....

నా బుద్ధి పోతున్న పోకడను గమనించే సరికి నేను సిగ్గుతో కుంచించుక పోయాను. ఆకాశావకాశంలో చంద్రగ్రహానికే రహదారి వెయ్యగలిగిన ఆధునిక విజ్ఞానం దేవుళ్ళ అస్తిత్వాన్నిగానీ, దయ్యాల ఉనికిని గానీ లెక్కలోకి తీసుకోదు. ప్రపంచం పైన ఎక్కడ, ఎంతటి మహాశ్చర్యం జరిగినా అందుకు సహజమైన కారణం ఒకటి వుండి తీరా లంటుంది. ఒక పట్టాన స్ఫురించక పోవచ్చు. ఆలోచించి, అన్వేషించి తెలుసుకో మంటుంది.

ప్రశ్నించినట్టుగా నేను తలపైకెత్తి వెంకట్రావుగారి వైపు చూశాను. ఆయన మురహరి తలను తొడపైన పెట్టుకుని అంగవస్త్రం అంచుల్ని వింజామరలా విప్పి ముఖానికి చల్లగా గాలి సోకేటట్టు మెల్లగా విసురు తున్నారు.

రైలెలా ఆగిపోయిందన్న ప్రశ్నను గాలికి వదిలిపెట్టి, జబ్బు మనిషికి తగు సపర్యలు చేయడమే తక్షణ కర్తవ్యంగా ఆయన తల పోస్తున్నట్టుంది.

ముందు జాగ్రత్తలన్నీ తీసుకుని తిరుపతికొండకు 'యుటుతీర్థం' వెళుతున్న కుటుంబం ఒకటి మాకా పెట్టెలో తారసిల్లింది. ముఖ్యంగా ఆ కుటుంబంలోని వృద్ధదంపతులకు అనుకోకుండా ఒక వ్యాసంగం చమత్కారించినట్టుయింది. తాము ఫ్లాస్కులో తెచ్చుకున్న కాఫీని వాళ్ళు ఒక్కొక్క బొట్టుగా రోగిచేత త్రాగించారు. అమృతాంజనం డబ్బీ పైకితీసి కణతలపైన మెత్తగా మర్దించారు. 'ఏమీ భయపడకండి! మరేం ఫరవా లేదు. మంచి నిద్ర ఒకటి పడితే మనిషి కోలుకుంటాడు" అంటూ వారి పొడుగునా ధైర్య వచనాలు చెప్పసాగారు.

దిగవలసిన స్టేషన్లో బండి ఆగింది.

ప్రోవుడు కుర్చీ తీసుక రావలసిందని పోర్టరు ద్వారా కబురు పెట్టారు వెంకట్రావుగారు. త్వరగా రాక్కొచ్చేటట్టు చూడమని నన్ను గూడా పోర్టరు వెంట పరుగెత్తమన్నారు. ప్లాట్ఫారంపైన జనాల రద్దీ విపరీతంగా వుంది. ఏ సందులోనుంచి ఎలా మాయమయ్యాడో మరి, కొద్ది నిమిషాలవరకూ పోర్టరు పొడకూడ నాకు తెలియకుండా వుండి పోయింది.

అప్పుడు నేను ఇంజనుకు పదిబారల దూరంలో నిలబడి వున్నాను.

"మావానా అర్థం పర్థం లేని పొరబాట్లు ఎలా జరిగి పోతాయో! ఎందుకిలా జరిగిందని నాకూ అంతుపట్టలేదనుకో! దిగి వద్దామనుకుంటుండగా జరిగిన పొరబాటేమిటో తెలిసొచ్చింది . . ." గార్డు మందలిస్తున్నాడు.

"'వెరీసారీ' మన్నించండి సార్! 'వార్నరు'లో పెట్టబోతుండగా సిక్కరో చేతిలోనుంచి జారి క్రిందపడిపోయింది. దిగివెళ్ళి తెచ్చుకోక పోతే తప్పేది కాదు . . . ." డ్రయివరు చెబుతున్నాడు.

"పోనీలే, ఏం చేద్దాం! ఇక మీద ఎప్పుడూ అలా జరగకుండా జాగ్రత్తపడాలి. నువ్వు డ్యూటీలో వుండగా యిలా జరగడం ఇదే మొదటిసారి!"

దొరికింది. నా సహేతుకమైన కారణం నాకు దొరికింది. రైలాగి పోవడానికి కారణం డ్రయివరుచేతిలోనుంచి ఒకానొక సాధనం క్రిందికి జారిపోవడం!

వెనువెంటనే ఇంకొక ప్రశ్న!

ఎన్నడూ జరగని పొరబాటు సరిగ్గా ఆ నిమిషంలోనే ఎలా జరిగింది? మళ్ళీ యిందులో గూడా ఏ మానవాతీతమైన శక్తికైనా ప్రమేయం వుండవచ్చునా?

* * *

మరునాటి సాయంకాలం ఏడు గంటలప్పుడు గవర్నమెంటు ఆసుపత్రిలో నేనొక సిమెంటు బెంచీపైన కూర్చుని కాలహరణం చేస్తుండగా 'హెడ్మాస్టరు వెంకట్రావుగారు అడ్మిట్ చేసిన పేషంటు ఏ గదిలో వున్నాడండీ?' అని వాకబు చేస్తూ ఒక వ్యక్తి సరాసరి వెంట నడిచి రావడం కనిపించింది.

లేచి ఎదురుగా వెళ్ళి 'ఆ పేషంటు వుండడం ఈ గదిలోనండీ! మీరు మురహరికి బంధువులా?' అని ప్రశ్నించాను.

నా ప్రశ్నకు మాటగా సమాధానం చెప్పకుండా అతడు "ఇప్పుడెలా వుందండీ! ఇంతకూ జబ్బేమిటి?" అంటూ గదిలో ప్రవేశించాడు.

మంచంపైన ఒక వారగా కూర్చున్న మురహరి భార్య మామయ్యని చూడగానే లేచి నిల్చుంది.

" ఆగంతకుడు నో! పరిస్థితిని గమనిస్తుండగా నా కళ్ళెదుట్నేవు పరిశీలనా [illegible] అవకాశం కలిగింది. ఆ ముఖాన్ని ఎక్కడో చూసి నట్టు గుర్తు. ఎక్కడ చూశానో గుర్తుకి, జ్ఞప్తికి రావడంలేదు.

బందువైనప్పుడు [illegible] అంతటి మహోదార చర్య సత్కరించి వుండేది పోనీ స్నేహితుడైనప్పుడు తను తాను ఆమెకు పరిచయం చేసుకుని వుండేవాడు. రెండింటిలో [illegible] జరగకపోవడం చాలా కాస్త విస్మయాన్నే కలిగించింది.

'గాఢంగా ఆశ్చర్యపడుతున్నట్టుంది కదూ!' అరవాలేను. జబ్బు తో ముఖం ఎట్లా వున్నా!'' — సగతం పలుకుతూంటూ వసారాదాకా వచ్చి అతడక్కడే ఆగిపోతూ అన్నాడు. 'అప్పట్లో హెడ్మాస్టరు గారెక్కడండి? ఎంతో కాలమయింది ఆయన్ని కలుసుకుని! ఒకసారి వారితో మాటాడి పోదామని వచ్చాను.'

ఆయన ఉదయం పని ఒప్పుకే వెళ్ళిపోయారని చెప్పాను.

'అలాగా! వెళ్ళొచ్చి వెళ్ళినట్లుగా చెబుతారు గదూ!''

'చెబుతాన్లెండి! మీ పేరు?'

అప్పటికి మేము మాట్లాడుకుంటూ సిమెంటు బెంచీ దగ్గరకి వచ్చేశాము.

'సత్యనారాయణ! నరసింగాపురం సత్యనారాయణ అనండి, తెలుస్తుంది. ఎందుకంటారేమో నాకేమో ఆయనొకరే హెడ్మాస్టరు గారు. ఆయన ఎందరో నాలాంటి వెస్సులు!''

అప్పటి కవి వట్టి ఉపోద్ఘాతం మాత్రమే అయినట్టు, చెప్ప వలసినదంతా ఇకముందే వున్నట్టు అతడు చేతిగుడ్డను బెంచీపైన పరచి, నింపాదిగా దానిపైన కూచున్నాడు.

'ఈ పుణ్యభూమిలో ఆఖరు కొక్క కుక్క పస్తు పడుకున్నాసరే, తనకు పూర్వ గతులు వద్దు పొమ్మన్నాడు వివేకానందుడు. దరిద్ర నారాయణుడి సేవకోసం అవసరమైతే మళ్ళీమళ్ళీ ఇలాంటివే వెయ్యి జన్మ లెత్తడానికైనా తాను సిద్ధమే నన్నాడు. కర్తవ్య సాధన కోసం జీవితాన్ని మీదుకట్టే వాళ్ళ పద్ధతి అది! లోకం దృష్టికి అలాంటి వాళ్ళు పిచ్చివాళ్ళుగానే కనిపించవచ్చు ననుకోండి! ఆ మాటకొస్తే వాళ్ళు గూడా లోకాన్ని ఖాతరు చెయ్యరు. . . అడగడం మరిచాను, మీరేం చేస్తుంటారండీ?''

ప్రస్తుత నివాసం బాణావరమేననీ, మురవారికి సహోద్యోగిననీ చెప్పుకున్నాను.

'చూడండి మేష్టరు గారూ! లోకాన్ని ఖాతరు చేయకపోవడ మంటే ఏమిటంటారు? లోకం ఏర్పాటుచేసిన సాంప్రదాయాన్ని మన్నిం చక పోవడమన్నమాట! ప్రతి అల్లాటప్పావాడూ చేయగలడంటారా అంతటి పని! వేమనగారట, గుడి ముంగిట చింకిపాతలతో గజగజ వణికి పోతున్న బిచ్చగత్తెను చూచాడట. వెంటనే గుడిలోపలికి వెళ్ళి అమ్మవారికి చుట్టబెట్టిన పట్టుచీరను లాక్కొచ్చి ఆ దీనురాలికి కప్పే శాడట! 'అయ్యో, ఇంకేమైనా వుందా! తప్పుగదూ! అమ్మవారు కళ్ళు పోడిచెయ్యదా!' అనుకోవడం [illegible]. కాని, [illegible] [illegible].

సత్యనారాయణ [illegible] పుణరారంభం [illegible].

'చెప్పండి మీరు [illegible] చెప్పండి [illegible]. కాలాన్ని [illegible] సహించుకుంటారు'' అన్నారు.

'ఒకసారి హైస్కూల్లో [illegible] పరీక్షలు [illegible]. రెండు డిగ్రీల జ్వరం [illegible] పైన సోలి పోతున్నాను. పక్కనే కూచుని హెడ్మాస్టరుగారు కాఫీ త్రాగించారు. [illegible] వీలుగాకపోతే మానెయ్యి అంటూ బుజ్జగించారు. [illegible] హెడ్మాస్టరు గారూ! [illegible] పరీక్షలో నాకు పాసయ్యేందుకు కావలసిన మినిమమ్ మార్కులకన్నా అయిదు మార్కులు తక్కువగా వచ్చాయి. . . .''

'' . . . .''

'మిగిలిన సబ్జక్టులో ఎన్ని మార్కులొచ్చాయని అడగ లేదే మీరు! వాటిలో బాగానే వచ్చాయి. [illegible] ఆ రోజుల్లో రూల్సు చాలా స్ట్రిక్టుగా వుండేవి. ఏ విద్యార్థి తప్పినాసరే ఇంకొక సంవత్సరం అదే క్లాసులో వుండవలసిందేనని హెడ్మాస్టరు మినహాగా మిగిలిన హైస్కూలు పరీక్షల కమిటీ నిర్ణయించింది. అతే కమిటీ నిర్ణయానికి వ్యతిరేకంగా, పరిపట నిబంధనలను త్రోసి రాజంటూ నా పేరు ప్రమోషనులిస్టులో కనిపించింది. ఇక చూసుకోండి తమాషా! గిట్టని వాళ్ళు పై అధికారులకు ఆకాశరామన్న ఉత్తరాలు వ్రాసి పడే వారు. డి. ఇ. ఓ. గారు ఎంక్వయిరీ కోసం రెక్కలు కట్టుకుని వచ్చి వాలిపోయారు. ఎన్ని విధాలుగా తర్కించి అడిగినా హెడ్మాస్టరుగారు చెక్కుచెదరకుండా ఒక్కటే మాటపైన కూచున్నారు. 'వాడు నా స్టూడెంటు. వాడెలాంటి స్టూడెంటయిందీ నాకు తెలుసు. వెధవ ముదనష్టం అయిదు మార్కులకోసం వాణ్ణి ఫెయిల్ చెయ్యమంటా రటండీ! మిగిలిన వాటిల్లో అరవైలూ, డెబ్భయిలూ రాగా, ఒక సబ్జెక్టులో అయిదు మార్కులు తక్కువ కాగానే ఇకవాడు పై తరగతికి పనికి రాడంటారా? ఆ మాత్రం యోగ్యతను గుర్తించి ఒక స్టూడెంటును పాసుచేసే అధికారమైనా లేకపోతే ఇక నాకీ హెడ్మాస్టరు గిరీ ఏం చేసుకోవానికండీ! మీకొక నమస్కారం! దీన్ని నేను తప్పనుకో లేదు. కర్తవ్యమను కున్నాను. తర్వాత మీ ఇష్టం.' అనేశారు. పాపం, డి. ఇ. ఓ గారు మాత్రం ఏంచేస్తారు? ఈ మొండివాడిలో గొడవెందు కనుకుని విషయ వివరణ చేస్తూ ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా ఈ ఒక్క కేసును మాత్రం మన్నించవలసిందిగా డైరెక్టరుగారికి సిఫార్సు చేసి తమ పాట్లేవో తాము పడ్డారు. . . .''

సత్యనారాయణ కథనం వల్ల నా కొక విషయం తెలిసింది. వెంకట్రావుగారు వుండుండి ఒక అవకతవక పని చెయ్యడ మనేది అర్థాం

తరంగా వచ్చింది గాదు., ఇదాయనకు అదినుంచీ వున్న జబ్బేనన్న మాట!

మరికొంత సేపటివరకూ, అలాగే లోకాభిరామాయణంలో కాలం వేగించి 'ఇక వెళ్లొస్తానండీ' అంటూ లేచి నిల్చున్నాడు సత్యనారాయణ.

'రేపాదివారం గదా! హెడ్మాష్టరు గారొస్తే రావచ్చు. రేపు సాయంకాలం వచ్చి వెళ్ళండి'' అన్నాను.

'అబ్బే, వీల్లేదండి! రేపు నాకు నైట్‌డ్యూటీ వుంటుంది' అన్నాడు సత్యనారాయణ.

'నైట్ డ్యూటీయా! ఏ డిపార్టుమెంటులో వున్నారు?''

'రైల్వేలో పని చేస్తున్నానండీ, డ్రయివరుగా!'

చివరి మాట చెవిలో పడేసరికి నా సందేహం పొగమంచులా విచ్చిపోయింది. రెండు పర్యాయాల్లోనూ మొదటిసారి యూనిఫారంలో చూచాను గనుక, రెండోసారి మామూలు దుస్తుల్లో యితణ్ణి గుర్తుపట్టలేక పోయివుంటాను.

కథకంతా కీలకప్రాయమైన సంఘటనకు నా కిప్పుడొక సంజాయిషి దొరికినట్లయింది. ఇతడి చేతిలోనుంచి 'పిక్చర్' జారి క్రింద పడిపోవడం కేవలం ఒక పొర్పులాంటి సంఘటనే కావచ్చు. బండిని కాసేపు నిలబెట్టడం కోసం ఒక సాకుగా ప్రయత్నపూర్వకంగానే యితడా పనిముట్టును జారవిడిచి వుండవచ్చుననుకోడానికి ఎంతైనా అవకాశం వుంది.

ఎలాగైతేనేం కొండను త్రవ్వగలిగినంత పెద్ద ప్రయత్నం చేయకుండానే నేను ఎలుకను పట్టేయగలిగాను.

* * *

బాణాపురం వచ్చేసరికి వెంకట్రావుగారి వ్యక్తిత్వం చుట్టూ అద్భుతమైన 'యిమేజ్' ఒకటి వెలిసిందని ఫ్రెండ్సు గమనించాను. పూరి ఎక్స్‌ప్రెస్ రైలుదారి ఏర్పడి నూరేళ్లు దాటింది. నాటికీ నేటికీ రైలొకపోని స్టేషను నుంచి కదిలిన తర్వాత మార్గ మధ్యంలో దాన్ని ఆపివెయ్యగలిగిన మానవమాత్రుడెవడూ లేడు, ఒక వెంకట్రావుగారు తప్ప!

అది వట్టి అపోహ అని నాకు తెలుసు. అవసరమైతే నిరూపణ చెయ్యగలను గూడా! కానీ తెరా నా వాదం విన్న తర్వాత ఆ మూఢ జనులు నా పైన్నే విరగబడి 'అలాగైతే ఆ రోజు బండిలో సత్యనారాయణ అనే డ్రయివరు రావడం ఎలా సంభవించింది? అందుకైనా కారణం వెంకట్రావుగారి మహత్యం కాదా?'' అంటూ ప్రశ్నించి, నన్ను నిరుత్తరుణ్ణి చేస్తారేమోనన్న భయం నా కుండనే వుంది.

ఐతే ఒకటి. తన చుట్టూ ఏర్పాటుచేసుకున్న 'యిమేజ్'ని వెంకట్రావుగారు తన చేచేతులా కూలిపెవెయ్య జూడడం గూడా విచిత్రతనంలో ఒక అంశమేనేమో 'అబ్బే, ఇందులో నేను చేసిన యింద్రజాలమేముందయ్యా! ఒక మనిషి నావ్రబతుకులో వున్నాడని తెలియగానే డ్రయివరు బండిని ఆపేసి వుంటాడు. 'రూలు' కన్నా మనిషి ముఖ్యంగదా!'' అంటుంటాడాయన.

ఆయుర్వేదంలో ఆహార నియమములు

వైద్యవిశారద చదలవాడ రాజరాజేశ్వర శర్మ B.A.

నేడు వ్యాధు లెక్కువగా నుండుటకు విశేషించి జీర్ణకోశమునకు సంబంధించిన వ్యాధులే ఎక్కువగ నుండుటకు ప్రధానమైన కారణము మన భారతీయ చికిత్సా శాస్త్రమైన ఆయుర్వేదంలో చెప్పబడిన ఆహార నియమములను పాటింపకుండుటయే యనుట సాహసము గాదు.

ఆయుర్వేదాచార్యులైన చరక సుశ్రుత వాగ్భటాదులచేత వివరింపబడిన ఆహార నియమముల ననుసరించిన దీర్ఘారోగ్య జీవితమును పొందవచ్చును.

ప్రతిదినము వాడవలసిన ఆహార పదార్థములు :

వరి, గోధుమలు, యవ ధాన్యము, అరువది దినములలో పండెడి వడ్లు, పెసలు, కొండలు, నీరు—ఇవి తక్కువగ నుండు ప్రదేశములో జీవించు పశు పక్ష్యాదుల మాంసము, చెంచలికూర, పొంకూర, లేత ముల్లంగి, చక్రవర్తికూర, కరక్కాయ, ఉసిరికకాయ, ద్రాక్ష, దానిమ్మపండు, పొట్లకాయ, పెసలు, పంచదార, ఆవుపాలు, ఆవు నెయ్యి, వర్షము పడునప్పుడు ఆకాశమునుండియే విధి ననుసరించి పట్టబడిన నీరు, తేనె, ఇందుప్పు—వీనిని మరియు ఆరోగ్యమును అనువర్తింపజేయునట్టివియు, వ్యాధులను బోగొట్టునట్టివియు నగు ఆహార పదార్థములను (పొన్నగంటికూర, కాచికూర, గుండకలగర, కరివేపాకు, పులిచింతాకు, కందగడ్డ, నీరుల్లి, వెల్లుల్లి, పెద్దగుమ్మడి, (గుడు—మొదలగునవి) ప్రతిరోజు ఆహారమునందుపయోగించవలయును. (అష్టాంగ సంగ్రహము)

ఉసిరిక కాయలను వూరుగాయచేసియు, లేక ఎండబెట్టి వరుగు చేసి పచ్చడి చేసియు వాడవచ్చును. కరక్కాయను గూడ వూరుగాయ వేసి వాడవచ్చును.

ఉసిరికలోనుండు 'సి' విటమిను ఇరువది కమలా పండ్లలోనుండు 'సి' విటమినుకు సమానమైనదనియు, దీనిలోనుండు విటమిను మాత్రము వీనిని ఎండబెట్టినను, ఉడికించినను నశించుట లేదని పాశ్చాత్య వైద్యశాస్త్రము తెలుపుచున్నది.

ప్రతిదినము వాడకూడని ఆహార పదార్థములు :

మినుములు, అలసందలు, అనుములు, మొలక వచ్చిన ధాన్యము, పచ్చి ముల్లంగి, తామర మొదలగు వాని దుంప, తామరతీగె, ఎండి పోయిన కూరలు, బియ్యపు పిండి మొదలగు పిష్టముతో చేయబడిన వంటకము, తేనె పాకమని చెప్పబడు తేనెవంటి బెల్లము, పులిసిన మద్యము, చిక్కని శరీరముగల జంతువుల మాంసము, పంది, గొర్రె, ఆవు ఎనుము—వీనియొక్క మాంసము, చేపలు, విరిగిపోయిన పాలు, పెరుగు, మజ్జిగనో లేక పెరుగునో పాలతో చేర్చి పక్వము చేయబడిన పదార్థము, యవక్షారము మొదలగు క్షార ద్రవ్యములు—వీనిని ప్రతిదినము ఆహారమున వాడకూడదు. (అష్టాంగ హృదయము)

పై వస్తువులను ప్రతిదినము వాడరాదు. అప్పుడప్పుడు వాడుటవలన హాని కలుగదు.

రాత్రి సమయమునందు పెరుగు ఎన్నడైనను [illegible] వాడరాదు. (అష్టాంగ సంగ్రహము)

భోజన నియమము :

ఉదయము, రాత్రి—ఈ రెండు వేళలయందే భోజనము చేయవలయును. దీనికి మధ్య భుజింపరాదు.

(భావ ప్రకాశము)

ఏ పదార్థమును తినవలెననిపించునో ఆ పదార్థమును భోజనము చేయునప్పుడే తినవలయును. అటుగాక కోరినప్పుడు మాటిమాటికి తినుచుండినచో ఆహారము జీర్ణింపబడదు. ఆశయమువారలకు ఎక్కువైన విశ్రాంతి దొరకనందున అవి క్రమముగా [illegible] నెంది వ్యాధిగ్రస్తమగుట కవకాశ మేర్పడగలదు.

పగటి భోజన సమయము :

ఉదయమున తొమ్మిది గంటల తరువాత పండ్రెండు గంటల లోపలనే భుజించవలయును. (భావ ప్రకాశము)

రాత్రి భోజనము :

రాత్రియందు తొమ్మిది గంటల లోపలనే భోజనము చేయవలయును. ఉదయమున భుజించు యాహారమునకంటె కొంత తక్కువ భుజింపవలయును. లేనిచో జీర్ణమగునట్టి యాహారమునే తినవలయును.

భుజించునప్పుడు మంగళ ద్రవ్యములను చూడవలెను :

భోజనము చేయునప్పుడు మంగళకరమైన వస్తువులను చూడవలయును. దీనివలన మనస్సుకు ఉల్లాసము, ఆయుర్వృద్ధి, ధర్మవృద్ధి గలుగును. (భావ ప్రకాశము)

భోజనమునందు దారు రసములను వాడు క్రమము :

భుజించునప్పుడు మొట్టమొదట తీపు రసముగల యాహార పదార్థములను, మధ్యలో పులుపు, ఉప్పు రసములుగల పదార్థములను, చివర కారము, చేదు, ఒగరు రసములు గల ఆహార పదార్థములను తినవలయును. (సుశ్రుత సంహిత)

భోజనమునందు పండ్లను వాడవలెను :

భుజించునప్పుడు మొదట దానిమ్మపండు, ద్రాక్షపండు మొదలగు పండ్లను తినవలెను (సుశ్రుత సంహిత)

శిశువునకు గూడ ఆరవనెలనుండియే అన్నముతో గూడ పండ్లను గూడ తినిపించవలయును. (కాశ్యప సంహిత)

ఆహార పరిమాణము :

ఎవని కెంత ఆహారము తినిన ఏవిధమైన వికారములు గలుగక సుఖముగ జీర్ణమై బలము గలుగునో నది యతడు భుజించదగిన ఆహార ప్రమాణము. (చరక సంహిత)

పెరుగును వాడుటలో నియమములు:

పెరుగును రాత్రివేళ భుజింపరాదు. పగటివేళయందుకూడ ప్రతిదినము వాడరాదు. చైత్రము, వైశాఖము, జ్యేష్ఠము, ఆషాఢము, ఆశ్వయుజము, కార్తికము—ఈనెలలయందు ఎప్పుడెప్పుడు కూడ పెరుగు నుపయోగించకూడదు. పెసరపప్పు, తేనె, నెయ్యి, పంచదార, ఉసిరికకాయ—వీనిలో నేదేని యొకదానిని చేర్చకుండ పెరుగును వాడకూడదు. పూర్తిగ తోడని పెరుగు నుపయోగించరాదు. ఈ నియమములను అనుసరించక పెరుగును భుజించినచో నది జ్వరము రక్తపిత్తము, విసర్పము, కుష్ఠము పాండువు—ఈ వ్యాధులను సంభవింపజేయును.

(అష్టాంగ సంగ్రహము)

ఉప్పునైనను చేర్చక పెరుగును భుజించకూడదు.

(భావ ప్రకాశము)

భోజన క్రమము:

భోజనమును చేయుటకుముందు కాళ్ళు, చేతులు, ముఖము—వీనిని కడుగుకొని, ఏకాంతమునందు తనకు ప్రియమైన వారితో గూడి ఏ యాహార పదార్థమును దూషించక, తనకు ప్రియమైన ఆహార పదార్థములను మిక్కిలి త్వరపడక మిక్కిలి ఆలసించక, మౌనముగ భుజించుటయందే లగ్నమైన మనస్సుగలవాడై తనకు ప్రియమైన వారు వడ్డించగా భుజించవలయును. (అష్టాంగ హృదయము)

భోజనమునందు మొట్టమొదట కఠినముగనుండు యాహార పదార్థములను నేతితో చేర్చి తినవలెను. ఆటుపిదప మృదువుగనుండు పదార్థములను, కడపట ద్రవమైన పదార్థములను వాడవలెను.

(భావ ప్రకాశము)

నీళ్ళు త్రాగుటలో నియమములు:

భోజనము చేయునప్పుడు ఆహారమునందు రుచి కలుగుటకును, ఆహారము చక్కగ జీర్ణమగుటకును మధ్య మధ్య చల్లని నీళ్ళను కొద్ది కొద్దిగ త్రాగవలయును. (రాజమానసోల్లాసము)

ఒకచోట నీరును త్రాగి యది జీర్ణమగుటకు ముందుగనే వేరొక తావులోని నీరును త్రాగకూడదు. చన్నీటిని త్రాగి యది జీర్ణమగుటకుముందే కాగి చల్లారిన నీరును త్రాగకూడదు. కాగి చల్లారిన నీరును త్రాగి యది జీర్ణమైన తరువాత గూడ మరువేళ భోజనము చేయుటకు మునుపే చన్నీటిని త్రాగకూడదు. కాగి వేడిగనుండు నీళ్ళను త్రాగి యది జీర్ణమగుటకు మునుపే చన్నీటిని త్రాగకూడదు.

(అష్టాంగ సంగ్రహము)

చన్నీరు ఆరు గంటల కాలములోను, కాగి చల్లారిన నీరు మూడు గంటల కాలములోను, కాగి గోరువెచ్చగ నుండు నీరు ఒక టిన్నర గంట కాలములోను జీర్ణమగునని భావ ప్రకాశమ్మున తెలుప బడినది.

భుజించిన వెంటనే చేయదగినవి:

భుజించిన వెంటనే మనస్సునకు ప్రియమైనటువంటి పాటలు, కథలు వీనిని వినవలయును, అందమైన వస్తువులు, చిత్రములు చూడవలయును. తనకు నచ్చిన రసములుగల కొన్ని [illegible] వలయును. చందనమును పూసుకొనవలయును. సుగంధ పుష్పములను తాకవలయును—ఇట్లు చేయుటవలన భుజింపబడిన యాహారము కడుపులో బాగుగ అరుగును.

భుజించిన పిదప తాంబూలమును సేవించుటయు హితమైనదే.

(సుశ్రుత సంహిత)

భుజించిన పిదప నూరడుగులు నడువవలయును:

భుజించిన వెంటనే మెల్ల మెల్లగా నూరడుగుల దూరము పచారు చేయవలయును. ఇట్లు చేయుటవలన కడుపులోని యాహారము జీర్ణమగుటకు యనుకూలముగ దిగబడును. మెడ, మోకాళ్ళు నడుము పిటియందు లాఘవ మేర్పడును. (భావ ప్రకాశము)

భుజించిన వెంటనే చేయరాని పనులు:

భుజించిన తర్వాత, నీరు త్రాగిన వెంటనే బిగ్గరగా చాలసేపు మాట్లాడుట, త్రోవ నడచుట, పరుండుట, నిప్పునకు దగ్గరగ నుండుట బండిలో ప్రయాణము చేయుట, ఈదుట, గుర్రపుస్వారి చేయుట—ఈ పనులను చేయకూడదు. (అష్టాంగ హృదయము)

భోజనముచేసి సుమారు ఒక గంటసేపు గడచువరకు దేహ పరిశ్రమ చేయుట, స్త్రీని కలియుటయు తగదు.

(భావ ప్రకాశము)

దప్పికతో భుజించుట, ఆకలితో నీరు త్రాగుట కూడదు:

దప్పిక కలిగిన వెంటనే భోజనము చేయరాదు. ఆకలి గొన్న వాడు నీరు త్రాగకూడదు. దప్పికగొన్నవాడు భుజించుట వలన గుల్మ రోగము (కడుపులో నేర్పడు ఒక విధమైన బల్ల) సంభవించును. ఆకలిగలవాడు నీరు త్రాగుటవలన జలోదర వ్యాధి (కడుపులో నీరు బుట్టుట) గలుగును. (భావప్రకాశము)

అలసట చెందిన వెంటనే భుజింపరాదు:

అలసట నిచ్చు పనులను చేసి అలసిపోయిన వెంటనే భోజనమును చేయకూడదు. నీరును త్రాగరాదు. అలసిపోయిన వెంటనే భుజించుటవలన నీరు త్రాగుటవలన జ్వరము, వాంతి సంభవించును.

(ఆత్రేయ సంహిత)

ఎక్కువ మాట్లాడుటచేత, అలసిపోయి వెంటనే భుజించుట వలన కంఠస్వరము చెడిపోవును. ఎండలో తిరిగి వచ్చిన వెంటనే పాలు త్రాగిన రక్తపిత్త వ్యాధి గలుగును. (అష్టాంగ సంగ్రహము)

ఆకలెత్తకే ముందే భుజించరాదు:

మంచి ఆకలెత్తుటకు ముందుగనే భోజనము చేయుటవలన తలనొప్పి, అజీర్ణము, వాంతి మొదలగు వ్యాధులు సంభవించును. మరణము కూడ సంభవించవచ్చును. (సుశ్రుత సంహిత)

ఆకలి యణగిపోయిన పిదప భుజించరాదు:

ఆకలి యణగిపోయిన తర్వాత భుజించుటవలన భుజింపబడిన యాహారము మిక్కిలి శ్రమతో జీర్ణమగును. మరుసటివేళ యందు ఆహారాపేక్ష కలుగదు. (సుశ్రుత సంహిత)

ఆకలి నణచి పెట్టకూడదు :

ఆకలి నణచి పెట్టుటచేత దేహము కృశించి, ఆహారమునందు రుచి లేకపోవుట, బడలిక, తల తిరుగునట్లుండుట, బలహీనత—మొదలగు వ్యాధులు సంభవించును. (అష్టాంగ హృదయము)

దప్పిక నణచి పెట్టరాదు :

దప్పి నణచి పెట్టుటచేత క్షయము, బలహీనత, చెవిటితనము, మైకము, తల తిరుగునట్లుండుట, హృదయమునకు సంబంధించిన వ్యాధులు సంభవించును. (అష్టాంగ హృదయము)

భుజింపదగని యాహార పదార్థములు :

అశుభ్రమైనది, విషదూషితమైనది, ఇతరులు ఎంగిలిచేసి విడచినది, రాయి, గడ్డి, పెంకు—వీనితో కూడినది, మనస్సుకు నచ్చనిది, ముందురోజు వండబడినది, రుచిలేనిది, దుర్గంధము గలది, వాని సేపటికి ముందే వండబడినది, మిక్కిలి కఠినమైనది, మిక్కిలి చల్లబడిపోయినది, రెండవసారి వేడి చేయబడినది, గంజిలో కూడినది, కాలిపోయినది, ఇట్టి ఆహారమును తినకూడదు. (సుశ్రుత సంహిత)

కూరగాయలు మిక్కిలి ఎక్కువగ గలది, చామ ధాన్యము మొదలగు మట్టమైన ధాన్యపు అన్నము గలది, కారము, పులుపు, ఒగరు, ఉప్పు—ఈ రసములు మెండుగ గలది, ఒకే రసము గలది, తన దేహతత్వమునకు సరిపడనిది, తేలికగ జీర్ణము గానట్టిది, ఎండిపోయినది—ఇట్టి ఆహారమును భుజించకూడదు. (అష్టాంగ సంగ్రహము)

త్రాగ తగని నీరు :

బురదచేత మలినమైనది, పాచి, పచ్చిక, ఆకులు—వీనితో వ్యాప్తమైనది, సూర్య చంద్రుల రశ్మి సోకనట్టిది, అశుభ్రమైన గాలి చేత తాకబడ నట్టిది, అప్పుడే వర్షించినట్టిది, తేటగ నుండనట్టిది, మందముగ నుండునది, నురగతోను, క్రిములతోను కూడినది, ఎండ వేడిమిచేత కాగినది, మిక్కిలి చల్లగ నుండునట్టి నీరును త్రాగకూడదు. (అష్టాంగ హృదయము)

విరుద్ధాహారములు :

పండ్లను తిని పాలను త్రాగకూడదు. పాలను త్రాగి వెంటనే పండ్లను తినరాదు. పుల్లటి వస్తువులను పాలతో గూడ తినకూడదు. పాలు త్రాగినతోడనే పుల్లని పదార్థములను తినరాదు. పాలను ఉప్పు చేర్చి త్రాగరాదు. ఉలవలు, అనప, పెసర, అలచందలు, మినుములు, అలసందలు—వీని పాలతో కూడ తినకూడదు. ఆకు కూరలనుగాని గడ్డకూరలనుగాని పెరుగులో చేర్చి తినకూడదు. ముల్లంగితో కూడ మినుములు వంటకమును తినరాదు. పచ్చి నూనెతో తయారైన సగ్గువ పిండివంటలు పనికిరావు. మద్యము, పెరుగు, తేనె వీని పుచ్చుకొని పైన వేడియైన పదార్థములను పుచ్చుకొనరాదు. చల్లటి వస్తువులను వేడియైన వాటితోను, క్రొత్తవైన వాటిని పాతబడిన వాటితోను పచ్చి వస్తువులను ఉడికించిన పదార్థములతోను చేర్చి తినకూడదు. (అష్టాంగ సంగ్రహము)

ఆకుకూరలనుగాని, ముల్లంగిని తిని పాలు త్రాగరాదు. అరటి పండును పెరుగుతోగాని, మజ్జిగతోగాని, తాటిపండుతోగాని తినకూడదు. కాచియాకు కూరను పిప్పళ్ళు, మిరియాలు, తేనె, బెల్లము వీనితో చేర్చి తినకూడదు. ముందురోజు వండిన కాచియాకు కూరను తినరాదు. నువ్వులను చేర్చి వండబడిన బచ్చలికూర అతిసార వ్యాధిని (బేది) కలిగించును. జింక, కోతి, వీటి మాంసమును పెరుగుతో చేర్చి తిన తగదు. కంచు పాత్రలో పదిరోజులుంచబడిన నేతిని వాడరాదు. చేపలను పాలతో గూడ తినకూడదు. (అష్టాంగ హృదయము)

ఆవాలను చేర్చి వేపబడిన పావురముయొక్క మాంసమును పాలతో గూడ తినకూడదు. (భేల సంహిత)

ముల్లంగిని బెల్లముతో చేర్చి తినతగదు. (కాశ్యప సంహిత)

ముల్లంగిని తేనెతోను తినకూడదు. చేపలను బెల్లము, పంచదార, కలకండ వీనితో చేర్చి తినరాదు. నువ్వుల భక్షణమును కలితో తినకూడదు. (సుశ్రుత సంహిత)

వేరు ఏ యారోగ్య విధులను యనుసరింప కున్ననూ ఆహార నియమము ఒక మాత్రమే పాటించి హితమైన యాహారమునే భుజించినచో మానవుడు వ్యాధి విముక్తుడై, జితేంద్రియుడై నూరేండ్లు జీవించునని చరకాచార్యు లిట్లాశీర్వదించిరి.

'షట్ త్రింశతం సహస్రాణి రాత్రీణాం హిత భోజనః
జీవత్యనాతురో జంతు ర్జితాత్మా సంమత స్సతామ్'

తెలుగులో స్వీయచరిత్రలు

డా॥ అక్కిరాజు రమాపతిరావు

తాను వ్రాసుకొన్న తన చరిత్ర అనే అర్థంలో స్వీయ చరిత్ర మన్న శబ్దాన్ని మొట్టమొదట ప్రయోగం చేసిన వారు గురుజాడ శ్రీరామమూర్తి గారేమోనని పిస్తుంది. వారు తమ కవి జీవితాలన్న గ్రంథానికి పీఠిక వ్రాస్తూ, సమకాలీనులైన కవులను, తమ గ్రంథంలో చేర్చక పోవటానికి కారణం వారు వారు తమ 'స్వీయచరిత్ర'లను వ్రాసుకొంటారని ఆశించటమే అని తెలిపారు.[1] వారు ఆయన ఆశించినట్లుగా ప్రఖ్యాతులైన ఆ కాలపు కవులు చాలా మంది స్వీయ చరిత్రలు వ్రాసుకోలేదు. కొక్కొండ వేంకటరత్నం పంతులుగారు, మండపాక పార్వతీశ్వర శాస్త్రిగారు మొదలైన కొన్ని పండిత కవులు మాత్రము, పద్య కృతులుగా తమ చరిత్రను పూర్తిగా కాక పోయినా స్వీయచరిత్రాంశాలను గ్రథితం చేశారు. కొక్కొండ వేంకటరత్నం పంతులు గారు రచించిన బిల్వేశ్వరీయ మన్న మహా కావ్యంలోనూ, బిల్వేశ్వరీయ శతకం లోనూ, తమచరిత్రను సంగ్రహంగా చెప్పుకొన్నారు. అట్లానే మండపాక పార్వతీశ్వరకవిగారు కూడా ఆత్మపర్యాయ చర్య అన్న నామాంతరం గల 'హరిహరేశ్వర శతకాన్ని', హరిహరేశ్వరదేవ మహానుభావ, అన్న మకుటంతో తమస్వీయ చరిత్రాత్మకంగా ప్రచుర పరిచారు. ముద్రిత గ్రంథ చింతామణి అన్నపేరుతో అద్భుతమైన సారస్వత పత్రికను సుమారు ఇరవై సంవత్సరాలు నిర్వహించిన యశః కాయులు పూండ్ల రామకృష్ణయ్య గారు, మండపాక వారి శతకానికి పీఠికను వ్రాస్తూ, ఈ కవిగారు సంస్కృతాంధ్రముల యందసమాన పాండిత్యము గలిగి ఖ్యాతి బొంది యున్నారు. వీరు వ్రాసిన గ్రంథములు, శతకములు, మాలికలు లోనగునవి పెక్కులున్నవి. ఇట్టి కవి చరిత్రము ప్రత్యేక గ్రంథముగ ప్రకటింప యత్నించి తత్కవిం బ్రార్థింపగ వారు తమ బాల్యప్రభృతి జరిగిన చర్య యంతయు హరహరేశ్వర శతకముగ రచియించి దానికిం టీక వ్రాయుచున్నారు. ఇందు నీ కవికిం బండ్రెండవ సంవత్సరము మొదలిప్పటివరకు జరిగిన విద్యావిషయక ప్రసంగములన్నియు గోచరించును. ఇప్పుడిక్కవికి నరువదియొక్కటవ సంవత్సరము జరుగు చున్నది. ఇట్టి గ్రంథ మీ భాషకు నూతనముగా దీనిం బ్రకటింప ప్రయత్నించి నారము' అని వ్రాశారు.[2]

అయితే స్వీయచరిత్ర మన్నప్రక్రియ ఆంగ్ల సాహిత్య ప్రభావం ద్వారా తెలుగులో వచ్చిన కొత్తప్రకియ అనుకొంటే, ఆంగ్లంలో అనూచానంగా స్వీయచరిత్రం, వచన రచనగానే విలసిల్లటం చూడ వచ్చు. అంతేకాక మన ప్రాచీన కవులందరూ కూడా అంతో, ఇంతో, కృత్యవతారికలలో, తమస్వీయ చరిత్రను వ్రాసుకొన్నారు కదా అని అనవచ్చును. కాబట్టి, స్వీయ చరిత్ర ప్రత్యేక గ్రంథంగా అందునా వచనంలో అదికాక, ఆంగ్ల సాహిత్యరీతుల ప్రభావంతో తెలుగులో ఉద్భవించిన కొత్త ప్రక్రియగా మనం సంభావించి సమీక్ష చేయవలసి వస్తే, తెలుగు సాహిత్యానికి అనేక నూత్న ప్రక్రియలను, అందించి, తెలుగు సరస్వతిని అనేక విధాలుగా అర్చించిన కందుకూరి వీరేశలింగం పంతులుగారే, యీ దాన్ని కూడా తెలుగులోకి మొట్టమొదట తెచ్చారని చెప్పవలసి ఉంటుంది. అప్పటినుంచీ తెలుగులో స్వీయ చరిత్రలు కొన్ని వచ్చాయి.

స్వీయ చరిత్ర మన్న నామకరణం ఆ ప్రక్రియకు పెట్టటం తప్పనీ, వీరేశలింగం పంతులుగారికి వ్యాకరణం తెలియక, అట్లాప్రయోగం చేశారని కాశీభట్ల బ్రహ్మయ్య శాస్త్రిగారు, పంతులు గారిని, తీవ్రంగా అధిక్షేపించారు. ఆయన మాటల్లోనే చెప్పాలంటే 'స్వీయ చరిత్ర మందప శబ్దము. అవ్యాఘ్రాత పాణినీయ గంధులగు పంతుల వారిది యెరుగక గ్రంథమునకీ నామ కరణము గావించిరి.' అన్నారు. తన చరిత్రను తాను వ్రాసుకోవటాన్ని స్వకీయ చరిత్ర'[3] అని కాని, 'శౌవచరిత్ర' అని కాని, 'స్వ చరిత్ర' అని కాని పిలవాలని అంతేకాని, స్వీయచరిత్ర మని అనకూడదని, బ్రహ్మయ్య శాస్త్రిగారు గట్టిగా ఆక్షేపించారు. పంతులుగారి స్వీయ చరిత్రను ఆర్యమతబోధిని అన్న పత్రికలో చాలా సంచికలలో విమర్శించారు. అయినా బ్రహ్మయ్య శాస్త్రి గారి మాట నెవరూ పట్టించుకోలేదు. తెలుగులో యీ ప్రక్రియ కిప్పుడు ఈ పేరే రూఢమైపోయింది. వీరేశలింగం పంతులు గారికి తరువాత ఎందరో తమ చరిత్రలను స్వీయ చరిత్రలనే సంబోధించారు.

ఇంగ్లీషు ప్రభావంతో, సంప్రదాయంతో, తెలుగులో వెలువడిన, స్వీయ చరిత్రలలో, పంతులుగారిదే మొదటిది అని చెప్పాలి. అందుకే కాబోలు. 'తెలుగు భాషలో స్వీయ చరిత్రమును వ్రాయ బూనుకొనుట కిదియే ప్రథమ ప్రయత్నము' అని పంతులు గారు పీఠికలో వ్రాసుకొన్నారు.

అసలు స్వీయ చరిత్ర లెందుకు వ్రాసుకొంటారు., వ్రాయటంలో విశేషం ఏమిటి? అని విచారిస్తే, తాముజీవించి ఉన్నకాలానికి, దేశానికి, సంఘపరమైన అభ్యుదయానికి ప్రాతినిధ్యం వహించిన మహాపురుషులు ముందు తరాల వారికి అప్పటి దేశ కాల పరిస్థితులు తాము ఎదుర్కొన్న సమస్యలు, పడిన పాట్లు, అనుభవించిన కష్ట నష్టాలు, పొందిన అవమాన సన్మానాలు, తెలియ పరచాలన్న ఉత్సుకంతో వ్రాసుకొంటారని, అదే ప్రధానమైన ప్రేరణ మని అనుకోవచ్చు.

ఇంగ్లీషు విజ్ఞాన సర్వస్వంలో యీ ప్రక్రియను గురించి ఇట్లా ఉన్నది.[4]

"Autobiography, as the suggestive nomenclature of Southey implies is the biography of a person written by himself. Its motives are various among others self-scrutiny for self edification, self justification, as Cardinal Newman's beautifully written Apologia Projuavita (1864), a nostalgic desire to linger over enchanting memories as Selma Laserlof's Marbacha (1922), belief that

one's experiences may be helpful to others, as Hellen Keller's 'The Story of my life (1903). an earnest attempt to orient self amid a world of confusion, as The Education of Henry Adams (1906), the urge for artistic expression or the purely commercial desire to capitalize on fame or position ఆక్సుఫర్డ్ ఇంగ్లీషు నిఘంటువులో డిక్షి గ్రార్ది "(Auto + biography), The writing of one's own History, the story of one's life written by himself" అని ఉంది.

మన దేశంలోకూడా ఆధునిక కాలంలో, మహనీయులైన దేశ నాయకులు, పూత చరిత్రులైన, సంఘ సంస్కర్తలు, ఆచార్యపురుషులు, త్యాగధనులు, అనేక రంగాలలో పేరు ప్రఖ్యాతులు పొందిన వారు తమతమ మాతృభాషల్లోనూ, ఇంగ్లీషులోనూ, స్వీయ చరిత్రలు వ్రాసుకోవటం జరిగింది.

ఆధునిక ప్రమాణాలను బట్టి తెలుగులో మొట్టమొదటిసారి స్వీయచరిత్రం వ్రాసింది వీరేశలింగం పంతులుగారే అని అనుకొన్నా, తెలుగు వాళ్ళలో మాత్రం ఆయన ప్రథముడు కాక పోవచ్చు. ఏనుగుల వీరాస్వామయ్యగారి కాశీయాత్రా చరిత్రాన్ని స్వీయచరిత్రాత్మకంగా పరిగణించినా, గణించక పోయినా, 15 మాసాల,15 రోజుల, 15 గంటల, యాత్రా వృత్తాంతంగా అనుకొన్నా, అట్లాఅని వీరాసామయ్యగారు యాత్రా చరిత్ర ముగిస్తూ వ్రాసు కొన్నారు. వెన్నెలకంటి సుబ్బారావు పంతులుగారనే మహనీయుడు 'ది లైఫ్ అండ్ జర్నల్ ఆఫ్ వెన్నెల కంటి సుబ్బారావ్' అనే పేరులో ఇంగ్లీషులో ఒక గ్రంథాన్ని వ్రాశారు కనుక, అది 1872వ సంవత్సరంలో మద్రాసులోని ఫాస్టర్ ప్రెస్‌లో అచ్చయింది కనుకా, స్వీయచరిత్రం వ్రాసుకొన్న, ఇంగ్లీషులో వ్రాసి నప్పటికీ, మొదటి తెలుగు పెద్ద మనిషి సుబ్బారావు పంతులుగారే అవుతున్నారు. ఈయన చాలా గొప్పవాడు. మద్రాసులో యీనాటి హైకోర్టు స్థానీయమైన 'సర్ అదాలత్ కోర్టు' అనే ఉన్నత న్యాయస్థానంలో పదెనిమిది భాషల తర్జుమా పనిచేసే మహోన్నతమైన చీఫ్ ఇంటర్ ప్రెటర్ పదవిని అతి దక్షతతో బహు కాలం నిర్వహించిన ఘనత సుబ్బారావు పంతులు గారిది. ఆసేతు శీతాచలం, రెండు మార్లు పర్యటనచేసి, ఆయా వివరాలన్నీ సుబ్బారావు పంతులుగారు తమస్వీయ చరిత్ర లో పొందుపరిచారు. సి. ఐ. ఇ. మొదలైన బిరుదులు పొంది, ఆ రోజుల్లో దేశీయులు పొంద గలిగిన అత్యున్నత అధికార స్థానాన్ని పొంది గవర్నర్ కార్యాలోచన సభలో, సభ్యులై గొప్పసేవ చేసిన, పళ్ళె చెంచల రావు పంతులుగారనే వారు కూడా తమస్వీయచరిత్రం వ్రాసుకొన్నట్లుగా 'కొందరు వెల్నాటి గొప్పవారు' అన్న చిన్న పుస్తకంలో నంగినోలు వేంకటరంగయ్య గారు వ్రాశారు. పళ్ళె చెంచల రావు పంతులుగారు సంఘ సంస్కరణాభిమానులు, మత సంస్కరణాభిమానులుకూడా. వీరు వీరేశలింగం పంతులుగారికి సమకాలికులు. పంతులుగారు తలపెట్టిన సంఘ సంస్కరణోద్యమపు తొలినాళ్ళలో చెన్నపట్నంలో, యీ చెంచలరావు పంతులుగారు దివాన్‌బహదూర్ రఘునాథరావు గారితో కలిసి పంతులుగారికితోడ్పడినట్లు పంతులు గారి స్వీయ చరిత్రలోనే ఉన్నది, అయితే పళ్ళె చెంచల రావు పంతులుగారి స్వీయ చరిత్ర [illegible] వ్రాశారో, ఎప్పుడు ఎక్కడ [illegible] స్పష్టంగా ఉన్నదో [illegible] గారు వ్రాయలేదు. [illegible] కొన్నిభాగాలు మాత్రం [illegible] పంతులుగారి స్వీయచరిత్రం [illegible] పూర్వంగా, అప్పటి రాజకీయ [illegible] ఉన్న స్థానం, [illegible] నిర్వహించిన సేవ మొదలైన విషయాలు [illegible] గారు. తెలుగులో మొట్టమొదటగా [illegible] మని చెప్పికొనటాన్నిబట్టి చెంచలరావు పంతులుగారు స్వీయ చరిత్ర ఇంగ్లీషులో వ్రాశారేమో అనుకోవలసి వస్తున్నది

చిన్నిబట్ల వీరేశలింగం పంతులుగారి స్వీయ చరిత్రయే ఆ శాఖకు శ్రీకారం అని స్పష్టపడుతున్నది. వీరేశలింగం పంతులుగారి స్వీయ చరిత్రం 1911వ సంవత్సరంలో మొట్టమొదటి సారి అచ్చయింది. పంతులుగారు [illegible] ప్రోత్సాహం [illegible] నాడె స్వీయ చరిత్ర రచనకు శ్రీకారం చుట్టినా, అనారోగ్య కారణాల వల్లనూ, సంఘ సంస్కరణ కార్యక్రమ [illegible] సాగించలేదు. చిరస్మరణీయులైన కొమర్రాజు లక్ష్మణరావుపంతులు గారు, వీరేశలింగం గారిని, ప్రోత్సహించి స్వీయ చరిత్రను రచింపచేసి, విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలి తరఫున మొదటి భాగాన్ని 1911లో అచ్చువేశారు. 1915లో రెండవ భాగాన్ని కూడా అచ్చువేశారు. వీరేశలింగం పంతులుగారు తమ స్వీయ చరిత్రను తమకు చేదోడు, వాదోడుగా ఉండి, షట్కర్మనిరతురాలైన ధర్మపత్ని రాజ్యలక్ష్మమ్మ గారికి, అంకితం చేశారు. విజ్ఞాన చంద్రికా గ్రంథమండలి వారు ప్రచురించిన స్వీయ చరిత్ర మొదటి భాగం మొదటి పుటలో యీ విషయం స్పష్టంగా ఉంది. తరువాత వచ్చిన ముద్రణలలో ఎవరి అలస భావమో, తెలివి తక్కువ తనమో, ఆ అంకితం పుటపరిహరించ బడింది 'నేను చేసిన సమస్త సత్ప్రయత్నములలోను, తోడు నీడగా ఉండి, నమ్ర హస్తములతో సదా నాకు సంరక్షణ భారాన్ని వహిస్తూ, బిడ్డను తల్లి కాపాడినట్లు ఏబది సంవత్సరముల కాలము మన ప్రాణమునకు ప్రాణమై యుండిన నా అర్ధాంగి లక్ష్మి శ్రీమతి రాజ్యలక్ష్మికి' వేనీ స్వీయచరిత్రాన్ని అంకితం చేస్తున్నానని, పంతుల గారు వ్రాసి కొన్నారు గదా. విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలి వాళ్లు వేసిన మొదటి ముద్రణం కాక, తరువాత పంతులుగారి స్వీయచరిత్రం మూడు సార్లు ప్రచురణ పొందింది కాని ఆ తరువాత మూడు ప్రచురణలలో కూడా యీ అంకితం విషయం కనిపించదు.

వీరేశలింగంపంతులు గారి స్వీయచరిత్రను గూర్చి చెప్పవలసి వస్తే, అది ఇంచుమించుగా అర్ధ శతాబ్ది ఆంధ్ర దేశపు సాంఘిక చరిత్ర మని చెప్పవలసి ఉంటుంది. అఖిల భారత దేశానికి రాజా రామమోహన రాయలు వారెటువంటి సేవ చేశారో దక్షిణ భారతానికి వీరేశలింగం పంతులు గారటువంటి సేవ చేశారు. తెలుగు సాహిత్యాన్ని, ఆయన మననపన్నం చేశారు. 'మహా నీరుడు, కార్యశూరుడు, ఆస్తిక మతావలంబకుడు, సంఘ సంస్కర్త, వచన రచనా పితా మహుడు, శతా

థిక గ్రంథకర్త, మహోదాత, మహాకవి యైన వీరేశలింగం పంతులు గారి చరిత్రమును, నాంధ్ర దేశమునందు జనించిన ప్రతి పురుషుడు ప్రతి స్త్రీయును, జదివి యందు గల ఎండల కొలది నీతి పాఠములు నేర్చుకొని ధన్యులగుదురు గాక యని చిలకమర్తి వారాశించారు. వీరేశలింగం పంతులుగారి స్వీయ చరిత్రం 1936 లో చిలకమర్తి పీఠికతోను, 1955లో భావరాజు వెంకట కృష్ణారావు గారి పీఠికతోను, ద్వితీయ, తృతీయ ముద్రణలుగా వెలువడింది 1962లో శ్రీ అంకరాజు శంకరరావుగారు, స్వీయచరిత్రము సంక్షిప్త ప్రతిగా వెలువరించారు. కాబట్టి యీ అరవై సంవత్సరాలలో పంతులు గారి స్వీయ చరిత్రం నాలుగు ముద్రణలు పొందింది ఇటీవల ప్రథమభాగపు ఆంగ్లానువాదం కూడా వెలువడింది శ్రీ వేమూరి రామకృష్ణారావు గారు చాలా కాలం క్రితం పంతులుగారి స్వీయ చరిత్రము ఆంగ్లంలోకి అనువదించడానికి పూనుకొన్నట్లుగా తెలుస్తున్నది. అది ఇటీవల అచ్చయింది.

వీరేశలింగంపంతులుగారి స్వీయ చరిత్రం వెలువడ్డ తర్వాత ఇంచు మించుగా యీ అరవై సంవత్సరాలలో అరవై స్వీయ చరిత్రలు వెలువడలేదు. ఏదైనా ఒక రంగంలో గణనీయమైన కృషిచేసి ఘనతను పొందిన వ్యక్తి తప్ప స్వీయ చరిత్రను వ్రాసుకోవటం— సార్థకం కాదు. కనుకనే ఎక్కువ సంఖ్యలో యీ చరిత్రలు రాలేదు.

పంతులుగారి తరవాత ప్రచురణ కాలాన్నిబట్టి వెంటనే పేర్కొనదగినది శ్రీ రాంబొట్ల జగన్నాథశాస్త్రిగారి స్వీయ చరిత్రం చాలా అద్భుతమైనది. నిప్పచ్చరపు పేద సంసారంనుంచి స్వయం కృషితో యీ మహానుభావుడు గొప్ప వకీలుగా పేరు ప్రఖ్యాతు లార్జించి, ధనం సంపాదించి, సార్థక జీవితాన్ని గడిపారు. తమ స్వీయ చరిత్రానికి ముందు మాటగా ఆయన ఇట్లా వ్రాశారు "చరిత్ర వ్రాయుట వలనాటు పాటు భాష కృషిచే దేలిన సారము. స్వీయ చరిత భరత ఖండ వాసులకు అంబురాసిమధ్య నెక్కడనో చిక్కిపోయి తెలియకుండిన భూమివలె నుండెను. సాధారణముగా మన కవులు వంశావళుల వ్రాయుటకును, మన భూమి యేలిక లట్టి వంశ వృక్షంబులు వ్రాయించుకొనుటకు సమ్మతించిరే కాని, సామాన్య జనులలో పురుష సింహాలనందగు వారి చరిత్రల దలపెట్టరైరి. కృతికర్త వ్రాయు పదవతారిక గాని, కృతిపతి యభిలషించు 'వంశవర్ణన'గాని లోకాతీతుండగు నొక్క మహాపురుష జీవితంబును చర్యగాని, యనుభవాదులంగాని పూర్ణముగా నిర్ణయింప నేరియవు. వెనుక నున్నవారు, ముందు చన్నవా రెటుల జీవించిరో తెలిసి కొనలేక పోయినప్పుడు 'అనుభవము' అనుమాట కర్థము వ్యర్థమగును. ప్రతివారును స్వానుభవమువలననే జీవన మారంభింతుమన్న దేశస్థితి తెలుపు కాలచక్ర మింకొక విధముగా దిరుగుటయేగాక, నాలుగైదు శతాబ్దముల వెనుక నుండవలసి వచ్చును. అది కేవల మసంగతము."[6]

ఈ దృష్టితో శ్రీ జగన్నాథశాస్త్రిగారు తమ స్వీయ చరిత్రాన్ని రచించారన్నమాట. ఇంకా యీవిధంగా ఆయన అన్నారు. 'మహనీయుల చరిత్రలు మంచి చెడ్డల నెరింగించుచున్నవి. శుభా శుభాదుల లోకమున కెరింగించుటయె పుస్తకములు వ్రాయుటకు ముఖ్య ఫలమని తలంచెదను. ఈ దేశమున స్వచరిత్రములు తెలుపు పుస్తకము లరుదు. ఇవి యున్నచో నా యీ జనంబుల వంశములు నందలి వారల యన్న స్థితిగతులు వారి వారి చదువులు ప్రయోజనములు లోనుగా గల సంగతులు వానివలనం దెలియును. వంశావళి తెలియుటవలన మేలు కలదని నా తలంపు. తరుచుగా నీ దేశంబు జనంబులు వారి వారి ప్రపితామహునికి ముందు వారి పేర్లైన నెరుంగరు. తమ యెరింగిన పందంబున స్వీయ చరిత్రము వ్రాయుట మంచి యని తలంచినాడను. కావున నా తెలిసినంత వట్టు వచ్చినంత స్వభాషతో నా చరిత్రము వ్రాసితిని' ... కొంటెని లోకోక్తులు, సామెతలు, సంస్కృతాల సాహిత్యం నుంచి తెలుగు భారత, భాగవతాదులనుంచి లోక వృత్తాన్ని, మానవ స్వభావాన్ని సిద్ధి చెయుదలను తెలిపే అవర్ణ రత్నాలవంటి ఉదాహరణ వాక్యాలతో శ్లోకాలతో జగన్నాథశాస్త్రిగారి స్వీయ చరిత్రము గొప్ప సాహిత్య గ్రంథంగా ఉన్నది. తమ జీవితంలోని ఆ యా సన్నివేశాలకు అనుగుణమైన వ్యాఖ్యానాలను, భారతీయ విజ్ఞానంనుంచి ఆయన ఉద్ధరించిన గొప్ప వ్యాఖ్యగా సంతరించారు. పుస్తకంనిండా ఇలాటి సామెతలు, లోకోక్తులు చాలా కనబడతాయి. చివరంలో యీ శాస్త్రిగారి చాలాకాలం పీడరుగా పని చేశారు. తమ చిన్న తనంలో కాలి నడకన కాశీ పోయి వచ్చారు. ఆ కాలపు పరిస్థితులు చాలా ఆసక్తిదాయకంగా ఉన్నాయి. కళింగాంధ్రమూ, ఉత్కళదేశమూ అక్కడి పరిస్థితులు, ఆచార వ్యవహారాలు, వీరి స్వీయ చరిత్ర ద్వారా తెలుసుకో వచ్చు.


తరువాత 15 సంవత్సరాలవరకూ తెలుగులో స్వీయ చరిత్రం వెలువడలేదు 1931 లో వల్లూరి సూర్యనారాయణరావుగారి స్వీయ చరిత్రం వెలువడింది. వల్లూరి సూర్యనారాయణరావుగారు గొప్ప న్యాయవాదులుగా ప్రసిద్ధి కెక్కారు. చిన్న నవల చదువుతున్నట్లుగా చాలా ఆసక్తికరంగా సాగుతుంది వీరి స్వీయ చరిత్రం చదువుతుంటే. 162 పుటల గ్రంథం. సూర్యనారాయణరావు పంతులుగారు దేవాదాయ ధర్మాదాయ అభియోగాల విషయంలో చాలా సేవ చేశారు. న్యాయ శాస్త్ర విద్యార్థులకు అత్యంతం ఉత్కంఠ గొలిపే విషయాలు వ్రాశారు. ఆ కాలంలో గోదావరి జిల్లాల సాంఘిక స్వరూపము, మద్రాసు చదువు, అక్కడి స్థితిగతులు, వీరేశలింగంపంతులుగారి సంస్కరణోద్యమం మొదలైన విషయాలు వీరి స్వీయ చరిత్రంలో ప్రసక్తమైనాయి.

1933 లో రాయసం వెంకట శివుడుగారి 'ఆత్మ చరిత్రము' ఆంధ్ర గ్రంథమాల వారు ప్రచురించారు. వెంకట శివుడు గారు పర్లాకిమిడిలోను, నెల్లూరులోను ఆ కాలంలో ప్రసిద్ధ విద్యా సంస్థలకు ప్రిన్సిపాల్‌గా పని చేశారు. ఇది 654 పుటల బృహద్గ్రంథం. దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావుపంతులు గారు ఈ గ్రంథానికి పరిచయ వాక్యాలు వ్రాశారు. వెంకట శివుడుగారు స్త్రీలకోసం 'జనానా' అనే మాస పత్రికను కొంతకాలం నిర్వహించారు. సంఘ సంస్కరణ విషయకంగా కొంత కృషి చేశారు. వీరేశలింగం పంతులుగారి అనుయాయి. వీరేశలింగం పంతులుగారు తమకు వ్రాసిన ఉత్తరాలను కొన్నిటిని ఆత్మచరిత్రకు అనుబంధంగా వీరు చేర్చారు. బీద కుటుంబంలో పుట్టినా, స్వయం కృషిచేత, నియమ పాలనాపూర్వకమైన, పరిశుద్ధమైన జీవనం గడపడంచేత, ఆత్మచరిత్రం విలువైనదిగా ఉన్నది. వీరేశలింగంపంతులుగారు, రఘుపతి వెంకటరత్నం నాయుడుగారు, దేశిరాజు పెదబాపయ్యగారు, మన్నవ బుచ్చయ్య పంతులు గారు మొదలైన మహనీయుల సంఘ సంస్కరణ కృషి, అప్పటి సాంఘిక సమస్యలు,

పుల్లని, తియ్యని
నారింజపళ్లు బోలెడు తెచ్చి,
రసాలు పిండి చేశా చూడు

న్యూట్రిన్ ఆరెంజ్ క్యాండీ





విజానికి పిల్లలూ! ఈ న్యూట్రిన్
ఆరెంజి క్యాండీలు అసలు నారింజ
తొనలను మించి రుచించు.
నువ్వు తిని నీ వాళ్లను తినిపించు!



ఒక్కొక్క మిఠాయి యందు
ఫలరస పూరిత మిందు!

న్యూట్రిన్ కన్ఫెక్షనరీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
చిత్తూరు (ఆం.ప్ర)

గారి చరిత్రం నుండి తెలుసుకోవచ్చు. కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు గారి ఆత్మ చరిత్రాన్ని గూర్చి వ్రాస్తూ — గ్రంథమః 'గతించిన యేబది యేండ్ల ఆంధ్రాభ్యుదయమును ప్రతిబింబింపజేయుచు భావ్యభ్యుదయమునకు సాధనమై యున్నది . . సాహిత్య రచనలందును, సాంఘిక వ్యవస్థలందును, మతాచారములందును, వైద్యజీవనము నందును, సంప్రాప్తమైన భావ క్రియా పరివర్తనమును గ్రహించుటకు వినియోగపడు చున్నది'' అన్నారు

తరువాత 1942 లో చిలకమర్తి లక్ష్మీ నరసింహ కవిస్వీయ చరిత్రం వెలువడింది. అంటే రాయసం వెంకటశివుడుగారి ఆత్మచరిత్రం వచ్చిన తొమ్మిదేళ్ళకు గాని ఇంకో స్వీయ చరిత్రం రాలేదన్నమాట. చిలకమర్తి స్వీయచరిత్రం. అనేక విషయాలను పురస్కరించుకొని గొప్ప స్వీయ చరిత్రమని చెప్పవలసి ఉంటుంది ద్వితీయ ముద్రణం కూడా పొందింది. వ్రాత ప్రతిలో ఎనిమిదివందల పుటలు వచ్చిందని, సుమారు ఐదు నెలలు పట్టిందనీ ఇది వ్రాయటానికి, చిలకమర్తి పీఠికలో వ్రాశారు. ఇరవై రెండేళ్ళకే ఆయన గయోపాఖ్యానం రచించారు. ఆయన గయోపాఖ్యానం లక్షప్రతులపైగా అమ్ముడు పోయి తెలుగులో చరిత్ర సృష్టించింది ప్రకాశం పంతులుగారు చిలకమర్తి వారు వ్రాసిన నాటకాలలో వేషాలు వేయటం, మండల సంఘ సంస్కరణ సభలు, రాజకీయసభలు, ఆంధ్రోద్యమం వీరేశలింగం పంతులుగారితో సంఘ సంస్కరణ కృషిలో పాల్గొనటం, గాంధీ మహాత్ముని ఉద్యమానికి ముందె, రామమోహనరాయల పేరు మీదుగా నిమ్నజాత్యుద్ధరణంకోసం పాఠశాలలు స్థాపించటం, చిలకమర్తి స్వీయచరిత్ర నవరసభరితంగా ఉంది. తనకు ఇరవైఏడు సంవత్సరాలప్పుడు, ఆయన మొదటిసారి నవలల పోటీలో బహుమతి గెల్చుకున్నారు ఆ తరువాత వాలుగైదు సంవత్సరాలు, పోటీకి వ్రాసి బహుమానాలు పొందారు. చిలకమర్తికి దృష్టికి అవరోధం ఉండేది అయినా ఆయన అవిశ్రాంత జీవనం గడిపారు. మహత్కార్యాలు సాధించారు. గొప్ప గ్రంథాలు వ్రాశారు. నాటకాలు, నవలలు, మహనీయుల జీవిత చరిత్రలు, ప్రహసనాలు, తెలుగుతల్లికి అమూల్యాలంకారాలుగా అర్పించారు. చిలకమర్తి గొప్ప కవి. గొప్ప నవల రచయిత. సంస్కర్త. తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసినవాడు. వచన రచనను దిద్ది తీర్చిన మహనీయుడు. సుమారు నాలుగు వందల పుటలలో, యీ యన స్వీయచరిత్రం అద్యంతం మనోహరమైనది. 1957 వ సంవత్సరంలో చిలకమర్తి స్వీయచరిత్రం మరో ముద్రణం పొందింది.

1946 వ సంవత్సరంలో ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులుగారి స్వీయచరిత్రం 'నా జీవితయాత్ర' అనే పేరుతో వెలువడింది. ప్రకాశం పంతులుగారి త్యాగం, సాహసం, దొడ్డ వ్యక్తిత్వము, ఆంధ్రదేశమంతా ఖ్యాతి పొందినదే. ఇటీవల అంటే క్రిందటి సంవత్సరం పంతులుగారి శతజయంత్యుత్సవ వత్సరాన్ని పురస్కరించుకొని, పంతులుగారి స్వీయచరిత్రం మూడూ, నాలుగూ భాగాలు, వెలువడ్డాయి. వీటితో పాటుగా తెన్నేటి విశ్వనాథంగారు, అనుబంధమ్ముద్రణంగా, పంతులుగారు కీర్తిశేషులైన వరకూ, వారి చరిత్రాన్ని ఒక సంపుటంగా ప్రకటించారు. దీంతో పంతులుగారు తాము వ్రాసుకొన్నంత వరకూ పూర్తి స్వీయ చరిత్రం, అనంతర కాలంలోని వారి జీవిత విశేషాలు వెలుగు చూసినట్లైంది. దక్షిణాన తిరుచునాపల్లి నుంచి ఉత్తరాన విశాఖపట్నం వరకూ ఉన్న న్యాయస్థానాలలోను, వాదించి లక్షలార్జించాను, నిరుపేదస్థితిలో సంపాదించాను అని పంతులుగారు స్వీయ చరిత్రలో వ్రాసుకొన్నారు స్వరాజ్య పత్రికను నిర్వహించటం సంచలన పూరితమైన రాజకీయ జీవితాన్ని గడపటం, ప్రజల హృదయాలలో, తమ ప్రియతమ నాయకుడుగా ప్రతిష్ఠితులు కావడం, మొదలైన విషయాలన్నీ పంతులుగారి స్వీయ చరిత్రలో చాల ఆసక్తి కలిగిస్తాయి. ఆ నాటి రాజమహేంద్రవరం అప్పటి మునిసిపల్ రాజకీయాలు నాటకాలు, సంస్కృత చరిత్ర, విదేశంలో బారిస్టరు చదువు, ఆనాటి కాంగ్రెసు నిర్వహించిన పాత్ర, దక్షిణాది రాజకీయాల కారాగారవాసాలు, ఆంధ్ర రాష్ట్రోద్యమం, మొదలైన విషయాలని ప్రకాశం పంతులు గారు తమ స్వీయచరిత్రలో విపులంగా వ్రాశారు. మళ్ళీ 1957 వ సంవత్సరంలో ప్రథమభాగం మరో ముద్రణం కూడా పొందడం పంతులుగారి స్వీయ చరిత్రం ఆంధ్ర ప్రజకు ప్రీతిపాత్రమైనదనటానికి నిదర్శనం.

ఆంధ్ర పితామహ మాడపాటి హనుమంతరావు పంతులుగారి స్వీయచరిత్రం వ్రాసుకోకపోయినా, వారు రచించిన తెలంగాణా ఆంధ్రోద్యమాన్ని స్వీయచరిత్రగానే భావించ వచ్చు. 1950 సంవత్సరానికే పంతులుగారి యీ చరిత్ర రెండు సంపుటాలలో వెలువడింది. ఇందులో పంతులుగారి కుటుంబ వృత్తాంతం చాలా సంక్షేపంగా ప్రసక్తమైనా, వారి జీవితమంతా నిజాం రాష్ట్రంలో ఆంధ్రాభ్యుదయానికి ధారపోసిన వారు కావటంవలన, ఆయన చరిత్రకు తెలంగాణా ఆంధ్రోద్యమ చరిత్రకు అవినాభావ సంబంధమే కావడం వల్ల, దీని ఆయన స్వీయ చరిత్రంగానే ఎంచ వచ్చు తెలంగాణంలో నిజాం ప్రాంతాలలో జరిగిన పదమూడు ఆంధ్ర మహాసభలు మూపిద్దెబ్బతారమాన నిజాం నిరంకుశ పరిపాలనలో, ప్రజల ప్రాథమిక స్వాతంత్ర్యాలు ఏవిధంగా భంగమవుతూ వచ్చునదీ, తమ ప్రాథమిక హక్కుల నేవిధంగా ఎన్ని త్యాగాలు చెసి, ప్రజలు సాధించుకొన్నదీ, హనుమంతరావు పంతులు గారు తమ ఆంధ్రోద్యమ చరిత్రలో వివరించారు తెలంగాణా పునరుజ్జీవనం తెలుసుకో గోరిన వారు పంతులు గారి రెండు సంపుటాలు చదివితే చాలా లాభం పొందుతారు.

రాజకీయ నాయకులు, ఉద్యమ కర్తలు, సంఘ సంస్కర్తలు మాత్రమే కాక, ఆధునికులలో పండితులు కవులూ కూడా కొందరు స్వీయ చరిత్రలు వ్రాసుకొన్నారు. అవి ప్రకటించారు. కీర్తిశేషులు వేటూరి ప్రభాకరశాస్త్రిగారు తమ స్వీయ చరిత్రను ప్రజ్ఞాప్రభాకరం పేరుతో వెలువరించారు. ఇది 1951 లో వెలువడింది. ప్రభాకర శాస్త్రిగారు పరిశోధకాగ్రేసరులని, గొప్ప పండితులని, మాత్రమే చాలామంది యెరుగుదురు. కాని ఆయన గొప్ప ఆధ్యాత్మిక శక్తులు సాధించిన యోగిపుంగవు లన్న విషయం వారి స్వీయచరిత్రను బట్టి తెలుసుకోవచ్చు. కుంభకోణంలో నెలసి, మాష్టరుగారుగా ప్రశస్తికెక్కి భక్తరహిత తారకరాజయోగమనే పేరుతో, ఒకానొక యోగ మార్గాన్ని అనుగ్రహించిన సిద్ధ పురుషులు, ప్రభాకరశాస్త్రిగారికి ఆ యోగాన్ని ఉపదేశించారు. నాటినుంచి శ్రీ శాస్త్రిగారిలో అనేక

దివ్యశక్తులు ప్రకాశితము లైనవి. వారి అకాల మరణంతో శ్రీ శాస్త్రి గారి స్వీయచరిత్రం అసమగ్రంగానే ఉండిపోయింది.

1952 వ సంవత్సరంలో కొండా వెంకటప్పయ్య పంతులుగారి స్వీయచరిత్రం వెలువడింది వెంకటప్పయ్య పంతులుగారు గొప్ప నిర్మాణ కార్యక్రమ నిర్వహణ దక్షులు. శతాబ్దిలో పొడసూపిన అపూర్వ సహాయ నిరాకరణోద్యమాన్ని, గాంధీ మహాత్ముని అడుగుజాడలలో ఆంధ్ర దేశంలో నిర్వహించి, దేశభక్తులుగా విఖ్యాతి కెక్కినవారు వెంకటప్పయ్య పంతులుగారు. తొలినాళ్ళలోని కాంగ్రెసు రాజకీయాలు ఆంధ్ర రాష్ట్రోద్యమము అప్పటి దేశ కాల పరిస్థితులు వెంకటప్పయ్యపంతులు గారు సరళమైన శైలిలో తమ గ్రంథంలో వివరించారు. వేదనంది పాడు ఉప్పు సత్యాగ్రహం ప్రథమాంధ్ర మహాసభలు కాంగ్రెసులోని అప్పటి మితవాద, అతివాద పక్ష రాజకీయాలు, స్థానిక సంస్థలు, ఎన్నికలు, మద్రాసు లా కాలేజీ చదువులు అక్కడి విశేషాలు మొదలైనవి వెంకటప్పయ్య పంతులుగారి స్వీయచరిత్ర ద్వారా తెలుసుకోవచ్చు.

ఏ రాజకీయాలలో పాల్గొనక పోయినప్పటికీ, ఏ సంఘ సంస్కరణోద్యమ నాయకత్వం వహించక పోయినప్పటికీ, కవి గండపెండేరాలు, శాలువలూ పొంది, కవి భూషణాది బిరుదులు వహించకపోయినప్పటికీ, సాహితీవాద వివాదాలలో తలదూర్చకపోయినప్పటికి నిప్పచ్చరపు పేద కుటుంబంలో పుట్టినా స్వయంకృషిలో పైకివచ్చి, అనేక సంస్థలు స్థాపించి, దాన ధర్మాదులు చేసి, సాంఘిక గౌరవాదులు పొంది, భోగభాగ్యాదులనుభవించిన మహనీయుని జీవిత చరిత్రము: కె. ఎన్. కేసరి గారి 'నా చిన్ననాటి ముచ్చట్లు'. ఇది 1953 వ సంవత్సరంలో పుస్తక రూపంలో వెలువడింది. ముచ్చట్ల పేరుత 28 అధ్యాయాలలో, యీ శతాబ్దిపూర్వార్ధంలో గుంటూరు, నెల్లూరు జిల్లాల సాంఘికచరిత్రము మద్రాసు విశేషాలు తెలియ చేశారు. కేసరిగారు నిర్వహించిన గృహలక్ష్మి అన్న మాసపత్రికలోను, ఆంధ్ర జ్యోతి అన్న మాసపత్రికలోనూ యీ ముచ్చట్లు ముందుగా ప్రకటితములైనవి. "ఆ నాటి చెన్నపట్టణము మెట్లుండెనో, అప్పటి విద్యార్థు లెట్లు కాలము గడిపిరో, రోడ్లు కాఫీహోటళ్ళు, భవనములు ఏ రీతిన ఉండెడివో తెలుసుకొనుటకు అనువగు వర్ణనలు కలవు. ఉత్తర దక్షిణ దేశయాత్రలలో, ఆయా క్షేత్రములు మలబారు పరిస్థితులు, నంబూద్రి బ్రాహ్మణుల వృత్తాంతము, వివిధ నాటక రచనలు, సమాజములు, 'చిత్రలేఖనము, సంగీతము— ఇది అది అననేల వివిధ విషయములను గురించి తెలుసుకోదగిన అంశములు కలవు" అని దీనికి పరిచయ వాక్యాలు వ్రాసిన అప్పటి మద్రాసు హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ శ్రీపతిపాటి సత్యనారాయణరావుగారు వ్రాశారు. ఇది చాలా గొప్ప గ్రంథం.

దరిశి చెంచయ్యగారి 'నేనూ — నాదేశం' తెలుగులో అపూర్వమైన గ్రంథం అని చెప్పవలసి ఉంటుంది. ఈ గ్రంథం కూడా 1952, 53 ప్రాంతాలలో వెలువడింది. ఈ శతాబ్ది ప్రథమార్ధంలో తెలుగుదేశంలో వచ్చిన ఆర్థిక, సాంఘిక, రాజకీయ రంగాలలోని ఉద్యమాలు, వాటి ప్రభావాలు ఫలితాలు, వీరి స్వీయచరిత్రం ద్వారా తెలుసుకోవచ్చు. భారత స్వాతంత్ర్యోద్యమాన్ని సాయుధ విప్లవంగా మార్చి, స్వాతంత్ర్యాన్ని కాలహరణం లేకుండా వెనువెంటనే సంపాదించవలసిన వచ్చనని, ఏదేశాలలో ఒక రహస్యోద్యమం. ఆనాడే బాంబులు పేల్చడం లేవనేశారు. ఇదే గదర్ ఉద్యమం. ఈ ఉద్యమం 1913—1919 ల మధ్య తీవ్రంగా సాగింది. గదర్ అంటే విప్లవం. తిరుగుబాటు చేసి హింసతో ప్రభుత్వోద్వాసనకై సాయుధ పోరాటాన్ని సాగించడమని అర్థం.' అని రచయిత వివరించారు. 1912 వ సంవత్సరంలో చెంచయ్య గారు అమెరికాలో కాలిఫోర్నియా యూనివర్సిటీలో విద్యాభ్యాసం నిమిత్తం చేరారు. కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో ఎప్పుడు మూడువేల ఐదువందల మంది విద్యార్థులు చదువుకుంటూ ఉండేవారని, అందులో వెయ్యిమంది స్త్రీలని, సుమారు 500 మంది విద్యార్థులు ఇతర దేశాల నుంచి వచ్చినవారని, భారతదేశం నుంచి వచ్చినవారు 30 మంది విద్యార్థులుండేవారని అక్కడ రెండు రాజకీయ పార్టీలుండేవని, చెంచయ్యగారు భారతీయ స్వాతంత్ర్య సంగ్రామాన్ని గూర్చి చాలా అద్భుతమైన విషయాలు వ్రాశారు. లాలా హరదయాళ్ శ్యాంజీ కృష్ణవర్మ మొదలైన విప్లవవీరుల వృత్తాంతాలు పరమాద్భుతాలుగా ఉన్నాయి. 1947 వ సంవత్సరం వరకూ గదర్ పార్టీని గురించి ఏమీ వ్రాయకూడదని, ప్రసక్తి తేకూడదని ప్రభుత్వ నిషేధం వుండేది. చెంచయ్యగారు మళ్ళీ మన దేశం వచ్చిన తరువాత సంఘ సంస్కరణోద్యమాలలోనూ స్వాతంత్ర్యోద్యమంలోనూ పాల్గొన్నారు. తెలుగులో వచ్చిన గొప్ప స్వీయ చరిత్రలలో చెంచయ్యగారిది ఒకటిగా చెప్పాలి.

1959 వ సంవత్సరంలో పెద్దిభొట్ల వీరయ్యగారి స్వీయ చరిత్ర వచ్చింది. ఈ శతాబ్ది ప్రథమపాదంలో, కాంగ్రెసు రాజకీయాలలో, నిర్మాణాత్మక కార్యక్రమాలలో చురుకుగా పనిచేసి, సంస్కరణోద్యమాలలో పాల్గొని ప్రసిద్ధికెక్కిన వారు వీరయ్యగారు. బెజవాడలో న్యాయవాదిగా ఉండేవారు. 'నా స్వీయ చరిత్ర నుంచి విద్యార్థులు రాజకీయముల వారు, ఉద్యోగస్థులు, న్యాయవాదులు. న్యాయాధికారులు, యాత్రార్థులు మొదలగువారు తెలిసికొనదగిన సంగతులున్నవని నమ్ముచున్నాను" అన్నారు వీరయ్యగారు.

1959 వ సంవత్సరంలోనే అయ్యదేవర కాళేశ్వరరావు పంతులు గారి 'నా జీవిత కథ — నవ్యాంధ్రం' ప్రచురణం పొందింది. ఇది చాలా గొప్ప స్వీయచరిత్రము. 500 పుటల పరిమితిలో నవ్యాంధ్ర దేశం సమగ్రంగా ఆవిష్కరణము పొందింది. పెద్దిభొట్ల వీరయ్యగారి, అయ్యదేవర కాళేశ్వరరావుగారి స్వీయ చరిత్రలను గూర్చి ప్రస్తావిస్తూ సుప్రసిద్ధ చరిత్రకారులు, గ్రంథ కర్తలు, శ్రీ దిగవల్లి వేంకటశివ రావుగారి ట్లా వ్రాశారు. "ఇవి కేవలము వ్యక్తుల జీవిత చరిత్రలే గాక లోకమాన్య తిలకు మహాశయుని కాలమునుండి గాంధీ మహాత్ముని నిర్యాణం వరకును మన దేశములో జరిగిన రాజకీయోద్యమముల ఫలితముగా దేశములోని రాజకీయ, ఆర్థిక, సాంఘిక, వైజ్ఞానిక వ్యవస్థ అందు, ప్రజల చిత్తవృత్తులందు, వ్యక్తుల జీవిత విధానము అందు కలిగిన గొప్ప మార్పులను గూర్చి వర్ణించు చరిత్రలుగ నున్నవి. దేశములో కలిగిన యీ మార్పులకు శ్రీ కాళేశ్వరరావు, వీరయ్యగార జీవితములు గొప్ప ఉదాహరణములుగ నున్నవి" అని పెద్దిభొట్ల వీరయ్య గారి స్వీయచరిత్రకు తొలిపలుకులు వ్రాస్తూ శ్రీ శివరావుగారు

వ్రాశారు. శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారి స్వీయచరిత్ర గడచిన శతాబ్దపు సమగ్రాంధ్ర దేశ చరిత్రయే అని చెప్పారు. చిన్నపంతులుగారు రెండు సంపుటాలుగా వ్రాయ తలపెట్టారు. వారి స్వాతంత్ర్య సంగ్రామంలోని ముఖ్య ఘట్టమైన ఉప్పు సత్యాగ్రహం వరకు. అంటే 1930 వ సంవత్సరం వరకు తెలుగుదేశంలో చెలరేగిన ఉద్యమాల స్వరూపాలను కాళేశ్వరరావుగారు, రసవత్తరంగా తమ స్వీయచరిత్రలో రూపొందించారు. ''దేశ స్వాతంత్ర్యము, విశాలాంధ్ర స్థాపనము స్వయముగ చూచి అనుభవించు అదృష్టము నాకు లభించెను. కావున భావి తరముల వారికి ఆంధ్ర దేశములో జరిగిన విప్లవముల గూర్చియు వాటిని నడపిన నాయకులను గూర్చియు, వాటిలో నాకు గల యనుభవములను గూర్చియు. క్లుప్తముగ తెలుపు నుద్దేశ్యముతో నీ గ్రంథమును వ్రాసితిని'' అన్నారు కాళేశ్వరరావు గారు ఉపోద్ఘాతంలో. కాంగ్రెసు సంస్థ పుట్టిన తొలిరోజుల రాజకీయాలు, అప్పటి ఆంధ్రదేశ స్వరూపము, సాంఘిక పరిస్థితులు, జమీందారుల చరిత్రలు, సంస్కరణోద్యమాలు, విజ్ఞానచంద్రికా గ్రంథమండలి వంటి సాహిత్య ప్రచురణ సంస్థలు నిర్వహించిన మహోద్యమాలు మొదలైన వన్నీ కాళేశ్వరరావు పంతులుగారి స్వీయచరిత్రలో ప్రసక్తమైనవి. సుప్రసిద్ధ దేశభక్తుడు జాతీయకవి సుబ్రహ్మణ్యభారతి, ఎంతవారి గొప్పవక్త అయిన బిపిన్ చంద్రపాల్‌ను, మద్రాసుకు తీసుకొని వెళ్ళటానికి రాజమండ్రి వరకు ఎదురు వచ్చి, ఆయనకు స్వాగతం చెప్పి, ఆయనతో బెజవాడ వచ్చి అందరు వెళ్ళి, మద్రాసుకు ఆయనతో పాటు వెళ్ళటం చాలా ఆసక్తికరమైన విషయం, కాళేశ్వర రావు పంతులుగారి స్వీయచరిత్రలో ఉన్నది పండిత మదనమోహనమాలవ్యా, బాలగంగాధర తిలక్. మహాత్మా గాంధీ మొదలైన వారితో కాళేశ్వరరావుగారికున్న వ్యక్తిగత పరిచయాలు. వారు బెజవాడ వచ్చినప్పుడు, వారి ఆతిథ్యాన్ని పొందటం మొదలైన విషయాలు, చాలా అద్భుతాలుగా ఉన్నాయి. కాళేశ్వరరావు పంతులుగారు పూర్ణపురుషులు. ఆయన గారి స్వీయ చరిత్రం అనేక విషయాలను తెలియజేస్తున్నది.

1960 వ సంవత్సరం ప్రాంతంలో వెలువడిన మరొక గొప్ప స్వీయచరిత్రము మాదిరాజు రామకోటీశ్వరరావు పంతులుగారిది. తెలంగాణా ప్రాంతంలో, చెలరేగిన అపూర్వచైతన్య విప్లవపు సమగ్ర చరిత్ర రామకోటీశ్వర రావుగారి స్వీయచరిత్ర ద్వారా తెలుసుకోవచ్చు. ఈ గ్రంథాన్ని గూర్చి తమ అభిప్రాయాన్ని తెలియ జేస్తూ శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులు గారిట్లా వ్రాశారు. "రాజకీయము లందు నా వలెనే వారును మితవాదులుగా నుండిరి. నా వలెనే వారు జైలునకు దూరక తొలగియుండిరి. నిర్మాణ కార్యక్రమము లందు యెక్కువ శ్రద్ధగలవారై వరంగల్లులోని సంస్కృత పాఠశాల, అనంత లక్ష్మి ఆయుర్వేదశాల యొక్క అభివృద్ధికిని అవిశ్రాంతముగ పాటుపడినారని నే నెరుగుదును." రామకోటీశ్వరరావు గారి స్వీయచరిత్ర వల్ల నిజాం రాష్ట్ర సాంఘిక పరిస్థితులు, అక్కడి ఆంధ్రోద్యమ స్వరూపము అవగతం చేసుకోవచ్చు. కాళేశ్వరరావు పంతులుగారు తమ స్వీయచరిత్రను సమగ్రాంధ్ర మని కూడా చెప్పినట్లుగా మాదిరాజు రామకోటీశ్వరరావు పంతులుగారు తమ స్వీయచరిత్రను, 'అభ్యుదయ తెలంగాణా చరిత్రాంశములు' అని కూడా సంభావించారు. నిజాం ప్రభువుల పరిపాలనలో ప్రజల స్థితిగతులు ఏవిధంగా ఉండేవో రజాకార్ల దురంతాలు. దుశ్చర్యలు ఏవిధంగా కొనసాగినవో, స్టేట్ కాంగ్రెస్ ఉద్యమం ఏవిధంగా సాగిందో, మొదలైన విషయాలు, మూసీనది హైదరాబాదు పట్టణాన్ని ముంచడం. ఆకాలంలోని న్యాయస్థానాలు, న్యాయవాదులు, ఉర్దూ పాండిత్యాలు. ఆ సంస్కృతి, మొదలైన విశేషాలన్నీ, చాలా కుతూహలం కలిగించే విధంగా సరళమైన శైలిలో రామకోటీశ్వరరావు పంతులు గారు వ్రాశారు.

1958, 1960 సంవత్సర ప్రాంతాలలో శ్రీ పాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారి 'అనుభవాలూ— జ్ఞాపకాలూను' అనే స్వీయ చరిత్రం మూడు సంపుటాలలో వెలువడింది. శ్రీ పాదసుబ్రహ్మణ్య శాస్త్రిగారు తెలుగుభాషలోని తీయదనాన్ని, సొగసును, నుడికారాన్ని, కలకండ పోతగా, కథలుగా, నవలలుగా, తెలుగు సాహిత్యాన్ని అర్పించిన మహనీయులు. 'మీ పుస్తకం చదవకపోతే, ఈ కాలం వారికెవరికీ ఇటువంటి ప్రపంచ మొకటి ఉండేదని ఊహించడానికైనా వీలు లేదు. కాల పరిస్థితు లంతగా మారిపోయినవి. . . . రచనలో— అచ్చులో— మీదే ఒక స్వచ్ఛంద శయ్య, కృత్యా కృత్యాలలో మీ కున్న భావోద్రేకాలన్నీ అన్నిచోట్లా ప్రతిఫలింపించి మెరయించే శక్తి మీది. దాని వేధ శక్తి నుంచి తప్పించుకోగలిగిన చదువరి అరుదు.'' అన్నారు రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు తమ అభిప్రాయాన్ని తెలియజేస్తూ. 'ఆధునిక కాంధ్రమున వాడుకభాషను నిర్మించిన పదిమందిలో మీరొకరు. . . మీ చిన్ననాటి తెలుగు పల్లెటూళ్ళ జీవితము, ఆచారములు, శ్రోత్రియుల గృహాల శోభ, ఆ సంస్కృతి, సర్వము రమణీయముగా నున్నది. . . . సర్వథా తమరినాటి యాంధ్ర వ్యావహారిక భాషా నిర్మాతృ గణ ప్రథమగణనీయులు' అని శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు తమ అభిప్రాయాన్ని వ్రాశారు. ఆనాటి ఉభయగోదావరి జిల్లాల బ్రాహ్మణాగ్రహారాల కుల విద్యలు, సాంఘిక పరిస్థితులు, యజ్ఞయాగాదులు, ఆ నాటి పెద్దలు, వదాన్యులు, సాహిత్యోద్యమాలు, వైదికాచారాలు, సాంఘికోద్యమాలు, అన్నీ సుబ్రహ్మణ్యశాస్త్రిగారు తమ ఆత్మకథ వంటి అనుభవాలూ — జ్ఞాపకాలూనూ మూడు సంపుటాలలో అత్యద్భుతంగా వ్రాశారు. తాము దర్శించిన ఉన్నతోన్నతుల వ్యక్తిత్వాలు, విద్యా వివాదాలు, సర్వజ్ఞతా ప్రౌఢిమలు, అవధానస్పర్థలు, మొదలైన విషయాలు, సమగ్రంగా రూపొందించారు శాస్త్రిగారు. తమ కనుల ముందు తాము చూసిన సంగతులేకాక, తమ తాతముత్తాతల కాలంనాటి సంగతులు, వాళ్ళ పాండిత్యాతిశయాలు, అప్పటి సంస్కృతి, జీవిత విధానాలు, క్రమంగా దేశ కాల పరిస్థితులలో వచ్చిన మార్పులు, మొదలైన విషయాలన్నీ అత్యంతమూ ఉత్కంఠ జనకాలుగా వర్ణించారు శాస్త్రిగారు. ఈ మూడు సంపుటాలేగాక ఇంకా కొన్ని సంపుటాలుగా కూడా అనుభవాలూ, జ్ఞాపకాలూ వెలువరించా లని శాస్త్రిగారుద్దేశించారు కాని, వారి అకాల మరణం వల్ల అది నెరవేర లేదు.

తెలుగులో కవి పండితులు, సాహిత్య వేత్తలు, సరస్వతీమూర్తులు వెలువరించిన స్వీయ చరిత్రలలో శ్రీ పాద కృష్ణమూర్తిశాస్త్రిగారి శ్రీ కృష్ణస్వీయచరిత్రం కూడా ప్రథమగణ్యమైనదిగా చెప్పాలి. వీరి స్వీయచరిత్రం 1957 లోనే వెలువడింది. శ్రీ పాద కృష్ణమూర్తి

శాస్త్రిగారు మహామహోపాధ్యాయులు. గొప్ప పండిత కవులు. ద్విశతాధిక గ్రంథకర్తలు. భారత భాగవత రామాయణాలను, ఒక్క చేతి మీదుగా, యథామాతృకంగా అనువదించిన శక్తిసంపన్నులు. వీరు తమ జీవిత కాలంలో సందర్శించిన వివిధ సంస్థానాధిపతులు తమకు చేసిన సత్కారాలు, తాము రచించిన గ్రంథాల వివరాలు, చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారితో తమకు సంభవించిన వాదప్రవాదాలు, మొదలైన విషయాలన్నీ తమ స్వీయచరిత్రంలో వ్రాశారు. తాము చూచిన పుణ్యక్షేత్ర మహిమాభివర్ణనలు కూడా సంగ్రహంగా తమ స్వీయచరిత్రలో తెల్పారు. వీరి స్వీయ చరిత్రం విపులంగాను, సమగ్రంగాను లేదు. అయితే ఆ కాలంనాటి సాంఘిక పరిస్థితులు తెలుసుకోవడానికి దర్పణప్రాయంగా ఉంది. అనేక అద్భుతమైన వృత్తాంతాలు శాస్త్రిగారి స్వీయచరిత్ర ద్వారా తెలుసుకోవచ్చు. మహామహిమాన్వితుడైన, తపశ్శక్తిసంపన్నుడైన, అవధూత స్థితినొందిన త్రిలింగ స్వామిని గూర్చి శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు వ్రాసిన వృత్తాంతం చాలా అద్భుతంగా ఉన్నది.

పూర్తిగా స్వీయచరిత్రలే అని చెప్పలేక పోయినా, చెళ్ళపిళ్ళ వారు ప్రకటించిన కథలు—గాథలు, మూడు భాగాలలోని అనేక వృత్తాంతాలు, శ్రీపాదవారు ప్రకటించిన చెళ్ళపిళ్ళ చెరలాటం వంటి, వాదప్రతివాద పరామర్శలు, ఇంకా కవులు ప్రచురిస్తూ వచ్చిన పరస్పర అభియోగ విమర్శనలు, కొంతలో కొంత యాత్రా చరిత్రలు, దినచర్యలు, లేఖలు, స్మృతులు, అనుభవాలు, జ్ఞాపకాలు మొదలైనవన్నీ స్వీయ చరిత్రాత్మక సాహిత్యం క్రిందికే చేరుతవి.

మహిళామతల్లులు, తెలుగు సాహిత్యంలోని అన్ని ప్రక్రియల లోనూ అంతో ఇంతో కృషి చేసి, పేరు ప్రఖ్యాతు లార్జించారు ఇతః పూర్వము, ఇప్పుడూనూ అట్లాగే స్వీయ చరిత్రను కాని లేదా అనుభవాల రూపంగా కాని, ఏవైనా గ్రంథాలు ప్రచురించారా అన్న ఆసక్తి కలగడం సహజమే. శ్రీమతి సంగం లక్ష్మీ బాయమ్మగారు 'నా అనుభవములు' అనే పేరుతో, ఒక చిన్న గ్రంథం ప్రకటించారు. ఈమె గొప్ప విద్యాధికురాలు. పూర్వపు హైదరాబాదు రాష్ట్రంలో మంత్రి వర్గంలో ఉపమంత్రిణిగా పని చేసిన వారు. సంక్షేమ కార్యక్రమాల నెన్నిటినో సమర్థవంతంగా నిర్వహించిన వారు. నిర్మాణ కార్యక్రమంలో నిష్ణాతురాలు. భూదానోద్యమంలో పనిచేసిన వారు. స్వాతంత్ర్య సంపాదనం కాలపూర్వం, నైజాం పరిపాలన నుండి తెలంగాణం, విముక్తి పొందినప్పుడు, మతోన్మాదులు గావించిన దుండగాలు, రజాకార్లు సాగించిన దారుణమైన దురంతాలు, ఆ నాటి సాంఘిక పరిస్థితులు, రాజకీయాలు, తాము చదివిన రోజులు, సహ పాఠకులతో గడిపిన కాలం, పుష్పాల పరిమళం వంటి, మనోహరమైన, అత్యంత ఆకర్షణీయమైన శైలిలో, భావోద్విగ్నతతో నవరసాలుట్టిపడ వర్ణించారు. చాలా ఆకట్టుకొనే శైలి. అద్భుతమైన తెలంగాణా నుడికారపు సొగసులు ఉట్టిపడుతున్నట్టుగా కొన్ని కొన్ని అనుభవాలను వ్రాశారు. [illegible], లేక ప్రాంతంలో ఈ గ్రంథం ప్రచురింపబడి ఉంటుంది.

ఇటీవలనే శ్రీమతి ఒద్దిరాజు రాజ్యలక్ష్మమ్మగారు రచించిన 'అప్పా [illegible]

...లో చాలా అద్భుతమైనది. చివర మహోదధి సన్నిధిలో పెరుగుచు ప్రవహించినట్లుగా, ఇది యొక నదము వంటిది. ఒద్దిరాజు అప్పారావుగారి సహధర్మచారిణిగా ఆయన కోమలమైన, మృదులమైన వ్యక్తిత్వాన్ని, ఆమె చక్కగా మూర్తిమంతం చేశారీ గ్రంథంలో. ఇది చిన్న గ్రంథమే అయినా చాలా విలువైనది. ఒద్దిరాజు అప్పారావుగారు భావకవులలో ఎన్నదగినవారు. మిక్కిలి సుకుమారమైన మనఃప్రవృత్తి వీరిది. వారి మనసెరిగిన ఇల్లాలు శ్రీమతి రాజ్యలక్ష్మమ్మగారు. అప్పారావుగారి స్నేహితులను గురించి, అభిరుచులను గురించి, వారితో తాము చూసిన యాత్రా స్థలాలను గూర్చి, అప్పటి కాంగ్రెసు రాజకీయాలనుగురించీ, ఆంధ్రోద్యమాన్ని గూర్చి, రాజ్యలక్ష్మమ్మగారు, అనేకమైన విషయాలు వ్రాశారు. 1962 ప్రాంతంలో ఈ గ్రంథం వెలువడింది.

'నా స్మృతిపథంలో' అనే పేరున మొదటి సంపుటాన్ని, 'సాగుతున్నయాత్ర' అన్న పేరుతో రెండోసంపుటాన్ని, ఆచంట జానకిరామ్ వెలువరించారు. ఆచంట జానకిరాంగారు భావుకులు. ఆకాశవాణి కార్యక్రమాలను బహు సంవత్సరాలు నిర్వహించిన వారు. ఆయన అనుభవాలు, జ్ఞాపకాలు, కవి మిత్రులతో పరిచయాలు, భావోద్వేగంతో, కవితావేశంతో, చిన్న చిన్న కథలుగా. కవితా ఖండికలుగా, ఆయన వ్రాశారు. వారు ప్రసారం చేసిన సంగీత కార్యక్రమాలు, నాటకాలు, సాహిత్యప్రసంగాలు, వాటి వాటి కృత్యాద్యవస్థలు, వాటివాటి పూర్వరంగాలు. తమ జ్ఞాపకాలుగా, ఆయన ఆ రెండు సంపుటాలలో వివరించారు.

కాకినాడ బాంబు కేసులో ద్వీపాంతరవాసశిక్షను పొంది అండమాన్ కారాగారవాస శిక్ష ననుభవించిన ప్రతివాదిభయంకరాచార్యుల వారు 'అండమాన్ జీవితం' పేరుతో, స్వీయచరిత్రాత్మకమైన గ్రంథాన్ని ప్రచురించారు. బ్రిటిషు పరిపాలనలో, దేశ స్వాతంత్ర్యోద్యమంలో దేశభక్తులు, సత్యాగ్రహులు, విప్లవవాదులు ఎటువంటి క్రూర శిక్షలననుభవించారో, ఎన్ని బాధలుపడ్డారో, ఎన్ని కష్టనష్టాల కోర్చుకొన్నారో, ఎన్ని నిర్బంధాలకు గురి అయినారో, భయంకరాచార్యుల వారి 'అండమాన్ జీవితం' ద్వారా తెలుసుకోవచ్చు. ఇటీవల డా. పి. తిరుమలరావుగారి 'గడచిన రోజులు' అన్న పేరుతో స్వీయచరిత్రం వెలువడింది. ఆ స్వీయచరిత్రలో ఆంధ్రదేశంలో అఖిల భారత కాంగ్రెస్ సభలూ, వాటి విశేషాలు, విద్యార్థులు విద్యాలయాలు విడిచి, స్వాతంత్ర్య సమరంలో ఏవిధంగా పాల్గొన్నదీ, కారాగారవాస శిక్ష లేవిధంగా అనుభవించిందీ, మొదలైన విషయాలు వివరించారు. కాకినాడ కాంగ్రెస్ సభలనూ, బాంబు కేసును, కళ్ళకు కట్టినట్లుగా వర్ణించారు.

1967 వ సంవత్సరంలో కొండా వెంకట రంగారెడ్డిగారి స్వీయచరిత్రం వెలువడింది. పూర్వపు హైదరాబాదు రాష్ట్రంలోని ప్రజాహిత కార్యములన్నిటిలోనూ వెంకట రంగారెడ్డిగారు పాల్గొన్న వారే. హైదరాబాదు స్టేటు కాంగ్రెసు నిర్వహించిన ఉద్యమంలోను, గ్రంథాలయోద్యమంలోను, ఆంధ్రోద్యమంలోనూ వెంకట రంగారెడ్డిగారు నాయకులుగా కృషి చేశారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటునకు పూర్వము ప్రత్యేక తెలంగాణ ఏర్పడాలని తాము కృషి చేశామని కూడా వారు స్వీయచరిత్రలో వ్రాసుకొన్నారు. తరవాత ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత వారు [illegible] 1969 లో

ప్రత్యేక తెలంగాణా ఉద్యమ సందర్భంగా కూడా వీరు ప్రత్యేక తెలంగాణా ఏర్పడాలని కోరి కృషి చేశారు అప్పుడు తమ స్వీయ చరిత్రలోని పూర్వపు తమ అభిప్రాయాలను, కొన్నిటిని మార్చుకొని, ద్వితీయ ముద్రణం గావించారు.

ఇటీవలనే అంటే 1972 లో రావి నారాయణరెడ్డిగారి స్వీయ చరిత్రం వచ్చింది తెలంగాణాలోని ప్రజోద్యమాలను 1950 ప్రాంతంలో చెలరేగిన సాయుధ విప్లవాన్ని గూర్చిన తప్పొప్పులు ఇందులో ఉన్నాయి సి. ప్రఖ్యాత మితవాద కమ్యూనిస్టు నాయకులు తెలంగాణా ఆంధ్ర మహాసభలలో కూడా గొప్పగా కృషిచేసి విశాలాంధ్ర స్థాపనకోసం, తెలుగుల ఐకమత్యం కోసం పాటుపడిన వారు

తెలుగులో రాజకీయనాయకులు, దేశ సేవాధురంధరులు వ్రాసిన స్వీయ చరిత్రలు ఇంకా కొన్ని ఉన్నట్లుగా చెప్పలేము. సాహితీవేత్తలు మాత్రమే ఇంకా కొందరు తమ అనుభవాలను, జ్ఞాపకాలను, ఆత్మ చరిత్రములను ప్రచురించారు.

ప్రఖ్యాత పత్రికా రచయిత శ్రీ కొలవెన్ను రామకోటీశ్వరరావు గారి అనుభవాలు, జ్ఞాపకాలు ఇటీవలనే వెలువడ్డాయి. ఇది చిన్న పుస్తకము వెనుకటితరం కాంగ్రెసు నాయకులు గొట్టిపాటి బ్రహ్మయ్య గారు 'నా జీవిత నౌక' పేరులో తమ స్వీయచరిత్రను ఒక దినపత్రికలో ప్రకటించారు కాని అది ఇంకా పుస్తకరూపంలో రాలేదు.

సంగమేశ్వర మునిసుబ్రహ్మణ్యం అనే ఆయన తమ స్వీయ చరిత్రాంశాలను ఇంగ్లీషులో వ్రాసినట్లూ, దాని అనువాద భాగాలను తాము ప్రచురిస్తున్నట్లూ చెన్నైనుంచి ఇటీవల ఒకానొక వారపత్రిక, కొన్ని భాగాలు ప్రచురించింది.

నెల్లూరు రామానాయుడు గారనేవారు, 'జమీన్ రైతు' అని నెల్లూరునుంచి వచ్చే పత్రికలో తమ జీవిత విశేషాలను ప్రచురించారు. ఇది పుస్తక రూపాన వచ్చిందో లేదో తెలియుటలేదు. ఇట్లానే ప్రఖ్యాత ఆయుర్వేద పండితులు డాక్టర్ ఆచంట లక్ష్మీపతిగారు తమ జీవిత విశేషాలను 'ధన్వంతరి' అనే ఆయుర్వేద వైద్య విజ్ఞాన మాస పత్రికలో ప్రచురించినారట. ఇది పుస్తక రూపంలో వచ్చిందో లేదో తెలియుట లేదు.

వెనుకటి తరానికి చెందిన బ్రాహ్మసమాజ ప్రభావితులై, సంఘ సంస్కరణ కార్యక్రమాలలో యథాశక్తి పాల్గొన్న బల భద్రయ్య కోటయ్య గారనేవారు, కృష్ణాజిల్లా, దివి తాలూకా, నక్కలగడ్డ నివాసి, తమ స్వీయచరిత్రను వ్రాసుకొన్నట్లూ, దానిని తాము చూసినట్లూ, చదివినట్లు, ఎన్నో జీవిత చరిత్రలు వ్రాసి ప్రఖ్యాతులైన గొర్రెపాటి వెంకట సుబ్బయ్యగారు, ఈ వ్యాసకర్తకు తెలియజేశారు. కాని ఆ గ్రంథాన్ని యీ వ్యాసకర్త చూడటం పడింది కాదు. ఇట్లానే దాసరి లక్ష్మణ స్వామిగారు కూడా జీవితయాత్ర పేరున తమ స్వీయచరిత్రను వ్రాసుకొన్నట్లుగా గొర్రెపాటి వారు వ్రాశారు.

కళాప్రపూర్ణ గిడుగు వెంకట సీతాపతి పంతులుగారు చాలా సంగ్రహంగ తమ స్వీయ చరిత్రను ప్రకటించారు. ఇది 1962 లోనే వచ్చింది. కేవలం 60 పుటల చిన్న గ్రంథం. విపులంగా రచించ టానికి వేసుకొన్న సంగ్రహ ప్రణాళికలాగా ఉన్నది. తమ తండ్రి గారినిన్నీ తాతనున్నూ కలిపి, వేసిన పిరస్థాయి సేవ, సవరభాషా కృషి, కళింగాంధ్రదేశంలోని సాంఘిక పరిస్థితులు. రాజకీయాలు మొదలైన విషయాలన్నీ ఇందులో సంగ్రహంగా వారు తెలియచేశారు.

శృంగారం సర్వారాయ కవిగారు సమగ్రంగా పేరుతో తమ స్వీయ చరిత్రను వ్రాసుకొన్నట్లుగా మధునా పంతుల సత్యనారాయణ శాస్త్రిగారు తమ ఆంధ్ర రచయితలన్న గ్రంథంలో ప్రస్తావించారు.

అజ్జాడ ఆదిభట్ల నారాయణదాసుగారు స్వీయ చరిత్రం రచించారు కాని, అది అసంపూర్ణం. వారి ఏభయి సంవత్సరాల వయసు వచ్చినవరకే తమ చరిత్రను వారు వ్రాశారు ఇది పుస్తక రూపాన వెలువడలేదు 1955 లో ఆంధ్రసచిత్ర వారపత్రికలో నారాయణదాసుగారి అసమగ్ర స్వీయ చరిత్రం వెలువడింది [8]

సుప్రసిద్ధ 'భరతముని, ప్రచార కర్త, ప్రతిభా సంపన్నుడు స్వర్గీయ బుచ్చిబాబు 'నా అంతరంగ కథనం' పేరుతో తమ స్వీయచరిత్రను ప్రకటించారు తమ జీవిత విశేషాలను, తామే వ్యాఖ్యానం చేస్తూ ఆయా సన్నివేశాలను నాటకీయంగా చిత్రించారు. తాము వ్రాసిన నవలల, కథల, గేయాల, ఇతర సాహిత్యం పూర్వ రంగాలు, వ్యాఖ్యానరూపంగ ఆయా రచనలలో బుచ్చిబాబుగారు అంతరంగకథనంలో వర్ణించారు. అంతరంగ కథనమంతా ముందుగా ఒక వారపత్రికలో వెలువడింది. తరువాత పుస్తకరూపంలో 1968 లో వచ్చింది. స్వీయ చరిత్రలలో బుచ్చిబాబుగారి అంతరంగ కథనం కొత్త తరహా చెందింది. కొత్త టెక్నిక్‌తో చాలా ఆసక్తికరంగా ఒక కథ చదువుతున్నట్లు, నవల చదువుతున్నట్లు, అనుభూతి నిస్తుంది యీ గ్రంథం.

ఆధునిక కవులలో, సుప్రసిద్ధ కవిగా ప్రసిద్ధులైన శ్రీ నండూరి 'స్మృతి శకలాలు' అనే పేరుతో తమ అనుభవాలు, జ్ఞాపకాలు ఇటీవల ఒక దిన పత్రిక సాహిత్యానుబంధంలో ధారావాహికంగా ప్రచురించారు. ఇది ఇంకా పుస్తకరూపంలో వెలువడినట్లు లేదు.

వెనుకటితరంలో పండిత పరంపరాగతులైన కోటం వెంకట రాయశాస్త్రిగారు తమ స్వీయచరిత్ర వ్రాసినారు ఉద్దేశంతో, సంగ్రహ ప్రణాళిక రచించినట్లుగా, ప్రత్యేక వ్యాసం గావించినట్లుగా, ఆయా సన్నివేశాలను, సంగ్రహంగా వ్రాసిపెట్టినట్లుగా ఆధారా లున్నాయి.[9] కాని ఆంధ్రుల దురదృష్టం వల్ల అది వెలుగు చూడలేదు మహోపాధ్యాయ ఆచంట వేంకట సాంఖ్యాయనశర్మగారు అత్యంత సంగ్రహంగా తమ స్వీయచరిత్రలోని విషయాలు చెప్పినట్లూ, ఆయనగారు చెప్పినది చెప్పినట్లుగా తాము వ్రాసినట్లూ, దానిని ప్రచురిస్తూ శ్రీ పురిపండా అప్పలస్వామిగారు ప్రకటించారు.[10] శ్రీ తల్లావజ్ఝల శివశంకరశాస్త్రిగారు కూడా స్వీయ చరిత్ర విరచించే ఉద్దేశంతో, సంగ్రహ ప్రణాళికను, ఆయా సన్నివేశాలను వ్రాసిపెట్టినట్లుగా నవ్యాంధ్ర సాహిత్య వీధులన్న పుస్తకంలో శ్రీ కురుగంటి సీతారామయ్య గారు వ్రాశారు. కాని శివశంకరస్వామిగారు, తమ జీవితానుభవాలను గ్రంథ రూపంలో ప్రచురించినట్లు లేదు.

ఇక ఆధునికులలో కూడా కొందరు తమ స్వీయచరిత్రలను పద్యకావ్యాలుగా, వెలయించిన వారున్నారు. తిరుపతి వెంకట కవుల,

'జాతక చర్య' పేరుతో, తమ స్వీయచరిత్రను రెండు భాగాలుగా వెలువరించారు. శ్రీ త్రిపురనేని సత్యనారాయణరావుగారు 'తెలుగురాజు' పేరుతో తమ స్వీయచరిత్రను ప్రచురించారు. కవి కోకిల గుర్రం జాషువా 'నా కథ' పేరుతో, తమ స్వీయచరిత్ర సంగ్రహాన్ని పద్యకృతిగా ప్రచురించారు. ఇందులో పద్యాలన్నీ కంఠంలో లయబద్ధంగా ఉన్నాయి. తెలుగుపలుకు ఐదవ సంపుటంలో, గొప్ప కవి తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారు 'నా కథ' పేరుతో ఒక పత్రికలో తమ స్వీయచరిత్రలోని ఘట్టాలను ప్రకటిస్తున్నారు.

పానుగంటి లక్ష్మీ నరసింహారావు గారు, నందిరాజు చలపతిరావు గారు, చిలుకూరి నారాయణరావుగారు, కూచి నరసింహంగారు, కురుగంటి సీతారామయ్యగారు మొదలైనవారు. వెనుకటి తరానికిచెందిన ఈ రచయితలు, తమ స్వీయచరిత్రలు వ్రాసుకొన్నారు. 'నా వాఙ్మయ స్మృతులు' పేరుతో ఇటీవల శ్రీ వేకుమళ్ళ కామేశ్వరరావుగారు ప్రశంసనీయ గ్రంథం వ్రాశారు. కాని ఆయా గ్రంథాలు వెలుగు చూడవలసి ఉన్నది. పుస్తక రూపాన ప్రకటింపబడలేదు. ... తమ అనుభవాలను, ప్రశంసించదగిన ... వ్రాశారు. ... తమ అనుభవాలను, ... వివిధ పత్రికలలో వ్రాసిన కవులు, పండితులు, రాజకీయవేత్తలు ఎందరో ఉన్నారు. స్థానం నరసింహారావుగారు, నాట్యకళ మొదలైన పత్రికలలో తమ అనుభవాలను వ్రాశారు. ... పేరుతో, తమ జీవితానుభవాలను కూడా ఆయన వ్రాసుకొన్నారట. అది పుస్తక రూపాన వచ్చిందో రాలేదో తెలియదు. ... రావుగారు ఆంధ్రభూమి రజతోత్సవ సంచికలో 1959 లో ... స్మృతులు పేరుతో, తమ జ్ఞాపకాలను వ్రాశారు. సుప్రసిద్ధ కవి పండితులు పింగళి లక్ష్మీకాంతంగారు తమ జీవితచరిత్ర సంగ్రహాన్ని ... పద్యాలలో వ్రాసుకొన్నారని వారి అభిమానులొకరు వారిని స్మరిస్తూ వ్రాశారు.

బందా కనకలింగేశ్వరరావు గారూ, సి. ఎస్. ఆర్. ఆంజనేయులు గారూ వంటి వారు, నాటక ప్రదర్శనలు, సినిమాలలో భూమికలు ధరించడం మొదలైన విషయాలకు సంబంధించిన అనుభవాలను ఆయా పత్రికలలో వ్రాశారు.

సుప్రసిద్ధ సంఘ సేవకురాలు, విదుషీమణి, శ్రీమతి ఎల్లాప్రెగడ సీతాకుమారి గారు, మహిళాభ్యున్నతి కొరకు తాము పాటుపడిన విషయాలను, ఎదుర్కొన్న సమస్యలను, వివరిస్తూ, ఇటీవలనే తమ స్వీయ చరిత్రను పూర్తి చేశారు. కాని ఇది ఇంకా పుస్తక రూపాన వెలువడ లేదు. ఏ పత్రికలోనూ, ఆయా విశేషాలు వెలువడ లేదు.

తెలంగాణంలో సాంస్కృతిక వికాసానికి అపారమైన కృషి సల్పిన ఉత్తమ బోధకుడు, కథకుడు, కవి, చరిత్రకారుడు, విమర్శకుడు, నాటక రచయిత, పత్రికా సంపాదకుడు, పరమ ప్రామాణికుడు, ఆంధ్రుల సాంఘిక చరిత్ర, రామాయణ విశేషములు వంటి మహోగ్రంథ రచయిత, స్మరణీయులు శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు, తమ స్వీయచరిత్రను, నాతి విపులంగా వ్రాసుకొన్నారు. అది వారి పుత్రుల వద్ద ఉన్నది. పుస్తక రూపాన ఇంకా రాలేదు. ఈ గ్రంథం వెలువడితే, ఎన్నో సారస్వతోద్యమ చరిత్రలు వెలుగులోకి వస్తాయి.

అఖిలభారత ఖ్యాతి నార్జించిన సుప్రసిద్ధ పత్రికా రచయితలు శ్రీ కోటంరాజు రామారావు, కుందూరి ఈశ్వరదత్, మొదలైనవారు తమ స్వీయ చరిత్రలు వ్రాసుకొన్నారు. తెలుగువారే అయినా, ఈ స్వీయ చరిత్రలు, వారు ఇంగ్లీషులో వ్రాయటం వల్ల, తెలుగుసాహిత్య చరిత్రలో వీటిని పేర్కొనే అవకాశం లేదు. ఆచార్యోత్తములు, ఉత్తమ లేఖకుడు, ప్రొఫెసర్ డి. ఎస్. శర్మగారు. తమ స్వీయ చరిత్రను 'ఫ్రం లిటరేచర్ టు రిలిజియన్'' అనే పేరుతో ప్రచురించారు. ఇందులో తెలుగు దేశపు సాంఘిక స్థితిగతులు, ఆధునిక తెలుగుదేశపు చరిత్ర ప్రసక్తమైనది కాని, ఇది కూడా ఇంగ్లీషులో ఉండటం వల్ల, తెలుగు స్వీయచరిత్రలలో చేర్చేందుకు అవకాశం లేదు.

ఇంకా ఎందరెందరో మహాపురుషులు, కవులు, పండితులు, రాజకీయవేత్తలు, దేశనాయకులు, సంఘ సంస్కర్తలు తమ స్వీయ చరిత్రలను వ్రాసి తెలుగులోని ఈ శాఖను సుసంపన్నం చేయుదురని ఆశిద్దాం.

సూచికలు :—

1 'కవి జీవితములు'— రాజయోగి'— 1893 జూన్ ఈ పత్రిక గురజాడ శ్రీరామమూర్తిగారు నిర్వహించేవారు

2. అముద్రిత గ్రంథ చింతామణి' — 1894 ఫిబ్రవరి.

3. కృతి విమర్శనము, సరస్వతి సం. 13, సం 3— 1911 మార్చినెల— ఈ పత్రిక కాకినాడ నుంచి వెలువడుతూ ఉండేది.

4. Encyclopeadia Britannica — 11 Volume page 783—1956 edited by Walter yust.

5 'కొందరు నెల్లూరి గొప్పవారు—రాజమంత్రిప్రవీణ శ్రీ పల్లే చెంచలరావు పంతులుగారు''— శ్రీ వంగవోలు వెంకటరంగయ్య, సుబోధినీ గ్రంథమాల, నెల్లూరు— 1933.

6. స్వీయచరిత్రము— రాంభొట్ల జగన్నాధ శాస్త్రి— 1916.

7. పీఠిక— శ్రీ దిగవల్లి వేంకట శివరావు— 1959.

8. ఆదిభట్ల నారాయణదాసుగారి ఆత్మకథ, 1—7—55 ఆంధ్ర పత్రిక (దినపత్రిక).

9. వేదం వేంకటరాయశాస్త్రి జీవిత చరిత్రము— వి. వి. శాస్త్రి— 1949.

10. మహోపాధ్యాయ శ్రీ ఆచంట వేంకటరాయ సాంఖ్యాయన శర్మ శత వార్షికోత్సవ సంచిక— హైదరాబాదు— 1965 (సంపాదకులు: శ్రీ నిడుదవోలు వేంకటరావు, దేవగుప్తాపు విశ్వేశ్వర రావు)

మన జాతీయ విహంగం 'నెమలి'



వేదం రామశాస్త్రి

మన కథలుగానీ, కావ్యాలుగానీ రాజ ప్రాసాద ప్రాంగణాలలోనే ప్రభవించి ప్రశస్తిగాంచినవి ఒకనాడు. రాజాంతఃపురాలలో పావురాళ్ళు సందేశానికీ, మయూరములు నృత్య సౌందర్యానికీ పెంచబడ్డాయి.

అష్టాదశ వర్ణనలలో ఉపవన వర్ణనమునందు మయూర నృత్య వర్ణన చేయుట ఒక విశేషం. కవీశ్వరులు మగ నెమలి పింఛమును, స్త్రీల కేశపాశంతో పోల్చి ఎంతో వర్ణించియున్నారు.

నెమలి స్వరూప స్వభావాలను ఒకానొక కవి ఇలా చిత్రించాడు శ్రవణ చేయండి.

"కేకా కర్ణామృతంతే నకుసుమ వటితి
కాంతి హారా కలాపా
కంఠచ్ఛాయా పురారే గ్గళ రుచి రుచిరా
స్వాప్రదం మేఘ సంఘై:
విశ్వద్వేషీ ద్విజిహ్వా స్ఫురద రుపి శిక్షై:
నిత్య మాహార వృత్తి
కై: పుణ్యై: ప్రాప్త మేత త్సకలమపి సఖే
చిత్ర వృత్తం మయూరా"

"ఓ మయూరమా! నీ కేకలు కర్ణామృతం లాంటివి. పొన్న పువ్వులుగల నీ పింఛపు వన్నె చిన్నెలు చూడముచ్చటైనవి. శివుని కంఠంలోలాగే నీకూ 'నీలకంఠం' అమరింది. మేఘంతో నీకు స్నేహం. ప్రపంచం ద్వేషించే పాముల రక్త మాంసాలే నీ ఆహారం ప్రతి రోజూ. ఇవన్నీ నీలో ఒప్పేందుకు—నీ వెంత పుణ్యం చేసుకొన్నావో గదా!"

'షడ్జం మయూరో వదతి' అని అమరం చాటుతూంది. షడ్జ, వృషభ, గాంధార, క్రౌంచ, పంచమ, ధైవతము, నిషాదం అనే వాటిలో 'షడ్జ స్వరం' అంటే నెమలి గొంతుక అన్నమాట. ఇది ఒక స్వర విశేషం.

కవి సమయాల్లో కూడా 'గిరేర్మయూరో గగనేవ మేఘ:'— అని మేఘ ప్రాశస్త్యం చెప్పబడింది.

పూర్వం దేవతలపైకి తారకాసురుడు, శూరపద్ముడు, సింహ ముఖుడు—అనే రాక్షస సోదరులు దండెత్తారు.

దేవతలకు సేనాధిపతియైన కుమారస్వామి తన శూలాయుధంతో—తారకాసురుణ్ణి సంహరించాడు. దాంతో అతని తమ్ముడైన సింహముఖునకు కోపంవచ్చి పగ తీర్చుకోడానికై కుమారస్వామి పైకి దూకాడు. వాణ్ణి శక్తి ఆయుధంతో ముక్కచెక్కలు చేశాడు సుబ్రహ్మణ్యస్వామి.

ఆ ముగ్గురిలో—మిగిలినవాడు శూరపద్ముడు. అతడు కుమారస్వామి దాటికి భయపడి సముద్రంలో దాక్కున్నాడు. కుమారస్వామి సముద్రంలో ప్రవేశించి వానిని చీల్చి చెండాడాడు. కాని శూరపద్ముడు లనేక వరములు పొందినవా డవటంచేత వానికి చావులేదు. ఆ రాక్షసుడు కాస్తా ఒక మ్రానై పోయాడు. కుమారస్వామి ఆ మ్రానును రెండుభాగాలుగ చీల్చాడు. ఒక భాగం కోడిగానూ, రెండవభాగం 'నెమలి' గానూ రెండు రూపాలు ధరించాడా రాక్షసుడు. నెమలి కుమారస్వామిని 'శరణాగతి' పొందినవి రెండున్నూ 'కోడి, నెమలి'. కోడి కుమారస్వామికి ధ్వజమైంది. నెమలి కుమారస్వామి అనుగ్రహ దృష్టికి పాత్రమై—అతని వాహనమైనది.

నెమలి, కోడి ఈ రెంటికీ ఆంగ్లంలో ఉన్న పేర్లు, ఇంచుమించు కొంత దగ్గర పోలిక ఉన్నాయి. 'పీ—కాక్' (నెమలి) మొదటి 'పీ' తీసేస్తే కాక్' (కోడి) అవుతుంది. అంతేకాదు. ఈ రెంటికీ 'కాల జ్ఞానం' ఉంది. ఈ రెంటినీ కుమారస్వామి గ్రహించుటకు కారణం? కుమారస్వామియే సూర్యుడు. సూర్యుని అవతారమే కుమారస్వామి. ఈ యిరువురకు భేదం లేదు. అదీగాక సూర్య గమనాన్ని బట్టి కోడి నెమలి 'కాల నిర్ణయం' చేస్తాయి! అందుకే కుమారస్వామి తన వాహనముగా నెమలిని, ధ్వజమును కోడిని నిర్ణయించుకున్నాడు. 'నెమలి' వాహనముగా వున్నందున 'మయూర వాహనుడ'ని కుమారస్వామికి పేరు.

ఇక మన సాహిత్యం పరికిద్దాం! వాల్మీకి రామాయణంలో మయూర వర్ణన శ్లోకాల్లున్నాయి. దేవేంద్రుడు తన వేయి కన్నులను నెమలి పింఛంలో అమర్చేట్లు చేశాడు. అంతేకాదు. పాములవల్ల భయం కలుగకుండునట్లూ, వర్షం కురిసేప్పుడు పరమ ప్రీతి కలిగేట్లు గామా—మూడు వరాల్ని ప్రసాదించాడు. ఇది రామాయణం ఉత్తర కాండలోనిది.

నిఘంటువుల్లో—మయూర మాంసాన్ని హేమంత, శిశిర, వసంత ఋతువుల్లో తినవచ్చునని, ఇతర కాలాల్లో తినరాదని— అంటూ

"హేమంత కాలే శిశిరే వసంతే
సేవ్యం హి మాయూర ముశంతి సూరయః"

ఆ స్నో హి పర్వో పవ వోజ హైత్రి
వివా, పృ(శ్నిస్మ సుశోస్య వస్య'

అని పేర్కొన్నారు. గానించటను ఉష్ణాన్ని కలిగిస్తుందట.

మయూరుడనే ఒక కావ్యకర్త మయూరాష్టకం మహా గానతంలో వర్ణించబడింది.

మయూరుడనే కవి సంస్కృత కవి. అతడు సూర్య శతకాన్ని రచించి తన కుష్టు రోగాన్ని పోగొట్టుకున్నాడట.

శరత్కాల సౌందర్యం చేస్తున్నాయట నెమళ్ళు—అని కవికుల గురువు కాళిదాసు 'మేఘ సందేశం'లో 'నెమళ్ళ నృత్యాన్ని' వర్ణించి యున్నాడు.

అభిజ్ఞాన శాకుంతల నాటకంలో 'మృగ్యా య మయూర హస్త ప్రవిశ్య, శకుంతల లావణ్యం, సౌందర్య లావణ్యం'అని వ్యక్తిగా మయూరాన్ని భరతునకు ఒక వస్తువుగా ఇచ్చుట ప్రస్తావం ఉంది.

ఋతువులను ఋతుసంహారంలో వర్ణించేప్పుడు గ్రీష్మాంతమున వర్షోదయకాలంలో నెమళ్ళు నృత్యంచేసి, వర్ణింపబడింది. ఆ మొగ నెమలి సార్వభౌముడట! మోహానందనుడట.

విక్రమోర్వశీయంలో పురూరవుడు ఊర్వశిని వెతుక్కుంటూ పోయేటప్పుడు అడవిలో వర్షం కురవటానికి ముందు నెమలి ఆటను చూస్తాడు. తక్షణమే దాన్ని సమీపించి దణ్ణం పెట్టి

'ఓ సార్వభౌమా మోహానందనా,
వేడ్కొద్ది వేడెదను
ఈ దారిలో గంటె ఎందేని నా ప్రియ
చెప్పు మీ దయ బూని—'

అని ఉత్కంఠితుడై చెప్పుతాడు. (కీ. శే. వేదము వేంకటరాయ శాస్త్రిగారి విక్రమోర్వశీయము) జవాబు చెప్పకుండా మేఘం వైపు ఉత్కంఠతో ఆ నెమలిరాజు నృత్యం చేస్తుంటాడు.

మాళవికాగ్నిమిత్ర నాటకంలో—కాళిదాసు మధ్యాహ్నాన్నివర్ణిస్తూ వైతాళికుని ద్వారా చెప్పిన మాటలు—

"బిందు క్షేపాన్ పిపాసుః భ్రమతి చ శిఖినో వారి యంత్రం భ్రమంతం"—ఉద్యానవనాలలో తిరిగే మయూరాలు ఎండవడకు తట్టుకోలేక అక్కడే జల యంత్రాలనుండి వచ్చే నీటి ధారలు క్రింద బడి నీటి చుక్కల్ని త్రాగుతూ తిరుగుతూ ఉంటాయి, ఇందులో ఉద్యానవనాలలోని నెమళ్ళను కాళిదాసు వివరించాడు.

రఘువంశంలో

''మనోభి రామాః
శృణ్వతో రథనేమి స్వనోన్ముఖైః
షడ్జ సంవాది కేకాః
ద్విధా భిన్నాః శిఖండిభిః' అని

పేర్కొన్న మయూర స్వర వర్ణన హృద్యాతిహృద్యం అయింది.

లీలాశుకుడు తన కృష్ణ కర్ణామృతంలో 'శిఖిపింఛ భూషిత మౌగ్ధ్య మనోహార రూపుడైన శ్రీకృష్ణుని మనోహర రూపాన్ని మన కన్నులకు కట్టేటట్టు ఎలా చిత్రించాడో చూడండి.

''కించాళ గోక్షణ కలం శిఖిపింఛమకౌళిం
శీతాం విలోచన రసాయన మభ్యుపైతి''
''హేశో మయూర బర్హః''
''బర్హోత్తంసం న విలాస కుంతల భరం''

శీతలమైన—విలోచన రసాయనమైన అతని మధురాతి మధురంగా చిత్రించటంలో లీలాశుకునికి, జయదేవునికి గల శక్తి అపారం.

ఉత్తర రామ చరిత్రలో భవభూతి కవి నెమళ్లను వర్ణిస్తాడు. దండకారణ్యంలో అరణ్యవాస కాలమున సీతా మహా సాధ్వి ఓ నెమలిని పెంచింది. 'సీతా పరిత్యాగం' తర్వాత రాముడు దండకారణ్యంలో విహరించేప్పుడు వాసంతి రామునితో—సీత పెంచిన నెమలిని గూర్చి ఇలా అంటుంది.

'అను దినము ఏ నెమలిని సఖి (సీత) పెంచె సహోద్ధ చలి ముగ్ధ పింఛము నటి కూయుచు'— ఎక్కో తెలుసా— సవనితము—ఉచ్చ భము రతనపు గోమడకిపు బరేర్.

ఎక్కడో తెలుసా—కదంబ వృక్షంమీద ఇక్కడ ధ్వని చూచావా సీత పెంచిన నెమలి పింఛము బాగా పెరిగింది. నీవు మాత్రం 'సీత' లేకుండా ఒకడవే ఉన్నావు. ఆ నెమలి చూడు— సవనితముగా నదే కూయును. ఆ కూతెంత గొప్పదో తెలుసా? అని ఉద్దీపింపజేస్తుంది రాముని.

ఇక శ్రీహర్షుడు తన నైషధంలో మయూరాన్ని వర్ణించి యున్నాడు. దమయంతి విరహవేదనలో ఉద్యానవనానికి వెళ్లాడు.

'విలాస వాపీ తట వీచి వాదనాత్
పికాలి గీతేః శిఖి లాస్య లాఘవాత్
వనేపి తౌర్యత్రిక మార రాధితం
క్షుభాగ మాప్నోతి నభాగ భాజనం'

విలాసంగా ఉండు నడబావి ఒడ్డున అలల ధ్వని వలననూ (మృదంగ ధ్వని) కోయిలల తుమ్మెదల గానము వలనను, నెమలి నాట్యం వలనను అడవిలో గూడా నిషధరాజైన 'నలుని' నృత్య గీత వాద్య సమ్మేళనము సేవించినవి. అదృష్టవంతుడు ఎక్కడ భాగ్యము పొందడు!

ఇక తెలుగు సాహిత్యం పరికిస్తే కోకొల్లలు. ఆది నన్నయ 'మయూరముల్ పురివిప్పి యాడు చుండు'—అన్నాడు. తిక్కన మయూర వర్ణన కొంత మాత్రమే చేశాడు. కానీ ఎర్రాప్రెగ్గడ— దుర్యోధనుని ఘోష యాత్రా సందర్భంలో మన్మథ మయూర మధుకర కీర కోకిలా లాపములు ఆకర్షింప చేశాడు.

పార్వతి శివునిగూర్చి విరహవేదన పొందుతుంది. ఆమె చెలికత్తె చెప్పినట్లు—కవిరాజ శిఖామణి నన్నెచోడుడు విరహోద్దీపన కరములైన వటువంటి ఈ క్రిందివి మానవలసిందిగా చెలి చెప్తుంది. అందు నెమలి నృత్యం చూడవద్దు అంటుంది. 'ఆడెడ నెమ్మి' కనుగొనకు మమ్మ, బయల్పడు నాడు చిల్కతో నాడకు మమ్మ, తేటిగెడ వాలితి సేయకుమమ్మ వెన్నెలు జూడకు మమ్మ, తెమ్మెరల జోకకు మమ్మ తలిర్పు మావి క్రీడకు బోకుమమ్మ యని చెప్పెలికత్తెకు జెప్పె నమ్మతిన్'—

ఇది ఉద్దీపన విభావం. ఏవి రసమును ఉద్దీపింపజేస్తవో—అవి ఉద్దీపన విభావాలు.

శ్రీమదాంధ్ర మహా భాగవతములో బమ్మెర పోతరాజు 'నలువ మొరయుడిన తెరంగున మొరయు సురుములును సురుముల కులికి పడక కికురుపొడుచు మెడలు త్రిప్పుచు పింఛములు పెంచెంబులు చేయుచు విప్పి దెప్పరంబుగ నొప్పుచు నర్తనంబులు సేయు మాయూరంబులును మయూరగ పోషణంబులు భీషణంబులై వెవుల సోకిన వసూనంబులైన ఘానంబుల నానయు నెడి యొండరులకు క్రందుపడి క్రందుకొను విరహ జనులు' అని వర్షర్తువును వర్ణించుచు సంస్కృతమూలంలోలేని మయూర నృత్యాన్ని కూడా చొప్పించాడు.

కవి సార్వభౌముడు శ్రీనాథుడు తన వీధి నాటకంలో 'హో కుమారస్వామి—జావ వాహ్యములారా—కోడి పుంజులారా?' అని సంబోధించాడు.

ఇక శృంగార నైషధంలో స్త్రీలంతా మండల నృత్యంచేస్తుంటారు ఒక వైపు. రెండోవైపు వారికు పోటీగా నెమళ్లూ నృత్యం చేస్తున్నవట! "అ రామా రమణుల్ రమాసతియు దైత్యారాతియుం బోలె శృంగార క్రీడలు ప్రౌఢ్మ పుచ్చిరి రహిన్ గంధర్వ కన్యా కళా కీరాలాపక పుంస కోకిల కుహూ కేకీ "మయూరాంగనా" వారీ సుందరి తాండవార భటికా సంరంభ సంభావనవన్"

సాహితీసమరాంగణచక్రవర్తియైన శ్రీకృష్ణదేవరాయులు ఆముక్తమాల్యదలో కృకవాకధ్వజుడు —అని కుమారస్వామిని సూచించియున్నాడు.

ఇక అద్యతనాంధ్ర సాహిత్యం పరికిస్తే ఆచార్య రాయప్రోలు సుబ్బారావుగారు 'జడ కుచ్చులు' అనే లఘు ఖండ కావ్యంలో మయూరాల నృత్యోత్సవ క్రీడోన్మాదాన్ని ఇలా వర్ణించారు—

'నీడల్ గట్టగ భూమియందు చదలన్ వ్రేలాడు కాదంబినీ
చూడాకృష్ణ కలాప గుచ్ఛములపై చూడ్కుల్ కదాలించి లీ
లా డోలా సుఖలాలసీయ రతి సోలన్ సాగె నృత్యోత్సవ
క్రీడోన్మాదములై మయూరములు సొగస్ పింఛము ల్విప్పుచున్.'

నవయుగ కవిచక్రవర్తి శ్రీ శ్రీ గుఱ్ఱం జాషువా కవి— తమ ఖండ కావ్య సంపుట తొలిభాగంలో 'నెమలి' స్వరూప స్వభావాలను— సహజంగా చిత్రించాడు— చూడుడు.

„పొన్నుంగన్నులు నెత్తికెక్కు గురుతింపుల గంట గర్వంబునన్
దన్ను న్నీ చెలికత్తెలం బ్రణయ కంఠిన్మించి తేలింప నీ
సాన్నిధ్యంబున నాట్యమాడు సతివజ్జన్ పారవశ్యంబునన్
గన్నుల్నోడ్చు వివ్చలు న్నెమలి చానా! యెంతపుణ్యాత్మవే.'

"భర్త హోంబట్టు జిలుగుటంబరము దాల్చి
విపిన వీథులలో దారితరించు చుండ
పరువన్ నిల్చి మాసిన చీర గట్టి
మురిసికొను పతివ్రతపు సుందరులబోలె."

కవి చక్రవర్తి కె. వి. చింతా దీక్షితులు— "ధగధగ మెరిసే కాంతిని నల్పే, కళ్లు నెమలి కెవరిచ్చారో, అని ప్రశ్నించుకొని "పురి విప్పిరు నాట్యమాడగా, తాండవ కృష్ణుడు జ్ఞప్తికి రాడా" అని భావుకుడవుతాడు.

'పూసపాటివారి లోగిళ్లలోనా
పురి విప్పి ఆడింది పున్నెంపు నెమలి
ఆట కూటరానిలో ఆడేటినెమలీ
వేటకాడొచ్చాడు ఆట చాలించు'—

అని జానపదగేయాల్లో కూడా జాతీయ విహంగం చోటు చేసుకుంది.

ఇక ఛందస్సును పరికిస్తే మయూర వృత్తం— భజసనగగ— అను గణములు, తొమ్మిదవ అక్షరం యతి.

మయూరసారి— లేక మయూర భాషిణి— గణములు— రజ, రగ, 7 వ అక్షరము యతి.

మత్తమయూరము— గణములు— మ, త, య, స, గ 8 వ అక్షరము యతి.

ఘన మయూరము— గణములు— న, న, భ, స, ర, ర, గ

మయూరగతి— గణములు 7 భ గణములు, గ గ.

'శిఖరిణి' వృత్తం. య, మ, న, స, భ వ గణములు— పదమూడవ అక్షరం యతి.

'క్రౌంచపదం' అని ఒక వృత్తానికి పేరు. భ, మ, స, భ, న, న, న, య— గణములు. పదునొకండవ అక్షరం యతి. వృత్తాలలో నెమలి పేరేగాక, నృత్యం కూడా తాండవిస్తుంది.

భారతదేశాన్ని మొగలులు పాలిస్తున్న రోజుల్లో— నాదిర్షా మొగలులపై దండెత్తి వారి మయూర సింహాసనాన్ని పర్షియాకు తరలించాడు. అది పర్షియానుండి ఇంగ్లండుకు చేరి ఇప్పుడు బ్రిటిష్ మ్యూజియంలో ఉంది.

ఈ మయూర సింహాసనాన్ని నిర్మించినవాడు షాజహాను. దీనిని బట్టి అన్ని జాతుల వారికి అభిమాన పాత్రమైంది నెమలి. అందుకే ఈనాడు 'నెమలి' భారత జాతీయ విహంగమై విరాజిల్లుచున్నది.

'మేఘాలు అందం, నీలాలు అందం, అందాలన్నీ 'జీవం' దాల్చాయి. అవంతా 'నెమలి'లో నాట్యం చేశాయి. సర్వేంద్రియాణాం నయనం ప్రధానం అన్నారు. అందుకే కాబోలు నెమలి కన్నులు జీవం ఉట్టిపడేలా ఉంటాయి.

శాసనపరిశోధన – నూతన చరిత్రాంశములు

శ్రీ పి. వి. పరబ్రహ్మ శాస్త్రి

ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే పురావస్తుశాఖ వారిచే జరుపబడిన శాసన పరిశోధన ఫలితముగా తెలిసిన నూతనము లగు ఇతరుల వ్యక్తిగతముగను ఆసక్తితోను సాధారణ పద్ధతిలో కనుగొనబడి ఆవిష్కరించు కొన్ని శాసనములు ముఖ్యమైనవి. ఇంకా కొన్ని నూతన విషయములు, అముద్రితములు కూడా కొన్నిగలవు. వానిలో నివి సంగ్రహముగా క్రింద తెలుపబడుచున్నవి.

1. మహామేఘవాహనుని సామంతుని శాసనము —[1]

ఏలూరు తాలూకా పరిసరముల నున్న గుంటుపల్లిలోని బౌద్ధ మహాలయములు కొన్ని గలవు. ... ప్రసిద్ధి గాంచియున్నవి. క్రీస్తు పూర్వము రెండవ శతాబ్దినాటి ప్రాకృతభాష యందుత్కీర్ణమైయున్నది యీ శాసనము. ఇది మహామేఘవాహన కులమునకు చెందిన మహామేఘవాహన బిరుదాంకితుడైన ఖారవేలుని సామంతుడగు ... కుడు చులగోముడను వాడు ... మండపము నొకదానిని నిర్మించి నటు న్నది. ... దీనిని ఆంధ్రప్రదేశ్ ప్రాచీన చరిత్రలో ఒక ముఖ్యమగు శాసనముగా తెలుపుచున్నది. ఈ ఖారవేలుడు క్రీ. పూ. 150 ప్రాంతమున కలింగమునేలిన గొప్పరాజు. ఉత్తరమునను, దక్షిణమునను ... రాజ్యములను జయించెను. ఒరిస్సా రాష్ట్రములో ఉదయగిరి కొండలలో హాథీ గుమ్ఫాలో నితని విజయములను గూర్చి తెలుపు ప్రాకృత శాసనము కలదు.[2] తన ద్వితీయ రాజ్య వర్షమున పశ్చిమ దిశగ దండయాత్ర వెడలి, (శాతవాహన రాజైన) శాతకర్ణిని, లక్ష్యపెట్టక కణ్ణబెన్న (కృష్ణ) ను చేరి మూసిక నగరమును ముట్టడించు నట్లు చెప్పుకొనెను. ఖారవేలుని యీ దండయాత్ర పశ్చిమ దిశ యందు జరిగి యుండుటచే ఆ ప్రాంతము మహారాష్ట్రమై యుండు ననియు అచటనే శాతకర్ణితో తనకు పోరు జరిగి యుండు ననియు చరిత్ర కారులిప్పటివరకు చెప్పుచుండిరి. శాతవాహనుల శాసనము లధికముగా నదే ప్రాంతములో గలవు గనుక శాతవాహనుల మొదటి నివాసము మహారాష్ట్రమందున్న నాసిక ప్రాంతమే యనుటకు యీ హాథీ గుహా శాసనము ధ్రువపరచు చున్నట్లు వారు వాదించుచుండిరి. కాని ప్రస్తుత గుంటుపల్లి శాసనము ఖారవేలుడు ఏలూరు ప్రాంతమును కూడ వచ్చినట్లు తెలుపు చున్నది. కనుక శాతకర్ణి రాజ్యములో కృష్ణానదిని, సమీపించినది ధాన్యకటకముకూడా కావచ్చును గదా. అనగా ఖారవేలుని నాటికే శాతవాహనులు ధరణికోట ప్రాంతమునంతను తమయేలుబడిలో నుంచుకొని రని స్పష్టము. ఇంక పశ్చిమ దిశ యనగా కలింగమునకు వేంగి మండలము పశ్చిమమే యగును. అచటి వారు పిరిని, పడమటి వారనియు పీరు వారిని తూర్పువారనియు నేటికిని వాడుక ప్రసిద్ధమై యున్నది. శాతవాహనులు మొదటినుండి ఆంధ్ర ప్రాంతము వారే ననియు వారు రాజకీయ విజయముల ఫలితముగనే అన్య ప్రాంతములతో సంబంధము కలిగి యుండిరనియు ధ్రువ మగు చున్నది.

2. విష్ణుకుండిన రాజవంశావళి—

విష్ణుకుండిన రాజులను గూర్చి ఇంతకు పూర్వమే తెలిసినది. అన్నయు ఉన్నప్పటికి నాటివరకు వారి వంశ క్రమమునుగాని రాజ్యకాలములుగాని ఎవ్వరునూ ఖచ్చితముగా చెప్పలేక పోయిరి. ఈ రాజవంశ ... విష్ణుకుండిన రాజులలో మొదటి వాడగు గోవిందవర్మ విక్రమాశ్రయ సంవత్సరముల సంఖ్య చెప్పుటకు వీలు లేక పోయినది. ఇటీవలి ... కనుగొనబడిన వారి రాజ్య కాలములలోని సుమారు ... సంవత్సరముల వృత్తాంతమును తెలుపుచున్నవి. అట్లే వారి వంశ క్రమమును గూర్చి కూడ సునిశితముగా చెప్ప వీలుపడు నన్ని వంశావళులు ... లభించియున్నవి.

సుమారు పది సంవత్సరముల క్రిందట నల్గొండజిల్లా రామన్న పేట తాలూకా తుమ్మలగూడెం గ్రామములో ఈ రాజులకు చెందిన మరి రెండు తామ్ర శాసనములు లభించినవి. వీటిని ప్రథమముగా శ్రీయుత ఎం. ఎస్. శర్మగారు కనుగొనిరి. వారే భారతిలో ఇంద్రపాల నగర శాసనము లనిరి. ఈ శాసనములను పత్రికలో ప్రకటించియుండిరి.[4] వీటిని గూర్చి డాక్టరు మారేమండ రామారావుగారు Journal of Indian History— Trivandrum[5] పత్రికలో ఆంగ్లములో ప్రకటించిరి. ఇటీవల డా. అజయమిత్ర శాస్త్రిగారు, వి. వి. మిరాషిగారు కూడ వ్యాసము వ్రాసిరి.[7] అట్లే డాక్టరు నేలటూరి వెంకట రమణయ్యగారు

---

(1) దీనిని డాక్టరు రాయప్రోలు సుబ్రహ్మణ్యముగారు (పేంద్ర పురావస్తుశాఖ) మొదట కనుగొనిరి. వారే యీ శాసనమును ఆం. ప్ర. ప్రభుత్వముద్వారా ప్రకటించిరి.

(2) ఎపిగ్రాఫియా ఇండికా XX పుట 72.

(3) 1. మాధవవర్మ ఈపూరు శాసనము Ep. Ind. XVII P. 334 ff

2. దేవవర్మ పుత్రుడగు రెండవ మాధవవర్మ ఈపూరు శాసనము. Ep. Ind. XVII.

3 మాధవవర్మ పొలమూరు శాసనము J. A. H. R. S. VI. P. 17 ff.

4. ఇంద్ర భట్టారకవర్మ రామతీర్థ శాసనము Ep. Ind. XII. 133 ff.

5. విక్రమేంద్రభట్టారకుని చిక్కుళ్ళ శాసనము Ep. Ind. IV. 193 ff,

6. విక్రమేంద్ర భట్టారకుని తుండి శాసనము A.P. Arch. Series No,

7. మాధవవర్మ ఖానాపూరు శాసనము

(4) 1965 జూన్, జూలై సంచికలు

(5) Journal of Indian History XLIII PP. 683 f

(6) „ „ XLIV PP. 733 f

(7) „ „ L P. 1 f

కూడ వీటిని గూర్చి కొంత చర్చించియుండిరి.8 కాని ముందను వీటిని గూర్చి పరీక్ష చేయుట యుక్తమని తోచుచున్నది.

ఇందొకటి గోవిందవర్మ తన అగ్రమహిషియగు పరమ మహాదేవి నిర్మించిన విహారమునకు ‘‘సూప సీస గన్ధ పుష్ప ధ్వజ పాన భోజన శయనాసన గ్లాన భైషజ్య ఇత్యాద్యుపభోగ్య పరిష్కారా’’ ద్యర్థము కొరకు న్యానెంగుదల పెణ్కపఱ అను గ్రామమును దాన మొసగినట్లు గలదు. ఈ గోవిందవర్మ మహారాజ ఇన్ద్రవర్మ పౌత్రుడనియు, మహారాజ మాధవవర్మ పుత్రుడనియు ఇందు చెప్పబడెను. ఇతనిని గూర్చిన ప్రశస్తియంతయు ఇతడు గొప్ప బౌద్ధ మతానుయాయి అని తోచునట్లుండును. కాని అతను వైదిక ధర్మమును కూడ ప్రోత్సహించి కొన్ని దేవాలయములను కూడ నిర్మించినట్లు కలదు. భార్యయగు పరమ మహాదేవిని బట్టియే యితనికి బౌద్ధ మతాదరణము అధికమైనట్లు తోచును.

ఇంక రెండవ శాసనము ఉత్తమాశ్రయుడను బిరుదనామము గల రెండవ విక్రమేంద్ర భట్టారక వర్మ యిచ్చినది. ఇన్ద్రపురము నందు పరమ భట్టారికా మహాదేవి నిర్మించిన విహారమునకు ఐచట నివసించు భిక్షుసంఘ పరిభోగార్థము ఇరుణ్డెరు గ్రామమును ఈ మహారాజు సర్వ బాధా పరిహారముగా దాన మొసగినట్లిందు చెప్పబడెను. దానమిచ్చిన కాలము పదునొకండవ విజయ రాజ్యవత్సరమున కార్తిక కృష్ణ పక్షమందు అమావాస్య దినము. శాసనాంతమున మరల శక నృప కాలము 488 సంవత్సరములు గడచిన పిమ్మట ఈ దాన మొసగ బడినట్లు కలదు. విష్ణుకుండిన శాసనములలో శతాబ్దములను తెలుపు శాసన మిది యొక్కటియే. అంతేగాక దక్షిణ దేశమందు శక వత్సరములను తెలుపు ఆధారములలో నిదియే మొదటిది.9

విష్ణుకుండిన రాజవంశావళిని గూర్చి ముఖ్యముగ నీ శాసనము కొన్ని విశేషాంశములను తెలుపు చున్నది. ఇందు అయిదుగురు రాజులు క్రమముగ పేర్కొనబడిరి. 1. గోవిందవర్మ 2. మాధవవర్మ 3. మొదటి విక్రమేంద్రవర్మ 4. ఇంద్ర భట్టారకవర్మ 5. రెండవ విక్రమేంద్రవర్మ (శాసనదాత). దీనిని మూల వంశావళిగ గ్రహించి మిగిలిన శాసనములందున్న రాజులను దీని యందంతర్భావముచేయుటయో లేక కొలది మార్పులతో శాఖాంతరముగ సూచించుటయో సులభమగు చున్నది. వీరిలో కొందరి రాజ్య వర్షము లిదివరకే తెలిసి యుండుటచే ప్రస్తుత శాసనము దీయబడిన రెండవ విక్రమేంద్రుని పదునొకండవ రాజ్య వర్షమునకు సరియగు శకాబ్దము 488 ననుసరించి తిరిగి విష్ణుకుండిన రాజ్యకాలమును స్థూలముగనైన నిర్ణయింప వీలగు చున్నది. అనగా శాసన కాలము క్రీస్తు 566 అయినచో విక్రమేంద్రుని రాజ్యాభిషేకము దానికి పదునొకండు వత్సరములకు పూర్వము జరిగియుండును. రామతీర్థము తామ్రపట్టిక ఇతని తండ్రియగు ఇంద్ర భట్టారకునిచే తన 27వ రాజ్య వర్షమునం దీయబడినది గనుక నతడు కనీసము అంతకాలము రాజ్యము చేసియుండునని ఎంచిన అతని రాజ్యాభిషేక కాలము క్రీ. శ. 566—(11+27)=528 ఆయియుండును. ఇంద్రవర్మకు పూర్వము తన తండ్రియగు మొదటి విక్రమేంద్రుడు రాజ్యము చేయుటయే వ్యాప్తి నొందియుండు నని కొందరి నిర్ణయము. ఇప్పటి తుమ్మలగూడెం శాసనము నిచ్చిన దేవవర్మ పుత్రుడగు రెండవ మాధవవర్మను గూర్చి కూడ సంశయము కలదు. ఈ రెండు సంశయములు తొలగిన కాని మొదటి మాధవ చక్రవర్తి యొక్క రాజ్యకాలము నిర్ణయింప వీలుకాదు.

ఈ శాసనమువలన మొదటి గోవిందవర్మ బౌద్ధ మతాభిమానియై యనేక విహారములను కట్టించినట్లు తెలియుచున్నది. ఇటీవల మొదటి శాసనమందు శాసనకర్తయైన రెండవ గోవిందవర్మ కూడ బౌద్ధమును బాగుగ ప్రోత్సహించినట్లున్నచో వీరిరువురు ఒకరే యని కొందరి మతము కాగ మరికొందరు వేరు భిన్న వ్యక్తులై యుందురని తలంచు చుండిరి. రెండవ శాసనమందు ఆజ్ఞప్తియు గోదావరి తామ్ర పట్టిక శాసనమున ప్రస్తావించబడు ఇంద్ర భట్టారక వర్మకు సమకాలీనుడై యుండెను గనుక అతనికి అల్లుడుగ వర్ణింపబడిన గోవిందరాజు రెండవ గోవిందవర్మ యగునని భావింపబడు చున్నది. ఇట్లు అనేక విశేషాంశము లీ క్రొత్త శాసనముల వలన ఉత్పన్నము లగుచున్నవి. ఆంధ్రదేశ శాసనములో ఏర్పడుకుండిన అధ్యాయమునకు ఇవి క్రొత్త స్వరూప మిచ్చినవనుట నిర్వివాదము.

ఇక్ష్వాకుల కాలమునకు చెందిన శాసన మొకటి నూతనముగ లభించెను. ఇది పల్నాడు తాలూకా దాచేపల్లి దగ్గర దొరకెను.10 కేసనపల్లి యను గ్రామములో లభింపబడియున్న బౌద్ధ స్తూపమునకు చెందిన స్తంభముపైన క్రీస్తు మొదటి శతాబ్దినాటి బ్రాహ్మీలిపిలో వ్రాయబడినది. ఇందు ఇక్ష్వాకు వంశకర్తయైన మొదటి శాంతమూలుని పదవ రాజ్యవర్షము చెప్పబడినది. ఈ రాజును గూర్చిన ప్రశంస యింతవరకు తన సంతతివారి శాసనములనుబట్టి మాత్రమే తెలియుచున్నది. కాని యిది స్వయముగ తన రాజ్యకాలమునాటిదే యగుటచే నాతడు కొంతకాలము రాజ్యమేలినట్లు నిర్ణయింప వీలగు చున్నది.11

కరీంనగరు జిల్లాలో కుర్క్యాల గ్రామ సమీపమున బొమ్మలగుట్టపైన వేములవాడ చాళుక్యవంశపు రెండవ అరికేసరి (క్రీ 930—955 సుమారు) రాజునాటి శాసనమొకటి దొరకెను. అరికేసరి యాస్థానమున వర్ధిల్లి విక్రమార్జున విజయమను గొప్ప కన్నడ కావ్యమును రచించిన పంపకవి సోదరుడగు జినవల్లభుడు వ్రాయించిన శాసనమిది. వీరి పుట్టుపూర్వోత్తరములను చెప్పుచు వీరు కమ్మనాడు (ఆంధ్ర మండలము ప్రకాశం జిల్లా) లో చేరిన వంగిపఱ్ఱు గ్రామ

---

8. **Andhrapradesh Annual Report on** Epigraphy 1966. P 84 f
9. 'లోక విభాగము' జైన గ్రంథమున 380 శకవత్సరము వాడబడినట్లు చెప్పుదురు.
10. శ్రీయుత పి. రామచంద్రమూర్తి ఎం. ఏ. అసిస్టెంటు డైరెక్టరు, పురావస్తుశాఖ, ఆం. ప్ర. తమ అన్వేషణ కార్యక్రమములో దీనిని వెలువరించిరి.
11. డాక్టరు రాయప్రోలు సుబ్రహ్మణ్యముగారు దీనిని గూర్చి విపులముగ **Epigraphia Andhrica** 1 లో చర్చించిరి.

నివాసులమని చెప్పుకొనెను. కన్నడ కవిత్రయమున చెరిన పంపకవి వేఙ్గిదేశస్థుడని దీనివలన నిశ్చయమగు చున్నది. ఈ శాసనములో ఆది యందు కొన్ని తెలుగు కంద పద్యములు గూడ గలవు. దీనిని గూర్చి డాక్టరు వేటూరి వెంకట రమణయ్యగారు విమర్శనాత్మక పత్రమును గత మైసూరు హిస్టరీ కాంగ్రెసు సమావేశములో ఉపన్యసించిరి 12

రాయలసీమలో లభించిన పాత శాసనములలో చాళుక్య సత్యాశ్రయుని నాటి దొకటి కలదు కర్నూలుజిల్లా మహానందికి చేరువలో కడమల కాల్వయను నొక గ్రామములో శివనందీశ్వరదేవునికొరకు నిర్మితమైన ప్రాచీన చాళుక్యులనాటి ఆలయము కలదు 13 దాని ఆవరణములో నొక చిన్న యేకశిలానిర్మిత ఆలయ ప్రతి కృతిపై (అది) సత్యాశ్రయ పటారుని అనుమతిని నొకడు నిర్మించెనని గలదు. దీనినిబట్టి అప్పటికే ప్రధాన ఆలయము నిర్మితమై యున్నదని గ్రహించవలెను. సత్యాశ్రయుడనగా బాదామి చాళుక్య ప్రకరంముఖుడగు రెండవ పులకేశి (క్రీ 611—642). ఇట్టి దేవాలయములు ఆంధ్రప్రదేశములో కర్నూలుకు తుంగభద్ర కావలియొడ్డుపైనున్న అలంపుర క్షేత్రమున నవబ్రహ్మేశ్వరాలయములు ప్రసిద్ధమై యున్నవి (1. బాలబ్రహ్మేశ్వర, 2 గరుడ బ్రహ్మేశ్వర, 3. స్వర్గబ్రహ్మేశ్వర, 4. పద్మబ్రహ్మేశ్వర, 5. కుమార బ్రహ్మేశ్వర, 6 అర్కబ్రహ్మేశ్వర, 7 తారక బ్రహ్మేశ్వర, 8. విశ్వబ్రహ్మేశ్వర, 9 వీరబ్రహ్మ అను పేర్లతో నీ యాలయములు గలవు. ఇవికూడా బాదామి చాళుక్య రాజులచే నిర్మింప బడినట్లు అచటి శాసనములు తెలుపు చున్నవి ఇంతవరకట్టి శాసనములలో పులకేశి మనుమడగు వినయాదిత్యుని నాటిది అతి ప్రాచీనమైనది. ఈ మధ్య కొలది మాసముల క్రిందట ప్రసిద్ధ పరిశోధకులును స్థానిక విద్వాంసులు నగు శ్రీ గడియారం రామకృష్ణ శర్మగారు మరొక నవీన శాసనము నావిష్కరించిరి. అది పులకేశి చక్రవర్తి పుత్రుడగు 'అనివారిత విక్రమ' బిరుదాంచితుడగు మొదటి విక్రమాదిత్యునిది (క్రీ 654—680). అందాతని భార్య అందొక ఆలయ ప్రతిష్ఠ జేయునపుడు బ్రాహ్మణున కొసగిన దానమును తెలుపును. ఇదియే యీ యాలయములందలి ప్రాచీన శాసనము. ఇచటి నవబ్రహ్మేశ్వరాలయములు ప్రసిద్ధమై యున్న విధముగ మహానంది ప్రాంతమున నవనందీశ్వరాలయములు ప్రసిద్ధములని చెప్పుదురు. కాని వాటిలో మహానందీశ్వరాలయము, పై జెప్పిన కడమల కాల్వలోని శివనందీశ్వరాలయము మాత్రమే బాగున్నవి. మిగిలిన వాటిలో ఓంకార నందీశ్వరము, కృష్ణనందీశ్వరము మున్నగు మరికొన్ని పేరు మాత్రముగ తెలియు చున్నవి. ఆలయ శిథిలములు గూడ నాయా స్థలములందు గానరావు. పాణ్యంలో పాణ్యేశ్వరుని గుడిలో ఇదే విధముగు నొక శిథిలాలయము గలదు.

గిద్దలూరు దగ్గర సత్యవోలులో ఇదేవిధముగు నిర్మాణముగల ఆలయములు మరికొన్ని గలవు. అచట శాసనాధారములు అంతగా కానరావు.

ఈ ఆలయము లన్నిటియందు వాటి నిర్మాణములో ఒక ప్రత్యేకత గానవచ్చును. బాదామిచాళుక్యుల నాడు నిర్మించబడిన బాదామి, పట్టడకల్లు అయిహోలు మున్నగుచోట్ల యుట్టి ఆలయ నిర్మాణములు ప్రసిద్ధములుగ నున్నవి. విమాన నిర్మాణము ఏటవాలుగ సూచి ఆకారములో నాలుగు తలములను కలిగియుండుటయు, పై భాగమందు ఆమలికాకారములోనుండు శిఖరము, మధ్య మధ్య ముఖాంల మీద ఆమలికభాగములు, శుకనాసియనబడు అర్ధమండప పైభాగమున నటరాజ విగ్రహము, మున్నగు కొన్ని శిల్పవిధానములు దరశి యీ యాలయములలో గానవచ్చును నిర్మాణమంతయు పూర్తిగా శిలాత్మకముగనె యుండును. మామూలు కతిమనోహరముగ నుండును. ఇవి బాదామి మున్నగు చోట్ల కర్నాటదేశమందును అలంపురము, సత్యవోలు, మహానంది మున్నగు చోట్ల ఆంధ్రప్రదేశమందును గలవు. మహానందీశ్వరుని గుడి మొదటి కట్టడము తర్వాత మరమ్మతుల వలన అనేక మార్పులుచెంది అసలు కట్టడమేదో నిర్ణయింప వీలు లేకున్నది. కాని కడమల కాల్వలోని దేవాలయము చెక్కుచెదరక మొదటి నిర్మాణముతో యెక్కువగ లభ్యమగు చున్నది. అంతేగాక యీ ప్రాంతములో గల యిట్టి ఆలయము లన్నిటిలోను ఇది ప్రాచీనమగునని కూడ ప్రస్తుత మచట లభించిన సత్యాశ్రయుని (రెండవ పులకేశి) నాటి శాసనమును బట్టియే గాక నిర్మాణ విధానమును బట్టి గూడ నిర్ణయింప వీలగు చున్నది వీని నిర్మాణములో బౌద్ధశిల్ప సంప్రదాయములు కొన్ని గోచరించును. విష్ణుకుండిన రాజైన గోవిందవర్మ 'విబుధ భవన ప్రతిస్పర్ధి' యాసమునందయ్యనేక మహా విహారములను నిర్మించెనని గలదు. అట్లే మరొక గోవిందవర్మ తనను గురించి అనేక దేవాయతన, విహార, సభా, ప్రపా, తటాక, ఉదపాన, ఆరామ, ప్రతిసంస్కార పూర్వ్యకర సేవ అలంకృత సకలదిగన్తరేణ అని చెప్పుకొనెను. దీనినిబట్టి విష్ణుకుండినుల నాడు కూడ దేవాలయములు నిర్మించుట బాగుగ నున్నట్లు విశదమగు చున్నది. ప్రస్తుత కడమల కాల్వ శివనందీశ్వరాలయము రెండవ పులకేశి నాటిదై యున్నది గనుక విష్ణుకుండినుల నాటి శిల్పులే దానిని నిర్మించియుందురనుటకు అవకాశ మేర్పడు చున్నది. విష్ణుకుండినులను నిర్మూలించియే గదా బాదామి చాళుక్యులు తెలంగాణములోను, గిద్దలూరు, నంద్యాల ప్రాంతమును ఆక్రమించినది. ఒక గోవిందవర్మను గూర్చి 'శ్రీ పర్వతేయ పూర్వాపర క్షితి పతి పరంపరాహార మధ్య నిరుపమ విరాజిత కౌస్తుభాయ మాన యశో జన్మనః' అని ప్రశంస కలదు. దీనిని బట్టి వారు శ్రీ పర్వతమునకు తూర్పు పడమరులుగ కొంత రాజ్యమును కలిగియుండిరని నిశ్చయముగ తెలియు చున్నది వారి రాజ్యములోనే కడమల కాల్వ, సత్యవోలు, మహానంది మున్నగునవి చేరియున్నవనుకొనుటలో తప్పులేదు. అమరావతి స్తూప నిర్మాణమునందు జగద్విఖ్యాతమైన నేర్పరితనమును చూపగలిగిన ఆంధ్రశిల్పి దానితోనే అంతరించినాడనుటకంటె విష్ణుకుండిన రాజుల కాలములో గూడ కొన్ని దేవాయతనములు, విహారములు కట్టుచునే యుండిరనుట సమంజసము గదా. కాని అట్టివి మన కింతవరకు కానరాలేదు గనుక నిశ్చితముగ ఈ కట్టడము విష్ణుకుండినుల

---

12. డాక్టరు వేటూరి వెంకట రమణయ్యగారు దీనిని మొదట కనుగొని 'బినవల్లభుని గంగాధరశాసన''మని భారతి 1967 మార్చి సంచికలో ప్రకటించిరి.

13. ఈ యాలయమును ప్రథమముగ పురావస్తుశాఖకు చెందిన శ్రీ ఎస్. ఎస్. రామచంద్రమూర్తిగారు గుర్తించిరి. వారి సహాయమున ప్రస్తుత రచయిత యీ శాసనమును కనుగొన గలిగెను.

నాటిదేనని నిరూపింపజాల కున్నాము. అట్టి స్థితిలో కడమలకాల్వలోని శివనందీశ్వర ఆలయమువద్ద లెంకవ ఫలకపై నాటి శాసనము లభించుట ఆంధ్ర దేవాలయ చరిత్ర క్రమంలో తోడ్పడగలదనియు. దీనిని భావి పరిశోధకు లుపకరించుకొనగలరనియు తలంచెదము. అమరావతి వద్ద స్తూపనిర్మాణకాలమును బోలిన దేవాలయ నిర్మాణ కాలమానాడుండి లేక వలయును. దాని నమూనాలు స్వీకరించి పల్లవ, చాళుక్యాదు వారి కాలములో క్రమక్రమముగ కొన్ని మార్పులు వచ్చిన మాట వాస్తవము. కాని వాదాపిచాళుక్యుల దేవాలయ నిర్మాణమునకు ఆంధ్ర ప్రాంతమునందు చెందిన మూల సంప్రదాయ మనవచ్చును. కడమల కాల్వ లోని శివనందీశ్వరుని గుడి కిరుప్రక్కల పరివారదేవతలకు చెందిన మరి కొన్ని చిన్న దేవాలయములు. అవి నేలలో గలవు విక్రమాదిత్యుని నాటి శిథిల దేవాలయము కూడ ఇచట గలదు. ఇప్పటికి శాసనాధారములతో కడు ప్రాచీన దేవాలయమని చెప్పదగిన నాటిలో నిది యొకటి.

కాకతీయ చరిత్ర సవరించు కొన్ని ముఖ్యశాసనములు లభించుట యిటీవల సంభవించినది. దానిలో మొదటిది బేతరాజు వేయించిన బయ్యారం చెరువుశాసనము:—14 ఇందు కాకతీయ రాజుల సుదీర్ఘమగు వంశావళి చెప్ప బడెను. దుర్జయవంశమున వెన్నభూపుడుదయించి కాకతి (యను నగ రము) నుండి యేలుటవలన యీ వంశమువారికి కాకతీయులను వ్యవహారము. వెన్నయుడు, అతని పుత్రుడు, పౌత్రుడు, ప్రపౌత్రుడు వరుసగ గుండ రాజులనువారని ముందు కలరు. మూడవగుండరాజు పుత్రుడు ఎఱ భూపతి, అతని భార్యల నాలుగవ గుండరాజు పేర్కొన బడెను. అతనికి గరుడాంక బేతరాజు జనించెను. అతడే మన చరిత్ర కారులు చెప్పు మొదటి బేతరాజు, అతనికి పుత్రుడు మొదటి ప్రోల రాజు, పౌత్రుడు త్రిభువన మల్ల బిరుదుగల రెండవబేతరాజు. ఇతని పుత్రుడు రెండవ ప్రోలరాజు అతనికి రుద్రదేవుడు, మహాదేవుడు మున్నగువారు పుట్టిరి. మహాదేవునికి పుత్రుడు గణపతి దేవుడు, పుత్రిక మైలాంబ. ఈమెను మహాదేవుడు తన మేనమామయగు నతవాటి వక్కడిమల్ల [illegible] పౌత్రుడైన నతవాటి రుద్రునికిచ్చి వివాహము చేసెను. ఆమె తన తల్లియగు బయ్యల మహాదేవి స్మారకముగ ఈ బృహ త్తటాకము నిర్మించెనని తెలుపుటకు శాసనము వేయించెను. దీని యందు చెప్పబడిన మూడవ గుండన, ఎఱ్ఱన, నాల్గవ గుండనల పేర్లు ఇంతకుపూర్వమే తూర్పు చాళుక్యరాజగు దానార్ణవుని మాంగల్లు శాసన ములో గుర్తించబడియున్నను వారు కాకతీయులతో నెట్లు సంబం ధించియుండిరో చెప్పవీలుగాకుండెను. ఈ శాసనము వారు మొదటి బేతరాజుకి తండ్రి తాతల తరమువారేనని తెలియు చున్నది. అంతేగాక ఎఱ్ఱన తరువాత బేతరాజొకడు అనామకుడై మృతుడైనట్లు తెలియు చున్నది. ఈ బేతని పుత్రుడే నాలుగో కాకర్త్యగుండ్యన. రాష్ట్రకూట రెండవ కృష్ణరాజు వేంగిపై దండెత్తి చాళుక్య మొదటిభీమునితో చేసిన యుద్ధములో మూడవ కాకర్త్యగుండన పాల్గొని యసువులు బాసిన రాష్ట్రకూట దణ్ణాధిపతియని మాంగల్లు శాసనమును బట్టి తెలియు చున్నది. ఆ యుద్ధానంతరము వీరు రాష్ట్రకూట సామంతులుగ తెలం గాణమున స్థిరపడిరి. నాలుగవ గుండరాజు రాష్ట్రకూట మూడవ కృష్ణుని ఆజ్ఞతో వేంగిరాజగు రెండవ అమ్మరాజును క్రీ. శ. 956 ప్రాంతమున వోడించి ఆదేశమునుండి [illegible] [illegible]. ప్రత్యర్థియగు సవతి సోదరుడును అయిన దానార్ణవుని తాత్కాలికముగ సింహాసన మెక్కించి అతనిచే మాంగల్లు గ్రామమునొక బ్రాహ్మణునకు దాన మిప్పించెను. ఈ విధముగ రాష్ట్రకూట సేనానులగ కాకతీయులు తెలుగు దేశమును మొదట యెట్లు చేరిరో తెలియుచున్నది. ఈ నాలు గవ గుండ్యన తానిప్పించిన మాంగల్లు శాసనములో తాము రాష్ట్ర కూటులమని స్పష్టముగ చెప్పుకొనెను. ఇతని పుత్రుడగు మొదటి బేతరాజు గరుడ బేతరాజని బయ్యారం శాసనములో గలదు. ఈ 'గరుడ పదము' వారి వంశలాంఛనమగు గరుడ సూచకము. సువర్ణ గరుడ ధ్వజులని రాష్ట్రకూటులలో పలువుర చెప్పబడుట శాసనములందు కానవచ్చును. కనుక కాకతీయు లొకానొక రాష్ట్రకూట శాఖకు చెందిన పలుకుబడిగల సేనాధిపతులుగ రాష్ట్ర కూట రాజుల పనుపున తెలుగు దేశమునకు వచ్చి స్థిరపడిన సామంతులని తెలియు చున్నది క్రీ 973లో రాష్ట్రకూట రాజ్యపతనానంతరము వారి రాజకీయవారసులైన పశ్చిమ చాళుక్యులకు సామంతులుగ తెలంగాణములో ప్రాబల్యమును పొంది రుద్రుని సమయములో చాళుక్యరాజ్య మస్తమించినపుడు స్వతంత్రు లైరి స్వతంత్ర కాకతీయ రాజ్య మనుమకొండ రాజధానిగ నవత రించెను.

కరింనగరుజిల్లాలో శనిగర గ్రామములో, కాకతీయ వంశము లోని మొదటిబేతరాజు, మొదటి ప్రోలరాజు, రెండవ బేతరాజు, రెండవ ప్రోలరాజులకు సంబంధించిన శాసనములు క్రొత్తగా లభించినవి 15 వీరిలో మొదటి యిద్దరిని గూర్చిన శాసనము లింతవరకు లేకుండుటచే వివియే. వారికి చెందినవి. అంతేగాక మొదటి బేతరాజు 973 వ శక వత్సరము అనగా క్రీ. 1051 వరకు జీవించియున్నట్లు వాని శాసనము తెలుపుచున్నది. రెండవ శాసనము శకాబ్దము 975 లో మొదటి ప్రోలునిచే వేయించబడినది అనగా నీతడు క్రీస్తు 1053 నాటికి రాజ్యభారము వహించెనని తెలియుచున్నది. అట్లే మూడవ శాసనము రెండవ బేతరాజు క్రీస్తు 1107 వరకు ఉన్నట్లును, మరొకటి రెండవ ప్రోలుడు క్రీస్తు 1149 వరకు ఉన్నట్లును తెలుపు చున్నవి. ఇట్లు తేదీలతోగూడిన పూర్తి శాసనములు నాలుగు శనిగరములో లభించుటచే ఈ వలువురి జీవిత కాలములను నిర్ణయించ వీలగుచున్నది 16

ఓరుగంటి ప్రాంతమున నిర్వహింపబడిన శాసన పరిశోధన కార్యక్రమములోనొక అజ్ఞాత విద్వత్కవి తెలియవచ్చెను. సంస్కృత వాఙ్మయ చరిత్రయందు చేర్చదగిన గొప్ప విద్వాంసు డీతడు. గణపతి దేవుడు, రుద్రమదేవుల కాలమున రాజగురువుగా ప్రసిద్ధిపొంది గోళకి మఠాధిపతియునైన విశ్వేశ్వర శివాచార్యుల పుత్రుడీతడు. పేరు నరసిం హార్య. ఇతని వైదుష్యమును ప్రశంసించు శ్లోకములు కోట శిధిల

---

14. దీనిని ప్రస్తుత రచయిత 1967, ఏప్రిల్ భారతిలో ప్రక టించెను.

15. ఈ శాసనములు పురావస్తుశాఖకు చెందిన శ్రీ మల్లికార్జున రావుగారి ద్వారా సేకరించబడినవి.

16. ఈ శాసనములు 1971 నవంబరు, 1972 మే నెలల భారతి సంచికలలో ప్రస్తుత రచయితచే ప్రకటింపబడినవి.

ద్వారములపైనను పరిసరములందున్న గుట్టలపైనను దొరకుచున్నవి. ఇతడు ప్రతాపరుద్రుని సభాస్థానమందున్నట్లు తెలియుచున్నది (క్రీ. 1290—1323). ప్రతాపరుద్రుని ప్రతిభను కీర్తించు శ్లోక మొకటి యితని రచితము క్రింద 'నరసింహార్యః' అని వ్రాలు చేయబడినది. దానివలన నితడు ప్రతాపరుద్రుని ఆస్థాన విద్వాంసులలో నొకడని చెప్ప వీలగుచున్నది. ఇతడు ఋగ్వేదమునకు భాష్యము (టీక లేక వ్యాఖ్య), ఒకే దినమున వివిధసర్గలుగల కాకతీయ చరిత మును రచించెనట.

> "ఏకేనాహ్నా రచితా నిరర్గళగిరా యేనాధిక స్థైయసీ
> శ్యాస్త్రగ్రస్త ... కృతినా ... గ్రస్తా
> ... కేన హి కాకతీయ చరితే తేనాష్ట ...
> ... విరచిత వర్గల యుత సర్గేణ సర్గాః కృతాః."

ఇంతేగాక దశ విధములగు రూపకములను గూడ నితడు రచించినట్లు చెప్పుకొనెను. కాని యివి యేవియూ మనకు లభ్యములు కావు. ఉరుసు గుట్ట యనబడు నొక కొండపై రెండు శాసన కావ్యములు శిలలపై రచితములు గలవు. అందొకటి యసంపూర్తిగ నున్నది. అన్ని భాగములైనను స్పష్టముగ లేక నిరుపయోగముగ నున్నది. రెండవది సంపూర్తిగను స్పష్టముగను లభించుచున్నది. ఇదియొక చిన్న ఖండ కావ్యము 62 శ్లోకములు గలది. చక్కని మృదుమధురమగు శైలి. మేఘసందేశము వలెనే ఒకానొక సిద్ధ దంపతుల విరహమును వర్ణించుచు వారి ప్రేమ వివాహ మిందు కథావస్తువుగ స్వీకరింపబడినది. ముగ్ధనాయికావర్ణన, సంభోగ శృంగారము కావ్యోద్దేశము. కావ్యాంతమున "విశ్వేశ్వర సూనో ర్నరసింహార్యస్య కృతి." అని కలదు. ఇట్లు బహుముఖ పాండిత్యముగల నరసింహార్యుడని ప్రకటించబడిన శాసన కావ్యమిది.[17]

కర్నూలు తాలూక కొడుమూరు గ్రామములో మొదటి హరిహరరాయలు శాసన మొకటి లభించెను. ఇది శకము 1261 (క్రీ 1340) నాటిది. పూర్వపశ్చిమ సముద్రాధిపతి వీరశ్రీ భండారి హరియప్ప ఒడయరు జగతాపిగుత్తిలో రాజ్యము చేయుచుండగా శ్రీపర్వత మల్లికార్జున దేవునికి చేయబడిన దానమును చెప్పును. విజయనగర సామ్రాజ్య స్థాపకులగు మొదటి హరిహరరాయలు మొదటి బుక్క రాయలు హోయ్సల రాజు కొలువునందున్న అధికారులని వెనుకటి చరిత్రకారులు చెప్పినవాదము సరికాదని డాక్టరు నేలటూరి వెంకట రమణయ్యగారు సోపపత్తికముగా ఖండించి వారిరువురు సోదరులు కాకతీయ కడపటి చక్రవర్తియైన ప్రతాపరుద్రుని భండాగారాధ్యక్షు లని నిరూపించిరి. అందుకు వారు విద్యారణ్య వృత్తాంతము, విద్యారణ్య కాలజ్ఞానము మున్నగు గ్రంథముల నాధారముగా తెలిపిరి.[18] కాని యీ యాధారములను పుక్కిడి పురాణములని కొందరు త్రోసివుచ్చిరి. ఇంతవరకు వెంకటరమణయ్యగారు చూపిన శాసనాధారములను గూడా తప్పుడు లేదేలవని కన్నడ విద్వాంసులు త్రోసిపుచ్చుచుండిరి. అట్టి శాసనములలో నెల్లూరుజిల్లాలోని గోజలపాడు శాసన మొకటి. ఇందలి తేది శకము 1236 (క్రీ. 1314)న వ్రాయబడినదియు అందు చెప్పబడిన బుక్కరాయ ఒడెయలు సంగముని కుమారుడయినదియు వెంకట రమణయ్యగారు చెప్పగ ప్రతివాదులు దాని తేదిని శకము 1296 (క్రీ. 1374) అనియు, అందలి బుక్కఒడయలు స్వతంత్ర రాజైన మొదటి బుక్కరాయలని చెప్పుచుండిరి. ఇట్టి వివాదమును ప్రస్తుత కొడుమూరు శాసనము తొలగించు చున్నది. ఈ శాసనమందు హరియప్ప ఒడయలు (మొదటి హరిహరరాయలు) భండారి యని స్పష్టముగ చెప్పబడెను. కనుక శ్రీ రమణయ్యగారు చూపిన గ్రంథాధారములు సత్యములని గ్రహింపక తప్పదు. విజయనగర సామ్రాజ్య స్థాపకులైన హరిహరరాయలు, బుక్కరాయలు తెలుగు వారే. కాకతీయ ప్రతాపరుద్రుని భండారికులు (కోశాధికారులు) అనియే నిర్వివాదముగ వెల్లడి యగుచున్నది.

ఇట్లనేక శాసనములు నూతనముగ బయల్పడుటచే ఆంధ్రదేశ చరిత్రలో కొన్ని సందేహములు తొలగుటయేగాక నూతన చారిత్రాంశములు బయల్పడుచున్నవి.

---

17. ఈ కావ్యమును 'సిద్ధోద్వాహ'మను శీర్షికతో ప్రస్తుత రచయితచే ప్రకటింపబడినది. A. P. Govt. Epigraphy Series No. 2.

18. పురా ద్వౌ పురుషౌ సిద్ధౌ భ్రాతరౌ యశస్వినౌ,
కోశాగార ప్రతీహారౌ వీర రుద్ర మహీపతేః
సురత్రాణేన నిర్జిత్య వీరరుద్రే ధృతే తదా
ఆగతౌ యవనాక్రాంత ... ... పురాత్
....
జ్యేష్ఠో హరిహరో నామ కనిష్ఠో బుక్క సంజ్ఞకః
....

(విద్యారణ్య కాలజ్ఞానమునుండి)

Further Sources of Vijayanagara History. No. 14.

[ఈ వ్యాసమును ప్రకటించుటకు అనుమతించిన ఆంధ్రప్రదేశ ప్రభుత్వము వారికి కృతజ్ఞతలు.]

నన్నెచోడుని ప్రయోగవిశేషములు

శ్రీ ఆంగీరస

ఆంధ్ర ప్రబంధాలలో ప్రథమమని చెప్పకుండా ప్రముఖ స్థానాన్ని ఆక్రమించినదని పేరు పడినది నన్నెచోడకవి రచించిన కుమార సంభవం. రచయిత టెంకణాదిత్యుడని, కవిరాజశిఖామణి అనే బిరుదులు గ్రహించిన రాజకవులలో ప్రథముడు.

దాక్షిణాత్యులైన విద్వత్కవులు గానీ, పాలకులుగానీ, తమ మాతృభాషతో పాటు ఇతర ద్రావిడ భాషలలోనూ, సంస్కృతం లోనూ మంచి ప్రవేశం కలిగి ఉండేవారు. ఆ ఇతర భాషాపదాలను తమ భాషకు చెందినవిగానే గ్రహించి, స్వేచ్ఛగా ఉపయోగించుకొనే వారు. అలాటి పదాలు కుమార సంభవంలో చాలా కనిపిస్తాయి. నన్నెచోడ మహాకవి ఇట్టి పదాలతోపాటు కొన్ని సంస్కృతపదాలను ప్రసిద్ధంగా ఉండే అర్థాన్ని విడిచి విశిష్టమైన అర్థంలో ప్రయోగించడమూ కొన్ని పదాలను కల్పించడమూ, కొన్నింటిని మార్చడమూ కూడా ఉన్నది. విలక్షణంగా ఉండే అటువంటి విశిష్ట ప్రయోగాలను మచ్చునకు కొన్నింటిని చూపడమే ఈ వ్యాసం యొక్క ముఖ్యోద్దేశం.

తత్సమ పదాలుగా తెలుగులోకి వచ్చిన కొన్ని సంస్కృత పదాలలో కొన్ని:—

1. ఉపసరము—

ఈ పదానికి ఆవశ్యకమైనదనీ, సమయమనీ, తొందర అనీ అర్థాలు ప్రసిద్ధాలు. దీనిని 'అనుమతి' అనే అర్థంలో నన్నెచోడుడు వాడినాడు.

'[illegible] ద్వారపాలక నివారితులై నిలిచి తదనంతరం పరమేశ్వరు నుపసరంబు వడసి' (ఆ. 7.— 156) నిఘంటువులలో ఈ అర్థం కాన రాదు.

2. కటాక్షించు:—

దీనికి 'కడకంటితో చూచు, అనుగ్రహించు' అనే అర్థాలే వాడుకలో కానవస్తున్నవి. 'తిరస్కరించు, అనాదరించు' అనే అర్థంలో ఇది కు. సం. లో ప్రయోగింపబడి ఉన్నది.

'....పరమేశ్వరు నిరాకరించుచును, నితర సురవరుల నిశేషించుచున్న కృతక విప్రు నగజ కటాక్షించుచు, (ఆ. 7—26) కృతక విప్రు నగజ కటాక్షించి' (ఆ. 7—44).

3. గణికా సమూహ—

గణికా శబ్దానికి 'వేశ్య' అనే అర్థమే నిఘంటువులలోనూ, వాడుక లోనూ ఉన్నది. నన్నెచోడుడు మాత్రం 'చెలికత్తె' అనే అర్థంలో దీనిని వాడి యున్నాడు.

'....లేతులు గదలకుండ
ముద్దు గొనివచ్చి గణికా సమూహ తోడ
గిరిజ పూజించె బసిడితామరల నభవు.'

(ఆ. 3—108)

'సమూహాల' అనడానికి బదులు 'సమూహ' అని వాడడం కూడా ఒక విశేషం.

4. గభస్తి—

ఈ పదానికి సూర్యుడు, అగ్నిదేవుని భార్య, కిరణము, అనే అర్థాలు మాత్రం కానవస్తున్నవి. 'కాంతి' అనే అర్థంలో ప్రయోగించడం నన్నెచోడుని ప్రత్యేకత.

'ఉలచు గాంచెం గప్పు లతి
లాక్ష సుగాత్రి నిజాంగ [illegible]
బలు లత నిప్పేఁ గప్పు విఱ
[illegible] స్నెఱదీధితి కర్కిశింతో
సఖకరతాల కాక్ష దరి
కెం గభస్తి మురాధరారుణో
[illegible] రుచిఁ గప్పె నన్నిటికి
నన్నువు పెట్టెనవాడ్కిఁ బొట్టునేవ్.'

(ఆ. 9—11)

ఇక్కడ 'గభస్తి' పదం కాంతిని తెలిపే పదాలకు పర్యాయ పదంగా వాడబడినది. ఈ అర్థంలో 'విభాతి'ని వాడడమున్నూ గమనార్హమే.

5. గహనము—

ఈ పదం విశేష్యంగా ఉన్నప్పుడు 'అడవి, గుహ, దుఃఖం, జలం' అని, విశేషణంగా ఉన్నప్పుడు 'దట్టమైనది, చొరరానిది, ఎరుగరానిది' అని అర్థాలలో ఉన్నట్లు నిఘంటువులవల్ల తెలుస్తున్నది. అడవి, దురవగాహం అనే అర్థాలు మాత్రం ప్రసిద్ధంగా ఉన్నవి. 'అసాధ్యం' లేక 'గొప్ప' అనే అర్థం ఉన్నట్లు ఈ గ్రంథాన్ని బట్టియే తెలుస్తున్నది.

'ఇట్లు దనుజేంద్రుం డయుత తనూజా యుతానుజ వరు లొక్కటి భూ రజోపటలంబునుం బోలె గజవదను మదజలా సారంబున ప్రముగ్నవం గని మహామనస్వి గావున దానికి గహనంబైన మనోబలంబున భుజ బలంబు నిజబలంబుగాఁ గైకొని ....' (ఆ. 12—119)

6. ధార—

ఈ పదానికి నీటిధార, వాదర అనే అర్థాలే ప్రసిద్ధాలు. కాళ్ళని లేక బాట అనే అర్థం కానరాదు. కవిరాజశిఖామణి ధారలనగా కాళ్ళు లనే అర్థంలో ఉపయోగించాడు.

'ధారలు పట్టఁ బంపు తల
తంత్రముఁ దావడి పంపు-రత్న ఖం
డారముతోడ గుర్రపు ద
డంబులు ముంగలి వలపు పల్లటీన్
జేరఁగ నీకు మేనుఁగుల
ఖండనములన్ మెలుం[illegible]' (ఆ. 11—[illegible])

14. లషితము—

కొరదగినది లేక కోరిక అనే అర్థంలో 'లషితం' అనే దానికి 'అభి' అనే ఉపసర్గ చేరవలసి ఉన్నది. అభిలషితం, అభిలాష— మొదలైన రూపాలే ప్రసిద్ధంగా ఉంటున్నవి. నన్నెచోడుడు మాత్రం ఉపసర్గరహితంగానే దీనిని గ్రంధాదినే ప్రయోగించి యున్నాడు—

"శ్రీ వాణీంద్రామరేంద్రా
ర్చిత ముకుట మణి శ్రేణిధామాంఘ్రి పద్మా
జవాప్తి ప్రేక్షసరుం డా
శ్రితజన లషితా శేష వస్తుప్రదుండు."
(ఆ. 1—1)

15 వస్తుపు—

వస్తువనే పదానికి పదార్థం, తత్త్వం, కథాంశం మున్నగు అర్థాలు ఉన్నవి గాని 'బంగారం' అనే అర్థం కానరాదు. నన్నెచోడుడు 'బంగరు శిఖరం' అను దాని 'వస్తుశిఖరం' అని చెప్పియున్నాడు—

'స్ఫటిక ప్రసరాగ నిర్భాతిల్లు వస్తుశృం
గంబునా రత్నజూటంబు పూన్చి' (ఆ. 9— 24)

ఇక్కడ శివుని జటాజూటం స్ఫటికపర్వతంపై బంగారు శిఖరం లాగ ఉన్నదని వర్ణన.

16. విస్తరము—

ఈ పదానికి వ్యాప్తి, ఆధిక్యం, సమూహం, వివరించడం, పాన్పు మున్నగు అర్థాలతో పాటు 'పీట, పీఠం' అనే అర్థం కూడా నిఘంటువులలో ఉన్నదే కాని, వాడుకలో ఉన్నట్లు లేదు. కు. సం. లో ఈ అర్థంలో కానవస్తున్నది.

'విస్తరం బయ్యెను బరుసనేది వేది
యుయ్యెజింరాపిణులు వెలయుంగ మీద
నౌషధులు నిధిలోఁ దీపములయ్యె వనలు
బొంసి వర హోమకుండమై వెలుగు చుండె.' (ఆ. 9—4).

17. శిక్షించు—

శిక్షించడ మంటే అపరాధికి దండన. విధించడమనీ, విద్యాభ్యాసం చేయించడ మనీ అర్థాలు ఉన్నవి. ఆజ్ఞాపించడమనేది కొత్త అర్థం. నన్నెచోడుడు ఈ అర్థంలో ఈ పదాన్ని ప్రయోగించాడు.

'అక్షితి ధరపతి శివుఁ బ్ర
త్యక్షముగా గొలుచు చుండుమని తత్పరుఁడై
శిక్షించి గౌరి నందు మ
రక్షితముగ మునిచి నిజపురంబున కరిగెన్.'
(ఆ. 3—104)

ఇక్కడ హిమవంతుడు, తన పుత్రికయైన పార్వతిని శివుని సేవిస్తూ ఉండవలెనని ఆజ్ఞాపించి నట్లు ఉన్నది. దీనికి 'నియమించడం' అని అర్థం చెప్పినా చెప్పవచ్చును.

18. సంకాశము—

దీనికి 'సమీపంలో ఉన్నది, పోలినది' అనే అర్థాలు మాత్రం కాన వస్తున్నవి. 'కాంతి' అనే అర్థం కానరాదు. కు. సం. లో ఆ అర్థంలో ఇది ప్రయోగింపబడి ఉన్నది.

'కటివృత వ్యాఘ్ర చర్మంబు కరిమె మున్న
మేఖలోరగ ఫణములు మిగిలి వెలిఁగెఁ
బాదపీఠోరు వజ్రప్రభాతి కంటె
మున్న పదనఖ సంకాశ మున్నతిల్లె.'
(ఆ. 7—57 విత్తుగీతి).

19. హంసోదకంబులు—

ఈ పదం ఇదివరలో నిఘంటువులకు ఎక్కలేదు. హంస, ఉదక— అనే పదద్వయ సమాసం వల్ల ఏర్పడిన కొత్త పదం. దీనికి నన్నెచోడుని ప్రయోగం మాత్రమే కానవస్తున్నది. 'సూర్యరశ్మి తప్తములై రాత్రి చంద్రకిరణములచే చల్లబడిన జలము'లని దీనికి నిడుదవోలు వెంకటరావుగారు అర్థం చెప్పారు.

వ్యుత్పత్తిని బట్టి చూస్తే— హంసుడు సూర్యుడు కాబట్టి సూర్యకిరణాంచేత తప్తములైన జలాలని అర్థం గ్రహించడం సముచితంగానే ఉన్నది.

'ఒంటి సంతి పురాభ్యంతర ప్రోక్షకాంత లత్యంత సంతోషంబున సుగంధ తైలాభ్యంగనామలకోద్వర్తన పూర్వం బపరిమిత పరిమళిత హంసోదకంబుల.

ఒదరి ఫస్మరజంబు పోఁగడిగి పుచ్చి
జడలు విచ్చిన గర మొప్పె శైల తనయ
కాలపరిణతి నిర్ముక్త గళిత పర్ణ
మధుకరాకీర్ణ తరులతా మహిమవోలె.'
(ఆ 7—78 79)

పార్వతీ దేవికి తలంటి స్నానం చేయించే వర్ణనలోని దిది. పయి అర్థం ఇక్కడ సముచితంగానే ఉన్నది.

20 హారిద్రారాగము—

ఈ సమస్తపదం నిఘంటువులలో లేదు. 'నటించే ప్రేమ— నిలుకడలేని ప్రేమ' అనే అర్థంలో ఇది కు. సం. లో వాడబడింది.

'ఈఁగికిఁ గలువ హారిద్రా
రాగంబది నిల్వ దెయిది రతి మేదృడి వం
భోగగతిఁ గలుచు విటువి వి
రాగంబది నిల్చు భావరవజనవంబై.'
(ఆ.8—163)

డబ్బుకోసం చూపే ప్రేమ నిలిచి ఉండదనీ, మనసారా ఉండేదే స్థిరమయినదనీ దీనిలో చెప్పబడింది. ఇక్కడి 'విరాగ' పదానికి 'వైరాగ్య' మనే అర్థం తీసుకోకూడదు. 'విశిష్టమైన రాగం— అధికమైన ప్రేమ' అనే అర్థాన్ని గ్రహించాలి 'విభాతి' మున్నగు ఇతర ప్రయోగాలున్నూ 'వి' అనే ఉపసర్గకు 'విశేషమైన' అనే అర్థాన్నే వ్యక్తపరుస్తూ ఉన్నవి.

వ్యుత్పత్తినిబట్టి చూస్తే హారిద్రా రాగమంటే— పసుపువల్ల ఏర్పడిన ఎరుపురంగని అర్థం. పసుపు, సున్నం కలిపితే ఎర్రని పారాణి తయారవుతుంది. పసుపు నీటిలో సున్నం కలిపితే వసంతం తయారవుతుంది. అందులో ముంచిన గుడ్డలు ఎర్రగానే ఉంటాయి. వాటిని ఎండవేస్తే, ఆ రంగు నిలవకుండా పోతుంది.

'రాగం' అనే పదానికి 'రంగు' అనే అర్థాన్ని తీసుకున్నా తీసుకో వచ్చు. పసుపు వల్ల ఏర్పడిన రంగునీళ్ళలో— పసుపు నీళ్లలో ముంచి ఆరవేసిన బట్టకు— ఆ రంగు రావడం అనుభవసిద్ధం. ఆ రంగు అస్థిర మైనది. అట్టి అస్థిరమైన పసుపు హరిద్రారాగంతో అభిన్నంగా చెప్పడం— అందువల్ల 'నిలుకడ లేని ప్రేమ' అనే అర్థం ఏర్పడడం సముచితంగానే ఉన్నది.

ఈ విధంగా ఎన్నో తత్సమ పదాలకు విలక్షణంగా ఉండే అర్థా లను కవిరాజశిఖామణి గ్రహించాడు. కొన్ని పదాలను మార్చి వేసినాడు.

'రథం' అనే దానికి 'అరదం' తద్భవమని అందరికీ తెలుసును. అరదాన్ని రథ పర్యాయమైన తత్సమంగా గ్రహించి నన్నెచోడుడు అశ్వాశ్వతర [illegible] కరి, [illegible] భారదానికవాహ, నములు (ఆ. 11— 12) అని సుదీర్ఘమైన తత్సమ సమాసంలో ప్రయో గించాడు.

ఉప్పలు— అనుటకు 'అలుపులు' అని, 'హర్షము' నకు హరు షము' అని, 'ధూప పటము'నకు 'ధూపటము' అని, 'సమూహము'నకు, 'సమూహి' అని, భువనానికి 'భువని' అని, 'గర్జించు' అనుటకు 'గర్జు' అని— ఈ విధమైన ప్రయోగాలు ఎన్నో కు. సం. లో కానవస్తున్నవి.

ఇతర ద్రావిడభాషాపదాలు కొన్ని తెలుగులో కలిసిపోయి విరి విగా వాడుకలో ఉంటున్నవి. 'మందు'—అనే అర్థంలో ఉన్న 'వెరియు' తమిళం నుంచి ఎప్పుడో మన భాషలో ప్రవేశించింది. 'గాదిలి' అనేది భర్త, భార్య, ప్రియుడు, ప్రియురాలు, ప్రియ మైన వాడు మున్నగు అర్థాలలో సరళాదిగా ఉన్నది. 'భార్య' అనే అర్థంలో 'కాదిలి' అని పరుషాదిగా కు. సం. లో కానవస్తున్నది. 'కాదల్' అనే తమిళపదాన్ని అనుసరించి వచ్చినదే యిది! 'కాదిలి' మొదటి రూపమని, దానిని అనుసరించే 'గాదిలి' వచ్చినదని గ్రహించాలి.

'నాయి' అంటే తమిళంలో కుక్క, ఆ పదం ఆ అర్థంలోనే కు. సం. 1—29 లో ఉన్నది.

'కట్టాయం' తమిళ పదం. 'నిర్బంధంగా, తప్పకుండా' అనే అర్థం. అది కు. సం.లో (8—177) ఆ అర్థంలోనే ఉన్నది. 'తళియు' (వంట) (10—190) కూడ తమిళ పదమే!

'వేళ్ల' అనే తమిళ పదానికి 'సేవ' అని అర్థం. ఆ పదం ఆ అర్థం లోనే ఇందులో (4—43)లో వాడబడి ఉన్నది.

'మొసరు' పదానికి కన్నడంలో 'పెరుగు' అని అర్థం. ఆ పదం అదే అర్థంలో కు. సం. లో (1—12) ప్రయోగించ బడింది.

అచ్చిక పదాలలో కొన్ని—

1. అరిక=అటంకము— అడ్డు. దీనికి నిఘంటువులలో ఈ అర్థం కానరాదు.

'అంకగొని కుభయు బలములు
పెంకం బఱి తలరి సేలర——' (ఆ. 12—69)

2. అగ్గడి(జీవము)= మొండి (ప్రాణము)
'ప్రాణ వల్లభుండు తన్మిషంబముగ వా
[illegible]
[illegible]
[illegible] (ఆ. 5—92)

[illegible] అని [illegible] 'సౌందర్యవతి' అని చెప్పడం [illegible] [illegible] 'అగ్గడి' [illegible] లేదు.

3. [illegible]

ఈ పదానికి [illegible] అనే అర్థం నన్నెచోడుని ప్రయోగాన్ని బట్టి తెలుస్తున్నది.

'[illegible]
[illegible] సమ్మించి తొల్త
[illegible]
[illegible]' (ఆ. 5—65)

[illegible] రతిదేవి పిలిపిస్తూ చెప్పిన పద్యం యిది!

4. ఉయ్యంచ.

ఈ పదాన్ని నన్నెచోడుడు, 'భయం' అనే అర్థంలో ప్రయో గించాడు.

'ఆ [illegible] తేజ [illegible]
[illegible] (ఆ. 4—61)

5 కండవగను

[illegible] 'తెరచీర' అనే అర్థం కు. సం. లో చెప్ప బడి ఉన్నది.

'వనిచిన కల్పవల్లి, మన
నాగ గతిన్ వడపాడు జొచ్చెనో
యన జనుదెంచెం గండవగ
మల్లన పెల్లఁగి జాలికాళిలో
మన సటలంబు నెల్లెడు [illegible]
కాసిత తారక సంభృతేందురే
ఖనయమున ప్రేకసేయుచు న
గ్ర ప్రియ వందన చెన్ను వింతగాన్. (ఆ.9—20.)

ఈ పదం 'కాండపట' పదానికి తద్భవం. కాండం అంటే కర్ర కాబట్టి, దానికి కట్టే వస్త్రం కాండపటమని చెప్పడం సముచితమై నదే. తెర కట్టవలసినప్పుడు, పొడుగాటి కర్రను పైభాగంలో అడ్డంగా కట్టి, దానికి గుడ్డను వ్రేలాడవేస్తారుగదా!

6. గుళ్ళు.

గుళ్ళంటే దేవాలయాలూ, వరివేషాలు అనే అర్థాలు ప్రసి ద్ధంగా ఉన్నవి. ధ్వజాలనే అర్థం కు. సం. లోనే గ్రహించ బడింది.

'అనుచు దాగిళ్ళి జయ జయ ధ్వనులు చెలంగ
పొంగి ముగ్రుట తాదికి పుష్ప వృష్టి

'కురిసె సురపుష్పవృష్టి నెల్లి గుల్కఁగల్గి
యుసర నాయించె రమణ దర్యత్వమునను.'

(ఆ. 10—104.)

7. చప్పరము.

దీనికి పందిరి, వంటి క్రీడాస్థలము, మండపము, గుడారము మొదలైన అర్థాలు ఉన్నవి గాని, 'ఆకాశం' అనే అర్థం నిఘంటువుల లోనూ కానరాదు. కు. సం.లో మాత్రం

'ధర నిదాఘ వాతాహతి నెరియకుండ
నిధి తనూలమంటపము గావించెననఁగ
నొప్పె నీలాభ్ర పటల మచ్చప్పరమున
తాఱలన నెర్కి వెసె వానకాఱు లమర.'

(ఆ. 6—97.)

8. పూన్చు—

పూనుధాతుప్రకృతి ప్రేరణార్థంలో 'పూన్చు' అనే రూపం. 'పూను' అనే దానికి ఉండే అర్థాలు దీనికీ సంక్రమిస్తాయి. కాని 'పూజించు' అనే అర్థంలో 'పూన్చు' అనే ప్రయోగం నన్నెచోడుని రచనలోనే కాన వస్తుంది.

'హరి నిజహాసలాంఛన స
హస్రము పూన్చి మృగాంకు కందు ని
ష్ఫురిత మలాపహార్థమని
పుచ్చఁగఁ జాచిన చేష్ట చూచి చం
దురుఁడది రాహు సావి చెలి
మప్పలఁ దూలఁగ జారుచున్న వ
య్యరువురఁ జూచి నవ్వు హర
మీశ్వరుఁడీవుత మీ కభీష్టముల్.' (ఆ.1—3.)

9. పేర్చిందులు.

పేర్చిందులంటే చెమట బిందువు లని అర్థం. ఈ అర్థంలో ఈ పదాన్ని నన్నెచోడుడే వాడినాడు.

'పొంద్యు నిట్టూర్పుల కలకలంబులతోన
యార్తరవంబు మిన్నద్రువఁ జెలఁగ,
దండడఁ దొఱఁగు పేర్చిందులతోడన
కన్నీరు ధారల గడలు కొనఁగ—' (ఆ. 5—70.)

'పేర్చిందులు' మిశ్రసమాసం. ఇక్కడి 'పేరు'కు నామ ధేయమని కాని, దండ అని కాని, గొప్ప అని కాని అర్థంకాదు. తమి ళంలో 'పేర్' వ్యక్తిని తెలిపే పదం. ఆ అర్థమే యిక్కడా గ్రహించ బడింది. మానవుల మీద వుండే (నీటి) బిందువులు చెమట బిందువులే అవతాయి. అందువల్ల 'పేర్చిందులు' చెమట బిందువులైనాయి.

10. సావి.

సావి అంటే భ్రాంతి. ఈ అర్థంలో ఈపదం కు. సం. లోనే కానవస్తున్నది. 'పూన్చు' అనే దానికిచ్చిన ఉదాహరణంలో 'రాహుసావి' అనేదాన్ని చూడవచ్చును.

'జలజము సావి కోకములు
షట్పదముల్ పఱతెంచి తద్దయున్' (ఆ.8—8.)

అనే చోట కూడా 'సావి' అనే దానికి 'భ్రాంతి' అనియే అర్థాన్ని గ్రహించాలి.

మచ్చునకు మాత్రం ఇట్లు కొన్ని ప్రయోగాలు ఇవ్వబడి నవి. ఉపమావాచకం మీద ఉపమావాచకాన్ని నన్నెచోడకవి వాడుతూ ఉంటాడు.

'నింగి ముట్టియున్న జంగమ మల్లయు
నరము నందుఁ గవిన నస్తకవిత
దగిలి వారియుంద నొగడింతు రవికి దీ
పమున నర్చలిచ్చు వగిదిపోలె.' (ఆ. I—49.)

ఇక్కడ 'వగిది, పోలె' అనేవి రెండూ పోలికను తెలిపేవే! ఈ రెండింటిలో ఒకటి ఉంటే చాలు.

ఇట్టి విశిష్ట ప్రయోగాలు కవిరాజశిఖామణి కృతిలో ఎన్నో ఉన్నవి. ఇవి అతని కవితా ప్రాచీనతనూ, స్వాతంత్ర్యాన్నీ, రచనా వైశిష్ట్యాన్నీ వెల్లడి చెయ్యగలవు.

ఆంధ్ర వాఙ్మయ ప్రారంభ కాలమున మహారాష్ట్ర ప్రభావము

శ్రీ వేదము వేంకటరాయ శాస్త్రి

ఆంధ్ర భాషమీదను వాఙ్మయముమీదను సంస్కృత ప్రాకృత తమిళ కన్నడ భాషల ప్రభావమును గురించి లపారకృషి జరిగినదిగాని మహారాష్ట్రభాషయొక్కగాని, వాఙ్మయముయొక్కగాని సంస్కృతి యొక్కగాని ప్రభావమును గురించి ఎక్కువగా కానరాదు. ప్రాచీన ప్రాకృతమే మహారాష్ట్ర భాషయనియు, శాతవాహనులనాడు ఆంధ్ర మహారాష్ట్రులకు భేదమేలేదని తెలుగులో కనబడు పెక్కు ప్రాకృత శబ్దములకు అదే కారణమనియు పండితులు తలంచియున్నందున ఈ విషయము ప్రత్యేక పరిశోధనను ఆకర్షింప లేదు. ఈ భావమునే ఇటీవల పండితులు తమ వ్యాసములలో వ్యక్తపరచియున్నారు 'తెలుగు వాఙ్మయముమీద మహారాష్ట్ర వాఙ్మయ ప్రభావము' అని శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులవారు తెలుగు విజ్ఞాన సర్వస్వము, తెలుగు సంస్కృతి, మూడవ సంపుటములో (పు. 638) ఒక చిన్నవ్యాసము వ్రాసియున్నారు. ప్రాకృతములను గురించి వ్రాయుచు మన పండితులు ఇదివరకు ఎంతో వ్రాసియేయున్నారు. కాని ఆంధ్ర వాఙ్మయ ప్రారంభ కాలమున అనగా నన్నయ తిక్కన ఎఱ్ఱనలు తెలుగు కవితకు రూపు రేఖలు తీర్చి దిద్దిన కాలమున, వారిమీదకాకపోయినను, తర్వాతివారి కైనను మార్గదర్శకమైన కవితా విధానములు, నూతన కావ్య మార్గములు మహారాష్ట్ర భాషా సంపర్కము వలన కలిగియుండ రాదా యని అనుమానించుటకు కూడ భ్రాంతిగా ఎచ్చటను మాత్రప్రాయముగా ప్రమాణము కానరాదు. భాషాభివృద్ధి జరిగిన కాలమున మహారాష్ట్ర ప్రాకృత తమిళ భాషల సంపర్కము ప్రభావము నిస్సందేహము. ఇది మిక్కిలి అతి స్పష్టము. వాఙ్మయము పొడచూపునాటికి సంస్కృత కర్ణాట వాఙ్మయములు కనబడుచున్నవి. ఇంతేకాదు శ్రీ పుట్టపర్తి వారన్నట్లు 'ఆంధ్రమునకువలెనే మరాఠీకిని పదునొకండవ శతాబ్దివరకు పరిపుష్టమైన స్వరూపమే లేదు. అదియు మన తెలుగువలె గానట బీసట గానే యుండినది. నాటివిగా మనకు కన్పించునవి కొన్ని పాటలును పామెతలు మాత్రమే.' ఇది నన్నయ కాలపు పరిస్థితి. మరాఠీ భాషలో కావ్య రచన పదుమూడవ శతాబ్దమునుండియే కనబడుచున్నది. భక్తకవులు, పండితకవులు, సంప్రదాయ ప్రవక్తలు భాషాభివృద్ధి చేసిరి గాని వారి రచనల ప్రభావము స్పష్టముగా ఏదియు మన వాఙ్మయముమీద కానరాదు. ఏమైనను కలిగిన అదంతయు చాల తర్వాతి కాలమువనే. కాబట్టియే అతి ప్రాచీన ప్రాకృత మహారాష్ట్ర ప్రభావానంతరము, అనగా శాతవాహనుల యనంతరము పన్నెండు పదుమూడు శతాబ్దముల కాలము వరకు ఆంధ్ర వాఙ్మయము మీద మహారాష్ట్ర భాషయొక్కగాని సంస్కృతియొక్కగాని ప్రభావములేనట్లే తలంపబడు చున్నది. అదే కారణము పండితులెవరును కవిత్రయ కాలమున మన భాషా సంప్రదాయముల మీద మహారాష్ట్ర సంస్కృతి ప్రభావమున్నట్లు భ్రాంతిగా శంకింపను కూడలేదు.

మఱి ఇట్లుండగా, ఈ పరిశోధక వ్యాసమునకు అవకాశమెట్లన్న ప్రశ్నకు సమాధానముగా ఒకకొంత తలకు అవకాశము నాకు కనబడు చున్నది. ఆంధ్ర వాఙ్మయము నందలి లక్షణకారులలో కేతన మొదటి వాడు, విన్నకోట పెద్దన రెండవ వాడు. కేతన చెప్పని నూతన విషయములను విన్నకోట పెద్దన చెప్పినాడు. కావ్యభేదములను చెప్పుచు ముక్తకాది చాటు ప్రబంధముల వరుసలో 'ఉదాహరణము' 'బిరుదావళి' మొదలైన వానిని చేర్చి వీనికి సంగీతములోగల సంబంధమును తెలుపుటయే గాక, ఉదాహరణమును గూర్చి ఇట్లు విశదీకరించినాడు.

క. ధరణిజాయి కృతులలోనం
బరగు నుదాహరణ మను ప్రబంధము, తద్వి
స్తరలక్షణంబు బరువడిఁ
బరికింపఁగఁ దగు నశేష భాషా కవులున్.

క. ఎరర శ్రుత్య గ్రాది వి
భక్తియల తాళయుక్త కళికల నెల్లన్
గ్రుంట గుచ్ఛము ప్రాసం
బరరితగతి నిలుపఁదగు నుదాహరణలకున్.

క. సురభాషాది ప్రాకృత
పరిభాషలనైన నితర భాషలనైనన్
విరచించుట యుక్త ముదా
హరణ నిలాసురముఖాదులగు పుణ్యులకున్.

ఇట్లు చెప్పి ఉదాహరణ భేదములు పెక్కులు కలవన్నాడు.

తే. గ్రంథ బాహుళ్య భీరుత్వ కథనమదియు
ధర నుదాహరణాది భేదములు పెక్కు
తెలియఁ బొండెడ, మఱికొన్ని తేట పఱుతుఁ
జటు పదార్థాప్తి జాటు ప్రబంధములను

అందు బిరుదావళిని పేర్కొన్నాడు.

క. బిరు శబ్దంబు పరోక్షో
త్కరము మహారాష్ట్ర భాషఁ దత్తాద్విధులన్
బిరుదములనఁ జనువానిన
ధర బిరుదావళి యొనర్పఁదగు నండ్రు బుధుల్.

చ. అతుల కులక్రమాగతము
లై భుజ విక్రమ సంభవంబులై
ప్రతి పదసార్థకంబు లగు
పార్థివ కర, సకోరకంబులై
వితరణ శబ్ద పూర్వ ప్రథి
తీవర చిహ్నములై తనర్చు న
ద్భుత బిరుదాళి చేత బిరు
దార్థము వొప్ప యొప్ప నెప్పుడున్.

క. వినయ భుజ విక్రమ క్రమ
ఘన విరచిత రణ విహార కరుణాది కళా

జనవ స్థిరులగు గుణముల
బెనుచు బొందగ జెప్పవలయు బిరుదావళికిన్.

ఇట్లు చెప్పిన తర్వాత బిరుదావళిని తెలుగులో వ్రాయుడని చెప్పక సంస్కృతమందో ప్రాకృతమందో వ్రాయుడని ఆదేశించినాడు.

క. సముచిత తాళదళమ్ముల
సమధిక పటు గౌడ రీతి సందర్భములన్
సుమహోత్సాహం బొలుపుగ
నమరింపుదు కవులు ప్రాకృతాదుల నైనన్.

ఇంతటితో 'ఏక ధీర, గంభీర, జయ, దేవదేవ' అని రాజులను పొగడవలె నట.

తే. సద్య దళ వాక్య రచ్నల పరి సమాప్తి
గుదురు పట్టును నెడనెడ గలుగ వలయు
ధీర గంభీర జయ దేవదేవ యనెడు
లలిత సంబుద్ధి వచనంబు లొలయవలయు.

ఆదిలో ఆశీర్వచనముండ వలయునట.

క. ఉచిత విభక్తి కమును గుణ
రుచిరాలంకార రస విరాజము నాశీ
ర్వచనంబును నగు పద్యము
రచియింప గ వలయు మొదలి రంజన మొప్పన్.

ఇట్లు చెప్పుచు ఇదంతయు కవులు రాజులను సేవించు ప్రక్రియ యని తెలిపినాడు.

క. బంధురముగ నిట్టతుల
స్కంధ చతుష్కంబు చేత గని విధునియుతో
గంధాధివాసిరాశా
సింధూరముగ జవనల విశేషింప దగున్.'

చక్రవాళమును కావ్యభేదమును గురించి చెప్పుచు అందు,

క. కవి నామ నాయక ప్ర
స్తివచః కవితాద్య పద్య శిఖరంబుల బ
ల్లవమైన వర్ణయుగళం
బవిరళముగ వాద్యమునకు నాద్యక్షరముల్.

ఇట్లనుటచే ఇదొక ప్రశస్తి వాచకరీతి యని విశదమగు చున్నది. ఇవన్ని చాటుకావ్యములని మరల నిట్లన్నాడు—

క. ఇవి యెల్లను నానావిధ
కవికృత శాస్త్రముల చేత గర్భితములు నె
క్కు విధంబుల చాటుకృతి
ప్రవరంబులు బరగు వెలుగబడు పొందెడలన్.

వెంటనే ఒక సీస పద్యములో అంతవరకు చెప్పిన చాటు ప్రబంధములను గూర్చి మహోహారముగా చెప్పినాడు.

సీ. అపూర్వ లక్ష్మణోదాహరణావలి
[illegible]
[illegible]
[illegible]

పలుచతుర్భద్రాది భవ్యచాటూక్తులు
నృపతుల వీనులు నిండవేని,
మధురార్థ దండక మంజరీ మంజాత
బుధుల నింపులమీరి బుచ్చదేని,
గొరలి చని ముక్తకాదులు కీర్తిలతల
జక్రవాళాద్రి మీదికి జాపవేని
గడగి మెచ్చునె యొక పాటి గంతవాటు
చాటు కృతులకు విశ్వేశ చక్రవర్తి.

ఇదంతయు చూడగా నీ వాఙ్మయం ప్రక్రియయు క్రొత్తగా సిద్దన కాలమున ఏర్పడినది కాదనియు ఎంతకాలమునుండియో కవుల వ్యవహారములలో నుండినదనియు, తన లక్షణముకూడ సమగ్రము కాదనియు, ఇతరాకరములనుండి యెరుగ దగిన దెంతయో కలదని ఇతని యభిప్రాయమనియు తెలియుచున్నది. మఱియు ఇదంతయు తెలుగు సంప్రదాయమాయెనుటకు కూడ అవకాశము లేనియట్లుగా సంస్కృతమందో ప్రాకృతమందో రచింప వలసినట్లుగాను చెప్పినాడు. కాని ఇదంతయు సంస్కృత కావ్యమార్గముగా నుండి మనవారు గ్రహించి రాయన్న, విద్యానాథుని వరకు ప్రాచీనాలంకారికు లెవరును చెప్పక అటుదే మొదటి పర్యాయము క్షుద్ర కావ్యములంగూర్చి లఘువుగాను, అందు నుదాహరణమును చేర్చినందున ఇది సంస్కృత కావ్యమార్గము కాదనియు, ఒకవేళ ఉండినను ప్రచారము తక్కువయనియు తోచుచున్నది. ఆంధ్రవాఙ్మయమునకు తొలి ఉదాహరణమైన బసవోదాహరణ రచయిత పాల్కురికి సోమనాథుడు విద్యానాథుని సమకాలికుడే.

సంస్కృత వాఙ్మయమందు ఉదాహరణను గురించి చెప్పిన వాడు కాళిదాసు విక్రమోర్వశీయమందును రఘువంశమందును ఉదాహరణ కవితను ప్రస్తావించినాడు. అది కీర్తి ప్రశస్తిగా తోచుచున్నది. కాని దీనిని గురించి దండ్యాది ఆలంకారికులు చెప్పక పోవుట వింత. రఘువంశములో నాలవసర్గలో 78వ శ్లోకమున రఘువుయొక్క దిగ్విజయమును గురించి చెప్పుచు ఆతడు ఉత్సవ సంకేతులమజయుం పగా ఆజయమును కిన్నరులు ఒక ప్రబంధముగా రచించి పాడి రన్నాడు.

"శరైరుత్సవ సంకేతాన్, సకృత్వా విరతోత్సవాన్
జయోదాహరణం బాహ్వోర్గాపయామాస కిన్నరాన్"

ఇందుకు మల్లినాథ వ్యాఖ్య 'జయోదాహరణం జయఖ్యాపకం ప్రబంధ విశేషం' అని. విక్రమోర్వశీయమందు కేశిదానవుని నుండి ఊర్వశిని పురూరవుడు విడిపించినవార్తను ఇంద్రుడు దూత చిత్రరథుడను గంధర్వరాజు చారణుల వలన వారు పాడిన జయోదాహరణముచే నెరిగినాడట "వయస్య, కేశినాహృత మర్వశీం నారదా దుప శ్రుత్య ప్రత్యాహరణార్థ మస్యాః శతక్రతునా గంధర్వసేనా సమాదిష్టా. తతోవయ మంతరా చారణేభ్యస్త్వదీయం జయోదాహరణం శ్రుత్వా మహన్తముపాగతాః" వ్యాఖ్యం 'జయోదాహరణం విజయవార్తాం' ద్వితీయాంకమున ఊర్వశి భూర్జ పత్రమున వ్రాసిన ప్రేమలేఖనుకూడ పురూరవుడు—

"తుల్యానురాగ పిశునం లలితార్థ బంధం
పత్రే నివేశిత ముదాహరణం ప్రియాయాః

ఉత్ప్రేక్షితం మనసభే మదిరేక్షణాయా
తస్యాః సమాగత మివానవమాన వేన

వ్యాఖ్య—ఉదాహరణం—ఉక్తిః. కాని 'లలితార్థబన్ధ' మట.

బిరుదశబ్దమువిూద వ్యాఖ్యానించుచు మాతాతగారు తమ శృంగార నైషధ సర్వంకషలోనిట్లు వ్రాసినారు (పు.20) "బిరుద మును (బిరుదును) గురించి అప్పకవి— 'క్షితి మహారాష్ట్ర భాషచే జెప్ప బడెడు నీకరోక్తులు బిరుదులై పెక్కుదనరు....

'అతిభుజవిక్రమోద్భటములై రిపుకర్ణకఠోరకంబులై
యతులిత వీరవాక్యములయి యాదిమ పార్థివలాంఛనంబులై
ప్రతి పద నూతనంబులయి బాసిలు సూక్తులుగూర్చి సన్నిధా
నృతతుల జెప్పరొప్పు బిరుదావళి సార్వవిభక్తికంబుగాన్'

(అని తర్వాత కావ్యా. చూడామణిపద్యముబిరుశబ్దంబు, ఇత్యాది ఉదాహరించి ఇట్లు వ్రాసిరి) 'బిరు' అనగా (మహారాష్ట్ర భాష యందు) విరోధము— దానిని ఇచ్చునది 'బిరుదము' అని వ్యుత్పత్త్యర్థము. ఈ పెద్దన చెప్పిన 'విరోధము' అప్పకవిచెప్పిన 'రిపుకర్ణకఠోరత' యందుగాన్పించుచున్నది. మనకు గోచరించిన బిరుదములు ప్రాయికముగా కన్నడభాషా మిశ్రములుగా నున్నవి, 'మహారాష్ట్రభాష' యనుట యుప లక్షకము" అని వ్రాసినారు.

మరి నాకు తెలిసినంతలో కన్నడ వాఙ్మయములో ఉదాహరణ ప్రక్రియ కానరాదు, బిరుద ప్రక్రియయుకానరాదు. తెలుగులోను ఎక్కుడు ప్రచారమునకు రాలేదు. పెద్దనాది మహాకవులెవరును ఎందుచేతనో వ్రాయలేదు. విద్యానాథుని తర్వాతి ఆలంకారికులలో సాహిత్య దర్పణ కారుడు విశ్వనాథ కవి బిరుదమణి మాలను పేర్కొన్నాడు.

శృంగార నైషధమందే కైవారమను శబ్దమురెండు మూడు చోట్ల ప్రయుక్తమైనది. 'తగుకైవార మొనర్చ' 1—36, 'బలభిద్వహ్నియమప్రచేతసులకుం బ్రహ్మయవేమొల్లముం గవిభూపాలుని యొద్ద పారకుం డీకైవారదుర్భాషణంబులకుం గాని,యతండు మెచ్చడు, దయాబుద్ధిం బరాధీన వృత్తుల నిర్వేదం మమ్ముగావ దగు వీధ్రోహంబు లోగొందగన్' ఆ 7—89. ఇచ్చట ప్రకరణము దమయంతీ స్వయంవరము ముగిసిన తర్వాత తమ తమ చోట్లకు మరలుచుండిన దిక్పాలురకు మన్మథుడు, రతీదేవి, క్రోధుడు, లోభుడు, మోహుడు, కలిపురుషుడు ఎదుర. పడిరి. అందుకలి పురుషుడు దమయంతీ స్వయం వరమునకు పోవుచుండెనట. అప్పుడు కలిపురుషుని సైన్య భటుల యుభయపార్శ్వంబులలో నడచుచు బట్టులతనిని పొగడుచు వైదిక ధర్మంబుల దూషించుచుండిరట. 'వాచాటులై టిట్టిభంబుల పోలె గర్ణకంటకంబులైన దుర్వర్ణంబులు........ కైవారంబు సేయు పాఠకులం గనుంగొని" దేవతలు దిక్పాలురు కోపించి 'భయంబంది యున్నంది జనంబులు బృందారకులకు నమస్కరించి యుట్లనిరి. బలభిద్వహ్ని.... వంది జాతులము మా వాచాటతాటోపమునకు నల్గకుమయ్య యనిమిషేంద్ర..." అని ప్రార్థించిరట.

ఇచ్చట కైవార శబ్దమునకు తాతగారిట్లు వ్యాఖ్య వ్రాసిరి. "కైవార—ఈ శబ్దము సంస్కృతమని సీతారామాచార్యుల వారు అభి ప్రాయపడి అందులకు ఈ పద్యము నందలి ఈయుదాహరణమునే చూపినారు. కర్ణాటక నిఘంటువులలో నిది అచ్చకర్ణాటక శబ్దముగానే పఠింప బడియున్నది. సంస్కృతమందు వాచస్పత్య రాధాకాంత దేవాద్యాధునిక నిఘంటువులలోగాని ఉపలబ్ధములయిన శ్లోకనిబద్ధ ప్రాక్తన నిఘంటువులలోనిగాని ప్రసిద్ధ కావ్యములలో గాని ఇది కనబడలేదు. కన్నడమందును దీనికి స్తుతియే యర్థము. 'చారణర కైవార' అను కర్ణాటక భారత ప్రయోగమందును బట్టుల స్తుతి గానే యున్నది. లక్షణములోను ఈ శబ్దమునుస్తుతి పరముగా కలదు.

"అర్థమును శబ్దస్వరూపమునుబట్టి చూడగా ఇది దేశ్యమయినను గావచ్చును కాదేని, 'కవివార' (కవులయుపనపము—కవులు ప్రభువును పశ్శింపవలసి సమయము 'నివ పోసరో వారె' అను.) అనుపదము గాని, లేక—'కవి న్యాహార' (=కవుల భాషణములు) అను పదము ప్రాకృత మర్యాద ప్రకారము (కఇవా అర—కయివార—అని) మార్పులు చెందిగాని కైవారమై యుండును. ఇప్పటికిని బట్టు రాజుల జనములుగానే స్తుతి చేయుట ప్రసిద్ధమై యున్నది. 'కైవార దుర్భాషణంబు' అనుచో ము లోసము 'నేత్రపటిక' 'చప్పర మంచము' ఇత్యాదులందుంబోలె నొండె, రాహుత్త శబ్దమువలె కైవార శబ్దము సంస్కృతేతరమయ్యును సంస్కృత భ్రమచే సిద్ధసమాన మందు ఘటితమైనదనియు దానందేని ము లోసము కలిగినదనియు నొండె, తలంప వలయును. మరియు (అని, మోల్స్‌వర్త్, కెన్నడీ గారల మరాటీ నిఘంటువు ఫజాన్—అలీ గారి పారసీ నిఘంటువులనుండి ఒకరిపక్షము లభించువాని అనియు పగ, ద్వేషము, పెనుకోరెడు, వైరియైన, వైరమునుగలి మున్నగు వర్థముల నుదాహరించి, ఇట్లు వ్రాసిరి) పారసీ శబ్దములు మెండుగా మహారాష్ట్ర భాషయందు చొచ్చి యుండుట చేతను, ప్రకృత శబ్దము పారసీనుండి మరాటీలోను, అందుండి ద్రావిడ భాషలలోను రూపార్థములందు కించుక మార్పులు చెంది ప్రవేశించిన దనుమతము సమాలోచనీయముగా నున్నది".

ఇందులకు అనుగణముగా యక్షగానములలో 'కైవారము'అను నొక ప్రక్రియ కనబడుచున్నది. (చూ. శ్రీ యస్వీ జోగారావు గారి ఆంధ్ర యక్షగాన వాఙ్మయ చరిత్ర 1 భాగము పు. 271)

"తంజావూరు విజయరాఘవాస్థాన యక్షగానములలో దరువుగా నిది నాంది ప్రాయమైన గ్రంథప్రారంభ పద్యమైనంతనే రూపక ప్రరోచన సూచనగా ప్రయుక్తమగును. ఇది ప్రాయికముగా సంస్కృత సమాస ప్రచురము, సంబుద్ధ్యంతమునై రెండేసి సంబుద్ధుల కంత్య ప్రాసము కలిగి యొక స్తోత్ర పాత్రప్రాయమైన రచన. ఉదా —విజయరాఘవ కల్యాణమునుండి— 'పరాకుస్వామి, శ్రీ రాజగోపాల సేవాధురీణ, సీమంతిని మోహన పంచబాణ....విజయరాఘవ మహీపాల విజయలక్ష్మీ విశాల, పరాకు, దణావధానుండనై చిత్తగింపుము.' సంగీతరత్నాకరమున గద్యప్రబంధము వెంట 'కైవాడ' మొక ప్రబంధముగా పేర్కొన బడినది. (4—200) అందిది ధ్రువోద్గ్రాహములు గలదిగా జెప్ప బడినది. శ్రీనాథుని భీమఖండమునం గంధర్వులు 'కైవారపదాను సార కమనీయముగా ప్రహేళి ద్రువా గానా వళులం బరిఢవించి' రని చెప్పి యున్నాడు. అనగా రాజుల నుద్దేశించి

వందిమాగధులు పఠించు రాజవంశబిరుద ప్రశంసాత్మకమైన గద్య విశేషముగా ప్రసిద్ధము"

ఇందువలన తాతగారూహించినట్లు ఇవి కవి గద్యలు—అనగా కవి వ్యాపారములు. 'వచనము లేక గద్య' అను శీర్షిక క్రింద శ్రీ జోగారావు గారు, దీనికి ముందరి పుటలో నిట్లు వ్రాసియున్నారు. "యక్షగానములందు వచనము సంధి ప్రయోజనాత్మకముగను, పాత్ర సంభాషణములందును వర్ణన సందర్భములందును గూడ ప్రయుక్తమైనది కొన్ని యక్షగాన గ్రంథాంతములందు కవిగద్యలు గలవు. తంజావూరు యక్షగానములందు గొన్నిట గ్రంథాంత గద్య కవి విషయకము. కృతి పతికుభాశంసనపురస్సరమునై 'భరత వాక్య' మను పేర నున్నది."

అని తర్వాత 'యక్ష గానములందు ప్రయుక్తములైన గద్య ప్రభేదములలో విశిష్టములైన వాని నీక్రింది విధముగ పరిగణింప నగును' అని ఈ క్రింది వానిని పేర్కొన్నారు. (1) చూర్ణిక, (2) కైవారము, (3) విన్నపము, (4) ముచ్చట, (5) కొరవంజి గద్దె, (6) ప్రాసవచనము. వీనికి సంగీతములో గల సంబంధమును తెల్పినారు. 'సంగీత రత్నాకరమందు గద్యమొక ప్రబంధముగా పరిగణింపబడినది. అందు 'గద్యం నిగద్యతే చందోహీనం పదకదంబకః' అనియు "చూర్ణం శాంతేరసే పీతం గాతవ్యం బ్రహ్మదైవతమ్, వైదర్భీ రీతి సంపన్నం సాత్త్వతీం వృత్తి మాశ్రితమ్." అని చెప్పబడినది. (4—185, 186) ఈ చూర్ణ శబ్దము యొక్క రూపాంతరమే చూర్ణిక అనేక యక్ష గానములందు చూర్ణికకు ప్రసక్తి గలదు గాని యుంచుమించు అన్నిట నది సంస్కృత కేవలముగ నున్నది" కైవారము పూర్వోక్తమే. "విన్నపమొక గద్య ప్రభేదముగా పాల్కురికి కవుల కాలమునుండియు పరిగణింప బడుచు వచ్చుచున్నది ....ఒక విధమైన యొడుపుతో, తూగుతో నడచునట్టిది'.. ముచ్చట—"ఇదియు నొకవిధమగు తూగు గల గద్య విశేషము .....అంత్యప్రాస విశిష్టమై యుండును". కొరవంజి గద్దె—'ఎఱుకత చెప్పు సోదనే గద్దె' యనియు నందురు. అనగా నది సోదె చెప్పునప్పుడొక కూనిరాగపు టొడుపుతో జదువు గద్యయే." ప్రాసవచనము—'....పాదనియతియుం ప్రాసనియతియు గన్పట్టుచున్నవి. చరణములు గణబద్ధములు గావు కాని మాత్రల పరిమితి సుమారుగా సరిపోవు చుండును ఒక్కొక్క చరణము రమారమి నడిమికి రెండు దళములుగా నిరుగును. అట్టియతి పాటింపబడును. అంత్య ప్రాస నియమములేదు.

ఇందువలన భారతదేశమందే అతి ప్రాచీన కాలమునుండియు రాజులను పొగడుటకు వందిమాగధులు, బ్రహ్మాజులు, వివిధ కవితా ప్రక్రియలను కల్పించుకొని స్తోత్రపాఠములు చేయుచుండిరనియు వానిలో కైవారమొక విశిష్టమైనదే గాక అన్నిటికిని కూడ మొదటిదో లేక సామాన్య వాచకముగా నుండెనో యనియు తోచుచున్నది. కైవారమును పొగడుట అను నర్థమున శ్రీనాథుడు శృంగారనైషధమున ప్రెగడన్న దండనాయకుని గురించి ప్రయోగించి యున్నాడు.

మ. తగు కైవారమొనర్ప విక్రమ కథా
ధౌరేయతా శాలి శ్రీ
ప్రెగడన్న ధ్వజినీశు........
కిన్నరదంపతులు మన్మథుని విజయములను పాడిరట.

(శృం. నై. ఆ 7 ప. 153).

శా. చూడాహేమ విటంక కోణములయందు
మత్కట్టి యెవ్వారికిం
జూడం గాన్క వడుంకు నన్నెలపునం
జోద్యంబు వేద్యంబుగాం
బాడుం గోమల పంచమస్వరమునం
బంచేషు శౌర్యాంకము
క్రీడా కిన్నరయుగ్మముల్ స్ఫురత్ప్రా
శిం గిన్నెర శ్రీమీటుచున్."

'పంచేషు శౌర్యాంకముల్ = మన్మథుని పరాక్రమబిరుదములను' అని సర్వంకష వ్యాఖ్య.

ఈ కైవారాది స్తోత్ర పాఠములకును యక్షగానమునకును ప్రారంభదశలో చాల దగ్గర సంబంధము కనబడుచున్నవి. యక్ష గంధర్వాదుల సంగిత ప్రావీణ్యమును వారు దిక్పాలురను స్తుతించుటయు అతిప్రాచీనములనుట నిర్వివాదము, జగత్ప్రసిద్ధము. చూచినంతలో ఉదాహరణముగాని, కైవారము, బిరుదావళిగాని నానా ప్రబంధములతో ఏదిగాని, అన్నిగాని స్తోత్రము చేయుటకు ఏర్పడినవని చక్కగా తెలియుచున్నది. పైగా ఈ ప్రక్రియలు దండ్యాది ప్రాచీనులు చెప్పక విద్యానాథుడు చెప్పుట చేతను. సంస్కృత వాఙ్మయమున నేదియు రచన గాని ప్రాచీనము దొరకనందునను, 'ప్రాకృతాదులనైనన్' అని చెప్పుట చెప్పుటచేతను ఇవన్నియు ప్రాకృతదేశి రచనలుగా నుండియుండును. కాళిదాసు రఘు విక్రమోర్వశీయములలో రెండు చోట్ల ఉపక్రమ వర్ణనగాను, సంకీర్తనగాను నిర్దేశించి, ఉర్వశి ప్రేమ లేఖను కూడ ఉదాహరణమని చెప్పి దానిని ప్రాకృతమున వ్రాయుట చూడదగినది. ఉదాహరణ భేదములు పెక్కులు కలవని చెప్పిన చెప్పిన దానిని, ఈ ఊయుర్వశి ప్రాకృత పద్యమును చూడగా ప్రార్థనగా కూడ నీ రచన సాగింపవచ్చునని తోచుచున్నది. కాళిదాసు కంటె అర్వాచీనుడు దండి క్షుద్ర కావ్యములను గురించి చెప్పకపోవుటకు కారణము అవి ప్రాకృత కావ్యమార్గములుగా నుండి యుండును. ఓరుగంటివాడగు విద్యానాథుడు చెప్పినేమో గాని, అతనికి తర్వాతి వాడు ఓఢ్రుడగు విశ్వనాథ కవిరాజు కూడ ఉదాహరణమునుగాని క్షుద్రకావ్యములనుగాని చెప్పక ఖండకావ్యములను గద్యకావ్య భేదములలో ముక్తకము. వృత్తగంధి చూర్ణకము ఉత్కలికా ప్రాయములను నాలిగింటిని చెప్పినదివాడు. గద్యపద్యమయ యగు రాజస్తుతి బిరుదమనబడు నన్నాడు. అంతే. కావ్యభేదములను చెప్పునప్పుడు ఒక పద్ధతి కానరాదు. జాబితాలుగా నుండును. కావ్యాలంకారచూడామణి కారుడే వీనిని ఒక ఏర్పాటునకు సమకూర్చినవాడు, విశదముగా తెలిపినవాడు.

చాటు ప్రబంధములకు తోడుగా మనము యక్షగానమును కూడ చేర్చుకొనవలయును. యక్షగానములు వన్నియ తిక్కన కాలమునగాని, ఎఱ్ఱన కాలమునగాని లేక తర్వాత మన తెలుగులో కనబడుచున్నవి. కాకతీయ రాజులలో గణపతి చక్రవర్తి తర్వాత, సామ్రాజ్యము విస్తృతమై ఓరుగల్లు మహానగరము ఎల్లవారిని భారతీయులను ఆకర్షింప సాగినది. అప్పటి ప్రజారంజక ప్రదర్శనములలోని

కొన్ని ప్రక్రియలు క్రమముగా యక్షగాన రచనకు, దారి తీసినట్లు కనబడుచున్నది. వీని పుట్టుపూర్వోత్తరములను గురించి ఇచ్చట చర్చించుట అనవసరము. ఇదివరకే పండితులు చర్చించి యక్షగాన మొక 'కేవల దేశి రచన కాదనియు సంస్కృత ప్రాకృత వాఙ్మయముల నుండి మనవారు గ్రహించి పెంపొందించిన దృశ్యప్రబంధ విశేష మనియు తేల్చెదిని' (నే. వెం. దాక్షిణా. సాహి. పు 111) అని అభిప్రాయ పడి యున్నారు. కావ్యాలంకార చూడామణి కారుడు, శ్రీనాథుని సమ కాలికుడు దీనికి లక్షణము చెప్పెడు. చాల తర్వాతివాడు అప్పకవి చెప్పుట ఆశ్చర్యము! శ్రీనాథుడు యక్షగానమును చక్కగా ఎఱుగును. ఇందువలన లక్షణ గ్రంథముల కెక్కుటకు తగిన అరతి ఈ కావ్య ప్రక్రియకు నాటికింకను రాలేదనియు, ఇది యొక ప్రజారంజక గానముగా మాత్రమే నాటి కుండిన దనియు, అప్పకవి నాటికి నాటక ప్రదర్శనము సంబంధిగా నూతనము దాని ప్రారంభ దశను బ్లిప్తి యందుంచుకొన్న దని సంప్రదాయమును 'కుదనేడు లఘువుల' అను పేరున నాటికి తెల్పెనియు తెలియుచున్నది. ఇది రగడభేదముల పేకూర్పవలయునట. శ్రీ నిడుదవోలు వెంకటరావుగారు తమ ఉదాహరణ వాఙ్మయములో ఇట్లు వ్రాసియున్నారు. (ద్వి. ము. పు. 17.). 'యక్ష గానములకు నీయుదాహరణములే మూలమని చెప్పవచ్చును. ఉదా హరణములలో నియతముగా ప్రయుక్తములగు రగడలు యక్షగానమున కొలది మార్పులతో సుప్రయుక్తములగును. అప్పకవి యీ విధానము నిట్లు దెలిపినాడు' అని 'కుదనేడులఘువులు' పద్యము నుదాహరించి నారు. 'పై రగడలు తాళమున కెట్లు సరిపోవునో 'ఛందస్సు— రగడలు' అను శీర్షిక క్రింద (పు. 70) వివరించినారు. 'ఉదాహరణమున నుపయుక్తములగు రగడలు... ప్రాచీనకాలము నుండి యున్నట్లు తెలియుచున్నను నీనిని తెలుగులో ప్రథమచ్ఛందోగ్రంథమని చెప్పబడు కవిజనాశ్రయమునందు లక్షణములేదు. కావ్యాలంకార చూడామణిలో లక్షణ మసమగ్రము. రగడలను గూర్చి విపులముగా చెప్పినవాడు అనంతుడు..' అని వీనికి సంగీతముతోడి సంబంధమును, తాళవిధానాది కమును చెప్పి, ఇట్లన్నారు 'రగడలు నన్నయభట్టు భారతమునను, నన్నెచోడుడు కుమారసంభవమున నుపయోగింపకపోయినను తరువాతి కవులు వీనిని.. వాడుక చేసిరి. రగడలు కన్నడమున క్రీ. . 840 ప్రాంతముననే వర్ధిల్లుచున్నట్లు కవిరాజ మార్గము తెలుపుచున్నది. క్రీ. శ. 940 లో పంపమహాకవి.. క్రీ. శ. 990 ప్రాంతమున నాగవర్మ ఛందోంబుధియందు.. (కలవు). తెలుగున.. కవిజనాశ్రయమున... లేవు... 1402 కావ్యాలంకారచూడామణిలో సలక్షణ.. 1435 లో అనంతుని ఛందస్సున సంపూర్ణముగను విపులముగను నీరగడలకు లక్షణము చెప్పబడినది. దాని ననుసరించియే తరువాతి వారును లక్షణములను రచించిరి. 'సంస్కృతమున రగడ ప్రచారమునలేదు. ఇది దాక్షిణాత్య సంస్కృత కావ్యముల యందు మాత్రము కన్పట్టుచున్నది. క్రీ. శ. 9వ శతాబ్ది నాటి సోమదేవసూరి 'యశస్తిలక' చంపువున రగడలు కలవు. ఇవి దేశియచ్ఛందో విశేషము లగుటచే కేవల సాంస్కృతికుడగు యశస్తి లక వ్యాఖ్యాతకు వీనివిశిష్టత గోచరింపలేదు... రగడలు తొలుత శాసనములందు ప్రయుక్తములైనవి. కన్నడదేశమున చాళుక్య శాసనము లలో నివి గానవచ్చుచున్నవి, తెలుగు దేశమునను తొలుతనిది..రాజరాజ నరేంద్రుని కోరుమిల్లి శాసనమున గుర్తింపబడెను. ఇది సంస్కృతాంధ్ర భాషామయమైనను దేశరచన యగుటచేతను, మరియు ముఖ్యముగా పరిగణింపదగినది. ఇది కావ్యములలో తరువాత ప్రయుక్తమగుటచేతనే, దీనిని దేశి రచన క్రింద పరిగణింప వలెననియు, పరియు ప్రత్యేకము నుపయుక్తములగుటచే, నుదాహరణ రచనము కావ్యరచన కంటె ప్రాచీనమనియు స్పష్టమగుచున్నది. నన్నయ నన్నెచోడు లిరువురును దానిని గ్రహింపకపోవుట యాశ్చర్యకరముగ నున్నది. 'కాని యీయాదాటి కవి యింకను గేయప్రధానములై యుండి యుదాహరణముల కెక్కి యుత్తమకావ్య వాఙ్మయమున ప్రయుక్తము కాలేదని యూహింపనై యున్నది.'

తర్వాత వాఙ్మయ చరిత్రమున వీనిని ఎట్లు మనవారు ప్రయోగించిరో వివరించినారు. 'ఆంధ్ర ఛందస్సంప్రదాయమునందో ద్విపదలకు వలె రగడలకు నొక ప్రత్యేక విశిష్ట స్థానము గడించిన వాడు పాల్కురికి సోమనాథుడు. త్రిపదీ ఛందస్సును కన్నడము నుండి గ్రహించి కన్నడమున యతిని యతిలేని యాఛందస్సునకు యతి నియతి గల్పించి సమానవర్ణాద్యంత ప్రాసలను నిర్మాణించి దీనినొక మనోహర గేయ ఛందస్సుగా తీర్చి దిద్దినాడు. తాను ప్రత్యేకముగ కన్నడమున తెలుగున రగడలు వ్రాసినాడు. ఆతని గద్యకృతులన్నియు రగడలే." అని వివరించి నారు ప్రకరణము చివర రగడలను తెలుగు కవులు ఏయే సందర్భములలో ప్రయోగించిరో తెలుపుచు 'ఇవి పద్య ప్రబంధముల యందే యుండుననియు 'రగడలు తాళాంగ ప్రధానములై సంగీతమున కనువైనను నివియక్షగానములలో కనుపట్టవు. దీనికి కారణము రగడ లుదాహరణములలో నక్షరగణయుక్తములగు చంప కోత్పలమాలికాది వృత్తములతో పాటు ప్రయుక్తములైనవి. అనగా వానికి సంగీత కృతులలో ప్రాధాన్యములేక సాహిత్యకృతులలో నున్నదని యర్థము."

ఇచ్చట వింత యేమనగా వెంకటరావు గారు చెప్పిన దానికి విరుద్ధముగా 'ఆదినుండి యనేకాంధ్ర యక్షగానములందతి ప్రచుర ముగా కనుపట్టుచున్న జంపెత్రిపుటాది తాళయుక్తములగు రచన ములను మన లాక్షణికులు రేకులనియు నవి వివిధ రాగ వికృతులనియు గుర్తించిరి' అని శ్రీ యస్వీ జోగారావుగారు వ్రాసియున్నారు. (ఆంధ్ర యక్షగాన వాఙ్మయచరిత్ర (పు. 225.) 'ఇవియే ప్రాచీనకాలమున ప్రసిద్ధములై యుండిన జక్కుల రేకులై యుండవచ్చును..ఈ రేకులు మూలప్రకృతి యగు రగడ ప్రాచీన కన్నడ లాక్షణికుడగు నాగవర్మ (క్రీ. శ. 12వ శతాబ్ది) పేర్కొనిన 'రఘుటాబంధ'మే కావచ్చును.'

ఇచ్చట జోగారావుగారి అధోజ్ఞాపిక (ఆం. య. వా. చరిత్ర పు 225) "ఇవివైతాళీయ జాతులనియు (అనగా దేశియగీత ప్రబంధము లని యర్థము) రగడ యొక చాటు ప్రబంధమనియు మన లాక్షణిక మతము. (చూ. కావ్యాలంకార చూ 4—40) లక్షణసార సంగ్రహము 2. 128—140. అప్పకవీయము 1. 30, 4. 290. అప్పకవి మతమున రగడయేకాదు గద్య, ద్విపద, మంజరి దండకము వె ... వే చాటు ప్రబంధములే."

యక్షగానము యొక్క పుట్టుపూర్వోత్తరములనుగాని, ఉదాహరణము యొక్క మూలమునుగాని నేనిచ్చట చర్చించుటకు ప్రయ

ర్తింపవు. పాటి కొరకే సంస్కృత శాసన మహాభారతమైన ఛందస్సంప్రదాయమునకు వేరు ఉత్సంధి సంబంధములగు ఉదాహరణాదులుగాని లిపియు ప్రబంధములేగాని మహాసాహిత్య మహాప్రబంధములు గానుటమె ఇంకను కానిదమైన వాఙ్మయము నన్నయ తిక్కన ఎఱ్ఱనల కాలమున తెనుగు కవులు చేపట్టలేదు. తిక్కన కు పర్యాత ప్రతాపరుద్ర చక్రవర్తి కాలముననే ఉదాహరణ ప్రక్రియకు లక్షణమును రాసిపోట ప్రిపురాంతకుని త్రిపురాంత కోదాహరణమును పాల్కురికి సోమనాథుని బసవోదాహరణమును కనబడుచున్నవి. సోమనాధుడు ప్రతాపరుద్రుని కాలమువాడు గాని అంతకుముందు వాడనుట కుదురదు. అంతకుముందీ వాఙ్మయ శాఖకు నిదర్శనము లేదు. శ్రీనాథుని కాలము నకు చక్కగా దేశమున ప్రచారమునను యక్షగానముతో సాటి వచ్చినవి.

మాజీ షవి సంస్కృత రచనలు కావు దేశీయములని మన విమర్శకుల యభిప్రాయము. దేశియనగా నేమి? తెలుగని వెంకటరావుగారి తెలివి. "వేడు మనకు లభించిన నాలుగు సంస్కృతోదాహరణములు ఆంధ్రోదాహరణ లక్షణలక్షితములై యున్నవి. కావున, నుదాహరణములు మార్గదేశి కవితా భేదమున రెండు దెఱుగులుగా నేర్పడిన 'కవితా పధము'లలో తెలుగున దేశికవిత శాఖలో ప్రత్యేక విశిష్టత గలవిగా నెన్నఁగును. సంస్కృతమునవె లేకపోయినప్పుడు దేశభాషలలో లేకుండుటలో నాశ్చర్యములేదు. తెలుగు కన్నడమందు సాహితీరీతులను వెలయించిన ద్రవిడ కన్నడ భాషలలో నివిలేవు. తరువాత సారస్వత స్థాయినందిన మళయాళ మహారాష్ట్ర, గుజరాత భాషలలో నివిలేనేలేవు. కావున భారతీయ దేశ భాషలలో ఒక స్వతంత్ర విశిష్టశాఖ వెలయించిన గౌర వము తెలుగుదేయని నిశ్చయముగా చెప్పవచ్చును."

తెలుగులో రచనలు రానవచ్చి ఇతర భాషలలో లేకపోయినంత మాత్రము చేత ఈ భాషా ప్రక్రియలు, కవితా రీతులు పూర్తిగా తెలుగువారి హృదయములలో మొలకెత్తి అభివృద్ధియైనవని చెప్పు టకు సాధ్యపడదు.

ఆంధ్ర వాఙ్మయము మీద తిక్కన కాలమున ఓరుగంటి ప్రభావము ఇంతదనియన రాక ఒక ఉప్పెనవలె వచ్చి అనతికాలముననే, తత్పూర్వమెన్నడును లేని అభివృద్ధికి కారణమైనది. గణపతి చక్ర వర్తి నెల్లూరివారికు క్షేత్రయాత్ర జరిపి నెల్లూరి మనుమసిద్ధి రాజ్యభ్రష్టుడు కాగా నాతని పునఃప్రతిష్ఠితుని చేసినదియు, ఈ సంద ర్భమున తిక్కన సోమయాజి ఓరుగంటికి పోయి తన యాంధ్ర మహాభారతమును గణపతి చక్రవర్తికి వినిపించి ఆ చక్రవర్తి యొక్క రాకకు కారణ భూతుడైనదియు చరిత్ర ప్రసి ద్ధము. ఈ కాలమున దక్షిణాపథమున లెక్కలేని రాజకీయము లేర్పడినవి. తిక్కన గతించిన ఇరువది ముప్పదేండ్ల కాలమున నుండిన తన తాత పెద్దయామాత్యుని కవితా నైపుణ్యమును తిక్కన వర్ణించి నాడు.

"సంస్కృత ప్రాకృత శౌరసేన్యాదుల
ఘటికలో నొక శతకంబుఁ జెప్పు,
శ్రక చతుర్భద్ర చతురుత్తరాధిక
క్షుద్రకావ్యములు పెక్కులు రచించె!

కావ్యసర్గము చెప్పఁగా ప్రబంధంబులు
గ్రొత్తలు పుట్టించుకొని లీలఁ
బెంపు విద్యల కంచు పెట్టుగనేర్చు
ననుచు పెంపారి తిరుగాడ నంగనాలు
సమ్మతమ్మైన సాహిత్యసరణి నౌర
మహిమ గాంచిన పెద్దయ మంత్రిగుండు"

ఇదంతయు మహారాష్ట్ర సంస్కృత ప్రభావమని నాకు తోచు చున్నది. ఉదాహరణ మహారాష్ట్ర భాషయు దాని యభివృద్ధియు ఎంత అర్వాచీనమైనను ఆ జాతికి అనాదిగా గొప్ప సంస్కారముండి యుండవలెను. దాని ప్రభావము మనతెలుగువారిపై పడినదనుట, భౌతికముగ పేర్కొనలేము. ఆ జాతి గొప్ప శబ్దములు పెక్కు దానములుగా నుండినవి. ప్రాచీన గాథాసప్తశతి కాలమున ఆంధ్రులతో అవేద ప్రతిపత్తి నొంది సహచరులైన మహారాష్ట్రులు ఏమైపోయిరి. వాస్తవముగా ఆంధ్రులలో విలీనమైపోయిరి. 'పాలును నీరును బోలె నెమ్మనమై' యుండిరి. మరాఠీ భాష పర్యాతిదే. ప్రాచీన కాలమున ప్రాకృత భాషా శబ్దజాలములోనే గాని వ్యాకరణాంశము లలో అంతగా కానరాక పోవుట వాస్తవము. కాని తెనుగు ప్రాకృతము నుండి పుట్టిన దనుభావము మనవారికి అనాదిగా నున్నది. విన్నకోట పెద్దన, శ్రీనాథుని సమకాలికుడు, తన కావ్యాలంకార చూడామణిలో వ్యాకరణ ప్రకరణమున 72వ పద్యము.

తెలుగుం బ్రాకృతం బంగిన
బలియుటచే నేకవచన బహువచన సమం
బులె కాని ద్వివచనంబులు
గలుగవు పత్రికయులు గారకంబుల యందున్.

అని తెలిపినాడు గదా. తత్సమ తద్భవములు, ప్రాకృత సమ ప్రాకృత భవములు మన వ్యాకరణములలో స్పష్టములే. అనంతర వాఙ్మయ మభివృద్ధియైన కాలమున తెలియదు గాని వాటుకృతులలో ప్రాకృత ప్రభావము కలదనియు, బిరుదము మహారాష్ట్ర భాషయనియు కావ్యాలంకారచూడామణికారుడు చెప్పిన దానికర్త మేమో అంతలావు గ్రంథమును ఉదాహరణవాఙ్మయము మీద రచించిన పరిశోధకపరమేశ్వరుల దృష్టి నాకర్షించకపోవుట యాశ్చ ర్యము. ఉదాహరణములను 'సుమనోహాసం బొలుపుగ నవరింపుడు కవులు ప్రాకృతాదులనైనన్' అన్న వాక్యమును గుర్తించి నీరు ఒక యక్షరము కూడ వ్రాయలేదు. బిరుదావళికిని ఉదాహరణమునకును భౌతికముగా సంబంధము లేదా? దానిని కూడ సార్వవిభక్తికముగా వ్రాయ వలెనని పెద్దన చెప్పినాడే దానికే మర్మమునే ఉదాహరణ బిరుదావళుల పరస్పర సంబంధమును గూర్చి నీరికేమియు గోచరించినట్లు కాన రాదు. స్పష్టముగా, దెబ్బకొట్టినట్లు పెద్దన చెప్పుచుండగా ఉదా హరణాదులు తెలుగువారే తయారు చేసిరి, ఇతరుల వద్ద నేర్చుకొన్నది కాదని నీరు వ్రాయుట విశ్వసించదగియుండ లేదు. మహారాష్ట్ర భాషలో గాని ఇతరత వాఙ్మయములలో ప్రత్యక్ష నిదర్శనములు లేవంతమాత్రమున ఆ వాఙ్మయమున నవిపుట్ట లేదనుట పరిశోధన లోపమున్నది.

అసలు కాళిదాసే ఉదాహరణ ప్రసక్తి చేసినాడని వీరు గుర్తించి యున్నారు. కాళిదాసు కాలమును గురించి ఎన్ని భిన్నాభిప్రాయము లున్నను ఆతడు గుప్త సామ్రాజ్య కాలమున, క్రీ. శ. నాలుగైదు శతాబ్దుల నడిమికాలమున ఉండెననుటయే సిద్ధాంతము. ఇది చరిత్రకారుల విశ్వాసము కూడ. కాని కొందరు ఆతడు ఆంధ్ర శాతవాహనులను చెప్పుడు ఇంచుమించు క్రీ. పూ. 240కి, ఆంధ్రులకు ముందువాడైనను కావలెను. ఇది దుర్ఘటము. నాటికి మౌర్యులున్నారు. హూణులు రాలేదు. హూణుల రాక క్రీ. శ. 300 లేక 400 ప్రాంతము. ఆంధ్రులును క్రీ. పూర్వము 240 కి లేరు. ఐహోలు శాసనమున (క్రీ. శ. 634), కవితాశ్రిత కాళిదాస భారవి కీర్తిః' అని ప్రశంసింపబడినవాని తరువాతను ప్రసిద్ధి వచ్చి యుండెను. కావున అంతకు ఒక శతాబ్దమో అంతకు కొంత మించియో పూర్వుడై యుండవలెను. పైగా కాళిదాస విక్రమోర్వశీయమందు రెండవ మహారాష్ట్రిని అతడు ప్రయోగించుటయు, అందలి చతుర్థాంకము మన తర్వాతి యక్షగానముల తీరున నుండుటయు ముఖ్యముగా గమనింపవలసిన విషయములు. ఉదాహరణము కీర్తిప్రఖ్యాపనకైన ఉదాహరణమని ఆతడు స్పష్టముగానే వ్రాసి యున్నాడు. దీని చూడగా ఉదాహరణాది చాటు కవితా రీతులు, కాళిదాసు కాలము నుండియు కలవనియు, వీనిని ఎక్కువగా మహారాష్ట్ర ప్రాకృతములో వ్రాయుచుండిరనియు తలచుట తప్పుగాదు.

విశ్వనాథ పండితుడు సంస్కృత నాటకములలో పాత్రోచిత భాషా ప్రయోగాదివిషయమున చెప్పిన భాషా విభాగ ప్రకరణమున 'అధములును నంటి మధ్యమ పురుషులకు (భాష) సంస్కృతము, అట్టి స్త్రీలకు శౌరసేని ప్రయోగింప వలయును, ఆ స్త్రీలకే గాథలయందు మహారాష్ట్రిని ప్రయోగింపవలెను....' ఇత్యాదిగా కలదు (సా. సాహిత్య దర్పణము 6వ పరిచ్ఛేదము. 434 సూత్రము మా తాతగారి అనువాదము) మరి స్త్రీలకే గాక ఉన్మత్త పురూరవుని చేత చతుర్థాంకమున కాళిదాసు గాథా ఛందస్సును ప్రయోగించినాడు. భరతనాట్య శాస్త్రమందును సంగీత శాస్త్రమందును పరిశోధించిన యక్షగాన ఉదాహరణాదులందలి సంప్రదాయములన్నియు సంగీతమందలి మార్గదేశి సంగీత సంప్రదాయాను సరణములేగాని తెనుగు వారి కల్పనలు గావు. ఎంతవరకు తెనుగుతనమనగా ఆ ప్రాచీన సామగ్రిని గ్రహించి క్రమముగా రాయల యుగమునకు సంస్కృత నాటకముల మీద జనులకు మోజు తగ్గిపోవు కాలమునకు, జనబాహుళ్యమున కొక నాట్య సంగీత రూపకకల్పన చేయుట మాత్రమే.

మహారాష్ట్ర భాషలోను లేక ఆ జనులలో ఈ సంప్రదాయాదు లుండిన మొదట వారు వ్రాసియుండరా, మరికావ్యరచనయే కావరాదే అన్న, వాస్తవమే. ప్రాచీన మహారాష్ట్రి అంతరించి మరాఠీ వచ్చు నప్పటికి చాల మార్పు ఏర్పడినది. మహారాష్ట్రులందరును కొంతకాలము అప్రసిద్ధులై యుండి తర్వాత తలయెత్తిరి. అనేకులు ఆంధ్రదేశమునకు వలసలు వచ్చి తమ కవితా సంప్రదాయములను తెలుగు వారికి అందిచ్చి ఆంధ్రభాషా వికాసమునకును వాఙ్మయాభివృద్ధికిని తోడ్పడి ఆంధ్రులై పోయిరి. పైకి కానరాని అంతర్లీనముగా నిడువలె నుండు ఆంధ్ర మహారాష్ట్రుల చరిత్రను పరిశోధించుట ఆంధ్రులకు కర్తవ్యము. ఇది రెండుగా విభజింప వలెను. (1) మరాఠీ భాషాభివృద్ధి (2) ఆంధ్రదేశమునకు మహారాష్ట్రుల రాక.

(1) తెలుగు భాషాసమితి, సంస్కృతి సం. 3 లో మహారాష్ట్ర వాఙ్మయ ప్రవాహమును గురించి (పు. 638) శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు గారిట్లు వ్రాసినారు. "ప్రాకృతభాషా భేదములలో మహారాష్ట్రి' యు యొకటి గదా. అది శృంగారబహుళమైనదట. అమృతమయమట! దానిని జదువనివారికి 'కుసుమవిశిఖ శాస్త్ర మర్మము' వివరించుటకే యధికారము లేదని యా కవుల సనాతి. కవి వత్సలుడైన హాలచక్రవర్తి ప్రాకృతగాథలను సేకరించి యొక స్వరూపము నొసగి పుణ్యము కట్టికొనెను. హాలుడు ఆంధ్రుడు ....మహారాష్ట్రిని అతడు రాజభాషగను గౌరవించెను. ......నాడు ప్రాకృత భాషా పాండిత్యము లేనివాడే అరుదు. ....గాథా సప్తశతియందు నిండుగా పుంజుకొన్నది ఆంధ్రజీవనమే.. నేటి మరాఠీకి 'మహారాష్ట్రి' ప్రాకృతమే మూలభాష కనుక నా వాఙ్మయమునకు పురుడు తీర్చిన అదృష్టము పూర్తిగా కాకున్నను సగపాలునకు పైగా మనది. ......ఆంధ్రమునకు వలెనే మరాఠీకిని పదునొకండవ శతాబ్దము వరకు సరియైన స్వరూపములేదు. అదియు మన తెలుగువలె నాసట బీసటగానే యుండినది. నాటివిగా మనకు కన్పించునవి కొన్ని పాటలును సామెతలు మాత్రమే...... జైన బౌద్ధములు తెనుగు నేలపై వలెనే అచటను తాండవించెను. ...పాల్కురికి సోమనాథుడు కొన్ని మహారాష్ట్ర భక్త చరితములు వర్ణించెను. అనాడు ప్రాకృత మహారాష్ట్రములకు అంత భేదము లేదు. కనుక అతని కాభాష వచ్చి యుండును. జైన బౌద్ధుల వలెనే వీరశైవులును మత వ్యాప్తికి సామాన్య ప్రజల భాష నాశ్రయించుటయే కీలకమని నమ్మినవారు గదా.."

చూడగా మహారాష్ట్ర భాషలో వాఙ్మయము ప్రాచీన కాలము నాటిది లేక పోయినను ఆ భాష ప్రజా బాహుళ్యము యొక్క వాడుకలో దక్షిణాపథములోనుండి ఆంధ్రదేశముమీద తన ప్రభావమును చూపినదని పండితుల యభిప్రాయమని తెలియుచున్నది.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారు 1962లో ప్రకటించిన దక్షిణ భారత సాహిత్యములు అను చిన్న పుస్తకమున మహారాష్ట్ర సాహిత్యము మీద సంగ్రహముగా నొక వ్యాసము శ్రీ గుండేరావు హర్కారే గారిది 75 పుటలది కలదు. ఇట్లు వ్రాసియున్నారు. "పరిశోధకుల యభిప్రాయము ననుసరించి ప్రస్తుత మరాఠీ భాష సంస్కృతము, పాళీ, అర్ధమాగధి, పైశాచి, మహారాష్ట్రి యను నైదు భాషల యపభ్రంశ స్వరూపముల సంయోగము వలన నుద్భవించినదని తెలియుచున్నది."

"పదియవ శతాబ్దము నాటి యపభ్రంశ స్వరూపములైనే మహారాష్ట్ర జైన మతగ్రంథములలో మరాఠీ శబ్దము లధికముగా నుండుటవల్ల నిట్లూహించుట కవకాశమెక్కువగా నున్నది కాని మరాఠీ భాష యపభ్రంశము వల్లనే యేర్పడిన యపభ్రంశ రూపమని మాత్రము నూహింప గూడదు. ఏలనన, ఎన్నియో ప్రాకృత

భాషల వల్లను విదేశీయ భాషల వల్లను జన్మించిన పదాల భాషలో సంస్కృతీకరణము కూడ కొక విశిష్టమైన ముఖ్యాంశము.'

"ఈ భాష యొక్క కాల నిర్ణయము— శిలా తామ్ర శాసనములు— ప్రాచీన గ్రంథములు—(1) ఉద్యోతనసూరి 7వ శతాబ్ది కువలయమాలలో మరాఠీ పదములు— (2) శా. శ. 1139 (క్రీ. శ. 1127) సోమేశ్వరుని మానసోల్లాసము (అభిలషితార్థ చింతామణి) లో కొన్ని మరాఠీ శబ్దములున్నవని వి. ల. భావేగారు .... కాని దీని వల్ల కాజాలదని కొందరు .. బౌద్ధమతము— మత విషయిక విప్లవములు— వైదిక, ధార్మిక, సంప్రదాయములలో మార్పులు గోపరాష్ట్రము— మల్ల రాష్ట్రము— పాండు రాష్ట్రము—అపరాంత— విదర్భ— అశ్మక మొద— క్రొత్తగా ఆ కాలమునసే— బహుశా అప్పుడే ఈ మహారాష్ట్రమును సంకేత శబ్దము పుట్టియుండ వచ్చును. క్రీ పూ. నుండియే వాడుకలోనికి వచ్చినది— వాత్స్యాయనుడు— వరరుచి—హ్యూఎన్‌త్సాంగ్—దండి—రచనలలో మహారాష్ట్ర శబ్దము — మహా కాంతారమునుండి మ. రా పదముద్భవించినదని పి. వి కాణే గారు. మహర్ + రట్టనుండి అని మరి కొందరు" (చాళుక్య పులకేశిని ఐహోళె శాసనము — "అగమ దధిపతిత్వం యోమహారాష్ట్రకాణాం నవనవతి సహస్ర (199000) గ్రామ భాజాం త్రయాణాం")

"(కర్ణాటక) గంగరాజమంత్రి చాముండరాయుడు—శ్రావణ బెళగోళని 'బాహుబలి' లేక, గోమ్మటేశ్వరు'ని శిలా విగ్రహము క్రీ. శ. 98 లో శిలా శాసనమునందలి మొదటి వాక్యము 'చాముండ రాయే కరవియలే" (చాముండ రాయుడు చేయించెను) మహారాష్ట్ర భాషలో దీని కంటె పూర్వము శ్రీ శ 736 లోని మొక తామ్ర శా. చికుర్డే గ్రామున—మరాఠీ పదములు కలవని శ్రీ రాజవాడే గారు"

"7—8. శతా. వాదము రూఢి."

"జ్ఞానేశ్వరుడు తన గీతాభాష్యమున.. మరాఠీ శబ్దములు మెలభార్థములో వాడి యున్నాడు."

"ఈ మరాఠీ భాషాభివృద్ధికి భక్త కవులు , పండితకవులు సంప్రదాయ ప్రవక్తలు — బహువిధముల తోడ్పడియున్నారు.—భక్తి జ్ఞాన వైరాగ్యములు— ముకుందరాజు (1128—1198) ఆదికవి.ఇతనికి పూర్వమే నాథ సంప్రదాయము— పారిభాషిక పదములు—తరువాత మహానుభావ సంప్రదాయము — తాత్త్విక—భక్తి జ్ఞాన—పారిభాషిక పదములు— తరువాత జ్ఞానదేవుడు— నామదేవాదులు— భక్తిసాహిత్యము—"

'మహమ్మదీయుల దండయాత్రలు—కరువు కాటకములు— వాఙ్మయాభివృద్ధి కుంటుపడి పోయెను.... జనము ఏకనాథుని, ప్రచారము.... తుకారాం...."

'ఇంతవరకు...... రాజపోషణ బొత్తిగా లేదు......భిక్షాటనము— పారమార్థిక దృష్టి— దేశాటనము— పోతన వంటి వారు —దేవగిరి యాదవ రాజ రామదేవుని యాస్థానములో నున్న నరేంద్రకవి వాణీ విక్రయము నంగీకరింపక.... దేశమును గూడ వదలి వెళ్లి పోయెనట."........

'యాదవవంశపురాజులు — రెండు శాఖలు — దేవగిరిదౌలతాబాదున— సేవుణ ఉత్తరమున — రెండవది హొయసల—కర్ణాటక ము. ద్వార సముద్రమున. మొదటి వ్యాసకర్త భిల్లమరాజు నుండి తుదకు—దేవగిరి రామదేవుని కాలము.........

'తెలుగు భాషలో నున్నట్లు గ్రాంథిక వ్యావహారిక భేదములు మరాఠీభాషలో లేవు......... కొద్ది భేదములున్నను సామాన్యముగా మహారాష్ట్ర దేశమందంతటను పండితులొకే విధముగ భాషను మాట్లాడుచున్నారు...... నాలుగు విధములగు ఉపభాషలు వాడుకలో నున్నవి.'

తర్వాత శ్రీ హర్కారే గారు 'సాహిత్యము ఛందస్సు" అను శీర్షిక క్రింద నిట్లు వ్రాసినారు. 'మరాఠీ కవులు సంస్కృత వృత్తములను యథేచ్ఛముగా వాడినారు. అనుష్టుప్పు, ఇంద్రవజ్రము ఉపేంద్రవజ్రము, శాలిని, వంశము, పుష్పితాగ్ర వియోగిని, భుజంగ ప్రయాతము, వసంత తిలక, మాలిని, పృథ్వి, మందాక్రాంతము మొదలగు వృత్తములు— రసభావములకు తగిన రీతిని ఉపయోగించినారు. శిఖరిణి, హరిణి శార్దూల విక్రీడితము, స్రగ్ధర, మందార మాల యను వాని నెక్కువగ వాడియున్నారు. ఈ యక్షరగణ వృత్తములే గాక, 'ఆర్యా'—'గీతి' మొదలగు మాత్రాగణ వృత్తములు పైవానికన్నను విపులముగా వాడినారు. తెలుగున వాడిన 'చంపకమాల' మరాఠీలో కనిపించదు. సంస్కృతమున వాడునట్లు చంపకమాలనే వారు గ్రహించిరి. శార్దూలమును వాడరేగాని 'సుప్రసిద్ధ' రచనలు లేవు.

'సంస్కృత చందస్సె గాక, మరాఠీ దేశి వృత్తములను గూడ విశేషముగా వాడియున్నారు. బహుశః యివి యన్నియును మాత్రాగణములే యై యుండును.'

'మరాఠీ— ఘటనా—పరంపరా' యను గ్రంథమున నేకవృత్తము లెక్కువగా ముదనారింప బడినవి.

'తెనుగున నన్నయ గారి వివిధ వృత్త రచనలు, తిక్కన గారి కందములు, శ్రీనాథుని సీసములు, ధూర్జటి శార్దూలములు, వేమన యాటవెలదులు, ప్రఖ్యాతములై యున్నటులే మరాఠీలో 'ఆర్యా' వృత్తము ప్రసిద్ధమై యున్నది.'

'మరాఠీ కావ్యరచన సంస్కృత సాహిత్యము ననుసరించినది...... ..... తెలుగులోవలె ప్రతిపాదమునందును ప్రాసయతి నియమము లేక, సంస్కృత ఛందోరీతినే పాటింతురు. కాని అంత్యనియమములు మాత్రము తప్పని సరిగా పాటింతురు. ఈ నియమమును ప్రథమ ద్వితీయ పాదములందు గాని ద్వితీయ చతుర్థ పాదములందు గాని పాటింతురు అక్షర గణముగల వృత్తములలో ప్రథమ ద్వితీయ చతుర్థపాదములలో అంత్యనియమము అవశ్యము.

'మాత్రాగణ వృత్తములలో ప్రాయశః ద్వితీయ చతుర్థ పాదములకు అంత్య నియమము పాటింప బడును.

కురుకటికా సివహారా

తో ఉక్షర బాళ పారగడ బడలా!

స్వసం బలాలిత వేణువి
వాసిం బహు వాయకాంత బిడబిడలో

నై దాహాతన్మైన యార్యావృత్తములో రెండు మరియు నాలుగవ పాదాంతములందు నాలుగక్షరముల యమక నిర్వహణమైన యంత్యానుప్రాసము కలదు.'

'చాళుక్య సోమేశ్వరుడు (1126—1138) మానసోల్లాస ము 36 వ అధ్యాయములో దిశావతారమును లోకగీతము పేర్కొను చున్నాడు.

'ముకుందరాజు (క్రీ. శ. 1188) మరాఠీ భాషలో అది కవి.... వివేక సింధువను కావ్యము 'ఓవీ' యను దేశీవృత్తములలో వ్రాసెను..... సంస్కృత ఛందోరీతులలో చేరదు.

'నాథ సంప్రదాయము ఉత్తర భారతమునుండి దక్షిణ దేశ మునకు వచ్చి మహారాష్ట్రమున నెక్కువగా వ్యాపించినది. మచ్చేంద్ర నాథుడు గోరక్షనాథుడును మహాపురుషుడు. వీరు యోగా భ్యాసమునందు ప్రాధాన్యము సంపాదించిన వారు."

ఆంధ్రదేశమందలి సారంగధరుని కథ వీరి వలన తెలుగుదేశమున సిద్ధుడు సృష్టించు గాని రాజరాజనరేంద్రునికి సంబంధించినది కాదు. ఇది ఈ వరకే నిర్ధారించిన విషయము.

'జ్ఞానేశ్వర సంప్రదాయములో ముకుందరాజు తర్వాత పేర్కొన దగిన ప్రముఖ గ్రంథకర్తలు హేమాద్రి బోపదేవుడను వారు. వీరిలో హేమాద్రి లేక హేమాడపంత్ అను పండితుడు మహాదేవరావు రామ దేవరావు అను యాదవ రాజ్యమేలు కాలమున ప్రధానిగా నుండెను.' హేమాద్రి సంస్కృతమున మహాపండితుడు గనివాడు. గొప్ప ధార్మికుడు. ....నాగరలిపిని మార్చి మోడీయను నొక క్రొత్త లిపిని సృష్టించి మహారాష్ట్ర భాషకు మహోపకార మొనర్చెను. తెలుగున గొలుసు వ్రాతవలె ఓడీ లిపికూడా సౌకర్యమెక్కువగా గలదు."

ఈ హేమాద్రియే కాకతీయ రుద్రదేవుని గురించి 'తర్లింగాధిపతేః జేతా రుద్రస్య రౌద్రాకృతేః' అన్నవాడు.

'మహానుభావ పంథాను చేరిన చక్రధరుడు (13 శతా?) ఓవీ నిబంధన సూత్ర సంపుటముగా వ్రాసెనట. ఇతనికి హంసోబా యను నామాంతరమున వరంగల్లులో వివాహము జరిగెనట. ...... 1280 లో మరాఠీ కవయిత్రి మహదాయిసా స్త్రీలపాటలను 'ధవళే'యను గ్రంథముగా వ్రాసినది. చక్రధరుని శిష్యురాలు..... జ్ఞానదేవుడు దేవగిరి రామదేవుని కాలమువాడు జ్ఞానేశ్వరి యను భగవద్గీత వ్యాఖ్యను వ్రాసెను.... నామదేవుడు 1270—1350. పర్భని మండలము వాడు. (విద్యారణ్యుల సమకాలికుడు) అభంగవృత్తము లలో పారిపారి రచన సాగించెను. ఇక్కల రచనలలో నితని రచనలు కలిసి యున్నవి. పంజాబులో ఇతని దేవాలయములు పెక్కులు కలవు. 1318 లో దేవగిరి పతనము. 1323 ఓరుగల్లుపతనము 1338 లో విజయనగర స్థాపనము. 1347 లో బహమనీ రాజ్యస్థాపనము. 1490లో బహమనీ రాజ్యము ఐదు భాగములై పెట. 1350—1490 వరకు మహారాష్ట్రం సాహిత్యమునకు గ్రహణ కాలము.

ఇట్లు ఉత్కృష్టి గాంచిన మహారాష్ట్రీ (మరాఠీ)కి వాఙ్మ యము తర్వాతనే గాని దాని తత్పూర్వ మెంతకాలము నుండియో యుండ యుండవచ్చును. పేర్కొన దగినది గదా పులకేశి సత్యాశ్ర యుని నాటికే 99000 గ్రామములు గలదేశమందు వారుండిరి గదా. నాటికి గ్రంథస్థము గాకపోయినను ప్రాచీన మహారాష్ట్రీనుండి, శాతవాహనుల కాలమునుండి ఒకరి నాడుకలో నుండి సంస్కృత నాటక సంగీతాదికములకు ఆధృతముగ నుండి జానపదవాఙ్మయా మర్మైన ఉదాహరణములతో కూడ ప్రయోక్తమగుచు వృద్ధి యగు చునే యుండినట్లు గ్రహింప దగును మతంగాదులు చెప్పినదేశి బృహద్దేశి సంగీతమున కనపడు ప్రక్రియయంతయు మహారాష్ట్ర లదే యగునేమో!

ఈ మహారాష్ట్ర సంస్కృతి యంతయు మరాఠీ భాషతో వృద్ధిపొందిన ముందె ఆంధ్రదేశమునకు వచ్చి యుండవలెను. లేదా ఆసంస్కృతికి కారకులైన జనులు ప్రాచీన ప్రాకృతభాష అంత రించి మరాఠీ భాష తలయెత్తు లోపల తమదేశమును పెంపులొ నిపి కర్ణాటకదేశమునకును ఆంధ్రదేశమునకును వలస వచ్చి ఇచ్చటి భాషలలో లిపి ప్రచ్ఛన్నముగా వ్యాపించియుండ వలెను. లేకపోయిన ఆంధ్రా లంకారికుల రచనకు అర్థమగపడదు ఇక మహారాష్ట్రులు లేక మరా ఠీలు ఆంధ్రదేశమునకు వలసలు వచ్చిన చరిత్ర అరయదగినది.

(2) ఆంధ్రదేశమునకు మహారాష్ట్రుల రాక — స్పష్టముగా వీరు ఆంధ్రులతో, అనగా తెలుగువారితో సంబంధమెప్పు డేర్పరచుకొని తెలియదు గాని కాకతీయరాజులు తల యెత్తునప్పటికే కుదిరియున్నది. పురాణములలో నుండియు అతిప్రాచీన వాఙ్మయముల నుండియు మహారాష్ట్ర దేశమేదో గుర్తించుట కష్టముగాని వాత్స్యాయన సూత్ర వ్యాఖ్యాత 'నర్మదా కర్ణాట విషయయోర్మధ్యే మహారాష్ట్ర విషయః' అని వ్రాసెనని శ్రీరాయ చౌదరిగారు వ్రాయుచున్నారు. (The Early History of the Deccan P. 37—38) పులకేశి జయించిన గ్రామము లేవో తెలియుటలేదు. యువన్‌చ్వాంగ్ వర్ణించిన (641) మహారాష్ట్ర దేశమేదో సరిగా తెలియదు. రెండవ పులకేశినే అతడు మహారాష్ట్ర ప్రభువనెను. అతడు ఆదేశమును జయించి నందున నాడు వారి రాజధాని నాసికగా నుండును శక్తి సంగమ తంత్రము (అర్వాచీనమే)న త్ర్యంబకము నుండి కర్ణాటకము వరకు ఈ దేశమనియు ఇందులో ఉజ్జయినియు మార్జార తీర్థమును, కోలాపుర నివాసినీ స్థానము కలదట. ఇందలి ఉజ్జయిని మాళవదేశముదిగా నుండ జాలదు గాని నాసిక జిల్లాలోని ఉజ్జయిని (సిన్నార్ తాలూకా)గా నుండును ప్రతిష్ఠానము (పైఠాన్) మహారాష్ట్రములోనిది. క్రీ. శ. 611 ప్రాంతమున మహారాష్ట్ర దేశమును రాష్ట్రకూటులు పాలించి నట్లు (Epigraphia Indica XI 279) ఒక అభిప్రాయము కలదు. రాష్ట్రకూటులే మహారాష్ట్రులైన యెడల వీరు కర్ణాటకమును 750 ప్రాంతమున జయించి రెండు శతాబ్దములు పాలించి కన్నడ భాషను ఆదరించుట విచారణీయము. వీరి కిలట్టలూరు పురవరాధీ శ్వరులని బిరుదు. ఇది ఉస్మానాబాదు జిల్లాలోనిది. దంతిదుర్గుని కాలమునకు (క్రీ. శ. 750) వీరు మహారాష్ట్రమును చేరి దాదాపు నాలుగు పురుషాంతరములై వీరు పూర్తిగా మహారాష్ట్రులై, కర్ణాటకులను

ఉదయించిన దాక ప్రతిష్ఠ చేప్పుకొనిరని శ్రీ డా. ఆలేకరుగారి యభిప్రాయము. (The Early History of the Deccan P. 250) తర్వాత కర్ణాటకులై పెచ్చురిల్లిరట. వీరి రాజధాని మొదట ఏదో తెలియదు. క్రీ. శ. 814—80 ప్రాంతమున వాళ్లైన మొదటి అమోఘవర్షుని కాలమునందె మాన్యఖేటము వీరి రాజధానియైనది. తొలి రాజధాని ఏది? ఎల్లోరా గుహశాసనాలలో వీరి ప్రశస్తి విపులముగా దొరకుట చేతను, ఆ గుహలకు వీరివల్ల ప్రాధాన్యము చేకూరుట చేతను దాని చెంతనే యుండవలెను. మూడవ గోవిందరాజు కాలమున మయూరఖండి యనునది నాసిక కడ రాజధానిగా నుండినట్లు తెలియుచున్నది. మహారాష్ట్ర దేశపాలకులుగా నుండి కూడ వీరు ఆ భాషను వదలి కన్నడమును ఆదరించుటయే విచారింపదగియున్నది.

రాష్ట్రకూటులను పారదోలి చాళుక్యులు క్రీ. శ 973 లో తలయెత్తిన కాలమున మహారాష్ట్ర దేశమున యాదవులు కనబడుచున్నారు. తొమ్మిదవ శతాబ్దమున పాలించిన సేవుణ చంద్రుడను రాజు వలన దీనికి సేవుణ రాజ్యము, సేవుణ దేశము అని పేరు వచ్చినది. ఇతడు సేవుణ పురమని యొకటి నిర్మించి రాజధానిగా జేసికొనెను. ఈ యాదవులు మొదట రాష్ట్రకూట సామంతులుగా నుండి తర్వాత చాళుక్యుల సామంతులైరి. వీరిలో యాదవ భిల్లముడు పరమార మహీపతి ముంజుని యుద్ధమున చంపి తైలపునికి సాయమొనర్చెను. క్రీ. శ. 1050 తర్వాత ద్వితీయ సేవుణ చంద్రుని కాలమున ఈ రాజవంశము పైకివచ్చినది. క్రీ. శ. 1145 ప్రాంతమున రాజ్యమునకు వచ్చిన మల్లుగి కాకతీయ రుద్రదేవునికి శత్రువాయెను. కల్యాణి చాళుక్యులు 1150కి తర్వాత బలహీనులు కాగా యాదవులును కాకతీయులును పోరాడుచుండిరి. మల్లుగి ఓరుగంటి మీదనొక దండయాత్ర సలిపెను. మూడవ తైలపుడు 1162 లో గతింపగా యాదవులతో పాటు హొయసలులు, కాకతీయులు అందరును, స్వాతంత్ర్యము ప్రకటించుకొనిరి. నాల్గవ చాళుక్య సోమేశ్వరుడు కొన్ని విజయములు పొంది మరల కొంత పునరుద్ధరించినను చాళుక్య సామ్రాజ్యము నిలువ లేదు. 1185 లో హొయసలులు ద్వారసముద్రము నుండి మహారాజాధిరాజ పరమేశ్వర పరమభట్టారక ప్రతాప చక్రవర్తి బిరుదముతో పాలింపసాగిరి. దేవగిరి యాదవులు బలహీనులై యుండిన వారి జ్ఞాతి భిల్లముడు కొంకణమును మధ్యమహారాష్ట్రమును జయించి మాళవ గూర్జరముల మీద దండయాత్రలు సలిపి తుదకు దేవగిరినే స్వాధీనము చేసికొని 1187 లో స్వాతంత్ర్యము ప్రకటించుటయే గాక సమ్రాట్ బిరుదములు ధరించి హొయసలులను ఒక హద్దులో నుంచెను. చాళుక్యుల కల్యాణ నగరమునే ఆక్రమించెను. చాళుక్యుల సామ్రాజ్యమునంతటిని స్వాధీనము చేసికొనెను. తన పేరిట నొక శకమునే స్థాపించెను. కాని హొయసలు వదలక దక్షిణ దేశమును పాండ్యులతో కలిసి జయించి యాదవులను మరల ఓడించిరి. కృష్ణా తుంగభద్ర నడిమి ప్రదేశములు హొయసలులు ఆక్రమించి బలవంతులైరి. కృష్ణకు ఎగువను మహారాష్ట్రులే బలవంతులుగా నుండిరి. కృష్ణా మరి ప్రభా నదులు వీరికి సరిహద్దులుగా కుదిరినవి.

ఇప్పుడు దాదాపు 1195కు తర్వాత, యాదవులు కాకతీయుల మీదికి తిరిగిరి. కాకతీయ రుద్రదేవుని తమ్ముడు మహాదేవరాజే దేవగిరిమీద దండయాత్రలు సల్పియుండెను. యాదవరాజు జైత్రుగి (1191—1210?) రుద్రదేవుని చంపి ఆతని తమ్ముని కుమారుని గణపతి చెరపట్టుకొనెను. మహాదేవరాజు యాదవులతో ఎంతో పోరాడెను గాని యుద్ధములో మరణించెను. కాకతీయరాజ్యమందు ఒక్కరు లేర్పడినది కాని రేచెర్ల రుద్రదేవుడు సామ్రాజ్యమును కాపాడ కాకతీయరాజ్య భారధౌరేయ బిరుదమును దాల్చి గణపతికి సాయపడెను. ఇంతలో జైత్రుగియు గణపతిని చెఱనుండి విడిపించి మైత్రి సలిపెను. (1198) 1200 నుండి ఆంధ్రులకు మహారాష్ట్రులకును స్నేహము కుదిరెను.

ఆకాలమందే హేమాద్రి యుండుచుండెను. అంధ్రమహారాష్ట్ర స్నేహము కొనసాగినది. మరియొక ఆశ్చర్యకర చరిత్రాంశము గుర్తింపదగినది. సేవుణ యాదవరాజ మయుండికులు, రాజ్యమునకు రానివారు కాకతీయుల నాశ్రయించి ప్రేమింతురై ఆంధ్రదేశమునవే తమ బలగముతో స్థిరనివాసము లేర్పరచుకొనిరి. అట్టి వారు సారఙ్గపాణి దేవరాజు. ఇతడు యాదవరాజు మహాదేవరాజు (క్రీ. శ. 1260—70) తండ్రి అప్పర్యమేయనగా తండ్రి కాలము సామంతుడు, మహారుడు సేవుణ సామ్రాజ్యాధిపతి ఇది ఎట్లున్న యాదవ సింఘణుని (1199)వ గణపతి పడిపడిన తర్వాత ఇరువురికీ స్నేహ సంబంధములు కొనసాగినవి. సింఘణుని తర్వాత యాదవరాజ్యమున కల్లోలములు చెలరేగినవి. అతని కుమారుడు రాజు కాలేదు. ఈ సారఙ్గపాణియు అకుమారుడు. రుద్రాంబ రాజ్యారోహణ కాలమున యాదవులు అపెను ఎదిరించి యాదవరాజు మహాదేవుడు ఓరుగంటినే ముట్టడింపగా రుద్రాంబ శత్రువులను జయించుటయే గాక యాదవ రాజధానిని కూడ ప్రవేశించి మహాదేవరాజు వలన బంగారు నాణెములను కప్పము గ్రహించి తన పరివారమునకు పంచిపెట్టెనట. ఈ మహాదేవునికి ముందు పాలించిన వారు యాదవ కృష్ణుడు (క్రీ. శ. 1246—1260) ఈ కృష్ణ మహాదేవు లిరువురును పై సారఙ్గపాణి యొక్క కుమారులే. ఇరువురు ఆంధ్రదేశమునకు వచ్చి సామంతులైన ప్రభువై యాదవరాజ్యమును ఉపేక్షింపగా నితని కుమారులు అప్పటి ప్రభువులైరి. ఇతడు మాత్రము రుద్రాంబకు నమ్మిన బంటుగా నుండెను. ఈ విషయము ప్రతాపచరిత్రలో తెలియుచున్నది. దీనికి అనుగుణముగా, కృష్ణాజిల్లా, కైకలూరు తాలూకా, రాచపట్నములో 1922 లో దొరకిన యాదవుల బంగారు నాణెములు మహారాష్ట్రుల సంబంధమును—వ్యాపారము గాని, పాలనము గాని— మైత్రి గాని— తెలుపుచున్నది. ఈ సారఙ్గపాణి దేవ మహారాజు క్రీ. శ. 1267 లో పానుగల్లులో ఛాయా సోమనాథాలయమును నిర్మించెను. అందు తాను రుద్రాంబకు సామంతుడనని తెలుపుకొనెను.

ఓరుగంటి ప్రాంతమేగాక గణపతి చక్రవర్తి కాలమునను తర్వాతను కూడ కడప, నెల్లూరు, కర్నూలు ప్రాంతములలో మహారాష్ట్రులుండి వర్ధిల్లిన నిదర్శనము చాల దొరకినవి. ఈ విషయమును శ్రీ వేటూరు వెంకట రమణయ్యగారు కాయస్థ రాజులు అను వ్యాసమున, శ్రీ ముళ్ళపూడి తిమ్మరాజుగారి అభినందన సంపుటి, పుట 282 తెలిపియున్నారు. "కాకతీయ యుగమునందు ఆంధ్రదేశమును పాలించిన రాజవంశములలో కాయస్థ వంశమొక్కటి. కాయస్థులు ఆంధ్రదేశజులుగారు. ఆంధ్ర ప్రజలలో కాయస్థులు లేరు. . . . అన్యదేశములనుండి ఆంధ్రదేశమునకు వచ్చియుచ్చట స్థిరనివాసము లేర్పరచు

కొని కాలక్రమమున ఆంధ్రులలో కలిసిపోయిరి. . . . ఇటుల ప్రథమమున బంగారు (పాడు) గనులున్న . . . . . . క్రీ. శ. 13 వ శతాబ్ద ప్రారంభమున యుండియు పెద్ద సంఖ్యలో మహారాష్ట్ర కేకాణము వారు స్వదేశమును వదిలి ఆంధ్రదేశమునకు వలస వచ్చి యచ్చట వెస్పిర నివాసము ఏర్పరుచుకొనినట్లు ఇప్పటి శాసనముల వల్ల తెలియుచున్నది. మహారాష్ట్రులను పూర్వులు 'ఆరె' లని పిలుచువారు. ఇది ఆర్య శబ్దమునకు వికృతి. ఆరెలు స్థిరనివాసము ఏర్పరుచుకొనిన తావులకు ఆరెవీడులని పేరుపెట్టినారు.'' (ఇప్పటి శ్రీ వి. వెం. గారు కర్నూలు, ఒంగోలు, నెల్లూరు జిల్లాలలోని ఆరెవీడులను విపులముగా గుర్తించినారు) "ఇట్లు పెంపొందుచున్న ఆరెవారు కాకతీయులతో పెకిభవించి మల్లెపాడు యుద్ధమున పాండ్యరాజులతో యుద్ధము చేసి ఓడిపోయిన వారిని గురించి శాసనములందు చెప్పబడియున్నది. పైవిధముగా ఆరెలు కొందరు కూడ మహారాష్ట్రమునుండి తెలుగు దేశమునకు వలసలు వచ్చినవారు అగుదురు''

"కాయస్థరాజులు పాలించిన దేశము పానుగల్లు మొదలు ఎర్ర గొండనుండి కొన్నిటియందు పానుగల్లు మొదలు కైవారము కోట వరకు పానుగల్లు అనుపేరుగల స్థలములు రెండు గలవు. ఒకటి మహబూబునగరుజిల్లా యందున్నది. ఎరివొకటి నల్లగొండజిల్లా యందున్నది. ఈ రెంటిలో రెండవది కాయస్థరాజుల శాసనములలో పేర్కొనబడిన పానుగల్లు. కైవారమనునది మహారాష్ట్ర పాడియొక్క అపభ్రంశరూపము. ఇది 7000 రాజ్యము మొదలు నిది రెనాడు 7000 అని శాసనములలో పేర్కొనబడి యున్నది. . . . కైవారము పేట ఇప్పటి మైసూరు రాష్ట్రాంతరుగ కోలారుజిల్లా లోని చింతామణి తాలూకా యందున్నది. కాయస్థరాజులు . . . వారి శాసనములు కర్నూలుజిల్లా మార్కాపురం తాలూకాలోను గుంటూరు జిల్లా పల్నాడు తాలూకాలోను నెల్లూరుజిల్లా దర్శి డివిజనులలోను విశేషముగా యుండుటయును గమనమగుచున్నవి. . . .''

మొదటి కాయస్థ మహాదేవేశ్వరుడు గంగయసాహిణి తిక్కన సోమయాజికి సమకాలికుడు. నిర్వచనోత్తరరామాయణము పీఠిక యందలి ఈ పద్యము ప్రసిద్ధము—

"అడుగిడుదారి కీర్తిలగుగు
రక్కసి గింగని జెంజరంబు నై
భంగమొనర్చి మహ్మ జన
పాలుడు బల్విడి వాచికొన్న రా
జ్యాంగము నెల్లనిచ్చి తన
యాజ్ఞితవల్లభ వృత్తి యేర్పడన్
గింగయసాహిణిం బదము
గైకొన బంచె బరాక్రమోన్నతిన్."

"మనుమసిద్ధి కాకతీయ గణపతికి మిత్రుడు. . . . నెల్లూరు రాజ్యము అంతఃకలహము వలన కలతపడి యుండ . . . తిక్కన సోమయాజులు ఓరుగంటికి పోయి గణపతిదేవుని సాయము వేడె''నది తెలిసి నదే. "గణపతి దేవుడును మనుమసిద్ధిని అతని రాజ్యమునందు పునః ప్రతిష్ఠ చేసియుండ. . . . గణపతి దేవునికి ప్రత్యుపకారము సేయు వాంఛతో మనుమ సిద్ధి గంగయసాహిణికి తోడ్పడియుండ వచ్చును.''

అర్వాచీ నెల్లూరి చరిత్రలో జటావర్మ సుందర పాండ్యుడు నెల్లూరి రాజ్యమును జయించి, ఆ రణములో మనుమసిద్ధి రణమరణము నందె, కాకతీయుల కొంతకాలము తగ్గియుండిన సందర్భమున సేవుణ యాదవులు కాకతీయుల పక్షమున నెల్లూరికి వచ్చి యుద్ధమున నిలువజాలక పోయినదియు చరిత్ర ప్రసిద్ధమే.

ఇందువలననే ఎందుకు ప్రాముఖ్యతలేని వచ్చినదనగా తిక్కన కాలము నాటికి ఆంధ్ర దేశమునకు మహారాష్ట్రముతో పూర్తిగా సంబంధము కుదిరి కొంతకాలము గడచినది. ఈ మహారాష్ట్రులు ఆంధ్రు లలో కలిసిపోయినారు. ఇట్లే వీరి సాహిత్య ప్రక్రియలుగాని విద్యావినోద ములుగాని తామరాకుమీద నీటిబొట్టు వలె, ఆంధ్రుల మీద తమ ప్రభావమును బొత్తిగా చూపక, ఎందును చేరక యుండినవా? లేక ఆ వచ్చిన వారు తమ భాషనుగాని సంస్కృతిని గాని త్యజించి వచ్చిరా? అసంభవము. భాష తెలుగైనంతమాత్రాన ఈ దేశమునకు తగినట్లు తమ మహారాష్ట్ర భావములను, పద్ధతులను, రీతులను, పద్యాలను, ఆంధ్రీక రించి యుందురు.

తిక్కనకు అర్వాచీన ఆంధ్ర వాఙ్మయములో కనబడుటయే ఇందులకు తార్కాణము. విద్యానాథ పాల్కురికి సోమనాథ త్రిపురాంత కాదులు మహారాష్ట్ర పండితులతో ఒప్పక మెలగి యుందురు. ఎక్కు డెక్కడి వారు ఓరుగంటిలో కలయుచుండిరి ఓరుగంటిలో ఆరెలు నివసించుచుండిన వాడయుండినదని 'క్రీడాభిరామము' ప్రేమాభిరామము ననుసరించి చెప్పుచున్నది ఆరెమరాఠుల కథలు మనకు క్రొత్తకాదు.

జానపద వాఙ్మయములోని యక్షగానాదులలోను ప్రసిద్ధ మైన బాలనాగమ్మకథ, మాయలమరాఠి, అతని మంత్రశక్తి, పాను గల్లు మున్నగునవి పానగంటిలో మహారాష్ట్ర శార్ఙ్గదేవుడు మాండ లిక ప్రభువు స్థిరనివాస మేర్పరచుకొన్నదానిని జ్ఞాపకపరచు చున్నవి. బాలనాగమ్మ కథను గురించి వ్రాయుచు శ్రీ జోగారావుగారు (యక్ష గాన చరిత్ర) "ఇందలి కథారంగములగు పానగల్లు, నాగళ్ళపూడి, గిండి. పేటయు తెలంగాణా రాయలసీమలకు చెందినవగుట గమనింపదగినది" అని వ్రాసినారు. ఈ మరాఠీ కథలే దేశమున వ్యాపించియుండును. కథలు, యక్షగానములకు మూలరూపములైన వాచిక ప్రక్రియలు, ఉదాహరణ బిరుదావళ్యాదులవంటి స్తోత్రపరసాహిత్యము లేక ఎంతో దేశి సంగీత ప్రక్రియ వ్యాపించి క్రమముగా తంజావురాదులకు వ్యాపించి యుండును. ఉదాహరణ ప్రక్రియవంటిదే సింగీతము. నవావరణకృతి యని యొకటి ఇటీవల నా దృక్పథమునకు వచ్చినది. గొప్ప సంగీత విద్వాంసులగు ముత్తుస్వామిదీక్షితులవారు (1775) "తిరువారూరు శ్రీ కమలాంబానవావరణకృతు'లని వ్రాసిరి. అందు అష్టవిభక్తులును వచ్చునట్లు భిన్నరాగములలో ఎనిమిది కృతులు వ్రాసి మొదటిదిగా నొక ధ్యానకృతియు, చివర ఎనిమిది విభక్తులును కలసి ఒక దాని యందే వచ్చునట్లు ఒక కృతియు, అటు వెనుక వదునొకండవదిగా మంగళాచరణ కృతియు, వీనిని కూడ భిన్నరాగములలో నిబంధించినారు. ఇదియొక చక్కని సంగీత ప్రబంధము. దీనిని చూడగానే ఎట్టి చదువరి కిని ఉదాహరణవాఙ్మయము వెంటనే స్మృతికి రాకమానదు. ఇది అర్వాచీన రచనయేయైనను రచన ప్రక్రియ ప్రాచీనముదిగానే యుండును. యక్షగానాదులలో వచ్చు తాళభేదముల చరిత్ర సంగీత శాస్త్రమున ఎంతవెనుకకు పోవునో ఎవరు చెప్పగలరు. సంగీతమందు ప్రామాణికుడైన శార్ఙ్గపాణిదేవుడు యాదవసింఘణుని యాస్థాని వాడు (1132—1169) ఈతనికి నిశ్శంకయని కూడ ఇంటిపేరు కనబడుచున్నది. శివలెంక కొమ్మనలాత నిశ్శంకనాథుడు. ఈ కొమ్మ నకు నిశ్శంకకొమ్మనయని కూడ పేరు. ఇదంతయు సమాలోచింపగా సంస్కృతాంధ్ర ప్రాకృత మహారాష్ట్ర కర్నాటక తమిళభాషలలో మంచి ప్రవేశమేగాక చక్కని సంగీతజ్ఞానమును చారిత్ర పరిశోధనానుభవ మును గల బుద్ధిమంతులు పూనుకొని పరిశోధించిన యెడల ఆశ్చర్య కర నూతన వాఙ్మయ చరిత్రాంశములు వెలువడగలవని తోచుచున్నది. పెద్దలు పరిశీలింతురుగాక!

ఎరుపు (కథ)

శ్రీ ఆర్. ఎస్. సుదర్శనం

ఆకాశం ఎర్రగా ఎక్కింది. చూస్తూండగానే ఎరుపు చీకట్లలో కలిసి మాయమవుతున్నది. ఎదురుగుండా గుడిసెలో దీపం వెలిగింది. అది కూడా ఎంతో సేపు ఉండదు. తర్వాత చీకటి తప్ప ఏమీ కనిపించదు.

ప్రొద్దున ఏడు గంటలనుంచి పది గంటలదాకా—సారథి మేడ పైనున్న వరండాలో కూర్చుని గడిపే సమయంలో—ఆమె, ఆ గుడిసెలోని స్త్రీ, పనుల ప్రయత్నంలో ఉంటుంది. ఆ గుడిసెకీ బయట తడికలతో అమర్చిన నీళ్ల గదికీ మధ్య ఎన్నోసార్లు రాకపోకలు సాగిస్తూ ఉంటుంది. ఒక చెంబో, ఒక గిన్నో, ఒక గరిటో, ఏదో ఒకటి తెచ్చి కడిగి తీసుకువెళ్లడమో, నీళ్లు నింపి లోనకు వెళ్లడమో చేస్తూ ఉంటుంది. కోళ్లకు గింజలు చల్లుతూ ఉంటుంది.

ఆమె కదలికలు, రాకపోకలు చూడ ముచ్చటగా ఉంటాయి.

సాయంత్రం నాలుగ్గంటలకు ముంగిలి వూడ్చి, నీళ్లు చల్లుతూ మళ్లీ దర్శనమిస్తుంది. ఆ పని పూర్తి కాగానే స్నానం చెయ్యడానికి తడికలచాటుకి వెడుతుంది. కుచ్చెళ్లుపోసి పురితిప్పి తెచ్చుకున్న చాకెంటి చీరని ఒకవైపు తడికెమీద పెడుతుంది. కట్టుకున్న బట్టలు విప్పి సారథివైపున్న తడికెమీద వేస్తుంది. వివస్త్రగా నిల్చున్న ఆ క్షణంలో ఆమె ముఖం, చెయ్యి, భుజం, అలా కనిపించి లిప్తలో అదృశ్యమవుతాయి. ధ్వని ప్రధానమైన వాక్యంలాగ ఆ దృశ్యం అతనిలో రసానుభూతి కలిగిస్తుంది. ఆమె కదలికల్ని చూస్తూ ఉండటంలో కలిగే మొత్తం ఆకర్షణకీ అది తారస్థాయి.

స్నానం పూర్తి చేశాక, చీర చుట్టబెట్టుకుని గబగబా లోపలికి వెడుతూ కనిపించే దృశ్యంలో ఆకర్షణ ఉండదు. ఏదో చెప్పరాని నిర్వేదం అతని మనస్సుని ఆవరిస్తుంది.

సాయంత్రం అయిదున్నర, ఆరు, ప్రాంతాల ఖాకీ దుస్తుల్లో వున్న ఒక వ్యక్తి—ఆమె భర్త—అక్కడికి వస్తాడు. వాకిటిముందు మంచం వాల్చుకుని కూర్చుంటాడు. ఆమె టీ తెచ్చి యిస్తుంది. అతను కబుర్లు చెబుతూ ఉంటాడు. ఆమె అటూ యిటూ తిరుగుతూ, కాస్సేపు వాకిలిముందు, సారథి కెదురుగా నుంచునీ, కాస్సేపు భర్త దగ్గరగా నుంచునీ, నవ్వుతూ మాట్లాడుతూ ఉంటుంది. తాను ఆమెని చూస్తున్నట్లే, తన ఉనికిని ఆమె కూడా గమనిస్తూ ఉంటుందనే సారథి అనుమానం.

ఆ భర్త రోజూ కనిపించడు. రెండు మూడు రోజులకూ, ఒక్కోసారి వారం రోజుల తర్వాతా, కనిపిస్తాడు. బస్సు డ్రైవరో, లారీ డ్రైవరో కావచ్చు. [illegible] సార్వభౌముడు [illegible] అవుతారో వాంఛ కూడా [illegible] లేదేమో. ప్రత్యక్షంగా కనిపించేదేదో అందంగా, [illegible] దాని అనుభూతితో సంబంధంలేని రాకపోకల్ని [illegible] తెలుసుకోవడం? తెలుసుకోవడంతో అర్థం, ఆనందము [illegible]!

[illegible] 'సెక్స్' అనుభూతి. శారీరకమైన 'సెక్స్' నిషిద్ధం అన్నారు డాక్టరు. అయిదు నెలల్రికం రక్తం పడింది. క్షయ [illegible] నిర్ధారణ అయినప్పుడు భయం వేసింది. మిగిలింది నిస్పృహ. [illegible], శానిటోరియమ్‌కి ఎక్కడికీ వెళ్లనక్కరలేదు [illegible] పథ్యం చెప్పారు డాక్టరు. వెళ్లినా వెళ్లకపోయినా శరీరం [illegible]!

భార్య [illegible] వెళ్లింది. ఆమె [illegible] రాదు. వ్యాధి బయట పడటం, ఆమె ప్రయాణం [illegible] ఒక సమయంలోనే జరిగాయి. [illegible] రెండు [illegible] కోవడానికి వెళ్తున్న ఆమెతో వ్యాధిసంగతి చెప్పి ఆపమని చెప్పలేదు.

ఆమె వెళ్లిపోయాక క్రమంగా అర్థమవుతున్న [illegible]లో వచ్చిన మార్పు. 'సెక్స్' నిషిద్ధమని డాక్టరు చెప్పినప్పుడు అర్థంకాలేదు గాని, యిప్పుడు తెలుస్తోంది—మనస్సు [illegible] పెరుగుతోంది! క్రమంగా అలా పెరుగుతుంటేనే యిదివరలో [illegible] వర్ణాల్ని గుర్తిస్తోంది!

ఎదురుగుండా కనిపించే గుడిసెలోని ఆ స్త్రీ భర్తతో అలా కబుర్లు చెబుతూ, నవ్వుతూ వుంటే మొదట్లో, అతని కవ్విస్తూ ఉన్నట్లుండేది. సారథిలో అసూయ, బాధ కలిగేవి. లేచి వెళ్లిపోయేవాడు. మంచంమీద పడుకుని అదేపనిగా ఆలోచించేవాడు. ఎన్నో వూహాలు వచ్చేవి. ఆ ఖాకీ దుస్తుల వ్యక్తి గొప్ప అదృష్టవంతుడుగా కనిపించేవాడు. అతనిలో 'పరకాయ ప్రవేశం'చేసి ఆ జీవితాన్ని వూహించుకునేవాడు. అలా మనస్సు రెక్క విప్పడంలో క్రొత్త సంగతులు అర్థమయ్యాయి. ఆ స్త్రీమీద చొరవ, అధికారం లభించడం, ఆమెకు చేరువ కావడం, ఆమెను అనుభవించడం ఎంతో బావుంటుందని కోరిక [illegible]తుంది. కాని యథార్థంలో తను ఆ ఖాకీ దుస్తుల వాడైనప్పుడు, తనకు అసలు నీళ్లగది సన్నివేశం' కనిపించదు! అప్పుడు ఆ సమయంలో తను ఏ బస్సునో, లారీనో నడుపుతూ 'డ్యూటీ'మీద ఉంటాడు. సాయంత్రం



టీ తాగుతూ చిన్న పిల్లల్ని చెప్పినా, రాత్రికీ ఇక, ఆ గుడ్డిదీపం కాస్త ఆర్పేసి [illegible] బెట్టుకోగానే అమె నేరువగాదు! చీకట్లో అందా నికి, ఆకారానికీ—తను మనసు యిప్పుడు పొందే రసానుభూతికీ—సంబంధం ఎక్కడ? అప్పుడు అంతా ఒకటే! సర్వం ప్రగన్నాదం!! ఆ చీకట్లో అమె ద్వారా లభించే శారీరకానుభూతికీ, యిదివరకు తా నెరిగిన్న శారీరకానుభూతులకూ [illegible] ఉంటుందా? ఉంటె ఎలా ఉంటుంది? [illegible] మనస్సు తెచ్చిపెట్టేవే. [illegible] స్పర్శ అయినదే ఒకటే దానికి లేదాయె తెలివు! అలాంటప్పుడు ఆ శారీ [illegible] ఏమి అనుభవించటం దేనికి?

[illegible] సంబంధించిందా? శరీరానికి [illegible] ఉంది ఒక [illegible] దూరంనుంచీ, కేవలం స్త్రీగా [illegible] ఎంతో అద్భుతంగా ఉంటుంది. ఆమె 'భార్య'గా దగ్గరచేరి సంసారం [illegible], బంధువుల్ని గురించీ, డబ్బు గొడవా మాట్లాడి [illegible] ఉండదు. చిరాకు కలుగుతుంది ఆమెతో పక్క [illegible] [illegible] రాలూకు ప్రేరణ ఉద్రేకాన్ని కలిగించినా, [illegible] దాని స్పర్శ కనిపించదు. సర్వపసానం నిస్సా రంగ '[illegible]'లా ఉంటుంది. రసరాహిత్యమే తప్ప రసానుభూతి [illegible]. [illegible]నుంచీ, పెళ్లయినప్పటినుంచీ, ఈ అనుభూతి [illegible] చెప్పడానికి వీల్లేదు. 'సెక్స్' అలవాటుగా, విధాయ కంగా మారడంవల్లే [illegible]గా తయారైందని సారథి స్వాహ [illegible] కూడ ఆ '[illegible]' కారణం అయి [illegible] అనుకున్నాం. అలాంటి శారీరకమైన 'సెక్స్' [illegible] భవాన్ని [illegible] యిప్పుడు తను నంపిద్దు దే!

"[illegible] కారణమేమిటి?" అని డాక్టర్ని సూటిగా ప్రశ్నించాలా [illegible]. డాక్టరు రామం తన స్నేహితుడు. అతను ఏవేవో కారణాలు [illegible]. అవన్నీ తన విషయంలో వర్తించేవికావు. [illegible] తన వంశంలో లేదు. తనకెప్పుడూ మలేరియా రాలేదు, తను బలహీనుడూ కాలేదు. పరిసరాల్లో, ఇంటిలో, ఎక్కడా లోపం లేదు. కాని తనలో ఏదో అసంతృప్తిమాత్రం—మనస్సుకీ శరీరానికీ మధ్య అస్పష్టమైన సంఘర్షణ ఫలితం కాబోలు అది—క్రమంగా ప్రస్ఫుట మవుతూ వస్తోంది. అది పిల్లలు లేకపోవడంవల్ల కాబోలు అనుకున్నాడు. పెళ్లయి ఆయిదేళ్లవుతోంది. ఇప్పుడు తను తండ్రి కాబోతున్నాడు. క్షయ వచ్చింది. రెండింటిలో ఏదో ఒకటి జరగకపోతే అర్థం ఉండేది. రెండూ ఒకసారే జరగటం జీవితం ఎంత అర్థరహితమో నిరూపిస్తోంది....

'సెక్స్' అనుభూతి విషయంలో మనస్సుకీ శరీరానికీ విభేదాన్ని కల్పించడం తర్కించి చూస్తే సబబుగా తోచదు. కంటికి మాత్రమే కనిపించి (కన్ను మూసినా తెరచినా) స్పర్శకి అందుబాటులో లేనిదాన్ని 'మానసిక' మనీ, స్పర్శ వగైరా యింద్రియాలకి అందుబాటులో ఉండేదాన్ని 'శారీరక' మనీ వింగడించడం నవ్వంగా తోచదు. అన్ని యింద్రియాలూ శరీరానికే చెందినప్పుడు, ఏ యింద్రియంతో అను భవించినా అది శారీరకానుభవమే అవుతుంది. పోనీ నిర్వచనంలో యింద్రియాలకు బదులు యింద్రియార్థాలకే ప్రాధాన్యం యిస్తే, అప్పుడు సర్వవిధాలైన అనుభూతులూ —స్పర్శ, సంపర్కం, రుచి కూడా— మానసికమే నని సిద్ధాంతీకరించ వ్వేచ్ఛాల్ని మారి, కంటితో అనుభ

వించడానికీ కౌగిలితో అనుభవించడానికీ తేడా ఏమిటి? తాత్త్వికంగా ఏమీ లేదు! కంటితో అనుభవించి ఎందుకు తృప్తి చెందరాదు?

పోతే కంటికీ వంటికీ ఒక సంబంధం ఉంది. కంటితో చూస్తే కలిగే ఆకర్షణే స్పర్శకూ, కౌగిలింతకూ ప్రేరణ అవు తున్నది. చూచినదాన్ని అందుబాటులోకీ, స్వాధీనంలోకి తెచ్చుకుని దాన్ని 'నిజం' చేసుకోవాలనే తాపత్రయమే మనిషికి అన్ని ఆవేదనల్నూ, ఆస్పత్రులూ కలిగిస్తోంది. స్వాధీనంలోకి రానిది 'నిజం' కాదా? ఆకాశంలో కనిపించే ఇంద్రధనుస్సు 'నిజం' కాదా? అది 'అక్కడ' లేదు! చంద్రుణ్ణి చేరుకోవచ్చు గాని, యింద్ర ధనుస్సుని అందుకోవడం వీలుపడదు కదా! ఇంద్రధనుస్సు రంగులు మన కన్నులు మాత్రమే అనుభవించగలిగే నిజం. అందుకే మనుష్యులు దాన్ని గిల్టి 'నిజం'గా పరిగణించరు!

ఆకాశంలో చంద్రుడు అమృతమూర్తిగా కనిపిస్తాడు. దగ్ గ్రేంలా తినెయ్యాలనే కోరిక పుడుతుంది. ఆ చంద్రలోకం ఎంత అందంగా, హాయిగా ఉంటుందో అనిపిస్తుంది. మానవుడు చంద్రుణ్ణి గూర్చి చిరతరాయిగా కన్న కలల సాహిత్యం నిండా వ్యాపించి ఉన్నాయి. కాని చంద్రుడు మానవునికి అందుబాటులోకి వచ్చేప్పటికి ఆ అను భవం ఎలా ఉంది? వెడితే అక్కడ కొండలూ, గోతులూ, ఎడారీ తప్ప మరేమీ లేదు! అలా 'నిజ' మైన చంద్రుణ్ణి ఏం చేసుకోను! అక్కడనుంచి చూస్తే భూమి దివ్యసుందరంగా దర్శన మిచ్చిందట! చూపులో ఉన్న ఆనందం పొందటంలో లేదే!

తను మనస్సు 'శరీరం' నుంచీ వేరుపడుతోంది. అలా వేరు పడటంలోనే స్వచ్ఛమైన ఆనందం ఉన్నది. స్వేచ్ఛ ఉన్నది. శరీరాన్ని గూర్చి, శారీరకమైన 'సెక్స్'ని గూర్చి యిక తను తాపత్రయపడక పోవడమే వివేకం, అనుకున్నాడు సారథి......

ప్రొద్దున సూర్యోదయదృశ్యం ఎంత ఆహ్లాదకరంగా ఉంది! తర్వాత కాస్సేపటికి రిక్షాలో డాక్టరు దగ్గరికి వెడుతుంటే, ఆ సూర్యుని కిరణాలు శరీరానికి కలిగించిన బాధని సహించలేకపోయాడు. మనుష్యుల్ని దూరంనుంచి చూస్తున్నంత సేపూ చైతన్యంతో, ఏదో చేస్తూ, మాట్లాడుతూ, నవ్వుతూ, కోపగిస్తూ, అద్భుతంగా ఆసక్తినీ ఆనందాన్నీ కలిగిస్తారు. మానవజాతి నమస్తాన్నీ తను ప్రేమిస్తు న్నట్టే ఉంటుంది. కాని ఒక రిక్షా మాట్లాడుకోవాలన్నా, ఒక అంగడిలో వస్తువుని బేరంచేసినా, మనుష్యులు చేసే జావ్యం, పెట్టే పేచీలూ, తకమకలూ, పాలవాడూ కూరగాయలవాడూ చేసే మోసాలూ, విసుగునీ చిరాకునీ కలిగించడమేకాదు, ద్వేషాన్ని కూడా రగిలిస్తాయి! మనుష్యుల పట్ల సామూహికంగా తనకి ద్వేషం లేదు. పెద్దగా ప్రేమా లేదు! కాని ఒక్కొక్క వ్యక్తి పట్ల తనకు ఆసక్తీ, జాలీ, ఆప్యాయతా కలుగు తాయి!

డాక్టరుచేత యింజక్షను చేయించుకోవడంకంటె, వర్చు నిర్మల చేత ఎక్స్‌రే తీయించుకోవడమే సరదాగా ఉంటుంది! ఆమె చాల నాజూ కుగా మల్లెపువ్వులా ఉంటుంది. పొంకంగావున్న ఆ వక్షానికీ, వీట్లైన స్వచ్ఛమైన హావభావాలకూ తగినట్లు, ఎందుకోగాని ఆమె కళ్లల్లో చురుకుదనమూ ఆహ్వానమూ కనిపించవు నిస్సహాయతా, పరారీతత్వమూ మాత్రమే కనిపిస్తాయి. ఆమెను చూస్తూంటే 'అడవిగాచిన వెన్నెల' జ్ఞాపకం వస్తుంది. ఆమెమీద ఎందుకో ఆప్యాయత కలుగుతుంది.

ఇవాళ ఎక్స్‌రే చూసి డాక్టరు రామం అన్నాడు: "స్పాట్స్ అన్నీ యించుమించు కనపడ్డం పోయినట్టే! రిమార్కబుల్ ఇంప్రూవ్‌మెంట్, సారథీ! ఇంకొక నెలలో డ్యూటీలో జాయిన్ కావాలనుకున్నా ఫరవాలేదు. ఒక్కోసారి ఉండవలసిన జాగ్రత్త ఎలాగూ ఉండక తప్పదు"

"నీకు ఎలా కృతజ్ఞత చెప్పుకోవాలో తెలియదు రామం! నీకూ, నర్స్ నిర్మలకీ ఎంతో ఋణపడి ఉన్నాను. ఆమెతో వ్యక్తిగతంగా మాట్లాడి థాంక్స్ చెప్పాలని వుంది" అన్నాడు సారథి.

"ఏం, ఇంతవరకూ ఆమెతో ఎప్పుడూ మాట్లాడనే లేదా?"

"లేదు. ఆమె చాల ముక్తసరిగా ఉంటుంది. ఒలా వూరికే మాట్లాడే రకంగా కూడా తోచదు. అయినా నేను నవ్వినప్పుడు ప్రతిసారి ఏ లోటూ లేకుండా ఆదరంతో చూస్తుంది. అందుకే నాకు అభిమానం ఏర్పడింది. సాక్షిగా ఆమె మీద ఆసక్తి కూడా కలిగింది...."

"కలిగిందా! నీకు ఆడవాళ్ళ పట్ల ఆసక్తి కలగదని చెప్పేవాడివి అన్నావుగా" అన్నాడు నవ్వుతూ రామం.

"జాలి అంటె కేవలం మనిషిగా చూడా ఆసక్తి చూపెంచడానికి వీల్లేదా?"

"అందులోనే ప్రమాదం ఉంది మరి. ప్రారంభంలో అంతా అమాయకంగానే ఉంటుంది."

"అదికాదు నా అభిప్రాయం. ఆమెను చూస్తే ఒక కుతూహలం. క్షయ మూలంగా నేను పోగొట్టుకొన్నదేమిటో అర్థం చేసుకుని, సమాధానపడటానికి ప్రయత్నం చేస్తున్నాను. మరి ఏ వ్యాధీలేని నిర్మల లాంటి వాళ్ళు జీవితంలో ఎలా సమాధానపడుతున్నారా? అనిపిస్తుంది. అందుకే ఆసక్తి చూపించాను."

రామం నవ్వేశాడు. సారథివైపు ఒకో విధంగా చూశాడు.

"సారథీ, ఏమిటి నువ్వనేది! నల్లనివన్నీ నీళ్ళూ, తెల్లనివన్నీ పాలు అని తప్ప అంతకంటె నువ్వు తెలుసుకోలేదంటే ఆశ్చర్యం వేస్తుంది. నిర్మలా ఈజ్ ఎ బిచ్! కొంచం రేటు ఎక్కువే అనుకో. నీకు వంటికి పడదనేతప్ప, నువ్వు కావాలంటె అందుబాటులోనే ఉంది" అన్నాడు.

సారథికి తల తిరిగినట్లయింది.

"మరి అలాంటి దాన్ని నీ నర్సింగ్‌హోంలో....." నంబోపాయి వెలిబుచ్చాడు సారథి.

"అలాంటివాళ్ళే పనికొస్తారు. బిజినెస్ లైక్‌గా, సైంటిఫిక్‌గా ఉంటారు. హృదయసంబంధమైన జబ్బులు వాళ్ళకు రావు. రొమాన్స్‌కి యిమ్యూన్‌గా ఉంటారు. లేనిపోని వ్యామోహంతో ఆశలతో తలనొప్పి తెచ్చుకోరు, తెచ్చిపెట్టరు."

ఆ ప్రస్తావన అంతటితో ముగిసింది. నిర్మలతో మాట్లాడా లని మళ్ళీ రామంతో అనలేదు. తిరిగి నమ్మా తనలో నిర్మలపట్ల కలిగిన అభిప్రాయాన్నిగూర్చి తర్కించుకున్నాడు. ఆలోచించే కొద్దీ తన మొదటి అభిప్రాయానికి, రామం చెప్పిన నివరాలవల్ల వచ్చిన భంగపాటు, ఏమీలేదు. నిర్మలపట్ల కలిగిన ఆప్యాయత యిప్పుడు జాలిగా మారింది. పాపం! ఏం చేస్తుంది. యీ మనుష్యులూ, యీ వ్యవస్థ, ఆమెనట్లా తీర్చి దిద్దాయి! ...కానీ...

పాత్ర ఎందుకు కాలేదనో 'యీశ్వరదత్తరాజు' కాలేకపోయింది దనేనా? ఆమె ఎవరితో చెప్పుకునే వారి పరిధి దాటి లోబడి ప్రతికటం లేదనేనా? ఆమె ప్రపంచానికి ఇచ్చింది, ఆమెకు ఇచ్చిపెనట్టు ఉందో లేదో ఎవరేం తెలుసు? ఎవరికైనా ఎవరి విషయం, ఒకరికి ఉండని ప్రమాదాలుగాని, సంసారంలోని బాధ్యతలైనా ఎవరి మార్గం మరొక రిది కాదు! అందరిలోనూ కొంత స్వార్థం ఉన్నాయి. ఎవరి సమాజ పరంగానూ మంచితనం వ్యక్తిగతంగా ఉంటుంది సమాజపరంగా ఉండేది ముసుగు (Mask). ప్రతి వారి లోపల దాని వెనక నిజ కష్టం వెల్లడించ వాళ్ళు ఎవరూ.

నిర్మల నెరపుకున్న ముసుగు — ప్రశాంత ముఖం — చాలా గట్టిగా ఉంది. వ్యక్తిగతంగా ఆమె తినుకున్న ఎవరైనా ఆమెకి నాగా ఉండ కట్టు నాగ చెప్పటం తరలి ముసుగు లేని నిర్మల అమెవేలవ లేవ, యిటువంటి జరిగింది అంగీకరించా, పెంచాక ఒక్క మెతో అవుతాయి? ఆమె యిప్పుడు ... ఎవరో ఆమెకే అన్నా యింత సమాధించటం లేదు, ఆమె ఏమైనా ఎవరో ప్రశాంతంగా ఆ నాటి వినటం కాని, ... సంతృప్తి ... అందుబాటులోకి తెచ్చు కునే ప్రయత్నంగా దాని చాలాకి ... ఎంతో సాధనం చేస్తున్నాయి. ఇంద్రధనుస్సు యీ ముసుగు ఉండే దూరం నుంచి చూడాలి, దగ్గరకు నడిచి చూస్తే ఏముంది? ఆ రంగుల లోపలికి వెళ్ళి చూడగా చూసినా ఏమీ ఉండదు లేదు!

అందుకే ఎదురుగానా ... నిర్మల ... ఆ మనిషిలోని స్త్రీ విషయంలోనూ, ఏ విలు తెలుసుకోవటం అనవసరమే!

*   *   *

స్విహోటలు ... స్టేషన్‌కి వెళ్ళాడు. విశ్వం ఇంజనీరింగు చదివాడు. నాలుగేళ్ళ నాగార్జున సాగర్‌లో పనిచేశాడు. తాత్కాలికమైన ఉద్యోగమైనా, పనిలోంచి తొల గించారు. ఏడాదిపైగా ఎన్ని ప్రయత్నాలు చేసినా మళ్ళీ ఉద్యోగం దొరక లేదు. ఎన్నో ఆశలు పెట్టుకుని చదివించారు తల్లిదండ్రులు. ఆర్థికంగా శక్తిలేక పోయినా తెలివైన కుర్రవాడని, ఇంజనీరింగ్‌లో సీటు వచ్చిందని, ఉన్నదంతా వూడ్చి పెట్టి ఎన్నోలుండి చదివించారు. ఒక వూరి వారు. విశ్వం కుటుంబం తనకు తెలుసు.

విశ్వం ఒక కొయ్యపెట్టె, ఒక మడత మంచం పట్టుకొచ్చి— "ఇందులో పుస్తకాలున్నాయి. ఈ రెండు వస్తువులూ ఆక్కే పెట్టు. తిరిగి వచ్చాక తీసుకుంటాను" అన్నాడు.

"ఏం, ఉద్యోగం దొరికిందా? ఎక్కడా వెడుతున్నావ్?"

"ఉద్యోగం దొరకలేదు. శ్రీకాకుళం వెడుతున్నాను."

"ఎందుకు శ్రీకాకుళం?"

"అంతకంటె ప్రస్తుతం చేసేదేం లేదు గనక."

చివరకు విశ్వం వివరించాడు. వెళ్ళి విప్లవకారులతో కొంత కాలం గడుపుతాడట. (1969) ఈ వ్యవస్థలో యువకులకూ, ప్రజ్ఞా వంతులకూ అవకాశం లేదు. రాజకీయంగా, నైతికంగా, కుళ్ళి పోయిన ఈ వ్యవస్థని మార్చడం సాధ్యం కాదు. దీన్ని కూకటి వేళ్ళతో పెళ్ళ గించాలి. దీన్ని తుడిచిపెట్టాలి. మసి చెయ్యాలి. శ్రీకాకుళం మంటే

ఈ మాటన్నీ వ్యాసంగా చెప్తుంది విశ్వం ఈ ధోరణిలో ఆవేశంగా మాట్లాడాడు.

"ఇంతకూ నువ్వేం చేసావేమిటి?"

"రక్తం చిందే పోరాటం. ఈ వ్యవస్థ మూలస్తంభాలను కూల్చి వేయటం. ప్రజావిరోధుల గుండెల్లోకి తూటాలు పేల్చటం.."

"హింసవల్ల ఏమి లాభం? నాకు తెలియదు, అంటే వ్యతిరేకంగా. ఎరుగని మను ష్యులని వాళ్ళు ధనవంతులని తెలిసినంత మాత్రాన, విప్లవ సిద్ధాంతం కోసం చంపటమనేది హృదయానికి సంబంధంలేని పని, కేవలం యాంత్రికమైనది కదా, అది నిన్ను యంత్రంగా మార్చివేస్తుంది. నువ్వొక పెద్ద రోబోట్‌వైపోతావు... వ్యక్తిత్వం, స్వేచ్ఛ సిద్ధాంతాలకు బలి పెట్టాక, మిగిలేదేమీ ఉండదు..." సారథి వాదన

"నువ్వు ఎవర్ని మనుష్యులంటున్నావు? వాళ్ళు మనుష్యులు కాదు రాక్షసులు!... హృదయమంటే, అంటే వ్యక్తిగతమైన ద్వేషం, లేకుండా విప్లవం కోసం కర్తవ్యం నిర్వహించడమే సరైన ఉన్నతమార్గం... యుద్ధంలో సైనికుడు లాగే చేస్తాం. సైనికుడు ఆజ్ఞలు శిరసా వహించాలి గాని, యుద్ధ రంగంలో ఒక్కొక్కరూ సొంతంగా ఆలో చించడం ప్రారంభించ కూడదు. ఆ పరిస్థితిలో వ్యక్తిత్వం ప్రశ్నే లేదు!" అని విశ్వం సమాధానం.

"అసలిదంతా ఒక భ్రమ. ఒక ఎండమావిని చూసి పరుగెత్తడం. మీరు సాధించబోయే నూతన వ్యవస్థలో మానవ సంబంధాలు కలలుగన్నట్లే సులువుగా ఆప్యాయంగా పరివర్తిస్తాయని అను కోడం, అనుకునేంతవరకే బాగుంటున్నది గాని, అందులో సహజంగా నాకు నమ్మకం కలగడం లేదు... విప్లవంలో హుకుంలు జారీ చేసే వాళ్ళే రేపు విప్లవానంతరం ఆ అలవాటు వదులుకోలేక, తమ చెప్పు చేతల్లో ఉండేవాళ్ళని, అలాగే ఉపయోగించుకుంటూ, వాళ్ళనీ, ప్రజ లందర్నీ బానిసలుగా చూస్తారు.... అప్పుడేమవుతాయి నీ ఆశలూ, ఆశ యాలూ?"

సమాధానంగా విప్లవాత్మక మార్క్సిజమ్‌ను గురించి విశ్వం ఎంతో వాదించాడు. అలాంటి పర్యవసానం ఉండదన్నాడు. ...చివరకు ఒక్క మాట అన్నాడు. "సారీ సారథీ! భవిష్యత్తును గూర్చి, విప్లవ కాలం మనః పరిణామాన్ని గూర్చి మనం ఇప్పుడెందుకు ఆలోచించడం! ఈ నాటి పరిస్థితిలో, నాకు ధ్యేయంగా కనిపించే చెయ్యవలసిన పని మరొకటి కనిపించదు! ఏదైనా ఉంటే నువ్వు చెప్పు. చేస్తాను... ఉద్యోగం చేసి బతకమన్నావా? కట్నాలు తెచ్చి కాపురాలు చేస్తూ, నీతులు వల్లిస్తూ వ్యవస్థని వెక్కిరించుకుని, యువకుల్నీ, అమాయకుల్నీ, పేదవారిని హింసిస్తున్న రాక్షసులకై యుద్ధం ప్రకటించటం, యిప్పటికిదే కర్తవ్యం. ఇదే జీవితం, రేపటి సంగతి అక్కర లేదు భవిష్యత్తు బాగుంటుందనే ఆశతోనే ముందుకు వెళదాం. అందుకే శ్రీకాకుళం వెళ్ళ నిర్ణయం చేసుకున్నాను. అక్కడ నన్ను ఆహ్వానించే మిత్రులున్నారు......" అంటే యిక్కడ లేరనా భావం!

సారథికి అతని మనఃస్థితి అవగాహన అయింది. అతనితో స్టేషన్‌కి వెళ్ళాడు. గార్డు విజిల్ యిచ్చాడు. రైలు కదిలింది. విశ్వం కంపార్ట్‌మెంట్‌ [illegible]

రైలు ఆగిపోయింది. ప్లాట్‌ఫారమ్ మీద సంచలనం, జనం పరు గెత్తారు. గుంపు చేరారు. సారథి అటువైపు వెళ్ళాడు. ఎవరో పద్దెండేళ్ళ కుర్రాడు రైలందుకోవడానికి పరుగెత్తి రైలుకీ, ప్లాట్ ఫారమ్‌కీ మధ్య యిరుక్కుపోయాడు. బయటికి తీశారు. అతని రెండు కాళ్ళూ, విరిగి పోయాయి. రక్తపు ముద్ద అయిపోయాడు. అంతా అయిదు నిముషాల్లో. రైలు బయలుదేరింది. సారథి వెనక్కి నడిచాడు. విశ్వం మళ్ళీ కనిపించలేదు రైలు వెళ్ళిపోయింది.

తిరిగి వస్తూంటే కాళ్ళు తెగిన ఆ రక్తపు ముద్ద కళ్ళకు కట్టి నట్లుయింది. ఆ కుర్రాడు బతుకుతాడా? బతికినా కాళ్ళులేని వాని జీవితం ఎలా ఉంటుంది.? విశ్వం రైలెక్కి వెడుతూండగా అలా జరగటం శుభ సూచకంగా లేదే! అని బాధ.

* * *

సారథి మళ్ళీ ఉద్యోగంలో చేరాడు.

ఏకాంతం వదలి మనుష్యుల్లో పడ్డాడు.

క్షయ నయమైందని డాక్టరు చెప్పిన తర్వాత మానసికంగా తనలో వచ్చిన మార్పు సారథికి చికాకు కలిగిస్తోంది. ప్రొద్దుటి పూట పదింటికి ఆఫీసుకి బయలుదేరే దాకా పూర్వం లాగే వరండాలో కూర్చుని పేపరు ముందుపెట్టుకుని ఆ గుడిసెలోని స్త్రీని గమనిస్తూ ఉంటాడు. కాని సాయంత్రాలు మాత్రం ఒక్కొక్కరోజు ఆమె స్నానం చేసే వేళకు యిల్లు చేరుకోలేక పోతున్నాడు. క్షయ మూలంగా ఏకాంత వాసం చేసిన రోజుల్లో ఏర్పరచుకున్న సిద్ధాంతాల్నీ, జాగ్రత్తల్నీ అతను మరచిపోలేదు. కాని ఆఫీసుకు వెళ్ళి రావడంలో సినిమాలకు వెళ్ళ డంలో అతని మనస్సు ఉద్వేగాన్ని అనుభవిస్తూ కోర్కెలని ఆకట్టుకో లేక పోతోంది. ఈ లోకంలో కనిపించే సౌందర్య సర్వస్వాన్నీ తనలో కలుపుకోవాలనే కోర్కె, శారీరకమైన 'సెక్స్' వాంఛగా మళ్ళీ మళ్ళీ తలెత్తుతూ ఉంది. కాని క్షయతో తూట్లుపడిన ఊపిరితిత్తులూ, నీరసంతో వగర్చే నరాలూ, శరీరంయొక్క అల్పత్వం, ఆ కోర్కెని అవహాస్యంచేస్తున్నది, ఈ దేహంతో అనంతమైన సౌందర్య పిపాస తీరదు. శారీరకమైన 'సెక్స్' ఒక ఉపశాంతి మాత్రమే! నిజానికి ఉపశాంతి కూడా కాదు! ఇది తనకు తెలిసినప్పటికీ, వ్యాధి నయమై శరీరం పుంజుకోవడంవల్ల, శరీరం చేస్తున్న ఆందోళన, మృత్యు భయం లేదన్న ధీమావల్ల, ఆపుకోవడానికి వీల్లేనిదిగా ఉంటోంది.

మనిషి—అంటే మనస్సు—గొప్ప అవకాశమిది. అందుకే శ్మశాన వైరాగ్యం, ప్రసూతి వైరాగ్యం అన్నారు. ఏ తాత్త్విక దృక్పథమూ, రాజ కీయ వాదమూ, సామాజిక సిద్ధాంతమూ మనిషిని నియమించ లేవు. అవసరానికి ఉపయోగపడతాయి తప్ప. విశ్వం పరిస్థితులకూ, మనస్త త్వానికీ, విప్లవ రాజకీయాలు పనికివచ్చాయి. నిర్మలకు బహుశా శాస్త్రీయ దృక్పథమూ, స్త్రీస్వాతంత్ర్య సిద్ధాంతాలూ ఉపయోగ పడతాయి. క్షయరోగిగా తనకు సర్వమూ మానసికమే నన్న తత్వం వచ్చినట్లు... కాని తనింకా క్షయరోగినే నన్న సంగతి మరచిపోకూ డదు. మరచిపోతే ప్రమాదం.....

"అయ్యగారూ, మనకు గుడ్డలు వుతికే చాకలమనిషి లో పది [illegible] పాడుగు తున్నారుటండి.

కొత్త పెట్టెలు కొంటానికి డబ్బు పెట్టుబడి కావాలంట. ఆ మనిషయితే, నమ్మకంగా తాజా గుడ్లు యిస్తది. రెండు రోజుల్నుంచి, ఎక్కడెక్కడో తిరిగొస్తున్న. మంచివి దొరకటంలే.''

''ఎవరా మనిషి? ఎక్కడుంటుంది?''

''ఇక్కడే, మనింటి వెనకాల గుడిసెలో'' అంటూ పళ్లికిలించాడు వెంకయ్య.

''ఎవరు?'' అని మళ్లీ అడిగాడు సారథి.

ఎవరో చెప్పిన తెలిసినా, వెంకయ్య నవ్వు చిరాకు కలిగించింది.

''మీరు మేడమీద వరండాలో కూచుంటే ఆ కనిపించే గుడిసెలో వుంటాది. మీరు చూసే వుంటారు.''

''ఆ ...ఎవరావిడ? ఆమెభర్త ఏం చేస్తాడు?''

''వాడు లారీడ్రైవరు. కట్టుకున్నాడు గాదు. లేవదీసుకొచ్చిన బాపతు''

''ఏ వూరు?''

''చిలకల పూడి''

''బందరు దగ్గర చిలకల పూడేనా?''

''ఆ ఆదే! .. అయితే నేం మంచి మనిషిన్మండి! .. మరి డబ్బిస్తారా? -తనే వచ్చి అడుగుతా నంటుంది. అదే గాకుండా....ఆఫీసులో ఏదైనా స్వీపరో, వీళ్ల మనిషో, పని యిప్పిస్తే బాగర్తగా చేసుకుంటా నంటది.... మీతో వచ్చి కష్ట సుఖాలు చెప్పుకోవాలంట..''

''అలాగే... ఈ పదీ పట్టుకెళ్లి యివ్వు.''

మరుసటి రోజు రాత్రి భోజనంచేసి కూర్చున్నాడు సారథి. ముందర బల్లమీద తమలపాకులూ, వక్కపొడి, సున్నం ఉన్నాయి. వెంకయ్య ఆమెని ప్రవేశ పెట్టాడు. వంటయింట్లో పనుందని వెళ్లిపోయాడు.

తమలపాకు చేతిలోకి తీసుకుని తొడిమ గిల్లుతూ ''ఏమిటి?'' అన్నాడు సారథి.

''ఇది తీసుకోండి'' అన్నదామె.

తలెత్తి చూచాడు. పదిరూపాయల నోటు యివ్వబోతోంది.

''అవసరం లేదు. కోళ్లు కొన్నాను. డబ్బు అవసరం లేదు.'' అన్నది వివరిస్తూ.

దగ్గరగా చూస్తే ఆమె చాలా నాజూకు మనిషిగా, దూరం మంచి తను వూహించినదానికంటె ఆకర్షణీయంగా కనిపించింది. ఆమె చిరునవ్వుతో, దగ్గరగా వచ్చి నోటు తన వైపుకి చాచి నిల్చుంది.

''తమల పాకుని ఎడమచేతిలోకి మార్చుకుని, ఆ నోటు తీసుకుని పర్సులో పెట్టాడు.''

''మరి వెంకయ్యతో అలా చెప్పడ మెందుకు?''

''వెంకయ్యకు డబ్బు విషయం చెబితే గాని, యిక్కడకు తీసుకు రాడని.''

సారథి ఆమె పోరవకు ఆశ్చర్యపడి అలా చూస్తూ ఉండిపోయాడు.

ఆమె పళ్లెంలోని ఆకులకు సున్నం రాసి, చుట్టి వక్కపొడి పోసి చేతికందించింది. వ్రేళ్లు తాకాయి.

''ఏమిటలా చూస్తున్నారు? మేడమీద నుంచి ప్రొద్దస్తమానం అలా చూస్తూ కూర్చుంటే ఎవళ్లయినా ఎలా సహిస్తారు?'' అన్నదామె.

ఆమె తమలపాకు చిలకలు చుట్టుతూ, అందిస్తూ ఉంది.

''నువ్వెలా సహించావ్?'' అన్నాడు ఈ సారి ఆమెచేతిని పట్టుకుని వదల్లేదు సారథి.

''అబ్బ, వదలండి.... వెంకయ్య వస్తాడు''

''వెంకయ్యెగా యిక్కడకి ఎనుకొచ్చాడు?''

''ఇహ వస్తాను.''

''అంతలోనే? నువ్వు వచ్చిన పనేమిటో చెప్పకుండానే?''

''మీడబ్బు మీకిచ్చాను'' మిమ్మల్ని చూశాను. ఆపైన మీ దయ''

''నీ పేరేమిటి?''

''రాజమ్మ, రాజలక్ష్మి''

''అయితే రాజలక్ష్మీ, నీకేం ఉద్యోగం కావాలి? నువ్వెంత దాకా చదువుకున్నావ్?''

''అయిదో తరగతి... మీ పాదాల దగ్గర ఏ ఉద్యోగమైనా సరే... మీదాంచను'' అన్నది నవ్వుల మధ్య కొంటెగా.

''సరే, నువ్వు తెలంగాణా కూడా చూశావన్న మాట.''

''ఆ.. అన్నమాట! ఏడాది ఉన్నందోరా!'' అన్నది తెలంగాణా యాసతో.

''తాంబూలం వేసుకో రాజలక్ష్మి''

''ఏదీ, మీరివ్వండే!''

సారథి లేచాడు. వెళ్లి గదితలుపు గడియపెట్టి, ఆమెను దగ్గరకు తీసుకున్నాడు.

తర్వాత ఆమె యించుమించు రోజూ వస్తూనే వుంది. సారథి ఏమి యివ్వబోయినా, చీరెలువంటి బహుమానాలుకాని వస్తువులు కాని, ఆమె తీసుకోవడానికి నిరాకరించింది. గుడిసెలో కాపురమున్నా తనకు దారిద్ర్యం లేదన్నది. వెంకయ్యకు మాత్రం అతని జీతంగాక అదనంగా యివ్వమని ఆమె సలహా.

శారీరకమైన ''సెక్స్'' మానసికమైనఆకర్షణ స్థాయిని అందుకో లేదన్న సారథి సిద్ధాంతం కొత్త అనుభవంతో, నిరాధారమని తేలింది. మనస్సు మనస్సుగా అందుకోలేని శిఖరాగ్రాన్ని దేనినో ఈ అనుభవం అందుకుంటోంది. సారథికి యిప్పుడు సందేహాలూ, వూహలూ, రావడం లేదు. ఆమె రాకకు ఎదురు చూడడమే మనుగడకి అర్థంపరమార్థంగా ఉన్నది. నిజానికి ఈ అనుభూతి శరీరాన్ని మనస్సునీ అధిగమించిన దివ్యానుభూతిగా ఉంది....

ఒక నెల గడిచింది. సారథికి రాత్రి వూట దగ్గు వస్తోందే. రాజలక్ష్మి రాన్నప్పుడు మూడు నాలుగు రోజులు వరుసగా వెంకయ్య

నేత కబురు పెట్టిపోగాని, రావడం లేదు. వచ్చినప్పుడు, "మీ ఆరోగ్యం జాగ్రత్త. మీరు డాక్టర్ని చూశారా?" అంటున్నది.

సారథికి డాక్టరు దగ్గరకు వెళ్లడానికి మనస్కరించడం లేదు.

సారథికి మగ పిల్లవాడు పుట్టాడని టెలిగ్రాం వచ్చింది.

రాజలక్ష్మితో చెప్పాడు.

"ఇహనేం! వెళ్లిరండి... మీ ఆవిడ కూడా వచ్చేస్తుంది తొందరలోనే!"

సారథి ఆలోచిస్తున్నాడు. ఏమీ అనలేదు.

"వచ్చే నెలలో మేం కూడా వెళ్ళిపోతున్నాం" అన్నదామె.

"ఎక్కడికి?"

"మరో వూరు,"

"నువ్వు వెళ్లడం దేనికి? వెడితే అతను వెళ్లనీ, ఈ వూళ్లో మంచి ఇల్లు చూస్తాను. ఇక్కడ ఉండుగాని, నువ్వేం నాకు భారం కాదు." అన్నాడు సారథి.

"ఆమె నవ్వింది." బుగ్గలు పుణికి ముద్దు పెట్టుకుని.

"మంచివాడే! నా భర్త నన్నిలా వదలి వెళ్తాడా? నన్ను చంపేస్తాడు?"

"నీ భర్తా? నిన్ను లేవదీసుకు వచ్చాడుగా, అతనికేం అధికారం?"

"కాదు. దైవ సాక్షిగా తాళికట్టిన భర్త."

"మరి వెంకయ్య అలా చెప్పాడేం?"

"వెంకయ్యకు అలా చెబితే గాని, అర్థం కాదు! మీతో స్నేహం చేసుకోవడానికి ఎన్నిపాట్లు పడ్డా ననీ"

"మరి నీ భర్త, నువ్వు చేస్తున్న దేమిటని?"

"ఆయన లోకం చూపించిన మొగుడు, నువ్వు మనస్సుకి వచ్చిన వాడివి."

"మరి నాతో ఉండక, అతనితో వెళ్లిపోతానంటావేం?"

"అది అంతే! నలుగురూ నడిచే దోవని నడవ్వొద్దా?"

సారథి ప్రాధేయ పడ్డాడు. అలిగాడు. ఆశలు పెట్టాడు. ఆస్తి వ్రాసి ఇస్తానన్నాడు. రాజలక్ష్మి ససేమిరా అన్నది.

ఆ రాత్రి ఆమె వెళ్లి పోయాక అతనికి రక్తం వాంతి అయింది. బేసిన్‌లో ఆ ఎరుపు మీద కొళాయి త్రిప్పి, నోరు కడుక్కుని వచ్చి పడుకున్నాడు.

రాజ లక్ష్మికి కబురు చెయ్యగా, చెయ్యగా నాలుగు రోజులకి వచ్చింది. ఆమె భర్త ఆ తెల్లవారు జామున వస్తాడట. మరునాటిరోజే తను వెళ్లి పోతుందట. వచ్చేనెల దాకా ఆగదట.

సారథి ఆపిల్ పండు ముక్కలు కోస్తున్నాడు. కత్తి పదునుగా ఉంది. వేలుకోసుకున్న రక్తం చివ్వుమని, ముక్కలకు అంటింది.

"మీ రక్తం అంటిన ముక్క నేను తినాలి." అన్నది రాజ లక్ష్మి.

ఆరాత్రి అతని కౌగిట్లో మైమరచి కన్నుమూసిన క్షణంలో, కత్తి ఆమె గొంతులో గాఢంగా దిగబడింది.

సారథిని పోలీసులు పట్టుకు పోయారు.

విశ్వాన్ని పోలీసులు కాల్చేశారు.

"మృత్యోర్మా ౭మృతంగ మయ"

వ్రాత ప్రతుల లేఖన సంప్రదాయములు-పరిష్కర్తల వింతధోరణులు

శ్రీ వంతరాం రామకృష్ణారావు

తెలుగుకావ్యముల పరిష్కరణ నానాటికి తీసికట్టుగా ఉన్నదే కాని మెరుగుపడుటలేదు. దీనికి కారణములు రెండు. (1) అపరిజ్ఞానము, అనార్జవము, స్వవాదస్థిరీకరణాభినివేశము లోనగు దుర్గుణములు రక్తములో జీర్ణించిన లబ్ధప్రతిష్ఠులు పరిశోధకులుగా పరిష్కర్తలుగా [illegible]. (2) పరిష్కరణ మర్యాదలు నిర్దేశించు మూలసూత్రములు రూపొందించక పోవుట. వ్రాతప్రతుల లేఖన సంప్రదాయమును తెలిసికొని పరిష్కరణ చేయవలెనన్నది పరిష్కరణ మూలసూత్రములలో ఒకటి. దీనిని గమనింపని పరిష్కర్తల వింత ధోరణుల వల్ల కలిగిన అనర్థములను ఈ వ్యాసములో సంక్షేపముగా తెలుపుదును.

(1) పరుష సరళ వ్యత్యాసము :— పాండురంగ మాహాత్మ్యములో, "కప్పురము క్రుమ్మరించిన కనకక్రోవి"(4—8)అని వావిళ్ళ ప్రతిలో ముద్రింపబడినది. సుపరిష్కృత మని చెప్పదగిన అకాడమి ప్రతిలో కనప క్రోవి— అను పాఠముతో నిది ముద్రింపబడినది. వీనిలో, కనక క్రోవి —అన్నదే కవిపాఠమని భాగవతపాఠ పరిశోధన గ్రంథములో చర్చింప బడినది. కనుము+క్రోవి=కనవక్రోవి— అని పరిశోధకులు, అర్థము చేసికొనిరి. రెల్లుగొట్టమను నర్థము సరిపడదు గనుక, కనక క్రోవి సాధుపాఠమనిరి. అసలు విషయమేమనగా కనక అనునది పరిష్కర్తల దిద్దుబాటే కాని పాఠముకాదు.

కనప— అన్నదే ఉపలబ్ధపాఠము. లేఖన సంప్రదాయమును గుర్తింపని పరిష్కర్తలు కనపను కనకగా సవరించిరి. అదే కవిప్రయోగ మని పరిశోధకులు చిందులుతొక్కిరి. వ్రాతప్రతులలో సరళములను పరుషములుగా వ్రాయుట సంప్రదాయము. కావున, గనప క్రోవిని, కనపక్రోవిగా లేఖకులు వ్రాసిరి. గనప = పెద్ద, గనపక్రోవి—సలక్షణమైన ఆచ్ఛిక సమాసము. కాశీఖండములోని 'గనపతరి' అను పాఠమునకు కూడ ఇట్టి గతియే పట్టినది. 1953 కాశీఖండ ముద్రణములో—"కలప తతియుం బోలెన్"(1—133)అని కలదు. 1916 ముద్రణములో "ఘనవితతియుం బోలెన్" అని కలదు. గనప తరియుం బోలెన్— చిన్నయ సూరి నిఘంటు పాఠము. (చూ పొగరు—సూ. ని.) వ్రాతప్రతులలో, గనప శబ్దము కనప శబ్దముగా లిఖింపబడియుండును. కనపను ఒకపరిష్కరణలో—కలపగా మార్చినారు. మరొక పరిష్కరణలో— ఘనవితతిగా దిద్దివేసినారు. కీసిన లేదురు సలాకల—అను క్రీడాభిరామ పద్యము నందలి కీసిన— అను రూపము లేఖన సంప్రదాయము వల్ల వచ్చినదే. గీసిన—సాధువు గీయు = గీటు—ఇత్యాదుల వల్ల ఇది గకారాది పదమే కాని కకారాది పదముకాదు. పరిష్కర్తలు, కీయు—ధాతువు కల దనుకొన్నారు.

(2) శసల వ్యత్యాసము:—వ్రాతప్రతులలో, 'స'—అను అక్షరమును "శ" అని వ్రాయుట సంప్రదాయము. శామంతికా ప్రసూనవితతి (భాగ 10—796) అని భాగవతములో ముద్రించినారు. శ. ర. కర్త, సేమంతికా— పాఠముతోనే ఉదాహరించినారు. లేఖన సంప్రదాయమును గుర్తింపని భాగ. పరిశోధకులు శామంతికా అన్నది సామంతి యొక్క ప్రత్యక్షరూపమని చెప్పి తమ విజ్ఞతను చాటుకొన్నారు. భాగవతములో "సరణంబులు సేవదాల్చి [illegible]" అని వ్రాతప్రతులలో కలదు. శానా నిరత [illegible]— [illegible] పరిష్కర్తలు సంస్మరణం బుల్—ఇత్యాదిగ దిద్దివేసినారు. పరిశోధకులు, శానానిరతుల్—అన్నదే కవిపాఠమన్న అభిమానమును [illegible]. ఇట్లు, "సరణాంబుల సేవదాల్చి సెవానిరతుల్—కవిపాఠము. లేఖన సంప్రదాయము, గ్రాంథిక భాష తత్వము తెలిసినవారికి దీని యందలి సామంజస్యము బోధపడును.

(3) "హా—ంహ", వర్ణముల వ్యత్యాసము :— వ్రాతప్రతులలో హ్వా—ంహ, వర్ణములు పరస్పరము వ్రాతలో మారుచుండుట పరిపాటి. భాగవతములో — ఉదంచ, త్థరతర జింహానకు మృగతతి రంహానకున్—అని వ్రాతప్రతులలో కలదు. (భాగ 7—294) ఇటు జిహ్వానకు— అనియే కవిపాఠము. ఉచ్చారణ ననుసరించి శబ్దాలంకారమును నిర్వహించుకొనవలెను. "సహ్యాంతరముల సింహా మధ్య", (శంకర. హరి 4—62) అనుచోట ఉచ్చారణ ననుసరించి ప్రాసయతి యిట్లు నిర్వహించ బడినది. లేఖన సంప్రదాయమును గుర్తింపని పరిశోధకులు, జింహానక కవి పాఠమనిరి. జ్ఞకారము వ్రాతప్రతులలో "గ్జ" అను రీతిని వ్రాయబడును. అనగా, "అగ్జానికి మపదేశవిధి ప్రకాశము సేయున్" (శాంతి 4—255) ఇట్లుగా వ్రాయబడు నన్నమాట. అందుమాత్రాన అగ్జానికి కవిపాఠ మనరాదు. ఉచ్చారణ ననుసరించి యతిమైత్రి సమ్మత మనుకొనవలెను. ఇట్లే, జింహానకు అనుచో జిహ్వానము— అనియే గ్రహించవలెను.

(4) మధ్యస్థము —పూర్వస్వరహ్రస్వము:—దీర్ఘము పిమ్మట యకారమునకు ద్విత్వమును పూర్వస్వరమునకు హ్రస్వమును వ్రాయుట లేఖన సంప్రదాయము. 'అయ్యా కౌముకుల కౌటిల్యా' యయ్యాగము నీయునేజన్నే నాయంగా నియ్యాడ దేశ ఎచ్చెను, మియ్యంతటి వారి కొంను చేరయు గలదే"(భాగ. 9—12) అను రీతిని వ్రాతప్రతులలో కలదు. లేఖన సంప్రదాయము నెరుగని పరిశోధకులు "మియ్యంతటి" అనియే కవిప్రయోగించెనని ప్రచారించుటకు వెనుదీయలేదు. బసవ పురాణములో 'అయ్యాయుమడు నేమి యుపాయ్యాయుడు త, దియ్యాం నాముండు నజ్జైయ్య యుడంచి" అని ముద్రింప బడెను. అపశబ్దములు వాడరాదని ఉద్ఘోషించిన కవి తదియ్యా— వంటి అపశబ్దమును వాడి యుండడన్న వివేకము పరిష్కర్తలకు లేకపోయినది. భాగవతములో

వ్రాత ప్రతుల లేఖన సంప్రదాయములు— పరిష్కర్తల వింతధోరణులు

శ్రీ వంతరాం రామకృష్ణారావు

తెలుగుకావ్యముల పరిష్కరణ నానాటికి ఏసికట్టుగా ఉన్నదే కాని మెరుగుపడుటలేదు. దీనికి కారణములు రెండు. (1) అపరిజ్ఞానము, అనార్జవము, స్వవాదస్థిరీకరణాభినివేశము లోనగు దుర్గుణములు రక్తములో జీర్ణించిన లబ్ధప్రతిష్ఠులు పరిశోధకులుగా పరిష్కర్తలుగా బయలుదేరుట. (2) పరిష్కరణ మర్యాదలు నిర్దేశించు మూలసూత్రములు రూపొందించక పోవుట. వ్రాతప్రతుల లేఖన సంప్రదాయమును తెలిసికొని పరిష్కరణ చేయవలెనన్నది పరిష్కరణ మూలసూత్రములలో ఒకటి. దీనిని గమనింపని పరిష్కర్తల వింత ధోరణుల వల్ల కలిగిన అనర్థములను ఈ వ్యాసములో సంక్షేపముగా తెలుపుదును.

(1) పరుష, సరళ వ్యత్యాసము :— పాండురంగ మాహాత్మ్యములో, "కప్పురము క్రుమ్మరించిన కనకక్రోవి" (4—8) అని వావిళ్ల ప్రతిలో ముద్రింపబడినది. సుపరిష్కృత మని చెప్పదగిన అకాడమి ప్రతిలో కనవక్రోవి— అను పాఠముతో నిది ముద్రింపబడినది. వీనిలో, కనకక్రోవి —అన్నదే కవిపాఠమని భాగవతపాఠ పరిశోధన గ్రంథములో చర్చించ బడినది. కనుము+క్రోవి=కనవక్రోవి— అని పరిశోధకులు, అర్థము చేసికొనిరి. రెల్లుగొట్టమను నర్థము సరిపడదు గనుక, కనకక్రోవి సాధుపాఠమనిరి. అసల విషయమేమనగా కనక అనునది పరిష్కర్తల దిద్దుబాటే కాని పాఠముకాదు.

కనవ— అన్నదే ఉపలబ్ధపాఠము. లేఖన సంప్రదాయమును గుర్తింపని పరిష్కర్తలు కనవను కనకగా సవరించిరి. అదే కవిప్రయోగ మని పరిశోధకులు చిందులుతొక్కిరి. వ్రాతప్రతులలో సరళములను పరుషములుగా వ్రాయుట సంప్రదాయము. కావున, గనవక్రోవిని, కనవక్రోవిగా లేఖకులు వ్రాసిరి. గనవ = పెద్ద, గనవక్రోవి—సలక్షణమైన ఆచ్ఛిక సమాసము. కాశీఖండములోని 'గనవతరి' అను పాఠమునకు కూడ ఇట్టి గతియే పట్టినది. 1953 కాశీఖండ ముద్రణములో— "కలవ తతియుం బోలెన్" (1—133) అని కలదు. 1916 ముద్రణములో "ఘనవితతియుం బోలెన్" అని కలదు. గనవ తరియుం బోలెన్— చిన్నయ సూరి నిఘంటు పాఠము. (చూ. పొగరు—సూ. ని.) వ్రాతప్రతులలో, గనవ శబ్దము కనవ శబ్దముగా లిఖింపబడియుండును. కనవను ఒకపరిష్కరణలో—కలవగా మార్చినారు. మరొక పరిష్కరణలో— ఘనవితతిగా దిద్దివేసినారు. కీసిన లెదురు సలాకల— అను క్రీడాభిరామ పద్యము నందలి కీసిన— అను రూపము లేఖన సంప్రదాయము వల్ల వచ్చినదే. గీసిన—సాధువు గీయు = గీత—ఇత్యాదుల వల్ల ఇది గకారాది పదమే కాని కకారాది పదముకాదు. పరిష్కర్తలు, కీయు—ధాతువు కల దనుకొన్నారు.

(2) శ స ల వ్యత్యాసము:— వ్రాతప్రతులలో, "స"—అను అక్షరమును "శ" అని వ్రాయుట సంప్రదాయము. శామంతికా ప్రసంగ విధి (భాగ. 10—796) అని భాగవతములో ముద్రించినారు. శ. ర. కర్త, సేమంతికా— పాఠములోనే దీనిని చూపినాడు. లేఖన సంప్రదాయమును గుర్తింపని భాగ. పరిశోధకులు శామంతికా అన్నది సామంతి యొక్క భ్రష్టరూపమని చెప్పి తమ నిష్ఠలను చాటుకొన్నారు. భాగవతములో "శరణంబులు సేవదాబ్ది శాలా నిరతుల్" అని వ్రాతప్రతులలో కలదు. శాలా నిరతుల్— అను దానిని కొందరు పరిష్కర్తలు సంస్మరణంబుల్—ఇత్యాదిగా దిద్దివేసినారు. పరిశోధకులు, శాలానిరతుల్—అన్నదే కవిపాఠమన్న అపవాదమును వదలలేదు. ఇట, సరణంబులు సేవదాబ్ది సేవానిరతుల్—కవిపాఠము. లేఖన సంప్రదాయము, గ్రాంథిక భాషా తత్త్వము తెలిసినవారికి కాని యిందలి సామంజస్యము బోధపడదు.

(3) "హ—ంహ", వర్ణముల వ్యత్యాసము :— వ్రాతప్రతులలో హ—ంహ, వర్ణములు పరస్పరము వ్రాతలో మారుచుండుట పరిపాటి. భాగవతములో — ఉదంచ, త్తరతర జింహానకు సుగ్రతర రంహానకున్—అని వ్రాతప్రతులలో కలదు. (భాగ 7—294) ఇట జిహ్వానకు— అనియే కవిపాఠము. ఉచ్చారణ ననుసరించి శబ్దాలంకారమును నిర్వహించుకొనవలెను. "గహ్వరాంతరముల సింహ మధ్య", (శంకర. హరి 4—62) అనుచోట ఉచ్చారణ ననుసరించి ప్రాసయతి యిట్లే నిర్వహించ బడినది. లేఖన సంప్రదాయమును గుర్తింపని పరిశోధకులు, జింహానకు కవి పాఠమనిరి. ఙ్కారము వ్రాతప్రతులలో "గ్గ" అను రీతిని వ్రాయబడును. అనగా, "అగ్గానికి నుపదేశవిధి ప్రకాశము సేయున్" (శాంతి 4—255) అను రీతిని వ్రాయబడు నన్నమాట. అంతమాత్రాన అగ్గానికి కవిపాఠ మనరాదు. ఉచ్చారణ ననుసరించి యతిమైత్రి సమ్మతమనుకొనవలెను. ఇట్లే, జింహానకు అనుచో జిహ్వానకు— అనియే గ్రహించవలెను.

(4) యద్విత్వము —పూర్వస్వరహ్రస్వము:—దీర్ఘము విహాది యకారముతో ద్విత్వమును పూర్వస్వరమునకు హ్రస్వమును వ్రాయుట లేఖన సంప్రదాయము. 'అయ్యా కొడుకుల కొలఁదై' యియ్యానము నీయునెవ్వనే నోయుంగా నియ్యాడ చేత ఎద్భ్యాను, మియ్యుంతటి వారి కొంత పేరయు గలదే" (భాగ. 9—12) అను రీతిని వ్రాతప్రతులలో కలదు. లేఖన సంప్రదాయము నెరుగని పరిశోధకులు "మియ్యంతటి" అనియే కవిప్రయోగించెనని ప్రచారించుటకు వెనుదీయలేదు. బసవపురాణములో "అయ్యారయనాడు నేమి యమ్యాయనాడు త, దియ్య నామంబు నెవ్వియ్య యుడంచి" అని ముద్రింప బడెను. అపశబ్దములు వాడరాదని ఉద్ఘోషించిన కవి దియ్య— వంటి అపశబ్దములు వాడి యుండడన్న వివేకము పరిష్కర్తలకు లేకపోయినది. భాగవతములో

తొల్కాప్పియము

డా॥ తిమ్మావజ్ఝల కోదండరామయ్య

తమిళమునందు నేడు మనకు ఉపలబ్ధము అగుచున్న గ్రంథములలో అతి ప్రాచీనమయినది తొల్కాప్పియము. ఒక్క తమిళమునందే కాక దక్షిణ దేశభాషలయందే యిదియాద్య గ్రంథము. ఇది యొక లక్షణ గ్రంథము. తొల్కాప్పియర్ లేక తొల్కాప్పియనార్ దీనికి కర్త. తొల్కాప్పియర్ అనునది అతని అసలు నామధేయము కాదు. అతని యసలుపేరు తెలియకపోవుటచే తమిళులు అతడు రచించిన గ్రంథమునుబట్టి అతనిని తొల్కాప్పియర్ అను బిరుదనామముతో సంభావించు చున్నారు. అతని తలిదండ్రులు అతనికి 'తీర్ణధూమాగ్ని' అని పేరుపెట్టినట్లు చెప్పుదురు. ఇతని నామమును గూర్చి మరియొక యభిప్రాయము కలదు. కాప్పియర్ అనునది ఒక తెగకు పేరు ఆ తెగకు చెందిన పలువురు ప్రముఖులలో ఇతడు ఆద్యుడగుటచే అతడు తొల్కాప్పియర్ అయ్యెను. అతనిపేరు మీదుగా అతని కృతికి తొల్కాప్పియర్ అయ్యెను. అతని పేరుమీదుగా అతని కృతికి తొల్కాప్పియము అని పేరయ్యెను. ఇళంపూరణన్ అను వ్యాఖ్యాత రచించిన వ్యాఖ్యానమునకు ఇళంపూరణం అనియు, నచ్చినార్ కినియర్ అను విద్వాంసుడు రచించిన వ్యాఖ్యానమునకు నచ్చినార్ కిని యని అనియు పేర్లు వ్యవహారములోనికి వచ్చినట్లే తొల్కాప్పియర్ రచించిన గ్రంథము తొల్కాప్పియముగా వ్యవహారములోనికి వచ్చియుండునని వారి యభిప్రాయము. ఇట్లు అతనిని బట్టి గ్రంథమునకు పేరయ్యెనో, గ్రంథమును బట్టి యతనికి పేరేర్పడెనో యిదమిత్థమని నిర్ణయింప జాలము.

ఇతడు జమదగ్నివంశ్యుడనియు, అందుచే బ్రాహ్మణుడనియు కొందరి యభిప్రాయము. తొల్కాప్పియములోని కొన్ని యాధారము లను బట్టి యితడు జైనమతావలంబకుడని తెలియు చున్నది. అందలి పొరుళ్ అధికారములోని 'మరబియల్' అను నధ్యాయమున జైనమత విభాగమును అనుసరించి యతడు జీవులు, అజీవులు (ఓర్ అరివుయిర్ ఇత్యాది) అని వర్గీకరణము చేసి యుండుటయే దీనికి ఆధారము తొల్కాప్పియనార్ సతీర్థ్యుడగు పనంపారనార్ అను నొక కవీశ్వరుడు రచించిన పద్య మొకటి దీని ప్రారంభమునందు కలదు. దానికి 'శిరప్పు పాయిరం' అని పేరు. అందు 'పడిమ్మైయోన్' అని యితనిని గూర్చి ప్రస్తావింప బడి యున్నది. దానిని బట్టి కూడ అతడు జైనమతావలంబకుడనుట యూహింపదగి యున్నది. 'పడిమ్మై' అనునది జైనమతమునకు చెందిన ఒక యారాధన విధానము. 'పడిమ్మైయోన్' అనగా 'పడిమ్మై' అను జైన సమయాచారమును పాటించువాడని యర్థము. నిలంతరు తిరువీర పాండ్యన్ అనుమహారాజు సాన్నిధ్యములో నుండిన 'అదంగోట్టాశాన్' అనునతడు తొల్కాప్పియమును కూలంకషముగా పరిశీలించి, యందలి సిద్ధాంతములకు తన యామోదమును ప్రకటించెనని కూడ ఆ పాయిరము (పద్యము) తెలుపు చున్నది. అదంగోడు అనునది తిరువానాన్కూరు ప్రాంతమున నున్న యొక గ్రామము గనుక తొల్కాప్పియరు కూడ తిరువానాన్కూరు ప్రాంతమునకు చెంది యుండదగునని యూహింప బడుచున్నది. తొల్కాప్పియమునందలి (ఎళుత్తు 241, 287, 378) కొన్నిసూత్రములు నేటికిని కేరళ భాషయందు నిలిచియున్న ప్రయోగములకు సంబంధించి యుండుట యీ యూహకు కొంత ఉపబలక మగుచున్నది. పై పద్యమునందు తెలుపబడిన యీ పాండ్యరాజు ఎవరో తెలియవచ్చుట లేదు. సంగకాలపు సాహిత్యమున ఈ పదము చేరరాజపరముగాను, విష్ణుపరముగాను కూడ ప్రయుక్తమై కానవచ్చుచున్నది. అందుచే నిది యొక వ్యక్తి నామధేయము కాదనియు, కేవలము వర్ణనాత్మకమయిన ఒక విశేషణ మనియు తెలియును. ఇళంపూరణర్ అను వ్యాఖ్యాత జయమాకీర్తి అను పాండ్యరాజే అందు ప్రస్తావింపబడిన పాండ్యరాజని యభిప్రాయ పడుచున్నారు. కాని సంగకాలమున అట్టి పేరుతో ఒక పాండ్యరాజు వెలసి యుండెననుటకు ఎట్టి యాధారములును లభించుట లేదు. అగత్తియం అను వ్యాకరణ గ్రంథమునకు కర్త అని చెప్పబడు అగస్త్య మహర్షికి పండ్రెండుగురు శిష్యులు ఉండిరనియు, తొల్కాప్పియర్ వారిలో ఒకడనియు చెప్పుదురు.

ఇతని జీవితమునకు సంబంధించిన యితర విషయములవలెనే యితని కాలము కూడ వివాదగ్రస్తమై యున్నది. ఇతడు క్రీ. పూ. 1000 సం. ప్రాంతమునకు చెందినవాడని కొందరును క్రీ. పూ. 500 సం. ప్రాంతమునకు చెందినవాడని కొందరును అభిప్రాయ పడుచున్నారు. ఇతడు క్రీ. శ. అయిదవ శతాబ్ది ఉత్తరభాగమునకు చెందినవాడని కూడ ఒక వాదము కలదు. తొల్కాప్పియము ప్రారంభమునందు రచితమయిన 'శిరప్పు పాయిర' మను పద్యమున తొల్కాప్పియర్ 'ఐందిర' (ఐంద్రము) అను ఒక వ్యాకరణమును క్షుణ్ణముగా పఠించి యుండెనని తెలుపబడినది. అది పాణినికి పూర్వము వెలసిన వ్యాకరణము. పాణిని క్రీ. పూ. 4 లేక 5 శతాబ్దమునకు చెందినవాడు. అందుచే తొల్కాప్పియర్ కనీసము క్రీ. పూ అయిదవ శతాబ్దికి చెందిన వాడనియు, తొల్కాప్పియము నాటికే తమిళమున విస్తారమయిన సాహిత్యము— దానికి లక్ష్యభూతము కాదగినట్టిది— ఉండియుండుననియు, అతిప్రాచీన మయిన ఆ సాహిత్యమంతయు కాల గర్భమున కలసిపోయి యుండుననియు తమిళవిద్వాంసులు అభిప్రాయపడు చున్నారు. తొల్కాప్పియము క్రీ. పూ అయిదవ శతాబ్ది ప్రాంతమున రచితమయి యుండుననుటయే నేడు పలువురు తమిళవిద్వాంసుల అభిప్రాయము. మఱియు తొల్కాప్పియమును, సంగయుగమునందు వెలసిన తమిళసాహిత్యమును లోతుగా తరచి పరిశీలించిన విద్వాంసులు—ప్రాచీన వ్యాఖ్యాతలు కూడ నవలెనే—అది సంగయుగమునకు పూర్వకాలమునందే రచింపబడి

యుండునని యభిప్రాయపడుచున్నారు.[1] వారట్లు అభిప్రాయపడుటకు కారణము లివి:

వా (వచ్చు), తా (ఇచ్చు) అను ధాతువులు ఉత్తమ మధ్యమ పురుషములయందే నియతప్రయోగము— అట్లే శెల్ (పోవు), కొడు (ఇచ్చు) అను ధాతువులు ప్రథమపురుషమునకు మాత్రమే నియతము లగుట— వియన్ కోళ్ అక్కు ప్రథమపురుషమునందు మాత్రమే నియతముగా ప్రయుక్తమగుట— సంజ్ఞానామములకు, బిరుదనామములకు సంబంధించిన ప్రయోగ విజ్ఞానము— తాన్, పేన్ అను వానిని సంజ్ఞానామములుగా వ్యవహరించుట— ఈ మొదలగు వంతములు ఉన్నవి. సంగయుగమునాటికే భాషా వ్యవహారము నుండి తొలగిపోయి, వివాదగ్రస్తము లయినట్లు కానవచ్చును. అవి తరువాత కాలమున వ్యాకరణములో నంతర్భాగముగ గ్రంథభాగమున చేర్పబడియుండవచ్చునని యూహించుటకును వీలులేదు. ఏలయనగా సంగయుగమునకు తరువాతి కాలమున వెలసిన సాహిత్యమునందు వీని ననుసరించిన ప్రయోగములు కూడుట లేదు.

కాని ఎస్. వైయాపురిపిళ్ళె అను విద్వాంసుడు మాత్రము బహుజనాంగీకృత మయిన యీ యభిప్రాయమునకు విరుద్ధముగా తొల్కాప్పియము క్రీ. శ. అయిదవ శతాబ్ది ఉత్తరార్ధభాగమున రచిత మయిన గ్రంథముగా సంభావించుచున్నారు. వారి వాద సారాంశ మిది.

'ఇంద్రమ్' అనునది ఒక వ్యాకరణ గ్రంథము కాదు. అది ఇంద్రుడు ప్రవర్తకుడుగా చెప్పబడు ఒక వ్యాకరణ సంప్రదాయము మాత్రమే. అది పాణిని పూర్వకాలమునందుండి యుండినను— ఐంద్రమను పేరు మాత్రము పాణినికి తరువాతి కాలముననే ప్రచారమునకు వచ్చినది. పాణిని దానిని పేర్కొనలేదు. పాణినికి తరువాతి కాలమున కూడ ఐంద్రసంప్రదాయము జైనులు మొదలగువారిచే అనుసరింపబడుచునే యుండెను. క్రీ. పూ. మూడు నాలుగు శతాబ్దములకు చెందిన 'కాతంత్ర'మను వ్యాకరణము ఆ సంప్రదాయమునకు చెందినది.

తొల్కాప్పియము పెక్కు తావులలో పాణినిని అనుసరించి యుండెననుట స్పష్టము. అందు పాణినిని అనుసరించిన పట్టులు పెక్కు కానవచ్చును. పతంజలి మహాభాష్యము కూడ అందు అనుసరింపబడినది. పతంజలి సమాసములను నాలుగు విధములుగా వర్గీకరించెను. పూర్వపదార్థ ప్రధానము, ఉత్తర పదార్థ ప్రధానము, అన్య పదార్థ ప్రధానము, ఉభయ పదార్థ ప్రధానము— అని. తొల్కాప్పియము ఈ వర్గీకరణమును (సొల్ 419) అనుసరించుట మాత్రమే కాక వానిని యథాతథముగా తమిళములోనికి అనువదించి ప్రయోగించెను. వానిని తెలుపు సందర్భమున 'ఎన్బ' (అని చెప్పుదురు) అని యతడు ప్రయోగించి యుండుట కూడ అతడు వానిని పూర్వ గ్రంథముల నుండి గ్రహించి యుండెననుటను నిరూపించుచున్నది.

తొల్కాప్పియములో మనుధర్మశాస్త్రానుసరణము కూడ కొంత కానవచ్చును. దీనినిబట్టి తొల్కాప్పియము క్రీ. శ. రెండవ శతాబ్ది తరువాతి కాలమునకు చెందిన దగును. భరతుని నాట్యశాస్త్రము తొల్కాప్పియమున కామసూత్రములు, కౌటిల్యుని అర్థశాస్త్రము— అను గ్రంథముల ప్రభావము కూడ తొల్కాప్పియమునందు కాన వచ్చును. కౌటిల్యుని కాలము వివాదగ్రస్తమగుటచే అది దీని కాల నిర్ణయమునకు అంతగా తోడ్పడక పోవచ్చును. భరతుని నాట్యశాస్త్రమును అనుసరించి యందు అష్టవిధములగు రసములు, ఎనిమిది విధములగు సాత్త్వికభావములు (మెయ్‌ప్పాడు), కామసూత్రముల ననుసరించి తొల్కాప్పియము క్రీ. శ. 4 వ శతాబ్ది తరువాత కాలమునకు చెందిన దగును.

పయి చూపిన యీ కారణముల యాధారముతో తొల్కాప్పియర్ క్రీ. శ. అయిదవ శతాబ్దికి చెందియుండునని శ్రీ వైయాపురిపిళ్ళె అభిప్రాయపడుచున్నారు. క్రీ. శ. 470 లో వజ్రనంది యొక తమిళ సంఘమును స్థాపించెనని తెలియుచున్నది. బహుశః వజ్రనంది స్థాపించిన యీ సంగముయొక్క యాధ్వర్యములో ఈ గ్రంథము రచితమయి యుండవచ్చును. తొల్కాప్పియమునందు 'ఓరై' (హోర— సంస్కృతము) అను పదము ప్రయుక్తమై యున్నది. సంస్కృతములోని జ్యోతిషగ్రంథములలో తత్కర్తలు గ్రీకుభాషనుండి యీ పదమును గ్రహించి ప్రయోగించిరి. ఆ జ్యోతిష గ్రంథములు క్రీ. శ. 3 లేక 4 శతాబ్దములకు చెందిన వగుటచే— ఆ పదమును కొంత వికారముతో ప్రయోగించిన తొల్కాప్పియర్ ఆ కాలమునకు తరువాతి వాడనుట మరింత నిశ్చయ మగుచున్నది.

ఇట్లు వైయాపురిపిళ్ళె పెక్కు ఆధారములు చూపి తొల్కాప్పియమును క్రీ. శ. అయిదవ శతాబ్ది కాలములో రచితమయి యుండునని నిరూపించినను— తమ భాషా గ్రంథమునకు ప్రాచీనతా గౌరవమును కూడ సంపాదింపవలయుననెడి అభిప్రాయముతో తమిళవిద్వాంసులు పయివాదమును దేనిని సమ్మతింపక— అది క్రీ. పూ. అయిదవ శతాబ్ది ప్రాంతమున రచితమయి యుండు ననువాదమునే విశ్వసించుచున్నారు. పాణిన్యాదుల గ్రంథములలో కానవచ్చు సంవాదములు, అనుసరణములు తొల్కాప్పియము యొక్క ప్రభావఫలితము అయి యుండవచ్చుననియు— లేదా— ఆయా గ్రంథముల రచయితలకు ఆయా భావములు స్వతంత్రములుగనే యుద్బుద్ధము లయి యుండవచ్చుననియు వారి వాదము.

ఇట్లు దీనికాలము ఇదమిత్థమని నిర్ణయింపలేకున్నను ఇది అతి ప్రాచీన కాలమునకు చెందిన లక్షణ గ్రంథమనియు— అట్టి లక్షణ గ్రంథము వెలయుటకు పూర్వము ఆ భాషలో దానికి లక్ష్యభూత మయిన విస్తారమగు సాహిత్యము వెలసి యుండుట సంభావ్యమనియు మనము అంగీకరింపక తప్పదు. కాల్డ్వెల్ మహాశయుడు దీనిని గూర్చి యిట్లు తెలిపి యున్నారు.

---

1. 'Those who have made an intensive study of this work and the cankan Literature, like the old commentators, held that Tolkappiam belongs to a pre-cankam Period.'

—T. P. Meenakshi sundaram
A. History of Tamil Language p. 51

'Whatever antiquity may be attributed to Tolkappiam, it must have been preceeded by many centuries of literary culture....It lays down rules for different kinds of poetical compositions, which must have been deduced from examples furnished.'—

తొల్కాప్పియము అనునది యీ గ్రంథమునకు తరువాతి కాలమున ఏర్పడిన వ్యవహార నామము. తొల్కాప్పియర్ దానికి ఏమి పేరు పెట్టెనో తెలియదు. తొల్కాప్పియం అనగా ప్రాచీన గ్రంథ మని అర్థము. తొల్ అనగా ప్రాచీనము 'కాప్పియం' అను మాటకు రక్షకము లేక రక్షణమునకు సంబంధించినది (కాప్పు, ఇయ్యప్పడు— కాప్పు— రక్షణముగా), ఇయ్యప్పము— చేయబడినది) అని యర్థము. వ్యాకరణము యొక్క పరమార్థము భాషారక్షణమే యగుటచే కాప్పియం అనుమాటలోనే వ్యాకరణ గ్రంథము యొక్క నిజమయిన లక్ష్యము ఇమిడి యున్నదని చెప్పవచ్చును. ఇట్లు ప్రాచీనమయిన భాషారక్షక గ్రంథము అను అర్థములో ఈ గ్రంథమునకు 'తొల్కాప్పియము' అను పేరు ఏర్పడినదని తమిళ విద్వాంసులు అభిప్రాయపడుచున్నారు. కాని మరి కొందరు విద్వాంసులు, 'కావ్య'మను సంస్కృత పదమునకు 'కాప్పియం' అనునది తమిళరూపమనియు— కావ్య పద మెచట గ్రంథార్థమున ప్రయుక్త మయ్యెననియు— అందుచే ప్రాచీన గ్రంథ మనా అర్థములో అది 'తొల్కాప్పియము' అని వ్యవహార మగుచున్నదనియు అభిప్రాయ పడుచున్నారు. ఈ రెండవ వాదమే సమంజసమయినదని తోచు చున్నది. కాప్పియం అనునది సంస్కృత కావ్య పదమునకు పర్యాయ మగుటను సహింపని తమిళ విద్వాంసులు దానికి కల్పించిన యర్థమును తొలి వాదము వివరించును. మునుపు తెలిపినట్లు కవి నామమునుబట్టి యీ గ్రంథమునకు తొల్కాప్పియము అను పేరు వచ్చి యుండుట యథార్థమగునేమో యనునూహ కూడ నంతయు పరాస్త మగును.

తొల్కాప్పియము మూడు భాగములుగా రచితమయినది. అందలి భాగములకు 'అదిగారము' (అధికారము) లు అని పేరు. అందు మూడు అధికారములు కలవు అవి 1. ఎళుత్తు అధికారము. 2. సొల్ అధికారము, 3. పొరుళ్ అధికారము. ఇందలి ప్రథమభాగ మగు ఎళుత్తు అధికారము (అక్షరాధికారము Orthography) నందు ధ్వని సూత్రముల ననుసరించిన వర్ణసమామ్నాయము. సంధి విధానము మొదలగునవి శాస్త్రీయముగా ప్రదర్శింపబడినవి. ద్వితీయభాగమగు సొల్ అధికారము (శబ్దసంయోజనము, వాక్యసంయోజనము— వీనికి సంబంధించిన అధికారము— Morphology) నందు శబ్దముల సంయోజనము, వివిధములగు భాషా భాగములు, సమాసము లేర్పడు విధానము మొదలగు సంశయములు వివరింపబడినవి. సంస్కృతమునందు వలె శబ్ద రూపములనుబట్టి కాక అర్థమునుబట్టి లింగ వివక్షను తెలుపుట యందు అత్యాశ్చర్యకరమయిన విషయము. దీనినిబట్టి తొల్కాప్పియము నాటికే తమిళమునందు వ్యాకరణ సంబంధమయిన లింగము (Grammatical gender) లేదని తెలియుచున్నది. ఆధునిక భాషా శాస్త్రజ్ఞులు దీనిని శాస్త్రీయముగా రూపొందింపబడిన ఒక గొప్ప వ్యాకరణ గ్రంథముగా సంభావించు చున్నారు. అట్లు వారు దాని సంపాదనమునకు కారణమగు ఎనిమిది మొదటి రెండు అధికారములు, అవి ప్రధానముగా వ్యాకరణమునకు సంబంధించినవి. కాగా మూడవది యగు పొరుళ్ అధికారము కావ్యవస్తువునకు, సంప్రదాయమునకు సంబంధించియున్నది. ఇది యీ గ్రంథములో మిక్కిలి ప్రధానమయిన భాగము. వేలకొలది సంవత్సరముల క్రిందటి తమిళుల సంస్కృతిని, వారి జీవిత విధానమును వారి సాంఘిక సంప్రదాయములను ఇది లక్ష్యము పెట్టినట్లు వివరించుచున్నది[2]. ఇట్టి గ్రంథము వెలువడుటకు ఎక్కువ శతాబ్దములకు ముందునుండియు తమిళులు గొప్ప నాగరిక జీవితమును గడుపుచుండిరనియు, ఆ తరువాతనే అట్టి జీవితవిధానమును ప్రదర్శించు ఈ గ్రంథము రచితమయి యుండుననియు వూహింప బడుచున్నది. శ్రీ వి. ఆర్. రామచంద్ర దీక్షితర్ పొరుళ్ అధికారమును గూర్చి ఇట్లు తెలిపియున్నారు. 'This part gives us a glimpse of the political, social and religious life of the people and the importance of the work is further enhanced by several commentators of great repute.' శ్రీ టి. ఆర్. శేషయ్యంగారు అను విద్వాంసుడు తెలిపిన యీ అభిప్రాయము ఇట అనుసంధింపదగి యున్నది. 'Dravidian genius is conopicuous not merely in the sphere of language but also in that of Literature Of all these races of India the only people who had a poetical literature independent of Sanskrit are the Tamils, a typical dravidian people '

తొల్కాప్పియమునందలి ఒక్కొక్క యధికారమునందును కొన్ని అవాంతర విభాగములు (Sub—Sections) కలవు వానికి తమిళమున 'ఇయల్' అని పేరు. తెలుగున దానికి 'అధ్యాయము' అనునది సమానార్థకముగా గ్రహింపదగును. తొలి దగు ఎళుత్తు అధికారమునందు తొమ్మిది అధ్యాయములు (ఇయల్) రెండవది యగు సొల్ అధికారమునందు తొమ్మిది అధ్యాయములు (ఇయల్), మూడవది యగు పొరుళ్ అధికారమునందు తొమ్మిది అధ్యాయములు (ఇయల్) చొప్పున ఇందు మొత్తము ఇరువది యేడు అధ్యాయములు కలవు. ఎళుత్తు అధికారములోని అధ్యాయముల వివరము.

1. నూన్ మరబు (ధ్వనులు, సంజ్ఞలు, వ్యాకరణపరిభాష).
2. మొళిమరబు (వర్ణస్థాన నిర్ణయము)
3. పిఱప్పియల్ (ధ్వనుల ఉత్పత్తి)
4. పుణ రియల్ (సంధి— సామాన్య సూత్రము)
5. ఉరుబియల్ (ప్రాతిపదిక + విభక్తి)
6. తొగై మరబు (సంధినియమముల వర్గీకరణము)
7. ఉయిర్ మయంగియల్ (అచ్చు + అచ్చు / హల్లు)
8. పుళ్ళి మయంగియల్ (హల్లు + అచ్చు / హల్లు)
9. కుట్రియ లుగరప్పుణ రియల్ (అసంవృత ప్రాస్వ ఉకారము + అచ్చు / హల్లు)

---

2. It is a sociological study of the Tamil people, their age-long literary and social traditions based on geographical conditions of life.'
—J. M. Somasundaram Pillai p. 55.

సొల్ అధికారమునందలి యధ్యాయముల వివరము ఇట్లు కలదు.

1. కిళవి యాక్కం (వాక్యనిర్మాణ విధానము)
2 వేట్రుమై ఇయల్ (విభక్తి)
3 వేట్రుమై మయంగియల్ (విభక్తి వ్యతిహారము)
4 విళి మరబు (సంబోధనము)
5 పెయరియల్ (నామము)
6 వినైయియల్ (క్రియ)
7. ఇడైయియల్ (నామములను, క్రియను విశేషించు అర్థరహితములగు శబ్దములు—Non-root morphemes)
8 ఉరియియల్ (నామములకును గల విశేషణములు, క్రియా విశేషణములు—Root morphemes.)
9. ఎచ్చవియల్ (ఎచ్చిన్నములు పద ప్రకరణము)

పొరుళ్ అధికారమునందు ఈ క్రింది తొమ్మిది అధ్యాయములు కలవు.

1. అగత్తిణై ఇయల్ (శృంగారము— ప్రణయము)
2. పురత్తిణై ఇయల్ (ప్రణయేతరము— యుద్ధాదికము)
3 కళవియల్ (రహస్య ప్రణయము)
4. కర్పియల్ (వివాహానంతర వైవాహిక ప్రణయము)
5 పొరుళియల్ (వస్తువు)
6. మెయ్ పాట్టియల్ (సాత్త్వికాది భావములు)
7. ఉవమ ఇయల్ (అలంకారములు)
8 సెయ్యుళ్ ఇయల్ (ఛందస్సు, కావ్యభేదములు)
9 మరబియల్ (కావ్య ప్రయోగ సంప్రదాయము).

తొల్కాప్పియమునందలి మొదటి యధికారమున 483 సూత్రములు, రెండవ యధికారమున 460 సూత్రములు, మూడవ యధికారమున 659 సూత్రములు కలవు. ఇందలి మొత్తము సూత్రముల సంఖ్య 1598. కాని యీ సూత్రముల సంఖ్య కొన్నిటు హెచ్చు తగ్గులుగా నుండును. వివిధ వ్యాఖ్యాతలు ఇందలి యొక్క సూత్రమును రెండు మూడు సూత్రములుగా విభజించి పరిగణించుటచేతను, కొన్ని సందర్భములలో రెండు సూత్రములను ఒకే సూత్రముగా సంభావించుటచేతను ఈ సంఖ్యాభేదము పొడసూపు చున్నది. ఇందు మొత్తము 1610, 1611, 1612 సూత్రములు కలవని వ్యాఖ్యాతలు భిన్న సంఖ్యలు తెలిపిరి. ఈ సూత్రము లన్నియు ('అగవల్ ఒసై') అగవల్ అను ఒక ప్రత్యేక మయిన లయ—Rythm) కలిగిన 'ఆశిరియ' ఛందస్సులో రచితము లయినవి. మచ్చునకు అందలి రెండు సూత్రములను, వానికి నా యనువాదమును చూడుడు:

> అడియోర్ పాఙ్గనుం విన్నవలర్ పాఙ్గనుం
> కడివరై ఇలపుఱ ఎన్మనార్ పులవర్.
>
> అగత్తిణై ఇయల్.24.

పుణర్దల్ (సమాగమము), పిరిదల్ (ఎడబాటు) మొదలగునవి బానిసలకు, సేవకులకును కూడ ఉండునట్లు అభివర్ణించుట దోషము కాదని విద్వాంసులు చెప్పుదురు.

> ఎత్తిణై మరుఙ్గినుం మగడూఉ మడల్ మేల్
> పొర్పుడై నెఱిమై ఇన్మై యాన.
>
> అగత్తిణై ఇయల్. 37.

అది సౌకుమార్యమునకు దూరమగుటచే ఏ వర్ణమునకు చెందిన స్త్రీ జన మయినను తాటిమట్టలతో తయారు చేయబడిన యశ్వముపై నెక్కి తన ప్రణయమును ప్రకటించుట నిషిద్ధము.

సంగయుగమునందలి తమిళ సాహిత్యమున తాను ప్రేమించిన కన్య తన ప్రేమమును తిరస్కరించినపుడు ప్రియుడు (నాయకుడు) వాడియైన తాటిమట్టలతో తయారు చేయబడిన యశ్వముపై నెక్కి యూరేగుచు తన ప్రణయమును ప్రకటించు పద్ధతి కానవచ్చును. ఆ నాయిక చిత్రపటమును కూడ అతడు ప్రదర్శించును. అతడట్లు అధిరోహించునప్పుడు తాటిమట్ట వాడితనముచే అతని రహస్యాంగమునుండి వీర్యము వెలువడినచో అతనికి ఆ నాయికపై ప్రేమ యుండునట్లు, రక్తము వెలువడినచో ప్రేమము లేనట్లు— వూరివారు గ్రహింతురు. తనకు గల ప్రణయావేశమును నాశాశ్వాదిరోహముచే ప్రకటించి, తన్ను తిరస్కరించిన నాయిక తన్ను వరించునట్లు నిర్బంధించుటకు నాయకుడు అట్లు ప్రవర్తించును. అట్లు ప్రణయమును ప్రకటించుట పురుషులకే తగును కాని స్త్రీ జనమునకు తగదని యీ సూత్రమునందు తెలుపబడినది

తొల్కాప్పియమును అనుసరించి కావ్య వస్తువు అగం, పుఱం అని రెండు విధములుగా విభజింపబడినది. అగం అనగా శృంగారము (Esotoric). అది అహం అనుదానికి తమిళ రూపము కావచ్చును. మానవుని అంతరంగము (అహం)నకు సంబంధించిన విభాగము అగం, పుఱం అనగా అన్యోన్య ప్రణయమునకు భిన్న మయినది. యుద్ధము, వరిపాలనము, నీతి మొదలగు బాహ్య వస్తువుల వర్ణనము. పురం అనగా వెలుపటిది. బహిరంగ మయినది అని యర్థము. అది మానవుని బహిరంగ జీవిత విధానమునకు సంబంధించిన విభాగము. వీనితోపాటు పొరుళ్ అధికారమున రసము, అలంకారములు, ఛందస్సు, జాతీయములు, సామెతలు, సాహిత్య సంప్రదాయములు, కవి సమయములు మొదలగునవి విపులముగా చర్చింపబడినవి. అలంకారముల కన్నిటికిని మూలము ఉపమ. ఉపమాద్యలంకారము లన్నియు విపులముగా ఇందుకు 'ఉవమఇయల్' అను అధ్యాయమున వివరింపబడినది. 'సెయ్యుళ్ ఇయల్' అనునది ఛందస్సును గురించియు, కావ్యభేదములను గురించియు వివరించు అధ్యాయము. ప్రాచీన తమిళ సాహిత్యమునందు కానవచ్చు ఛందస్సులు దేశీయములు, స్వతంత్రములు అనుటను మనము గుర్తింపవలసి యున్నది. సంస్కృత నిరపేక్షముగా తమిళమునందు స్వతంత్రముగా వెలసిన ఛందస్సంప్రదాయము వారిది. 'సెయ్యుళ్ ఇయల్' అను నీ యధ్యాయము తొల్కాప్పియమునకు చాల ప్రాచీన కాలమునందే తమిళమున విస్తారమయిన కావ్య సాహిత్య ముండెననియు, వాని యాధారముననే తొల్కాప్పియర్ తమిళములోని వివిధ ఛందస్సు లను వివరింపగల్గెననియు వూహింపబడు చున్నది. మరబియల్ అను అధ్యాయమున సాహిత్య సంప్రదాయములు, కవిసమయములు, జాతీయములు, సామెతలు మొదలగునవి కలవు. భాషాలక్షణ గ్రంథములలో

సామెతలు, కవిసమయములు మొదలగువానికి కూడ స్థానము కలదు. గుర్తించి వానిని గూర్చి తెలుపుటకుడు చాలపెంగ ప్రయత్నము చేయబడినది. సంస్కృతమునందును, ఇతర దక్షిణ దేశ భాషలయందును రచితములయిన లక్షణ గ్రంథములలో ఇట్టి ప్రయత్నము కానరాదు. ఇది తొల్కాప్పియమునకే విలక్షణ మయినదని భావింప వచ్చును.

తొల్కాప్పియమును బట్టి ప్రాచీన కాలమున తమిళదేశము ప్రధానముగా నాలుగు భాగములుగా విభజింపబడినది. అవి 1 ముల్లై (అరణ్య ప్రాంతము) 2. కురింజి (పర్వత ప్రాంతము), 3 మరుదం (మాగాణి ప్రాంతము), 4 నెయ్దల్ (సముద్రతీర ప్రాంతము) తరువాత అయిదవదిగా పాలై (మరుభూమి ప్రాంతము) అనునది చేర్చబడినది. ఇవి యయిదును ప్రాచీన కాలమునందలి ప్రాదేశిక విభాగములు. వీనిలో ఒక్కొక్క విభాగమునకును ప్రణయములోని విశిష్ట ఘట్టములు నియతముగా ప్రత్యేకింపబడినవి. కురింజి (పర్వత ప్రాంతము) యందు పూర్వరాగము (Pre-marital love) అభివర్ణింప బడవలయును. ప్రశాంతము, పవిత్రము అయిన వివాహానంతర ప్రణయానురాగము ముల్లై (అరణ్య ప్రాంతము) యందు అభివర్ణింపదగును. పాలై (మరుభూమి) యందు విప్రలంభమును, దాని యందలి వివిధావస్థలను అభివర్ణింప వలయును. నెయ్దల్ (సముద్ర తీర ప్రాంతము) లో నాయికా నాయకుల వివాహమునకు పూర్వము పూర్వరాగ దశలో నాయకుని యెడబాటు వలన నాయికకు కలుగు విరహావస్థ, నిర్వేదము అభివర్ణింపబడవలయును. మరుదం (మాగాణి ప్రాంతము) సిరి సంపదలలో తులదూగుచు, నాగరిక జీవితమును కలిగి యుండుటచే అందు వేశ్యావృత్తి సర్వసాధారణమై యుండును. దీనిచే నాయకుడు వేశ్యా సంపర్కమును కలిగియుండుట, నాయిక అతని శీలమును, అతనికి తనపైకల ప్రేమమును శంకించుట, అతడు వేశ్యానురక్తుడయ్యెనని తెలిసినపుడు విషాదమునందుట — మొదలగు విషయములు అభివర్ణింపబడ వలయును.

వీనిలో ఒక్కొక్క ప్రాదేశిక విభాగమునకును ప్రత్యేక ప్రత్యేకముగా అధిదైవతములు, జంతువులు, పక్షులు, వృక్షములు, సంగీతము వాద్యములు, ఆహారాదికము, వృత్తులు మొదలగునవి యున్నట్లు అందు అభివర్ణింపబడినది. వీనికి 'కరుప్పొరుళ్' అని పేరు. 'కరు' అనగా గర్భము అని యర్థము. గర్భసంబంధి అని భావము. ఈ అయిదు ప్రాదేశిక విభాగములలోను ఒక్కొక్క ప్రాంతమునకు చెందిన జనుల సంస్కృతియు, జీవిత విధానమును ఈ గర్భవస్తుజాతము నుండియే పరిణామము చెందినదని వారి అభిప్రాయము. ఈ యీడు వస్తువులను ఆయా ప్రాంతము (తిణై) ల యందలి జనుల జీవిత విధానముపై ప్రభావము నెఱపి వారి యాచారములకు, అలవాట్లకు, గుణములకు ఒక వైలక్షణ్యమును కలిగించి ఆయా ప్రాంతముల ప్రత్యేక సంస్కృతులకు మూలకందము లయ్యెనని వారి సిద్ధాంతము. ఒక ప్రాదేశిక విభాగమునందలి ప్రణయమును అభివర్ణింప దలచినచో ఆ కవి దానికై ప్రత్యేకించిన ప్రణయఘట్టమునే అందు జరగినట్లుగా అభివర్ణింప వలయును. ఆ ప్రాంతమును వర్ణింపవలసి వచ్చినప్పుడు దానికై నిర్దిష్టములయిన కరుప్పొరుళ్— గర్భ వస్తుజాతమునే అతడు వర్ణింప వలసి యుండును. ఇట్లు తమిళమున కావ్య రచనము కవి భావావేశమును బట్టి కాక నిర్దిష్ట సంప్రదాయమును అనుసరించి— కృత్రిమముగ సాగుచుండెనని— ఇట్టి సాంకేతికములను బట్టియే మనకు విదిత మగుచున్నది. ఈ గ్రంథమును బట్టి యా కాలమున ప్రణయాదికము ఇందు తెలిపినట్లే సాగుచుండెనని మనము భావింపరాదు. తొల్కాప్పియర్ కవులకును, సత్యమునకును కల సంబంధమును ఒక సూత్రమునందు వివరించి యున్నాడు (అగత్తిణై 50) నాటకసంప్రదాయము, లోకసంప్రదాయము—అని వానిని అతడు రెండుగా బరచుచు తెలిపె. నాట్యధర్మము, లోకధర్మము అనువానితో ఇవి సంపాదింపు చున్నవి. తొల్కాప్పియమునకు పూర్వము ఈ 'తిణై' విభాగములను పొంది యర్థములు, లేక్షేపమును ఉండెనేమో కాని తరువాతి కాలమున వెలసిన తమిళ సాహిత్యమునందు వాని ప్రధాన మున్నట్లు కానరాదు. ప్రాచీనమయిన సంప్రదాయమును అనుసరించి, వానికి పెక్కు తావులయందు వచ్చియు, పిదప కూడ తమిళమున గొప్ప ప్రాధాన్యము లభింపక పోయెను. అయిదు విలక్షణము లయిన ఈ 'తిణై'లు తొల్కాప్పియర్ సృష్టిగా తోచును. పొరుళ్ అధికారములోని ప్రథమ సూత్రమునందు 'ఎనుతిణై ఎన్ప' (ఏడు తిణైలు అని (పెద్దలు) చెప్పుదురు) అని వచించి యుండుట యే దీనికి ఆధారము. లతడు వైదికమాదు లందరు సాగుటచే వైదికములనుండి అతడే కృత్రిమ మయిన సంకేత విధానమును గ్రహించి యుండును. నాయికానాయకుల సంకేతస్థలమైన పర్వతమునందు పిదప అరణ్య ప్రాంతము నందు కలసికొనుట, వారి యన్యోన్య ప్రణయభావావేశము, తరువాత రహస్యముగా నిర్వహింపబడిన — ఇత్యాదిగా 'కళవు' (రహస్య ప్రణయము) అను విభాగములో వివరింపబడిన పూర్వరాగ విధానమంతయు వైదికుల గోత్రసాంకర్యము వంటి ఆనందానుభవమును స్మరింపజేయుచున్నది. కనుక తొల్కాప్పియర్ అసహజములు, అరమణీయములు అయిన ఈ 'తిణై'ల సృష్టిని వైదికవులనుండి గ్రహించి యుండవచ్చుననుట సంభావ్యము.

పొరుళ్ అధికారములోని అగత్తిణై ఇయల్, పురత్తిణై ఇయల్ ఇత్యాదిగా కల తొలి అయిదు అధ్యాయములును ప్రాచీనకాలపు నందలి తమిళుల సాంఘికాచారములను కొన్నిటిని ప్రతిబింబించును. అందు మొదటి దగు అగత్తిణై, మూడవదియగు కళవియల్, నాలుగవదియగు కర్పియల్, అయిదవదియగు పొరుళియల్ అనునవి 'అగం' శాఖకు చెందినవి. రెండవదియగు పురత్తిణై ఇయల్ ప్రధానమైనది. 'పురం' శాఖకు సంబంధించినది. అగం, పురం అనువానిలో తొలుత 'అగం'ను గ్రహించి దానికి సంబంధించిన కొన్ని సామాన్యాంశములను మొదటిదగు అగత్తిణై ఇయల్ అను అధ్యాయమున తొల్కాప్పియర్ వివరించెను. ప్రాదేశికములయిన అయిదు తిణైలలో కలసి మొత్తముమీద ఏడు తిణైలు—లేక శృంగార విభాగములు కలవని తొల్కాప్పియము తెలుపుచున్నది. వానిలో మొదటిది కైక్కిళై. ఇది అప్రాప్త యౌవనయగు ఒక చిన్ని కన్నెపై ఒక మధ్య వయస్కుడైన పురుషుడు ఏకపక్షానురాగమును కలిగియుండుటకు సంబంధించినది. నాయకుడు ఒక చిన్ని బాలికపై మోహము గొని, యా మోహ ఫలముగా విపరీతమయిన మానసికవేదనకు గురియయి—తనకును ఆ కన్యారత్నమునకును సంబంధించిన మంచి చెడులను చక్కగా విచా

రించి, ఉండు అనే తప్పు అవంతయు లేదనియు—ఆకర్షణయే తాను ప్రేమమును ప్రకటించినప్పుడు బదులు పలుకక మూగదైయుండిన దనియు పలువిధ ఫలముల వ్యంగ్యముగా సరిపెట్టుకొనుచుండును ఇట్టి ఉద్వాహ యోగ్యవయస్సు లేని బాలికపై నాయకుడు ప్రేమమును ప్రకటించుకొని అది 'కైక్కిళై' అగును. ఏడవది యగు 'పెరుంతిణై' వలన ఎరుకపడు అన్య ప్రయత్నములయొక్కయు, వయస్తారతమ్యము లెక్కసేయనట్టి కామాభ్యాధిరోహణము (తాను వలచిన కన్య ఎట్టి వంచనచే నాయకుడు ఆమెయెడ తనకు కల ప్రణయ సాంద్రతను తెలియజేయుటకై కత్తియంచువలె మిక్కిలి వాడిగానున్న తాటిమట్టల గుఱ్ఱముగా చేసికొని అధిరోహించుట లపుడు నాయిక చిత్రపటమును ఆ వాహనమునకు కట్టి వూరివారందరకిని తన ప్రణయమును తెలుపుటచే ఆ నాయిక తన్ను ప్రేమింపక తప్పని పరిస్థితులు కల్పించుట)—మోహన దశను దాటిన ఈడు జోడులేని స్త్రీ పురుషుల ప్రేమము—తాను ప్రేమించిన ఒక యువతిని బలాత్కారముగా సంభోగించుట—మోహావేశముచే ఒడలు మరచి అసంబద్ధ ప్రలాపము లాడుట—ఇవి యన్నియు 'పెరుంతిణై' కి సంబంధించినవి. వానినడుమ నున్న ఐదును ప్రశస్తములయిన తిణైలను యౌవన దశలోనున్న నాయికా నాయకుల అన్యోన్యానురాగమునకు సంబంధించినవి. ఇందరి వీరి అన్యోన్యానురాగము మరల రెండు విధములుగా విభజింపబడినది. కళవు (వివాహ ప్రణయము—పూర్వరాగము), కర్పు (వివాహానంతర ప్రణయము) అని. ఇందరి మూడవ అధ్యాయము 'కళవు'ను గురించి తెలుపును. 'కర్పు' — నాలుగవ అధ్యాయమునందు వివరింపబడినది. అయిదవదియగు పొరుళియల్, ఆరవదియగు చెయ్యుళ్ ఇయల్‌లో కొంత భాగము (సుమారు 16 సూత్రములు) ప్రణయమునకు సంబంధించిన ప్రత్యేక విషయములను తెలుపును. రెండవది యగు 'పురత్తిణై ఇయల్'లో ప్రణయేతరములయిన యుద్ధాది బాహ్య విషయములకు సంబంధించిన విశేషములు విషయ విభాగ పురస్సరముగా తెలుపబడినవి.

స్త్రీ పురుషుల స్వభావములకు సంబంధించిన విషయములుకల యధ్యాయములేగాక మెయ్ప్పాట్ అధికారమున రసము, సాత్త్విక భావములు మొదలగు వానిని వివరించు నొక యధ్యాయము కలదు. దానికే 'మెయ్ప్పాట్టియల్' అని పేరు. తరువాతదియగు 'ఉవమ ఇయల్'లో అలంకారములు చర్చింపబడినవి. 'చెయ్యుళ్ ఇయల్' ఛందస్సును, కావ్య భేదములను వివరించును. కడపటిదియగు మరబు ఇయల్ సాహిత్య సంప్రదాయములను, కావ్య ప్రయోగములను తెలుపును. ఈ యధ్యాయము లన్నియు తొల్కాప్పియర్ యొక్క అసాధారణమైన ప్రజ్ఞా విశేషమును, వైదుష్యమును చాటుచున్నవి. ఛందస్సునకును, కావ్య ప్రయోగ సంప్రదాయమునకును సంబంధించిన చివరి రెండు అధ్యాయములును అద్వితీయములయిన రచనములు అని చెప్పవచ్చును. శ్రీ వైయాపురిపిళ్ళై యీ రెండు అధ్యాయములను గూర్చి తెలిపియున్న అభిప్రాయము ఇట్లు సంభావింపదగియున్నది.

'His deep knowledge of the works of the earlier grammarians, his thoroughness on the mechanistic side of Prosody and his accuracy in

ascertaining the usage of words have not been approached by any grammarian since his time.'

—History of Tamil Language, P. 71.

పొరుళ్ అధికారమునందలి 'శెయ్యుళ్ ఇయల్' అను అధ్యాయమున వివిధ కావ్య భేదములు, వాని లక్షణాదికము వివరింపబడినవి. అందు సూత్ర రచనము కూడ ఒక కృతిభేదముగా పరిగణింపబడినది. శెయ్యుళ్ అనగా కృతి అని అర్థము. అది 'శెయ్'—చేయు, రచించు అను అర్థముకల ధాతువునుండి యేర్పడినది. అందు పేర్కొనబడిన కృతి భేదములలో రెండు మిక్కిలి ప్రధానములు. పాద నియమము, ఛందో నియమము కలది. అట్టి నియమములేనిది అని సూత్రములు, గద్యము లేక వచనము. సమస్యలు పొడుపుకథలు సామెతలు, మాంత్రికుల మంత్రములు లేక చిట్కాలు, యక్ష రాక్షసుల కథలు (Fables) భంగ్యంతర కథనము, జానపదుల అభూత కల్పనలు మొదలగునవి రెండవ జాతి క్రిందికి వచ్చును. దేవతాస్తుతి, ప్రత్యక్షములు, అప్రత్యక్షములు అగు వ్యంగ్య రచనములు, హాస్య భాషణములు, పరోక్షమున విని యోక్తి, ఉపదేశము, మొదలగునవి మొదటి తెగకు చెందినవి. ఇవి యన్నియు తొల్కాప్పియములో ఎనిమిది విధములగు కృతిభేదముల క్రింద ప్రస్తావింపబడినవి. వానిలో మఱిరెండు భేదములు మిక్కిలి ప్రధానములయినవి. ఒకటి కావ్య భాషా రచనము. రెండవది వ్యావహారిక భాషా రచనము వానిలోనే ప్రఖ్యాతేతివృత్తములో రచితములయినవి. ఉత్పాద్యేతివృత్తములో రచితములయినవి అని రెండు రకములుకలవు. అవి గద్య పద్య మిశ్రితములయిన చంపూ కావ్యములు. లేదా నిర్బంధములయిన కేవల పద్య కావ్యములు అవి మరిరెండు రకములు. అందు మరికొన్ని చిత్ర కవితా భేదములు తెలుపబడినవి. అవి అనునాసికములు, హ్రస్వాచ్చులు, దీర్ఘాచ్చులు—వీనియొక్క ఉనికికి సంబంధించినవి. ఒక కావ్యము నిరనునాసికముగా రచింపబడవచ్చును దానికి నిరనునాసిక కావ్యమని పేరు. అట్లే హ్రస్వాచ్చులు, దీర్ఘాచ్చులు, ప్లుతముల ఉనికిబట్టి కూడ కృతి భేదములు కానవచ్చును. ఇంతకంటె వీనిని సంబంధించి వివరములు ఒసగుటకు వీలులేదు.

తొల్కాప్పియర్‌కు కావ్యభాషయం దుపయోగింపదగు శబ్ద జాలము విషయమున మిక్కిలి ఉదారమయిన చిత్తవృత్తి కలదని తెలియుచున్నది. కావ్యభాషయందు దేశపదములు, నానార్థ శబ్దములు సమానార్థక శబ్దములు, మాండలికములు, లేక ప్రాంతీయములు, సంస్కృత పదములు ప్రయోగింపదగును. ఇట్లు స్థూలముగ పద జాలమును గూర్చి తెలిపిన పిదప అతడు ఒక విశిష్టమయిన సూత్రమును ప్రతిపాదించెను. కాలక్రమమున భాషలో ఎప్పటికప్పుడు నూతన పదములు వ్యవహారములోనికి వచ్చుచుండును. అవి నూతనములు అయ్యె కారణమున వానిని కావ్య ప్రయోగమునకు దూరము చేయరాదని యతడు ప్రతిపాదించెను. వానిని కూడ కావ్యములందు గ్రహించి ప్రయోగింపదగునని యతడు హెచ్చరించెను. అతడు తన వ్యాకరణములో పెక్కు సంస్కృత శబ్దములను ప్రయోగించెను. సూత్రము, పటలము, పిండము, అంభోతరంగము, ఖండిక (కండిగై) అను సంస్కృత పారిభాషిక పదములకు అతడు నిర్వచనము తెలిపెను. కొన్ని సంస్కృత శబ్ద రూపములను అతడు సూత్ర రూపమున సాధించి యున్నాడు, ఉదా. ఛరణ. చిత్తిర్త్తైపలక్తై, తామరై. తామరస, విభక్తి, అసిత్తిమ్మ, సూత్రము మొదలగు కొన్ని సంస్కృత భాషా పదములను అతడు తమిళ ములోనికి అనువదించి ప్రయోగించెను.

తొల్కాప్పియము నేటి స్వరూపము గలదియు. ఒకవేళ యొక కర్తృకమే యని భావింపబడు అందలి కొన్ని యంశములు అందు తరువాతి కాలమున చేర్పబడి యుండియుండును అని వాదము కలదు. దానికి కారణము లేకపోలేదు. అందలి కొన్ని సూత్రములలో తెలుపబడిన యంశములు ఒకదానితోనొకటి పొందికలేక యుండుటయే— నియత విధానము లేకుండుట (Inconsistency) యే అందులకు కారణము. అందలి కొన్ని భాగములను ప్రాచీనము నుద్దేశముతో, అందు విస్మృతములయిన [illegible] చేర్చి దానిని సమగ్రముగా సాధించు నుద్దేశముతో తరువాతి కాలము విద్వాంసులు ఆయా భాగములను అందు చేర్చి యుండవచ్చునని ఇది సూచించుచున్నది. అట్లు కాకపోయినచో— ఒక వ్యాకరణ రచనా సంప్రదాయమును ఏర్పరచిన ఒక పండిత బృందము (Literary School) చే రచింపబడి యుండవచ్చుననియు— అందువలన [illegible] మనుట సందేహాస్పదమనియు— వారు నానా భాషా వ్యవహారమునందు ఏర్పడుచు వచ్చిన క్రమ పరిణామమును గుర్తించి దానికనుగుణముగా ఎప్పటికప్పుడు ఆయా సూత్రములను ఆ గ్రంథమునందు చేర్చి యుండవచ్చుననియు [illegible] విభిన్నములయిన అభిప్రాయములు ఉండుటకు కారణము కలదు. దీనికి నిదర్శనముగా ఒక యుదాహరణము. పొరుళ్ అధికారములోని మరపియల్ అను చివరి యధ్యాయమున 'పిళ్ళై' అను పదము [illegible] అను అర్థమున ఎప్పుడును వ్యవహారము కాదని తెలుపబడి యున్నది. దాని అందలి యగు రెండవ యధ్యాయమునందు 'పిళ్ళై' అనునది మానవ శిశువు అను అర్థమునను ప్రయుక్తము కాదగునని తెలుపబడినది. చివరి యధ్యాయము కొన్ని యంశములు, సూత్రములు పునరుక్తము లనియు— ఛందోవిచారము (శెయ్యుళ్ ఇయల్) లో ముందే తెలుపబడి యున్న 'నూల్' (గ్రంథము) అను పదమును వివరించుట అనునది ప్రయోజన రహితమయిన పునరుక్తి దోషమనియు— లేదా అవి యందు ముందే తెలుపబడిన యంశములకు వివరణాత్మకములుగా యందు ముందే తెలుపబడిన యంశములకు వివరణాత్మకములుగా రచితములయి యుండవచ్చుననియు మనము భావింపవలసి యున్నది. ఇవి తరువాతి కాలమునందు అందు చేర్చబడిన చేర్పులు లేక ప్రక్షిప్తములు అని మనము భావింపవచ్చును. కనుక తొల్కాప్పియము నందు ప్రాచీన వ్యవహారానుగుణమయిన లక్షణ మేదో, నవీన వ్యవహా

---

3. It consists perhaps of many layers, some of which may be later day developments."

—A History of Tamil Literature. P. 17.

4. 'Tolkappiam itself was the work of grammatical school developing its ideas from time to time rather than that of an individual author.'

—A. History of Tamil Language, p. 52.

తాను గుణపడియున లక్షణ మేదో గుర్తించి పరిశీలించుట మనకు కర్తవ్యమై యున్నది. ఇటువంటి తొల్కాప్పియమునందలి అత్యధికభాగము పూర్వసంగయుగమునకు చెందినదని మనము ఎంచుటకు తగును. తొల్కాప్పియమునందు కానవచ్చు విషయము, అతి ప్రాచీనములగు బ్రాహ్మణములందు కానవచ్చు విషయము వ్యత్యాసమెంచగ కానరాదు.

తొల్కాప్పియమునకు తరువాతి కాలమున పెక్కు వ్యాఖ్యానములు రచింపబడినవి. వానిలో ఇళంపూరణర్ (క్రీ. శ. 12 శతాబ్దము) రచించిన వ్యాఖ్యానము ప్రాచీనము, ప్రామాణికము. ఇది యతని పేరు మీదుగానే 'ఇళంపూరణం' అని వ్యవహరింపబడుచున్నది. ఇతడు మూడు అధికారములకును వ్యాఖ్యానము రచించెను. సేనావరయర్ (క్రీ. శ. 15 వ శతాబ్దము) ఇందలి 'సొల్' అధికారమునకు మాత్రమే ఒక వ్యాఖ్యానమును రచించెను. దానికి 'సేనావరైయం' అని పేరు. నచ్చినార్ కినియర్ (క్రీ. శ. 16 వ శతాబ్దము) అనునతని వ్యాఖ్యానము మరియొక ముఖ్యమైనది. ఇదియు ఇళంపూరణం వలెనె అన్ని యధికారములందును వెలువడిన వ్యాఖ్యానము. దానికి 'నచ్చినార్కినియం' అని పేరు. ఇవిగాక పేరాశిరియర్, కల్లాడర్, దైవచ్చిలైయార్ అనువారు రచించిన వ్యాఖ్యానములు కూడ వెలసి కలవు. ఇవి యాయా అధికారములయందలి వివిధ వ్యాకరణాంశములకు వ్యాఖ్యాన రూపమున చక్కని వివరణములను ప్రదర్శించుట మాత్రమే కాక తమ తమ కాలములందు వచ్చినను అట్టి కొత్త నూతన రచనములుగా కూడ పరిగణింపదగి యున్నవి. ఆధునిక కాలమున కూడ దీనికి వ్యాఖ్యానములు, వివరణములు, దానిని ఆధారము చేసికొని రచింపబడిన రచనలు పెక్కు వెలువడినవి. ఇట్లు దీనికి వివిధ కాలములందు పెక్కు వ్యాఖ్యానములు రచింపబడుట కూడ ఇందలి విషయ కాఠిన్యమును, దురవగాహతను, వ్యాఖ్యానాపేక్షితత్వమును తెలియజేయుచున్నది.[5]

ఆధారములు:

1. తొల్కాప్పియం— (ఆంధ్రానువాద సహితము)
పి. యస్. సుబ్రహ్మణ్యశాస్త్రి.

2. A History of Tamil Literature:
— డా. టి. పి. మీనాక్షి సుందరం.

3. A History of Tamil Language:
— డా. టి. పి. మీనాక్షిసుందరం.

4. A History of Tamil Language and Literature:
— యస్. వైయాపురి పిళ్లై.

5. A History of Tamal Literature:
— జె. యం. సోమసుందరం పిళ్లై.

6. దక్షిణ దేశ భాషా సాహిత్యములు:
— ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, హైదరాబాదు.

7. proceedings of the Tamil Seminar conference at Kaulalampur. Part 1

8. Tolkappiar's Theory of Linguistic Description: (Paper) G. Vijaya Venugopal.

9. Problems of Homonymy and Sandhi Rules in Tolkappiam' (Paper) G. Vijaya-Venugopal.

10. తొల్కాప్పియము—పొరుళ్ అధికారము (ఆంధ్రానువాదము):
— డా. తిమ్మావజ్ఝల కోదండరామయ్య.
(అముద్రితము).

11. దక్షిణదేశ భాషా సాహిత్యములు—తులనాత్మక పరిశీలనము:
(అముద్రితము).
— డా. తిమ్మావజ్ఝల కోదండరామయ్య.

---

5. ఈ వ్యాసరచనమునందు నాకు మిక్కిలి తోడ్పడిన శ్రీ జి. విజయవేణుగోపాల్ గారికి నా కృతజ్ఞతలు.

నాటకములు — ప్రదర్శనార్హత

శ్రీ నోరి నరసింహశాస్త్రి

1

నాటకములు ప్రధానముగా ప్రదర్శనార్హములు కావలెనను భావము నేటి కాలమున సర్వసాధారణముగా సాహిత్య సమీక్షకులందుతో జనసామాన్యమందును వ్యాపించి ఉన్నది. మన ప్రాచీనాలంకారికులు కూడా కావ్యములను దృశ్యములనీ, శ్రవ్యములనీ విభజించినందున వారికి గూడ అట్టి భావమే ఉండెనని తలంచుటకు అవకాశమున్నది. సంస్కృత నాటక ప్రస్తావనలలో ఆ నాటకము ఏదో ఒక ఉత్సవ సందర్భములో ప్రదర్శింపబడుచున్నట్లు ప్రత్యక్ష వాక్యములు కూడా కానవస్తున్నది.

పాశ్చాత్య దేశాలలో నాటక నిర్మాణానికి ఆద్యులు గ్రీకులు. వారి ట్రాజెడీలు గాని, కామెడీలుగాని దేవతోత్సవాలలో ప్రదర్శించడానికి ఉద్దిష్టమైనవే. తర్వాత రోములో లాటిను భాషలోనూ, ఫ్రాన్సు, ఇంగ్లండు, స్పెయిను, ఇటలీ, జర్మనీ మొదలైన దేశాలలో వారి వారి భాషలలోను గ్రీకు నాటకాల ఒరవడిలో కొన్నీ, స్వతంత్రముగా కొన్నీ నాటకాలు పుట్టినవి. ట్రాజెడీలు కామెడీలేకాక, మిస్టరీలు, మొరాలిటీలు, మాస్కులు, ఒపేరాలు, బాలేలు, కాబినెటుప్లేలు మొదలైన ఎన్నో రూపక ప్రక్రియలు అవతరించినవి.

మన దేశంలో కూడా సంస్కృత లాక్షణికులు రూపకాలను ప్రధానంగా దశ విధాలుగా విభజించినా, ఉప రూపకాలు ఎన్నెన్నో పుట్టినవి. సంస్కృత లక్షణకర్తలు చెప్పనివి ఆంధ్రదేశంలో యక్షగానాలు, వీధి నాటకాలు, కలాపాలు ఇత్యాదుల వలెనే ఇతర రాష్ట్రాలలోనూ రకరకాల రూపకాలు వెలసినవి.

శాస్త్రీయంగా నాటక శబ్దము దశ రూపకాలలో ఒకానొక శాఖకే నిర్దిష్టమైనదైనా, నేటి వ్యవహారాన్నిబట్టి అన్ని దృశ్యకావ్యాలకూ అన్వయించే విపులార్థంలో ఈ సమాలోచన ఉపక్రమింపబడుచున్నది.

ఆలంకారికులు శ్రవ్యములనీ, దృశ్యములనీ కావ్యాలను విభజన చేసినప్పటికి, గ్రంథాలు అచ్చు వేయడము తెలియదనడము స్పష్టమే కాని, అసలు వ్రాత అనేదైనా పుట్టినదో లేదో కూడా సందేహాస్పదమే. మన దేశంలో వేద వేదాంగాలే కాక, ఇతిహాస పురాణాలు కూడా ప్రథమ దశలో లిఖితములైనట్లు తోచదు. వాల్మీకి రామాయణము రచించి కుశలవులచేత అధ్యయనము చేయించినాడు. అది 'పాఠ్యే గేయేచ మధురం' అన్నదానిలో 'పాఠ్యే' అంటే పఠించినప్పుడు అనే అర్థమే కాని చదివినప్పుడు అనికాదు. సంగీతయుక్తంగా పాడడమూ, సంగీతము లేకుండా వినిపించడమూ మాత్రమే 'గేయే పాఠ్యే' అనడంలో అభిప్రాయ మనడానికి సందేహంలేదు. 'శ్రవ్యకావ్యము' అనడములోనే కావ్యము వినిపింపబడుతున్నదని స్పష్టపడుతున్నది.

మహాభారతము వ్యాసుడు వడి వడిగా చెప్పుతూవుంటే గణపతి వ్రాస్తూ ఉండేవాడని నేటి భారతావతారికలలో కనబడుతున్నది, సంస్కృత భారతము మొదలు భాషాంతరీకరణము చేసింది నన్నయ. ఆయన ఈ విషయము చెప్పలేదు. కనుక ఆ భాగము నన్నయకంటె అర్వాచీనకాలంలో ప్రక్షిప్తము చేయబడినదని ఊహించవచ్చును.

మా చిన్నతనములోనే నాలుగైదు పదుల సంవత్సరాల క్రిందటి వరకూ బ్రాహ్మణ సువాసినులు పూర్వ్యాచారంగా రామాయణ భారత కథలూ, ఇతర కథలూ కేవలం కంఠస్థమైనవి చెప్పుకోవడమూ, చెప్పడమూ ప్రచురమైనవి. వాళ్లు నిరక్షరాస్యులు కాకపోయినా చదవడమూ, వ్రాయడమూ రానివారు ఇప్పటికీ ఆంధ్రదేశంలో ఈ అభ్యాసము అన్ని కులాలలో మారుమూల పల్లెలలోనూ నేటికి ఉన్నదనే చెప్పవచ్చును. హరికథలు, చాలా భాగము చెప్పదగిన పద్యాలు ఇంకా ప్రచారమవుతున్నవే.

అచ్చువల్ల పుస్తక ప్రచురణము విస్తారముగా వ్యాప్తి చెందిన తర్వాత శ్రవ్య కావ్య రస గ్రహణంలో చెప్పదగిన మార్పు వచ్చినది. మన కవులు నేటికీ కావ్య పఠనాలూ, అష్టావధానాలూ చేస్తున్నారు. పద్యాభిమానులు ఉన్నవారు వందలూ వేలూ గుమిగూడి వచ్చి వింటున్నారు, ఆనందిస్తున్నారు. కాని ఈ ఆదరణకు విశ్లేషణం చేసిచూస్తే సభాముఖంలో చదివి వినిపిస్తున్న కావ్యాలు సర్వసాధారణంగా లభ్యము కాకపోయినా లేక ప్రాచుర్యాన్ని చెందినకావ్యాలే కాని ఉత్తమ కావ్యాలుకావు. ఎట్టివైనా అటువంటి కావ్యాలు కూడా సభాకర్షణం చేయ గలుగుతున్నవంటే దానికి కారణము, ఆ చదివేవారి కంఠ మాధుర్యమో, విచిత్రమైన పఠనమో అవుతుందికాని దాని ఉత్తమ కావ్యగుణముకాదు.

మా మిత్రులు స్వర్గీయ బోడేపూడి వెంకటరావుగారితో నాకు పరిచయమైన కొత్త రోజులలో ఆయన అనుభవ మొకటి చెప్పినది జ్ఞప్తికి వస్తున్నది. ఒకానొక ప్రసిద్ధ కవి నరసరావుపేట సంబంధించిన అనుభవమిది. "బానట్లలో వారి కావ్య పఠనము విని అద్భుతమని పించి గ్రంథముకొని ఇంటివద్ద శాంతముగా చదువుకొన్నాను. చూడగా అందులో రుచే కనపించలేదు—మరి ఇది మోసముకాదుటండీ?" వారెంతో బాధతో ఆ ప్రశ్న వేశారు నన్ను.

నేటి పరిస్థితులలో మన చెవులు శ్రవ్య కావ్యాల సూక్ష్మాంశాలు గ్రహించే శక్తి చాలా భాగము కోల్పోయినవి. శాంతంగా ఏకాంతంగా మనము మనస్సులోనో బిగ్గరగానో చదువుకున్నప్పుడేకాని ఉత్తమ కావ్యానుభవము పొందలేక పోతున్నాము. ఇది శ్రీ వెంకట్రావుగారి అనుభవమేకాదు, ఎందరో సహృదయుల అనుభవము కూడా అదే! అంత మాత్రముచేత పూర్వులు శ్రవ్య కావ్యాలన్నవాటిని పరిభాష మార్చి చదువుకొనే కావ్యాలు అని వ్యవహరింపవలసిన అవసరము ఉన్నదను కోను. మాబోంట్లు ఒకవేళ మార్చమని సూచించినా లోక వ్యవహారము ఇంకా అవలంబించే స్థితికి రాలేదు.

2

ఇప్పుడిక నాటకాల—దృశ్య కావ్యాల విషయము చూతాము. దృశ్య కావ్యమంటే దృశ్యమైన—చూడదగిన వస్తువు. కావ్యము విశ్వము. దృశ్యము [illegible] విశేషణములో దానికి ప్రాధాన్య మివ్వవలెనని పెద్దలు [illegible] విశేషానికే ప్రాధాన్యమున్నదని అంగీకరిద్దాము. [illegible] కావ్యమైతే దానికి దృశ్యత్వమున్నది లేనిదీ విచారణ చేసేది! [illegible] వాడు మంచివాడా చెడ్డవాడా పిల్లవాడా [illegible]—అందగాడా వికారుడా—విచారణ చేసేది!

ఇది దృశ్యత్వమంటే [illegible] ఈ కాలములో నాటక [illegible] విమర్శలో వాడుతున్నాము. ఈ రెండు [illegible] నాటకాల [illegible] ప్రదర్శన యోగ్యత [illegible] దృశ్యత్వము [illegible] ప్రదర్శన యోగ్యత—సమానార్థకాలా? [illegible] అనే భ్రాంతి కలుగుతుంది కాని [illegible] సమానార్థకాలు కావడానికి పెద్ద విచారణ అవసరం లేదు [illegible] ప్రదర్శన యోగ్యతను గూర్చి కొంత లోతుగా ఆలోచిదాము.

కవి నాటకము వ్రాసినాడు. దానిని ప్రదర్శించడానికి ప్రదర్శకుడు గ్రహించినాడు. నాటక భాగాలు నోటితో చెప్పి భావ ప్రదర్శన చేసే నటులను ఎవరు ఎన్నుకుంటారు? నాటకము ప్రదర్శించడానికి తగిన రంగస్థలము రంగులూ, దుస్తులూ మొదలైన ఆహార్యాదులు సమకూర్చుకుంటాడు. ఇందరికీ కవితో సహకరించవలసినది ప్రదర్శకుడు, నటులు [illegible]! ఇవన్నీ యోగ్యంగా సమకూర్చుకున్నా, చివరికి నాటకము రక్తికట్టినదీ లేనిదీ నిర్ణయించేది ప్రేక్షకులు, సామాజికులు! దృశ్య కావ్యానికి కర్త కవి ఒక్కడే కానా, దాని ప్రదర్శనము విజయవంతము కావడానికి, రక్తికట్టడానికి, ప్రదర్శకుడు, పాత్రధారులు, రంగస్థలము (ఆహార్యము), ప్రేక్షకులు—అందరి సహకారమూ కావలె. ఈ నాలుగింటిలో ఏది లోపము చేసినా నాటకము రక్తికట్టదు. ప్రదర్శకుడు అనుభవమున్నవాడే కదా! అతడు ప్రదర్శనార్హమని ఎన్నుకున్న నాటకమే ప్రదర్శనములో విఫలము కావడము కద్దు. శ్రీ విశ్వనాథ వేనరాజ నాటకము చెన్నపట్టణములో పెద్ద పెట్టున ప్రదర్శనములో విఫలమైనది. అంతమాత్రముచేత అది ప్రదర్శన యోగ్యతలేని దనవలసినదేనా?

మరి ఒకే ప్రదర్శకుడు అదే నట బృందముతో ఆహార్యాదులతో ఒక పట్టణములో ప్రదర్శించి విఫలము కావడమూ, మరియొక పట్టణములో విజయవంతము కావడమూ ఉన్నది. ఒక్కచోటనే ఒక కాలములో విఫలమై మరియొక కాలములో విజయవంతము కావడమూ ఉన్నది. వేనరాజ నాటక ప్రదర్శనము మదరాసులో విఫలము కావడానికి ముఖ్యంగా రెండు కారణాలు చెబుతారు. అందులో ఒకటి వైదిక ధర్మ శత్రువైన వేనరాజ పరాజయము నాటక వస్తువు కావడమూ, మదరాసు ప్రేక్షకులకు అది రుచించకపోవడమూ. రెండవది వేనరాజ పాత్రధారి ఆకాలపు ఆచారానికి విరుద్ధంగా అంగీలు లేకుండా రంగ ప్రవేశము చేయుడము. ఆ పాత్ర వేషము చూడగానే నాటక ప్రదర్శనము ఆపివేయవలసిన అవస్థ వచ్చినదట! ఈ రెండు కారణాలే నిజమయితే 'వేనరాజ' ప్రదర్శన యోగ్యము కాదనవలసినదేనా?

శ్రీ మాధవపెద్ది వెంకటరామయ్య అంగీలు లేకుండా దుర్యోధన పాత్ర, దేవేంద్ర పాత్ర ఇత్యాదులు ధరించి అనేక రంగాలలో నటించి మెప్పించడము ఎరుగుదుము. ఆ వేనరాజ పాత్రధారణలో ఆ నటుడు శ్రీ మాధవపెద్దివలె పొందగా గాక ఏదో వికారముగా తోచి ఉండవలె

ఈ వస్తువునందు సామాజికులకున్న అయిష్టమే సంగతి. సరిగ్గా నాట్యవేదములో భరతుడు ప్రదర్శించిన ప్రథమ నాటక ప్రయోగానికే ఈ గతి పట్టినట్లు వర్ణింపబడ్డది.

ఇంద్రధ్వజ మహము సందర్భములో దేవ దానవుల సమక్షములో మహేంద్ర విజయము భరతుడు ప్రదర్శించెను అది చూచి విరూపాక్షాది దానవులు తమ్మది పరిభవించుచున్నదని గ్రహించి విఘ్నము కావించి నాట్య ప్రయోగము సాగనీయకుండచేసి సభనుండి వెడలిపోయిరి ఇంద్రుడు విఘ్న పరిహారమునకు జర్జరము ప్రయోగించెను ఇంతలో బ్రహ్మ సామ వచనములతో విరూపాక్షాది దైత్యులను ఇట్లనునయించెను

"మీకు కోప విషాదములు వలదు. మీరు భ్రాంతిపడినారు. నాట్యవేదము శుభమశుభము వికల్పించునే గాని దేశ కాల పాత్రల ననుసరించదు. మీ యనుభావనముకాని దేవుల యనుభావనముకాని నాట్యమున నుండదు. "త్రైలోక్య భావానుకీర్తనం నాట్యం" అందరి యవస్థానుకరణమే నాట్యము. దేవాసుర భావముల కిది యతీతము. నాట్యమున నియతి లోకానుకార ముండదు. ద్రష్టపాక్షిక దృష్టికలవాడయినచో రసాస్వాదనము కలుగనే కలుగదు."[1]

మదరాసులో వేనరాజ నాటక ప్రదర్శనము చూచి లేచిపోయిన వారు సరిగా భరతుని ప్రథమ నాటక ప్రదర్శనము చూచిన విరూపాక్షాదులు చేసినపనే చేసినట్లు తోస్తుంది. భేదమేమంటే జర్జర ప్రయోగముచేసే మహేంద్రుడుకాని అందరికీ నచ్చజెప్పగల బ్రహ్మగాని ప్రేక్షకులలో లేకపోయినారు. భరతుడు ప్రదర్శించిన ప్రథమ నాటకమే ప్రదర్శనయోగ్యము కాదనలేముకదా!

ఈ శతాబ్దములోనే జరిగిన మరొకటి ప్రస్తావిస్తాము.మారిస్ మీటర్లింక్ అనే జగత్ప్రసిద్ధ నాటకకర్త బెల్జియమ్, ఫ్రెంచి భాషలో అనేక నాటకాలు వ్రాసినాడు. వాటిలో 'బ్లూబర్డ్' అనే నాటక మొకటి. అందులోని పాత్రలు పిల్లవాడు, పిల్ల, దీపము, పుస్తకము, రొట్టె! వాళ్ళు బ్లూబర్డ్ కోసము అన్వేషిస్తూ పోవడము నాటక వస్తువు. బ్లూబర్డ్ పాశ్చాత్య పరిభాషలో జీవుని నిత్య స్వరూపానికి ప్రతీక అనవచ్చు. మన పరిభాషలో ఆత్మ పదార్థమనవచ్చు! అది ప్రదర్శనయోగ్యమా అనే మీమాంస వచ్చినది. సహృదయుల హృదయాలను నాటకము నిశ్చయంగా గాఢంగా ఆకట్టినది. యూరపులో ప్రదర్శకులంతా ప్రయోగ సాధ్యముకాదని వదలివేశారు. తుదకు ఒక ప్రదర్శకుడు సాహసించి, కొన్ని మిలియన్ల ఫ్రాంకులు ఖర్చుపెట్టి ప్రదర్శించినాడు.[2] అద్భుతంగా విజయవంతమైనది. ఈ ఒక్క ఉదా

(1) శ్రీ జమ్మలమడక మాధవ రామశర్మ "నాట్యవేదము" నుండి.

(2) ఈ నాటకము ఆంగ్లానువాదము బహు పర్యాయాలు చదివి ఆనందించవలసినదిగాని ప్రయోక్తలకు మరపు తగిలినది.

ప్రాణము చాలును. ఏ నాటకమైనా ప్రయోగ యోగ్యమో కాదో నిర్ణయించడము అసాధ్యమని భావించడానికి.

మనకు మరొక్క ఉదాహరణము కూడా ప్రస్తావిస్తాను. రవీంద్రుని నాటకాలు ఉన్నవి. ఆయన ఎంత గొప్ప కవియో అంత గొప్ప కథకుడూ, నాటకకర్త కూడాను. ఆయన నాటకాలు ఆయన దర్శకత్వాననే, స్వయముగా తానే పాత్రధారణ చేసి కూడా, శాంతినికేతనములోను, ఇతర చోట్లను పరిమిత ప్రేక్షకుల సమక్షములో ప్రదర్శించి రక్తి కట్టించినాడు. ఆయనయందు గల భక్తి ప్రపత్తులచేత అప్పుడప్పుడు వ్యాపార రంగస్థలాలమీద కూడా ప్రదర్శిస్తూ వచ్చారు. 'చిరకుమార సభ, శేషరక్ష లాంటి కొన్ని నాటకాలు తాత్కాలికంగ మాత్రమే ప్రేక్షకుల ఆదరానికి పాత్రమయినాయి. అయినా వ్యాపార రంగస్థలాల నాటక ప్రయోగ పద్ధతికి రవీంద్ర నాటకాలకూ యెప్పుడూ పొత్తు కలియలేదనే చెప్పాలి. యెందుకని? బహుశా ప్రేక్షకులు అలవాటు పడలేదేమో!'' అన్నారు శ్రీ ప్రమథనాథ విశి తమ 'రవీంద్ర నాటకాల సంక్షిప్త సమీక్ష'లో.

ఇదే మరొక కోణంనుంచి కూడా విచారణ చేతాము.

గ్రీసుదేశంలో ఏథెన్సు నగరంలో ట్రాజెడీ ప్రదర్శనల పోటీలు బి. సి. 534 లో ప్రారంభమైనవి. అవి ఆరుబైల పది పదిహేనువేల మంది ప్రేక్షకుల ఎదుట దేవతోత్సవాలలో ప్రదర్శింపబడేవి. నాగర కులేగాక, ఇతరులూ బానిసలూ కూడా ఖర్చు లేకుండా వచ్చి చూడ వచ్చును. ఆ నాటకాలలో ముగ్గురు వ్రాసిన నాటకాలలో కొన్నిమాత్రమే మనకిప్పుడు ఉపలభ్యమవుతున్నవి. వాటిలో ఎక్కువ భాగము పోటీలలో నెగ్గినవే. వారిలో మొదటివాడు ఆస్కైలసు (బి. సి. 525—456). రెండవవాడు సాఫోక్లీసు (బి. సి. 496—409). వారిలో మూడవ వాని ట్రాజెడీలను అరిస్టోఫేన్సు అనే కామెడీకర్త (బి. సి. 450—385) తన నాటకాలలో విపరీతముగా హేళన చేసినాడు. అటువంటి అరిస్టోఫేన్సు కూడా సాఫోక్లీసుమీద కొంత గౌరవమూ, ఆస్కైలసుమీద భక్తి తాత్పర్యాలూ ప్రదర్శించినాడు.

ఆ ముగ్గురు ట్రాజెడీకర్తలలో మొదటివాడు నాకు కూడా ఎక్కువ అభిమానపాత్రుడు. పాత్రల సంఖ్య పెంచడములోను ఇతి వృత్త గ్రహణములోనూ రెండవవారు మూడవవారూ నాటకాన్ని నేటి కాలానికి ఎక్కువ సన్నిహితము చేసినారనడము నిస్సందేహము కాని వా రిద్దరూ ఆస్కైలసు కవితాస్థాయిని అందుకోలేదని తోస్తుంది. వారి ద్దరేకాదు పాశ్చాత్య నాటక కర్తలలో నేటివరకూ చాలామంది అందుకో లేదనడము అతి యోక్తి కాదు. హ్యాకీ అనే ఆంగ్లానువాదకుడు వానిని లిరికల్ డ్రామాస్ (Lyrical Dramas) అని పేర్కొన్నారు.

అటువంటి ఆస్కైలసు నాటకాలు, ఆథెన్సు జన సామాన్యము పది పదిహేను వేలమంది, ఇప్పటికి 2,500 ల సంవత్సరాల క్రిందట ప్రదర్శన చూచి ఆనందించిన మహా నాటకాలు, నేటికీ జగద్విమర్శకాగ్రగణ్యులచేత ఉత్తమశ్రేణి నాటకాలుగ ప్రశంస పొందుతున్న దృశ్య కావ్యాలు నేటి కాలము మన దేశములోనేకాదు, పాశ్చాత్య దేశాలలో ఏ దేశంలోనైనాసరే ప్రదర్శిస్తే, జన సామాన్యము పది నిమిషాలు కూడా ఓపికగా భరించలేరు. నేడు మనము విద్యావంతులమనుకొనే సంస్కారులు కూడా భరించలేరేమో. కేవల [illegible] ఆ నాటకాల విలువ తగ్గుతుందా?

బి. సి. కి వెళ్ళక్కరలేదు. షేక్స్పియరు నాటకాలు పుట్టి 400 సంవత్సరాలింకా నిండలేదు. ఆయన అద్వితీయ నాటకకర్త అని పాశ్చాత్య విమర్శకుల నిర్ణయము. ఆయన నాటకాలమీదనే ఇంకా పూర్తిగా నాలుగు శతాబ్దాలు దాటకముందే సామాజికులకు అభిమానాభావమూ ఉన్నవి, పోతూవున్నవి, మళ్లీ వస్తూవున్నవి. ఎన్నడూ అవి గ్రీకునాటక వర్తమాన నాటకాలవలె టిక్కెట్టుకొని ఒకేమారు పదిహేనువేల జనసమూ హాన్ని ఆకట్ట లేదు.

అంతదూరము పోనక్కరలేదు. ఇప్పటికి 50 సం. ల క్రిందటి వరకూ వీధులలో ఆరు బయల ప్రదర్శింపబడుతూ జనాదరము పొందుతూ వచ్చిన కూచిపూడివారి నాటకాలు, గొల్ల భాగవతు లవి—ఇంకా ఇతర భాగవతులవీ నాటకాలు ఉన్నవి. కూచిపూడివారు పద్ధతుల కాలానుగుణంగా కొంత మార్పు చేసుకొని పట్టణవాసులను ఆకర్షించగలుగుతున్నారు ఇప్పటికి కొంతవరకు. కాని మిగిలినవారు నేడు మారుమూలపల్లెలలోనే తప్ప నగరవాసులను ఆకర్షించ లేకున్నారు. వాటికన్నిటికి ప్రదర్శనార్హత ఉన్నదనవలెనా, లేదనవలెనా?

కాళిదాసు నాటకత్రయమున్నది. వాటిలో శాకుంతలముమాత్రము (ఆంధ్రానువాదము) ఇప్పటికి 40 ఏళ్ల క్రిందటివరకూ ప్రదర్శింప బడుతూ ఉండేది. శ్రీ యడవల్లివంటి ప్రసిద్ధ నటుల ప్రతిభవల్ల రక్తికట్టేది. తక్కిన రెండు నాటకాలూ ప్రదర్శింపబడ్డట్లు తెలియ వచ్చుటలేదు. ఇప్పుడు శాకుంతలం కూడా ప్రదర్శన భాగ్యానికి నోచు కున్నట్లు లేదు. కాళిదాసుతో సమానుడో, అంతకంటె అధికుడో అని భావింపబడే భవభూతి మహాకవి ఉన్నాడు. ఆయన నాటకానువాదాలు ఆంధ్రదేశంలో ప్రదర్శింపబడ్డట్లు లేదు. ఎక్కడైనా ప్రదర్శింపబడినా జనాన్ని ఆకర్షించిన జాడ లేదు.

భాసుని పేర నేడు చలామణి అవుతున్న నాటకాలు ప్రధానంగా ప్రదర్శనంకోసము నటులు సిద్ధం చేసుకున్న నాటక తారాలుగా చెప్ప బడుతున్నవి. వాటికి ఎన్నో ఆంధ్రానువాదాలు వచ్చినవికాని విరివిగా వాటి ప్రదర్శనలు జరిగినట్లు లేదు. దీనికంతటికీ కారణమేమిటి?

ఒకానొకప్పుడు నటులు తమ అద్భుతమైన గాత్రాలతో, సంగీత ప్రస్తారంతో ఆంధ్ర ప్రేక్షకులను ఉర్రూతలూగించిన పద్య ప్రధాన నాటకాలు నేడు వెనకబట్టినవి. అప్పట్లో ప్రేక్షకులు అభిమానంతో ఎన్నో ఒన్సుమోర్లు వర్షించేవారు. అది నాటక రక్తికి న్యాయంగా భంగకరమైనా, పూర్వము ఎన్ని ఒన్సుమోరులవస్తే నాటకమంత గొప్పగా రక్తి కట్టినదనుకొనేవారుగదా!

ఆ రోజులలో కేవల వచన నాటకాలు రంగస్థలానికి పనికి రావనుకొనేవారు. కాని నేడు పద్య ప్రధాన నాటకాలు అస్వాభావికములని ఈసడిస్తూ, వచన నాటకాలనే మహానగరాలలోని ప్రేక్షకులు అభి మానిస్తున్నారు.

ఈవిధంగాచూస్తే దేశ కాల పాత్రలనుబట్టి ప్రదర్శన విష యంలో ఇట్టి ఒడుదుడుకులు ఎన్నయినా సంభవిస్తున్నది. వరస వింటూ తప్పదు కూడాను. కాబట్టి ఏదైనా ఒక నాటకము విలువ కట్టే ప్పుడు దాని ప్రదర్శనార్హతను గూర్చి దీర్ఘ విచారణ చేయుడము నాటక కర్తకు అన్యాయము చేయుడం కాదా?

3

ఆంధ్రదేశంలో ఒకానొకప్పుడు విస్తారంగా ప్రదర్శింపబడిన కొన్ని నాటకాలను గూర్చి విచారిద్దాము.

శ్రీ చిలకమర్తి 'గయోపాఖ్యాన నాటకము' ఒకానొకప్పుడు పొందిన ప్రసిద్ధి ఇంతింత కాదు. అందులో కృష్ణార్జునులు ఒకరినొకరు అధిక్షేపించుకున్న పద్యాలు,

"అల్లుడా రమ్మని యాదరంబున బిల్వ
బంపు మామనుబట్టి చంపగిలమె!"

ఇత్యాదులు జగత్ప్రసిద్ధమైనవి. శ్రీ జయంతి రామయ్యపంతులుగారి వంటి సహృదయ విద్వాంసులు ఆ నాటక సమీక్ష చేస్తూ ఆ ప్రసిద్ధ పద్యాలే ఉదాహరించి ఎంతో అనౌచిత్యముకలవని నిరూపించారు. ఉదాత్త పురుషులైన కృష్ణార్జునులకు సందర్భ వశాత్తుగా పోరు కలిగినా నీచ పురుషులవలె కలహించినట్లు అందులో కనబడుతున్నదని ఎవరైనా ఒప్పుకోక తప్పదు. అనౌచిత్యముకంటె రసభంగము కలిగించేది మరొకటి ఉండదు కదా!

పాండవోద్యోగ విజయాలున్నవి. అవి పూర్వము గొప్ప పాటకులైన నటులు ప్రదర్శించినప్పుడు గొప్పగా రక్తి కట్టేవి. ఆపాటల వలనే నేడు కూడా సమర్థవంతంగానో అసమర్థంగానో అనుకరించి కొంత రక్తి కట్టించగలుగుతున్నారు. కాని ఆ కాస్త సంగీతము కూడా మినహాయిస్తే ఇవి ఏపాటి రక్తి కట్టగలవా, ఏ నాటక రంగస్థలం మీదనైనా!

1973 జనవరి నాట్యకళ సంచికలో కురుక్షేత్ర సంగ్రామ ప్రదర్శనము గూర్చి శ్రీ కె. ఆర్. కె. మోహన్ వ్రాసిన వ్యాసంచూస్తే ఆయనకు ఎంత అసంతృప్తి కలిగిందో వెల్లడి అవుతుంది.

'చింతామణి' నాటక ప్రదర్శనములను గురించి కూడా ఆ వ్యాసంలోనే తీవ్రమైన అసంతృప్తిని వెల్లడించారు.

నాటక ప్రదర్శనము విజయవంతము కావడానికి ఎన్నో నాటకేతరములైన సహకారములు లభించవలె. దీనికి తగిన ప్రదర్శకుడు, నటులు, రంగస్థలాచార్యములు, ప్రేక్షకులూ సంఘటించినప్పుడేకాని దాని ప్రదర్శన యోగ్యత నిర్ణయించలేము. కాబట్టి నేటి సాహిత్య విమర్శకులు, సమీక్షకులు నాటకాలు శ్రద్ధగానో, అశ్రద్ధగానో చదివి తేలికగా వాటిని ప్రయోగార్హాలుకావని తేల్చివేసి వీళ్లు సమిలివేయడము న్యాయమేనా? తొందరపాటుకాదా? నాటక కర్తలు మౌనము వహిస్తారెందువల్ల!

4

ఇప్పుడిక నాటకీయత, దృశ్యత్వము అనేమాట లేమిటో విచారిద్దాము!

శ్రవ్య కావ్యాలు చదువుతున్నప్పుడు కూడా కొన్ని భాగాలు మనకు కళ్లకు కట్టినట్లు ఉంటాయి. అట్టిది చదువరుల కందరికీ అనుభవంలో ఉన్నదే. అటువంటి లక్షణాన్ని దృశ్యత్వమనగూడదా?

మరికొన్ని భాగాలు నాటకీయముగా ఉన్నవంటున్నాము. ఒక కథా భాగంలో అనేక పాత్రలు రక రకాలుగా పాత్రోచితంగా సంభాషించడము చర్చిస్తే, అక్కడ నాటకీయత ఉన్నదంటాము. అట్టి రచన చేయుటయందు ఆంధ్ర కవులలో తిక్కనకవి సార్వభౌములకు అగ్రస్థానమిస్తున్నాము.

ఇంకొక విధమైన నాటకీయత కూడా సంఘటనలలో కానవస్తున్నది. సంస్కృత మహాభారతంలో సర్పసత్రము చివరి ఘట్టము అద్భుతమైన నాటకీయతతో ఉన్నది. మహానాగు లెందరో సత్రాగ్నికి ఆహుతి అయినారు. కాని ప్రధానాహుతి కావలసిన తక్షకుడు రాలేదు. పిలిచినా రావడంలేదు. అతడు ఇంద్ర శరణుడై ఉన్నాడని తెలిసింది. అతన్ని ఆకర్షించేందుకు ఋత్విక్కులు బ్రహ్మదండాన్ని ఉద్దీపింప జేస్తున్నారు. కాని అప్పటికే ఆ సత్రము ఆపు చేయించడానికి ఆస్తీకుడు వచ్చి జనమేజయుణ్ణి అక్కడి ఋత్విక్కులను సభాసదులను ముగ్ధులనుగా చేసి ఉన్నాడు. ఇంద్ర శరణుడై ఉంటే తక్షకుణ్ణి ఇంద్రుడితోసహా బ్రహ్మదండంతో లాగమని జనమేజయుడు ఋత్విక్కులను ఆదేశించాడు. బ్రహ్మదండానికి భయపడి ఇంద్రుడు తక్షకుణ్ణి వదలి పారిపోయినాడు. తక్షకుడు భయంతో అవశుడై యజ్ఞశాల చుట్టూ గిరగిర తిరుగుతున్నాడు. అప్పుడు పురోహితుడు ఆనందంతో వచ్చి "తక్షకుడు వస్తున్నాడు. అతడు త్వరగా వచ్చేందుకై ఎదుటవున్న వర్చస్వి ఐన ఆస్తీకునికి దానమేదైనా చేయి" అని సలహా ఇచ్చాడు. జనమేజయుడు ఆనందంతో వరము కోరుకొమ్మన్నాడు ఆస్తీకుణ్ణి. "ఈ సత్రము ఆపివేయవలసినది. ఇక ఒక్క సర్పము కూడా అగ్నిలో పడరాదు" అని కోరాడు. మరో వరము కోరుకోమని రాజు బ్రతిమాలినాడు. ఈ సంభాషణ జరుగుతుండగా అగ్నిలో పడబోతున్న తక్షకుణ్ణి

ఆస్తికుడు చేయెత్తి ఆపినాడు. ఏ పని సాధించడానికి వరమీయదలచి వాడో ఆ వరమే ఆ పనికి భంగకారి ఐనది. ఇటువంటి ఘట్టాలు శ్రవ్య కావ్యాలలో గూడా నాటకీయంగా—Dramatic గా ఉన్న వంటాము కదా!

ఇటువంటి నాటకీయతలకు దృశ్యకావ్యాలేకాక, శ్రవ్య కావ్యాలు కూడా పనికివస్తవికదా! శాకుంతలంలో శకుంతల తుమ్మెదలవల బాధ పడుతుంటే చెలికత్తె దుష్యంతుణ్ణే పిలవమంటుంది చమత్కారంగా. సరిగ్గా దుష్యంతుడే వస్తాడు. అటువంటివి నాటకీయత గల సన్నివేశాలు!

5

ఐతే మరి దృశ్య కావ్యాలకూ శ్రవ్య కావ్యాలకూ భేదమే లేదా? కావ్యత్వములో ఎంత మాత్రం భేదం లేదు. భేదమున్నది రూపంలోనే దృశ్య కావ్యాలలో కవి కథను స్వయంగా చెప్పక పాత్రలచేత మాట్లాడించి చెప్పిస్తాడు. అందువల్ల కొన్ని నియమాలకు ఎదురైై ఉంటాడు. ఆ చెప్పే పద్ధతి దేశ కాలాలనుబట్టి మారవచ్చు మనవీధినాటకాలలో సత్యభామ ప్రవేశిస్తూనే, "భామనే సత్యభామనే" అని ఇర్యాదిగా పాడుతూ అద్భుతంగా నృత్యం చేస్తుంది. అట్టిది నేటి నవనాగరిక నాటకాలలో వికృతంగా ఉండవచ్చు చెలికత్తె అనవలసినమాటలు సూత్రధారుడే అంటూ ఉంటాడు. ఇదికూడా ఇప్పుడు వికృతంగానూ, అస్వాభావికంగానూ, కనబడవచ్చు. కాని ఇంకో విధంగా చూస్తే ఆ పద్ధతిలోనే ఎక్కువ స్వాభావికత ఉన్నదేమో అనిపిస్తుంది. ప్రేక్షకుల కందరికీ, ఆ వేషం వేసుకొని వచ్చి పాడేదీ ఆడేది సత్యభామకాదనీ సత్యభామ వేషధారి నటుడని, స్పష్టంగా తెలుసు. మరి చెలికత్తె కోసమని ఇంకొకరికి రంగు పూసి వేషం వేసి, ప్రవేశపెట్టడం మాని అందుకు బదులు సద్యఃస్ఫురణకు గల సూత్రధారుడే చెలికత్తె మాటలు అందిస్తూ ఉంటే వచ్చే నష్టమేమిటి? ఈ పద్ధతి వల్ల పైగా సత్యభామ, నటువ మీద నృత్యం మీద అభినయం మీద ప్రేక్షకుల దృష్టి ద్విగుణీకృతంగా కేంద్రీకరిస్తుంది గదా! అసలది భామాకలాపము! ఒక విధమైన దృశ్య కావ్యము.

షేక్స్పియరు కాలంలోకూడా తెరలు ఉండేవి కాదుట. వీధిలో జరిగిన దృశ్యం ప్రదర్శించేప్పుడు పైన 'వీధి' అని బల్లమీద వ్రాసి కట్టే వారట. ఈ కాలపు ప్రేక్షకులకంటే ఆ కాలపు వారికి భావనా బలము ఎక్కువ ఉండేదేమో కూడాను.

కాబట్టి దృశ్య కావ్యాలు బహురూపాలు ధరించి ప్రదర్శనపొందవచ్చు. అలవాటు, సంప్రదాయము, నిర్మాణ చాతుర్యము, రుచి—ఎన్నో కారణాలు. ఏకమై రూపకాలను—దృశ్య కావ్యాలను పుట్టిస్తవి. వాటి దృశ్యత్వానికి, మనము అనుకొన్న ఒకానొక ప్రదర్శనశాలా, ప్రేక్షకులూ మాత్రమే గీటు రాళ్ళు కావు!

6

ఎన్నడో ఆంగ్లకవి లార్డు బైరను ఈ క్రింది వాక్యాలు తన (Marino Faliero Doge of Venice) మారినో ఫలీ రోడోజు ఆవ్ వెనిస్ అనే నాటకము పీఠికలో వ్రాసినాడు.

"I have had no view to the stage; In its present stage it is, perhaps, not a very exalted object of ambition; besides, I have been too much behind the scenes to have thought it so at any time. And I cannot conceive any man of irritable feeling putting himself to the mercies of an audience. The sneering reader, and the loud critic, and the tart review, are scattered and distant calamities, but the trampling of an intelligent or of an ingnorant audience on a production which, be it good or bad, has been a mental labour to the writer, is a palpable and immediate grievance, heightened by a man's doubt of their competency to judge, and his certainty of his own imprudence in electing them as Judges. Were I capable of writing a play which could be deemed stage-worthy, success would give me no pleasure, and failure great pain. It is for this reason that, even during the time of being on one of the committies of one of the theatres, I have never made the attempt, and never will"

Preface to 'Marino Faliero, Doge of Venice.

బైరను కవి తొందర పాటూ ఆవేశమూ కలవాడు. పైగా తన నాటక ప్రదర్శన మొకటి విఫలమైనందున విసిగి వ్రాసినాడని కూడా అనవచ్చు. కాని జగత్ప్రసిద్ధమైన Flaust వంటి ఉత్తమ నాటకాలూ ఇంకా ఎన్నో ఇతర రచనలూ చేసి నేటి గత శతాబ్దిలో పాశ్చాత్య ప్రపంచ మంతటిచేత మన్నన అందిన గొప్ప మనిషి గదా! పైగా ఆయన డ్యూకాఫ్ వీమరు స్థాపించిన కోర్టు నాటక శాలకు బహుకాలము డైరెక్టరుగా పనిచేసిన వాడగుటచే ఎంతో నాటక ప్రదర్శనానుభవమున్న వాడు. ఆయన ఏమన్నాడో చూదాము!

"One can show the public no greater respect than in forbearing to treat it as a mob. The mob hurry unprepared to the theatre, demand that which may be immediately enjoyed desire to stare, be amazed, laugh, weep, and therefore compel the managers, who are dependent on them to descend more or less to their level."

(From notes to Bayard Taylor's translation of 'Faust Part 1' at Page 160—Pub. Ward Lock & Co, London 1911.)

వాళ్ళిద్దరూ పాత కాలపు వాళ్ళు, సపులు. ఆ కాలపు వంగదేశములో మంచి విమర్శకులు ఐన ప్రథమనాథ బిశి రవీంద్ర నాటకాల సమీక్ష నుండి మరికొన్ని వాక్యాలు చూదాము.

"అదీకాక వ్యాపార రంగ స్థలాల మీద ప్రసిద్ధి కెక్కిన నాటకాలన్నీ, వృత్తిగా నటించే నటీ నటుల్ని ఆశ్రయించి వుండడం వల్ల ప్రసిద్ధి కెక్కినవే. నాటిర్లోది ఒక విధమైన సామూహిక శిల్పం. రవీంద్రుడు నాటకాలు ఏకాంతంలో ఆవిర్భవించాయి. కాదా, అంటే వారి కుటుంబం వాతావరణంలో ఉంది ఆయన తన ఒక్కడి ప్రయత్నం వల్ల సృష్టించి ప్రయోగించినవి. అంచేత వీటిలో వున్న సహజమైన ప్రధానంగా కావ్య సౌందర్యం.

"నాటకంలో వున్న సాహిత్య సౌందర్యాన్ని అప్రధానంగా భావించే విమర్శకులెందరో వున్నారు. వాళ్ల అభిప్రాయంలో కేవలం ప్రేక్షకుల్ని రంజింపచేయడమే నాటకాల యేకైక ప్రయోజనం. యీ అభిప్రాయాన్ని ఆమోదించడానికి వీల్లేదు. నాటకం ముఖ్యంగా సాహిత్యం, దాన్ని ఆ దృష్టితో పరిశీలించడమే సముచితం.

"ఆ దృష్టితో గనక చూస్తే రవీంద్రుడి నాటకాలు అమూల్యమైన రత్నాలు!!3

7

శ్రవ్య కావ్యాలకు శ్రవ్యముకాక కావ్యత్వము ప్రధానమైనట్లే దృశ్య కావ్యాలకు కూడా దృశ్యత్వముకాక, కావ్యత్వమే ప్రధానమని బుద్ధిమంతులు అంగీకరింపక తప్పదు. ఆకాశవాణిలో శ్రవ్యనాటికలు అవతరించడము గమనించదగిన మరొక ఆధునిక కాల విశేషము కూడాను!

కేవలం ప్రదర్శకులను దృష్టిలో పెట్టుకొని నాటకాలు నేటి కవులు ఎందరో వ్రాస్తున్నారు. సరసుగా! అందువల్లనే వాటిలో ప్రదర్శనార్హత, ఎంతో ఉన్నా, కావ్యత్వము పూర్తిగా లోపిస్తున్నది. కావ్యత్వము మంచివాటిలో లేని, నాటకాలే ప్రదర్శనలలో విజయవంతము అవుతుండడము విషాదకరము. కావ్యాలుగా ఎక్కువ విలువ లేని, నాటక ప్రదర్శనలకు నేడే బాగా ఎగబడుతున్నారంటే, ఇప్పటి పరిస్థితి అటు కవులకుగాని, ఇటు ప్రదర్శకులకు, నటులకు, ప్రేక్షకులకుగాని ఏమంత సంతోషింపదగ్గ విషయము కాదు. గౌరవాస్పదమైనది అంతకంటే కాదు!

ముందు మంచి కావ్యత్వమున్న నాటకాలు కవులురచించవలె. అట్టి వాటినే ప్రదర్శకులు గ్రహించవలె. నటులు ప్రదర్శించ వలె. సామాజికులు చూచి ఆనందించటము నేర్చుకోవలె.

ఆ థేన్సులో ఆరు బయలు రవిత్రయము ప్రదర్శించిన రూప కాలు 2, 500 సంవత్సరముల క్రిందట చూచి ఆలకించి,ఆనందించి. మెప్పు ప్రకటించిన అశేష జనానీకాన్ని నేడు రంగస్థలంమీద,విశేషాదరం, పొందుతున్న నాటకాలు చూచి ఆనందిస్తున్న సామాన్య ప్రజలతో పోల్చి చూస్తే, ఈ 2, 500ల సంవత్సరాలలో ప్రజానీకానికి కావ్యాస్వాదన శక్తి, ఎంత దిగజారి పోయినదా అనిపిస్తుంది. ఇది సహృదయులంతా విచార పడవలసిన విషయము. నాగరికత పెరిగినదా, మరేమైనదీ, అని బుద్ధిమంతులు ఆత్మ విచారణ చేసుకొనదగిన దిది!

వ్రాసిన గ్రీకు నాటకకర్తల నాటక ప్రదర్శనా లిప్పుడు జేకపోయినా, అవి నేటికీ ఉత్తమ కావ్యాలుగా నిలిచి ఉన్నవి. ముందూ ఉంటవి. భాసుని పేర ప్రసిద్ధికి వచ్చిన నాటకాలు, కాళిదాస భవభూతులవి, శూద్రకుని మృచ్ఛకటికము, హర్ష నాటకాలు, ముద్రారాక్షసము , వేణీ సంహారము వంటివే కాక, మురారి అనర్ఘ రాఘవము, కృష్ణమిశ్రుని ప్రబోధ చంద్రోదయమూ కూడా, ఎన్నటికీ ఉత్తమ నాటకాలుగా సాహిత్యంలో నిలిచి ఉంటవి. నాటకానికి శాశ్వతత్వమిచ్చేది దాని కావ్య గుణము కాని ప్రదర్శనీయత్వము కాదు.

నాటక కర్తయే, నాటక కవియే, ప్రజాపతి. అతడు దర్శకులను నటులను, సామాజికులను శాసించే స్థితిలో ఉండవలె గానీ, దర్శకులు నటులు, సామాజికులూ, శాసించినట్లు వారి కందరికీ,దాసానుదాసుడై కవితన రచన సాగిస్తే ఉత్తమ నాటకాలు పుట్టవు.

ఆంధ్ర దేశములోనే కాదు. ఇతర రాష్ట్రాలలోన ఉత్తమనాటకాలు రాక పోలేదు. వచ్చినవి. వాటి మొహం చూచే నాదుడు లేడు. ప్రదర్శన యోగ్యత, అనే ఒక అవ్యవస్థమైన మాట ఆధారంగా చేసుకుని కవులను దిగజార దీస్తున్నారు.

ముందు ఉత్తమ నాటక కావ్యాలు వెదకి, వాటిని ఎట్లా ప్రదర్శించవలెనో, ఆలోచించవలసిన విధి, ప్రదర్శకులది. అవి చూచి ఆనందించడము ప్రేక్షకుల నెమ్మదిగా నేర్చుకోవలసిన విషయము.

రంగస్థలం యవనికల రంగులూ, పాత్రధారుల తళుకులూ, వాళ్ల కంఠాల చణుకులూ, వాళ్ల అంగ విన్యాసాల బెళుకులూ—ఇవి అన్నీ తాత్కాలికమైనవే. అవి అన్నీ చెరిగిపోయి ఎన్నాళ్లయినా తర్వాత కూడా శాశ్వతంగా నిలిచేది నాటకంలోని శబ్దమే. దాని కావ్యత్వమే! అది దృశ్యత్వానికే కాక, శ్రవ్యత్వానికి గూడా అతీతమైన మహాగుణము. ఆ గుణమే ప్రపంచంలో సాహిత్యంలోనైనా పుట్టిన ఉత్తమ నాటకాలను నేటికీ సహృదయుల హృదయ రంగాలలో విశ్వనూతనంగానాట్యము చేయిస్తున్నది. ముందు చేయిస్తుంది?

"జయంతితే సుకృతినో రససిద్ధాః కవీశ్వరాః
నాస్తియేషాం యశః కాయే జరామరణజం భయమ్"

---

3. రవీంద్రుని నాటకాలు ద్వితీయ సంపుటము అనువాదము శ్రీ అబ్బూరి రామకృష్ణరావు, ప్రచురణ సాహిత్య అకాడమీ, న్యూఢిల్లీ.

తెలుగునాట ప్రజనన తంత్రాలు: దేవతలు

శ్రీ తిరుమల రామచంద్ర

ఆదిమానవుడు అన్నాన్వేషణ దశనుంచి అన్నోత్పాదన దశకు చేరేవేళకే రెండు ప్రత్యేక వృత్తులు ఏర్పడ్డాయి. ఒకటి పశుపాలనం, రెండు వ్యవసాయం. అన్నాన్వేషణ దశ వేరు. ఇది జంతువుల వేట కావచ్చు, చేపల వేట కావచ్చు, కాయాకసరు, గింజాగిడుసు వేట కూడ కావచ్చు. ఈ అన్నీ కూడ కొన్నికొన్ని గణాలకు బాగా తెలుసును. నదీ తీరాలలో, జలాశయ తటాలలో అడవులు బాగా దట్టంగా పెరుగుతాయి. తృణజీవులయిన జంతువులు పుష్కలంగా లభిస్తాయి. రకరకాల తృణాలు కూడా ఏపుగా పెరుగుతాయి. అందుకని, అటువంటి ప్రాంతాలలో అన్నాన్వేషణ చేసేవారికి నానా రకాల వేటలను ప్రకృతి ఏర్పరుస్తుంది.

వేట జంతువులు కాని, జలాశయాల చేపలు కాని, ఎక్కువ కష్టం లేకుండ దొరికే ప్రాంతాల్లో గణాలు ఎక్కువ కాలం నిలువ ఉంచుకోడానికి అవకాశం వుంటుంది. నదీతీరాలలో అయితే మిట్టల మీదో, సరస్సుల తీరాలలో అయితే గట్టుల మీదో ఈ గణాల విడిసి, అక్కడ నుంచి ఆహారాన్వేషణకు బయలుదేరి, తిరిగి విడిదికి చేరుకోవడం పరిపాటి అవుతుంది. ఈ అన్వేషణలో గణంలోని ఆబాల గోపాలమూ పాలుగొంటుంది. అన్న సేకరణకు ఎవరికి తోచినంత శ్రమ వారు చేస్తుంటారు. సేకరించిన అన్నాన్ని ఎవరి అవసరానికి తగ్గంత వారు ఆరగిస్తారు. ఓపిన కొలదీ పని, అవసరం కొలదీ అనుభవం అనేది ఆనాటి గణాలకు ఏకైక ధర్మ సూత్రం.

ఇలాటి ధర్మసూత్రం మనకు యజ్ఞభాగ నిర్ణయంలో, వేదాల్లో కనిపిస్తుంది. అన్నాన్వేషణలో వారివారి శక్తిని అనుసరించి అందరూ పాల్గొని, అవసరాలకు అనువైన భాగాలు చేసుకొని అనుభవించే ఆదిమగణ కాలపు శ్రుతులు వేదాల్లో కనిపిస్తాయి. సమాజం పరిణమించిన తర్వాత ఆ శ్రుతులను నెమరు వేసుకొని, అలాటి కాలం మళ్లీ తిరిగి వస్తే బాగుండును అన్న వాంఛ కూడా వేదమంత్రాలలో మనకు కనిపిస్తుంది. అప్పుడు ఏమి కాలం? అప్పటి మనుష్యులు, ఎలా వుండేవారు? వారిలో వారికి ఎలాటి సంబంధాలుండేవి? సంపాదించిన ఆహారం వారు ఎలా అనుభవించే వారు?— మొదలయిన ప్రశ్నలకు జవాబుగా అధర్వణదృష్టమయిన ఈ మంత్రం ఉదాహరించవచ్చు :—

"సంజానీధ్వం, సంపృచ్ఛధ్వం
సంవో మనాంసి జానతామ్,
దేవాభాగం యథాపూర్వే
సంజానానా ఉపాసతే'

కండపుష్టి కలవారు జంతువుల తరుముతూ పోతే ఎడబిడ్డ, ఒడిబిడ్డల బరువుతో పరుగులు పెట్టలేని తల్లులు నడుచువారు పరుగెత్తిన జాడ వెంట మందమందంగా నడిచే వారు. అలా నడుస్తూ, అటూ ఇటూ ఉన్న కాయా కసురూ కోసి, నోట పెట్టుకొనే పిల్లలను లాలిస్తూ, ఏ కాయ మంచిదవునో కాదో పరిశీలిస్తూ, కాలికీ కంటికీ తగిలే గింజాగిడుసును ముట్టి చూస్తూ, మూచూస్తూ, నాకూస్తూ సాగేవారు తల్లులు. అనుకోకుండా పరుగులెత్తిన స్థిరమైన ఆహారం దొరకడం అబ్బురమేమీకాదు. అలా దొరికిన ఆహారాన్ని తిన్నది తినగా, తనవారి కోసం, తన బిడ్డల కోసం నాదిలు సేకరించి వంతలో నరాహారాన్ని పట్టి నడుచువాళ్ళు కోలాహలంగా ఎదురు కావడం కూడ మనం ఊహించుకో వచ్చు.

ఇలా చరాహార స్థిరాహారాలు సేకరించుకొని తమ విడిది గుట్టకు చేరుకుంటుంది గణం. కలిసి తిన్న తర్వాత ఉచ్ఛాహారంలో మిగిలేవి టెంకలు, తోలు ముక్కలు, ఎముకలూను. కాయా కసురూ తిన్నది తినగా మిగిలింది గుట్ట మీద చెల్లాచెదురుగా పడుతుంది. తృణ కాష్ఠ జలసమృద్ధి కలిగిన ఆ ప్రాంతంలో ఆహారాన్వేషణకు ఎండాతో సహా తరలి పోవలసిన అవసరం అట్టే వుండదు. అయినప్పుడు వేట దారిలో మాత్రమే కంటికీ కాలికీ తగిలే గింజముక్కలు తమ విడిది గుట్ట మీదే మొలకలెత్తడం గమనించారు తల్లులు. ఇలా మొలకెత్తిన మొలకల రహస్యం తెలుసుకోడానికి ప్రజనన శీలలయిన తల్లులకు ఎక్కువ కాలం పట్టలేదు. దానితో అన్నోత్పాదన విజ్ఞానానికి బీజావాపం జరిగింది.

వ్యవసాయం – మాతృస్వామికం :

ఎండిన విత్తు సొదిపేలను పసి తొలకరిలో చెమ్మగిల్ల పాటవరించి, మొలకలెత్తి పెరిగి పొన్నువేసి, పంట నిల్చుటుగా పరిణమించ దాన్ని చూచిన తల్లులు ప్రయత్నపూర్వకంగా పంట మొదలుపెట్టారు. దానితో చూస్తూ చూస్తుండగానే చెంగలించి పారిపోయే అన్నం కన్నా తన అడుపాళ్లలో పుట్టి పెరిగే అన్నం ఎంతో ఆత్మస్థైర్యాన్నిచ్చింది గణానికి. అడవి నుండి అడవికి, వాగు నుంచి వంకకు, నిరంతరం తిరగడం తప్పింది. ఉన్న గుట్ట మీదే నిబ్బరంగా నిలవడానికి వీలు ఏర్పడింది. అదివరకు కండబలంతో ఆహారం కొనివచ్చే నడుచు వారు ఆడియాన పడవలసిన పని తప్పింది. అయితే వారు మాత్రం ఈ అన్నోత్పాదనం కిటుకును ఆకళించుకోలేకపోయారు. ప్రజనన శీలలైన, తల్లులకు మాత్రమే తెలిసిన గుప్త విద్యగా, మహావిద్యగా మిగిలిపోయింది నాటి వ్యవసాయం. అందుకనే ఆదిమ వ్యావసాయిక గణాలు అవి ఉత్తర అమెరికాలో ఉన్నా, అర్జంటీనాలో వున్నా, నాట్యపి సముద్రతీరంలో వున్నా, కాకుత్స (కాకసస్) పర్వతాలలో వున్నా, నైలూ పరీవాహతీరాలలో వున్నా, గంగాసింధు మైదానాలలో వున్నా, కృష్ణాగోదావరుల అంచులలో వున్నా, కావేటి ఒడ్డున వున్నా, ఎక్కడ వున్నా మాతృస్వామికాలుగానే వుండేవని చరిత్రకారులు ముక్తకంఠంతో చెబుతున్నారు.

కాలం మారి, వ్యవసాయ విధానం మారి, సమాజం మారి ముందుకు సాగిన చోట కూడ, వ్యవసాయానికి మాతృ సంబంధం

మ్యాక్స్ [illegible] మాతృస్వామిక దశ గడిచి, గోత్రానుసంకేతాలలో నేటికీ కొన్ని గుర్తులున్నాయి. ఆయా [illegible] స్త్రీత్వాన్ని చేపట్టిన సమాజంలో స్త్రీల పాత్ర సంప్రదాయాలు ఏదో రూపంలో నిలిచే వున్నాయి. వ్యవసాయం ప్రత్యేకంగా గలవారిలో ఇవి నేటికీ స్పష్టంగా కనిపిస్తాయి.

మాతృ పూజలు : ప్రజనన తంత్రం

ప్రపంచంలో ప్రతి ప్రాచీన నాగరికతా అవశేషాలలోను ప్రస్ఫుటంగా కనిపించేవి మాతృమూర్తులు. నార్డిక్ దేశాలు, సోవియట్ ప్రాంతాలలో, మధ్యఆసియా, ఈజిప్టులలో, మొహెంజోదారో లోథాల్ లలో జరిగిన త్రవ్వకాల్లో బయల్పడిన మాతృమూర్తులన్నీ దాదాపు ఒకే పోలిక గలవి. పాశ్చాత్య పండితులు వీటిని [illegible] అఫ్రొడైట్ అని, వీనస్ అని పేరు పెట్టారు. మన పురాణాల ప్రకారం ఈ దేవతను పార్వతి అని, కాళి అని, మాహేశ్వరి అని, సప్తమాతృకలని రకరకాల పేర్లతో పిలుస్తుంటాము. పేరు ఏదైనా, ఈ దేవతలంతా ఆదికాలంలో చేసిన పని ఒక్కటే. అది నేలకు ప్రజనన శక్తిని ప్రసాదించడం. ప్రజననశక్తినే పాశ్చాత్య పండితులు ఫెర్టిలిటీ అంటారు. ప్రజనన తంత్రమంటే, ఫెర్టిలిటీ కల్ట్.

వ్యవసాయసాధనాలు నాటికీ, మన దేశంలో నేటికీ కూడ రెండు రకాలు: ఒకటి భౌతిక సాధనం రెండు తాంత్రిక సాధనం. విత్తనాలు, ఎరువులు, నీరు, నీటి పారుదల ఉపకరణాలు, దుక్కి, నాటు, కోత మొదలైనవాటికి [illegible] నేటికీ ఉపయోగించే కొడవళ్ళు, మనిషి కండబలానికి తాను కల్పించిన నాగలి తోడించే పశువులు— ఇవన్నీ భౌతిక సాధనాలు. విజ్ఞానశాస్త్రం బాగా పెంపొందిన తర్వాత శాస్త్రీయంగా పండింపు చేసే ఋతుపవనాలగతి, వర్షపాతం మొదలైనవి కూడ భౌతిక సాధనాల కోవలోకే చేరుతాయి. ఇక, భూప్రజనన శక్తికి అభివృద్ధి కలిగించడం, వర్షపాతాన్ని గురించి, ఇతర ప్రాకృతిక పరిణామాలను గురించి, జోస్యం చెప్పడం, అలాంటి పరిణామాలను కృత్రిమంగా కల్పించ గలుగుతామని నమ్మి, వాటికి ప్రయత్నించడం మొదలైనవన్నీ తాంత్రిక సాధనాలవుతాయి. విజ్ఞానం శైశవావస్థలో వున్నప్పుడు, ఈ తాంత్రిక సాధనాల ప్రభావం, ప్రాచుర్యం, ప్రాశస్త్యం బాగా హెచ్చుగా వుండేది. ఈ సాధనాలన్నీ ఆదిలో స్త్రీల అధీనంలోనే వుండేవి. దాను దాను సమాజం మీద పురుషుల ఆధిపత్యం వచ్చిన తరువాత, ఈ సాధనాలు పురుష పురోహిత వర్గానికి సంక్రమించింది. వాలిహక్కుదారులైన మహిళలు దేవతల స్థానాన్ని చేసుకున్నారు. అందుకనే ప్రతి వ్యావసాయిక జనానికి, ఏక జాతికి ప్రధాన దేవత స్త్రీ కాని, పురుషుడు కాదు. మన భారతదేశంలో తాంత్రిక విద్యలన్నిటికీ పరదేవత శక్తి కాని, శివుడు కాదు. వాదం కోసం లింగాతీత మనుకున్నా పురుషరూపుడైన బ్రహ్మతప్ప ప్రకృతి భావమయిన జగత్తంతా మిథ్య అన్న శంకర భగవత్పాదులు కూడా "శివశ్శక్త్యా యుక్తో యది భవతి శక్తః . . . . ." అని స్త్రీ ప్రాముఖ్యాన్ని ప్రవచించాడు.

తెలుగువారి ప్రజనన దేవత

అయినప్పుడు, మన దేశంలో, ముఖ్యంగా తెలుగు దేశంలో ప్రధానమైన ప్రజనన దేవత ఎవరు? ప్రతి దేవాలయంలోను కనిపించే సప్త మాతృకా విగ్రహాలను చూపించి పండితులు ఇవే గ్రామస్త్రీలతో కలిసి గ్రామ్యనామాలతో వెలిశాయని అంటారు. సప్తమాతృకలు [illegible] పోలురాజా [illegible] పరిణమించారని వీరు చెబుతారు.

ఈ వాదాన్ని కాదనవలసిన పనిలేదు. కాని, ఈ సప్తమాతృకలు సమాజం బాగా పెంపొంది, రాజులు, రాజన్యులు, వారి సామంత నాయక పురోహిత గణం, రాతి దేవాలయాలు వెలసిన తర్వాత పుట్టినవే కాని, ఆది వ్యావసాయకులలోనుంచి పుట్టినవి మాత్రం కావు అని ఆ పండితులే ఒప్పుకుంటారు.

మన దేశంలో ఈ సప్తమాతృకలను పుట్టించిన బ్రాహ్మణ వర్గం, వారికి ఆలంబనమైన వేదాలు, ఆధిపత్యం వహించక పూర్వమే వ్యవసాయం ఒక గణనీయమైన స్థాయికి చేరుతుంది. వైదికార్యులు ముఖ్యంగా పశుపాలకులు. పశుపాలకగణాలకు, వ్యావసాయిక గణాలకు వైరం అనాదిసిద్ధం.

హరప్పా, మొహంజొదారో అవశేషాలను పరిశీలించిన పండితులు, అవి, వేదాలకు పూర్వపువని అంటున్నారు. వేదర్షులు, తాము ఆర్యులని, తమకు కొద్ది పూర్వులను దేవతలని పిలుచుకొనేవారు. ఒక్కొక్కచోట సమకాలికులకు కూడా దేవ శబ్దం వాడడం ఋగ్వేదంలో కనిపిస్తుంది అగ్నిని కనిపెట్టిన అంగిరులను అగ్నిస్వరూపులుగా, దేవతాస్వరూపులుగా భావించడం ఋగ్వేదంలోని అగ్నిసూక్తాలన్నిటా— ప్రథమోంగిరా, అనే సంబోధనలోనే కనిపిస్తుంది. ఆనాటి గణానికి పెద్దయినవాడిని గణపతి, బృహస్పతి, బ్రహ్మణస్పతి అని పేర్లు పెట్టి దేవత్వం ఆపాదించడమూ కనిపిస్తుంది. ఋగ్వేదంలో ప్రతి ఇంద్రసూక్తంలోను మనకు దేవాసుర యుద్ధాలు కనిపిస్తాయి. ఈ అసురు లెవరు? ఈ యుద్ధా లెందుకు?

అసురులు, దేవతలు అన్నదమ్ములని మనకు తెలుసు. దేవతకన్న భిన్నమైన ఒక జీవన విధానాన్ని అవలంబించి వారితో విడిపోవడం వల్ల వైరం సంభవించిందని చెప్పడం తప్పేమీ కాదు. ఒకప్పుడు వారు కూడ దేవతలు— అంటే వైదికార్యుల జీవన విధానాన్నే అనుసరించే వారని, ఆ విధానం విడనాడిన తర్వాత వారు పూర్వదేవులయి పోయారని చెప్పవచ్చు. అయితే, ఆ భిన్న జీవన విధాన మేమిటి?

ఆదికాలంలో మానవుని జీవన సర్వస్వం అన్నం. అది పశుపాలకులకు క్షీరమాంసాది రూపాలలోను, వ్యావసాయికులకు ఓషధుల (తినడానికి పనికి వచ్చే, చెట్టు చేమ, మందులనే అర్థం తర్వాతిది) రూపంలోను లభించేది. అంటే మానవ జాతి వ్యావసాయిక, పశుపాలక గణాలుగా విభక్తమై వుండేది వైదికులది పశుపాలక నాగరికత అని మనకు తెలుసు అయినప్పుడు తద్భిన్నమైన వ్యవసాయం అసుర నాగరికత. ఈ ఉభయుల ఉత్పత్తి ప్రజననతంత్ర విధానాలలో గల వైరుధ్యమే ఉభయుల వైరానికి మూలాల కారణం.

ఆదికాలపు వ్యవసాయం ఏరువాక వ్యవసాయం. అంటే, ఏరులకు చెట్లు చేమలతో అడ్డకట్టలువేసి, వరద నీటిని నిరోధించి, మిట్ట ప్రాంతాలకు పాకలు కట్టించి సాగుచేసేవారు. దీనినే పాశ్చాత్య పండితులు ఇనండేషన్ ఇరిగేషన్ అని అన్నారు. మొహెంజొదారో కాలం

వాహ దానికి సమకాలీనమైన సుమేరు, అస్సీరియా, సైంధవ నాగరికతా కాలం నాడు వ్యవసాయ పద్ధతి ఇదే.

ఏటికి ఈవల ఆవల ఒకే జీవన విధానం గల గణాలున్నప్పుడు ఏరువాక వల్ల ఇద్దరికీ లాభం వస్తుంది. కాని, ఇద్దరి వ్యావసాయకులు, ఇద్దరి పశుపాలకులు ఉన్నప్పుడు ఒకరికి లాభం, మరొకరికి నష్టం వస్తుంది. నీరు మెట్టకెక్కి, నేలను పదును చేసి సాగుకు యోగ్యం చేసే, అటు తృణ భూములన్నిటినీ ముంచెత్తి అలకు కాలాడకుండా చేస్తుంది. గోత్ర ప్రాంతంలో — అంటే గోవు తిరిగే మేర పచ్చిక బయలులో — వరద తీసే వరకు — ఆవుకు మేత వుండదు. ఆవిధంగా ఏరువాక ఒకరికి అన్నకర్త అయితే, మరొకరికి అన్నహర్త అవుతున్నది. ఏరువాకకు మూలమైన అడ్డుకట్టను తొలగిస్తే కాని, గోత్రాల్లో వరద తగ్గదు. అవి తొలగిస్తే క్షేత్రాలకు నీరెక్కదు. ఈ గోత్ర క్షేత్ర వైరుధ్యానికి మూలమైన అడ్డుకట్ట దగ్గర జరిగిన సంఘర్షణలే వేదాలలో దేవాసుర సమరాలుగా, ముఖ్యంగా ఇంద్రవృత్ర యుద్ధాలుగా మనకు కనిపిస్తాయి. "వృత్రుడు నల్లగా, పాములాగ మెలికలు తిరిగి నదికి అడ్డంగా పడి జలాన్ని నిరోధిస్తున్నాడు. ఓ ఇంద్రా, ఈ వృత్రుణ్ని సంహరించి జలాన్ని విడిపించు!" అన్న ఇంద్ర సూక్తాలు ఋగ్వేదం నిండా కనిపిస్తాయి. వృత్రుణ్ని ఛేదిస్తే అతడు నదీగర్భంలో పడిపోయాడని వృత్రమాత అతని మీద పడి ఏడ్చిందని వర్ణనలూ కనిపిస్తాయి. ఏమైతేనేం, వృత్రుణ్ని సంహరించగానే గోత్రాలలో వరదలు తీసేవి క్షేత్రాలు తడిసేవి కావు. మరి నాలుగు నాళ్ళ తర్వాత వృత్రుడు మళ్ళీ ప్రత్యక్షమయ్యేవాడు. గోత్రపతులు గోల పెట్టేవారు. హవిర్భాగాలను, సోమరసాన్ని సమకూర్చుకుని ఉద్గాత ఎలుగెత్తి పిలిస్తే, అవి ఆరగించి ఇంద్రుడు, వెయ్యంచుల ఇనపకత్తితో వృత్రుని మీద మళ్ళీ విరుచుకుపడేవాడు. ఒకొక్కప్పుడు వృత్ర హననంతో తృప్తిపడక ఆవలి గట్టున వున్న క్షేత్రాలను చిందరవందర చేసి క్షేత్రపాలకులను హతమార్చి వారి ఇళ్ళను ఆక్రమించుకోవడం కూడ ఋగ్వేదంలో కనిపిస్తుంది. అసురభాషలో — అస్సీరీలో — వ్యవసాయక్షేత్రాన్ని పుర అనేవారు. పురాలను ధ్వంసం చేసేవాడు కాబట్టే ఇంద్రునికి, పురధ్వంసి, పురహంతా, పురందర అనే బిరుదులు వచ్చాయి. అయితే, మన సాంప్రదాయిక పండితులు పుర అంటే, ఇప్పటి మన అవగాహనను బట్టి పట్టణం అని అర్థం చెబుతున్నారు. అయినప్పుడు, "నవశాకం నవతి పురధ్వంసీ" అన్న మంత్రంలో శంబరాసురునికి చెందిన తొంబది పురాలను ధ్వంసం చేసి "దశవేశ్మాని" పది యిళ్ళను పట్టుకున్నాడు ఇంద్రుడు అన్న అర్థం కుదరకపోగా అపహాస్యంగాను వుంటుంది. తొంభయి తొమ్మిది వ్యవసాయ క్షేత్రాలు ధ్వంసం చేసి, పది కుటుంబ గేహాలను పట్టుకొన్నాడని అర్థం చెప్పుకొన్నప్పుడు ఋగ్వేదం నాటి చారిత్రక వాస్తవికత స్పష్టంగా బోధపడుతుంది.

ఈ స్థితిలో వ్యవసాయ విరోధులయిన వైదికవర్గం వ్యవసాయం పేరున కల్పించిన దేవతలు అర్వాచీనులే అవుతారు గాని, ప్రాచీనులు కాజాలరు. ఇప్పటి సప్తమాతృకలే వ్యవసాయ దేవతలు, ప్రజనన తాంత్రిక శక్తులు అనడం సాహసికం కాదు. అయినప్పుడు మహెంజొదారో కాలం నుంచి పారంపర్యంగా వస్తున్న వ్యవసాయానికి అతి ప్రాచీన దేవతగా ప్రజననం పూజింపబడింది అయినప్పుడు ఆ దేవత ఎవరు?

పొలి :

ఇప్పుడు మనకు పూర్తి అర్థం తెలియని కొన్ని చిత్రపదాలు వ్యవసాయం తోను, వ్యవసాయ ఫలంతోను సంబంధించినవి కనిపిస్తున్నాయి. అలాంటివాటిలో ముఖ్యమైనది పొల కళ్ళంమీద గింజలు కొలిచేటప్పుడుగాని, షావుకారు అమ్మకానికి కొలిచి ఇచ్చేటప్పుడుగాని, మొదటి కొలతను ఒక్కటి అని ఎంచే అలవాటు మనకు లేదు. తొలికొలతతో మన వారు "పొలిగలుగు" అంటారు షావుకారయితే మొదటి కొలతకు "పొలిగలుగు", రెండో కొలతకు "లాభం" అని ఎంచి, ఆపై నుంచి మూడు, నాలుగు అని లెక్కపెడుతారు. కొన్నిచోట్ల కొలత లేకుండానే పొలిగలుగా చెప్పి, మొదటి కొలతకే "లాభం" అనే అలవాటు కూడవుంది. ఏమైతేనేం, పండించిన రైతు, పంట వినిమయం చేసుకొనే షావుకారు కూడ అనునిత్యం కోరేది "పొలికలుగాలి" అని.

ఏమిటీ పొలికలుగడం? పొలి అంటే అర్థం ఏమిటి? మనకు పొలికేక, పొలిబొబ్బ, పొలితొక్కడం, పొలిమేరలాంటి మరికొన్ని పదాలలో ఈ పొలి కనిపిస్తుంది. పొలికేక పొలిబొబ్బ అంటే, పెద్ద అరుపు అని ఇప్పటి నైఘంటుకార్థం. పొలిమేర అంటే గ్రామం సరిహద్దు అని ఇప్పటి అర్థం. ఇవికాక పోలమ్మ, పోలేరమ్మ, అనే దేవతలు, పోలాల అమావాస్య అనే ఒక పండుగ, పొలిగాడు అనే ఒక దేవుడు, ఆ దేవునిమీద "రావేలు గలవాడ, రార పొలిగాడ!" అనే పాటలు కూడ వున్నాయి. ఈ పొలికి ముందు ఒక అక్షరం చేరిన ఉప్పాల, ఉప్పలూరు, ఉప్పలపాడు లాంటి గ్రామాలు, ఉప్పలయ్య, ఉప్పలమ్మ వంటి పేర్లూ వున్నాయి.

ఇంత పదజాలం దొరికినా, పొలి, పోలేరు, ఉప్పల అంటే ఏమిటో స్పష్టంగా చెప్పగలిగిన సమాచారం సాంప్రదాయికంగా వచ్చింది మాత్రం కాదు. పోతే, పోలాల అమావాస్య పండుగ చేసే విధానాన్ని పరిశీలించి, అలాటి విధానాలే మరెక్కడైనా వున్నాయేమో చూసి, విచారిస్తే పొలి అనేది మన అతి ప్రాచీనమయిన ప్రజనన దేవత అని స్పష్టమవుతుంది.

పోలాల అమావాస్య :

ఈ అమావాస్య శ్రావణ మాసంలో వస్తుంది. దీనికే పోలాంబా వ్రతమని, పోలేరమ్మ నోమని అనేక నామధేయాలున్నాయి. కొన్ని బ్రాహ్మణ కుటుంబాలలో ఈ వ్రతం తప్పనిసరిగా చేస్తారు. ఆనాడు రకరకాల కూరగాయలు అన్నీ కలగలుపు చేసి కూరవండుతారు. ఒక కందమొక్కను తెచ్చి, దానికే పోలేరమ్మ అని పేరుపెట్టి పూజ చేస్తారు. తర్వాత, ఒక వాకి ముత్తైదువను పిలిచి, పసుపు, కుంకుమ ఇచ్చి, అన్నోపహారమిస్తారు. కలవారు చీరసారె పెట్టి పూజించడమూ వుంది.

ఈ వ్రతం, దీని పద్ధతి ఈ రోజులలో ఎలా వున్నప్పటికీ, వ్రత విధానంలో మూడుముఖ్య విషయాలు మనకు కనిపిస్తాయి. ఒకటి:— దొరికిన కూరగాయలన్నిటితో కలగలుపువంట. రెండు:— కందమొక్క పూజ. మూడు:— వాకి ముత్తైదు ప్రాముఖ్యం. వీటిని అర్థమేమిటని అడిగితే, ఆచారం అంటారేగాని, సంతృప్తికరమైన వ్యాఖ్యచేయలేకపోతున్నారు. పంటలకాలంలో వచ్చే పండుగ కాబట్టి పంటలపట్ల ఆదరణ,

అభివాదం చేసే సంస్కార వ్యక్తం చేస్తుందని సరిపెట్టుకోవచ్చు. కంద పిలకపూజ స్పష్టంగా అందామా, మనకు పవిత్రమైన వృక్షాలు ఎన్నో వున్నాయి. అశ్వత్థం వుంది. అశ్వత్థ ప్రదక్షిణాలున్నాయి. ఉసిరిచెట్టు, ఉసిరిపూజలూ వున్నాయి. వృక్షపూజకు ప్రత్యక్ష సాక్షిగా ఇంటింటా తులసీ బృందావనాలున్నాయి. ఇవికాక, వైదికులకు పవిత్రమైన ఉదుంబర న్యగ్రోధఫలాది వృక్షాలున్నాయి. ఇంద్రునికి ప్రీతిపాత్రమైన మద్దిచెట్టు వుంది. సంతానప్రదమనుకుంటే, అక్షయవటం పేర్లు ఊరూరా కనిపిస్తాయి. అయినప్పుడు, ఎందుకూ చెందని కంద పిలకకు మాత్రమే పూజ చేయడమేమిటి? వైదిక, లౌకిక సంస్కృత సంప్రదాయాలు దీనికి సమాధానమివ్వడం లేదు. ఇక అగ్రవర్ణులయిన బ్రాహ్మణులు రైతులకు సైతం కులం తక్కువ వారయిన చాకి ముత్తైదువలను పూజించడమేమిటి? దీనికి శాస్త్రతంత్రంలో కొంత ఆధారం కనిపిస్తుంది. కౌలాచార శాక్తులు పంచకన్యలను పూజిస్తారు. వారి సంప్రదాయం ప్రకారం కన్యలంటే అవివాహితలైన అమ్మాయిలుకారు. వారు కుల కన్యలు. వారి కన్యాత్వం ఎప్పటికీ చెక్కుచెదరదు. అలాంటివారిలో కనిష్ఠాధిష్ఠిత రజకి, మాతంగి, చర్మకారిణి, [illegible], మొదలయినవారు. అయినప్పటికీ రజకి పూజకు సరైన ఆధారం కనిపించదు.

కృష్ణాసియనుల ఆచారం :

ఇందుకు మనం చరిత్రకు పూర్వపు చరిత్రను తవ్వితీయవలసి వుంటుంది. మానవ శాస్త్రజ్ఞులు తెలుగువారిని ఆస్ట్రలాయిడ్ జాతులతో చేరుస్తారు. ఇప్పుడు ఆస్ట్రలాయిడ్ మహాజాతికి చెందిన కుదుళ్ళు నాల్గు మాత్రమే సాంకర్యం లేకుండా మిగిలి వున్నాయి. అందులో ఇంకా మాతృపరంపరను వదిలిపోకుండా, మోటు వ్యవసాయమే ప్రధానవృత్తిగాగల వారు కృష్ణాసియనులు. వీరినే శాస్త్రజ్ఞులు మెలనీషియనులు అంటారు. మెలనిస్ అంటే నల్లరంగు. వీరు న్యూజిలాండు దగ్గర గల టోర్రి యాండ్ దీవులలో వున్నారు.

వీరు, వ్యవసాయపు తొలిదశలో వున్నారు. కాబట్టి వీరి వ్యావసాయిక తాంత్రిక సాధనాలు స్పష్టంగా, అర్థవంతంగా మనకు కనిపిస్తాయి. ప్రతివ్యావసాయిక జాతిలాగే ఈ జాతిలో కూడా కడుపు చలవగల తల్లికి గౌరవం ఎక్కువ. వంధ్యకు సమాజంలో గౌరవం లేకపోవడమేకాక, ఆమెను అంటరానిదానినిగాను చూస్తారు. ఆ సమాజంలో వ్యవసాయం ఇప్పటికీ స్త్రీలది. ప్రయోజన దేవతలు స్త్రీలు. వారి పౌరోహిత్యం కూడ స్త్రీలదే.

సమాజంలో చిన్న చూపునకు గురి అయిన స్త్రీలు, ప్రజనన దేవతల అనుగ్రహం సంపాదనం కోసం ఈ పురోహితలను ఆశ్రయించడం అలవాటు. అటువంటప్పుడు, వృద్ధపురోహిత ఈ వంధ్యను ఒకచోట కూర్చోబెట్టి ఎక్కువ సంతుకలిగి కడుపు చల్లగా వున్న తల్లికట్టువిడిచిన బట్టలను తెచ్చి, ఆమెమీద కప్పుతుంది. ఆ తర్వాత కొంత తంతునడిపి, రెండుచేతులు పైకెత్తి, "ఉ పోలేరో!" అని తమజాతి ప్రజననదేవతను ఆహ్వానించి, ఈ వంధ్యను ఆవహించమని కోరుతుంది. వారిభాషలో ఓ అన్న సంబోధనార్థకం ఆదిలోపిస్తే "ఉ" అవుతుంది. అప్పుడు "ఉపోలేరో!" అన్న మంత్రం మన ఇప్పటి భాషలో "ఓ పోలేరు" అవుతుంది. దీనిని బట్టి కృష్ణాసియనుల ప్రజనన దేవత పేరు పోలేరు అని తెలుస్తుంది.

ఈ ప్రజనన తంత్రంలో ప్రధానమయిన అంశం పవిమంది బట్టలను కన్నతల్లి కట్టువిడిచిన వస్త్రం మలవస్త్రం, తదితర వైయక్తిక సామగ్రి తంత్రప్రయోగానికి అత్యవసరమన్న సంగతి తంత్రశాస్త్రంతో పరిచయమున్న వారికందరికీ తెలుసు. సమాజం బాగా పెరిగి, వివిధవృత్తులుగా విడిపడిన తర్వాత కడుపు చలవగలిగిన తల్లి కట్టువిడిచిన వస్త్రం నుంచి పని కోసమైనా బాహాటంగా సంపాదించడం సాధ్యంకాదు. తాంత్రిక మతం ప్రకారం వైయక్తిక సామగ్రిలో నుంచి పని చేయవచ్చు. స్తంభన మారణాది దుష్ప్రయోగాలూ చేయవచ్చు. అందుకని, తన మంచినీ, తన పిల్లలమంచినీ, తన కడుపు చలవనూ కోరే ఏ తల్లీ అభివృద్ధి సమాజంలో ఆ వైయక్తిక వస్తువులను ఇచ్ఛికంగా ఇవ్వదు. అలాంటప్పుడు కడుపు చలవగల తల్లుల కట్టువిడిచిన వస్త్రాన్ని సేకరించగల శక్తి ఒక్క రజకికి మాత్రమే కలదు.

ఇప్పుడు, పోలేరమ్మ వ్రతంలో పోలేరు పదానికి మూలంతో పాటు రజకి ప్రాముఖ్యం కూడ మనకు దొరికింది.

ఆస్ట్రలాయిడ్ జాతులలో ప్రజనన దేవతపేరు "పోలేరు" అని మనకు కృష్ణాసియనుల అలవాటును బట్టి తెలిసింది. కానీ, దీనికి అర్థం ఏమిటో పోలేరు స్వరూపమేమిటో తెలుసుకోవాలంటే, కృష్ణాసియనుల కన్నా ఇంకా వెనుకపడివున్న తక్కిన కుదుళ్ళను తడవవలసి వుంటుంది. అలాంటివారిలో ఒక కుదురు లంకలోని వెడ్డాలు. మరొకటి అండమాను దీవులలోని నీగ్రిటోలు. ఇంకొకరు ఆస్ట్రేలియా ఆదివాసులు. వీరు విభిన్న పరిణామదశలలో వున్నారు. పండితులైన వారు, పరిశోధకులు ఈ జాతుల జీవనవిధానాలను, నమ్మకాలను భాషను పరిశీలిస్తే తెలుగువారి తొలినాటి ముచ్చటెన్నో వెలుగులోకి వస్తాయి.

ఇప్పుడు, తెలుగునాట కొన్ని బ్రాహ్మణ కుటుంబాలలో వున్న పోలాంబా వ్రతాన్ని తిరిగి పరిశీలిద్దాం. ఈ వ్రతంలో మనకు కనిపించినవి మూడు ముఖ్యాంశాలు గదా! కలగలపుకూర నేలతల్లి ప్రజనన శక్తి ఇబ్బడి ముబ్బడిగా పెరిగిన దానికి నిదర్శనం. కూరగాయలను వేర వేరుగా కాకుండా కలగలిపి వండడం ఆదిమజీవన విధానానికి శేషచిహ్నం. ప్రజనన శక్తికి ప్రతీక కందపిలక. చిన్న బోడిపెను విత్తగా, అది అంతకు కొన్ని వందలరెట్లు పెరుగుతుంది. ఒక అంశం విత్తగా, ఇన్ని వందల అంశాన్ని ఫలించే మొలక మనకు నిత్యం కనిపించే వాటిలో మరొకటిలేదు. అందుకనే ఎన్నో పవిత్రవృక్షాలున్నా, కందపిలకలే పోలేరమ్మ ముందు అగ్రపీఠం. ఇక చాకి ముత్తైదువ పూజ. ఆమెవల్ల పాలివస్త్రం కావాలి. దాన్ని సాధించాలంటే, ఆమెను ఎంతో మంచి చేసుకోవలసిన అవసరం వుంది. ఆదరించాలి, అభినందించాలి, అర్చించాలి, ఉడుగరలివ్వాలి, ఉపాయనాలివ్వాలి. ఆదే అలవాటు నేటికీ నిలిచింది, అసలు పాలివస్త్రం సంగతి, అర్థమూ కూడా పోయాయి.

పోలి పదాలు :

పోలి, పోలేరు, పోలేరమ్మ, పోలే, పొలం, లాంటి పదాలన్నిటికీ తెలుగువారి తొలి ప్రజనన దేవత అయిన పోలేరు మూలమని నికరంగా తేలింది.

ప్రజనన ప్రక్రియ కంతటికీ మూలం క్షేత్రం. అది ప్రజనన శీలంగా వుండడం కోసం తాంత్రిక క్రియలు జరిపి దానికి పొలం అని

పేరు పెట్టారు. సాముదాయిక వ్యవసాయం చేసే కుటుంబాలన్నీ కలిసి, పొలిని ఆవాహన చేసిన క్షేత్రాల చుట్టూ [illegible] ఆ గ్రామానికి పొలిమేర అనిపేరు.

అయితే, ఈ పొలిని ఆవాహనం చేయడం, [illegible] నిర్వహించడం ఎలా జరిగేది? ఆ తాంత్రిక ప్రక్రియ ఏమిటి? [illegible] ప్రజనన ప్రతీక కందపిలక అయితే, జంతువులో అలాంటిది పందిపిల్ల. ప్రాచీన వ్యవసాయిక దేశాలన్నిటిలోను పందిని ప్రత్యక్ష ప్రజనన శక్తిగా భావించి ఆరాధించేవారు. మన దేశంలో, మన తెలుగునాట [illegible]

నిన్న మొన్నటి వరకు గ్రామ ప్రజంతా కలిసి [illegible] పొల్లోనే వారు. వీరంతా గ్రామం పొలిమేరకు చేరి చిన్నగొయ్యి త్రవ్వి అందులో ఒక పందిపిల్లను పడవేసి, మహావేశంతో అరుస్తూ, బొబ్బలు పెడుతూ, దానిని కస కస కాళ్ళతో తొక్కేవారు. పొలంలో [illegible] పక్షులు ఈ కేకలకు పెడబొబ్బలకు భయపడి పారిపోగా, [illegible] నలిగిన పందిపిల్ల ప్రజననశక్తి గ్రామం పొలాలన్నింటికి వ్యాపిస్తుందని తొలి తెలుగువారి నమ్మకం. ఆ నమ్మకం [illegible], ఆ అర్థం తెలియక పోయినా, నిన్న మొన్నటి వరకు పొలి తొక్కడం తెలుగు పల్లెలలో ఆచారంగా వుండేది. ఇప్పటికీ మారుమూల పల్లెలలో వుండవచ్చు. అలా తొక్కిన తర్వాత, కేకలు బొబ్బలు పెడుతూ, ఆయకట్టు [illegible] చుట్టూ తిరిగి వచ్చేవారు. ఆ విధంగా తాము స్థాపించిన పొలికి ఒక ఆన, హద్దు ఏర్పడింది. ఇప్పుడు పొలిమేర అంటే గ్రామ నివేశనము అని అర్థం మిగిలింది. అలాగే అర్థంలేని కేకలకు, బొబ్బలకు పొలికేక, పొలి బొబ్బ అన్న అర్థం మిగిలింది. పొలి తొలికాలపు పొలి వ్యవసాయంలో పురుషాధిక్యంతోపాటు తాను కూడ పురుషరూపం దాల్చి పొలిపాటలలో పొలిగాడుగా ప్రత్యక్షమయింది. అయితే మనకు తోలుబొమ్మలలోను, వీధి నాటకాలలోను హాస్యగాడుగా మరొక పొలిగాడు— జుట్టుపోలిగాడు దర్శనమిస్తాడు. వీడెవడు? ఎక్కడినుంచి వూడిపడ్డాడు?

ప్రజనన క్రియ–కామతంత్రం

జుట్టుపోలిగాడు నిజానికి కేవలం హాస్యగాడు మాత్రమే కాదు, ప్రజనన శక్తి పుష్కలంగా గల రసికుడు. పానుగంటివారి సాక్షిలో "తోలు బొమ్మలు" అన్న వ్యాసం చదివిన వారికి ఈ జుట్టుపోలిగాడి ప్రతిభ అర్థమవుతుంది. జుట్టుపోలుగాడి ప్రియురాలు బంగారక్క. ఆమె వానికి మేనత్త. మేనత్త మేనల్లుడి సరసం మనకు ఇప్పుడు కాస్త ఎబ్బెట్టుగానే వుండవచ్చు. అయితే, "అత్తబోయిన వానికి ఆయుష్యమెక్కువ" అన్న మన వారి సామెతను వేమకూర వేంకటకవి సుభద్రార్జునుల నాటి విషయంలో గుర్తుకుతెచ్చి, కావ్యత్వ గౌరవం కల్పించాడు. ఏమైనా, సామెతగాను, వేమకూరవాని కవిత్వంలోను, తోలుబొమ్మలాటలోను దీనిని సహిస్తామే కాని, అది ఒకనాటి మన సమాజ నీతి అంటే మాత్రం ఒప్పుకోలేము.

కాని, మనకు పొలిని ప్రసాదించిన ఆ కృష్యాసీయులనె ఆశ్రయిస్తే, ఈ సమస్య కూడా పరిష్కారమవుతుంది. ఆ సమాజంలో వావి కలిసినవారు, కలియనివారు వేరు విస్పష్టంగా వుంటారు. కలియని వారితో కలుసుకలవడం పెద్ద తప్పు. తను తప్పిదాన్ని బాహాటంగా ఒప్పుకొని, ఆ [illegible] చేసుకోడం ఒక్కటే [illegible]

కలియనివారి ప్రదానవావి [illegible] సమాజంలో [illegible] [illegible] ఇది వావి కలిసిన [illegible] వరసలు. [illegible] అంటారు. [illegible] అయితే [illegible] [illegible] [illegible] [illegible] [illegible] పుట్టిన స్త్రీ మన బంగారక్క. [illegible] బంగారక్క [illegible]

[illegible] ప్రస్తావనగా [illegible] తొలి వ్యవసాయ దారులకు [illegible] అలాంటిదే [illegible] భావం కలగడం సహజం. అయితే భూదేవిలో దాగివున్న [illegible] ప్రజనన తంత్రంలో అనేక క్రియలు వెలిశాయి. ఒక్కటి— వాచికం. ప్రజనన క్రియలను విపులంగా, నగ్నంగా వర్ణించడం. ఒకనాడు ఇలాంటి వర్ణనకు ఎంతో పవిత్రత వుండేది. అత్యుత్తమంగా అలాంటి వర్ణనలు చేయడం [illegible] భావించేవారు. ఆ భావం దానురాను అలాంటి వర్ణనలో [illegible] ఆరోపించి [illegible] బూతులుగా పరిగణిస్తున్నాము. రెండవది — కాయికం. స్త్రీ పురుష సాముదాయిక కామక్రీడలు నేలతోనూ [illegible] సృష్టి [illegible] కలిగిస్తాయని ఆనాటి నాటి నమ్మకం. ఇవి ఒకనాడు సమాజంలో పవిత్రాలుగాను, గౌరవ ప్రదాలుగాను వుండి దానురాను బూతుగా పరిగణించబడినాయి.

అయితే, వ్యవసాయ భౌతిక సాధనాలు పెద్దగా పెంపొందనంత వరకు సమాజమూ, సమాజనీతి ఎంతగా పెంపొందినా, తాంత్రిక సాధనాల అవసరం పూర్తిగా పోదు. మనదేశంలో సర్వోత్కృష్ట జ్ఞానాలయిన తర్క తత్త్వ శాస్త్రాలు ఇతరులకు ఆశ్చర్యం కలిగేటంతగా పెంపొందినప్పటికీ, ప్రత్యక్ష శాస్త్రాలయిన సాంకేతిక యంత్ర శాస్త్రాలు పెద్దగా పెరగకపోవడం వల్ల, మన వ్యవసాయ పద్ధతులలో చెప్పుకోదగ్గ మార్పు రాలేదు. మొహెంజోదారో కాలంనాటి దుంపనాగలి నేటికీ వుంది. నాటి మోట, ఏతము, గూడలు లాంటి జలయంత్రాలే నేటికీ నడుస్తున్నాయి. నిన్న మొన్నటివరకు గోమయమే ప్రధానమైన ఎరువు. ఇలాగ భౌతిక సాధనాలలో పెంపుదల లేకపోవడం వల్ల, తాంత్రిక సాధనాల అవసరం ఏదో ఒక రూపంలో వుండి తీరుతుంది. పెంపొందించిన తత్త్వాలు ఎంత కోరాడినా తాంత్రిక సాధనాలను పూర్తిగా ఓడించలేవు.

అందుకోసమే నిన్న మొన్నటివరకు కామోద్దీపక శిల్పాలు, చిత్రాలు దేవాలయాలంకరణకు తప్పనిసరి అయ్యాయి. ఈ కామోద్దీపన ప్రక్రియకు సులభంగా అందుబాటులో వుండే దేవదాసీ గణాలు, దేవాలయ వ్యవస్థలో భాగమయ్యాయి. నిత్యమూ కాకపోయినా, ఏడాదికొకసారయినా భూమికి ప్రజననశక్తిని ప్రసాదించడంలో [illegible] వారందరూ పాల్గొనాలన్న నియమం కొన్ని పండుగల రూపంలో మిగిలింది. [illegible]

ప్రచారంలో వున్నా సాలీనో గుంటే పుట్టిన పండుగ. పేరు హోళీగా మారినం నాసా శాస్త్రరీత్యా సమ్మతించాలం. పైగా, హోళికి సంబంధిన సంస్కృత సాహిత్యంలో హోళా, హోళికాఖేల సాటు, హోలి పాకాలు గూడ కల్యాయనా ఇయ్యాలా. అవైదికమైన పండుగలు, ఆచారాలు అన్నిటిని, ఋగ్వేద ప్రధాన తాంత్రిక విధాన గర్భితవే శాస్త్రబద్ధం, వేద సంప్రదాయ ఎప్పుడు ఎవరు చేసం చెరాక న్యాయం కనిపెట్టారు పూర్వపు బ్రాహ్మణులు. హోళాకా న్యాయమంటే కొత్త పండుగవరి అని అర్థం. హోళీలాంటి పండుగలు మనదేశంలోనే కాదు, వ్యవసాయిక సమాజంగా మొదటినుంచి ప్రతిదేశంలోను వుంది. ఇటు ఆస్ట్రలాయిడ్ జాతులకు చెందిన సాలి, తాంత్రికత, అటు సుమేరియా నాగరికతకు చెందిన టమ్ముజ్, ఇష్తార్ల తాంత్రికత కలిసి, నేటి హోళీగా రూపొందింది. సుమేరియా టమ్ముజ్, ఇష్తార్లు అనేక దేశాలలో అనేక రూపాలెత్తారు. టమ్ముజ్ గ్రీకుల అడోనిస్ అయినాడు. ఇష్తార్ వారి కామదేవత అయిన వీనస్ అయింది. మధ్యలో సుమిత్రి, ప్రాసర్పైన్ కథలుగా రూపొందాయి. టమ్ముజ్ ఇష్తార్ ఇద్దరూ దేవతలు. ఇష్తార్ టమ్ముజ్‌ను ప్రేమిస్తుంది. వారి ప్రేమ ఫలించకముందే టమ్ముజ్ మరణిస్తాడు. ఇష్తార్ ప్రియుణ్ణి వెతుకుతూ పాతాళానికి వెళ్ళి దేవతలతో పోరి టమ్ముజ్‌ను సాధించుకొంటుంది. అయితే, ఆరునెలలు మాత్రమే భూమిమీద ఆమెతో వుంటాడు. మిగత ఆరు నెలలు తప్పనిసరిగా పాతాళంలో వుండాలి. విత్తనం ఆరునెలలు మృతావస్థలో పడివుండడాన్ని, మిగిలిన ఆరునెలలు జీవచైతన్యంతో మొక్కగా పెరిగి ఫలించడాన్ని ఈ కథలో చూచారు పండితులు. టమ్ముజ్ మృతి, పునర్జన్మల ఉత్సవాన్ని వ్యవసాయోత్సవంగా పశ్చిమదేశాలలో జరుపడం రివాజు. టమ్ముజ్ మరణానికి శోకం, పునరుత్థానానికి సంతోషం, మధ్యలో భూమి ప్రజనన శక్తికి ప్రోద్బలకంగా బూతుపాటలు, ఆటలు, టమ్ముజ్ మృతదేహ దహనం, ప్రజననశక్తి ప్రోద్బలకంగా ఆ బూడిదను పొలాలనిండ చల్లడం వర్షతంత్రక్రియగా నీరు ఎగజిమ్మడం — వీటన్నిటినీ కలిపి జర్మనీలో, ఇటలీలో, ఫ్రాన్సులో, రష్యాలో పశ్చిమాసియా అంతటా పూర్వం పెద్ద పండుగగా జరిపేవారు. మనదేశపు హోళీలోనూ ఈ అన్ని తాంత్రిక క్రియలూ వున్నాయి. కామదహనం చేస్తారు. కాముడు కాలిపోయినందుకు కల్ల ఏడ్పులు ఏడుస్తారు. బూతుపాటలు పాడతారు. బూడిద విరజిమ్ముతారు. రంగునీరు ఎగజిమ్ముతారు. కొందరు రైతుల పండుగ కూడ చేసుకుంటారు.

తంత్ర ప్రాబల్యం :

మన దేశంలో వ్యవసాయం వ్యాప్తిచెందిన కొలది వ్యవసాయదారుల తాంత్రిక సాధనాలను ఆదరించి అభిమానించిన వారు మాత్రమే వారి మధ్యన మనగలిగే పరిస్థితి వుండేది. అందుకనే ఎంత వేదవేదాంగ వేత్తలయిన వారైనా తాంత్రిక విద్య చేపట్టనిదే రైతులమధ్య మనుగడ సాగించలేక పోయేవారు. వ్యవసాయదారులలో పలుకుబడి, తద్వారా స్థిర జీవనావకాశం సంపాదింపగోరేవారంతా తమ తత్త్వాలు, తమ ధర్మాలు,ఏవైనప్పటికీ తంత్ర విద్యను మన్నించక తప్పలేదు. అందుకే బౌద్ధమతం కూడ వజ్రయానమనే ఒక తంత్రప్రక్రియను అనుసరించవలసివచ్చింది. అదివరకు ప్రజలలో వున్న వ్యవసాయదేవతలకు కొత్త పేర్లు పెట్టి స్వీకరించవలసి వచ్చింది. శంకర భగవత్పాదులవంటివారు తాము పూర్వపక్షరించిన సగుణోపాసనలో శక్తి దేవతారాధనకి ఎక్కువ ప్రాముఖ్యమిచ్చి పొగడక తప్పలేదు. భక్తిసారమ్యాన్ని బోధించిన విశిష్టాద్వైతులు కూడా మార్పులు చేర్పులతో తంత్రవిద్యను చేపట్టవలసి వచ్చింది.

వ్యవసాయగణాలు అభివృద్ధి చెంది లెక్కలకు స్థిరపడిన సమాజంలో అంతర్భాగమయ్యేటప్పుడు ఆయా గణపురోహితులు, సమాజ పురోహిత వర్గంలో చేరిపోయారు. అందుకని అతి ప్రాచీన గణాలతో కనిపించే అనేక అవైదికాచారాలు, సంప్రదాయాలు నేటి మన బ్రాహ్మణ్యంలో కనిపిస్తాయి. తెలుగుజాతి ఒక్క ఆస్ట్రలాయిడ్ జాతినుంచి మాత్రమే ఏర్పడిందికాదు. ఐంపులో పురు, కురు, తురు, భరతాది ఆర్యగణాలు, సుమేరు, అసుర, యాదు ఆది అసురగణాలు, మంగోల్ మహాజాలికి చెందిన టక్కానయను గణాలు — అంటే పోలినీషియను గణాలు — కూడా చేరాయి. బ్రహ్మహీనత కేశముండనం పోలినీషియన్ ఆచారం. ఈ గణాలన్ని జాతిలో లీనమయినప్పుడు, ఆయా గణ పురోహితులు తమతమ గణసంప్రదాయాలతో సహా బ్రాహ్మణవర్గంలో చేరారు. అలాగే గణముఖ్యులు క్షత్రియవర్గంలో చేరిపోయారు. భిల్లు గణం నుంచి పెంపొందిన గణముఖ్యులు మేవార్ మహారాజులై సూర్య వంశ క్షత్రియులయ్యారు. గోండ్‌గణం నుంచి వచ్చిన ముఖ్యులు చందేలా మహారాజులై సుక్షత్రియ వంశ్యులయ్యారు. పురోహితవర్గం వీరికి సూర్య చంద్రులలో ముట్టరికి లల్లి ఆర్యసంప్రదాయానికి, పురాణ సంప్రదాయానికి అతికింది.

దేశంలో వ్యవసాయం ప్రధానవృత్తిగా వున్నంత వరకు, వైజ్ఞానిక రంగాలలో సమాజం సాధిస్తున్న ప్రగతికి వ్యవసాయం దూరంగా వున్నంతవరకు వ్యవసాయోత్పత్తి సాధనాలలో ఎదుగు — బొదుగు లేనంత వరకు తాంత్రికసాధనాల ప్రాబల్యం తప్పదు.

ఒక రకమైన తాంత్రిక పద్ధతికి కాలదోషం పట్టినప్పుడు మరొక పద్ధతి కొత్తవేషంతో ముందుకు వస్తుంది. సాంప్రదాయిక తాంత్రికుల స్థానే కొత్త ఆహార్యంలో, కొత్త వాచికంతో కొత్త తాంత్రికులు పుట్టుకు వస్తారు. ఏ శక్తులవల్ల వ్యవసాయ సంపద పెరుగుతున్నదో తెలియని అజ్ఞానం వున్నంతకాలం పొలిగలుగు, పొలిగలుగు అని దీవన వినిపిస్తూనే వుంటుంది. పొలికేకలు వినిపిస్తూనే వుంటాయి.

మిత్రులు శ్రీ రాంభట్ల కృష్ణమూర్తిగారితో తరచు చర్చించిన విషయాల సారాంశమే ఈ వ్యాసం వారికి చాల ఋణపడి వున్నాను. శ్రీమతి పేరంచ అనసూయమ్మ మంచి పోలేరమ్మ, ముత్యాలమ్మ నోముల వివరాలు తెలుసుకున్నాను. ఆమె జానపద విజ్ఞానఖని. ఆమెకు నా కృతజ్ఞతలు.

ఈ వ్యాసానికి ఆధారమయిన పుస్తకాలను కింద పేర్కొంటున్నాను —

ఋగ్వేదం,

అధర్వణ వేదం,

The Sexual life of Sovages in North-Western Malanesia—Sri Bromslow Malinnoski.

Sex and Repression in Sovage Society—Some Author.

Golden Bough—Sir J. G. Frazer.

Our oriental Heritage—Will Durent.

తిరుపతి వేంకటకవుల దేవీభాగవతము

శ్రీ పి. గణపతిశాస్త్రి

సమగ్రసాహిత్య దృక్పథంతో పరిశీలిస్తే తిరుపతి వేంకటకవులు మన ఆధునికాంధ్ర కవితా ప్రస్థానానికి ఆద్యులని విమర్శకులందరు అంగీకరిస్తారు. అయితే దీనిలో కొన్ని అభిప్రాయభేధాలు లేకపోలేదు. కొంత లోతుగా ఆలోచిస్తే ఏ కవితోద్యమమయినా అకస్మాత్తుగా అవతరించదని స్పష్టపడుతుంది. తెనుగు కవితలో కూడా ఈ ఆధునికతలో క్రమక్రమంగానే పెంపొందిందే గాని ఒక్కమారుగా ఉద్భవించలేదు.

వెంకట పార్వతీశ్వర కవులు, శ్రీ రాయప్రోలు సుబ్బారావు, గురుజాడ అప్పారావు, ఆ పైన సాహితీసమితికవులు మాత్రమే ప్రత్యేకించి ఆధునిక కవితోద్యమానికి ఆద్యులని అభిమానించి వివదించేవా రనేకులున్నారు. వీరిలో కొందరు గురుజాడ అప్పారావు ఒక్కరు మాత్రమే మన ఆధునిక కవిత్వానికి అంకురార్పణ చేసిన ఆది కవి అని అభిమానిస్తారు. మరి కొందరు వెంకటపార్వతీశ్వరకవులకు ఇంకా కొందరు శ్రీ రాయప్రోలు వారికి ఈ గౌరవం కల్పిస్తారు. నిజానికి తిరుపతి వేంకటకవులతోనే ఈ ఆధునికత బాగా మొలకెత్తింది. ఆ తరువాత పైన పేర్కొన్న వారందరు కొద్దిగానో గొప్పగానో మన ఆధునిక కవితా సరస్వతికి శాయశక్తులా చేయూత ఇచ్చినవారే.

తిరుపతి వేంకటకవుల విశిష్టత

తిరుపతి వేంకటకవు లిద్దరు జన్మించక మునుపు ఆంధ్రకవిత చిత్రకవిత్వ శృంఖలాబంధనాలలో చిక్కుకుని చిట్లం కట్టినట్టి విద్వాంసులకు మాత్రమే వినోదదాయకంగా ఉండేది, ఆ పరిస్థితిలో కింకవీంద్ర ఘటా పంచాననులన్న ఘన బిరుద కంకణం ధరించిన ఈ కవులిద్దరు శ్రోతలకందరికి సులభగ్రాహ్యమై, హృద్యమమయిన తమ నిరర్గళాశు కవితావాహినితో అష్టావధాన శతావధానాలెన్నో గొప్పగా నిర్వహించి, సహృదయుల సమ్రూాతలాగించారు. శ్రవణానందాది వివిధ కావ్యాలతో, పాండవోద్యోగ విజయాది నాటకాలతో ఆంధ్రప్రజానీకం హృదయాలలోనే ఆస్థానకవీశ్వరులయినారు! అంతేకాదు. వారి సమాన కాలీనులు అటు పిమ్మట ప్రఖ్యాతిపొందిన కవీశ్వరులనేకులు తిరుపతి వేంకటకవుల శిష్యుల మనో, ప్రశిష్యులమనో ప్రకటించుకుని అది తమకొక గొప్ప గణ్యత అని ఆనందించారు. తెనుగుకవిత్వానికి సువిశాలమయిన ప్రజా హృదయంలో ప్రవేశం మొట్టమొదటగా ఈ జంటకవులతోనే ప్రారంభమయింది. అష్టావధానంలాగకాక, శతావధానం చాలామంది పృచ్ఛకులతో, శ్రోతలతో నిండిన ప్రక్రియ. అదీగాక ఇది ప్రత్యేకించి ఆశు కవితా ప్రధానమై, శతావధానుల స్వాదు కవితా, చాతురికొక్క, చక్కనిగీటురాయిగా పరిణమించింది. సునిశితమయిన జ్ఞాపకశక్తితో శ్రమంగా పద్యాలల్లగల శతావధాను లనేకులుండవచ్చును. కాని తిరుపతి వేంకటకవులిద్దరు ఆశుకవితామార్గంలోనే చమత్కారాలతో, చతోక్తులతో, జాను తెనుగు పలుకులతో జాతీయతా పూర్ణమయిన సరస కవితాసౌరభం గుబాళింప జేశారు, కనుకనే వీరి కవితాప్రస్థానానికి ఒక విశిష్టత ఏర్పడింది.

మన పురాణాల ప్రత్యేకత

ఆంధ్ర మహాభారతంతోనే మన పురాణ రచనకు అంకురార్పణ జరిగింది. నిజానికిది ఇతిహాసమే గాని పురాణం కాదు. అయినా ఆయా సమ్మట బయలుదేరిన తెనుగు పురాణాల రచనల కన్నింటికీ ఇది ఒక మేలుబంతిగా పరిణమించింది. ఇక్కడ ఒక విషయం ముఖ్యంగా గుర్తుంచుకోవాలి. మన కవిత్రయం వారుగాని, ఆపైన కాలంలో ఏనుబంగాదులు రచించిన శ్రీనాథాదులుగాని తమ కవితా సృష్టి అంతా చాలావరకు స్వతంత్రంగానే కొనసాగించారు. అంతేగాని, అనువాదాలుగాగాని, అనుసరణలుగాగాని వారు తమ రచనలేవి కొనసాగించలేదు. నిజానికి మన మహాభారతాది రచనలన్నీ మొత్తంమీద స్వకపోలకల్పితాలయిన మహాకావ్యాలే. ఆ మహాకావ్యాల మూల సంస్కృత రచనలు నిండు వైదగ్ధ్యమందినవి. ఆ గనులలో నుండి సేకరించిన మట్టి అంతా వారు మేలిమి బంగారుగా రూపొందించి, దానితో ఆంధ్రవాణికి ఎంతో మేలైన అంతగా తొడవులెన్నో సమర్పించారు. ఇంతమాత్రాన వారు స్వతంత్రకవులు కారనుకోవడం సరికాదు. షేక్స్పియరు తాను రచించిన నాటకాల కథలు గాథలు, ఇతివృత్తాలు సంఘటనలు చాలావరకు పూర్వరచనల నుండి స్వీకరించినట్టు విమర్శకులు నిరూపిస్తున్నారు. అంతమాత్రాన ఆ మహాకవి సర్వస్వతంత్రంలో ఎక్కడ భంగం కలగలేదు. దీనికి కాళిదాస మహాకవి అభిజ్ఞానశాకుంతలం కూడా ఒక చక్కని తార్కాణమే. దానిలోని కథ, ప్రధానమయిన ఘట్టాలు మహాభారతంలోనే కానవస్తున్నాయి. అయితే ఇవే మూలకథగా స్వీకరించి, చక్కగా మెరుగులు దిద్ది కాళిదాస మహాకవి తన రూపకంతో కవికుల గురువన్న ఘన ప్రతిష్ఠ గడించుకున్నాడు. ఇలాగే ఇదే ఇతివృత్తంతో బాటు మహాభారతంలోని ఘట్టాలు కూడా అనుసరించిన పిల్లలమర్రి పినవీరభద్రకవి సర్వస్వతంత్ర కవిగా సహృదయుల మన్నన అందుకున్నాడు.

దేవీ భాగవత రచన

తిరుపతి వేంకటకవులు కూడా తమ దేవీభాగవతంలో ఇదే విధమయిన ధోరణి అవలంబించారు. అదేమి విచిత్ర దురదృష్టమోగాని, మన తెనుగుమహాభారతంగాని, భాగవతంగాని, భాస్కర రామాయణంగాని ఒకేఒక్క చేతిమీదుగా పూర్తికాలేదు. తిరుపతి వేంకటకవుల దేవీభాగవతం కూడా ఇదేవిధంగా అయిదారుగురి చేతుల మీదుగా సమగ్రత సంతరించుకున్నది. మన భారత భాగవత రామాయణాలు అనేక కవులచేతుల మీదుగా పూర్తి కావడానికి సారస్వత చరిత్ర పరిశోధకులు అనేకవిధాల కారణాలు పేర్కొంటున్నారు. అయితే తిరుపతి వేంకటేశ్వరుల దేవీ భాగవతానికి అనేక కవులు చేయూత నివ్వడానికి ఆకవీశ్వరుల అపారమయిన శిష్యవాత్సల్యమే అభిమానమే ప్రధానకారణము.

రచనా కాలము

తిరుపతి వెంకటకవుల దేవీభాగవతం మొట్టమొదట వారి షష్ఠిపూర్తి మహోత్సవ సమయంలో వెలువడింది. ఆ తరువాత [illegible]

ప్రాంతంలో ద్వితీయ ముద్రణము, 1962 లో తృతీయ ముద్రణము వెలువడ్డాయి. అయితే దీని రచన ఇంచుమించుగా ఇరవై శతాబ్ది ప్రారంభ సమయానికి పూర్తి అయిఉండవచ్చును.

మొత్తంమీద దీనిలోని 12 స్కంధాలలోను నవమ దశమ స్కంధాలు తక్క మిగిలిన పది స్కంధాలు తిరుపతి వేంకటకవులే రచించారు. ఈ పది స్కంధాలలోను తిరిగి దివాకర్ల తిరుపతిశాస్త్రి రచించిన వెన్నో చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి రచించిన వెన్నో మనకిప్పుడు స్పష్టముగా తెలియుటు. ఈ జంటకవులు తాము రచించిన గ్రంధాల నన్నింటిని తిరుపతి వేంకటకవులిద్దరు రూపొందించిన రచనలుగానే ప్రకటించుకున్నారు. అయితే తిరుపతిశాస్త్రి రచన ప్రౌఢ కవితా పరిణతితో నిండినదని, వెంకటశాస్త్రి రచన ఇంతకన్నా ఎక్కువగా స్వాదువని, జన మనోరంజకమని విమర్శక లోకంలో ఒక విఖ్యాతి వ్యాపించింది.

వీరిద్దరు విడిచిపేసి అప్పగించిన దశమస్కంధం రచించిన కవి చెళ్ళపిళ్ళ చిన వెంకటశాస్త్రి. ఈయన చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి పినతండ్రి కుమారులు. చిన్ననాట అయన వద్దనే విద్యాభ్యాసం చేసి, కవితలో ప్రవీణులయి, తమ గురువరేణ్యుల అంగీకృతితో, ఆశీర్వాదంతో దశమస్కంధం పూర్తి చేశారు. అయినా ఇది తిరుపతి వేంకటకవి కృతిలాగే రచించి వారిలాగే చర్ల బ్రహ్మయశాస్త్రి పేర కృతి సమర్పణ చేశారు. ఇక నవమస్కంధం రచించిన వారు ముగ్గురు. వీరిలో రామకృష్ణ కవు లిద్దరు. దివాకర్ల తిరుపతిశాస్త్రిగారి కుమారులు శ్రీ వేంకటావధానిగారు మూడవ వారు. ఈ రామకృష్ణ కవులలో మొదటి వారు అకొండి రామమూర్తి. రెండవవారు నిశ్శంకుల కృష్ణమూర్తి. వీరుభయులు తూర్పు గోదావరిజిల్లా మురమళ్ళ పోలవరం గ్రామ వాస్తవ్యులు. అకొండి రామమూర్తి సాంప్రదాయకంగా సుప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు. ఇక నిశ్శంకుల కృష్ణమూర్తి మురమళ్ల పోలవరం గ్రామ కరణము. వీరిద్దరు సహాధ్యాయులు. సన్నిహిత మిత్రులు. చెళ్లపిళ్ళ వేంకటశాస్త్రిని చిరకాలంనించి పీడిస్తున్న అజీర్ణ రుగ్మత అకొండి రామమూర్తి వైద్య చాతురితో పూర్తిగా నయమయింది. చెళ్లపిళ్ల కవికి తిరిగి పరిపూర్ణారోగ్యం కలిగింది. ఈ వైద్యంకోసం చెళ్లపిళ్ల కవి 1898 ప్రాంతంలో మురమళ్ల పోలవరం వెళ్లి అక్కడ అకొండి రామమూర్తికవి ఇంట కొంతకాలం పాటున్నారు. అదే సందర్భంలో రామకృష్ణకవుల నిద్దరిని దేవీభాగవతంలో నవమ స్కంధం తెనిగించవలసిందని ప్రోత్సహించారు. దాని ఫలితమే ఈ రచన.

అయితే ఇక్కడ ఒక్క విషయం మాత్రం స్పష్టంగా బోధపడడం లేదు. మూల సంస్కృతదేవీ భాగవతంలో పన్నెండు స్కంధాలలోను ఉన్న అధ్యాయాలన్ని కలిసి మొత్తం మీద మూడునూరుల మీద పదిహేనిమిది. సంస్కృతదేవీ భాగవతంలోని అధ్యాయాల విభజన పద్ధతి తిరుపతి వెంకటకవు లనుసరించలేదు. మొత్తం మీద దేవీభాగవతం అంతా పన్నెండు స్కంధాలుగానే రచించారు. అంతే. నవమ స్కంధం మిగిలిన స్కంధాలన్నిటికన్న చాలా పెద్దది. దీనిలో అయిదు పదులదాకా అధ్యాయాలున్నాయి.

ఈ అధ్యాయాలలో మొట్టమొదటి అయిదు, చిట్టచివరి పదహారు అధ్యాయాలు మాత్రమే తాము తెనిగించామని అంటున్నారు శ్రీ వేంకటావధానిగారు.

"సాకల్యం బొనరింప నేర్చియు.
విశ్వ శ్రేయముం గూర్చు నీ
శ్రీ కల్యాణద మైన కృత్యముల
వాసిన్ బున్నెముం బంచగా
నా కాంక్షించియు, ఆదినైదు తుది రెం
డధ్యాయముల్ పేర్మియై
నాకున్ వీడిన రామకృష్ణులకు
సంధానింతు గ్రైమోడ్పులన్."

అయితే తిరుపతి వెంకట కవుల దేవీభాగవతంలో అధ్యాయ విభజన లేక పోయినందువల్ల వెంకటావధానిగారి రచన ఎక్కడనించి ప్రారంభించిందో స్పష్టపడడం లేదు. తాము సమర్థులయినా రామకృష్ణకవులే భాగం తెనిగించక తమకు విడిచి వేశారంటున్నారు శ్రీ వేంకటావధానిగారు. కాని తృతీయ దేవీ భాగవత ముద్రణ పీఠికలో రామకృష్ణ కవులు నవమస్కంధ రచనలో ఏదో కారణం వల్ల కొంతభాగం ప్రక్షిప్తమయినదని, కనక, శ్రీ దివాకర్ల వేంకటావధానిగారా ప్రక్షిప్త భాగం పూరించారని వ్రాస్తున్నారు చెళ్లపిళ్లవారి కుమారులు శ్రీ చెళ్లపిళ్ల దుర్గేశ్వర శాస్త్రిగారు. ప్రక్షిప్తమయినదంటే శిథిలమయినదనా వీరి అభిప్రాయం? లేకపోతే వేరొక రెవరయినా ఆయాభాగాలలో తమ కవిత చేరిస్తే అది తొలగించి, శ్రీ వేంకటావధానిగారా భాగం పూరించారనా వీరి వివరణ. ఏది ఏమయినా ఈ విషయంలో పాఠకుల సందేహం తొలగించి, వేరొక ముద్రణలోనయినా విస్పష్టంగా ప్రకటించి ఆ భాగం ప్రత్యేక శీర్షికతో ముద్రించవలసిన ఆవశ్యకత ఎంతయినా ఉన్నది.

దేవీభాగవతం మహాపురాణమే

దేవీ భాగవతం మహాపురాణమా? లేక ఇది ఉపపురాణమా? శ్రీ కృష్ణపరమయిన శ్రీమద్భాగవతమే మహాపురాణమా? అని చాలా కాలం నించి ఒక వివాదం విద్వాంసులలో చెలరేగింది దీనికి తిరుపతి వేంకటకవులు తమ దేవీభాగవత ప్రస్తావనలో ఇచ్చిన శ్రుతి సమాధానం మరి తిరుగులేనిదని అనిపిస్తుంది.

"వ్యాసుడొనర్చినట్టి యుర
భారత మన్యపురాణజాలముల్
రోసిన మీద దీని దగ
రోసితిరేని, గవిత్వ శైలి యొం
డై సరి వచ్చు వేరొకటి
యన్యకృతంబని తోచుగాని, యా
వ్యాసుని శైలిగా., దిదె మహా
కవి, వేద్యము గాక యుండునే!"

సంస్కృత దేవీభాగవత శైలి, శ్రీ మద్భాగవత శైలి జాగ్రత్తగా పరిశీలించినప్పుడు శ్రీ మద్భాగవతం కన్న దేవీ భాగవతమే బహు ప్రాచీనమని స్ఫురిస్తుంది. ఈ మహాపురాణంలో అడుగడుగునా, ఆర్షప్రయోగాలు, సంధులు కొకొల్లలుగా గోచరిస్తాయి. అదిగాక సంస్కృతదేవీ భాగవత వ్యాఖ్యాత, నీలకంఠ పండితుడు కూడా తన వ్యాఖ్యాన ప్రారంభంలో దేవీభాగవతమే కృష్ణ ద్వైపాయనకృతమని సహేతుకంగా చక్కగా నిరూపించాడు. అనేక సంస్కృత సాహిత్య విమర్శకులు శ్రీమద్భాగ

వతం వ్యాసదేవకృతమని నిర్ణయించారు. ఇంకా లోతుగా పరిశీలిస్తే ఆయా ఘట్టాలలో పురాణ కథన పద్ధతిలో శ్రీమద్భాగవతం దేవీ భాగవతానుకరణమని నిశ్చయించుకోవచ్చును. అయితే వేంకట కవులు నిరూపించినట్లు అయా చారిత్రికాధారాల జోలికి పోక, కేవలం శైలిని బట్టి పరిశీలిస్తే దేవీభాగవతమే కృష్ణద్వైపాయన కృతమని పునిశిత పరిశీలకులు కొందరికి తప్పక స్ఫురించి తీరుతుంది. అయితే దీనిలో రాధా పూజాది సంప్రదాయాలు కొన్ని అర్వాచీనకాలవి కొంద రనవచ్చును గాని, ఇవి ప్రక్షిప్తాలయి ఉండవచ్చును.

అభిమాన కృతి

తిరుపతి వేంకట కవులు ఎన్ని గ్రంథాలు రచించినా దేవీ భాగవతమే ఆ జంటకవుల అభిమానకృతి అని స్పష్టమవుతుంది. దీనిలో వారు తమ పూర్వుల ప్రశస్తి చేసి, విద్యాభ్యాసాలు మొదలయినవన్ని ఉగ్గడించి, విశేషంగా చర్ల బ్రహ్మయ్యశాస్త్రి గురు ప్రశంసలో ఆ మహనీయుని పేర తమ కృతి అంకితం చేసి కృతకృత్యులమయినామని ఆనందించారు. ఇంతేకాక, దీనిలో మనకున్న చిన్న తెనుగు వ్యాకరణాన్ని గురించి దానిని బట్టి ఆయా ప్రయోగాల సాధుత్వాసాధుత్వాల నిర్ణయాలను గూర్చి విశేషంగా చర్చించి తాము మహాకవుల ప్రయోగాలే ఒరవడిగా గ్రహించి రచన చేస్తున్నామని, సంకుచితమయిన తెనుగు వ్యాకరణం పరిధిలో ఇది కొనసాగలేదని విస్పష్టంగా వివరించారు. వ్యావహారిక గ్రాంథికాంధ్ర భాషల వివాదాల సమయం విఖ్యాతికెక్కిన వీరి "తెలుగునకున్న వ్యాకరణ దీపము చిన్నది" అన్న పద్యం దేవీభాగవతంలోనిదే!

"తెలుగునకున్న వ్యాకరణ
దీపము చిన్నది, గ్రాహ్యమంతయు వె
ల్గులు కొనియాడు భారతము
తప్పన శక్యము గాదు ; దానిలో
గలిగిన లక్ష్య భేదములు
కాదన కాదృతి సంగ్రహించి, వి
జ్ఞుల గతి నిందు గూర్చెదరు
చక్కగ దిర్పతి వేంకటేశ్వరుల్"

— ప్రథమ స్కంధము— 35

"వ్యాకరణ మొక్కటె త్రోవ, మ
హా కవు లోకత్రోవ, కోశములిల యొక్క త్రో
వై కనుపట్టెడి నీ భా
షా కావ్యమ్ములను దరుచు చదివిన కొలదిన్"

— ప్రథమ స్కంధము— 26

ప్రథమ దేవీభాగవతము

ఎన్ని పురాణాలున్నా అంతకు మునుపు విలసిల్లిన మహాకవులెవ్వరు దేవీభాగవతం తెనిగించలేదని తామే మొట్టమొదటగా దీనిని చేపట్టామని తిరుపతి వేంకటేశ్వరు లన్నారు.

"ఎన్ని పురాణమ్ములు తా
మన్నియు నాంధ్రీకరించి, యమకంపము గా
కున్నన్ దీనిని విడుతురె,
సన్నుతు భట్టాదికవి జనమ్ములు మాకున్?"

మాకు తెలిసినంతవరకు పద్యాత్మకాలయిన ఆంధ్ర దేవీ భాగవతాలు ఇంకా మూడున్నాయి. ఈ భాగవతాల రచయితలు ముఖ్యులు మాచయామాత్యులు, దాసు శ్రీరాములు, శ్రీనాథ సుబ్బారాయశాస్త్రి. వీరిలో మాచయామాత్యుల దేవీభాగవతం తిరుపతి వేంకటకవుల దేవీభాగవతం కన్న రచనలో పంచెం ప్రాచీనమయినది. అయితే ఈ సత్యాన్ని బట్టి ఇది ఈ జంట కవుల దేవీభాగవత రచనా కాలాని కింకా వెలువడలేదని. దాని సంగతి వీరికి తెలియనే తెలియదని వూహించుకోవలసి ఉన్నది.

ఊర్వశీ పురూరవ ఘట్టము

ఊర్వశిగాధ ఋగ్వేద సూక్తంలోనే వినవస్తున్నది. ఈ ఊర్వశి రవీంద్రుని ఊర్వశి కవితలో బహుముఖ సౌరంగా, అదర్శ సౌందర్యవిధిగా సాక్షాత్కరిస్తున్నది. శ్రీ దేవులపల్లి వ్రేంకట కృష్ణశాస్త్రిగారి ఊర్వశి కావ్యంలో ఈ ఊర్వశి మరింత ఆదర్శమనోహారిణిగా స్వప్నసదృశంగ చేస్తున్నది అదీ గాక శ్రీమన్నారాయణదేవుని ఊరువుల నుండి అవతరించిన అతిలోక సౌందర్యరాశి.

అయితే వ్యాసమహర్షి దేవీభాగవతంలో ఊర్వశి సౌందర్యం కన్న క్రౌర్యమే అత్యధికము! మూల దేవీభాగవతంలో ఈ క్రౌర్యమునకు పరాకాష్ఠ చేరుకుంటుంది. పురూరవుడు పిచ్చివాడై పలుదేశాలలో ఊర్వశికోసం పరిభ్రమిస్తూ కురుక్షేత్రంలో ఆ సుందరిని చూచి పరిపరి విధాల వాపోతాడు తానింక మరణించుచున్నట్లు ఏనికట్టిన తోడేళ్ల మూకుల పైబడి భక్షించగలవని మొరపెట్టుకుంటాడు. ఊర్వశీ ప్రగాఢాలింగన భాగ్యంతో నివశించిన ఈ దేహం క్రూరమృగాలపాలు కాగలదని పలవరిస్తాడు. ఆమెకోసం పలుదేశాలలో పరిభ్రమించి పేలపైకూలి పోబోతున్నట్లు వాపోతాడు. ఆ మూల శ్లోకాలివి

"అయో! జాయే! తిష్ఠ! తిష్ఠ! ఘోరే వచ్యాంసి మిశ్రాణి
మాం త్వం త్యజసి సంకాంతం వశగం చాద్య నాగనమ్
నవో దేహోయం పతత్యద్య దేవి దూరం ప్రతిష్ఠ్యయా
ఖాదం త్వేనం వృకాం కాకాఃత్వయా త్యక్తం వరోరుయత్"

— ప్రథమస్కంధము, త్రయోదశాధ్యాయము

ఈ క్రౌర్యం తిరుపతి వేంకటకవుల దేవీభాగవతంలో చాలా చెప్ప బడింది. వారిది విడిచివేసి, ఊర్వశి దేవవేశ్య కనుక ఆమెకీ చపలచిత్తం సహజమే అన్నట్టు సమర్థించారు. అంతే!

"వెలయాండ్రెక్కడ కూర్మి యెక్కడ?
దయా విశ్వాస భావమ్ము లె
క్కడ? లో లో దలపోయ నేరకిటు మూర్ఖత్వం
బూనగా జెల్లునే
కలలోనైనను వార కామినుల సాం
గత్యంబు వాంఛింతురే!
గలదే సూత్రము గట్టినట్టి
మగడొక్కండంచు మా జాతికిన్"

అంటుంది ఊర్వశి. ఈ వేశ్యా ధోరణి ప్రసక్తి మూల దేవీభాగవతంలో లేదు. తిరుపతి వేంకట కవుల కాలంలో బాగా వ్యాప్తి పొందిన దేవదాసి వృత్తి నిర్మూలనోద్యమ ప్రచారమే దీనికి దోహదం కలిగించి ఉండవచ్చును. వారి స్వకపోలకల్పితమయిన ప్రవచనాంశంలో కూడా ప్రధాన లక్ష్యమిదే! సంస్కృత దేవీభాగవతంలో, ఈ ముఖ్యంలో వ్యాస మహర్షి హృదయంలో వెలిగేది మహిళలో స్త్రీ క్రౌర్య వర్ణనమే ప్రధాన లక్ష్యము. దాని కుదాహరణమే ఈ ఊర్వశి పురూరవుల చరిత్ర వర్ణనము

దీనిలో అనావశ్యకమయిన విశ్వామిత్ర ప్రసక్తి చొప్పించడంవల్ల ఆ ప్రధాన లక్ష్యం నెరవేరలేదు! వేరొకచోట వీరి భాగవతంలో ఇలాంటిదే ఇంకొక వారంగనా గోష్ఠి ప్రసక్తి కనిపిస్తుంది.

మూలంలో ఊర్వశి పురూరవ చక్రవర్తిని "మూర్ఖ!" అని సంబోధిస్తుంది. తిరుపతి వెంకటకవులు పై పద్యంలో ఆ సంబోధన "మౌర్ఖ్యం బూనగ నెల్లనే!" అని మార్చి ఈ ఘట్టంలో ఊర్వశి క్రౌర్యం బాగా చెప్పినారు. ఈ ఘట్టం వీరి రచనా కుశలత్వం కలిగించడం లేదు.

దేవీ భాగవతం ప్రథమముద్రణ జరిగినప్పుడు దానిలో కొన్ని సవరణలు చేసుకున్నట్లు వెంకటశాస్త్రి అన్నారని వారి కుమారులు దుర్గేశ్వరశాస్త్రి తమ పీఠికలో తెలియజేశారు. ఆ సవరణలు వేంకటశాస్త్రి స్వయంగా దుర్గేశ్వర శాస్త్రిగారికి తెలియజేశారు. అవి ద్వితీయ ముద్రణలో చేరాయట. అయితే ఇంకా కొన్ని సవరించవలసినవి ఉన్నాయని తెలియజేసిన ఎడల తమ కృతజ్ఞులమని సంపాదకులు చెబుతున్నారు. ఇటువంటి సవరణ కొక చిన్న ఉదాహరణ.

"నెలయాంద్రెక్కడ గూర్మెలెక్కడ ద
యా విశ్వాస భావమ్ము లె
క్కడ"

ఇక్కడ రెండవ పాదంలో ప్రాసలో ల బదులు "డ" పడి ప్రాస భంగమయింది. ఇది చిన్న సవరణవల్ల తిన్నబడే పద్యంకాదు. కనకనే దీని మార్చక, అలాగే విడిచివేశారనుకుంటాను. ఇటువంటి పట్టులలో పెద్దమార్పు చెయ్యడం కన్న అలాగ విడిచిపెట్టి, అశోధ్యాపికలో సూచించడమే సరియయిన ప్రచురణ పద్ధతి.

సరస సరళ కవిత

తిరుపతి వేంకటకవులు చాలా ఘట్టాలలో స్వతంత్ర ధోరణి అవలంబించారని అనుకున్నాము. దీనికి వారికి సహజమయిన విదగ్ధతాకు కవితా ధోరణి తోడయింది. ఇదే ఊర్వశీ పురూరవ ఘట్టంలో పురూరవుని కోసం వారి స్వకపోల కల్పన కొక చక్కని ఉదాహరణ. దీనిలోని భావాలేవి మూలంలో లేవు.

సీ. "రమణి నీయాలింగనము చొప్పడమి నాకు
రాత్రులెల్లను శివరాత్రులాయె.
పూబోడి! నీదు తాంబూల ముబ్బమి నాకు
దినములెల్లను హరి దినములాయె!
కలికి! నీ తో బొందు గలుగమి యుండెను నాకు
క్షణములెల్లను దీర్ఘక్షణములాయె!,
గీ. కలన! నిన్నెన్నగ వెన్నెలలకు బొక్కు
భాగ్యమబ్బమి నా కెల్ల పక్షములను
గను పక్షములాయె! నీకిది గొప్ప
కాల నేగతి పేర్చిలుమ లతాంగి!"

— ప్రథమ స్కంధము. 336

ఇది వీరి సరళ సహజ కవితా ధోరణి. అలాగని ఈ సరళత సర్వత్ర ఒకే విధంగా కొనసాగిందని భావించడం పొరపాటే అవుతుంది. అయా ఘట్టాల కనుగుణంగా పలువిధాల శైలీ మార్పు చూపించారు. ఇది దేవీస్తుతి పరమయిన ఉత్పలమాలిక

"లక్ష్మి! జగత్ర్రయీ భరణ
దక్షకటాక్ష కళా విలాస, యుత్
ఫుల్లసముల్ల సత్ కమల
తుల్యముఖీ! ప్రకృతి స్వరూపిణీ!
పల్లవపాణి! నిత్య శివ
భాగ్యవిధాయిని, సర్వరూప సం
పల్లిత దేవా! దివ్యపదపీ
పరిభాసిని! మత్కాశీ!"

ఇలాగ వీరి వివిధ శైలీ విన్యాసాలకెన్నయినా తార్కాణాల చెప్పవచ్చును. తిరుపతి వేంకట కవుల దేవీభాగవతం వారి కవితా రచనలన్నింటిలోను తలమానికము. ఇది వారు తమ ప్రత్యేక నైపుణి ప్రదర్శించుకున్న అభిమాన కృతి. ఆధునికాంధ్ర కవిత్వ పరిణామంలో పరిణతిలో ప్రప్రథమంగా పేర్కొనదగినది ఈ దేవీభాగవతమే. ఈ అరుణంలో వీరి ప్రముఖ శిష్యులు కాటూరి పింగళ కవులిరువురు తమ సౌందరనందంలో వేంకటశాస్త్రిని గురించి చేసిన ఈ ప్రశస్తిలో అతిశయోక్తి లేదు.

"కేవలతోడు బొత్తుపరకు కేల్
గలవం దలపోసి కాదు, వీ
చేతము మెచ్చగా గవిత
జెప్పగనేర్తు మటంచు గాదు, వి
ఖ్యాతికి గా దికేమునిస
నద్భుతవాంధ్రకవి ప్రపంచ వి
ఖ్యాతకు భక్తిమై మదుగరల్
మటయుంచెడి పూజన్యయే సుమీ!"

తెలుగులో అసమాపకక్రియ: క్త్వార్థకం

శ్రీ చేకూరి రామారావు

ఒకటికన్నా ఎక్కువ క్రియలున్న తెలుగువాక్యంలో—చివరి క్రియ సమాపక రూపంలోనూ, మిగతా క్రియలు అసమాపక రూపంలోనూ ఉండవచ్చు. తెలుగులో సమాపక అసమాపక క్రియలను గుర్తు పట్టటం తేలిక. ఏవో కొన్ని క్రియలకు తప్ప (తెలుగు, వచ్చు వంటివి) సమాపక క్రియలన్నిటికీ చివర కర్తృ పదాన్ని సూచించే క్రియా విభక్తులు (ను, వు, డు, దు, రు,) చేరతై. భూతకాలిక వ్యతిరేక క్రియా రూపాల వంటి వాటిల్లో (రాలేదు, పోలేదు, రాలేదు వంటివి) కర్తృబోధకమైన క్రియా విభక్తులు లేక పోయినా పాటి ఉదాహరణ రాల వల్ల సమాపక క్రియల్ని గుర్తుపట్టవచ్చు. అసమాపక క్రియలకు క్రియా విభక్తులు చేరవు. కాలబోధక ప్రత్యయాలకు సరూపమైన ప్రత్యయాలు చేరతై.

అసమాపక క్రియల్ని రెండు రకాలుగా విభజించవచ్చు. సమాపక క్రియా వ్యాపారానికన్నా ముందు జరగటానికి ఉద్దేశించిన వ్యాపారాన్ని సూచించేవాటిని క్త్వార్థకాలని, సమాపక క్రియావ్యాపారంతో పాటే జరిగే వ్యాపారాల్ని సూచించే వాటిని శత్రర్థకాలని వ్యవహరించటం సాంప్రదాయికం. తెలుగులో వీటికన్నా వేరేరకమైన మాటలు రచనా వ్యవహారంలో కనిపించటం లేదు గనుక ప్రస్తుతానికి వాటి ప్రయోగౌచిత్యాన్ని గురించిన విచికిత్స మానేసి వాటిని యథాతథంగా వాడుతున్నారు.

క్త్వార్థక క్రియారూపం ధాతువుకు—ఇ అనే ప్రత్యయం చేర్చటం వల్ల ఏర్పడుతుంది. దీనికి వ్యతిరేక రూపాలు రెండున్నై. ఒకటి—అకుండా, రెండోది— అక, అనే ప్రత్యయాలు చేర్చటంవల్ల ఏర్పడతై. శత్రర్థకరూపం—తూ —టూ అనే ప్రత్యయారూపాలు చేర్చటం వల్ల (అన్వాదులకు —టూ, మిగతా ధాతువులకు—తూ చేరుతుంది.) ఏర్పడుతుంది. తిను ధాతువుల ఉదాహరణగా గ్రహిస్తే రూపాలు ఇట్లా ఉంటై.

క్త్వార్థక: తిని, తినకుండా, తినక
శత్రర్థక: తింటూ.
ఈ క్రియలతో వాక్యాలిట్లా ఉంటై.

1. సుజాత అన్నంతిని నిద్రపోయింది.
2. సుజాత అన్నంతినకుండా నిద్ర పోయింది.
3. సుజాత అన్నం తినక నిద్ర పోయింది.
4. సుజాత అన్నంతినక చిక్కి పోయింది.
5. సుజాత అన్నం తింటూ నిద్రపోయింది.

వీటిలో వాక్యం (3) ఆధునిక భాషలో వ్యాకరణ సమ్మతంకాదు. ప్రాచీన భాషలో ఇట్లాంటి ప్రయోగాలు వ్యాకరణ సమ్మతాలు. ప్రాచీన భాషలో తినకుండా, తినక వంటి రెండు క్రియా రూపాలూ ఒకే అర్థంలో వాడబడినట్లు కనిపిస్తున్నది. ఆధునిక భాషలో ఈ రెండు రూపాలూ వేర్వేరు భిన్న ప్రయోజనాల్ని నిర్వహిస్తున్నై.

ఈ వ్యాసం క్త్వార్థక క్రియా ప్రయోగాలకే పరిమితం. క్త్వార్థక క్రియ చాలా అర్థాల్లో ప్రయుక్తమవుతుంది. వాటిల్లో కొన్ని మాత్రమే ప్రస్తావిస్తాను. అన్నిటినీ చర్చించటానికి వ్యాసం విస్తరభీతి ఒప్పుకోదు కాబట్టి. వాటిల్లో వ్యాకరణకు సరిగా లొంగనివి చాలా ఉన్నై. లోతైన పరిశోధన జరిగితేనే గాని కొన్నిటి స్వరూపం సరిగా వాటినిగురించి చెప్పటం సాధ్యం కాదు.

క్త్వార్థక ప్రయోగ లక్షణాన్ని ప్రాచీన వ్యాకర్తలు కూడా కొంతవరకు గ్రహించారు. ఉదాహరణకు బాలవ్యాకరణ "సమాన [illegible] పూర్వ, కాలంబునందు [illegible]" (క్రియా—38) అనే సూత్రంలో చిన్నయసూరి ఒకే కర్తృత్వంగల క్త్వార్థక క్రియలు పూర్వవ్యాపారాల్ని బోధిస్తున్నట్లు సూచించాడు. ఉదాహరణకు ఈ క్రింది వాక్యాల్ని గమనించండి.

1. సుజాత అన్నంతిని నిద్ర పోయింది.

* 6. సుజాత అన్నంతిని సుజాత నిద్రపోయింది.

* 7. సుజాత అన్నంతిని ఆలమ్మాయి నిద్ర పోయింది.

* 8. సుజాత అన్నంతిని సుశీల నిద్ర పోయింది.

ఈ పై వాక్యాల్లో (ఈ వ్యాసంలో మిగతా చోట్లకూడా) పువ్వు గుర్తు ఉన్న వాక్యాలు వ్యాకరణ విరుద్ధాలు. మొదటి వాక్యంలో అన్నంతిను, నిద్రపోవు అనే రెండు వ్యాపారాలకూ ఆశ్రయమైన కర్త సుజాతే. వాక్యం (6)లో కూడా రెండు వ్యాపారాలకూ సుజాతే కర్త అయినా, కర్తృపదం పునరావృతం కావటం వల్ల, అర్థబోధ కలుగుతున్నా వాక్యం సరి అయిందికాదు. వాక్యం (7)లో సుజాత ఆలమ్మాయి అనే పదాలతో ఒకే కర్తని వ్యవహరించదల్చుకున్నా తెలుగు వాక్యం అందుకు అనుమతించదు. వాక్యం (8)లో రెండు వ్యాపారాలకూ కర్తలు వేరు వేరు. అందు వల్ల ఈ వాక్యంకూడా వ్యాకరణ విరుద్ధమే అవుతున్నది. పై వాక్యాల్ని బట్టి క్త్వార్థక ప్రవర్తనము గురించి ఈ క్రింది విధి విశేషాల్ని గ్రహించవచ్చు.

భిన్న వ్యాపార బోధకమైన వాక్యంలో క్త్వార్థక క్రియా శ్రయమైన కర్త, సమాపక క్రియా శ్రయమైన కర్త ఒకటే అయి ఉండాలి. అందులో పునరుక్తమైన కర్తృపదాలు లోపించాలి. కర్తృపదాలు సమరూపకమూ సమబోధకమూ అయినప్పుడు ఇట్లాంటిలోపం జరుగుతుంది. (దీన్ని సనామబంధలోపమాత్రమని పరివర్తన వ్యాకర్తలూ వ్యవహరిస్తారు.)

పైన చెప్పిన నియమాలు క్త్వార్థకం బదులు శత్రర్థకం ఉన్నా వర్తిస్తై. అందువల్ల, పై సూత్రీకరణలో శత్రర్థ క్రియను కూడా చేర్చుకోవాలి. అందుకు ఈ క్రింది వ్యాకరణ విరుద్ధ వాక్యం ఉదాహరణగా గ్రహించవచ్చు.

9. సుజాత అన్నం తింటూ సుశీల నిద్ర పోయింది.

క్వార్థక శత్రర్థక వాక్యాలకు సమానార్థకాలుగా కనిపించే వాక్యాలు కొన్ని ఉన్నై.

10. సుజాత అన్నం తిన్న తరువాత నిద్ర పోయింది.


11. సుజాత అన్నం తింటూ ఉండగా నిద్ర పోయింది.

వాక్యం (10) వాక్యం (1) కి, వాక్యం 11) వాక్యం (5) కూ క్రమంగా సమానార్థకాలు. అయితే 10, 11 వాక్యాలు వాటి సమానార్థక వాక్యాల కన్నా ప్రవర్తనలో భిన్నాలు. ఈ వాక్యాలు భిన్న కర్తలను సహిస్తై. పూర్వోదాహృత వాక్యాలు భిన్నకర్తలను సహించవు. అంటే 12, 13 వాక్యాలు వ్యాకరణ సమ్మతాలు.


12. సుజాత అన్నం తిన్న తరవాత సుశీల నిద్ర పోయింది.

13. సుజాత అన్నం తింటూ ఉండగా సుశీల నిద్ర పోయింది.


వ్యాకరణ సమ్మతమయితే 8, 9 వాక్యాలు క్రమంగా 12,13 వాక్యాలకు సమానార్థకాలయి ఉండేవి. సమానార్థకమైన వాక్య ద్వయంలో ఒక్క వ్యాకరణ నియమాలుండటం విశేషం. నిజానికి ఇవి సమానార్థకాలు కాకుండా అయినా ఉండాలి. విశేషమైన కారణ మేదైనా ఉండే ఉండాలి. అందుకు నేనూహించిన కారణం పరివర్తన సిద్ధాంతాన్ననుసరించి ఈ క్రింది బొమ్మల ద్వారా సూచింపబడుతుంది (చూ. బొమ్మలు 1,2,3,



(10) (12) రెండూ కూడా గుప్త నిర్మాణంలో రెండేసి వాక్యాలు కలపటం వల్ల ఏర్పడ్డయ్. కర్తృపదాలు వేరైనప్పుడు తరవాత అనే శబ్దాన్ని రెండు వాక్యాల మధ్య చేర్చినప్పుడు వాక్యం (12) నిష్పన్నం అవుతుంది. కర్తృపదాలు ఒకటే అయినప్పుడు సమానబంధలోప సూత్రం వల్ల రెండో వాక్యంలో సుజాత అనే నామబంధం లోపిస్తుంది. అప్పుడు చెట్టుబొమ్మ ఇట్లా ఉంటుంది. (చూ బొమ్మ 2).



సరిగ్గా ఈ సమయంలో రాస్ ప్రతిపాదించిన వృక్షచ్ఛేదన నియమాన్ననుసరించి కొమ్మల్లేని [illegible] తొలగించ బడుతుంది. అతరువాత క్రియాబంధాలు [illegible] రెండు క్రియా [illegible] బంధాలు ఒక చోట చేర్చ బడతై. ఈ సూత్ర ప్రవర్తన తరవాత నిర్మాణ సూచికా వృక్షం ఇట్లా ఉంటుంది. (చూ. బొమ్మ 3).



రాస్ ప్రతిపాదించిన ఇంకో నియమం ప్రకారం ఒకమూలం గురించి సరూపమైన పిలక మొలిస్తే, తన కొమ్మల్నిమూలానికి చేర్చి తను తొలగి పోతుంది. పై బొమ్మలో ఉన్న ఒక 'వాక్యం' గుర్తు అట్లాంటి పిలక గనుక అది తొలగించ బడుతుంది. అతరువాత రెండు క్రియాబంధాల మధ్య తరవాత చేర్చటం కాని లేక పూర్వక్రియను క్వార్థకంగా మార్చటం గాని పరివర్తన సూత్రం ద్వారా జరగాలి. పైన పేర్కొన్న బాల వ్యాకరణ సూత్రం సరిగ్గా ఈ సమయంలో ప్రవర్తించే పరివర్తన సూత్రమన్న మాట. తరవాత అనే శబ్దం చేరిస్తే వాక్యం 10 నిష్పన్న మవుతుంది. (తిన్నది తరవాత 7 తిన్నతరవాత) బాలవ్యాకర్త చెప్పిన సూత్రం ప్రవర్తిస్తే వాక్యం (1) నిష్పన్న మవుతుంది.

పరివర్తన వ్యాకరణంలో వాక్య నిర్మాణాన్ని చెట్టు బొమ్మల ద్వారా సూచిస్తారు. చెట్టు బొమ్మల ఉపమానాన్ని బట్టి ఆలోచిస్తే పైన రాస్ ప్రతిపాదించిన వృక్షచ్ఛేదన నియమాలను దోహద క్రియలుగా సంభావించ వచ్చు. వ్యాకరణ సమ్మత వాక్యాలను నిష్పాదించటానికి ఈ దోహదక్రియలు అవసరం. ఇవి సర్వ వ్యాకరణాలకు అవసరమయ్యే నియామాలు పైన పేర్కొన్న బాల వ్యాకరణ సూత్రంలో ఈ క్రిందివివరణ కనిపిస్తున్నది. సమాన కర్తృకంబుల కగు సమానాశ్రయంబులనుటంచేసి చైత్రునిచేత మైత్రుండు కొట్టంబడి మడిసె నిత్యాది సిద్ధంబయ్యె. ఈ వివరణను బట్టి ధాత్వర్థ వ్యాపారాశ్రయత్వానికీ, కర్తకూ భేదాన్ని సూచించ దల్చుకున్నట్టు తెలుస్తున్నది. అయితే కారక పరిచ్ఛేదంలో మూడో సూత్ర వివరణలో "ధాత్వర్థ వ్యాపారాశ్రయంబు కర్తయనబడు" అని నిర్వచించబడింది. అంటే ఒకచోట (కారక పరిచ్ఛేదంలో) కర్తను గుప్త నిర్మాణపు కర్తగానూ, ఇంకో చోట (క్రియాపరిచ్ఛేదంలో) వ్యక్తనిర్మాణపు కర్తగానూ భావించినట్టు కనిపిస్తున్నది. చైత్రునిచేత మైత్రుండు కొట్టంబడి మడిసె అనే వాక్యంలో "చేత ప్రత్యయం "కర్తకు చేత వర్ణకంబగు" అనే సూత్రంవల్లనే రావాలి. (ఇక్కడ కర్త గుప్త నిర్మాణపు కర్త). కొట్టు అనే క్రియకు చైత్రుడే ఆశ్రయం. అట్లాకాకుంటే చేత వర్ణకం రావటానికి వేరే సూత్రం లేదు. కాని మొదటి క్రియ క్వార్థక క్రియగా మారాలంటే మైత్రుడు ఆశ్రయం కావాలి. అందువల్ల బాలవ్యాకర్త చేసిన ఈ రెండు వివరణాల మధ్య వ్యత్యాసం కనిపిస్తున్నది. ఇదే నిజమయితే బాల వ్యాకర్త గుప్త వ్యక్త నిర్మాణాల మధ్య భేదం గుర్తించినా దాన్ని [illegible] తో తెలియ చేయలేదని చెప్పాల్సి ఉంటుంది.


బాలవ్యాకర్త గుప్త వ్యక్త నిర్మాణాలమధ్య పడ్డపొరపాటు ఒక ముఖ్య విషయాన్ని తెలియపరుస్తున్నది. ఒక వాక్యంలో క్త్వార్థక క్రియ ఉన్న వాక్య భాగానికి, ప్రధాన క్రియ ఉన్న వాక్యభాగానికి గుప్త నిర్మాణపు కర్తలు వేరైనా వ్యక్త నిర్మాణపు కర్తలు ఒకటే కావాలి ఈ నియమాన్ని వ్యక్త నిర్మాణపు నియమంగా (Surface structure constraint) గా గుర్తించాలి. పై నియమానికి ఉదాహరణలుగా ఈక్రింది వాక్యాలను గ్రహించవచ్చు.

14. సుజాత(సుబ్బారావుని) తిరస్కరించి బాధ పడింది.


15. సుజాత (సుబ్బారావుచేత) తిరస్కరించబడి బాధపడింది.

*16. సుబ్బారావు సుజాతను తిరస్కరించి సుజాత బాధపడింది.

వాక్యం (14) గుప్త నిర్మాణంలో కర్త వ్యక్త నిర్మాణంలో కర్త ఒకటే. వాక్యం (15)లో రెండు భాగాలకు గుప్త నిర్మాణపు కర్తలు వేరు. కాని వ్యక్తనిర్మాణపు కర్తలు ఒకటే కావటంవల్ల వ్యాకరణ సమ్మత మయింది. వాక్యం(16)(15) కన్నా గుప్త నిర్మాణానికి ఎక్కువ సన్నిహితం. అయినా వ్యక్త నిర్మాణపు కర్తలు వేరుకావటం వల్ల వ్యాకరణ విరుద్ధమయింది. వాక్యం(15) కు ఈవిధంగా గుప్త నిర్మాణాన్ని సూచించవచ్చు. (చూ. బొమ్మ4).



కర్తృపదాలు వేరుకావటంవల్ల ఇంతకుపూర్వం పేర్కొన్న సనామ బంధలోప సూత్రం కాని, క్రియాబంధం సంహార సూత్రంకాని ప్రవర్తించవు. రెండు వాక్యాల మధ్య తర్వాత అనే శబ్దాన్ని అనుసంధిస్తే వ్యాకరణ సమ్మతమైన వాక్యం నిష్పన్న మవుతుంది. ఇక్కడ మొదటి వాక్యంలో కర్మణి సూత్రం ప్రవర్తించటానికి వీలుంది. కర్మణి సూత్ర ప్రవర్తనకు కర్తృకర్మ పదాలు భిన్నం కావాలి. ఈసూత్ర కర్తృకర్మపదాల స్థానాన్ని వ్యత్యయ పరుస్తుంది. ఈ సూత్రం ప్రవర్తించిందతరవాత చెట్టు ఇట్లా ఉంటుంది. (చూ.బొమ్మ.5.)



(కర్మణి సూత్రం తరవాత)

ఇప్పుడు సనామబంధ లోప సూత్రం, క్రియాబంధ సంహార సూత్రం, ఆయా సందర్భాల్లో వ్యక్త వైధవ నియమాలు (లేకదోషాద నియమాలు) ప్రవర్తిస్తే, అప్పుడు బాల వ్యాకరణ ప్రతిపాదించిన పరివర్తన సూత్రం ప్రవర్తించి వాక్యం (15) నిష్పన్నమవుతుంది. బాల వ్యాకర్త సూత్రాన్ని క్త్వార్థక-సూత్రం అనవచ్చు. దీన్నిబట్టి పరివర్తన సూత్రాలు ఒక నిర్దిష్ట క్రమంలో ప్రవర్తిస్తాయని కూడా గ్రహించవచ్చు. ఇంతవరకూ చర్చించిన పరివర్తన సూత్రాలను అవి వర్తించే క్రమంలో ఈవిధంగా ఏర్పాటు చేయవచ్చు. వ్యాకరణ నిర్మాణంలో మార్పులు తెచ్చే సూత్రాలు గనుక వీటిని పరివర్తన సూత్రా లంటారు.


పరివర్తన సూత్రాలు:

1 కర్మణి సూత్రం (వికల్పం).
2 సనామ బంధలోప సూత్రం (నిత్యం)
3 క్రియాబంధ సంహార సూత్రం (నిత్యం).
4 క్త్వార్థక సూత్రం (వికల్పం).
5 తరవాత—బంధసూత్రం (నిత్యం).
6. —పడు లోప సూత్రం (వికల్పం).

వీటిల్లో మొదటి మూడు సూత్రాలకు నిర్దిష్టమైన ప్రవర్తన ఉంది ఈ సూత్రాలు ఏ వరుసలోనే వర్తించాలి. ఇందుకు వాక్యం(15) ను ఉదాహరణగా గ్రహించవచ్చు. నిష్పన్నమైన కర్మణి సూత్రం ప్రవర్తించినప్పుడు వాక్యం (14) నిష్పన్నమవుతుంది. వాక్యం (12)లో 2, 3, సూత్రాలు ప్రవర్తించవు. కర్తలువేరు కానటువల్ల క్త్వార్థక సూత్రం కూడా ప్రవర్తించదు. అప్పుడు "తరవాత—బంధ" సూత్రం నిత్యంగా ప్రవర్తిస్తుంది. వాక్యం (10) ని నిష్పన్నం చెయ్యటానికి 2,3 సూత్రాలు ఆ క్రమంలో వర్తించి, వికల్పమైన క్త్వార్థక సూత్రం ప్రవర్తించకపోతే తరవాత బంధ సూత్రం నిత్యంగా ప్రవర్తిస్తుంది కాని ఈవాక్యాన్ని గమనించండి.

?17. సుజాత అన్నంతిని, తరవాత నిద్రపోయింది.

వాక్యం 10ని, 17 తో పోల్చిచూస్తే, కొన్ని భేదాలు కనిపిస్తాయి. (10)ని అవ్యవహితంగా ఉచ్చరించాలి. 17ని అవ్యవహితంగా ఉచ్చరించ కూడదు. అందువల్ల, ఈ రెండు వాక్యాల నిష్పాదనలో భేదం ఉండి ఉండాలి. దీన్నిబట్టి చూస్తే క్రియాబంధ సంహారసూత్రం (17)కు వర్తించినట్లు లేదు. ఇది వర్తించలేదంటే దాన్ని అడ్డుకున్నది ఏదో ఉండి ఉండాలి. పైన పేర్కొన్న వ్యక్తవైధవ నియమం ఇక్కడ వర్తించలేదని తెలుస్తుంది. అంటే వాక్యం(17)లో కనిపించే 'తరవాత' ఏదో సూత్రమైన తరవాత— బంధ సూత్రంవల్ల చేర్చింది కాదని, అంతకుముందే ఉన్నదని తేలుతుంది. సనామ బంధలోప సూత్రం వర్తించిన తరువాత వాక్యం 17కు నిర్మాణం ఇట్లా ఉంటుంది. (చూ. బొమ్మ.6.)



(సనామ బంధ సూత్రం తరవాత)

ఇంతకుపూర్వం పేర్కొన్న వ్యక్తవైధవ నియమం ఇక్కడ వర్తించదు. అప్పుడు వాటిలో సూత్రం వర్తించి వాక్యం (17) నిష్ప

[illegible] ఉదాహరిస్తున్న (10) (17) వాక్యాలని [illegible] చూడండి

10. [illegible] తిన్నతరవాత నిద్రపోయింది.

17. [illegible], [illegible] పోయింది.

[illegible] (10)ని ఎందుకు అవ్యవహితంగా ఉచ్చరిస్తున్నామో, (17)ని ఎందుకు వ్యవహితంగాని ఉచ్చరిస్తున్నామో [illegible]. వాక్యం (10)లో వ్యక్త చ్ఛేదన నియమం [illegible] సూత్రాని' [illegible] కల్పించింది. వాక్యం (17)లో [illegible] వర్తించని క్రియాబంధసంహార సూత్రం [illegible] చేసింది అందువల్ల (17)వాక్యం [illegible] అంటే (17)ని వ్యక్త నిర్మాణంలో [illegible] అర్థం చేసుకుంటున్నామని [illegible]

[illegible] సూత్రాల్లో [illegible] సూత్రాన్ని [illegible] అందుకు ముందుగా ఈ నా వాక్యాన్ని [illegible]

18 సుబ్బారావు తిరస్కరించి అవమానించ బడ్డాడు

19 సుబ్బారావు తిరస్కరించబడి అవమానించ బడ్డాడు.

వాక్యం (19)లో అర్థం స్పష్టం. తిరస్కరించబడ్డదీ సుబ్బారావే, అవమానించబడ్డదీ సుబ్బారావే గుప్త నిర్మాణంలో మూల వాక్యాలు రెండిటిలోనూ సుబ్బారావు కర్మపదం. ఆ రెండింటికి కర్మణి సూత్రం వర్తించి సుబ్బారావు కర్తృపదస్థానం ఆక్రమించి సమాన బంధ లోప సూత్రం, క్రియాబంధ సంహార సూత్రం, క్త్వార్థక సూత్రం క్రమంగా వర్తించివాక్యం (19) నిష్పన్నమైంది. క్రియా పదాలో ఉన్న పడు శబ్దంకర్మణి సూత్రం అదనంగా చేర్చింది. ఈ సూత్రం గుప్త కర్తకు చేత వర్ణకాన్ని, క్రియకు పడు ధాతువునూ చేరుస్తుంది.

వాక్యం (18)కి రెండర్థాలున్నై. ఒక అర్థంలో ఇది (19)కి సమానం. ఇంకో అర్థంలో గుప్త నిర్మాణంలో సుబ్బారావు తిరస్కరించ అనే క్రియకు కర్తగానూ, అవమానించు క్రియకు కర్మగానూ వూహిస్తున్నాం. అంటే సుబ్బారావు ఎవర్నో తిరస్కరించాడు, ఆ 'ఎవరో' సుబ్బారావును అమానించారు. అన్న అర్థం రావచ్చు. అప్పుడు రెండో వాక్యానికి మాత్రమే కర్మణి సూత్రం వర్తించింది. అప్పటి నిర్మాణం మీద సమాన బంధలోప సూత్రం, క్రియాబంధ సంహార సూత్రం, క్త్వార్థక సూత్రం (19)లాగే క్రమంగా వర్తించి (18) నిష్పన్నమైంది. అయితే ఈ వాక్యానికి (19) తో సమానమైన అర్థం ఎట్లా వచ్చిందో ఆలోచించాలి. అందుకోసమే [illegible] పడు లోప సూత్రం (19)ని నిష్పన్నం చెయ్యటానికి పై సూత్రాలు వర్తించిం [illegible] సూత్రాన్ని వర్తింపచేస్తే పడు లోపం [illegible] (18) నిష్పన్నమైంది. [illegible] (18) (19)తో సమానార్థకాలు [illegible] [illegible] రెండు క్రియా [illegible] పడు లోప [illegible]

లోపింప చేస్తుంది. ఇక్కడ అవ్యవహితంగా అనే నియమం సార్థకం. రెండు కర్మణి క్రియల మధ్య ఇంకో పదం వస్తే పడు లోప సూత్రాన్ని వర్తింప నియ్యకుండా అడ్డుకుంటుంది. అంటే వాక్యం (18)లో రెండు క్రియలకూ మధ్యన ఇంకేదైనా చేరిస్తే, (19) తో సమానార్థకం కాలేదన్న మాట. ఉదాహరణకు వాక్యం (20) (19)లో సమానార్థకం కాజాలదు.

20 సుబ్బారావు తిరస్కరించి ఘోరంగా అవమానించ బడ్డాడు.

ఈ పడులోప సూత్రానికి విషయాలైన ఈ వాక్యాన్ని పరిశీలించండి

* 21 ఇచ్చట కాఫీగింజలను పొడరుచేసి ఇవ్వబడును.

ఈవాక్యం హైదరాబాదు సుల్తాన్ బజారులో రెండేళ్ళ కిందటి వరకూ కనిపించేది కర్మణిసూత్రాల అవంపూర్ణంగా ప్రవర్తించటం వల్ల ఈ వాక్యం తప్పు అయింది. ధాతువుకు పడు శబ్దాన్ని చేర్చిన కర్మణిసూత్రం గుప్తకర్మను వ్యక్త కర్తగా కూడా మార్చాలి. కాని ను శబ్దం వల్ల కాఫీగింజలని అనే శబ్దంవ్యక్త నిర్మాణంలోనూ కర్మగావే మిగిలి పోయింది. ను శబ్దాన్ని తొలగిస్తే వాక్యం సరి అయింది అవుతుంది పడు లోప సూత్రం వర్తించటం వల్ల పొడరు చేసి అనే రూపం సిద్ధించింది. పడు లోపసూత్రం వర్తించిన తర్వాత వాక్యం 18 లాగా ఇది భిన్నార్థబోధకం కాక పోవటానికి కారణం పొడరుచేయు అనే క్రియకు కాఫీ గింజలు గుప్త నిర్మాణంలో కర్తగా ప్రవర్తించలేదు ఇంతేకాక పై వాక్యంలో తరవాత—బంధ సూత్రం వర్తించటానికి వీల్లేదు. ఉదాహరణకు—

* 22 ఏ. కాఫీగింజలు పొడరు చేసి, తరవాత ఇవ్వబడును.

బి. కాఫీగింజలు పొడరు చేసినతరవాత ఇవ్వబడును.

ఉద్దేశించిన అర్థంలో పై రెండు వాక్యాలూ వ్యాకరణ విరుద్ధాలు. కాఫీ గింజలు పై వాక్యాల్లో వ్యక్తకర్త కాలేదు. ఈ క్రియకూ, మిగతా క్రియలకూ ఉన్న భేదం గుర్తించ దగింది. వ్యాపార పూర్వం ఉన్న కాఫీ గింజలు వ్యాపారానంతరం ఉండవు. వ్యాపారానంతరం ఉండేది కాఫీ పొడి మాత్రమే. పూర్వ భౌతిక రూపాన్ని మార్చే వ్యాపారాలను సూచించే క్రియలున్నప్పుడు తరువాత బంధ సూత్రం వర్తించదన్న నియమం ఏర్పర్చుకోవాలి.

1970 ఎండా కాలంలో తిరుపతి కొండ మీద గుడి ఆవరణలో ఈ క్రింది వాక్యం కనిపించింది.

* 23. ఇచ్చట యాత్రికులు ఉచితముగా చెప్పులు ఉంచుకొని పోవను ఇవ్వబడును.

ఇవ్వబడును అనే క్రియకు చెప్పులు వ్యక్త నిర్మాణపు కర్త. యాత్రికులు గుప్త వ్యక్త నిర్మాణాలు రెండిటిలోనూ ఉంచుకొను అనే క్రియకు కర్త. వ్యక్త నిర్మాణం కర్తలు వేరైనందున పై వాక్యం వ్యాకరణ విరుద్ధమైంది. పై వాక్యంలో యాత్రికులు అన్న శబ్దం [illegible] వ్యాకరణ సమ్మత మవుతుంది. అప్పుడు చెప్పులు రెండు క్రియలకూ కర్త కాగలుగుతుంది పడు లోప సూత్రం వర్తించి ఉర్వే

శించిన అర్థాన్ని భంగం కలగకుండా సరి అయిన వాక్యం నిష్పన్నం అవుతుంది. ఇంత వరకూ జరిగిన చర్చలో క్త్వార్థక క్రియా ప్రవర్తనలో గమనించిన నియమాలను సౌలభ్యం కోసం కింద ఇస్తున్నాను.

1. భిన్న వ్యాపారాలను ఒక వాక్యంలో చెప్పినప్పుడు ప్రధాన వ్యాపారం కన్నా పూర్వం జరగటానికి ఉద్దేశించిన వ్యాపారాన్ని బోధించే క్రియలు క్త్వార్థక రూపంలో ఉంటై.

2. ఈ రకపు వాక్యాల్లో వ్యక్త నిర్మాణపు కర్త ఒకటే అయి ఉండాలి. గుప్త నిర్మాణపు కర్తలు వేరు కావచ్చు.

3. ఈ వాక్యాల్లో క్రియ లన్నిటికీ గుప్తనిర్మాణపు కర్త ఒకటే అయి సమాపక క్రియ కర్మణి రూపంలో ఉంటే క్త్వార్థక క్రియ ఏ రూపంలో ఉన్నా కర్మణి తుల్యంగానే భావించాలి.

ఈ పై చర్చ అంతా మనుష్య వాచక శబ్దాలు కర్తృపదాలుగా ఉన్న వాక్యాలను దృష్టిలో పెట్టుకొని జరిగింది. ఈ నియమాలు ప్రాణి వాచిక శబ్దాలు. ఏవి కర్తృ పదాలుగా ఉన్నా వర్తిస్తై. అప్రాణి వాచక శబ్దాలు కర్తృ పదాలుగా ఉన్నప్పుడు ఏం జరుగుతుందో ఇంకా పరిశీలించాల్సి ఉంది. అంతేకాక క్త్వార్థక క్రియకున్న పెక్కు ప్రయోజనాల్లో పూర్వం వ్యాపార బోధకత ఒకటి మాత్రమే. ఇదిగాక ఇంకా చాలా ప్రయోజనాలున్నై, ఉదాహరణకు ఈ కింది వాక్యాలను పరిశీలించండి.

24. పావనములైన శిరోజములం దెమల్చి పాపపు డీడ్చి తెచ్చె.
(భార. సభా. 2—216.)

25. ఏనెప్పుడు దొల్లి చూచి యెఱుఁగను విన్నన్.
(భార. ఆది. 4—100)

26. జగత్కర్త పూర్ణాలోల దుర్గుణుఁ జూచి మూపలు ప్రభూతాశ్చర్యులై రెచ్చటన్. (భార—ఆది—6—31)

27. అట్టి సందర్శనోత్సుకులై పోయి కదుంబెద్ద ప్రొద్దయ్యె.
(భార—ఆది—7—209)

ప్రాచీన భాషలోనుంచి ఇచ్చిన పై ప్రయోగాల్లో క్త్వార్థక క్రియ భిన్న పద్ధతుల్లో ప్రయోగించ బడింది. అవి అన్నీ ఆధునిక భాషలో కూడా ఉన్నై. అంతేకాక నేటిభాషలో ఈ వాక్యాలను గమనించండి.

29. అతను పొద్దుపోయి ఇంటికి వచ్చాడు.

30. అతను వాన కురిసి ఇంటికి వచ్చాడు.

పై రెంటిలో రెండో వాక్యమే దుష్టం. మొదటిది వ్యాకరణ సమ్మతం.

క్త్వార్థక క్రియకున్న ప్రయోగాలన్నిటినీ పరిశీలించి సూత్రీకరించాల్సిన అవసరం ఉంది. అది ఇంకో పని.

ఈ వ్యాసంలో ప్రతిపాదించిన నియమాలు ప్రధానంగా ఆధునిక భాషనుంచి సేకరించినవి. ప్రాచీన భాషకూ, ఆధునిక భాషకూ, వాక్య నిర్మాణానికి సంబంధించిన ముఖ్య విషయాల్లో తేడా ఉండదు. నిజానికి ఈ వ్యాసంలో పరిశీలించి గమనించిన విశేషాలు చాలా వరకు ఇతర ద్రావిడ భాషలకు కూడా వర్తిస్తై. ఈ వ్యాసంలో ప్రతిపాదించిన సూత్రాలు కొద్ది మార్పులతో భారతీయ భాషలన్నిటికీ వర్తించటానికి కూడా వీలుంది. భారతీయ భాషలన్నిటిలోను క్త్వార్థక క్రియా ప్రవర్తనలో పోలికలున్నై, అట్లాంటి వాటిని కొన్ని ఈ వ్యాస కర్త హిందీ, బెంగాలీ, భాషల్లో గమనించాడు. వ్యాసవిస్తరణ భీతి వల్ల ఇతర భాషలనుంచి ఉదాహరణలు ఈ వ్యాసంలో ఇయ్యలేదు.

తెలుగులో క్త్వార్థక క్రియా ప్రవర్తనను పరివర్తన సిద్ధాంత దృష్టితో పరిశీలించి నియమాలను గమనించటం ఈ వ్యాసానికి ముఖ్య లక్ష్యం. అవన్నీ తెలుగు భాషలోనే చెయ్యటం రెండో లక్ష్యం. వీటిల్లో లోపాలకు బాధ్యత వ్యాస కర్తదే.

ప రి భా ష

కర్మణి సూత్రం	Passive rule
క్రియాబంధ సంహారం.	Verb Phrase Coniunction
గుప్త నిర్మాణం.	Deep Structure
గుప్త (నిర్మాణ) కర్త.	Deep (Structure) Subject
పదబంధ నిర్మాణ వృక్షం	Phrase Structure tree
పదబంధ నిర్మాణ సూచి:	Phrase Marker
పరివర్తన సిద్ధాంతం	Transformatinal theory
పరివర్తన సూత్రం	Transformational rule
వాక్య సంహారం	Sentence Conjunction
వృక్షచ్ఛేదన నియమాలు	Tree Pruning Constraints
వ్యక్త నిర్మాణం	Surface Structure
వ్యక్త (నిర్మాణ) కర్త.	Surface(Structure) Subject
వ్యక్తనిర్మాణ నియమం.	Surface Structure Constraint
సనామ బంధలోప సూత్రం.	Equi N P deletion

మన ఆర్థిక వ్యవస్థ - స్థితిగతులు

శ్రీ వి. శ్రీరామచంద్ర

స్వాతంత్ర్యం వచ్చి పాతిక సంవత్సరాలైనా మన ఆర్థిక వ్యవస్థకొక నిశ్చితమైన గమ్యము, మన విధానాలకొక నిర్దిష్ట స్వరూపము ఏర్పడలేదు. ఎప్పటికప్పుడు తాత్కాలిక సమస్యలతోనే సతమత మవుతూ ఉండటం వలన, దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా రూపొందించిన ప్రణాళికలు సక్రమంగా అమలు జరుగలేదు. ప్రభుత్వం వాగ్దానాలు చేసినంత మేరకు తమ బ్రతుకు [illegible] మెరుగు పడనందువలన ప్రజలలో అసంతృప్తి పెంపొందుతున్నది. [illegible] ఎంతగా కాక రాగల 'మంచిరోజు' [illegible] ఎప్పుడూ జనంలో సన్నగిల్లి పోతున్నది. ఆ మార్పు ఏ స్థాయిలోనైనా త్వరగా వస్తే మంచిదనే ఆతురత పెచ్చుపెరుగుతున్నది.

రెండు మూడు సంవత్సరాలు వానలు సరిగా కురిసి పంటలు పండిన పిదప మరల ఈ సంవత్సరం కరువు వచ్చింది. దేశంలోని ఆహారధాన్యాల నిలువలు చాలక దిగుమతి చేసుకొనవలసిన అవసరం కలిగింది. అనేక ప్రాంతాలు కరువు కాటకాలకు గురయ్యాయి. ఆఖరికి కొన్నిచోట్ల త్రాగడానికి నీరు కూడా మైళ్ళ దూరం నుంచి తెచ్చుకొనవలసి వస్తున్నది. మరొక వంక, ధరలు అదుపు లేకుండా ఎదుగుతున్నాయి. అసలే అంతంత మాత్రంగా ఉన్న జీవన ప్రమాణాలు దీనితో మరింత దిగజారిపోయాయి. విదేశీ సహాయం కొరవడటం వలన ఉత్పత్తికి అవసరమైన పెట్టుబడి వనరులు తగ్గిపోయాయి. ప్రైవేటు రంగంలో పెట్టుబడి క్రితం ఆరేడు సంవత్సరాల నుంచీ గొర్రె తోక లాగా ఉండిపోయింది. ప్రభుత్వరంగంలో అసమర్థత పెరిగి ఉత్పాదక శక్తి పడిపోతున్నది. ఇక్కడ గోరంతను కొండంతగా చేసి చిత్రించడం లేదు. యదార్థాన్ని గుర్తించడమూ, అంగీకరించడమూ కూడా సరైన చర్యలు తీసుకొనడానికి తోడ్పడతాయి.

ప్రస్తుతం మన ఆర్థికవ్యవస్థ ఎదుర్కొంటున్న పలు సమస్యలను కూలంకషంగా చర్చించడం, వాటి పరిష్కారానికి అనువైన విధానాలను స్థూలంగా సూచించడం యీ వ్యాసం యొక్క ఉద్దేశ్యం. ఇందులో మొదటిభాగంలో ఆర్థికవ్యవస్థ యొక్క నిర్మాణానికి (Structure) సంబంధించిన సమస్యలను గురించి, రెండవభాగంలో ఆహారం, ధరలు, నిరుద్యోగం మొదలైన వాటిని గురించి మూడవభాగంలో ఆయా సమస్యల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను గురించి విశ్లేషించడం జరుగుతుంది. ఇంత విస్తృతమైన విషయాన్ని విశదీకరించేటప్పుడు సందర్భానుసారంగా గణాంకాలను (Statistics) ఉదహరించవలసి వస్తుంది. కాని, వీలయినంతవరకు విషయ విశ్లేషణకు ప్రాధాన్యత యిచ్చి పాఠకులకు అంకెల భారం కలగకుండా చూడటానికి ప్రయత్నిస్తాను. విడివిడిగా సమస్యలను గురించి చర్చించేటప్పుడు వ్యవస్థలోని లోటుపాట్లను, విధానాలలోని [illegible] కూడా [illegible] అని. అందువలన [illegible] చేసి [illegible] నప్పటికీ, కొంత పునరుక్తి దోషం అనివార్యం అని హెచ్చరించడం మేలైన అదినిష్కార్యం.

1. ఆర్థిక వ్యవస్థ నిర్మాణం

1. ప్రణాళికా బద్ధమైన ఆర్థిక ప్రగతి మార్గంలో మనము ప్రయాణం ఆరంభించేటప్పటికి వ్యవసాయం అత్యంత ప్రముఖ పరిశ్రమగా ఉండేది. జాతీయాదాయంలో అరువది శాతం పైచిలుకు వ్యవసాయం, పాడి, మత్స్య పరిశ్రమల నుంచే లభించేది. శ్రామికశక్తి కూడా సహజంగా యీ రంగంలోనే కేంద్రీకృతమై ఉన్నది. దేశ జనాభాలో ఎనుబది శాతం పైగా ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో నివసించేవారే. అభివృద్ధి పొందిన దేశాల అనుభవాన్ని బట్టి చూస్తే, ఆర్థిక ప్రగతి సిద్ధించిన కొలదీ, జాతీయాదాయంలో వ్యవసాయ రంగం యొక్క వాటా తగ్గి పరిశ్రమల భాగం పెరుగుతున్నదనీ, పారిశ్రామికరంగంలోనే ఉద్యోగావకాశాలు విస్తృతంగా లభిస్తుంటాయని తెలుస్తుంది. అమెరికా వంటి చోట్ల పది శాతంలోపు జనులు మాత్రమే వ్యవసాయరంగంలో పని చేస్తున్నారు. మరి మనదేశంలో డెబ్బది శాతం పైచిలుకు భూమి, పశువుల మీద ఆధారపడి జీవిస్తున్న వారే. అంటే వారి వ్యాపకం కేవలం భుక్తి గడిచేటంతవరకే తప్ప జీవనప్రమాణాలు పెంచుకోడానికి, ఆధునిక వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించడానికి పనికి వచ్చేదికాదు. పైపెచ్చు, అభివృద్ధికి అవసరమైన వనరులను సమకూర్చవలసిన బాధ్యత వ్యవసాయరంగం మీద ఉన్నది. ఇటువంటి పరిస్థితులలో పరిశ్రమల స్థాపనకు తీవ్ర కృషి చేయడం అవసరమని ప్రభుత్వం భావించింది. మొదటి ప్రణాళిక తప్ప మిగిలిన మూడు ప్రణాళికలలోనూ పారిశ్రామికరంగానికే ప్రాధాన్యం యివ్వబడింది. అయినప్పటికీ వింత ఏమిటంటే, జాతీయాదాయంలో వివిధ రంగాల వాటాల నిష్పత్తి 1950 నుంచి 1970 నాటికి ఏవిధంగానూ మారలేదు. ఏవో ఒకటిరెండు కొత్త రంగాలు వెలిశాయి. లఘుపరిశ్రమల రంగం, వాణిజ్యం —బాంకింగ్ వంటి 'సేవా రంగం' (Services Sector) మాత్రం విస్తరించాయి. అలాగే 1951, 1971 జనాభా లెక్కల వివరాలలో గ్రామీణ—నగర వాసుల నిష్పత్తి కూడా మారలేదు. వ్యవసాయం మీద ఆధారపడి జీవించే వారిసంఖ్య అలాగే ఉన్నది. దీనినిబట్టి తెలుస్తున్న దేమిటంటే వ్యావసాయిక పారిశ్రామికరంగాల నిష్పత్తిని మార్చ తలపెట్టిన ప్రయత్నం జయప్రదం కాలేదు.

ఇక్కడ ఒక ప్రశ్న మొలకెత్తవచ్చును. వ్యవసాయ రంగాన్ని ఆర్థికాభివృద్ధి కోసం కుంచింప జేయడం తప్పనిసరి కాదు. కేవలం, వ్యవసాయం మీద ఆధారపడి ప్రగతి చెందిన దేశాలు (ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, డెన్మార్క్, హాలండ్) లేవా? అన్నది యీ ప్రశ్న. దీనికి సమాధానం చెప్పడం తేలిక, ఆదేశాలు చిన్నవి, జనాభా చాలా స్వల్పం,

పైగా పారిశ్రామికోత్పత్తి [illegible] ఉపాధి [illegible] ఎక్కువగా స్వల్పం కావడం వలన, వ్యవసాయ ఉత్పత్తి విధానంలో సాంకేతిక మైన మార్పులు వచ్చినప్పటికీ నిరుద్యోగ సమస్య [illegible] లేదు. అందు వల్ల పారిశ్రామిక రంగాన్ని విశాలపరిచి, ప్రత్యామ్నాయ ఉద్యోగావకాశాలు కల్పించవలసిన [illegible] లేకపోయింది [illegible] పరిస్థితి అలా కాదు. విశాలమైన దేశం [illegible] బహుళమైన జనాభా [illegible] వ్యవసాయం మీద దృష్టిని కేంద్రీకరించి, పారిశ్రామిక వస్తువులను దిగుమతి చేసుకోవడం సాధ్యంకాదు. అలాగే, వ్యవసాయరంగంలో యాంత్రిక సాధనాలు [illegible] నిరుద్యోగ సమస్య పెరిగిపోతుంది. పారిశ్రామిక రంగాన్ని [illegible] వారికి ఉద్యోగావకాశాలు కల్పించలేము. పైగా [illegible] విశాలమైన వ్యవసాయరంగంలో నూతన పద్ధతులు ప్రవేశపెట్టాలన్నప్పటికీ పారిశ్రామిక ప్రగతి [illegible] మొత్తంమీద మన [illegible] [illegible] ఎన్నో రెట్లు పెరిగినప్పటికీ, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు సంబంధించి నంతవరకూ మన ఆర్థిక వ్యవస్థ యొక్క నిర్మాణ స్వరూపం మారలేదు.

2. కేంద్రీకృత ప్రణాళికా విధానం (Centralized planning) అమలులో ఉన్న దేశాల వలె కాక మనదేశంలో ప్రైవేటు రంగానికి ప్రత్యేక స్థానం ఇవ్వబడింది. ఉపాధింగా, ఈ రంగంలోని వనరులు, మూలధనం ప్రభుత్వరంగంలోకంటె చాలా విస్తారమైనవి. స్వాతంత్ర్యానికి పూర్వం రైల్వేలు, పోస్టు, టెలిగ్రాఫ్, రక్షణ పరికరాల ఉత్పత్తి వంటి సంస్థలు తప్ప దేశ ఆర్థికవ్యవస్థ మొత్తం ప్రైవేటు రంగంలోనే కేంద్రీకరింపబడింది. 1956 వరకూ, అంటే మొదట ప్రణాళిక అంతం వరకూ, ప్రైవేటు రంగం యొక్క పాత్ర దాని పట్ల ప్రభుత్వ దృక్పథాన్ని గురించి ఏవిధమైన నిర్దిష్ట విధానమూ రూపొందించబడలేదు. 1956 లో ఇండస్ట్రియల్ పాలసీ రిజొల్యూషన్ వెలువడింది. దీని ప్రకారం పరిశ్రమలన్నీ మూడు వర్గాలుగా విభజింపబడ్డాయి. ఇనుము— ఉక్కు, యంత్ర పరికరాల ఉత్పత్తి పరిశ్రమలు, ఖనిజాల త్రవ్వకం ప్రారంభం చేయడం, విద్యుత్ పరికరాల ఉత్పత్తి, రక్షణ సాధనాల ఉత్పత్తికి సంబంధించిన పరిశ్రమలు ప్రథమ వర్గానికి చెందినవి. ఈ వర్గంలో పరిశ్రమలన్నీ ప్రభుత్వ అధీనంలో ఉంటాయి. అయితే అప్పటి వరకూ ప్రైవేటు రంగంలో ఉన్న సంస్థలు కొనసాగేందుకు ప్రభుత్వం అనుమతించ వచ్చును. రసాయనద్రవ్యాలు, ఎరువులు, రబ్బరు, అల్యూమినియం, మాంగనీసు, తగరం వంటి లోహాలకు సంబంధించిన పరిశ్రమలు రెండవ రకానికి చెందినవి. వీటి పెంపుదలలో ప్రభుత్వరంగం ప్రధాన పాత్ర వహించాలనీ, ఎంతో అవసరమైతేనే ప్రైవేటు సంస్థలను అనుమతించాలనీ నిర్ణయించడమైనది. మిగిలిన పరిశ్రమలన్నీ మూడవ వర్గానికి చెందినవి. వీటిని పూర్తిగా ప్రైవేటు రంగం యొక్క పరిధికి వదిలివేశారు. అయితే ప్రభుత్వరంగం కూడా సంస్థలు నెలకొల్పే హక్కు పొందింది. మన ఆర్థిక వ్యవస్థలో వ్యక్తిగత, ప్రభుత్వరంగాల పాత్ర ఈనాటికీ యీ 1956 ప్రకటన ప్రకారం నడుస్తున్నాయి. కాని ఇటువంటి మిశ్రమ ఆర్థిక వ్యవస్థ వలన కొన్ని చిక్కులు తలెత్తుతున్నాయి. ఈ చిక్కులను తొలగించడానికి ప్రైవేటు, ప్రభుత్వ రంగాల పాత్రలను గురించి ప్రణాళికలో స్పష్టంగా [illegible] విధానానికి కట్టుబడి ఉండాల్సి వస్తుంది.

2.(అ) ఈ సమస్యలలో మొదటిది ప్రణాళికల రూపకల్పనకు సంబంధించినది. ప్రణాళికలు వివిధ పరిశ్రమలలో దేశం మొత్తానికి లక్ష్యాలను నిర్వచిస్తాయి. ఈ లక్ష్యాలను సాధించే బాధ్యత ప్రైవేటురంగం మీద కూడా ఉన్నది. ప్రభుత్వమే ఈ లక్ష్యాలను రూపొందిస్తుందికాబట్టి ఏదోవిధంగా వనరులను ప్రోగుచేసే దాని కర్తవ్యం నెరవేర్చడానికి ప్రయత్నిస్తుంది. కాని ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యాల సాధనలో పాల్గొనడానికి ప్రైవేటు రంగం ఎందుకు ఉత్సాహం చూపించాలి? మార్కెట్టు శక్తులు సూచనల ప్రకారం తమ లాభసాటి అయిన రంగా లలో దిగడానికి చూసుకుంటుంది. మార్కెట్టు వ్యవస్థ ప్రకారం లాభదాయకమైన పరిశ్రమలు, ప్రణాళిక నిర్ణయించిన లక్ష్యాలు ఒకటి కాకపోవచ్చును, సాధారణంగా కావు. అయినప్పటికీ, ప్రైవేటు రంగం లోట్లాటలే లేక ప్రణాళికల విజయానికి అవకాశం ఉన్నది. అందుచేత ప్రైవేటు రంగాన్ని కూడా ప్రణాళికాబద్ధమైన మార్గంలో నడిపించడానికి ప్రభుత్వం చేతుల్లో కొన్ని ఆయుధాలు అవసరం. ఇండస్ట్రియల్ లైసెన్సింగ్ పాలసీ యిందుకు కొంతవరకూ ఉపకరిస్తుంది. అయితే ప్రైవేటు వనరులు ప్రణాళికా లక్ష్యాల వెలుపలకు పోకుండా ఇది చూడగలుగుతుందే కాని లక్ష్యాలు సిద్ధించే మార్గం చేసి పోయేటట్లు చేయలేదు. ఇందువలన ప్రణాళికలు జయప్రదం కాకపోయే అవకాశం ఉన్నది. ఆర్థిక ప్రణాళికలో కొంత భాగం మార్కెట్ వ్యవస్థ మీద ఆధారపడి, మరికొంత భాగం ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యాల మీద ఆధారపడి పని చేయడం కొన్ని ప్రత్యేక సమస్యలు తలెత్తుతున్నాయి. వీటిని తొలగించడానికి మన ప్రణాళికా నిర్మాణంలోనే మౌలికమైన మార్పులు తేవాలి. వీలైతే ప్రభుత్వ రంగానికొక ప్రణాళిక, ప్రైవేటురంగానికి కొక ప్రణాళిక రూపొందించడం బాగుంటుందేమో! ప్రభుత్వ ప్రణాళిక అన్ని అంశాలను సుస్పష్టంగా నిర్వచించవచ్చును, ప్రైవేటు ప్రణాళిక స్థూలంగా ప్రధాన అవసరాలను, లక్ష్యాలను నిర్దేశించవచ్చును. రెండవ పక్షంగా కొన్ని పరిశ్రమలను పూర్తిగా ప్రభుత్వరంగంలోనూ, కొన్నింటిని పూర్తిగా ప్రైవేటురంగంలోనూ వదిలి వేయుడం ఒక మార్గం. అప్పుడు ప్రణాళికలను జయప్రదంగా అమలు జరపడానికి ఆర్థిక వ్యవస్థను కట్టుదిట్టంగా నిర్వహించడానికి వీలవుతుంది.

2.(ఆ) రెండవ సమస్య వ్యక్తిగత రంగంమీద ప్రభుత్వం కట్టుదిట్టాలకు సంబంధించినది. అరుదైన వనరులని సరిగా వినియోగించుకోవడానికీ, వ్యక్తిగత రంగాన్ని జాతీయ లక్ష్యాల వైపు నడిపించడానికి ప్రభుత్వం చేతుల్లో కొన్ని అధికారాలు ఉండాలి. వ్యక్తిగత రంగం ఉండటం అవసరం అని అంగీకరించిన పరిస్థితుల్లో ఆ రంగం, సమర్థవంతంగా పని చేసేందుకు, పరిమిత చర్యలు తీసుకోవాలి. 1936 నుంచీ వ్యక్తిగత రంగంలో పెట్టుబడి తగ్గిపోయింది. పరిశ్రమల కోసం బ్యాంకు రుణాల గిరాకీ తడిపోయింది. 1969 'మొనాపలీ కంట్రోలు' చట్టం వచ్చింది. 1970 లో దత్ కమిటీ రిపోర్టు మీద ఆధారపడి ఇండస్ట్రియల్ లైసెన్సింగ్ పాలసీ చట్టం

వచ్చింది. మళ్ళీ యిటీవల కొద్దిరోజుల క్రితం ప్రభుత్వం ఒక పూతన విధానాన్ని ప్రకటించింది. అయితే 1956 నాటి ప్రకటనే యింకా ప్రభుత్వ విధానాలకు ప్రాతిపదికగా పని చేస్తున్నదని ప్రభుత్వం అంటున్నది. యథార్థానికి యీ ప్రకటనలో పరిశ్రమల వర్గీకరణను మినహాయించి ప్రత్యేకంగా చెప్పుకోదగిన అంశం లేదు. నాల్గవ ప్రణాళికలో పరిశ్రమల ఉత్పత్తి లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని 1970 లో లైసెన్సింగ్ పాలసీ రూపొందించబడింది. ఎవరైనా ఏదైనా పరిశ్రమను స్థాపించాలంటే మొనాపొలీ చట్టం క్రింద, లైసెన్సింగ్ పాలసీ చట్టం క్రింద అనుమతి లభిస్తే తప్ప వీలుకాదు. 30 కోట్ల రూపాయలు మించిన పారిశ్రామిక సంపత్తి (Industrial assets) కల పారిశ్రామిక సామ్రాజ్యాలను 'మొనాపలీ'లుగా 1969 చట్టం నిర్ణయించింది. దీని ప్రకారం, మొనాపలీలుగా గుర్తింపబడిన సంస్థలు కొత్త పరిశ్రమలు స్థాపించడానికీ, పాతవి వ్యాపింపజేయడానికీ వీలు లేదు. అంతగా కావాలని సంపత్తి కలవారు 1970 లైసెన్సింగ్ పాలసీ క్రింద ప్రణాళిక లక్ష్యాలకనుగుణంగా ఉన్న పరిశ్రమలను స్థాపించడానికి అనుమతి పొందాలి. అయితే లైసెన్సింగ్ పాలసీ కూడా 20 కోట్ల రూపాయలకు మించి సంపత్తి కల సంస్థలను విస్తరింపకుండా నిరుత్సాహపరచాలని సూచిస్తున్నది. వేరు వేరు ప్రయోజనాలను ఉద్దేశించిన యీ రెండు చట్టాల పరిధులను స్పష్టంగా నిర్వచించాలని పారిశ్రామిక వేత్తల వాదం. ప్రభుత్వం యీ వాదాన్ని గమనించి సట్లున్నది. అయిదవ ప్రణాళికలో పారిశ్రామికోత్పత్తి లక్ష్యాలకనుగుణంగా లైసెన్సింగ్ పాలసీ పని చేస్తుందనీ, సంపద యొక్క కేంద్రీకరణకు 'మొనాపొలీ కంట్రోలు' చట్టం వినియోగపడుతుందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ విషయంలో ప్రభుత్వం మరింత విస్పష్టమైన విధానాన్ని రూపొందిస్తే తప్ప వ్యక్తిగత రంగం సరిగా పని చేయక పోవచ్చును. నాల్గవ ప్రణాళిక అమలు జరపడానికి మనం రెండు మూడు సంవత్సరాలు వేచి ఉండవలసి వచ్చింది. మళ్ళీ అటువంటి పరిస్థితి ఏర్పడకుండా చూడాలి. ప్రస్తుతం యింకా రెండు సమస్యలున్నాయి. వ్యక్తిగత రంగంలోని పరిశ్రమలకు ప్రభుత్వ సంస్థలు యిచ్చిన ఋణాలను 'ఈక్విటీ షేర్ల'గా మార్చే విషయం, జాయింట్ సెక్టరు యొక్క రూపు రేఖలను గురించి చర్చ అన్నవి రెండు ముఖ్యమైనవి. వీటిని గురించి కూడా త్వరలో స్పష్టమైన నిర్ణయానికి రావడం అవసరం.

2. (ఇ) మూడవ సమస్య ప్రభుత్వ రంగం యొక్క పాలనా వ్యవస్థకు సంబంధించినది. ప్రస్తుతం ప్రభుత్వరంగం పనిచేస్తున్న తీరు సమర్థతకు ఎంతో దూరంగా ఉన్నది. లాభాలు ఆర్జించ గలిగిన సంస్థలు చాలా తక్కువ. అక్కడక్కడ వనరుల దుర్వినియోగం కూడా జరగడం కద్దు. ఈ పరిస్థితిని తొలగించడం చాలా అవసరం. కేవలం లాభాలు ఆర్జించడమే ప్రభుత్వ లక్ష్యం కాక పోవచ్చు. కాని, సంస్థలను విస్తరింప జేయడానికి పెట్టుబడిని పెంచడానికి ప్రభుత్వరంగంలో కూడా లాభాలు ఆర్జించడం అవసరం. పైగా వస్తువుల ఉత్పత్తికి వినియోగించిన వనరుల ఖర్చయినా పూర్తిగా రావాలి. ప్రభుత్వ రంగంలో అన్నింటికంటె పెద్దదైన హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్ ప్రతి సంవత్సరమూ కోట్ల రూపాయల నష్టంతో నడుస్తున్నది. తరచుగా, ఫ్యాక్టరీలు మూసి వేయబడుతున్నాయి. ఈ అవ్యవస్థకు ముఖ్యంగా రెండు కారణాలున్నాయి. మొదటిది, ఉద్యోగుల నియామకంలో నిర్దిష్టమైన ప్రమాణాలు లేకపోవడం, రెండవది, కార్మిక సమస్యలు. జనరల్ ఎడ్మినిస్ట్రేషనులో అనుభవం పొందిన వాళ్ళు పారిశ్రామిక సంస్థలను నడపడానికి పనికిరారు. ఇందుకు ప్రత్యేకమైన శిక్షణ, దృష్టి, అనుభవం చాలా అవసరం. ఉన్నత పదవుల నియామకంలో రాజకీయ ప్రమేయాలు కూడా జొరబడుతున్నవి. ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేయడానికి ఐ. ఏ. ఎస్ లాంటి పద్ధతులు లేక ఒక ప్రత్యేక విధానం ద్వారా ఉద్యోగులను సమకూర్చుకోవాలి. సాధ్యమైనంత వరకూ, సంస్థలకు స్వతంత్ర ప్రతిపత్తినివ్వాలి. సమర్థతతో పని చేసిన సంస్థల కార్య నిర్వాహకులకు Incentives యివ్వడం ఉపయోగకరం. కార్మిక సంఘాల గుర్తింపు పట్ల, పరిపాలనా నిర్వహణలో కార్మికుల ప్రాతినిధ్యం పట్ల, వారి యోగక్షేమాల పట్ల ప్రభుత్వం మరింత ధ్యాసతో వ్యవహరించాలి. కేవలం లాభాలు మాత్రమే సమర్థతకు నిదర్శనం కాక పోయినప్పటికీ ఖర్చు గిట్టుబడి కాకపోతే ఆర్థికవ్యవస్థ రాను రానూ యిబ్బందుల పాలవుతుంది. అయిదవ పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వరంగంలో పెట్టుబడి యినుమడించింది. రానురాను యింకా విస్తరించే అవకాశం అవసరం ఉన్నవి. అందుచేత దీర్ఘకాలిక విధానాలను రూపొందించి అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలి.

ప్రభుత్వ వ్యక్తిగత రంగాల మధ్య సంబంధ బాంధవ్యాలను గురించి యిటీవల మరొక వాదం వచ్చింది. ప్రభుత్వం సమకూర్చిన పెట్టుబడితో వ్యక్తిగత రంగంలోని కార్య నిర్వాహణ క్రింద జాయింట్ సెక్టర్ అమలులోకి రావాలని శ్రీ టాటా ఒక ప్రతిపాదన చేశారు. ఈ జాయింట్ సెక్టర్ యొక్క రూపు రేఖలను గురించి అనేక వూహాగానాలు సాగుతున్నాయి. ఇటీవలనే ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. దాని ప్రకారం 26నుంచి 49 శాతం వరకూ షేర్లు ప్రభుత్వ అధీనంలో ఉండేటట్లు, తదనుగుణంగా డైరక్టర్ల బోర్డులో ప్రాతినిధ్యం ఉండేటట్లు, దైనందిన కార్యనిర్వహణ, ఉద్యోగుల నియామకం విషయంలో వ్యక్తిగత రంగానికి అధికారం యిచ్చేటట్లు నిర్ణయించింది. అయినప్పటికీ దీనిని గురించి యింకా వాదప్రతివాదాలు కొనసాగుతునే ఉన్నాయి. వ్యక్తిగత రంగంలోని సంస్థలకు ప్రభుత్వ ఆర్థిక సంస్థలు (లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బాంకు, యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా వంటి సంస్థలు) యిచ్చిన ఋణాలను షేర్ల క్రింద మార్చే విషయం మీద వాదోప వాదాలు కొనసాగుతున్నాయి. మొత్తం మీద ప్రభుత్వ వ్యక్తిగత రంగాల పాత్రలను గురించి వాటి సంబంధ బాంధవ్యాలను గురించి యిప్పుడు దేశంలో పెద్ద పెట్టున చర్చ కొనసాగుతున్నది. ఈ విషయం మీద ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ప్రజాభిమతానికి, జాతీయ లక్ష్యసాధనకు అనుగుణంగా ఉండటం తప్పనిసరి.

3. ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి సంబంధించిన మూడవ సమస్య వనరుల సేకరణ (Resource Mobilization) మొదటి ప్రణాళికను మినహాయించి మిగిలిన వాటిలో, దేనిలోనూ అనుకున్న

assets

పరిమాణంలో పెట్టుబడి వనరులు సమకూరలేదు. దీనికి ముఖ్యమైన కారణం మన ప్రణాళికా విధానంలో ధరల మార్పులకు సరైన పరిగణన చేయక పోవడమే. ధనరూపంలో మనం అనుకున్న ప్రకారం పెట్టుబడి పెట్టినప్పటికీ, ధరలు పెరుగుతున్న పరిస్థితులలో దాని అసలు విలువ పడిపోయింది. అందుచేతనే నిర్దిష్టమైన జాతీయాదాయపు పెరుగుదల రేటుకు మనం చాలా దూరంలో ఉన్నాం. ఈ పడిపోతున్న విలువకు సరిపడేటట్టు హెచ్చు వనరులను మనం సేకరించ లేక పోతున్నాం. యిందుకు ముఖ్య కారణమేమిటి?

ప్రణాళికలకు వనరులు ముఖ్యంగా యీ క్రింది విధంగా లభ్యమవుతున్నాయి. (1) పన్నులు యితర సుంకాలు (2) ప్రైవేటు పరిశ్రమల పొదుపు (3) విదేశ సహాయం (4) అప్పులు. ప్రైవేటు రంగంలోని పొదుపు యీనాటి ప్రణాళికల వనరులలో అధికభాగం సమకూరుస్తున్నది. తర్వాత, పన్నులు అత్యధిక ప్రాముఖ్యం వహిస్తున్నాయి. విదేశ సహాయం సాధ్యమైనంతవరకూ తగ్గించి వేయాలన్నది మన ప్రణాళికల లక్ష్యం. అప్పులలో రిజర్వు బ్యాంకువద్ద నుంచీ కేంద్రం పుచ్చుకునే ధనం, రాష్ట్రాలు పుచ్చుకునే ఓవర్ డ్రాఫ్టులు ముఖ్యమైనవి. వీనిని డెఫిసిట్ ఫైనాన్సింగ్ అని కూడా అంటారు.

3. (అ) ప్రభుత్వం వసూలు చేసే పన్నుల ఆదాయం అత్యధికభాగం పరోక్షపు పన్నుల నుంచి లభిస్తున్నది. వస్తువులు వనరుల వినియోగం మీద విధించే యీ పరోక్షపు పన్నులు ఎక్కువగా పట్టణవాసుల మీదనే పడుతున్నాయి. కారణం యిక్కడ, పారిశ్రామికరంగంలో ఉత్పత్తి అయిన వస్తువుల వినియోగం చాలా హెచ్చు. మన గ్రామీణ ప్రాంతాలలో వినియోగ పద్ధతులు (Consumption Patterns) చాలా సంవత్సరాల నుంచీ మారలేదు. కానురానూ యీపన్నులు యింకా ఆదాయం సమకూర్చి పెట్టే స్థితి దాటిపోతున్నాయి. అందుచేత పన్నుల కోసం క్రొత్త మార్గాల నన్వేషించక తప్పదు. జాతీయాదాయంలో 50 శాతం సమకూర్చే వ్యవసాయ రంగంమీద పన్నులభారం చాలా స్వల్పంగా ఉన్నదన్నమాట అందరూ అంగీకరించే సత్యం. కానీ యీరంగంలో పన్నులు వసూలు చేసేందుకు అవసరమైన సమర్థ యంత్రాంగం మనకు యింకా సమకూరలేదు. పైగా యిందుకు అవసరమైన చొరవ, రాజకీయసాహసం రాష్ట్ర ప్రభుత్వాలకు లేవు. ఇటీవలనే రాజకమిటీ భూమిశిస్తును రద్దుచేసి దాని బదులు వ్యవసాయభూకమతాల పన్ను విధించాలని సూచించింది. యిందువలన ప్రస్తుతం భూమిశిస్తు వలన లభించే సుమారు రు. 150 కోట్లేకాక, అదనంగా మరొక 200 కోట్ల రూపాయలు వసూలు చేయవచ్చునని అంచనా. కానీ యీ విషయంలో యింకా విస్తారమైన పరిశోధనలు జరుగవలసి ఉన్నది. రాజకమిటీ సిఫార్సులను అమలు జరపాలంటే, దేశంలో ఉన్న ప్రతికమతం యొక్క వివరాలను సేకరించ వలసి ఉన్నది. దీనికి ఆంగ్లంలో, Cadestral Survey అంటారు. ఈరకమైన సర్వే జరపటానికి ఎంతో ఖర్చు అవుతుంది. పైపెచ్చు కొన్ని ప్రాథమిక పరిశోధనల వలన తేలిన విషయమేమంటంటే యీపన్ను విధింపు వలన యిప్పుడు వచ్చే భూమిశిస్తు కంటే కూడా తక్కువ ఆదాయమే లభ్యమవుతుంది అని. ఏమైనప్పటికీ యిటీవల వ్యవసాయ పద్ధతులలో వచ్చిన మార్పుల వలన ఆరంగంలో వ్యక్తుల ఆదాయం పెరిగింది. Relative Prices కూడా 1962—63 నుంచీ వ్యవసాయవస్తువుల కనుకూలంగాను, పారిశ్రామిక వస్తువులకు వ్యతిరేకంగానూ మారాయి. యిటువంటి పరిస్థితులలో—వ్యవసాయ రంగంనుంచి ప్రత్యక్షపు పన్నులు వసూలుచేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఈ పన్నులు ఆస్తి, సంపద మీద, ఆదాయం మీదకూడా విధింపబడాలి. ఇందుకు దీర్ఘకాలిక దృష్టితో సరైన చర్యలు తీసుకోవాలి. లేకపోతే మన ప్రణాళికలకు అవసరమైన వనరులు సమకూర్చడం కష్టం అవుతుంది. ప్రభుత్వరంగంలోని పరిశ్రమలు ఆర్జించే లాభాలను పెట్టుబడిగా వినియోగించుకోవచ్చును. కానీ యీ పరిశ్రమలన్నీ దాదాపు నష్టంలోనే నడుస్తున్నాయి. అందుచేత యిలా అవకాశం లేదు.

3 (ఆ) వ్యక్తిగత రంగంలోని వారు, పన్నుల రూపంలో పొందిన వారు, ఉపభోగం క్రింద వెచ్చించగా మిగిలినవి పెట్టుబడికి వినియోగించుకుంటున్నారు. ప్రభుత్వం చట్టరీత్యా అనేక నిర్బంధాలు విధించినప్పటికీ ద్రవ్యోల్బణం పెరుగుతూనే ఉన్నది. ఇందులో అధిక భాగం దుబారా వస్తువుల వినియోగానికే ఉపయోగిత మవుతున్నవి. అందుచేత వ్యక్తిగతరంగం కూడా ఆర్థిక వనరుల కోసం ప్రభుత్వ సంస్థలైన లైఫ్ యిన్స్యూరెన్స్ కార్పొరేషను, యూనిట్ ట్రస్ట్ ఆఫ్ యిండియా, ఇండస్ట్రియల్ ఫైనాన్సు కార్పొరేషను, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బాంకు, యితర బాంకుల మీద ఆధారపడి ఉండవలసి వస్తున్నది. ఈ పరిస్థితిని నివారించాలంటే వ్యక్తిగత రంగం లాభాలను వర్తమాన వినియోగానికి (Carrent Consumtion) ఉపయోగించకుండా స్వచ్ఛంద నిర్బంధాలను విధించవలసివస్తుంది.

3. (ఇ) రెండు ప్రణాళికా సమయాలలో నాల్గవవంతు వరకూ విదేశ సహాయం సమకూర్చింది. ఈ శాతం (25%) కొంత తగ్గినప్పటికీ మూడవ ప్రణాళికలో కూడా చాలావరకు విదేశసహాయం మీద మనం ఆధారపడవలసి వచ్చింది. ఆహారధాన్యాల కొరతవలన యీ అవసరం మరింత పెరిగింది. అయితే మూడవ ప్రణాళికలో దేశీయవనరుల మీద ఆధారపడి విదేశ సహాయానికి స్వస్తి చెప్పడం ఒక లక్ష్యంగా ఉద్ఘాటించాం. నాల్గవ ప్రణాళికలోకూడా యిదేలక్ష్యం పునరుద్ఘాటితమయింది. మళ్ళీ అయిదవ ప్రణాళికలో కూడా అదే అంటున్నాం. ప్రస్తుతపు అంచనాల ప్రకారం 1980 నాటికి Net Foreign aid, అంటే యిదివరకు తీసుకున్న అప్పులు, వాటిమీద వడ్డీ తీర్చడానికి తీసుకునే అప్పులు తప్ప మిగిలిన సహాయం, ఏదీ ఉండరాదు. కానీ యిది పూర్వపు అనుభవాన్ని బట్టిచూస్తే ఎంతవరకు సాధ్యమవుతుందో తెలియదు. అయితే విదేశ సహాయం అందుబాటు పరిస్థితికూడా అంత సంతృప్తికరంగాలేదు. పారిశ్రామిక దేశాలు సహాయం అందజేయడానికి యిదివరకు లాగా ఉత్సాహం చూపడం లేదు. అభివృద్ధి పొందిన దేశాల జాతీయాదాయంలో ఒకశాతం విదేశ సహాయం క్రింద అందజేయాలని అనేక అంతర్జాతీయ సమావేశాలలో నిర్ణయించబడింది. అయినప్పటికీ ఒక్క స్వీడన్ మినహాయించి మరే దేశమూ యిందుకు సంసిద్ధం కాలేదు. ముఖ్యంగా

అత్యధిక సహాయాన్ని అందజేసిన అమెరికాకూడా తలకు ఒకటి రెండు డాలర్లను మించి ఇవ్వలేదు. అదే కొరియా, తాయిలాండువంటి దేశాలకు తలకు 90 డాలర్ల వరకూ సహాయం అందజేసింది. రాజకీయకారణాలు యిందులో చాలా ముఖ్యపాత్ర వహిస్తున్నాయి. విదేశ సహాయం లేకపోయినా, ఎగుమతులను పెంపొందించుకున్నట్లయితే, మన పెట్టుబడికి అవసరమైన యంత్రసామగ్రి, రసాయన ద్రవ్యాలు, ముడిసరుకును దిగుమతి చేసుకోవచ్చును. కాని విదేశ వ్యాపారానికి కూడా పరిస్థితులు అంత ప్రోత్సాహజనకంగా లేవు. పూర్వం మన ఎగుమతులు ప్రధానంగా వ్యవసాయ వస్తువుల రూపంలో ఉండేవి. కానీ పరిశ్రమలు క్రమంగా విస్తరించిన కొద్దీ మన విదేశ వ్యాపారపు స్వరూప స్వభావాలు మారిపోవలసి ఉన్నది. కానీ అభివృద్ధి పొందిన దేశాలు మన పారిశ్రామిక వస్తువులను దిగుమతి చేసుకోడానికి సుముఖంగా లేవు. పైపెచ్చు సుంకాలు, కోటాల రూపంలో అనేక నిర్బంధాలు విధిస్తున్నాయి. మరి వెనుకబడిన దేశాలు ఎల్లకాలమూ వ్యవసాయ వస్తువుల మీదనే ఆధారపడి ఉండలేవు. విదేశమారకం ఆర్జించకపోతే, అప్పులు తీర్చే మార్గం కూడా మరేమీ ఉన్నట్లు కనబడదు. సాంకేతిక పురోగతి సాధించి, తక్కువధరలకు నాణ్యమైన వస్తువుల నందజేయగలిగితే కొంతవరకు మనం ఎగుమతులను పెంచుకోవచ్చును. కానీ యిందుకు దిగుమతులు కూడా ఎంతో అవసరం. అప్పుడే ప్రపంచ మార్కెట్‌తో మన సంబంధాలు గట్టిపడి విదేశవ్యాపారం సమృద్ధిగా సాగుతుంది. అయితే ప్రస్తుతం మన ఎగుమతులు జాతీయాదాయంలో 5 లేక 6 శాతం మించిలేవు. ఇంత విశాలమైన దేశంలో, విస్తారమైన వనరులు నిరుపయోగంగా పడిఉన్నప్పుడు, విదేశ వ్యాపార రంగానికి అనుగుణంగా పథకాలను రూపొందించడం కొంచెం కష్టమే కావచ్చు. కానీ, దిగుమతి కోతల కంటే ఎగుమతి ప్రోత్సాహాలకు ఉచితస్థానం యిచ్చి విదేశీమారకం ఆర్జించుకునే మార్గం వెదకాలి. లేకపోతే, విదేశ సహాయానికి స్వస్తి చెప్పడం అన్న లక్ష్యాన్ని మనం సాధించడం ఎలా ఉన్నప్పటికీ అది మనకు లభించే అవకాశాలే మృగ్యంకావచ్చు. అప్పుడు విచారించి లాభంలేదు. అందుచేత యిప్పటినుంచే మేల్కొని విదేశ వ్యాపారానికి మన ప్రణాళికల రూపకల్పనలో తగిన స్థానాన్ని యివ్వాలి.

3. (అ) డెఫిసిట్ ఫైనాన్సింగ్, లేక లోటుబడ్జెట్ విధానం వలన ప్రభుత్వ ఖర్చుకు అవసరమైన ధనాన్ని సమకూర్చుకుంటుంది. అయితే యిందువలన ధరలు పెరుగుతాయి. నిజమైన వస్తువుల సరఫరా పెరుగకుండానే దేశంలో ఎక్కువధనం చలామణి అవడం వలన వస్తువులకు గిరాకీ పెరిగి ధరలు ఎదుగుతాయి. అయితే యీ ఎదుగుదల ఆర్థికాభివృద్ధికి కొంతవరకు దోహదం చేస్తుంది. ధరలు పెరగడం వలన, స్థిరమైన ఆదాయం కలవాళ్ల వస్తువినియోగం (Real Consumption) తగ్గుతుంది. పొదుపు పెరిగి పెట్టుబడికి పనికివచ్చే వనరులు సమకూరుతాయి. అయితే హద్దులేకుండా అదనపు ద్రవ్యాన్ని విడుదల చేసినట్లయితే నష్టాలు ఎక్కువ అవుతాయి. ఇప్పటివరకూ మూడుపథకాలలో దాదాపు 5 వేల కోట్ల రూపాయల డెఫిసిట్ ఫైనాన్సింగ్ జరిగింది. 5వ ప్రణాళికలో 1000 కోట్ల రూపాయల వరకూ [illegible] తలపెట్టి ఉన్నది ప్రభుత్వం. కాని, ఇది ప్రభుత్వ — రిజర్వు బ్యాంకుల [illegible]

ఉన్నది. అందుచేత అదనపు ద్రవ్యం విడుదలను వీలైనంత పరిమితం చేస్తే అంత మంచిది. ధరలు పెరుగకుండా ఉండాలంటే, వస్తూత్పత్తి ఎంత శాతంతో పెరుగుతున్నదో అంతేశాతంలో ద్రవ్యం కూడా విడుదల చేయాలి. హెచ్చుతగ్గులు ధరల స్థాయిలో మార్పులు కలిగిస్తాయి. ఈ మార్పులు ఆర్థిక వ్యవస్థనే అస్తవ్యస్తం చేయవచ్చును.

ఆయా కారణాలవలన మన ఆర్థిక ప్రణాళికలకు వనరులు సేకరించడం విషయంలో యింకా తీవ్రమైన పరిశోధన, కృషి జరుగవలసి ఉన్నది. లేని ఎడల ప్రణాళికల లక్ష్యాలను తగ్గించి కొద్దిపాటి ప్రగతితోనే సంతృప్తి పడవలసి ఉన్నది. అది మన ప్రజానీకానికి సంతృప్తిదాయకం కాజాలదు.

2. వర్తమాన సమస్యలు

ఒక విధంగా వర్తమాన సమస్యలన్నీ వ్యవస్థాత్మకమైన సమస్యల ద్వారా సిద్ధించినవే. కానీ వాటిని పరిష్కరించడానికి అత్యవసరంగా తీసుకోవలసిన చర్యలు కొన్ని ఉన్నాయి. కొంత పరిష్కారం మన వ్యవస్థలోని లోటుపాట్లను తొలగించడం ద్వారా లభిస్తుంది. ఆహారసమస్య, ధరలపెరుగుదల, నిరుద్యోగం, పేదరికం వంటి సమస్యల విషయంలో కొన్ని సత్వర చర్యలు గైకొంటే తప్ప పరిస్థితి చేయిదాటిపోయే ప్రమాదం ఉన్నది.

మన ఆహార సమస్య పరిష్కారంలో ముఖ్యంగా మూడంశాలున్నాయి. మొదటిది, ఉత్పత్తిస్థాయిని పెంచి హెచ్చుతగ్గులు లేకుండా స్థిరీకరించడం, రెండవది, ఆహార పదార్థాలను అవసరమైన ప్రాంతాలకు త్వరగా పంపిణీ చేయడానికి వీలయిన వ్యవస్థను రూపొందించడం, మూడవది, జనానికి ముఖ్యంగా పిల్లలకు, పుష్టికరమైన ఆహారాన్ని అందించడము. విచిత్రమేమిటంటే, వ్యవసాయ రంగంలో మనం ఎంత ప్రగతిసాధించినప్పటికీ తలసరి లభ్యమయ్యే ఆహారపదార్థాల పరిమాణం 1950 నుంచీ నేటివరకూ ఎంతమాత్రమూ పెరగలేదు. అడపాదడపా కరువుకాటకాలు కూడా తధ్యమవుతున్నాయి. కొన్నిచోట్ల అదనపు ఆహార ధాన్యాలు ఉంటే మరికొన్ని చోట్ల కొరత ఏర్పడుతున్నది.

ధరల పెరుగుదల చాలా విషమరూపం ధరిస్తున్నది. ప్రభుత్వం తయారుచేసి ప్రచురిస్తున్న గణాంకాలు యథార్థ పరిస్థితిని సరిగా ప్రతిబింబించడంలేదు. పారిశ్రామిక రంగంలో ఉత్పత్తి అయిన అనేక వస్తువులు ప్రభుత్వపు ధరల నిబంధనలకు లోబడిఉన్నాయి. అయినప్పటికీ, బహిరంగ విపణి (Open Market) లో హెచ్చు ధరలకు ఎవరికి ఎంతఅవసరమో అంతవరకూ కొనుక్కోవ గలుగుతున్న విషయం విదితమే. ధరలమీది కంట్రోళ్లు పెరిగినకొలదీ ప్రభుత్వ గణాంకాలకు, యధార్థస్థితికి తారతమ్యం పెరిగిపోతున్నది. ధరల పెరుగుదల వలన ప్రభుత్వోద్యోగులు హెచ్చుజీతాల కోసం ఆందోళన చేయడం, దీనివలన మళ్ళీ ధరలు పెరగడ జరుగుతున్నది. ఇందువలన మన ప్రణాళికల అంచనాలు తారుమారు కావడం, సాంఘిక న్యాయం యొక్క లక్ష్యానికి విరుద్ధంగా ఆదాయ విభజనలో విపరీతాలు సంభవిస్తున్నాయి.

నిరుద్యోగ నిర్మూలన మొదటి ప్రణాళికాకాలం నుంచీ నేటివరకూ మన ఆర్థిక విధానం యొక్క ప్రముఖ లక్ష్యంగా పరిగణింపబడుతున్నది. [illegible] యీ సమస్య యొక్క స్వరూప స్వభావాలను

గురించిగాని, పరిమితిని గురించిగానీ సరైన అంచనాలు లేకపోవడం విస్మయకారకం. 1970 లో ప్రణాళికాసంఘం నియమించిన నిపుణుల సంఘం అంచనాం ప్రకారం దేశంలో నిరుద్యోగం 7—8 శాతం మించి లేదు. అమెరికా ఇంగ్లండు వంటి దేశాలలోనే ఈశాతం మించి నిరుద్యోగం ప్రబలుతున్నది. అటువంటప్పుడు యీ అంకెలను మనం స్వీకరించేటప్పుడు చాలా అప్రమత్తతలో వ్యవహరించాలి. వ్యవసాయరంగం ప్రధానంగాకల మనదేశంలో ప్రచ్ఛన్న నిరుద్యోగం (Disguised Unemployment) యొక్క సమస్యను పరిష్కరించవలసిన అవసరం ఉన్నది. అదేవిధంగా పట్టణ ప్రాంతాలలో విద్యావంతుల నిరుద్యోగం పెరిగిపోతున్నది. విద్యావిధానానికి ఆర్థిక వ్యవస్థలో ఉద్యోగావకాశాలకు సంబంధం లేకుండా పోతున్నది. ప్రతి సంవత్సరమూ జనాభా పెరుగుదల వలన వచ్చేసే నిరుద్యోగ సమస్యను పరిష్కరించటం మాట అటుంచి పూర్వం నుంచి సంక్రమించిన నిరుద్యోగాన్నే పరిష్కరించలేకపోతున్నాం. నిరుద్యోగ నిర్మూలనం ఒక లక్ష్యంగా మనం పరిగణించినప్పటికీ, మనయితర విధానాలు అందుకు భిన్నంగా పని చేస్తున్నాయి. అయిదవ ప్రణాళిక ముసాయిదాలో నిరుద్యోగ నిర్మూలన సాంఘిక న్యాయం సమకూర్చడానికి ప్రధాన సాధనంగా పేర్కొనబడింది. ఇందుకోసం ఉత్పత్తి విధానాలను మార్చవలసి ఉన్నది.

ఈ సమస్యలన్నీ అనూచానంగా వస్తున్నవే. తాత్కాలిక విధానాల ద్వారా వీటిని పూర్తిగా పరిష్కరించడం సాధ్యంకాదు. అందుచేత, మన ఆర్థిక విధానం వ్యవస్థాత్మకమైన మార్పులు తీసుకురావడానికి కృషి చేస్తూనే ప్రత్యేక చర్యలద్వారా యీ అత్యవసర సమస్యల దుష్ప్రభావాన్ని తగ్గించే ప్రయత్నం చేయాలి.

3. ప్రభుత్వ విధానాలు

నియమిత లక్ష్యాలను సాధించడానికి ప్రభుత్వం అనేక విధానాలను ఉపయోగించవచ్చు. అయితే ఒక్కొక్కలక్ష్యానికి యీ విధానాలను ప్రత్యేకంగా సంకలనం చేసి వాడినప్పటికీ, ఒక విధానం మీద ప్రాముఖ్యం ఉంచాలి. ఈ విషయంలో మన ప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతి లోపభూయిష్టమైనది. పన్నులసేకరణ, ప్రభుత్వ ఖర్చు వివరాలకు సంబంధించిన బడ్జెటు విధానం ఆదినుంచీ మన ప్రభుత్వపు ప్రధాన సాధనంగా ఉంటూవస్తున్నది. ద్రవ్యవిధానానికి (Monetary Policy) ఎటువంటి ప్రత్యేక ప్రతిపత్తి యివ్వలేదు. ప్రణాళికల రూపకల్పనలో ముఖ్యమైన లోపం ద్రవ్యం, ధరలను గురించి సరైన విశేషణ లేకపోవడమే. ఆర్థిక ప్రగతికి సంబంధించినంతవరకూ ద్రవ్యం తటస్థంగా వుంటుందనీ, అది కేవలం వస్తు మారకానికి ఉపయోగించేదీ అన్న పూర్వపు అభిప్రాయం నేనాడో తిరస్కృతమైంది. ప్రగతిశక్తులను ప్రోత్సహించడానికి ద్రవ్యం చాలా ఉపకరిస్తుందని యీనాటి అనేక ఆర్థిక శాస్త్రజ్ఞుల అభిప్రాయం. అదనపు ద్రవ్యం ముఖ్యంగా మూడు మార్గాల ద్వారా లభ్యమవుతుంది. ఒకటి, డెఫిసిట్ బడ్జెటుపద్ధతి, రెండు అంతర్జాతీయ వ్యాపారానికి సంబంధించిన Balance of Payments లో వచ్చే మార్పులు, మూడు ప్రైవేటు రంగానికి బాంకులు సమకూర్చే అప్పులు. ప్రభుత్వం తన ఆదాయాన్ని మించి ఖర్చుపెట్టదలచుకుంటే రిజర్వు బ్యాంకు వద్ద నుంచి అప్పుతీసుకుంటుంది. ఈ అప్పు అదనపు ద్రవ్యం రూపంలో మార్కెట్‌లోకి వస్తుంది. అందువలన కొన్ని వాంఛనీయమైన మరికొన్ని అవాంఛనీయమైన పరిణామాలు సంభవిస్తాయి. ప్రస్తుతం మన ప్రభుత్వం యీ ఫలితాలను దృష్టిలో ఉంచుకోకుండా తన ఖర్చు అవసరాలను మాత్రమే పరిగణిస్తున్నది. అదే విధంగా ప్రైవేటు రంగంలో పెట్టుబడి అవసరాల దృష్ట్యా బాంకుల అప్పుల విధానం నడుస్తున్నది. కాని అందువలన ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ సంభవించే ఫలితాలను గమనించడంలేదు. అయిదవ ప్రణాళికాకాలంలో దాదాపు 1000కోట్ల రూపాయలు అదనపు ద్రవ్యం విడుదల ద్వారా సమకూర్చుకోవాలని ప్రభుత్వం యోచిస్తున్నది. ప్రస్తుతం దేశంలో దాదాపు 7000కోట్ల రూపాయల ద్రవ్యం చలామణిలో ఉన్నది. దీనికిపైన ఇంకా కొన్ని కోట్లు కలిపేముందు, ముఖ్యంగా మన లక్ష్యాలను సాధించలేని స్థితిలో ఉన్నప్పుడు, సరైన ద్రవ్యవిధానాన్ని రూపొందించడం చాలా అవసరం. లేకపోతే ఒనగూడే నష్టాలు చాలా తీవ్రమైనవి.

ధరల విషయం కూడా అంతే. మొదట ప్రణాళిక మనం ఇంచి మరే దానిలోను మనం నిర్ణయించిన స్థాయిలో పెట్టుబడికి అవసరమైన వనరులు సమకూరలేదు. ధరల పెరుగుదల యిందుకు ముఖ్యకారణం. అయిదవ ప్రణాళికా కాలంలో, 1971—72 ధరల ప్రకారం, 51,556 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టాలని ప్రభుత్వం యోచిస్తున్నది. గత అనుభవాన్ని బట్టి చూస్తే ప్రతిసంవత్సరం ధరలు సుమారు 8—12 శాతం వరకు పెరగడం తథ్యం. అంటే అయిదు సంవత్సరాలలో 43—65 శాతం వరకూ ధరలు పెరిగితే,మన పెట్టుబడి స్థాయి దాదాపు 80 వేల కోట్ల రూపాయల వరకూ పెంగాల ఇంత మొత్తం ఎంత భగీరథ ప్రయత్నం చేసినా సమకూర్చలేమన్న విషయం ప్రభుత్వానికి తెలియదనుకోవడం కష్టం. చివరకు మన పెట్టుబడి అనుకున్న దానికంటే ఎంతో తక్కువ స్థాయిలో ఉంటుంది. అందువలననే మన లక్ష్యాలకు ఎంతో దూరంలో ఉండిపోతున్నాం. కాబట్టి మన విధానాలలోనూ, ప్రణాళికల నిర్మాణంలోనూ ధరల స్థాయి, సాపేక్ష ధరల మార్పులను గురించి వివరాలకు ప్రాధాన్యం యివ్వడం ఉచితం అవసరమూను.

ఉపసంహారం :

ఒక రాజకీయనాయకుడు బహిరంగసభలో ప్రసంగిస్తున్నాడు. విషయం ఆర్థికాభ్యుదయం. ప్రజలకు ప్రభుత్వం శక్తిసామర్థ్యాల మీద విశ్వాసం కలిగించడం ఆయన ఆశయం. అందుచేత యీ క్రింది వాగ్దానం చేశాడు. 'కొద్ది సంవత్సరాలలో దేశంలోని ప్రజలందరి తలసరి ఆదాయం సగటు తలసరి ఆదాయాని కంటే హెచ్చుగా ఉండేందుకు కృషి చేస్తాం' ఏ స్థాయిలోనైనా, సగటు ఆదాయం కంటే కొందరి ఆదాయం హెచ్చుగానూ, మరికొందరి ఆదాయం తక్కువగానూ ఉంటుందన్న విషయం ఆయనకు తెలియదు పాపం. కాదు — ప్రజలకే తెలియదేమో మరి.

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, 6 & 7, Thumb Chetty Street, Madras-1. Editor; S. Radhakrishna

శ్రీరస్తు - శ్రీ త్రిపురసుందరీ పరశివాభ్యాం నమః

శ్రీ ప్రమాది నామ సంవత్సర పూర్ణశాస్త్రీయ (ఆంధ్రపత్రికా) పంచాంగమ్

బ్రహ్మశ్రీ శ్రీమత్పిడపర్తి సుబ్రహ్మణ్యశాస్త్రిణః పుత్రాభ్యాం
చినకృష్ణమూర్తిశాస్త్రి - సుబ్రహ్మణ్యశాస్త్రిభ్యాం ప్రణీతమ్

విఘ్నేశ విధిమార్తండ చంద్రేంద్రోపేంద్ర వందిత। నమో గణపతే తుభ్యం బ్రహ్మణాం బ్రహ్మణస్పతే.
వేదమయీం నాదమయీం వరవర్ణ్య బిందుమయీం
మంత్రమయీం తంత్రమయీం ప్రకృతిమయీం నౌమి విశ్వవికృతిమయీం.

గమనిక

ఈ సంవత్సరమున రాజు రసాధిపతి బుధుడు మంత్రి శుక్రుడు, సర్వసస్య సముదాయమగు 16 వీసములలో 12 (¾) వీసముల పంట ఫలించును. బలరాముడు పశు పాలకుడు. గోష్ఠ ప్రాపకుడు, గోప్త బహిష్కర్తయు శ్రీకృష్ణుడు వరాడ కుంచముల వర్షము, రాత్రియందు ఆర్ద్రా ప్రవేశము. వత్సరాది ప్ర జ్యేష్ఠ శు. ౧౦ ఆ వ వృద్ధగణికా హస్తమున తదారభ్య భాద్ర శు ఆది. వ. బ్రాహ్మణ బాల హస్తమున తదారభ్య కార్తిక బ. ౧౪ శుక్ర ప్ర. యువక బ్రాహ్మణ హస్తమున తదారభ్య ఆవత్సరం తిర్గి బాల బ్రాహ్మణ హస్తమున కుంచముండును. (9—2—1974) మాఘ బ 3 శనివారం సింధునదీ పుష్కర ప్రవేశము రాబోవు ఆనంద నామ సంవత్సరమున భాద్రపద మధిక మాసము సంభవించును.

మౌఢ్యములు

వత్సరాది ప్రభృ వైశాఖ శు. ఆది వ (6—5—1973) శుక్ర మౌఢ్యము, పుష్య బ ౧౨ శని ప్ర (19—1—1974) మాఘ శు 3 శని వ (26—1—74) తిర్గి శుక్ర మౌఢ్యము. మాఘ శు ౮ గు ప్ర (31—1—1974) ఫాల్గున శు ౮ శని వ (2—3—74) గురు మౌఢ్యము. మిగిలిన మాసములు శుద్ధములు

కల్యాద్యబ్దాః	౫౦౭౪
శాలివాహనశకః	౧౮౯౫
ఫసలీసన్	౧౩౮౨—౮౩
హిజరీసన్	౧౩౯౩—౯౪
క్రీస్తుశకము	1973—74
భారత స్వాతంత్ర్యశకము	26—27

ఆంధ్రపత్రికా కార్యాలయము, మద్రాసు-1.

పంచాంగ పద్ధతి వివరణము

ఇందు కాలమానము యథాప్రకారముగ విజయవాడ, గుంటూరు, ఏలూరు మొదలగు ఆంధ్ర ప్రదేశ్ మధ్యభాగమునకు చూపబడినది. తిథి, నక్షత్రములు ఘటికలలోను, గంటలలోను కూడ చూపబడినవి. శుభ ముహూర్తములు—దుర్ముహూర్తములు—వర్జ్యములు—మహాపాతలు గంటలలో మాత్రం చూపబడినవి. యోగకరణ, అమృత, గ్రహ ప్రవేశములు ఘటికలలో మాత్రం చూపబడినవి. భారత ప్రభుత్వముచే నియమింపబడిన కాలెండరు రిఫార్ము కమిటీవారి నిర్ణయము ననుసరించి ప్రకటింపబడిన ఇండియన్ ఎఫెమెరీసు అండ్ నాటికల్ అల్మనాక్కునకు సరిపడునట్లు చూపబడినవి నూతన వేధశాలయందు కనుగొనబడిన భూకేంద్రమునకు సరిపడు వాస్తవిక రవి చంద్రులచే సాధింపబడిన తిథ్యాదికము, గ్రహసంచారము ఇందు ప్రాధాన్యముగ చూపబడినవి. ఈ తిథ్యాధి గ్రహ సంచారములే పంచాంగమున వ్రాసినట్లు ఆకసమున సరిపడుచున్నవి. న్యాయముగ లోకము తెలిసికొనుటకొరకు భేదమును గుర్తించగలందులకు పూర్వపద్ధతి పంచాంగముకూడ ఇందు సంగ్రహముగ చూపబడినది ఇందు చూపబడిన పూర్ణశాస్త్రీయ పద్ధతియే శాస్త్రీయమని గ్రహింపవలెనని మా నిశ్చితాభిప్రాయము. ఇందు తిథ్యాది, ఘటికలు, ఉదయాస్తమయములు, శుభముహూర్తములు, దుర్ముహూర్తములు, లగ్నాంతకాలములు, నిరయణ గ్రహస్ఫుటములును విజయవాడ, గుంటూరు, ఏలూరు ప్రాంతములకు చూపబడినవి. దేశాంతర చక్రములును చూపబడినవి ఇంద వేదాంగ జ్యోతిషమున సూచింపబడిన అశ్విన్యాదిని గ్రహించి ఈ పంచాంగ రచన చేసియున్నాము—గావున వైదికము సనాతనము గూడ యగుచున్నది 10 అక్షాంశ లగాయతు 30 అక్షాంశ వరకు లగ్న ప్రమాణములు యివ్వబడినవి. శాస్త్రమునకు ప్రత్యక్షమునకు సముచితమైయున్న ఈ పంచాంగమును గ్రహించి శ్రౌత స్మార్త కర్మల నాచరింప గోరుచున్నాము.

తిథ్యాదికమునందు దేశాంతర చక్రము

	చైత్ర మేష	వైశాఖ వృషభ	జ్యేష్ఠ మిథున	ఆషాఢ కర్కాటక	శ్రావణ సింహ	భాద్ర కన్యా	ఆశ్వీజ తులా	కార్తీక వృశ్చిక	అగ్రహా ధను	పౌష మకర	మాఘ కుంభ	ఫాల్గుణ మీన
మైసూరు	—౩౯	—౪౯	—౫౬	—౫౯	—౫౬	—౪౯	—౩౯	—౩౦	—౨౩	—౨౦	—౨౩	—౩౦
బెంగుళూరు	—౩౦	—౩౮	—౪౪	—౪౭	—౪౪	—౩౮	—౩౦	—౨౨	—౧౬	—౧౪	—౧౬	—౨౨
అనంతపురం	—౩౦	—౩౪	—౩౭	—౩౯	—౩౭	—౩౪	—౩౦	—౨౬	—౨౩	—౨౧	—౨౫	—౨౬
బళ్ళారి	—౩౭	—౪౦	—౪౩	—౪౪	—౪౩	—౪౦	—౩౭	—౩౪	—౩౨	—౩౧	—౩౨	—౩౪
కర్నూలు	—౨౬	—౨౭	—౨౮	—౨౯	—౨౮	—౨౭	౨౬	—౨౪	—౨౩	—౨౨	—౨౩	—౨౪
హైదరాబాదు	—౨౧	—౨౦	—౧౮	—౧౮	—౧౮	—౨౦	౨౧	—౨౩	—౨౫	—౨౫	—౨౫	—౨౩
వరంగల్లు	—౧౦	— ౭	— ౪	— ౩	— ౪	— ౭	—౧౦	—౧౩	—౧౬	—౧౭	—౧౬	—౧౩
తిరుపతి	—౧౩	—౧౯	—౨౪	—౨౭	—౨౪	—౧౯	—౧౩	— ౭	— ౨	+ ౦	— ౨	— ౭
నెల్లూరు	— ౬	—౧౧	—౧౪	—౧౬	—౧౪	—౧౧	— ౬	— ౨	+ ౨	+ ౪	+ ౨	— ౨
కుంభకోణం	—౧౨	—౨౪	—౩౪	—౩౮	—౩౪	—౨౪	—౧౨	— ౦	+ ౯	+౧౩	+ ౯	— ౦
కాంచీపురం	— ౯	—౧౭	—౨౪	—౨౬	—౨౪	—౧౭	— ౯	— ౧	+ ౬	+ ౮	+ ౬	— ౧
మద్రాస్	— ౪	—౧౧	—౧౭	—౨౦	—౧౭	—౧౧	— ౪	+ ౪	+౧౦	+౧౨	+౧౦	+ ౪
భద్రాచలం	+ ౩	+ ౫	+ ౭	+ ౮	+ ౭	+ ౫	+ ౩	+ ౦	— ౨	— ౩	— ౨	+ ౦
బందరు	+ ౫	+ ౫	+ ౪	+ ౪	+ ౪	+ ౫	+ ౫	+ ౬	+ ౭	+ ౭	+ ౭	+ ౬
రాజమండ్రి	+౧౧	+౧౩	+౧౩	+౧౪	+౧౩	+౧౩	+౧౧	+౧౦	+ ౯	+ ౯	+ ౯	+౧౦
విజయనగరం	+౨౮	+౩౨	+౩౪	+౩౬	+౩౪	+౩౨	+౨౮	+౨౪	+౨౧	+౨౦	+౨౧	+౨౪
బరహాంపురం	+౪౨	+౪౮	+౫౩	+౫౫	+౫౩	+౪౮	+౪౨	+౩౬	+౩౧	+౨౯	+౩౧	+౩౬

సూచన

విజయవాడనుండి భారత ప్రభుత్వము వారిచే నిర్ణయింపబడిన చైత్రాది మాసారంభము (అనగా మేషాది సాయన మాసారంభము) ల యందు కలుగు దేశాంతర విఘటికలు యీ పై చక్రమునందు చూపబడినవి. స్వగ్రామమునకు సమీపమందున్న పట్టణమునకు అభీష్ట మాసాదియందు ల విఘటికలను యీ చక్రమునను సరించి విజయవాడకు పశ్చిమదేశములయందుండువారు యీ పంచాంగమందలి తిథ్యాదులలో తీసివేయగాను, ప్రాగ్దేశములవారు కలుపగాను స్వస్థానమునకు సూర్యోదయాది తిథ్యాదికాలము లగుచున్నవి. యీ విజయవాడ యామ్యోత్తరరేఖకు సమీపమందుగల దక్షిణోత్తర దేశములవారు ఇందు అనుమాసములలో చూపిన +,– ధనరుణ చిహ్నములను బట్టి సంస్కరించుకొనవలయును. ఇందు చూపిన విఘటికలు మాసాదియందు చూపబడినవి. మాసమధ్యయందు త్రైరాశికముచే దేశాంతరమును గ్రహించి సంస్కరించినచో సూర్యోదయాది స్ఫుటతిథ్యాది కాలములగును. ఇష్టగ్రామమునకు సూర్యోదయ గంటలు పై ప్రకారము దేశాంతర విఘటికల కగు నిమిషములను ఈ విజయవాడ కగు సూర్యోదయ గంటలలో ధనరుణ చిహ్నములకు వ్యత్యస్తముగా (అనగా విజయవాడకు పశ్చిమదేశమందుండువారు కలుపగను, ప్రాగ్దేశవాసులు తీసివేయగను) సంస్కరించినయెడల స్టాండర్డ్ టైము ననుసరించి ఇష్టగ్రామమునకు సూర్యోదయ గంటలగును; ఈ ప్రకారముగ సూర్యాస్తమయ కాలమును చేయవలెను.

లగ్నాంత కాలములయందు దేశాంతర చక్రము

	మీన	మేష	వృష	మిథు	కర్క	సింహ	కన్య	తుల	వృశ్చి	ధను	మక	కుంభ
మైసూరు	+19	+22	+24	+23	+20	+17	+13	+10	+8	+9	+11	+15
బెంగుళూరు	+14	+17	+19	+18	+16	+13	+10	+7	+5	+6	+8	+11
అనంతపురం	+13	+15	+15	+15	+14	+12	+11	+9	+9	+9	+10	+11
బళ్ళారి	+16	+17	+17	+17	+16	+15	+14	+13	+12	+13	+13	+13
కర్నూలు	+11	+11	+12	+11	+11	+10	+10	+9	+9	+9	+10	+10
హైదరాబాదు	+8	+7	+7	+7	+8	+8	+9	+10	+10	+10	+9	+9
వరంగల్లు	+3	+2	+1	+1	+2	+4	+5	+6	+7	+6	+5	+4
తిరుపతి	+7	+9	+11	+10	+8	+6	+3	+1	—0	+0	+2	+5
నెల్లూరు	+4	+5	+6	+6	+5	+3	+1	—1	—1	—1	+0	+2
మద్రాసు	+4	+6	+8	+7	+5	+2	—1	—4	—5	—4	—2	+1
కుంభకోణం	+9	+13	+15	+14	+11	+6	+1	—3	—5	—4	—1	+4
కాంచీపురం	+6	+9	+10	+10	+7	+4	+1	—2	—3	—3	—0	+3
భద్రాచలం	—2	—3	—3	—3	—2	—1	—0	+1	+1	+1	+0	—1
బందరు	—2	—2	—2	—3	—3	—2	—2	—3	—3	—3	—3	—3
రాజమండ్రి	—5	—5	—5	—5	—5	—5	—4	—4	—4	—4	—4	—4
విజయనగరం	—12	—14	—14	—14	—13	—12	—10	—9	—8	—8	—9	—11
బరహాంపురం	—19	—21	—22	—22	—20	—17	—15	—13	—11	—12	—14	—16

ఇందు చూపబడిన లగ్నాంతకాలములు స్టాండర్డు టైము ననుసరించి విజయవాడకు లగ్నాంతకాలము లగుచున్నవి. ఇతరదేశములవారు ఇందు చూపబడినదేశాంతర చక్రము ననుసరించి, ఆయా లగ్నాంత కాలములకు చూపబడిన నిమిషములను, విజయవాడకు పశ్చిమదేశమున నుండువారు ఆయా కాలములలో కలుపగాను, ప్రాగ్దేశములయందుండువారు తీసివేయగను, స్టాండర్డు టైము ననుసరించి ఇష్టమగు ఆయా నగరములకు లగ్నాంతకాలము లగును. తిథులలో ప్రతిమాసము మొదట ప్రవేశించిన లగ్నాంతకాలములు చూపబడినవి.

భారతదేశమున ఆ యా అక్షాంశ ప్రదేశములకు మేషాది నిరయణ రాశి ప్రమాణములు — ఘటికలు-విఘటికలు-పరలు.

అక్షాంశ	మేషము	వృషభము	మిథునము	కర్కాటకము	సింహము	కన్య	తుల	వృశ్చికం	ధనుస్సు	మకరం	కుంభం	మీనం
	ఘ.విఘ.పర.	ఘ.విఘ.పర.	ఘ.విఘ.పర.	ఘ.విఘ.పర.	ఘ.విఘ.పర.	ఘ.విఘ.పర.	ఘ.విఘ.పర.	ఘ.విఘ.పర.	ఘ.విఘ.పర.	ఘ.విఘ.పర.	ఘ.విఘ.పర.	ఘ.విఘ.పర.
10	౪-౩౫-౧౬	౫- ౮-౧౦	౫-౨౮-౧౧	౫-౨౦- ౧	౫- ౨-౧౯	౪-౫౭-౫౧	౫-౧౧-౧౩	౫-౨౭-౨౧	౫-౨౦-౫౧	౪-౫౦-౧౬	౪-౨౨-౧౭	౪-౧౬-౧౪
11	౪-౩౩-౨౬	౫- ౭-౧౦	౫-౨౮-౩౫	౫-౨౧-౩౨	౫- ౪-౨౨	౪-౫౯-౫౯	౫-౧౩- ౪	౫-౨౮-౨౦	౫-౨౦-౨౮	౪-౪౮-౪౪	౪-౨౦-౧౪	౪-౧౪- ౬
12	౪-౩౧-౩౪	౫- ౬-౧౧	౫-౨౮-౫౭	౫-౨౩- ౫	౫- ౬-౨౬	౫- ౨ ౮	౫-౧౪-౫౫	౫-౨౯-౨౦	౫-౨౧- ౫	౪-౪౭-౧౨	౪-౧౮-౧౦	౪-౧౧-౫౭
13	౪-౨౯-౪౧	౫- ౫-౧౧	౫-౨౯-౨౦	౫-౨౪-౩౮	౫- ౮-౩౧	౫- ౪-౧౮	౫-౧౬-౪౭	౫-౩౦-౨౧	౫-౧౯-౪౨	౪-౪౫-౩౮	౪-౧౬- ౫	౪- ౯-౪౮
14	౪-౨౭-౪౮	౫- ౪- ౯	౫-౨౯-౪౪	౫-౨౬-౧౨	౫-౧౦-౩౮	౫- ౬-౨౮	[illegible]-౧౮-౪౧	౫-౩౧-౨౧	౫-౧౯-౧౯	౪-౪౪- ౪	౪-౧౩-౫౯	౪- ౭-౩౭
15	౪-౨౫-౫౩	౫- ౩- ౯	౫-౩౦- ౭	౫-౨౭-౪౭	౫-౧౨-౪౫	౫- ౮-౩౯	[illegible]-౨౦-౩౬	౫-౩౨-౨౩	౫-౧౮-౫౫	౪-౪౨-౨౯	౪-౧౧-౫౨	౪ ౫-౨౫
16	౪-౨౩-౫౮	౫- ౨- ౭	౫-౩౦-౩౦	౫-౨౯-౨౩	౫-౧౪-౫౩	౫-౧౦-౫౩	౫-౨౨-౩౧	౫-౩౩-౨౫	౫-౧౮-౩౧	౪-౪౦-౫౩	౪- ౯-౪౩	౪- ౩-౧౨
17	౪-౨౨- ౧	౫- ౧- ౩	౫-౩౦-౫౫	౫-౩౧- ౧	౫-౧౭- ౨	౫-౧౩- ౮	౫-౨౪-౨౮	౫ [illegible]	౫-౧౮- ౭	౪-౩౯-౧౬	౪- ౭-౩౪	౪- ౦-౫౭
18	౪-౨౦- ౩	౪-౫౯-౫౯	౫-౩౧-౨౦	౫-౩౨-౩౯	౫-౧౯-౧౩	౫-౧౫-౨౪	౫-౨౬-౨౭	[illegible]	౫-౧౭-౪౨	౪-౩౭-౩౭	౪- ౫-౨౩	౩-౫౮-౪౧
19	౪-౧౮- ౩	౪-౫౮-౫౪	౫-౩౧-౪౫	౫-౩౪-౧౯	౫-౨౧-౨౬	౫-౧౭-౪౧	౫-౨౮-౨౭	౫-౩౬-౩[illegible]	౫-౧౭-౧౭	౪-౩౫-౫౮	౪- ౩- ౯	౩-౫౬-౨౪
20	౪-౧౬- ౧	౪-౫౭-౪౮	౫-౩౨-౧౦	౫-౩౬- ౦	౫-౨౩-౪౧	౫-౨౦- ౧	౫-౩౦-౨౮	౫-౩౭ ౪౨	౫-౧౬-౫౩	౪-౩౪-౧౬	౪- ౦-౫౫	౩-౫౪- ౫
21	౪-౧౩-౫౮	౪-౫౬-౪౧	౫-౩౨-౩౬	౫-౩౭-౪౩	౫-౨౫-౫౭	౫-౨౨-౨౨	౫-౩౨-౩౧	౫-౩౮-౪౯	౫-౧౬-౨౭	౪-౩౨-౩౩	౩-౫౮-౩౯	౩-౫౧-౪౪
22	౪-౧౧-౫౨	౪-౫౫-౩౪	౫-౩౩- ౨	౫-౩౯-౨౭	౫-౨౮-౧౫	౫-౨౪-౪౫	౫-౩౪-౫౬	౫-౩౯-౫౭	౫-౧౬- ౧	౪-౩౦-౪౯	౩-౫౬-౨౧	౩-౪౯-౨౧
23	౪- ౯-౪౫	౪-౫౪-౨౫	౫-౩౩-౨౮	౫-౪౧-౧౪	౫-౩౦-౩౫	౫-౨౭-౧౦	౫-౩౬-౪౩	౫-౪౧- ౭	౫-౧౫-౩౩	౪-౨౯- ౩	౩-౫౪- ౧	౩-౪౬-౫౬
24	౪- ౭-౩౭	౪-౫౩-౧౪	౫-౩౩-౫౫	౫-౪౩- ౨	౫-౩౨-౫౮	౫-౨౯-౩౭	౫-౩౮-౫౩	౫-౪౨-౧౭	౫-౧౫- ౬	౪-౨౭-౧౫	౩-౫౧-౩౯	౩-౪౪-౧౮
25	౪- ౫-౨౫	౪-౫౨- ౨	౫-౩౪-౨౩	౫-౪౪-౫౨	౫-౩౫-౨౨	౫-౩౨- ౬	౫-౪౧- ౩	౫-౪౩-౨౯	౫-౧౪-౩౯	౪-౨౫-౨౫	౩-౪౯-౧౪	౩-౪౧-౫౯
26	౪- ౩-౧౧	౪-౫౦-౪౮	౫-౩౪-౫౨	౫-౪౬-౪౪	౫-౩౭-౫౦	౫-౩౪-౩౮	౫-౪౩-౧౭	౫-౪౪-౪౩	౫-౧౪-౧౧	౪-౨౩-౩౨	౩-౪౬-౪౭	౩-౩౯-౨౭
27	౪- ౦-౫౪	౪-౪౯-౩౪	౫-౩౫-౨౦	౫-౪౮-౩౯	౫-౪౦-౧౯	౫-౩౭-౧౩	౫-౪౫-౩౪	౫-౪౫-౫౮	౫-౧౩-౪౧	౪-౨౧-౩౮	౩-౪౪-౧౭	౩-౩౬-౫౩
28	౩-౫౮-౩౫	౪-౪౮-౧౭	౫-౩౫-౫౧	౫-౫౦-౩౫	౫-౪౨-౫౨	౫-౩౯-౫౦	౫-౪౭-౫౩	౫-౪౭-౧౪	౫-౧౩-౧౨	౪-౧౯-౪౧	౩-౪౧-౪౪	౩-౩౪-౧౫
29	౩-౫౬-౧౪	౪-౪౬-౫౮	౫-౩౬-౨౧	౫-౫౨-౩౫	౫-౪౫-౨౭	౫-౪౨-౩౧	౫-౫౦-౧౫	౫-౪౮-౩౩	౫-౧౨-౪౧	౪-౧౭-౪౧	౩-౩౯- ౯	౩-౩౧-౩౪
30	౩-౫౩-౪౮	౪-౪౫-౩౮	౫-౩౬-౫౨	౫-౫౪-౩౮	౫-౪౮- ౬	౫-౪౫-౧౪	౫-౫౨-౪౦	౫-౪౯-౫౪	౫-౧౨-౧౦	౪-౧౫-౩౯	౩-౩౬-౨౯	౩-[illegible]-౫౧

N. B. ఇవి అక్షాంశ [illegible]

విజయవాడ ప్రాంతములకు
మేషాది నిరయణ లగ్న ప్రమాణములు—పుష్కరలు

లగ్న ప్రమాణములు			పుష్కర ప్రమాణములు		
మేషము	౪-౨౩	గం 1-45	మేషము	౩- ౪	గం 1-14
వృషభము	౫- ౨	గం 2-1	వృషభము	౨-౨౦	గం 0-56
మిథునము	౫-౩౦	గం 2-12	మిథునము	౪-౨౪	గం 1-46
కర్కాటకము	౫-౩౧	గం 2-12	కర్కాటకము	౧-౧౭	గం 0-31
సింహము	౫-౧౬	గం 2-6	సింహము	౩-౪౧	గం 1-28
కన్య	౫-౧౨	గం 2-5	కన్య	౨-౨౬	గం 0-58
తుల	౫-౨౪	గం 2-10	తుల	౪-౧౯	గం 1-44
వృశ్చికం	౫-౩౪	గం 2-14	వృశ్చికం	౧-౧౮	గం 0-31
ధనుస్సు	౫-౧౮	గం 2-7	ధనుస్సు	౩-౪౩	గం 1-29
మకరం	౪-౪౦	గం 1-52	మకరము	౨-౧౧	గం 0-52
కుంభము	౪- ౮	గం 1-39	కుంభము	౩-౧౮	గం 1-19
మీనము	౪- ౨	గం 1-37	మీనము	౦-౫౬	గం 0-22

N.B:—గత లగ్నాంత కాలములో ముహూర్త లగ్న సంబంధమైన పుష్కర గంటలు కలిపిన శుభముహూర్త లగ్నమందు పుష్కర సమయము వచ్చును.

రాజమండ్రి ప్రాంతములకు
మేషాది నిరయణ రాశి ప్రమాణములు

మేషస్య	౪-౨౨	తులాయాః	౫-౨౪
వృషభస్య	౫- ౧	వృశ్చికస్య	౫-౩౫
మిథునస్య	౫-౩౧	ధనుషః	౫-౧౮
కర్కాటకస్య	౫-౩౧	మకరస్య	౪-౩౯
సింహస్య	౫-౧౮	కుంభస్య	౪- ౮
కన్యాయాః	౫-౧౩	మీనస్య	౪- ౧

విజయనగర ప్రాంతములకు
మేషాది నిరయణ రాశి ప్రమాణములు

మేషస్య	౪-౨౦	తులాయాః	౫ [illegible]
వృషభస్య	౫- ౦	వృశ్చికస్య	౫ [illegible]
మిథునస్య	౫-౩౧	ధనుషః	౫-౧[illegible]
కర్కాటకస్య	౫-౩౩	మకరస్య	౪-౩[illegible]
సింహస్య	౫-౧౯	కుంభస్య	౪ ౫
కన్యాయాః	౫-౧౬	మీనస్య	౩-[illegible]

అయనాంశలు { నూతన సంస్కార సంస్కృత చైత్ర పక్షయనాంశలు
సంవత్సరాదికి 23°-29'-16" వార్షికాయనగతి 50'—26

ఆంధ్రప్రదేశ్ భారతదేశముల సౌభాగ్యము

మీ	వృ	మే	మి
శ	శ		ర చం కు
	వర్ష లగ్న కుండలి		బు
			కు గు
ల			రా

మీ	వృ	మే	మి
శ	శ	ర శు	బు
	జగల్లగ్న కుండలి		
చం			గు కు
	ల		రా

వర్షలగ్నాపేక్షయా లగ్న రాజ్యాధిపతి యగు బుధునకు షష్ఠస్థితి వాహన సప్తమాధి పతియగు గురునకు,తృతీయాష్టమాధిపతి యగు కుజునకు పంచమస్థితి. వాహన సప్తమాధిపతియగు గురుడు లగ్నమును చూచుట, లాభవ్యయాధిపతులగు రవి చంద్రులు ధనభాగ్యాధిపతియగు శుక్రుడు సప్తమమున నుండి లగ్నమును వీక్షించుచున్నారు. పంచమ షష్ఠాధిపతియగు శని భాగ్యమున నుండి వాహన సప్తమాధిపతియగు గురునిచేజూడబడుచుండెను. ఇక జగల్లగ్నమును వీక్షించిన లగ్నాష్టమాధిపతియగు శుక్రుడు లాభాధిపతితో గలిసి సప్తమమున నుండి లగ్నమును వీక్షించుచున్నారు. భాగ్యవ్యయాధిపతియగు బుధుడు షష్ఠమున నీచస్థితి తృతీయషష్ఠాధిపతియగు గురుడు ధనసప్తమాధిపతియగు కుజునితో గలిసి వాహనస్థితి. వాహనపంచమాధిపతి యగు శని అష్టమస్థితి, గురువీక్షణము రాజ్యాధిపతియగు చంద్రుడు లాభమున నుండి ధన సప్తమాధిపతిచే చూడబడుచుండెను. వర్షలగ్నమున కాలసర్ప యోగముండుట వలన ప్రాక్పశ్చిమ దేశముల వారిమధ్య అభిప్రాయభేదము కలుగుటకు సావకాశము కలదు. రెండు లగ్నములయందు గురు మంగళ యోగముండుట వలన యంత్రశాలతో పనిచేయు వారికి అభివృద్ధి కనబడుచుండెను. అగ్రరాజ్యాధినేతలకు నీవత్సరము ఒరపిడి రాయి వంటిది రాష్ట్ర కేంద్రములవారికి మధ్యేమధ్యే శాసనములను గూర్చి అభిప్రాయ భేదము కలిగినను ఆర్థికాభివృద్ధి మూల పథకమున అవి యశ్శే నమసిపోయి ప్రజానురంజకముగా నుండును. ధన భాగ్యాధిపతి యుచ్చస్థితుడై లాభవ్యయాధిపతులతో గూడి సప్తమమున నుండి లగ్నమును వీక్షించుచుండుట వలన బహుళ ప్రయోజన పథకములను చేతబట్టి మధ్యేమధ్యే అనేక చిక్కులకు లోనయి తుదకు మిగుల బడ్డట్టునుచూపి ప్రజలను సంతోష పారావారమున ముంచెత్తుదురు. భూవసతి గృహ సమస్యల వల్ల ప్రజలకు ప్రభుత్వమునకు భేదము కల్గినను బృహస్పతి సంబంధము వలనను, తన్నాయకు డుచ్చస్థితుడగుట వలనను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములకు నేర్పడిన ప్రతిష్టత వలన అభిప్రాయ భేదము తొలంగి ప్రజానురంజకముగా నుండును. విమర్శ చేయగ రాష్ట్ర ప్రభుత్వమునందు కొన్ని మార్పులు రావచ్చును. భారత సరిహద్దు ప్రాంతమున ఘర్షణలు వచ్చినను భారత ప్రభుత్వము సరిదిద్దగలదు.

కార్తెలు - ఫలములు

వైశాఖ	శు	౯	గురు	మే	10	కృత్తికకార్తె	మేఘాడంబరము
	బ	౯	గురు		24	రోహిణికార్తె	సువృష్టి.
జ్యేష్ఠ	శు	౮	గురు	జూన్	7	మృగశిరకార్తె	సువృష్టి తుల్య
	బ	౫	గురు		21	ఆర్ద్రకార్తె	మధ్యేమధ్యే వృష్టి.
ఆషాఢ	శు	౬	గురు	జూలై	5	పునర్వసుకార్తె	అచటచట సువృష్టి.
	బ	౪	గురు		19	పుష్యమికార్తె	సువృష్టి.
శ్రావణ	శు	౪	గురు	ఆగ	2	ఆశ్లేషకార్తె	మధ్యేమధ్యే సాధారణవృష్టి.
	బ	౨	గురు		16	మఘ కార్తె	అల్పవృష్టి.
భాద్రపద	శు	౩	గురు		30	పుబ్బకార్తె	సాధారణ వృష్టి.
	బ	౧	గురు	సెప్టెం	13	ఉత్తరకార్తె	సువృష్టి తుల్య
	బ	౩౦	బుధ		26	హస్తకార్తె	మధ్యేమధ్యే వృష్టి.
ఆశ్వయుజ	శు	౧౩	బుధ	అక్టో	10	చిత్తకార్తె	వాత ధికావృష్టి.
	బ	౧౨	మం		23	స్వాతికార్తె	సవాత వృష్టి.
కార్తీక	శు	౧౧	మం	నవం	6	విశాఖకార్తె	వాతాధికాల్పవృష్టి.
	బ	౧౦	సోమ		19	అనూరాధకార్తె	సామాన్యావృష్టి.

గ్రహణములు

(1) ఈ సంవత్సర జ్యేష్ఠ బ 30స్య శనివారము (30—6—1973) సంభవించు సూర్యగ్రహణము రాజమండ్రి, విజయనగరము, విజయవాడ ప్రాంతములకు పట్టలేదు వరంగల్లు కాజీపేట ప్రాంతములకు రవి బింబ చంద్రబింబముల యొక్క అంచులకు మాత్రము స్పర్శ కలిగినది బొంబాయి, హైదరాబాదు, పూనా, షోలాపూరు ప్రాంతములకు సూర్యాస్తమయములోగా స్పర్శ మోక్షములు రెండు అయినవి నెల్లూరు మద్రాసు కంజీవరము (కంచి) కొడైకెనాల్ ప్రాంతములకు గ్రస్తాస్తమయమయినది.

		IS.T		IST		IST	
హైదరాబాదు	స్పర్శసా	6—28	మోక్షం	6—35	సూర్యాస్తం	6—55	
బొంబాయి	,,	6—17	,,	6—44	,,	7—20	
నెల్లూరు	,,	6—15	మధ్యసా	6—33	,,	6—36	గ్రా 01
మద్రాసు	,,	6—13	,,	6—35	,,	6—39	గ్రా 0.1
కంచి (కామకోటి)	,,	6—12	,,	6—36	,,	6—40	గ్రా 01
కొడైకెనాల్	,,	6—6	,,	6—38	,,	6—45	గ్రా. 02

నిత్య భోజన ప్రత్యాబ్ధిక నిర్ణయము

శాస్త్రతః గ్రహణము పట్టనిచోట యధాకాలమునసే నిత్యభోజన ప్రత్యాబ్దికాదులు నిర్వర్తించవచ్చును స్పర్శ మోక్షములు దృశ్యమగు చోట మోక్షానంతరమే చేయవలయును గ్రస్తాస్తమగుచోట మోక్షానంతరము స్నానము చేసి పాకానంతరము ప్రత్యాబ్దికాదులు నిర్వర్తించవలెను. నిత్య భోజనము మాత్రము ఆరోజున ఉపవసించి మరునాడు శుద్ధ సూర్యబింబమును చూచి స్నానము చేసి నిర్వర్తించవలయును

(2) మార్గశీర్ష శు ౧౫ సోమవారము (10 డిశంబరు 1973) తారీఖున సంభవించు చంద్ర గ్రహణము అహమ్మదాబాదు, అహమ్మదాబాదు, బొంబాయి, ఢిల్లీ ప్రాంతములకు దృశ్యమగును. మన ఆంధ్ర దేశమున దృశ్యము కాదు.

బుధ గ్రహణము 10-11-1973

దీనినే బుధకృత రవి మండల భేద మని యందురు. ఈ సంవత్సర కార్తీక శు ౧౫ శనివారము 10—11—73న బుధుడు సూర్యమండలమునకు క్రిందుగ నడచును. అనగా రవబింబ కేంద్రమునకు

దక్షిణ దిశగ పశ్చిమ దిశను బుధుడు రవిబింబములో ప్రవేశించి తూర్పు దిశనుండి వెలుపలకు వచ్చును అపుడు యంత్ర సహాయముతో చూచువారికి సూర్యబింబమునందు కనుపించును. ఈ భగోళ వైచిత్ర్యమును చూడ గోరెదము.

I. S. T.

బుధుడు రవి బింబములో ప్రవేశ ప్రారంభము	—	పూర్వ	వ	1—18
రవి బింబములో బుధబింబ ప్రవేశము	—	విమ	వ.	1—19
బుధ గ్రహణ మధ్య కాలము	—	మధ్య	సా	4—2
రవి బింబమునుండి బుధ నిర్గమన ప్రారంభము	—	ఉన్మీ	సా.	6—45
రవి బింబ బుధబింబ విడుపు	—	శుద్ధమోక్షకాలం	సా.	6—47

బుధ గ్రహణమున స్నానదానాదు లవసరములేదు గణిత వైచిత్ర్యముకై చూపితిమి.

ధర్మ నిర్ణయ సారాంశము

తైత్తిరీయోపాకర్మ

'చతు సా ౧౯౮౫ శ్రావణ శు ౧౩-౧౪ సవోపనితనాం తైత్తిరీయాణాం బహ్వృచానాం వాజసనేయానాం చోపాకర్మ.

పూర్ణిమ౦ ౧౪-౧౫ అత్రబహ్వృచానాం వాజసనేయానాం చోపాకర్మ విషయే నాస్తి సందేహః పూర్ణిమాతు పూర్వదినే సూర్యోదయానంతరం ముహూర్తా ద్దర్వాగేవ ప్రవృత్తా। పరదినే ముహూర్త త్రయాత్పూర్వమేవ సమాప్తా। ఏవంస్థితే తైత్తిరీయాణా ముపాకర్మకదాకార్య మితి విచికిత్సాయా మస్మాభిర్నిర్ణయః క్రియతే, ధర్మసింధౌ। పూర్వదినే ముహూర్తా ద్యనంతరం ప్రవృత్తా ద్వితీయదినే ముహూర్తా ద్వయాత్రయాది వ్యాపినీ షణ్ముహూర్త న్యూనా తదా తైత్తిరీయా ణాముత్తరా గ్రాహ తైత్తిరీయః భిన్న యాజుషై: పూర్వా గ్రాహ్యేతి చింతామణావపి, యాదాతు పూర్వదినే ముహూర్తా ద్యనంతరం ప్రవృత్తా, ద్వితీయదినే ముహూర్త ద్వయాది పరిమితా భవతి తదా తైత్తిరీయా ణాముత్తరా గ్రాహ్యా తద్భిన్నయాజుషైః పూర్వేతి వ్యవస్థితి, విచార్యమాణే సతి యదా పూర్ణిమా సూర్యోదయా నంతరం ముహూర్తా ద్దర్వాగేవ ప్రవృత్తా తదా తత్రైవే త్యర్థం సిద్ధం, స్మృతికౌస్తుభేతు — అతఏవ స్ఫుటావస్మ త్యర్థం సారోక్తిః తిథిఖండే సత్యుదయవ్యాపినీ ప్రయోగ పర్యాప్తా తిదిరుపాకరణే గ్రాహ్యేతి ఏవంచ నోక్త వచనేషు క్వాపిస్వార్థత్యాగః। వావ్యపేక్ష శులికల్పనా ప్రసక్తిః। సర్వేషాం కర్మ కాలవ్యాప్తి శాస్త్ర ప్రపంచ నిరూపణ పరత్వాత్, నాపియేషాం ముహూర్త త్రయ మాత్ర సాధ్యం, తేషామపి వంగవ వ్యాప్తి ప్రయుక్తా ఓ దృష్టాంతరకల్పనా ప్రసక్తిరితి। అత్రముహూర్త త్రయ మాత్ర సాధ్యమిత్యే వేవ యస్య కస్యాప్యుపాకర్మ ముహూర్త త్రయాల్పకాల సాధ్యమితి వక్తుం నశక్యతే, తస్మాత్కౌస్తుభమతే ప్యుదయే తైత్తిరీయాణాం పూర్ణిమాయా స్త్రిముహూర్త వ్యాపిత్వమితి' చింతామణ్యాదిభిన్న గౌణం కాలం స్వీకృత్య ద్వితీయదినే ముహూర్త ద్వయాది పరిమితా భవతీత్యుక్తం తస్మాద్రతసక్వావ్యసమవత్తిః కించ సర్వేషాం స్మృతివచనా మవలోకనేసతి యదా పూర్ణిమా పూర్వదినే ముహూర్తా ద్దర్వాగేవ ప్రవృత్తా పరదినే ముహూర్త త్రయన్యూనా తదా పూర్వదిన ఏవ తైత్తిరీయాణా ముపకర్మేతి సిద్ధాన్తః॥ తస్మాత్ప్రకృతే చతుర్దశీ సోమవాసర ఏవ తైత్తిరీయాణా ముపాకర్మ కర్తవ్య మిత్యలం శాఖా చంక్రమణేన

గోవింద ద్వాదశి

ఫాల్గుణ శు ౧౨ మం ౧౪-౧౫ పుష్య ౫౧-౧౧ అనుకల్పేన గోవింద ౧౨ శి

"తదుక్తం కూర్మ పురాణే" ఫాల్గునామలపక్షేతు పుష్యర్షే ద్వాదశీయది। గోవింద ద్వాదశీనామ మహాపాతకనాశిని గారుడే। "పుష్యర్క్షేణ ద్వాదశీయుక్తే కుంభస్థే చ దివాకరే, గోవింద ద్వాదశీం ప్రాప్య యేనరా నాచరన్తితే। అత్యన్త దుఃఖినో భూత్వా సంసారేషు పతన్తితే" ఇతి॥ ఏతస్మిన్నర్ధోత్తరే॥ పక్రత్రయయుక్తా ప్యేతాసు స్నానం దానం మహాఫలం. పక్షత్రయ్యాం మనుష్యానా ఏకస్మిన్ యోగాభావేపి ఏక ప్రమాణా (కల్పా) న్తరానురోధేన గోవిందద్వాదశీ యోగోనాస్తీతి వాచ్యం, అనిష్టవర్తిత స్మృతివచన ప్రమాణసిద్ధత్వాత్ సంభవేత్తేతదాధిక్యే పుణ్యాతిశయ ప్రతిపాదనే చరితార్థ త్వాత్। స్మృతివచనే రేవత్యా ప్రసక్య పిత్రావ్యుత్పత్తే అస్మిన్పుణ్యకాలే గోవిందద్వాదశీ ప్రయుక్త పుణ్యశస్యోపవాసాది విహిత కర్మ కర్తవ్య మిత్యలంవాదో ధనన్త్యర్థాలం ఎక్కువితేన॥

———o———

శ్రీ వేదా దక్షిణామూర్తి పరబ్రహ్మణే నమః

శ్రీ ప్రమాది నామ సంవత్సర పఞ్చాఙ్గ పీఠికా

అచిన్త్యావ్యక్తరూపాయ నిర్గుణాయ గుణాత్మనే సమస్త జగదాధార మూర్తయే బ్రహ్మణే నమః॥౧॥ లంబోదరం ప్రపద్యేయ మంబుజశ్రీ సర్వస్వాపహార్యసహా మర్చయామః యదర్చయా బ్రహ్మ ముఖామరేశా నిరంతరాయం సఫలీకృతార్థాః॥౨॥ ప్రావృట్పర్జన్యోపమ విభో భుజంగశయ్యా విభూషో విహా గేశ్వ వాహనో గోపాలమత్స్యేశ్వరదేవదేవో స్తుతః ప్రియాదత్త హ్యదర్పదేహకా॥౩॥ వేదమయీం నాదమయీం బిందుమయీం పరపదోద్య బిందుమయీం। మంత్రమయీం తంత్రమయీం ప్రకృతిమయీం నౌమి విశ్వ వికృతిమయీం॥౪॥ లక్ష్మీ ప్రదాన సమయే నవవిద్రుమాభాం విద్యా ప్రదానసమయే శరదిందు శుభ్రాం। విన్వేశ్వపర్ణ ఎఱుచేచ విమాంసినీం బాలాం త్రిలోక జననీం శరణం ప్రపద్యే॥౫॥

గురుస్తుతిః

ఉత్తైర్గ్రహ విగ్రహం ప్రవితత జ్యోతిః ఎద్రైకాశ్రయం।
విద్యా గోచర మాహతోరుతిమంతం త్రయ్యాత్మకం విష్ణుం।
శ్రీమన్నారికులాగ్రణీమణి మిమం శ్రీ సూర్య నారాయణం
విద్వాంసం ఉమిమేవయం శుభధియా నిర్విఘ్న మారభ్యమః॥౬॥

స్వీయ వంశ క్రమః

శ్రీ కౌండిన్యస గోత్రే పిడపర్తి వ్యాఖ్యాన్వయే ప్రసిద్ధతమే త్రిస్కంధశాస్త్ర కృతినోభవన్ శిష్ట ద్విపాహాః కాలాత్॥౭॥ చలమాఖ్య వేంకట చలాఖ్య స్తత్తా భవద్విబుధః, యోఅప్పమాన విషయుక విదేనో గణయ దపి చ విశ్వంతిం॥౮॥ తస్య సుతస్త్రస్తద్రుత శ్శేషాదః ద్వైవిత్తివరః జజ్ఞాతే తస్య సుతో ప్రాజ్ఞో విద్యాసు ఎరిప్రాజ్ఞో॥౯॥ తయోర్ద్వితీయో ద్విలీయ ప్రలిభావ న్రుధోత్తమః శ్రీపూర్ణార్యః పుష్కరాది సంప్రాప్తో న్యలద్యశాః॥౧౦॥ తస్యార్య వర్యస్య పితృప్రసాద ప్రాప్తాఖిల జ్యోతిష పద్ధతస్యాః త్రిస్కంధ శాస్త్రాబ్ధి కృతాధిక శ్రమాః పంచాత్మజా పూర్వ గణిత ప్రవణాః॥౧౧॥ తేషు ద్వితీయ శ్శాంత ప్రేమబ్ర హ్మణ్య సుధీమణిః, వాల్యే వయసితాతేన జ్యోతిశ్శాస్త్రే సుశిక్షితః॥౧౨॥ వారణాస్యాం గురువర్య స్థైభాపాఖ్య మురలీధరః, తదనుగ్రహ సంప్రాప్త గోల విద్యా విచక్షణః॥౧౩॥ బాపూ దేవోక్త టిప్పణ్యాం విచారణ విశాలధీః। సుధాకరోక్త మర్మజ్ఞ స్సిద్ధాన్త ప్రియదర్శనః॥౧౪॥ సర్వ సిద్ధాన్త వేత్తా చ సర్వ తంత్ర స్వతంత్రధీః, ధర్మశాస్త్రే మహాప్రాజ్ఞ స్సార్వభౌమ పరిషన్మణిః॥౧౫॥ జేతా సభాసు శత్రూణాం

[illegible] మహారాజ్య విజయముహోర్యాం చైవ విద్యాభిః॥ ౧౮॥ శైవ బాలా మహామంత్ర జప పారాయణం, యస్మైరత్నం శ్రీమతాం శ్రీ కామకోటి మఠేశ్వరైః॥ ౧౭॥ గణపతి గురూణాం [illegible] శివజ్యోతిష్య నందనౌ తయోః పూర్వస్మై శ్రీకృష్ణ, సుబ్రహ్మణ్యశాస్త్రాయ [illegible]॥ ౨౦॥ గురువర కృపయా [illegible] సిద్ధాన్తీకృత్య నిఖిల సంపత్పు ప్రమతం తథాద్యక్రియతే పంచాంగం ధర్మవర్ధనం॥ ౨౧॥

సంవత్సరాది కృత్యం

అబ్దాదౌ మిశ్ర సంయుక్తే మంగళస్నాన మాచరేత్। అలంకృతో గణాధ్యక్షం వాణీం చైవ [illegible]॥ ౨౨॥ గురూ న్విప్రాంశ్చ సంపూజ్య ముదితో బ్రాహ్మణైస్సహ సంవత్సర ఫలం శృత్వా సత్ఫలం లభేత్॥ ౨౩॥ యద్వర్షాదౌ నింబకుసుమం శర్కరామ్ల, ఘృతైర్యుతం భక్షితం, పూర్వయామే [illegible] సౌఖ్యదాయకం॥ ౨౪॥

బ్రహ్మాయుః ప్రమాణాదికం

బ్రహ్మణ స్సౌరమానేన త్రుటేరారభ్య ప్రమాణం [illegible] లవ ప్రమాణం [illegible] నిమేషకాల ప్రమాణం [illegible] గుర్వక్షరోచ్చారణ కాల ప్రమాణం [illegible] ప్రాణ కాల ప్రమాణం [illegible] విఘటికా ప్రమాణం [illegible] ఘటికా ప్రమాణం [illegible] అహః ప్రమాణం [illegible] అహోరాత్ర ప్రమాణం [illegible] కోటయః మాస ప్రమాణం [illegible] ఋతు ప్రమాణం [illegible] కోటయః అయన ప్రమాణం [illegible] కోటయః సంవత్సర ప్రమాణం [illegible] కోటయః ఏవం బ్రహ్మాయుః [illegible] కోటయః వర్తమాన స్యాస్య బ్రహ్మణః పరార్ధ ద్వయాయుషోర్ధం గతం ద్వితీయ పరార్ధే ప్రథమవర్షే ప్రథమమాసే ప్రథమపక్షే ప్రథమదివసే గత ఘట్యాదయః [illegible] ప్రాణ (౦) గుర్వక్షరోచ్చారకాల [illegible] అస్య ప్రతీ పంచ [illegible] తమే త్రుటికాలే [illegible] బ్రహ్మణ స్సౌరమానేన వయోగత వర్షాః [illegible] ఇదానీం శ్వేతవరాహ కల్పే స్వాయంభువ స్వారోచిషోత్తమజ తామస, రైవత, చాక్షుష, వైవస్వత, సావర్ణి, రుద్రసావర్ణి, బ్రహ్మసావర్ణి, [illegible] స్వాయంభువాద్య మన్వంతరాః। [illegible] వైవస్వత మన్వంతరే సప్తవింశతి మహాయుగాని గతాని। [illegible] త్రేతా [illegible] యుగ ప్రమాణ [illegible] లక్ష [illegible] సహ [illegible] సంవత్సర ప్రమాణం [illegible] లక్ష [illegible] సహ [illegible] అహోరాత్ర ప్రమాణం [illegible] ప్రమాణం [illegible] ఘటీ ప్రమాణం [illegible] వర్తమానస్య వైవస్వత మనోః గత వత్సరాః [illegible] లక్ష [illegible] సహ [illegible] సృష్టి కాలాత్ [illegible] వత్సరాః [illegible] లక్ష [illegible] సహ [illegible] శ్రీ మన్మథ [illegible] శాలివాహన [illegible] ప్రభవాది గత [illegible]।

వ్యవహార మాన నిరూపణం

అథాస్మిన్ వైశే లోకవ్యవహారార్థం చాంద్రమానాత్ గ్రాహ్యాః [illegible] సౌర్యచాంద్రమాన వశాదయం ప్రమాది నామ సంవత్సరః, బార్హస్పత్యమానవశాజ్జయం క్షయ నామ సంవత్సరః, అయమేవ [illegible] యుగం భవే ద్వత్సర పంచకేన యుగానితు ద్వాదశ వర్ష షష్ట్యామితి శ్రీ వత్స్యాద్యుక్తేః। ప్రభవాది క్షయాన్తేషు షష్టి, సంవత్సరేషు పంచ వత్సరాత్మకాని ద్వాదశ యుగాని భవన్తి। తత్ర [illegible] దశమ యుగం వర్తమానం। అస్మిన్యుగే సంవత్సర పరివత్సర [illegible] వత్సరాణాం పంచానాం మధ్యే సూర్యదేవతాక పరివత్సర నామకో ద్వితీయః ప్రమాది నామ సంవత్సరః॥ అస్మిన్వర్షే [illegible] తదుక్తం విష్ణుధర్మోత్తరే— "పరివత్సర [illegible]"॥ [illegible] ప్రథమాదికల్ ద్వితీయ॥ [illegible] ప్రమాది [illegible] సంవత్సరస్య ఫలముక్తం [illegible] కథితం॥

తా॥ ఈ సంవత్సరమునకు చాంద్రమానరీత్యా "ప్రమాది" [illegible] "జయ" అని పేరు. గురుచారమును బట్టి [illegible] యుగమున [illegible] సూర్యదేవతాకమైనట్టియు పరివత్సరమను ప్రమాదినామ సంవత్సరము [illegible] సర్వాధికృత్య [illegible] క్షయ సంవత్సర ఫలము.— [illegible] బ్రాహ్మణులకు [illegible]

అథ ప్రమాది నామ సంవత్సర ఫలమ్

శ్లో॥ ప్రమాద్యబ్దే భవం త్యత్ర [illegible]।
ప్రజాః కథంచి జ్జీవంతి [illegible]॥

తా॥ సస్యములు గరరు వర్షములు [illegible] సంవత్సరాదీ [illegible]

బార్హస్పత్యమానాద్ద క్షయనామ సంవత్సర ఫలం

శ్లో॥ [illegible] నిఖిల [illegible]।
[illegible]॥

తా॥ [illegible] (?) [illegible]

గురుచార ఫలం

శ్లో॥ [illegible]
[illegible]

తా॥ [illegible]

[illegible] ధాన్య [illegible]

1.	రాజా బుధః	6	[illegible]	11	[illegible]
2	మంత్రీ శుక్రః	7	[illegible]	12	[illegible]
3	సేనాధిపతి గురుః	8	రసాధిపతి [illegible]	13	గ్రామపాలక శుక్రః
4	సస్యాధిపతి చంద్రః	9	నీరసాధిపతి శుక్రః	14	దైవజ్ఞ గురుః
5.	ధాన్యాధిపతి శనిః	10	పురోహిత శుక్రః	15.	[illegible]

16	సర్వదేవోద్యోగపతిః శుక్రః	21.	వరాధిపతి బుధః	26	జంగమాధిపతి శుక్రః
17.	అశ్వాధిపతి శుక్రః	32.	గ్రామనాయకః రవిః	27.	పర్వాధిపతిః కుజః
18.	గజాధిపతి శుక్రః	23	వస్త్రాధీశః శనిః	28	మృగాధిపతి గురుః
19.	పశూనామధిపతి గురుః	24.	రత్నాధీపతి శుక్రః	29	శుభాధిపతి బుధః
20.	దేవాధిపతి శుక్రః	25.	వృక్షాధిపతి శనిః	30.	స్త్రీణామధిపతి బుధః

నవనాయక ఫలములు

రాజు బుధుడు - ఫలము

శ్లో. ప్రభూత వాయుర్నవి మధ్య వృష్టి ర్గదాహప్రోద్భూత రాజకోపః।
బుధేఽబ్దనాథే వ్యసనంచ నిత్యం ప్రేషించ వృద్ధి ర్ధిలిశోజనానాం॥

తా. ప్రచండ వాయువు, మధ్యవృష్టి, రోగ భయము, యుద్ధ భయిష్టము, రాజనిష్ఠురము, (రెండవ) ధాలవా పంటలు మెండుగా పండుట లోకుల కభివృద్ధి కలుగును.

మంత్రి శుక్రుడు - ఫలము

శ్లో. సువృష్టి ర్సర్వసస్యాని సర్వే ధర్మరతాః ప్రజాః।
క్షేమారోగ్యే సుభిక్షంచ మంత్రిణ్యబ్దే భృగోయది॥

తా: చక్కటి వానలు కురియును. సస్యములు పుష్కలముగా ఫలించును ప్రజలు ధర్మమునందాసక్తి గలవారగుదురు. ప్రజలకు క్షేమము. ఆరోగ్యము, సుభిక్షము లభించును

సేనాధిపతి గురుడు - ఫలము

శ్లో. నృపాస్సదా సద్విధి సంప్రవృత్తా విప్రాస్సదా వేదవిధి ప్రవృత్తాః।
జనాస్సదా సంభృత ధర్మవృత్తా సైన్యాధిపత్యే సురమంత్రిణశ్చ॥

తా: రాజులు సత్కార్యాచరణము నందును, బ్రాహ్మణులు వేద విహితాచారములయందును, ప్రజలు ధర్మకార్యాచరణమునందు వాసక్తి గలవారగుదురు.

సస్యాధిపతి చంద్రుడు - ఫలము

శ్లో. జలధాన్యాని సర్వాణి స్థల ధాన్యాని యానిచ।
వృక్షజాతి స్సుఫలితా చంద్రే సస్యాధిపే సతి॥

తా. పల్లపుపంటలు, మెట్ట పంటలు, వృక్షములు చక్కగ ఫలించును.

ధాన్యాధిపతి శని - ఫలము

శ్లో. కృష్ణధాన్యాని సర్వాణి యాక్ష్మ ధాన్యాని యానిచ।
కృష్ణ భూమి స్సుఫలితా ధాన్యాధీశే శనైశ్చరే॥

తా: నల్లధాన్యము, చిరుధాన్యము, నల్లభూమి చక్కగ ఫలించును.

అర్ఘాధిపతి గురుడు - ఫలము

శ్లో. సువృష్టిభి ర్ధాన్యధనైర్విరాజితా భూమి ర్మహాయజ్ఞవరైర్మహీసురైః।
విత్తోత్సవై ర్మంగళ తూర్యనిస్వనై రర్ఘాధిపే దేవగురౌచ శశ్వత్॥

తా: సువృష్టి, ధనధాన్య సమృద్ధి, యజ్ఞములు ఉత్సవములు, శుభములు కల్గి భూమియందు సంతోషము కలుగును.

మేఘాధిపతి గురుడు - ఫలము

శ్లో. [illegible]
వీతరోగ భయా స్సర్వే [illegible]॥

తా: సస్యసమృద్ధి, మంచిధరలు, [illegible] ఆరోగ్యము కలుగును

రసాధిపతి బుధుడు - ఫలము

శ్లో. శశితనయే [illegible]।
ఘృత తైలార్ఘం [illegible]॥

తా: పప్పులు, పెసలు, [illegible] మొదలగునవి చక్కగ పండును. మంచి ధర కలుగును.

నీరసాధిపతి చంద్రుడు - ఫలము

శ్లో. ముక్తాఫలం రత్న [illegible]।
వృద్ధిం గతాన్యా [illegible]॥

తా: ముత్యములు, రత్నములు, [illegible] మొదలగు లోహములు, వస్త్రములు అందరకు లభ్యములగును

పురోహితాదుల - ఫలము

శ్లో. [illegible]
పురోహితా [illegible]॥

తా: పురోహితాదులు [illegible]

సావన వర్షారంభః

10 5 1973 [illegible]

సావన వర్షాధిపతి శని - ఫలము

శ్లో. [illegible]
యదుత్తరం [illegible]॥

తా. [illegible] కుత్సిల ధాన్యములు ([illegible]) [illegible]

N.B :—ముప్పది ఆధిపత్యములలో 24 [illegible] లోచుచున్నది.

పశుపాలకాని నిర్ణయము - ఫలము

శ్లో. [illegible]
ఏవం ఫలమ్.—సువృష్టి, సర్వదేశానాం [illegible]

నాయకే॥ దేశమంతట సువృష్టి, తృణ సమృద్ధి [illegible] పుష్ప [illegible] ములు కురియును. గోషు [illegible] శ్రీ కృష్ణ [illegible]

శ్లో. పశువృద్ధి స్సుభిక్షంచ [illegible]
సంపూర్ణ తృణ వృద్ధిశ్చ శ్రీ కృష్ణే [illegible] సదా॥

తా. పశువుల [illegible], సుభిక్షము, సస్య సమృద్ధి, తృణ వృద్ధి కలుగును

ఆఢకాది నిర్ణయము - ఫలము

త్ర్యాఢక (మూడు కుంచముల) పరిమితం వర్షం. సుభిక్షము [illegible]

శ్లో॥ షష్టియోజన విస్తీర్ణం శతయోజన [illegible] ద్రోణస్య ప్రమాణంతు [illegible] గ్యతే" "విభాగములు 7 భాగముల సముద్రముల యందు, 10 భాగములు పర్వతముల యందు 4 భాగములు పుడమియందును వర్షించును. సంవత్సరాది ప్రభృతి జ్యేష్ఠ శు ౧౦ 10—6—1973 కు వృద్ధవయోజన గణికా హస్తమునందును నాటి నుండి భాద్రపద శు ౧౩ శని 9—9—73 కు [illegible] వయో విశిష్ట బ్రాహ్మణ హస్తమునందును, [illegible] కార్తిక బ౧౪ శ 23—11—73 కు యావ వయోవిశిష్ట బ్రాహ్మణ హస్తమునందును, తదాద్యావత్సరము పునఃబాల్యవయోవిశిష్ట బ్రాహ్మణ హస్తమున కుంచముండును. గణికాహస్త ఫలము:—సువృష్టి, [illegible] కలుగును బ్రాహ్మణ హస్త ఫలము— దుర్భిక్షము కలుగును. [illegible] బాల్యమున [illegible], [illegible], వార్ధక్యమున సుభిక్షము కల్గునని [illegible]

మేఘాది నిర్ణయము - ఫలము

ద్రోణనామక మేఘము [illegible] మేఘోత్పత్తి —[illegible] [illegible] నామక మేఘము — [illegible] ప్రవహనామక వాయువు — [illegible] వర్షము. [illegible] విద్యుత్— అల్పవృష్టి. [illegible] మంచి వానలు క్షీరనామక సముద్రము— [illegible] నామక శేషుడు [illegible] —సువృష్టి సస్య సమృద్ధి [illegible]

వర్ష ధాన్యాది ప్రమాణాని (వింశోపకములు)

[illegible]

రవిచార ఫలము - మేష సంక్రమణకాల ఫలము

చైత్ర శు ౧౧ [illegible] 30-30 [illegible] మేషేఽర్కః [illegible]

ఫలము — [illegible] అల్పవృష్టి, [illegible] [illegible]

ఆర్ద్రా ప్రవేశకాలీన తిథ్యాది ఫలములు

[illegible] ఆర్ద్రాఽర్కః [illegible]

ఫలము.— [illegible] సస్యవృద్ధి [illegible] [illegible] సువృష్టిః ప్రీతి సుభిక్షము [illegible] — దుర్భిక్షము [illegible] షట్కము— సుభిక్షము ఆరో [illegible]

మకర సంక్రాంతి పురుష

లక్షణము

[illegible]

శ్లో. [illegible] విశాలాక్షో
[illegible]॥
[illegible] ప్రత్యక్ష
[illegible] పురుషో [illegible]॥
[illegible]
[illegible]॥
[illegible]
[illegible] పురుషాకృతే॥

[illegible] చక్ర [illegible], [illegible] గంధం, [illegible], [illegible]

అశఛావి, కాంస్య చిత్రే, చిత్రాస్త్ర భోజనం. కాంస్యాది వాసం క్షుద్భయంచ [illegible] వక్త్రాణాం అతివృష్టిః అశ్వవాహానాం [illegible], [illegible] [illegible]
[illegible] వస్త్రధరణ [illegible] [illegible]
[illegible] [illegible] వృష్టిః వృద్ధిః భవతి

[illegible] [illegible] దినాదే।
[illegible] [illegible] [illegible] ।

[illegible] — [illegible] [illegible] [illegible] పుష్యస్యతు
[illegible] [illegible] [illegible] యద్యపి
[illegible] [illegible] [illegible] [illegible] ॥
[illegible] మహార్ఘత్వం [illegible] ॥
[illegible] [illegible] హంతి ఫలమేవం [illegible].

సౌ శా ర్ఘ్య లు

మేష, వృషభ, సింహ, కన్య తుల, వృశ్చిక, ధనుర్మకర హీన మాసేషు యావనాళ, దూలి కుంకుమ హింగు, కాంస్య, తైల లవణ, గోధూమ, కస్తూర్యాదీనాం సమార్ఘ్యః ధాన్యవ్యయ, చిలక, వస్త్ర, కర్పూర, లవణ, కుసుత్త, లవంగ, పుష్ప సీసాదీనామత్యర్ఘ్యః సువర్ణ, రజత, కార్పాస, ముద్గ, మరీచి, నాగవల్లీదళ, జీర, తావి, పట్టాభికాయస శ్రీగంధ, క్రముక, శర్కరాదీనాం సమార్ఘ్యః మిథున కుంభ మాసయో. యావనాళాదీనా మత్యర్ఘ్యః ధాన్యాదీనాం సమార్ఘ్యః సువర్ణాదీనాం శూన్యార్ఘ్యః కర్కాటక మాసేచావనాళాదీనాం సమార్ఘ్యః ధాన్యాదీనాం శూన్యార్ఘ్యః సువర్ణాదీనా మత్యర్ఘ్యః

చం ద్ర చా ర ము

